Damage Book

UNIVERSAL
LIBRARY
OU_204983
UNIVERSAL
LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T610 S 49A Accession No T1844

Author

Title

This book should be returned on or before the date last marked below.

ఆంగ్లేయౌషధగుణదీపిక.

ఆంగ్లేయవైద్య చింతామణి, ఆంగ్లమున కన్వెషన్స్ అఫ్ యే
బోగన్ పేటెంట్, యిత్యాది గ్రంథకర్తయగు
చిల్లరిగె సేతుమాధవరాయ
కృతము.

పునర్విమర్శనంది పెంపొందిన
రెండవకూర్పు

బెజవాడ:
ఆంధ్రగ్రంథాలయ ముద్రాక్షరశాలయందు
క. కోదండరామయ్యగారిచే
ముద్రింపబడియె.

1933

వెల: రూ. 4 లు

చిల్లరిగె సేతుమాధవరావు,
గాంధీనగరము, బెజవాడ.

సర్వస్వామ్య
సంకలితము.

ఈ కూర్పు నకు

పీఠిక.

తే॥ గీ॥ మానసికశక్తులను నీవు ♦ మరువరాదు
సుఖము యనుకొన్న వారికే ♦ సౌఖ్య మిలను
దుఃఖ మనుకొన్న దుగిఖమే ♦ తుదకునంట
వ్యాధు లన్నను భయమంద ♦ వలదు మిత్ర! .

ఏ మహాశక్తి యొక్క అశీర్వాదమున నీ యాంగ్లేయౌషధ గుణదీపిక యొక్క యీ రెండవ కూర్పును వేటికి బ్రికటింప గలిగినో యా మహామూర్తికి ప్రపర్తిమమున ఈ హృదయపూర్వకమగు నమస్కారముల నర్పించుచున్నాను.

ఇట్టి గ్రంథమును వ్రాయుట కగు నుత్సాహమును పట్టుదలయును నాకొసంగి నందులకు గూడ నా పరమేశ్వరుని కృపావిశేషముల నుతించుచున్నాను.

ఆంగ్లవైద్యశాస్త్రమును వేర్చుకొనుటయందు కృమమగు శ్రద్ధాభక్తి లుండిన యెడల నయ్యది సామాన్యముగ ననుకొను నంతటి కష్టమైనది కాదు. జంతుకోటికి వైద్యజ్ఞానము సహజముగ నలవడియే యుండును. మానవకోటియందు మాత్రము కొందరకు గొంచెముగను మరికొందరకధికముగను యీ సహజశక్తి పూర్వకర్మానుసరణముగ నొసగబడి యుండును. దీని మన కృషివలన నభివృద్ధి చేసికొనవలయును.

పాఠకమహాశయా! ఈదరిలేని ఓషధీమహాసముద్రమును జూచి దీని వెట్లు లంఘింపగలమా యని భయపడవలదు. వైద్యవిద్యాలయములయం దైదారు సంవత్సరములు బఠించిన వైద్యపండితులైనను అన్ని ఓషధులయొక్క ప్రయోజనములను బరీక్షించి యుండుల గుణాగుణములను దెలిసికొని యుండరు. ఎవ్వియో నియమితములగు నోషధులయొక్క సంపూర్ణలక్షణములను మాత్రమే వారు పరిశీలన జేసియుందురు. కావి, వారివారి అనంతర అనుదినానుభవము వలన నెక్కువ వైద్యజ్ఞానమును సంపాదించి యుందురు. అటులనే నీవును యెంత మాత్రమును నిరాశను బొందక యాసక్తితో నోషధుల వివేచనయుతముగ నుపయోగింపుచు వాని గుణముల గ్రహించి వైద్య

జ్ఞానమును గ్రామముగ నభివృద్ధి చేసికొనవలయును. అపాయకరములగు విషపదార్థములు నుపయోగించుట యందు తొందరను వహింపరాదు.

ఈ పీఠికను ముగించు సందర్భమున ఆంధ్రగ్రంథాలయ ముద్రాక్షరశాలయందలి యధికారులకును పనివారలకునుగూడ నా కృతజ్ఞతను దెలుపనిచో నావిధాయక కృత్యమును మరచినవాడ నగుదును. ఏలాగో నేను చెప్పజాలనుగాని - యీగ్రంథమును పరిశుభ్రముగను శీఘ్రముగను ముద్రించి పూర్తిచేయుటతో సంబంధించిన ప్రతి వ్యక్తియును - ఆధ్యక్షుడధికారి మొదలు చిన్నపిల్లవాని వరకును - నాయందు భక్త్యనురాగములతో బనిచేసినందులకు వా రందరియెడలను నేను కృతజ్ఞతను వహించియున్నాను. కృపాంతరంగు డగు నా భగవంతుడు వారల కెల్లరకును మేలుసేయుగాక!

ఈగ్రంథమును సిద్ధపరచుటలో నీక్రింది గ్రంథముల సహాయమును గూడ కృతజ్ఞతతో నంగీకరించితిని.

గఫుల్ దాస్ గోష్ బిరీంద్రనాథ్ గోష్ గార్లు రచియించిన మెటీరియా మెడికా.

కె. యం. నాడ్కర్ణీ గారు రచియించిన ఇండియన్ మెటరియా మెడికా.

డాక్టర్ కోమల్ గారి యిండియన్ విషధుల గూర్చిన రిపోర్టు.

మటికొన్ని పత్రికా పత్రికనములు.

మెగ్రిగాల్ రాబర్ట్సన్ గార్లు రచియించిన హౌసోల్డ్ ఫిజిషన్.

సర్పంగను గూర్చిన కొన్ని పుస్తకములు.

ఇట్లు,

గాంధీనగరము,
బెజవాడ,
15-5-1933.

పాపట్లాయుల శ్రీరాములు.

విషయసూచిక.

శ్రీయుత డాక్టరు ఆచంట లక్ష్మీపతి గారి పీఠిక, గ్రంథకర్త విజ్ఞాపన. 1 – 8

మెటీరియా మెడికా యన నేమి? 9 – 16

ఔషధములు, వాటితో జేర్చదగనివి; పొడర్లు, మాత్రలు, మిశ్రితౌషధములు, లినిమెంట్సు, ఆయింటుమెంట్సు, ఆంగ్లేయ పదముల నిరూపణములు. 17 – 26

రోగిని బరీక్షించుట, నాడిపరీక్ష, హృదయశోధన, మూత్రపరీక్ష; వ్యాధిచికిత్స లెన్ని విధములు? ఆహారనియమము లేమి? మానసిక చికిత్స, సూర్యకిరణ స్నానము, ఋణ చికిత్స, ఆంటిఫ్లోజిస్టీక్, రేడియం, రాన్జ్ కిరణములు, ఇన్సూలిన్, విటమిన్స్, ప్యాంక్రియాసాల్ మొదలగువాని వివరములు. 27 – 48

కంపౌండింగ్, తూనిక, కొలత, మోతాదు 1 – 6

ఔషధములు, వాటి లక్షణములు, గుణములు 7 – 229

కొన్ని ప్రసిద్ధ ఆంగ్లేయౌషధ యోగములు 230 – 267

అనుక్రమణిక 1 – ప్రత్యేక విషయములు; అనుక్రమణిక 2 – ఔషధములయొక్క ఆంగ్ల వర్ణక్రమము; విష విరుగుడులు; అనుక్రమణిక 3 – ఒక్కొక్క వ్యాధియం దుపయోగింపదగు వివిధౌషధములు. 268 – 298

కొన్ని భారతీయౌషధములు 299 – 304

వ్యాధి సూచిక 305 – 307

ఔషధ సూచిక 308 – 318

పేజంట్ మందులు 319 – 320

నిష్కళంక ప్రేమపూరితులగు

మాతాపితలకు

పరిధ మను కూర్పు న కు

పీ ఠి క.

ఆంగ్లేయౌషధ గుణదీపిక యను సంగ్రహగ్రంథమును మిక్కిలి కృషిచేసి రచియించి సిద్ధమైన పుస్తకమొకదానిని గ్రంథకర్త యను నేతుమాధవరావు గారు నాయొద్దకు పంపి దానికి పీఠిక వ్రాయుమని కోరిరి. పీఠికవ్రాయు సమయమున చర్చింపదలచిన విషయము లనేకము లున్నను సావకాశము లేకపోవుటచే నాకు ముఖ్యమని తోచిన విషయములు కొన్నిటిని గూర్చి వ్రాయుచున్నాను.

ప్రస్తుత వైద్యస్థితి.

పూర్వ మొకప్పుడు మిక్కిలి ప్రసిద్ధిగాంచి అరేబియా గ్రీసు ఈజిప్టు మొదలగు దేశములకంతకు వ్యాపించిన ఆయుర్వేద వైద్యము ఇప్పుడు వార్తాపత్రికలలోని ఔషధపు ప్రకటనలను బట్టి మాత్రము వృద్ధిజెందుచున్నట్లు కనబడినను, కొంచెము మించుమించుగా నశించినదని చెప్పవచ్చును. ఆంగ్లేయ వైద్యపద్ధతి ఇప్పుడిప్పుడు కొంచెము వ్యాపించుచున్నను మన పాంతమునందు పట్టణములలో నూటికి అయిదుగురి కంటెను పల్లెటూళ్ళలో వేయింటికి ఒక్కనికంటెను మెచ్చుగ దీని ఫలితమును బొందుచున్నారని చెప్పుటకు వీలు లేదు. ఇప్పుడు పల్లెటూళ్లలో నివసించుచున్న భాగ్యవంతులకును విద్యావంతులకును మరింత కష్టము సంభవించియున్నది. గ్రామమునందుండు సామాన్య వైద్యునిచే చికిత్స చేయించుకొనవలెననిన నతని వైద్యమునందు తమకు నమ్మకములేదు. ఆంగ్లేయ వైద్యశాస్త్రపరిజ్ఞానము గల వైద్యుడు తమకు కావలెనని గ్రామములో సాధారణముగ దొరకుట సాధ్యము కాకయున్నది.

శాస్త్రయుక్తముగ వైద్యమును నేర్చుట సులభమా?

ఆంగ్లేయ వైద్యశాస్త్రమును నేర్చుకొనుటకు నావద్దకు కొందరిని పంపుదుమనియు కొంతవరకైన నీవైద్యపద్ధతి వారికి నేర్పి తమగ్రామములకు తిరిగి పంపవలసిన దనియు నాస్నేహితులనేకులు నన్ను కోరిరి. కాని కనీసము నాలుగు సంవత్సరముల వరకైనను శాస్త్రయుక్తముగ చదివినగాని వైద్యపద్ధతి ఏదియైను అలవడదనియు అట్టి శాస్త్రయుక్తముగ విద్య గరపుటకు తగినన్ని సాధనములు ప్రస్తుత మమర్చుట సులభసాధ్యము కాదనియు, మిడిమిడి జ్ఞానముతో వైద్య మంతయు నాకే తెలియునను స్వాతిశయముతో బయలుదేరు వైద్యులు దేశమునకు ఉపకారమునకంటె అపకారమే మెచ్చుగ చేయుదురనియు తలచి నేను నాస్నేహితులను నిరుత్సాహ పరచితిని.

ఆయుర్వేదశాస్త్రపారీణులు ఆంగ్లేయవైద్యశాస్త్రము నభ్యసించుట.

ఆయుర్వేద శాస్త్రమును బట్టి కొంతవరకు వైద్యజ్ఞానము సంపాదించిన వారికి ఆంగ్లేయ వైద్యపద్ధతులు కొన్ని బోధించిన ఉపయోగకరముగ నుండునా యను అంశము యోచింపదగియున్నది. ఇట్టివారిలో ననేకులకు పూర్వము ఎప్పుడో చెప్పబడిన ఔషధప్రయోగములయందే విశ్వాసముగాని ఎంత యుపయోగకరములైన వానినైనను గ్రొత్తమార్పులను వారు సాధ్యమయినంతవరకు చొరనియ్యరు. వారిలో గొందరు తమ శాస్త్రమే పరిపంచములోని అన్ని శాస్త్రములను మించిన దని ఏదోవిధమున రుజువుపరచుటకును ప్రయత్నించుచుందురు. ఇట్టియభిమానము కొంతవరకుండవలసినదేగాని మంచి చెడ్డలను యోచింపక తాము పుట్టిన కుండేటికి మూడేకాళ్లనువారికి కొత్తవిషయములను బోధించుట దుర్లభము. నిండుకుండ తొణకదుగాని శాస్త్రజ్ఞానములేని వైద్యులు ఇతరుల కంటె గంభీరవాక్యములు పలుకుచు అన్ని వ్యాధులను తామే కుదిర్చెద మని చెప్పుకొనుచుందురు. ఈవైద్యులలో కొందరు, ఇంగ్లీషువైద్యులకు నాడీజ్ఞానము తెలియదని తమ కేమో విశేషించి తెలిసినట్లు దూషించుచుందురు. ఇట్టి వైద్యులకు ఆంగ్లేయ వైద్యశాస్త్రమందు కించిత్ జ్ఞానము సమకూడినను అదియు నొక చేటే యగును.

ఆంగ్లేయ వైద్యశాస్త్రమందు నిరంతరము గలుగుచుండు మార్పులు.

ఆంగ్లేయ వైద్యశాస్త్రము మన వైద్యశాస్త్రమువలె పెంపుమాసినది కాదు. కడచిన సంవత్సరమున నొక వ్యాధికి మనము చేసిన చికిత్స ఈ సంవత్సరమందు కని పెట్టబడిన కొత్త యంశములచే మారిపోవుచున్నది. ఇప్పుడు మనము చేయుచున్న వైద్యపద్ధతి యంతయు మారి నాలుగైదు సంవత్సరములలో కొత్తపద్ధతి యేర్పడవచ్చును. కొంతకాలముక్రిందట ఆంగ్లేయవైద్యులు చలిజ్వరము బురదనేలలనుండి వచ్చు గాలివలన కలుగునని నమ్మియుండిరి. ఇప్పుడట్టి యభిప్రాయము పూర్ణముగ మారి దోమలమూలమునగాని చలిజ్వరము వ్యాపింపదని సిద్ధాంతీకరింప బడినది. మన వైద్యశాస్త్రమునకు ఇట్టి పెంపులేదు. మనశాస్త్రము కేవలము నమ్మకమును బట్టి ఏర్పడినది. ఒక కాలపు సిద్ధాంతములు అప్పటి దేశస్థితిని బట్టి శాస్త్రవేత్తలచే నంగీకరింపబడినను ఆకాలపు ఇతరదేశవైద్యుల సిద్ధాంతములతో పోల్చినప్పుడు గౌరవనీయము లైనను పూర్వసిద్ధాంతములే యెల్లప్పుడు మార్పులేకుండ నుపయోగింపవలె ననిన అది యసంభవము.

దేశీయౌషధముల గుణముల నిరూపించుట యెట్లు?

మన దేశీయ వైద్యశాస్త్రమునందు చెప్పబడిన ఔషధయోగములు ఇప్పటికిని ఉపయోగించునవి కొన్ని యుండవచ్చును. అవి వేలకొలది పనికిమాలిన ఔషధ

యోగములలో మరిగి యుండును. అట్టి వానిని నవీనశాస్త్రపద్ధతులను బట్టి నిరూపించి గుణములను గ్రహింపవలె ననిన మిక్కిలి కష్టము. ఆంగ్లేయ వైద్య శాస్త్రపారీణులును స్వోదరపోషణార్థమై పాటుపడ నక్కరలేని ధనికులును కొందరు కేవల శాస్త్రాభివృద్ధియే పరమార్థముగా నెంచుకొని అధిక శ్రమచేసి సంవత్సరముల కొలది పాటుపడిన కొంతవరకు సాధింపవచ్చునుగాని శాస్త్రయుక్తముకాని పద్ధతులచే కొన్ని మంచులను ఊహయోగించి అడ్డదిడ్డముగా పనిచేయుట వలన ఆంగ్లేయ వైద్య శాస్త్ర పారీణులకు గూడ ఎంత మాత్రము ప్రయోజనము లేదని నానమ్మకము. ఊహయ శాస్త్ర వేత్తలగు అయిదారుగురు పండితులు ఒకసమిగా జేరి యొక వైద్యశాలను సాహాయ్యము చేసికొని శోధనలను జరిపించిన యెడల ఆంగ్లేయౌషధ శాస్త్రమునందు చెప్పబడని యౌషధయోగము లెన్నియైన మనదేశీయౌషధములయం దున్న యెడల కనిపెట్టవచ్చును. ఇట్టిది ధనికులయొక్కయు దొరతనము వారియొక్కయు సాయము లేనిది నెరవేరుట కష్టము. నాగరకత జెందిన ఇతరదేశములలో ధనికు లాసంగిన విరాళములతోను, మతాభివృద్ధికిని, దేవస్థానముల యభివృద్ధికిని ఏర్పడిన దర్వ్యసాహాయ్యముతోను, వైద్యశాలలు వేనవేలుగా పోషింప బడుచుండును. పూర్వ మొకప్పుడు బౌద్ధమతము ప్రబలిన కాలమున బౌద్ధాలయములతో పాటు వైద్యశాలలుకూడ నియమింప బడుచుండినను మనమురదృష్టవశముచేత నట్టి యాచార మిప్పు డంతరించినది.

ఆంగ్లేయ వైద్యులు.

ఇప్పుడు ఆంగ్లేయ వైద్యశాస్త్రమునందు సామాన్య పండితు డనిపించు కొనుటకు 5 సంవత్సరముల కాలమును రమారమి మూడువేల రూపాయలద్రవ్యమును పట్టుచున్నది. ఈపండితులకు గూడ పూర్ణముగ తెలిసిన వ్యాధులకంటె తెలియని వ్యాధుల సంఖ్య హెచ్చుగ నున్నది. ఇంకను ఒక్కొక్కవ్యాధినిగూర్చి ప్రత్యేకజ్ఞానము సంపాదించవలెనన్న ఇంకను హెచ్చుకాలమును ధనమును కావలసియుండును. ఇట్లు నేర్చిన పండితులతో సమముగ మేమును వైద్యులమే యనుచు పనిచేయు వారలయొక్క తారతమ్యములను కొంచె మాలోచింపదగును.

పల్లెటూరి వైద్యులు.

పూర్వకాలమునందు ఆకులములు తినుచు విరాగులై సంచరించు గోసాయిలును, సాధారణముగ తమసహజవృత్తులచే జీవించుచు వైద్యముచేయుట యొక గౌరవముగ నెంచుకొని యుండు ఇతరులును, ఉచితముగ వైద్యముచేయుచుండిరి. వారికి వైద్యశాస్త్రాభ్యాసము ప్రధానవృత్తి కాకపోవుటచేత దానియందు వారికిగల అభిరుచి

తరతరములకు తగ్గుచువచ్చెను. తుద కిపుడు గ్రామములో తగినవైద్యుడు లేనప్పుడు యెట్టివాడైనను వైద్యు డనిపించుకొనుచున్నాడు.

శాస్త్రజ్ఞానములేని వైద్యులవలని యుపద్రవములు.

పల్లెజలు తమ మూఢ విశ్వాసముచేతను. వేరొక వైద్యుడు సమయమునకు దొరకక పోవుటచేతను అపత్కాలమునందు మంత్రాబోవు ఆసందర్భములను తెలిసికొనక కనబడిన ప్రతియాకుయొక్క పసరును, దొరకిన కుప్పెలన్నిటినుండి మాత్రలు, రోగికిచ్చి అనేక చోట్ల విషప్రాయములగు ని యౌషధముల మూలముననే ప్రాణములను కోల్పోవుచున్నారు. మోతాదుల నియమములేక అజ్ఞానులగు వైద్యులు కొందరు పోసిన విషములచే గలిగిన యుపద్రవములను మరల్చుకొనుట వ్యాధిని కుదుర్చుట కంటె దుర్లభ మగుచున్నది. రాయివలెనుండి నేపాళము మాత్రలను పుచ్చుకొని యెందరో ప్రాణములను గోల్పోయిరి. ఒకానొకప్పుడు నేర్చిన వైద్యుడు శ్రమపడి చికిత్స చేయుచున్నను వాని స్వభావలక్షణములనుబట్టి కొన్నివ్యాధులు కుదురుటకు కొంతకాలము పట్టును. మనదేశములోని వాడుక ప్రకారము రెండుదినములలో వ్యాధి కుదరక పోయిన యెడల నెంతటివైద్యుడైనను మాన్పి మరియొకనిని పెట్టుదురు; లేదా, సన్నిపాతజ్వరమునందు రెండు వారములు గడచి వ్యాధి కుదురు సమయమునకు ఏమంత్రగాడో దారిని పోవుచువచ్చి రెండుదొంగమాటలు చెప్పి అమ్మవారికి నైవేద్యము పెట్టించి ఆవ్యాధి కుదిరినప్పుడు తనదే మహిమ యని చెప్పుకొనును. శ్రమపడిన మొదటి వైద్యునకు హస్తవాసి మంచిది కాదనుటతప్ప ప్రత్యుపకారము వేరొకటి యుండదు.

తమయందు ఏదో యొకశక్తి లేనియెడల నింతమంది వైద్యులెట్లు తమప్రభావమును స్థాపించుకొనుచున్నారని కొందరికి సందేహము తోచవచ్చును. ఈవైద్యులలో సహేతుకులు ఉచితముగ వైద్యము చేయుచుమని చెప్పుచు పరోపకారచింతనమును నూచించుటయే వారి జయమునకుగల కారణములలో మొదటిది. మనదేశమునందు సామాన్యజనులేగాక మిక్కిలి ధనవంతులుగూడ నించుమించుతనే వైద్యసాహాయ్యము ముచితముగ కోరుచుండుట కలవాటుపడి యున్నారు,

ఏవో కొన్ని కఠినవ్యాధులను తప్ప సామాన్యమగు నేవ్యాధినైనను వైసర్గికముగ నివారించుటకు మన శరీరమునందు నిర్మాణములుగలవు; అనగా వానియంతట అవియే కుదురును. ఇట్లు వైసర్గికకారణములచే వ్యాధులు కుదురుటచే వైన వ్రాసిన వైద్యుల కీర్తిని వ్యాపింపజేసి వారి వైద్యమును సాగించును. ఇది రెండవ రహస్యము.

వైద్యులు—వార్తాపత్రికలు.

ప్రతి గ్రామమునందుండెడి వైద్యులుగాక నవనాగరకతచే మనదేశమునందు వ్యాపించిన వార్తాపత్రికలలోని ప్రకటనలనే సులభమార్గముగ జేసికొని గ్రామము లందు మూల మూలలకు వ్యాపించియున్న ఆయుర్వేదీయ ఔషధములను లెక్కింప నలవి కాకున్నది. ఇట్టి ప్రకటనవృత్తియే జీవనాధారముగ జేసికొనిన యొకానొక రిట్లు చెప్పియున్నారు. "గ్రామమున కొక్కడైనను వెల్లవెఱవ ఉండినంతకాలము నాసంచులు నిండును. ఒక్కడుగూడ లేనప్పుడుకదా నేను వేరొకవృత్తి చూచుకొన వలెను?" దీని యర్థమేమన వార్తాపత్రిక ప్రకటనలలో వర్ణింపబడిన అర్థరూపాయి మందు లనేకములలో ఒక్కొక్కదానియందు స్వల్పవిలువగల మందుమాత్రమే యుండును. మంగుసీసాలకును వాటిపై వేసియున్న చక్కని అచ్చుకాగితములకును పత్రికాప్రకటనలకును కొంత కర్చు కాగలదు. అయినను ఒక్కొక్క గ్రామమున కొక్కొక్క సీసా చొప్పున ఒక లక్ష సీసాల నమ్మిన సంవత్సరములోనే మిద్దెలు మేడలు కట్టవచ్చును.

పైన ఉదహరించిన ప్రకారము శాస్త్రజ్ఞానము లేని వైద్యుల మూలమునను వార్తాపత్రికా వర్ణనలచే ప్రమింపజేయు రహస్యపు మందులమూలమునను గలుగు ననర్థకములలో ముఖ్యముగ గమనింపవలసినది, యొక్కటి గలదు. రోగి యేదో యొకమందును సేవించుచున్నానుగదా యను సంతృప్తిచేతను, ఏదైన నొకమందు గుణము కలుగ జేయకపోవునా యను ఆశచేతను, దొరకిన మందుల నన్నింటిని తని మిగుల విలువగల కాలమును వృథాపుచ్చుచు తన వ్యాధిని ముదరబెట్టుకొను చున్నాడు. పాప మనేక రోగులు, వ్యాధి అసాధ్య మగువఱకును, ఈవిషయమును సకాలమున గ్రహింపలేక తుదకు మిక్కిలి చింత నొందెదరు. వ్యాధి అసాధ్యమయిన తర్వాత మిక్కిలి పరితపించుచు, ఔషధశాలలకు వచ్చి నిరాశజెంది తిరిగిపోయినట్టివారలు లెక్క కేకుండ గలరని చెప్పుటకు మిక్కిలి చింతిల్లు చున్నాను.

ఆంగ్లేయౌషధగుణదీపిక.

ప్రజలలో నిజమైన వైద్యశాస్త్రజ్ఞానము కొరవడియున్న ఇట్టిసమయమునందు మన యాంధ్రదేశములో సికొరతను దీర్చుటకు సమకట్టి, పట్టుదలతో సి యాంగ్లేయౌషధగుణదీపికను రచించిన సేతుమాధవరావు గారు మిక్కిలి వందనీయులు. ఆంగ్లేయపద్ధతిని చికిత్సచేయు వైద్యులు ఉపయోగించు ఔషధయోగములను వెక్కింటిని ఇందు సమకూర్చి యున్నారు. వీరు ఆంగ్లేయవైద్యశాస్త్రమునందు పాండిత్య

మును బొంది పట్టాలను సంపాదించినవారు కొకపోయినను తమశక్తికొలదిని సరియైన మార్గమున కృషిచేయుచున్నారు. వీ రిదివరలో ఆంగ్లేయ వైద్యచింతామణియను గ్రంథ మును రచించి దానికి సాయపడునట్లు ఈఔషధగుణదీపికను వ్రాసియున్నారు. ఈ గ్రంథమును చదువువారలు దీనిని ముగించిన తోడనే ఆంగ్లేయ వైద్య మంతయు సాంగముగ గ్రహించితిమని విఱవీగ దగదు.

వ్యాధి నిదానము.

వ్యాధి యెద్దియో గుర్తించుటకు కొశలముగలవైద్యుడు కొఱతెనుగాని, వ్యాధి కారణమును, నిదానమును, తెలిసికొనిన తరువాత చికిత్సయం దంతగా గష్టముండదు. ఈగ్రంథమున జదివి సిద్ధౌషధము లేయేవ్యాధుల కుపయోగించునో తెలిసికొనినవారు ఆంతటితో తృప్తినొందక విశేష పరిశ్రమచేతను అనుభవముచేతను మాత్రము సంపా దింప శక్యమగు వ్యాధి నిదానాదివిషయములను తెలిసికొనుటకు నిరంతరము కృషి చేయుదు రనియు, ఏదో యొకవ్యాధిని అదృష్టవశమున కుదర్చగలిగినంత మాత్రమున తన కంతయును తెలియునని గర్వపడ రనియును. "తెలివి యొకింత లేనియెడ" తో ప్రారంభమగు భర్తృహరి సువాక్యమును మరువరనియు నమ్ముచున్నాను.

ఈ గ్రంథమునకు పీఠికను వ్రాయు గౌరవమును నాకొసంగి నాయభిప్రాయ ములను కొన్నింటిని ప్రజలకు తెలియజేయుటకు తగిన సమయమును కలుగజేసినందు లకు గ్రంథకర్తగారికి నేను కృతజ్ఞుడను.

29—9—1912,
చింతాద్రిపేట,
మద్రాసు.

ఇట్లు విధేయుడు,
ఆచంట లక్ష్మీపతి,
బి. యే., యం. బి. అండ్ సి. యం.

ప్రథమ కూర్పు నందలి

విజ్ఞాపన.



ఇప్పటికి మూడు సంవత్సరముల క్రిందట ఆంగ్లేయ వైద్యశాస్త్రమును గూర్చి యాంధ్రమున "ఆంగ్లేయ వైద్యచింతామణి" యను పేరఁ బ్రకటించి యుంటిని. ఈ గ్రంథముయొక్క ప్రథమ ముద్రణపు ప్రతుల నిప్పటికి వ్యయపఱుచఁగలిగి యుండుటచే నా కాంధ్ర మహాజనులనుండి కలిగిన పోత్సాహమునకు వారియెడ నెంతయుఁ గృతజ్ఞుఁడనై యున్నవాఁడను. ఈ మూడు సంవత్సరముల నుండియు నీ యాంగ్లేయౌషధ గుణదీపికను పెల్లడిలోనికి దీసికొని రావలయునని యెంత ప్రయత్నించినను గాలపరిపక్వస్థితి రానందున నేటివఱకు నట్లొనర్పలేక పోతిని.

ఆంగ్లేయౌషధములకు సరియగు తెలుఁగుపేరు లున్న విషయములలో సాధ్యమయినంత వఱకు వాటిని దెలియ పఱుచితిని. కొన్ని మూలికలు ఇండియాదేశమునఁ జిక్కని వగుటచే సరియగు పదము లాంధ్రమున లభియించి యుండలేదు. నా చేత నైనంతవఱకు నెల్లరకు సులభబోధకమగు నటుల వ్రాసియుంటిని.

ఈ గ్రంథము నాంధ్రీకరించుట యందలి నా ముఖ్యోద్దేశ మిట్టి విలువ గలిగిన విదేశశాస్త్రమును నా శక్తి కొలఁది నాంధ్రజనుల కందుబాటునం దుండునటులఁ జేసి నా జీవితము నందలి విధ్యాయక కృత్యమును నెరవేర్చు కొనుటయే యైనను నీ కార్యమునందు నే నెంతవరకు సఫలీకృతుఁడ నైనదియు నాంధ్రప్రపంచము నిర్ధారింపవలసిన యంశమై యున్నది.

ఆంగ్లేయౌషధముల గుణములను బూర్ణముగ గ్రహింపకుండ వాటి నుపయోగించుట యం దొకప్పు డపాయమును గలుగ జేసినను, యీ ఔషధముల యొక్క. కర్తవ్యోపయోగమువలన గలిగెడి లాభమును మనము పొందుటకు యత్నించుట యెంతయుఁ గోరఁదగినదై యున్నది. ప్రతి పల్లెటూరు నందును నీ వైద్య శాస్త్రము నందు పాండిత్యమును వహించిన యొకని నెన్నఁడైన సంపాదింపఁ గలుగుదుమా యను విషయమున నిచ్ఛామాత్రమునకైనను బ్రస్తుతదేశస్థితిని బట్టి ఆస్పదము గనఁబడకున్నది. ఇట్టి సందర్భమున మన దేశజనులు ఆంగ్లేయౌషధముల యొక్క వాడుకను బోత్సాహ పఱుచుటకై వలయు శ్రద్ధాశ్రమములను దీసికొందురని నమ్ముచున్నాను. అగ్నివలన నొకప్పుడు శరీరమును గృహములును సయితము దహింపబడు ననెడి భయముచే, అనుదిన వ్యవహారములయందు దాని యొక్క ఉపయోగమును వదలుకొన

జాలము. అటులనే ఆంగ్లేయౌషధములయొక్క- దురుపయోగములవలన నొకప్పుడు కలుగబోయెడి అపాయములను బట్టి వాటియొక్క- ఉపయోగమును బూర్ణముగ వ్యజించుట యెంతయు శోచనీయము. వీటియొక్క- ఉపయోగమును గ్రామకర్మ ముగ దేశమునం దంతటను వ్యాపింపజేసి ప్రజలకు వ్యాధిరాహిత్యతను సౌఖ్యమును గలుగజేయుట ప్రతి యాంధ్రుని యొక్క-యు విధియై యున్నదని తలచుచున్నాను.

ఈగ్రంథమును వ్రాయుట యందు నాకు సహకారము లైన యాంగ్లేయ భాషయందలి యీక్రింది గ్రంథముల కృతజ్ఞతా పూర్వకముగ నుదహరించుచున్నాను.

బ్రిటిష్ ఫార్మకోపియా	British Pharmacopoeia
మార్టిన్‌డేల్ అండ్ వెస్టుకాట్స్ యక్స్‌ట్రా ఫార్మకోపియా	Martindale & Westcott's Extra Pharmacopoeia.
విట్లాజ్ మెటీరియా మెడికా	Whitla's Materia Medica.
కెంప్ అండ్ కోజ్ ప్రిస్క్రైబర్స్ ఫార్మకోపియా	Kemp & Co's Prescribers' Pharmacopoeia.
వేరింగ్స్ బజార్ మెడిసిన్స్ ఆఫ్ ఇండియా	Waring's Bazaar Medicines of India.
కే. యం. నాడ్‌కార్నీజ్ ఇండియన్ ప్లాన్ట్స్ అండు డ్రగ్స్	K. M. Nadkarni's Indian Plants & Drugs.
మోహిదీన్ షరీఫ్‌ఖాన్ బహదర్స్ మెటీరియా మెడికా ఆఫ్ మదాస్	Mohideen Sheriff Khan Bahadur's Materia Medica of Madras.
మిచెల్ బ్రూస్ గారి మెటీరియా మెడికా	Materia Medica, Mitchell Bruce.

మచిలీపట్టణము,
1-10-1912.

ఇట్లు,
చిల్లరిగె సేతుమాధవరావు.

మెటీరియా మెడికా యనగనేమి?

మెటీరియా మెడికా యనగా వ్యాధిచికిత్సలయం దుపయోగింపబడు వస్తువుల యొక్క విషరములను చెల్పు గ్రంథమని చెప్పనగును. అట్టి గ్రంథ మీకింది విషయముల బోధించును.

1. మూలికలయొక్క యుత్పత్తి చరిత్రమును, యే యే దేశములలో నే యే ప్రదేశములయం దవి దొరకునదియు, వాటియొక్క స్వరూపములను, రసాయనసంబంధమగు లక్షణములను - చెలుపుట - యీ గ్రంథముయొక్క ప్రథమధర్మమై యున్నది.

2. ఈ మూలికలను శాస్త్రీయముగను క్రమపద్ధతులను మిశ్రితముజేయుట వలన వాటిని ప్రయోగమునకు దగినట్లుజేయు విషయములను బోధించు పద్ధతికి "ఫార్మసీ" (Pharmacy) యందురు. ఔషధయోగము (Prescriptions) లను (అనగా వేరువేరు మందులను జేర్చు ప్రకరణములను) వ్రాయుటయు, అట్టి పట్టికల ప్రకారము మందులను కొలత తూనికలప్రకారము సమకూర్చుటయు, బుల్లకు ఔషధసేవ నిర్ణయసూచన పత్రముల నంటించుటయు, కార్య చయుటయు మొదలగు విషయములు "డిస్పెన్సింగ్" (Dispensing) నాబడును.

మూలికలను తయారుజేయుటకుగాను కొన్ని ప్రత్యేక పద్ధతులు నియమితములై యుండును. అట్టి ప్రత్యేక పద్ధతులను బోధించుగ్రంథము "ఫార్మకోపియా" (Pharmacopoeia) యనబడును. ఆరోగ్యస్థితియందు సామాన్యముగా శరీరముపై నంతటనుగాని, లేక, శరీరముయొక్క ప్రత్యేకావయవముల పైనిగాని, మూలికలయొక్క ప్రయోగమువలన గలుగు ఫలితమును బోధించు శాస్త్రమునకు "ఫార్మకాలజీ" (Pharmacology) యందురు.

ప్రాణాపాయమును గలుగజేయునంత పెద్దమోతాదులో మూలికల నుపయోగించు నెడల గలుగు ఫలితముల బోధించు శాస్త్రమునకు "టాక్సికాలజీ" (Toxicology) యందురు.

వ్యాధియం దుపయోగించబడు చికిత్సాపద్ధతుల బోధించు వైద్యభాగమునకు "తేరాప్యూటిక్స్" (Therapeutics) యందురు. ఈ వైద్యపద్ధతి రెండు విధములై యున్నది.

మొదటిది:— అనుభవ పద్ధతి.

కేవల మనుభవమువలన మాత్రమే వ్యాధిచికిత్సను జేయుచు, కొన్ని మూలికలయొక్క— ప్రయోగమువలన నే శాస్త్రసహితములగు కారణములచే నట్టి ఫలితము గలుగుచున్నదో చెప్పుటకు వీలు లేకుండును. ఒకానొక వ్యాధియం దొకానొక మూలిక నుపయోగించుటవలన గలిగెడి సత్ఫలితమునకుగాని దుష్ఫలితమునకుగాని యీ చికిత్సాపద్ధతియందు సహేతుకములగు కారణముల చెల్పనవకాశము లేకుండును. ఒకానొక వ్యాధియం దొకానొకమూలిక జయప్రదముగ బనిచేయుచుండు మాత్రము చేతనే యామూలిక నుపయోగించుచుండుము. గౌట్ (కీళ్లనొప్పి సంబంధము) వ్యాధియందు "కొల్చికం" ఉపయోగించును. ఆమూలిక శరీరమునం దెట్టి విపరముగ బనిచేయునదియు మనకు ప్రస్తుతము తెలియజాలదు. మన వైద్యజ్ఞాన మభివృద్ధిని జెందిన కొలదియు నిట్టి కారణములు బోధపడు చుండును. కొంతకాలము క్రిందట కొఱుకుపువ్యాధియందు రసము (పాదరసము) యొట్టిపని చేయునదియు తెలియకుండెను. ఇప్పు డా వ్యాధియం దామూలికయొక్క ప్రయోగ కార్యక్రమము విదితమై యున్నది.

రెండవది:— హేతువాదనా పద్ధతి.

రసాయన శాస్త్రము, శారీరశాస్త్రము, వ్యాధినిదానశాస్త్రము, వస్తుగుణ శాస్త్రము — యీ యన్ని శాస్త్రముల యొక్కయు జ్ఞానఫలితముగ మన మవలంబించు చికిత్సామార్గము హేతువాదనాపద్ధతి ననుసరించి యుండును.

ఈయవ్యాధి యందలి రాత్రిచెమటలకు ఆట్రోపీన్ సల్ఫేట్ (Atropine Sulphate) యొక్క— గ్రేయినులో (1/100 గ్రే) నూరవవంతు మోతాదు నుపయోగించిన యెడల చెమట లెట్లు కట్టునదియు, టెటనస్ (ధనుస్తంభ) వ్యాధియందలి శ్వాసావరోధమును క్లోరల్ హైడ్రేట్ (Chloral Hydrate) నుపయోగించుట వలన గుణము నిచ్చు టెట్లు కలుగునదియు, హృదయ సంబంధమగు నంజుల యందు డిజటాలిస్ (Digitalis) నుపయోగించుట మూలమున వ్యాధిరాహిత్యత యెట్లు కలుగునదియు, ని హేతువాదనా పద్ధతులవలననే నిశ్చయింప బడినవి.

మూడవది:—సహకార పద్ధతి.

ఈపద్ధతియందు ఔషధములమూలమునగాక యితరమార్గములవలన వ్యాధిచికిత్స చేయబడును. ఉదాహరణము:—శీతోష్ణస్థితియొక్క— మార్పు — అనగా — నివాస ప్రదేశమును మార్చుట — ఆహారమునొక్క— నియమములను మార్చుట, ధరించుదుస్తు

లను మార్చుట, శరీరసాధకమును జేయుట, స్నానములపద్ధతి నవలంబించుట, ఒడలు మర్దనచేయుట — అనగా — కండరముల నొత్తి పట్టువిడుపులకు లోనగునటుల జేయుట — యీమొదలగు మార్గముల ననుసరించి చికిత్సజేయుటయు నొక పద్ధతియై యున్నది.

ఔషధమూలములు.

జంతుసంబంధమగునట్టిగాని వృక్షసంబంధమగునట్టిగాని ఓషధీమూలములు (Crude drugs) వివిధములగు నౌషధముల తయారుచేయుటయం దుపయోగింప బడును. ఈ ఓషధిమూలములయొక్క విలువ వానియం దుండు చురుకుగ బనిచేయు రసాయన సంబంధమగు వస్తుసంపుటిని బట్టి యుండును.

ఒకచెట్టునందలి యీఔషధపర్యోగార్హమగు వస్తుసముదాయము ఒకొక్క కప్పు డాచెట్టుయొక్క కొన్ని భాగములమాత్రమే యనుసరించియు, మరొకప్పు డాచెట్టుయొక్క యన్ని భాగముల ననుసరించియు నుండును. ఉదాహరణము:—కలబంద యందు మట్టల (ఆకుల) ననుసరించి మాత్రమే ఔషధగుణము లుండును. వీని నుండియే ముసాంబరమును తయారుచేయుదురు.

ఔషధజాతుల నిర్ణయము.

ఔషధములను వానియొక్క పుట్టుకనుబట్టి యీక్రిందిజాతులుగ విభజింపవచ్చును.

1. వృక్షజాతికిగాని జంతుజాతికిగాని సంబంధించని వస్తువులు ఉ. గంధకము, ఓజోన్, అమ్మోనియా మొదలైనవి.

2. లోహజాతికి సంబంధించినవి. ఉ. ఐరన్, తామ్రము, పెండి, బిస్మత్, జింక్ మొదలైనవి.

3. జీవజాతి : ఇందులో వృక్షసంబంధము లనియు, జంతుసంబంధము లనియు రెండువిధములు. వృక్షసంబంధముల కుదాహరణములు:— ఆకొనైట్ (నాభి), వాయొసామస్, నల్లమందు మొదలైనవి. జంతుసంబంధముల కుదాహరణములు:— కెంతారిడీస్, కాడ్‌లివరు ఆయిల్ మొదలైనవి.

4. రసాయనశాస్త్ర పరిశోధనాసిద్ధములుగ తయారుచేయబడునవి. ఉ. క్లోరోఫారం, ఈతర్, అమిల్ నైట్రైన్ మొదలైనవి.

ఓషధీ జన్మస్థానము.

ఔషధమూలము నిచ్చినట్టి వృక్షజాతియొక్కయే గాని జంతుజాతియొక్కయే గాని స్వాభావిక జన్మస్థానమును గుర్తింపనగును. అనగా – కొన్ని ఔషధ మూలములు కొన్ని ప్రత్యేక దేశములయందుగాని ప్రత్యేక ప్రదేశములయందునుగాని స్వభావసిద్ధముగ దొరకును. ఉ. గంజాయి యిండియా దేశమునందును, ఆలోజ్ (కలబంద) సొకోట్రా, బార్బడాస్ ద్వీపములయందును, ఆకొనైట్ బ్రిటిష్ దేశమునందును, క్వాసియా మెక్సికో దేశమునందును, ఇపికాక్ బ్రెజిల్ దేశమునందును, సహజముగ విరిపిగ బెరుగుచుండును.

ఔషధ స్వీకరణము.

ఔషధముయొక్క పనియునట్టి చురుకుదనము అయౌషధముయొక్క జన్మస్థానము ననుసరించియు, మనము దానిని సేకరించు ఋతువు లేక కాలము ననుసరించియు, నుండును. రుబార్బ్ (రేవలచిన్ని) ఆరుసంవత్సరము లెదిగినదేగాని యుపయోగింపదగదు. ఇండియా దేశమునందలి రుబార్బుకంటె చీనాతురుష్క దేశమునందలిది ఘనమైనది. సింకోనా చెట్లలో ముదురుచెట్లయొక్క బెరడులో నెక్కువ క్వినీన్ యుండును. మనుష్యులు పెంచెడి డిజిటాలిస్ యందు కంటె సహజముగా దానియంతట నది విరివిగా బెరుగునట్టి డిజిటాలిస్ యొక్కవ చురుకుగా బనిచేయును.

ఔషధ లక్షణములు.

వస్తుగుణదీపిక యందలి యీ భాగము మిక్కిలి యుపయోగమైయున్నది. గ్రంథమునందు జదివి ఔషధలక్షణముల నేర్చుకొనుటకంటె మూలికలను స్వయముగ బరీక్షించి వాటియొక్క గుర్తులను దెలిసికొనుట శ్రేష్ఠము. ఈ క్రింది పరీక్షా పద్ధతుల గమనింపనగును:—(1) పదార్థపరీక్ష (2) రసాయన పరీక్ష.

పదార్థపరీక్ష.

1. చూచుట కెట్లుండును? ఘనపదార్థమా, ద్రవపదార్థమా—లేక – భస్మమా? ఘనపదార్థమైనయెడల, ఆకారము, పొడుగు, మందము, చిక్కదనము – యెట్లుండును? భస్మమైనయెడల మెరయుచుండునా–లేక –స్ఫటికాకారముగ నుండునా? స్ఫటికాకారమైనయెడల స్ఫటికములయొక్క స్వభావ మెట్లుండును?

2. వర్ణము. గంధకమువలె పసుపువర్ణముగ నుండునా? క్వినిన్‌వలె తెల్లగా నుండునా? మెర్క్యూరీ అయొడైడ్ వలె యెర్రగా నుండునా? బొగ్గువలె నల్లగా నుండునా? కాపర్ సల్ఫేట్ (మైలుతుత్తము) వలె నీలవర్ణముగ నుండునా? యాలకు ఆరఖువలె ఆకు పచ్చవర్ణముగ నుండునా! ఈథర్ వలె నిర్వర్ణమైయుండునా? ఈవిధముగ వర్ణమును బరీక్షించి తెలిసికొనవలయును.

3. బరువు. లెడ్ ఆక్సైడ్‌వలె బరువుగా నుండునా — లేక — మెగ్నీసియా వలె తేలికగా నుండునా?

4. వాసన:—వాసనను వర్ణించుట మిగుల కష్టము. కాడ్‌లివరు ఆయిల్ చేప వాసనగ నుండును; ఇంగువగాని యాలకగింజలుగాని ఘాటైనవాసనను గలిగియుండును. రోజ్ (గులాబి) సువాసనగ నుండును: అయొడోఫారం డోకును పుట్టించు వాసనను గలిగియుండును; ఓపియం (నల్లమందు)యొక్క— వాసన వర్ణింపనక్కరలేకుండగనే దాని వాసనను దెలిసికొననగును. ఇదే విధముగ కొన్ని కొన్ని ఔషధములకు కొన్ని కొన్ని ప్రత్యేకమగు వాసన లుండును. వాటివాసనను బట్టియే వాటిని గురింప వచ్చును. ఉ. అమ్మోనియా, ఈథర్, క్లోరోఫారం, ఆసిటిక్ ఆసిడ్, హైడ్రోసియానిక్ ఆసిడ్, కార్బాలిక్ ఆసిడ్, కిర్రియసోట్, ఇంగువ, అయొడోఫారం, ఆమిల్ నైట్రైట్, ఓపియం, వెలీరియన్, చాల ప్రధాన తైలములు మొదలైనవి.

5. రుచి:—రుచినిగూడ వర్ణించుట తేలికైనదికాదు. చక్కరవలె తియ్యగా నుండును; టార్టారిక్ ఆసిడ్‌వలెగాని వినిగర్‌వలెగాని పుల్లగానుండును; ఉప్పువలె ఉప్పగానుండును; నేలవేమువలెగాని క్వినిన్‌వలెగాని చేదుగా నుండును; ఆవపిండివలెగాని మిర్చివలెగాని కారముగా నుండును.

6. నీరు మొదలగు వాటిలో వేసిన కరగెడి గుణము (Solubility).

ఈ కరగెడి గుణమునుగూర్చి ప్రతి వైద్యుడును దెలిసికొని యుండవలయును. ఈ సంగతిని దెలియకుండ నౌషధయోగమును నిర్ణయింప నలవికాదు. ఒకఔషధము చల్లని నీటిలో కరుగవచ్చును; ఇంకొక ఔషధము చల్లని నీటిలో కరుగక వేడినీటిలోగాని మసలెడి నీటిలోగాని కరుగవచ్చును; మరియొక ఔషధము నీటిలో సెంత మాత్రమును కరుగక ఆల్కహాల్‌లోగాని, క్లోరోఫారంలోగాని, ఈథర్‌లోగాని, ఆయిల్‌లోగాని, గ్లిసరీన్‌లోగాని కరుగవచ్చును. ఇందును గురించి ప్రత్యేక సూత్రమును ని యించుటకు వీలులేదు. ఔరపదార్థములయందు దాదాపుగా నన్నియు సాము

న్యముగ నీటిలో గరగును. వృక్ష సంబంధములగు పదార్థములు చాలవరకు నీటిలో గరగవు.

కొన్ని ఔషధములను గాలి దగులునట్లు పెట్టినయెడల ఆవిరి నాకర్షించి ద్రవ పదార్థము లగును. ఉ. పొటాసియం అసిటేట్, కాల్సియం క్లోరైడ్. మరికొన్ని ఔషధముల నట్లు గాలి దగులునట్లు పెట్టిన యెడల నందలి జలభాగ మావిరిగా మారి వాటిపైన గుల్లరీతిని పొడి యేర్పడును. ఉ. అమ్మోనియా కార్బనస్, సోడియం కార్బనేట్.

రసాయన సంబంధమగు పరీక్ష.

ఈ పరీక్షయు చాలవర కవసరమనియే చెప్పవచ్చునుగాని యీ గ్రంథమునం దాపరీక్షను చెలుప నవకాశము లేకున్నది. రసాయన శాస్త్రజ్ఞానము కొంతవర కవసరమై యున్నది.

ఔషధయోగ నిర్ణయ పద్ధతులు.

గ్రంథమునం దాయా సందర్భములలో గొన్ని ఔషధయోగము లియ్యబడి యున్నవి. అయినను మటికొన్నిటిని గ్రంథాంతమున జేర్చడమయినది. ఔషధయోగ మును వాగ్యుటయందు నేర్పరితన ముండవలయును. ఔషధయోగము సామాన్య ముగ 4 భాగములు గలదై యుండును; మొదటిది, ముఖ్యముగా నుపయోగింపదల చిన యౌషధము; రెండవది, మొదటి ఔషధముయొక్క కార్యకారిమమునకు సహా యము చేయునది, మూడవది, పై రెంటిలో దేనియం దైనను నేదైన దుర్గుణ ముండిన యెడల నట్టి దుర్గుణము నణచివేయునది; నాల్గవది; ఔషధమును లోనికి బుచ్చుకొను టకు అనుకూలముగ నుండునట్లు చేయునది. ఈక్రింది ఔషధయోగము నంజూవ్యా ధియం దుపయోగింపబడు చున్నది.

పొటాస్ అసిటస్ (Potass Acetas)	...	5 గ్రా॥
టింక్చర్ డిజిటాలిస్ (Tincture Digitalis)		1 గ్రా॥
సిరప్ ఆరంటి (Syrup Aurantii)		1 ఔన్సు.
జలము (Water)		8 ఔన్సులు.

4 గంటల కొకపర్యాయము 1 ఔన్సు చొ॥ పుచ్చుకొనవలయును.

పొటాస్ అసిటస్‌యందు మూత్రపిండకోపగుణమును, సాధువిరేచనగుణమును గలదు; టింక్చర్ డిజిటాలిస్‌గూడ మూత్రపిండకోపగుణమునకు సహాయము చేయును. పై రెంటివలన నేదైన జీర్ణక్రిమగుణము నెడ గలిగెడి లోపమును సిరప్ ఆరంటి సరిదిద్దుటు చేయును; వీటి నన్నిటిని లోనికి బుచ్చుకొనుటకు వీలుగ నుండునటుల జలమును గలుపవలెను. ఔషధయోగమునందు పై 4 భాగములను నూచించుటకు గాను ఔషధములయొక్క సంఖ్య ఆధిక్యముగ నుండినను నుండవచ్చును.

ఔషధయోగము నందలి ఔషధములను నియమించుటయందు మూడువిధ ములైన అసందర్భస్థితులు (Incompatibilities) సంభవించు చున్నవి. (1) రస వాదశాస్త్రసంబంధ మగునవి. (2) ఔషధములయొక్క గుణఫలితములయందు వ్యతిరేక మగునవి. (3) కలిపినను గలియనట్టివి.

ఇందు మొదటివిధమైన దానియం దుదాహరణముగ లోహము (Iron) ను ట్యానిక్ ఆసిడ్‌ను కలిగియున్న వివిధపదార్థములను దీసికొనవచ్చును; ఈ రెండును

నొకదాని పదార్థగుణమును రెండవదాని పదార్థగుణము ప్రతిహతపఱచు చున్నది. కాబట్టి ఈరెంటిని గలిపి యుపయోగింపరాదు. రెండవతరగతిదాని కుదాహరణముగ స్ట్రిక్నిన్‌ను పొటాసియం బ్రోమైడ్‌ను దీసికొనవచ్చును,

మూడవతరగతిదాని కుదాహరణముగ, బిస్మత్ సబ్ నైట్రిన్‌ను నీటిని దీసి కొనవచ్చును; ఈరెండును జిగురు (Gum) యొక్క సహాయము లేకుండ గలియనేరవు.

పైన జెప్పబడిన ఔషధయోగ సంబంధమగు నసందర్భస్థితులను గూర్చి ముఖ్యముగ జ్ఞాపియం మంచుకొనవలసినది యేమనగ — ఏ ఔషధమునుగాని వానిని గుర్తించుట కుపయోగింపబడెడి యౌషధము (Test) తోగాని, విరుగుడుగ వర్తించెడి యౌషధముతోగాని, జేర్చి యియ్యగూడదు.

ఈ క్రింద జెప్పబడిన యౌషధములు మిగుల కొద్దివాటితో గలియును గనుక వాటిని విడిగా నీటితో గలిపి యిచ్చుటయే మంచిదియున్నది:—

పొటాస్ పర్మాంగనేట్, ట్యానిక్ ఆసిడ్, గ్యాలిక్ ఆసిడ్, హైడ్రాజరీ క్లోరీడ్, పొటాసియం అయొడైడ్, లెడ్ (ప్లంబం) లవణములు, జింక్ లవణములు, అయొడిన్‌యును దాని ద్రవసంబంధములును, ఆర్జంటి నైట్రిస్, ఫెర్రియి యెట్ క్వినిన్ సిట్రిన్.

ఔషధములు — వాటితో జేర్చదగనివి.

Incompatibilities.

ఈ క్రింది ఔషధములను వాటికి నెరుపుగ బేర్కొనబడినవాటితో నియ్య గూడదు.

ఆర్సినియస్ ఆసిడ్	లైం వాటర్, ఐరన్ (లోహము) లవణములు, మెగ్నీసియం
ఆసిడ్స్ (సామాన్య ముగ నన్నియు)	క్షారపదార్థములు, ఆసిటేట్స్, లోహసంబంధమగు ఆక్సైడ్స్ (Metallic Oxides)
అల్బుమిన్	ఆసిడ్స్, స్పిరిట్, ట్యానిక్ ఆసిడ్, హైడ్రోజారీ సబ్ క్లోరీడ్
క్షారలవణములు:-	ట్యానిన్, క్షారసంబంధమగు కార్బనేట్స్, అయొడిడిన్ యును అందు సంబంధమగు మిశ్రిపదార్థములును, లైకరిస్
ఆకొనైట్స్, ఆట్రొ	(అడవిమధురము), బల మైన జిగురుపదార్థములు, క్షార
పీన్, కెఫీన్, కొ	సంబంధ మగునట్టియు అమ్మోనియా సంబంధ మగు నట్టియు
కేన్, కొడీన్,	టింక్చర్స్.
స్ట్రిక్ నిన్	
సోడా బైకార్బ	ఆసిడ్స్, ఆసిడ్ లవణములు, లోహసంబంధ మగు లవణములు,
నేట్	క్షారసంబంధ మగు లవణములు.
బిస్మత్ సబ్నై	ట్యానిన్, సల్ఫర్ (గంధకము), సల్ఫైడ్ ఆఫ్ ఆంటిమొని,
ట్రస్	క్యాలొమెల్ (రస భస్మము).
క్లోరల్ హైడ్రస్	క్షారపదారములు, అమ్మోనియం లవణములు, పొటాసియం అయొడైడ్, పొటాసియం పర్మాంగనేట్, అల్కలాల్తో గూడిన బ్రోమైడ్స్.
పొటాస్ క్లోరస్	లోహసంబంధ మగు ఆసిడ్స్, జంతుసంబంధ మగు పదార్థములు, సల్ఫర్, కార్బన్, రసభస్మము, ఫెర్రియి అయొడైడ్.
క్లోరీన్-క్లోరొఫారం వాటర్	క్షారపదార్థములు, అమ్మోనియా లవణములు, వృక్షసంబంధ మగు లవణములు, సిల్వర్ నైట్రేట్, లెడ్ లవణములు, ట్యానిన్, వృక్షసంబంధమగు జిగురు పదార్థములు, కషాయములు, టింక్చర్లు, షరబతులు, పాలు.

హెడార్రిజరీ సబ్ క్లోరీడ్	కార్బనేట్లు, లైంవాటర్, పొటాసియం అయొడైడ్, ఓపియం, వృక్షసంబంధ మగు కషాయములు, ట్యానిన్.
డిజిటాలిస్	ట్యానిన్, ప్లంబ్ అసిటస్, ఆయొడిన్, పొటాసియం అయొడైడ్, క్షారసంబంధమగు కార్బనేట్లు.
అంటిమొని	సోడా బైకార్బనస్; పొటాసియం, ఆసిడ్ టార్టరేట్.
గం (జిగురు)	ఫెర్రియి పెర్ క్లోర్, లెడ్ లవణములు, స్పిరిట్ ఈథర్ తో గూడిన టింక్చర్లు, బొరాక్సు (బెలిగారము)
అయొడిన్	అమ్మోనియా, లోహసంబంధ మగు లవణములు, స్టార్చ్ (పిండి, గంజి మొదలగునవి), కొర్రివ్వు సంబంధమగు చములరులు, క్లోరల్, గం (జిగురు), టార్రిగకంత్.
లోహసంబంధ మగు పొడి	ఆలోజ్ (మూసాంబరము), వృక్షసంబంధమగు కషాయములు; ట్యానిన్, లోహసంబంధ మగు నట్టియు క్షారసంబంధమగు నట్టియు లవణములు.
లైం వాటర్	ఆసిడ్లు, కార్బనేట్లు, అమ్మోనియా లవణములు, లోహసంబంధమగు లవణములు, టార్టరేట్లు, కషాయములు, టింక్చర్లు, ట్యానిన్.
మార్షియాయును అంటి సంబంధమగు లవణములును.	ఫెర్రియి ఆక్సైడ్, లోహసంబంధముగు లవణములు, మేంగనిజ్, సిల్వర్.
మస్క్ (కస్తూరి)	ఆసిడ్లు, ఆసిటేట్లు, ట్యానిన్, లోహ లవణములు.
సిల్వర్ నైట్రేట్	హైడ్రోక్లోరిక్, సల్ఫారిక్, ఆసిటిక్, టార్టారిక్, ఆసిడ్లును అంటి సంబంధమగు లవణములును, హైడ్రోసియానిక్ ఆసిడ్ యును అంటి సంబంధమగు మిళ్రపదార్థములును, అయొడిన్, పొటాసియం అయొడైడ్, పొటాసియం బ్రోమైడ్, సల్ఫర్, ఆంటిమొని సల్ఫైడ్.
ఆమిల్ నైట్రేట్	టింక్చర్లు, క్షారసంబంధమగు కార్బనేట్లు, రసభస్మము, లెడ్ లవణములు. లోహసంబంధమగు లవణములు, పొటాసియం అయొడైడ్.

ఓపియం (నల్లమందు) క్షారసంబంధమగు కార్బనేట్లు, లోహసంబంధమగు లవణములు, ట్యానిన్, ఆయొడిన్, క్లోరోఫారం వాటర్, నక్సు వామికా.

☞ ఓపియంయును బెలడోనాయును శరీరమునందు గలుగజేసెడి ఫలిత ములయందు వ్యతిరేకమును వహించియున్నను, యీ రెంటిని గలిపి యిచ్చుటవలన, మంచి గుణము నిచ్చినటుల చెలియుచున్నది.

పెప్సిన్ ఆల్కహాల్, టింక్చర్లు.

పొటాస్ పర్మాంగనేట్ - జంతుసంబంధ మగు పదార్థములు.

సాలిసైలిక్ ఆసిడ్ లోహబంధ మగు లవణములు, పొటాసియం అయొడైడ్.

సోడా సాలిసైలస్ లైంవాటర్.

స్ట్రోఫాంతస్ ట్యానిన్, గ్యాలిక్ ఆసిడ్.

ట్యానిక్ గం (జిగురు), లోహసంబంధమగు లవణములు, లైంవాటర్, క్షారసంబంధమగు కార్బనేట్లు, కోడిగుడ్డులోని ధాతు పదార్థము.

టార్టార్ యెమిటిక్ ఆసిడ్లు, క్షారపదార్థములు, రసఫస్మము, ట్యానిన్, రుబార్బ్, సింకోనా, గం (జిగురు), ఓపియం.

పొడర్లు — **Powders.**

కొన్నిమందులను పొడర్లరూపమున లోని కియ్యవలసియుండును. ఈపొడర్ల యం దుపయోగింపబడు పదార్థములు గడ్డలుగగాని పలుకులుగగాని యుండవచ్చును. అట్టి వాటిని మెత్తనిపొడిగ జేయుటకుగాను, ప్రత్యేకముగ రాతితో జేయబడిన చిన్న రోలును, అడుగుభాగమున రాయియును పైభాగమున కొయ్యయును గలిగియుండి చేతితో పట్టుకొనుటకు వీలుగా నుండిన చిన్నరోకలియును, అవసరమై యున్నవి. ఈ రోలుకు మార్టర్ (Mortar) అనియు రోకలికి పెజిల్ (Pestle) అనియు ప్రత్యేకనామములు గలవు. వైద్యుడు వీటిని సంపాదించవలసి యుండును.

నియోగింపబడిన ఔషధపదార్థములలో మెత్తని పొడిగ గొట్టవలసియున్న యొడల నట్టివాని మెత్తని పొడిగ జేసిన పిమ్మట, పొట్లములుగ గట్టవలసియుండును.

పొట్లములు కట్టుటకు వేరువేరు పద్ధతులుగలవు. డోవర్స్ పొడరు 5 గ్రెయిన్లు చొప్పున 12 పొట్లములను గట్టవలయునని యెంచెదము. ఇంచులకు అయిదేసి గ్రెయి

నుల నొక్కొక్కసారి తూచుకొనుచు 12½ పొట్లములను గట్టుకొనుట కొంచె మాలస్య మగు పనియైయున్నది; 60 గ్రె॥ను అనగా 1 డ్రామును నొక్కసారిగనే తూచి, 6, 12, 18, 24 మొదలగు అంకెలతో గుర్తుపెట్టబడిన రాతిపలకపైన యీపొడిని యెన్ని భాగములను చేయవలయునో ఆఅంకెవఱకును పొడుగు పెడల్పులయందును యెత్తు యందును యీపొడిని సమానపఱచి, ఆగుర్తింపబడిన భాగముల ప్రకారము పొడిని కత్తితో దీసికొని ఆదివఱకే సిద్ధముగ నుంచబడిన కాగితపు ముక్కలలో పొట్లము లను గట్టవలయును. ఇంపులకై ప్రత్యేకముగ దయారు చేయబడియుండు రాతి పలకకు స్లాబ్ (Slab) అందురు, ఈకత్తికూడ పంగుదలకు లొంగునట్టి స్వభావము గలిగి ప్రత్యేకముగ ని మందుఉపయోగములకై చేయబడియుండును, దీనికి స్పాట్యులా (Spatula) అందురు ఎక్కువ అనుభవమును గలిగినవారు తమఅలవాటును బట్టి యిట్టికొలలు అవసరము లేకుండగనే 1 డ్రామును ఒక్కసారిగనే తూచి కంటి యొక్క సహాయమునే ఉజ్జాయింపుగ విభజించుచు 12 పొట్లములను గట్టుదురు.

నియోగింపబడిన వివిధములగు లవణములను సాధ్యమైనచో రాతిపలకపైన కత్తితో గలిపినను గలుపవచ్చును.

మాత్రలు – Pills.

మాత్రలను చేయుటయందు మిక్కిలుగుటకు వీలగు పరిమాణమును వహించియుం డునటుల చేయవలయును, సామాన్యముగ 4 లేక 5 గ్రెయినులకు మించియుండ రాదు. మాత్రలను చేయుటయందు ఔషధ పదార్థములను గలియునటుల చేయుటకు గాను, యీ కిందివాటిలో దేనినైన నుపయోగింపవచ్చును:—జిగురు. సామాన్య మగు సోప్, సిరప్, స్పిరిట్, గ్లిసరీన్, మ్యూసిలేజ్ ఆఫ్ ట్రాగకంతా, యక్ట్రాక్టు ఆఫ్ జన్షన్ (Extract of Gentian).

యక్ట్రాక్టు ఆఫ్ జన్షన్ అనునది బూడిద నలుపువర్ణములు గలిగిన ముద్దగా నుండును; దీనియొక్క మోతాదు — 2 గ్రె॥ మొ॥ 8 గ్రె, మాత్రలను చేయుట కుపయోగించు నిరపాయకర మైనట్టిది.

మాత్రలను చేయుటకు యీక్రిందివిధముగ చేయబడు ప్రాక్టార్స్ పేస్టు (Proctor's Paste) అనబడు నట్టిది గూడ నుపయోగింతురు:— 1 డ్రాము ట్రాగకంతా పొడి, 3½ డ్రాముల గ్లిసరీన్, 1 డ్రాము జలము — వీటి నన్నిటిని గలుపగా నయినారయిన పేస్టు.

మాత్రలుగా జేయవలసిన పదార్థములను అవసరమైనచో మార్టరునందు బాగుగా గలియునట్లు నూరి, స్లాబ్‌పైన పౌడర్లను జేయుటకు జెప్పబడిన విధమునే చమును పఱచి, యెన్నిమాత్రలుగ జేయవలసి యుండునో అన్నిటిగ భాగించి, కుడిచేతి మొదటి రెండు లేక మూడు వేళ్ళయొక్క సంయుత మాత్రరూపము నేర్పఱచి, మాత్రలు యొకదాని కొకటి యంటుకొనకుండునట్లు సీమసున్నపు పొడిలో పొర్లించి వచ్చిన పొట్లముగ గట్టి యియ్యనగును.

మాత్రలను జేయుటయందు యీ క్రింది అంశములను గమనింపవచ్చును.

కార్బాలిక్ ఆసిడ్ (స్ఫటిక రూపమునన్నున్న దానిని) 2 గ్రైయినులను 1½ గ్రా॥ గోధుమ పిండితో గలిపిగాని, రొట్టె లోపలి మెత్తని భాగముతో గలిపిగాని, మాత్రగా జేయనగును.

కోటన్ ఆయిల్‌ను అతిమధురముయొక్క పొడితో గలిపి మాత్రగా జేయవచ్చును.

కొపేబాను మాత్రగా జేయవలెనన్న మెగ్నీసియం కార్బనేట్‌తో గలుపనగును.

ఫెర్రయి యెట్ క్వినిన్ సిట్రస్ (Ferri et Quinine Citras) ను మిక్కిలి నూత్కు పరిమాణములగు సమానమైన స్పిరిట్ తోడను నీటితోడను గలిపి మాత్రగా జేయనగును.

క్యాంఫర్‌ను అతిమధురముయొక్క పొడితో గలిపి కొంచెము జిగురును గూడ గలిపి మాత్రగా జేయవచ్చును.

మూసాంబరము (Aloes) ను స్పిరిట్‌తో గలిపి మాత్రగ జేయవచ్చును.

కాల్సియం సల్ఫైడ్‌ను లైకరిస్ (అతిమధురము) పొడితోడను టార్గకంతా పేస్టుతోడను గలిపి మాత్రగా జేయవచ్చును.

యక్స్‌ట్రాక్టులను వేటినైనను మాత్రలుగా జేయవలసి వచ్చినపుడు యక్స్‌ట్రాక్టు జన్షన్‌ను జేర్చి మాత్రగా జేయవచ్చును.

పొటాసియం అయొడైడ్‌ను కొద్దిచుక్కల నీటితో మెత్తని పేస్టుగా జేసి, లైకరిస్ పొడిని మాత్రయగుట కవసరమైన దానిని గలిపి మాత్రలుగా జేయనగును.

రుబార్బ్ పౌడర్ (Rhubarb Powder) ను దానిలో 5 వ వంతు యెత్తుగల గ్లిసరీన్‌తో గలిపి మాత్రగా జేయనగును.

ట్యానిక్ ఆసిడ్ (Tannic Acid) ను, దానిలో 5 వ వంతు యెత్తుగల గ్లిసరీన్‌ను, 10 వ వంతు యెత్తుగల జిగురును, గలిపి మాత్రగా జేయనగును.

పొటాసియం పర్మాంగనేట్ (Potassium Permanganate) ను మాత్రలుగా జేయవలసి వచ్చినపుడు, జంతు సంబంధమగు పదార్థమునకు దగిలినయెడల పాణివాయువును పెలువఱచును గావున. ని మాత్రలను బహు జాగ్రత్తతో జేయవలయును. దీనిని మెత్తని పొడిగ జేసి సాఫ్టు పేరఫిన్ తోడను హార్డు పేరఫిన్ తోడను గలిపి మాత్రలుగ జేయ నగును.

గ్యాలిక్ ఆసిడ్ (Gallic Acid) 5 గ్రెయినులను మెత్తని పొడిగా జేసి అం దొకచుక్క గ్లిసరీన్‌తో గలిపినయెడల మాత్ర చేయుటకు వీలుగ నుండును.

మిశ్రితౌషధములు – Mixtures.

మిశ్రి తౌషధములను గూర్చిన కొన్ని వివరములు గ్రంథస్థమందు వ్రాయబడి యున్నవి గాని మటికొన్ని ముఖ్యాంశముల నిచట వ్రాయడి మయినది.

క్వినీన్ సల్ఫేట్ మిశ్రి తౌషధములయందు దఱచుగ నుపయోగించబడుచున్నది. ఒకప్పుడు కొంచెము షరబతుతోడను జలముతోడను మాత్రమే నియోగింపబడు చున్నది. ఇట్టి సందర్భమున నౌషధమును గలిపి మటియు బుచ్చుకొను నటుల నియోగింపవలయును; లేనితో క్వినీన్ పొడి అడుగున జేరి చివరి మోతాదునందు మాత్రమే యావత్తును రా నగును.

క్వినీన్, మిశ్రితౌషధమునందు గలియవలయు నన్న, అదివరకే ఆసిడ్ (సల్ఫూరిక్ ఆసిడ్) తో గలుపబడి యున్న జలమునందు దీనిని గలుపవలయును; అంతియే గాని బలమైన ఆసిడ్‌లో దీనిని గలుపగూడదు; దీనిని గలుపుటకు ముందుగనే ఆసిడ్‌ను విరిపైన నీటిలో గలిపి యుండవలయును.

క్వినీన్‌ను, టింక్చర్లతోడనుగాని, స్పిరిట్ ఈతర్ నైట్రస్‌తోడనుగాని, యితర సంబంధములతోడను గాని యిచ్చునపుడు, గ్లిసరిక్ సిరప్ జలములను గూడ చ్యుతమ్మును. ఇట్టి సందర్భమునందు నియోగింపబడిన టింక్చర్ మొదలగు

స్పిరిట్ సంబంధములందు క్వినీన్‌ను గలిపి, మిళిత మైన పిమ్మట గ్లిసరీన్‌ను సిరప్‌ను గలిపి, అట్టుతరువాత జలమును గ్రమక్రమముగ గలుపవలయును; ఇట్లు చేయుట వలన మిశ్రితౌషధము మడ్డిగ నుండక పరిశుభ్రతను వహించి రోగికి హితవుగ గన బడును.

క్షారపదార్థములు, స్పిరిట్‌స్ అమ్మోనియా ఆరోమేటిక్ మొదలగువాటితో క్వినీన్ కలియదు; ఇట్టి విషయములలో గొంచెము జిగురును గూడా కలుపుట మంచిది.

ఘనపదార్థములు మిశ్రితౌషధము నందు నియోగింప బడినయెడల వీటిని విడిగా మార్టరు నందు నీటితో గలిపి, పిమ్మట మందులో గలుపుట మంచిదై యున్నది.

టర్పన్‌టీన్‌ను గలుపవలసి వచ్చినపుడు, ఒక్కొక ఔన్సు టర్పన్‌టీన్‌కు ఒక్కొక గ్రుడ్డులోని పసుపు భాగమును గలిపి మార్టరునందు నూరిన యెడల గలిసి పోవును.

ఆల్మండ్ ఆయిల్ (బాదం నూనె) ను కొంచెము లైకర్ పొటాస్‌తో గలి పిన యెడల, లోనికి బుచ్చుకొనుటకు వీలుగ నుండునట్టుల జేయవచ్చును.

ఏదైన చమురులను లోనికి బుచ్చుకొనుటకు వీలుగ నుండునట్టుల జేసికొనుటకు ప్రతి ½ ఔన్సు చమురునకును 5 మినిమల టింక్చర్ సెనిగా (Tincture Senega) గలుపనగును.

లినిమెంట్స్ (తైలములు) – Liniments.

శరీరముపై రుద్దుటకు నియోగింపబడిన తైలము లినిమెంట్ అనబడును. దీనిని పైన రాయుటకు మాత్రమే ఉపయోగింతురు. దీనిని అరచేతులో కొంచెముగ వేసికొని అస్వస్థతాభాగమున నింకిపోవునటుల రుద్దవలయును; మతికొంచెముగ వేసికొని మఱల రుద్దవచ్చును. ఈ లినిమెంట్లలో నానేకములు మెత్తని సలములయందు దాకినయెడల రేగుదలను మంటను గలుగజేయును గనుక దీని నుపయోగించిన పెనుక చేతులను శుభ్రముగ గడుగుకొనవలయును. లినిమెంట్లలో గొన్నిటిని — అనగా అయొడిన్ లినిమెంట్ మాదిరివి — కుంచె (Brush) తో పైన రాయవలయునే గాని రుద్దగూడదు. లినిమెంట్లను యెన్నడును లోనికి బుచ్చుకొనరాదు. ఇందులకై తగుజాగ్రతను బుచ్చుకొనుటకుగాను, యీ మందుబుడ్డి పైని "పైన రాయుటకు మాత్రమే" అని చీటిని అంటించి యుండుట మంచిదై యున్నది.

ఆయింటు మెంట్సు—Ointments.

గ్రంథమునందు "అంగ్యుయెంటం" అని చెప్పబడిన వన్నియు ఆయింట్ మెంట్లు అని తలచవలయును. ఆయింట్ మెంట్ల యందలి పదార్థములను శరీరమునందు యింకునట్లు చేయుటకుగాను బాగుగా రుద్దవలయును; కొఱకు వ్యాధియందు రస మును శరీరములో జేర్చుటకుగాను రససంబంధమగు ఆయింట్ మెంటును రుద్దుట యొక పద్ధతియై యున్నది. ఇట్లు రుద్దుటకు గజ్జలోను చంకలోను మంచిస్థలమై యున్నది. ఆయింట్ మెంటును గొంచెముగ దీసికొని దినమున కొక సారిగాని రెండుసారులుగాని నెమ్మదిగను నిలుకడతోగూడిన యొత్తిడితోడను రుద్దవలయును. రుద్దుట అయిన పిమ్మట, గుడ్డలకు దాకకుండునటులను శరీరమునం దింకుట కనుకూలముగ నుండు నటులను ఫ్లానల్ గుడ్డను బైన జుట్టవలయును. రససంబంధమగు గుణములు యేమి యైన గనబడిన వెంటనే యిట్లు రుద్దుటను నిలిపివేయ వలయును.

రెండు ఆయింట్ మెంట్లనుగాని, ఒక ఆయింట్ మెంటును ఒకద్రవపదార్థమును గాని, కలుపవలసి వచ్చినపుడు — తూనికల ప్రకారము దీసికొని స్పాట్యులాతో స్లాబ్‌పైన గలుపవలను; కొన్నివిషయములలో యక్ట్రాక్టులను, పౌడర్లను మొరు ముగ నుండెడి పదార్థములను, నూరి ఆయింట్ మెంట్లుగా జేయవలసి వచ్చినపుడు, మార్టర్‌లో వేసి నూరుట మిక్కిలి అవసరమైయున్నది; లేనిచో ఆయింట్ మెంటుకు వలసిన మెత్తదనము రానేరదు.

———

ఆంగ్లేయపదముల నిరూపణములు.

డికాక్షన్ (కషాయము) — Decoction.

కషాయముగ గాచవలసియున్న పదార్థములను తూనిక ప్రకారము నీటిలో వేసి, మూతపెట్టి, కాచి, పిమ్మట వడపోయవలయును.

ఇన్‌ఫ్యూజన్ — Infusion.

ఇన్‌ఫ్యూజన్‌ను జేయదలచిన పదార్థమును మిరుమైన పొడిగ గొట్టి, ఉడుకు నిళ్లను యిందుపైన బోసి కొంచెముసేపు ఉంచి వడపోయవలెను; సామాన్యముగ నిట్లు చేయబడున వన్నియు వృక్షసంబంధమైనవై యుండును; కలంబానుండి ఇన్‌ఫ్యూజన్‌ను దయారుచేయుటకు మాత్రము చల్లని నిళ్లను బోయవలసి యుండును; ఇందువలన నందలి పిండిపదార్థము గలియనియ్య బడదు.

సొల్యూషన్ — Solution.

ఏదైన నొక ఘనపదార్థ మొక ద్రవపదార్థము నందు గలియునట్లు చేయబడెడి దానికి సొల్యూషన్ అందురు. ఇట్టి స్థితియందు కొన్ని విషయములలో వేడిమియు కొన్ని విషయములలో జల్లదనమును, గలుగును. కొన్ని సందర్భములలో రసవాద సంబంధమగు మార్పులుగూడ గలుగుచుండును. సిరప్ (షరబతు) లో చక్కెర మిళితమైయుండి, మరల ని సొల్యూషనును మరగగాచిన యెడల చక్కెరను విడదీయ నగును. దీనిని "సింపిల్ సొల్యూషన్" (Simple Solution) అందురు; రసవాద సంబంధమగు మార్పులు కలిగి మఱల నిట్లు విడదీయుటకు వీలులేనట్టి దానికి "కెమికల్ సొల్యూషన్" (Chemical Solution) అందురు. వేడిచేయుటవలన ఘన పదార్థము త్వరితముగ కలిసిపోవును.

ఆల్టరెటివులు — Alteratives.

కొన్ని ఔషధములను లోని కిచ్చుటవలన నే అవయవములపైన నెట్టిపని చేయునదియు వివరములను గనుగొన వీలులేకుండ నుండి మంచిఫలితమును మాత్రమే గనబరచును. ఇట్టి ఔషధములకు ఆల్టరెటివులు అందురు. ఉ॥ ఆంటిమొని, మెర్క్యూరీ, ఆర్సెనిక్ (పాషాణము), అయొడిన్, కాల్చికం — యును, వీటితో జేయబడిన ఔషధములును.

అనాఫ్రోడిజియాక్స్ — Anaphrodisiacs.

సంభోగావయవములను బలహీన పఱచునట్టివాటికి యీ పేరుగలదు. ఉ॥ క్యాంఫర్ (హరళకర్పూరము), పొటాసియం బ్రోమైడ్, టొబ్యాకో (పొగాకు), కోనియం, సోడియం అయొడైడ్, పొటాసియం అయొడైడ్.

ఆఫ్రోడిజియాక్స్ — Aphrodisiacs.

సంభోగశక్తి బలపఱచి, సంభోగావయవములకు ఉద్రేకితను గలుగజేయు నట్టివాటికి యీ పేరు కలదు. ఉ॥ ఫాస్ఫరస్, కాంతారిడిస్, స్ట్రిక్నిన్, డామియానా, కెనెబిస్ ఇండికా, యోహింబీన్ మొదలైనవి.

ఆస్ట్రింజెంట్స్ — Astringents.

గిలటీన్ (జాంతవము)ను ఆల్బుమిన్ (ధాతుపదార్థము)ను పేరుకొనునట్లు చేయుటవలన, స్నాయువులను ముడుచుకొనునట్లుచేసి, ఆల్కలను, ఘనీభవింప జేయునట్టి యౌషధములకు ఆస్ట్రింజెట్లు అనిపేరు. ఉ॥ ట్యానిక్ ఆసిడ్, గ్యాలిక్

ఆసిడ్, ఆలం, క్రియసోట్, లోహసంబంధ మగు ఆసిడ్లు, విశేష మగు లోహసం బంధమగు లవణములు.

టానిక్స్ (బలవర్ధకౌషధములు) — Tonics.

ఏ అవయవము పైన బనిచేసి ఆ యవయవమునకు బలమును గలుగజేయుట కుప యోగింపబడునో ఆ యవయవముతో సంబంధించినంతవఱకు నొక యౌషధము బల వర్ధకౌషధము (టానిక్) అని పిలువబడుచున్నది. వృత్తసంబంధమగు చేదు పదా ర్థము లన్నియును జీర్ణకారులును జీర్ణాశయసంబంధమున బలవర్ధకౌషధము లనబడు చున్నవి. సుషుమ్న (Spinal Cord) పైన బనిచేయు స్ట్రిక్నిన్ యును, గుండెపైన బనిచేయు డిజిటాలిస్ యును, నరములపైన బనిచేయు క్వినిన్ యును పెలీరియన్ సం బంధములును, స్నాయువులపైన బనిచేయు ట్యానిక్ ఆసిడ్ యును, రక్తముపైన బని చేయు లోహము మొదలైనవియును,—ఆయా సంబంధములగు బలవర్ధకౌషధము లన బడుచున్నవి.

రోగిని బరీక్షించుట.

రోగిని రెండు విధముల బరీక్షించవచ్చును. మొదటి పద్ధతి యేమన — రోగిని స్వయముగా బ్రిశ్నించి తన వ్యాధి యెట్టిదో, తన ఆరోగ్యమునం దెన్నిదినముల నుండి యేమార్పులు కలిగినవో, యేయే అవయవములయం దేయే బాధ కలిగియున్న దో — యీ మొదలగు సంగతుల దెలిసికొనవలయును. ఈ విషయముల నన్నిటిని దెలిసికొనిన పిమ్మట శరీరమును బరీక్షించి అస్వస్థత కగు మరికొన్ని గుర్తులను దెలిసి కొనవచ్చును. సంపూర్ణ వ్యాధినిదానము నందు రోగి యొక్క— స్వచరిత్రినేగాక కుటుంబచరిత్రిను గూడ — అనగా కుటుంబమునందలి పూర్వీకులలో నే ప్రత్యేక వ్యాధికైనను నుద్యుక్తత యుండియున్న సంగతిని గూడ — విచారింపవలయును. ఈ రెండువిధములగు బరీక్షలను సలిపిన పిమ్మట వ్యాధినిగూర్చి కొంతవరకు వివరముల దెలిసికొనవచ్చును.

శరీరముయొక్క దృష్టిపరీక్ష.

శరీరమేగాని, యే ప్రత్యేకావయవముగాని స్వాభావికముగ నుండు రీతిని మారియున్నదా? శరీరాకారము, వర్ణము, పరిమాణము మొదలైనవానిలో అస్వాభావికముగ నేదైన గనబడుచున్నవా?

శరీరపు బరువు.

చాల వ్యాధులలో శరీరపు బరువు మారుచుండును. అప్పుడప్పుడు గొను తూనికలలో బరువు హెచ్చుచున్నదా? తగ్గుచున్నదా? బరువు హెచ్చుచుండిన యెడల సామాన్యగతులలో నారోగ్యమునే సూచించును; తగ్గుచుండిన యెడల వ్యాధి హితమని గ్రహింప వలయును. ఈ క్రింది పట్టికనుబట్టి మనిషియొక్క— యెంత యెత్తున కెంత బరువుండవలసినదియు సిద్ధాంతీకరింపబడినది.

ఆ. అం.		ఆ. అం.			
4 – 6	నుండి	5 – 0	యెత్తువరకు	బరువు సుమారు	92 పౌనులు.
5 – 0	,,	5 – 1	,,	,,	115 ,,
5 – 2	,,	5 – 3	,,	,,	127 ,,
5 – 4	,,	5 – 5	,,	,,	139 ,,
5 – 6	,,	5 – 7	,,	,,	144 ,,
5 – 8	,,	5 – 9	,,	,,	157 ,,

అ. అం.	అ. అం.		
5 –10 నుండి	5 –11 యెత్తువరకు బరువు ఔన్సుమారు	170	పౌనులు.
5 –11 ,,	6 – 0 ,, ,,	177	,,
6 – 0 ,,	పై యెత్తుకు ,,	218	,,

ఈ తూకములయందు దుస్తులయొక్క బరువు కలిసి యుండదు. 45 సంవత్సరముల వయసువరకు తూకము కొంచెము హెచ్చుచుండ వలయును.

అవయవ సౌష్ఠవము.

కొందరు మనుష్యులు యెముకల పోగువలె నుందురు. కొందరు స్నాయు పటుత్వమును గలిగి దార్ఢ్యముగ గనబడుచుందురు. కొందరు వదులైన స్నాయువులను గలిగి తాకుటకు మెత్తగనుండి స్నాయుపటుత్వము తక్కువగనుండి బలిసినట్లు కన బడుచుందురు. ఇందు మొదటితరగతివారు సామాన్యముగ వ్యాధిదూరులుగ నుందురు. రెండవ తరగతివారు తరచు వ్యాధుల కుద్యుక్తులుగ నుందురు.

వర్ణము.

శరీరవర్ణము పాలిపోయి యుండినయెడల రక్తపరిమాణమునందు లోపమును గాని రక్తశ్రేష్ఠతయందు లోపమునుగాని నూచించును. ఈ సందర్భమున అజీర్ణవ్యాధి గాని, మూత్రాశయసంబంధమగు వ్యాధిగాని రక్తసంబంధమగు నితరమగు వ్యాధి యొద్ది యైనగాని యుండినట్లు నూచించును. పసుపువర్ణము పచ్చకామలవ్యాధిని నూచించును; యీ పసుపువర్ణము కండ్లలో నెక్కువగ గనిపించును. నీలవర్ణము శ్వాసకోశాస్వస్థతను నూచింపవచ్చును.

నంజు వాపులు.

ఈ వాపులు తరచుగా పాదములపైనను చీలమండలయొద్దను గనబడుచుండును. ఆయాభాగములలో వేలితో గొంచె మొత్తి వేలును దీసినయెడల గుంట పడియుండి క్రమముగా మరల నాగుంట పూడిపోవును. కంటి కడుగురెప్ప క్రింద నట్టివాపు గనబడినయెడల నట్టిస్థితి మూత్రాశయవ్యాధిఫలితమై యుండును. ఉదరము విజృంభించి యున్నయెడల నంజువ్యాధిని నూచించును.

ముఖపైఖరి.

ముఖపైఖరినిబట్టి వ్యాధియొక్కస్థితిని జాలవరకు గ్రహింపవచ్చును. శరీర వర్ణమునుగూర్చి పైన చెప్పబడియే యున్నది. కొద్ది కొద్దిగా వచ్చుచుండెడి జ్వరము

అలో ముఖమునం బెట్టి చురుకుదనమును లేక, నిర్విశేషముగ నుండవచ్చును. ముఖము యొక్క యొక పైపున నెట్టి ముడతలు లేక రెండవ పైపున ముడత లుండవచ్చును. ఈలక్షణము పక్షవాతమును సూచించును. ఓరగా జూచు నెడల మెదడు వ్యాధిని సూచించును. మిడిగ్రుడ్లు గండమాలా (Goitre) వ్యాధిని సూచించును.

తీరు.

నిల్చుండు, కూర్చుండు, చేతులు కాళ్లు ముడుచుకొనియుండు— స్థితులనుబట్టి కొన్ని వ్యాధిగతులను దెలిసికొనవచ్చును. ఉదరభాగము వాచియున్న యెడల నిట్లు ముడుచుకొనుట తటస్థించును. మరియు బిడ్డలయందు పెన్ను పాముతో సంబంధించిన వ్యాధి యున్న యెడల తలను, మెడను, భుజములను గదపకుండ నుందురు.

శరీర వేడిమి.

శరీరవేడిమి యొకేసారిగ 103, 104 డిగ్రీలకు పోచ్చి ప్రారంభజ్వరము వచ్చినపుడు సామాన్యముగ నిది చలిజ్వరమో, లేక న్యుమోనియా జ్వరమో అయి యుండును. శ్వాసకోశాస్వస్థత గనబడినచో న్యుమోనియా జ్వరముగ నెంచవచ్చును. ఇంతియేగాకుండ న్యుమోనియాజ్వరమునందు యీ తీవ్రజ్వరము యొకేపట్టుగ నుండును. చలిజ్వరమునందు జ్వరము పూర్తిగా విడిచి మరల వచ్చుచుండును. ఈ రెంటికిని భేద మిదియే. ఆరోగ్యస్థితియందు శరీర వేడిమి 98.4 డిగ్రీలు అయియున్నది. 105 డిగ్రీలు గాని అంతకుమించిగాని శరీరవేడిమి యుండియున్నపుడు అత్యుగ్రత జ్వర మనబడును, 104 డిగ్రీలు ఉగ్రతజ్వరము; 102.6 డిగ్రీలు జ్వర మనబడును; 100.4 కొద్ది జ్వరము; 98.4 ఆరోగ్యమందలి వేడిమి; 97·8 ప్రమాణము కంటె తక్కువ; 96.8 కి తక్కువ క్షీణస్థితిని సూచించును; ఈ పైకొలతలు తెర్మామెటరును చంకలో బెట్టి చూచుటవలన గనగనును. శరీర వేడిమిని కచ్చితముగ కనుగొనవలె నన్న తెర్మామెటరును అసనమునందు బెట్టి పరీక్షించవలెను. శరీరవేడిమి 105 డిగ్రీలకు మించియున్నపుడు ప్రాణాపాయమని గుర్తెరుగ వలయును. 101 గాని దాని సమీపవేడిమిగాని పట్టుగా నొకేరీతిగా నున్నపుడు శ్వాసకోశాస్వస్థత యుండియున్న దేమో యని అనుమానించవలసి వచ్చును. శరీరవేడిమిని ఉదయమునను సాయంకాల మునను ప్రతిదినమునను ఒకేగంటకు దీసికొనుచు వ్యాధియొక్క నడకను గుర్తెరుగ వలయును.

నాడీ.

నాడియొక్క ప్రాముఖ్యత శరీరవేడిమికి పిమ్మట నేర్పడుచున్నది. నాడిని మణికట్టు యొద్ద బరీక్షింప నగును.

నాడియొక్క పరీక్షయందు నాలుగంశములను గమనింపవలయును. (1) నాడియొక్క కొట్టుకొనుట యందలి తఱచుదనము (తఱచుగా కొట్టుకొనుట) (2) నాడియొక్క పరిమాణము (3) నాడియొక్క ఒత్తిడి కణగు గుణము (4) నాడియొక్క కర్కశత.

(1) నాడియొక్క తఱచుదనము (Frequeney).

ఒక్క కాలపరిమాణములో లెక్కింపనగు దెబ్బలయొక్క సంఖ్యనుబట్టి నాడియొక్క తఱచుదనము గుర్తింపబడుచున్నది.

1. శరీరవేడిమి అధికమైనకొలదియు నాడియొక్క చురుకుదన మధికమై యుండును; శరీరము నిరసనస్థితియం దున్నపుడును నాడియొక్క తఱచుదన మధికముగ నుండును. శరీరవేడిమి నిలుకడగ నుండి యున్నప్పుడుగాని, శరీరవేడిమి తగ్గుదల నందుచున్నపుడుగాని, నాడియొక్క కొట్టుకొనుట దినదిన మధికమగుచుండిన యెడల గుండెయొక్క కార్యకర్కశత చెడిపోవుచున్నదని గర్హింపవలయును.

2. పిత్తము రక్తమునందు గలిసి ప్రకోపము నందుచున్నపుడుగాని, మఱియే దైన విషము రక్తప్రకోపమునందు గలిసినపుడుగాని, నాడి మందమై యుండును. నిరసనస్థితియందున్న వృద్ధవయస్కులలో నాడి యీస్థితి నందియుండును.

3. ఒకప్పుడు నాడి యెడతెగకుండ కొట్టుకొనుచు పరిమాణము నందు హీనమై లెక్కపెట్టుటకు వీలులేకుండ నుండును. ఒక దెబ్బకును మరియొక దెబ్బ కును నుండెడి మధ్యకాలము గుర్తించుటకు వీలులేక దెబ్బలను లెక్కపెట్టుటకు వీలులేకుండ నుండును. రక్తనాళమునం దొకవిధమగు వణకుదనమును మాత్రమే గమనించుటకు వీలుగనుండును. మరణావస్థయం దున్నవారలయం దీ విధమగు నాడిని గనిపెట్టవచ్చును.

(2) నాడియొక్క పరిమాణము (Size)

ఈ విషయమున నాడిసంబంధమగు రక్తనాళము యొక్క పరిమాణమును, దెబ్బయొక్క పరిమాణమును, గుర్తింపవలయును.

నాడి, వ్రేలికి ప్రమాణస్థితికంటె నెక్కువ విస్తరింపు నందినటుల కనబడిన యెడల విశాలత్వగతి నందియుండినటుల దెప్పనగును. (Large Pulse). జ్వరగతుల యం దిట్లుండును.

నాడి, వ్రేలికి పరిమాణస్థితికంటె దక్కువగ గనిపించిన యెడల క్షీణగతి నందియుండినటుల జెప్పవచ్చును (Small Pulse). ఈస్థితియందు పరిశుద్ధరక్తనాళములలో నుండవలసినంత పూర్ణమగురక్తమును ప్రిచారమునం దుంచకపోవుటచే, గుండె దుర్బలత్వము నందుచున్నదని తెలిసికొనుటకు గుర్తుగ నెంచవలయును. ఒక్కొక్కప్పుడు మంచి ఆరోగ్యమునం దున్నవారలకు నిట్టి విధమగు నాడి ఉండి ఉండుటను మనము మరువరాదు. మూత్రిగ్రింథి యొక్క అస్వస్థతయందును నిట్టివిధమగు నాడిని గనుగొనవచ్చును. అసందర్భమునందు దీనిని గుండెయొక్క అస్వస్థతాఫలితమని యెంచదగదు. ఈవిధమగు నాడియందే దారమువలె సన్నగ నుండునట్టిది బహు అపాయస్థితిని సూచించును. (Thready Pulse).

(3) ఒత్తినచో నణగునట్టి స్థితి — Compressibility.

నాడి గట్టిగ నున్నదా? మృదువుగ నున్నదా? (Hard pulse or Soft pulse)? అనగా నాడి కొట్టుకొనుటను నిలుపుచేయుటకు గట్టిగ నొత్తవలయునా లేక తేలికగ నొత్తవలయునా?

మూత్రిగ్రింథులు వాపుదల నందియున్న స్థితియందు నాడి గట్టిగ నుండును; ఈగతియందు పరిశుద్ధరక్తనాళములలో రక్తము పూర్ణముగ నిండియుండును. ఈ కారణమున దెబ్బయొక్క పరిమాణము చిన్నదిగ నుండును. ఈ దెబ్బను ఆపు చేయుటకు గట్టిగ నణచిపెట్టవలసి యుండును (Hard pulse). మృదువునాడి యనగా వ్రేళ్లతో నదిమినయెడల బహుతేలికగా నాగిపోవునట్టిది. ఈస్థితి గుండె యొక్క దుర్బలత్వమును సూచించుచు, శుద్ధరక్తనాళములు విస్తరింపునందుటకు వలసి నంత రక్తమును గుండె పంపుటలేదని తెలిసికొననగును. (Soft pulse.)

ద్విత్వనాడి:— మృదువునాడియందు జేరియున్న మరియొక విధమైనది ద్విత్వ నాడి యనబడుచున్నది. ద్విత్వనాడియందు రెండుదెబ్బ లుండును. ఈవిధమగు నాడి సన్నిపాతజ్వరము (Typhoid Fever) యొక్క అంత్యగతులయందు దఱచుగ గనబడును. మణికట్టుయొద్ద ప్రథమదెబ్బయందును మొదటగ పెద్ద దెబ్బయును పిమ్మట చిన్న దెబ్బయును గనబడును; ఈ రెండుదెబ్బలను గలిపి యొకటిగనే గమనించవలయును; ఒక్కొకప్పుడు పరిమాణమునం దీ రెండుదెబ్బలును సమానముగా నుండుటచే గొందరు వాటిని రెండింటిగా లెక్కించి పొరబడవచ్చును. ఇట్టి అనుమాన మున్నపుడు గుండెదెబ్బలను లెక్కించుటచే ననుమానమును దీర్చుకొనవచ్చును. మృదువునాడి యందువలెనే ఈస్థితియందును శుద్ధరక్తనాళములు అసరిపూర్ణముగ

రక్తపూరితము లగుటచే నిద్విత్వనాడి కలుగుచున్నది. ఇది యెల్లప్పుడును అపాయమును సూచింపనేరదు. (Dicrotic pulse).

(4) క్రమత దప్పిన నాడి.

1. నాడియొక్క— దెబ్బ ఒకటి బలముగను రెండవది దుర్బలముగను, లేక మొదటిది దుర్బలముగను రెండవది బలముగను నుండి యిదేవిధముగ నడచుచుండును.

2. నాడియొక్క— యొక దెబ్బకును పిమ్మటి దెబ్బకును నుండెడి మధ్యకాలము భేదించుచుండుట; ఒకసారి త్వరితముగ గొట్టుకొనుచు మరియొకసారి నెమ్మదిగ గొట్టుకొనును.

దీనిని మిగుల అపాయస్థితిగ నెంచనగును. శ్వాససంబంధమగు వ్యాధియందు ఈవిధమగు నాడి జనింపవచ్చును.

ఒక్కొక్కప్పుడు మధ్య నొక దెబ్బ నిలచిపో వచ్చును. అజీర్ణమునందును పొగచుట్టను విశేషముగ గాల్చుటవలనను, నిస్థిల కలుగవచ్చును గాన నిస్థిల నెల్లప్పుడును నపాయకరముగ నెంచ దగదు (Intermittent Pulse).

నాడికొట్టుకొనుట విశేషముగనుండి, క్షీణగతి నందియుండి, మృదుత్వము నం దతిశయముగ నున్నయెడల, గుండెయొక్క— దుర్బలత అధికముగనుచున్నదనియు రోగియొక్కస్థితి మిగుల అపాయకరమగుచున్నదనియు దెలియవలయును.

మరికొన్ని పరిశోధనలు.

రోగిని చూచినవెంటనే చేతియందు నాడినిగాని, లోపలనున్న బాధలనుగాని బరీక్షింప బ్రయత్నింపకుండ, ముఖమును, ముఖమునందుండు కళలను, బరీక్షింప వలెను. వ్యాధి 10, 15 రోజుల నుండి బాధించుచున్నను ముఖమునందు కళ తగ్గియుండకపోవచ్చును. 4 రోజులనుండి మాత్రమే వ్యాధి బాధపెట్టుచున్నను రోగి మిక్కిలి డస్సిపోయి, ముఖవర్చస్సు ఎక్కువగ మారి, వ్యాధి ప్రబలముగ నున్నదను నంశమును స్పష్టపరచును.

నాలుక చాపించి చూచినయెడల మటికొన్ని యంశములు తేటపడగలవు. విషమజ్వరములలో నాలుక మెత్తగను, ఎర్రగను, ద్రవముతో గూడినదిగను ఉండక అనేక మార్పులను గలిగియుండును. ఈమార్పుల స్వభావమును, వాని యర్థమును వ్యాధి నిదాన విమర్శయందు తెచ్చును.

సామాన్యముగ జను లెల్లరు నిమిషమునకు 18 సార్లు ఊపిరిని వదలి, ఊపిరిని బీల్చుకొనుచుండ, జ్వరపీడితులగు రోగులు 25, 30 సార్లు పీల్చెదరు. కాని కొన్ని సమయములందు ఎక్కువసార్లు ఊపిరిని దీసికొనుటయేగాక, ఉచ్ఛ్వాస నిశ్వాసములలో నెక్కువ శ్రమను పొందుదురు. ఈ యాధిక్యశ్రమకు ముఖ్యనిదర్శనము ముక్కుల నెగరవేయుట.

హృదయశోధన.

పెన్నెముకచేతను ప్రక్కఎముకలచేతను గూడియున్న పంజరములో మూడు ముఖ్యావయవములు కలవు. వీనిలో నొకటి గుండె; మఱియు రెండు ఊపిరితిత్తులు కలవు.

1. గుండెపరీక్ష.

గుండె, 2 వ ప్రక్క ఎముకనుండి 5 వ ఎముకవరకు, వ్యాపించియుండును; కుడిపైపున మధ్యఎముకనుండి $\frac{3}{4}$ అంగుళము కుడిపైపున కుండును. ఎడమ పైపున స్తనాగ్రమునుండి యన్నగ నిలువుగీత గీచినయెడల ఏ గీతను దాటదు. గుండె ఎప్పుడును గొట్టుకొనుచుండును; అనగా చిన్నదయి పెద్దదగుచుండును. ఇట్లు నిమిషమునకు 72 సార్లు కొట్టుకొనుచు, కొట్టుకొనునపు డెల్ల దీనియగ్రము ఎదురుగొమ్మునకు దగులును. కాని లోపల ఈ అవయవ మిమార్పులను పొందుచున్నట్లు ఎవరిమట్టుకు వారికి గోచరము కానేరదు. విశేషముగ ప్రయాసపడినపుడుగాని, లేక భయమును సంక్షోభము చెందినపుడుగాని, గుండె ఎదురుగొమ్మునపై గొట్టుకొనుచున్నట్లు మనకు దెలియును. తదితరసమయములయం దిట్లు గోచరమగుట ఆరోగ్యలక్షణము కాదు. ఆరోగ్యస్థితిలో హృదయముపై ఎడమపైపున 5, 6 ప్రక్కయెముకలమధ్యను, స్తనాగ్రము గుండ గీచిన నిలువుగీతకు అరంగుళము లోపుగను బొటమనవ్రేలుపెట్టి చూచిన, గుండె ఎదురుగొమ్మునపై గొట్టుకొనుట తెలియును. ఈస్థానము ఇంకను కిందికిగాని, లేక యింకను ఎడమపైపునకుగాని బోవుట మంచిదిగాదు. అట్లయినచో గుండె పెద్దదైనదని యర్థము; లేక, చుట్టునున్న ఇతరావయవముల యం దుండు మార్పును, గుండె స్వస్థానమునుండి తొలగింప బడెననియు నర్థము. పాటు ఎక్కువ పడినకొలది గుండె ఎక్కువపని చేయుచుగాన, గుండె పెద్దదయ్యును ఆరోగ్యమునకు భంగమును గలుగజేయకుండును. ఇట్లు పెద్దదయినపుడు వైశాల్యము వృద్ధియగుటయేగాక, ఆ వయవముకూడ గట్టిపడి ఎక్కువ బలముగ నుండును. ఇంకను పెద్దదయినచో గుండె యొక్క వైశాల్యమే ఎక్కువగునుగాని, గట్టితనములో హెచ్చు గనిపించదు. ఇప్పుడే గుండె బారయినదని చెప్పనవకాశ ముండును. ఇప్పుడే గుండెనంబు గలదని చెప్పగలము. ఏలనన గుండె క్రమముగ బనిచేయకుండుటచే, రక్తప్రవాహము నిర్బం

ధింపబడి, రక్తములోని నీరు సంహతుల (అల్లికల) లోనికి పారి నంజుకొనిండ పరిణమించును. ఇప్పుడే ఆయాసము పుట్టి ప్రాణహానికి అవకాశ ముండును.

ప్రతి అవయవమును బరీక్షించుటకు 4 పద్ధతులు గలవు.

I పరీక్షించి చూచుట.

II స్పర్శ దీనిచేతనే పైన చెప్పబడినట్లు గుండె కొట్టుకొనునని గమనింప గలము.

III తట్టి చూచుట.

ఇంచు ఒకహస్తము గుండెపై బెట్టి రెండవ హస్తపు మధ్యవ్రేలితో మొదటి హస్తపు మధ్యవ్రేలుపై టక్ టక్ మని గొట్టుట. ఇట్లు గొట్టినప్పుడు శబ్ద మనేకవిధములుగ నుండును. గట్టివస్తువుపై నట్లు గొట్టినచో శబ్దము మందముగను (టక్, టక్ మనుచు) నుండును. బోలువస్తువుపై గొట్టినచో, డమ్ డమ్ అనును. ఊపిరితిత్తుల యంచు గాలి ఉండుటచే మోత డమ్ డమ్ అనును. గుండెయంచు రక్తముండుటచే గుండెపై గొట్టినపుడు మోత మందముగ నుండును. కావున ఎడమవైపు నుండి హృదయమును ఈవిధముగ చేతుల జరుపుచు శోధించునపుడు శబ్దము ఎచ్చట మారునో, ఎచ్చట డమ్ అను శబ్దము టప్ అగునో, అచ్చటనే ఊపిరితిత్తు ఆగి గుండె ప్రారంభమయినదని యర్థము. ఇటులనే కుడివైపునను, వైభాగమునను, అడుగుభాగమునను, గుండెయొక్క సరిహద్దులను నిర్ణయింపవచ్చును. సరిహద్దులను, నిర్ణయించిన పిమ్మట, క్రిమముగ సరిహద్దులను బోల్చి చూచి గుండె స్థానమం దున్నది, లేనిది, పెద్దదిగ నున్నది, సరిసమానముగ నున్నది, తెలిసికొనగలము.

IV. మరియొకపరీక్ష హృదయశోధనపరికరముతో (స్టెతస్‌కోప్) జేయబడును. ఈపనిముట్టును గుండెపై బెట్టినచో రెండు శబ్దములు వినబడును. వీనిలో మొదటిది దీర్ఘముగను మందముగను ఉండును. రెండవది హ్రస్వముగను చురుకుగను ఉండును. మొదటిది "లూబ్" వలె నుండును. రెండవది "డప్" వలె నుండును. ఈపనిముట్టువలన నిట్టి శబ్దములు వినిపించినచో గుండె క్రిమముగ నున్నదని యర్థము.

ఇట్టిశబ్దములు క్రిమముగ వినిపించక శబ్దమునకు పూర్వముగాని, పిమ్మటగాని, "ఊజ్ జ్" అనుశబ్దము వినిపించిన యెడల వ్యాధిని సూచించును. ఈపనిముట్టుతో బరీక్షించునపుడు పనిముట్టును 5 వ పక్కఎముక క్రింద ఇదివరకు సూచించిన స్థానమున నుంచి చూడవలెను. మధ్యయెముకయొక్క అడుగుభాగముపై బెట్టియు రెండవ పక్కఎముక క్రింద యిరుపక్కలబెట్టియు గూడ చూడవలెను.

2. శ్వాసకోశముల పరీక్ష.

I. నేత్రసహాయముచే హృదయముయొక్క కదలికలో హెచ్చుతగ్గులను గమనింపవలెను.

II. స్పర్శ. రెండు అరచేతులను, వీపుమీదను, ఎదురుగొమ్మ్ము పయినను, ఉంచి ఇరుపక్కలను ఊపిరిని దీసికొనుటయందు రెండు భాగములును సమానముగ గదలుచున్నవా లేవా యను సంశయమును స్థిరపరచవలెను. ఒకవైపు తక్కువ కదలుచున్నయెడల నావైపు ఊపిరితిత్తిలోనికి గాలి తక్కువగ బోవుచున్నదని యర్థము. గాలి తక్కువగ బోవుటకు ముఖ్యకారణము ఏమన, ఊపిరితిత్తిలోని రంధ్రములు కల్లిపదార్థముచే నిండియుండుట. అప్పుడు ఈఅవయవములు బోలువానివలెగాక గట్టివానివలె ప్రవర్తించును. శబ్దము గాలియందుకంటె నీటియందు ఎక్కువ గట్టిగను, నీటియందు కంటె కర్రయం దెక్కువ గట్టిగను వినబడును. కావున గాలితో నిండిన ఊపిరితిత్తులగుండ కన్న, కల్లితో నిండి గట్టిపడిన ఊపిరితిత్తిగుండ, శబ్దము ఎక్కువ గట్టిగ వినబడును. కావున ఇరుపక్కలను చేతు లుంచి రోగిని ఒకటి, రెండు, మూడు అని చెప్పమనిచినచో, ఒకపక్కను శబ్దములు గట్టిగను, మతియొకపక్కను నూత్మ్ముగను వినిపింపవచ్చును. దీనియర్థ మేమనిన, గట్టిగా వినిపించువైపున ఊపిరితిత్తి కల్లితో నిండి, గట్టిపడినది. సూత్మ్ముగ వినిపించు పక్కను ఊపిరితిత్తి గాలితోనిండి ఆరోగ్యస్థితియం దుండును. అయినను యిరుపక్కలను శబ్దము భేదముగ నున్నప్పుడు, ఏపక్కశబ్దము ప్రమాణమయినదియు, ఏపక్కను మార్పు చెందినదియు చెప్పుట అనుభవమువలననే తెలియగలదు. సామాన్యముగా నుండు శబ్దప్రమాణము అనుభవముచే గ్రహించి, హెచ్చుతగ్గులను దీనితో బోల్చియే గమనింపవలయును.

III. తట్టి చూచుట.

గుండెపరీక్షయందు చెప్పబడిన దంతయు ఇచ్చటను వర్తించును. ఊపిరితిత్తు లెప్పుడును డమ్ డమ్ శబ్దమునిచ్చును. కల్లితోనుండి రోగముతో గూడియున్నపుడు టప్ టప్ శబ్దము నిచ్చును. వీపును, ఎదురుగొమ్మును, సర్వత్ర బరీక్షించి, ఏ భాగమున జబ్బు ఉన్నదో యాభాగమును గుర్తింపవలెను.

IV. హృదయశోధనపరికరము. (స్టెతస్‌కోప్) Stethoscope.

దీనితో జూచిన ఊపిరి తీయునపుడు లోన గలుగు శబ్దము తూములోనికి గాలి చొరునపుడు గలుగు శబ్దమువలె నుండును. ఊపిరి వదలునప్పు డింతశబ్ద ముండదు. ఊపిరి దీయునపు డుండు శబ్దము వదలునపు డుండుదానికన్న 4 రెట్లెక్కువ కాలము

డును. ఈశబ్దములో గుడగుడధ్వను లుండరాదు. ఇట్టిధ్వనులు మూడుతరగతులు గలవి. బహు సూక్ష్మముగను, మధ్యరకముగను, ముతకగను నుండవచ్చును. వీనియర్థ మేమనిన నీటిలో మునిగి గాలి వదలినచో నెట్లు గుడగుడశబ్దము బయటకు తెలియగలదో యటు లనే ఊపిరిత్తులలోనికి బోవుగాలి ఖాలీస్థలములలోనికిగాక ద్రవపదార్థము (లేక కళ్లె మొదలగు గట్టి పదార్థము) గుండ ప్రవేశించుచున్నది. ఇట్టి పదార్థములు ఆరోగ్యస్థితి యందు ఊపిరిత్తులలో నుండవు. ఊబ్బసపుదగ్గులో నిట్టి పరీక్ష చేసినయెడల పిల్లికూత వంటి శబ్దములు వినిపించును.

మూత్రపరీక్ష.

1. మూత్రముయొక్క చిక్కదనము బరీక్షించుట కొకపనిముట్టు గలదు. దీనిని యురీనోమీటర్ (Urinometer) అందురు. దానియందు అంకెలు వేసియుండును. ఈచిక్కదనము నీటితోబోల్చి తెలిసికొనబడును. నీటియొక్క చిక్కదనము 1000 అంకెచే గుర్తింపబడినచో ఆరోగ్యమగు మూత్రముయొక్క చిక్కదనము 1003 - 1015 వరకు నుండును. ఆంగ్లేయగ్రంథములయందు 1015 - 1025 అని చెప్పబడునుగాని ఈ యంకెలు మనదేశమునకు సామాన్యముగ వర్తింపవు.

2. లిట్మస్ కాగిద మని యొక రంగుకాగిద ముండును. ఇందులో నీలపుది యొకటి, ఎరుపుది యొకటి యుండును. ఆరోగ్యమందున్న మూత్రములో నీలపు కాగిదమును ముంచిన ఎర్రబడును. ఒకపైపున యెరుపురంగు గలిగినట్టియు రెండవపైపున నీలపురంగు గలిగినట్టియు లిట్మస్ పెన్సిలు లుండును. కాగిదము పయిన యీపెన్సిలుతో గీసి, పైవిధమునే యీ కాగితముల మూత్రమునందు ముంచుటవలన బరీక్ష చేయవచ్చును.

3. అల్బ్యుమెను (Albumen) శ్వేతధాతువు.

ఒకచిన్నగాజుగొట్టమును దీసి దానియందు ముప్పాతిక వరకును మూత్రము పోసి, అడుగుభాగమును బట్టుకొని పైభాగమునందున్న మూత్రమును స్పిరిటుదీప ముపై కాచవలెను, అప్పుడు కాచినచోట తెల్లగ మబ్బువలె మార్పుగలిగినచో నీమూత్రమునందు మహాద్రావకము (Nitric Acid) ఒకబొట్టును మెల్లగా పోయవలెను. ఈమబ్బు కరగని యెడల అల్బ్యుమెను గలదు. కరిగిన యెడల ఫాస్ఫేట్సును లవణములు గలవు. మబ్బులేని యెడల మూత్రము ఆరోగ్యముగ నున్నది.

4. మధుపరీక్ష (Sugar Test).

పేపీసు సొల్యూషనునుగాని ఫేలింగ్సు సొల్యూషనునుగాని కొంచెము గాజు గొట్టములో పోసి, స్పిరిట్ దీపముపై మరగపెట్టి, అందు మెల్లగ 5, 6, బొట్లు మూత్రమును గొట్టమునుండి జారబోయవలయును. పిమ్మట తిరిగి కాచవలెను. అప్పుడు నిలుపువర్ణముగల పైదార్వికము కొంచిన పండిటుక వర్ణము నొందినచో మధుదోష మున్నదని యర్థము. ఇట్టి సందర్భమున మూత్రముయొక్క చిక్కదనము గూడ హెచ్చయి 1020, 1030, 1040 కూడ నుండును.

5. అన్ని మూత్రముల యందును నొక పింజవలె మధ్యను తేలుచుండును. ఇది దోషలక్షణము కాదు.

మూత్రమును పాత్రికాలమున బరీక్షింపవలెను.

వ్యాధిచికిత్స లెన్నివిధములు ?

వ్యాధి నేమార్గమున గుదర్చ యత్నించినను అయ్యది చికిత్స నా బడును. ఈచికిత్సల నీకింది విధముగ విభిజింపవచ్చును.

(1) శరీరమునుండి కొద్ది రక్తకణముల దీసి యా రక్తమును సూక్ష్మదర్శిని యంత్రముక్రింద బరీక్షించి యందలి మూలపదార్థలోపమును గ్రహించి యాలోపమును పరిపూర్తి చేయుట మూలమున.

(2) దేహమునందలి యే యొకకారైనను ప్రమాదము వలనగాని మరియే యితరకారణము వలనగాని విరుగుటగాని, స్వస్థానమునుండి తొలగుటగాని, తటస్థించిన యెడల నట్టిలోపమును "యక్స్‌రే" సహాయమున బరీక్షింపించి దానిని సరిచేయుట.

(3) ఆరోగ్యమూత్రముల ననుసరించి నడుచుకొనుట మూలమున.

(4) ఏ అవయవము యద్దాని ధర్మానుచరణలోపమున వ్యాధిని గలుగుచున్నదో గుర్తెరింగి, యితర జంతువులకు సంబంధించిన ఆ అవయవముయొక్క సారమును సమకూర్చి లోని కిచ్చుటవలన.

(5) శరీరారోగ్యమున కనుకూలమగు ఆహారనియమముల నేర్పరచుటవలన

(6) టీకాలనుచేయుట - అనగా - సీరం (రసి)ను గాని, తత్సంబంధమగు దానినిగాని, మశూచివ్యాధి విషయమునందువలె యింజక్షనుచేయుట మూలమున.

(7) జలచికిత్స - జలమును వివిధ రీతులలోని కిచ్చుట మూలమునను, వివిధములగు స్నానముల చేయుట మూలమునను.

(8) వేడిమిని గలిగించి చేయు చికిత్స. ఉ. వాపుదలలయందు వేడికాపడ ముల నిచ్చుట మూలమున.

(9) వెలుతురు మూలమున చేయు చికిత్స. ఉ. సూర్యకిరణ చికిత్స. ఇందు వెలుతురును వేడిమియును గలిసియుండును.

(10) విద్యుచ్ఛక్తి ప్రయోగ మూలమున చేయు చికిత్స.

(11) వెన్నుపూస ననుసరించి పైభాగమున — అనగా — వెన్నుపూస మెదడుతో కలిసెడి స్థానమునుండి వెన్నుపూస క్రిందివరకును నుండెడి నరములను సవరించుట మూలమున చేయు చికిత్స. ఇయ్యది ప్రత్యేక శాస్త్రమై యున్నది.

(12) స్నాయువులకు ఒత్తిడిని గలుగజేసి — అనగా — పట్టువిడుపుల మూలమున మర్దనచేయుటచే అయా అవయవధర్మముల క్రమపరచుటవలన (Massage).

చాల వ్యాధులలో వాటియొక్క నిర్ణీతకాలము గతించిననేగాని వ్యాధులు నయము కానేరవు. ఈమధ్యకాలములో ఆహారాదినియమముల జాగ్రత్తగ నడపుచు, చిక్కు స్థితులు గలుగకుండ జూచుచు, ఒకవేళ నేదైన చిక్కుస్థితి తటస్థించినచో నందుల కగు పరిచర్యలను చేయుచు, నుష్ణమును గలుగజేయు మార్గములను అవలంబింపవలయును.

ఆహారనియమము లేమి?

ఆహారము జీర్ణమగుటకు ఈ క్రింది కార్యానుకూలము లవసరములు:—

(1) మనుష్యుడు జాగ్రత్తావస్థయం దుండుట; ఏలనన, నిద్రించునపు డాహారము జీర్ణము కానేరదు. (2) జీర్ణకోశమునం దంతటను ఆహారమునకు కదలిక కలుగుట. (3) సూర్యునియొక్క వేడిమి, వెలుతురు. (4) జీర్ణకోశమునం దుత్పత్తియగు వివిధ రసములు. (5) జీర్ణాశయము (Stomach) నిలువుగా నుండుస్థితి.

రాత్రి పరుండునపుడు జీర్ణాశయము వ్యాకులయుండును గనుక యెక్కువ జీర్ణ క్రియము జరుగనేరదు. అట్టి సమయమున నే యాహారమైనను కడుపులో నిలువ యున్నయెడల నది కుళ్ళి వ్యాధుల కనువును గలుగజేయును. ఇదిగాక జీర్ణాశయము నకు గొంతవిశ్రాంతి కావలయును. జీర్ణాశయమునందు బరువుపదార్థములు లేకుండిన సుఖనిద్ర కలుగును. నిద్రలేచిన పిమ్మట నాలుగయిదు గంటలవరకును యెట్టి ఆహా రమును లోనికి దీసికొనరాదు. ఉదయమునసే కాఫీ మొదలైనవి దీసికొనుట దురలవాటై యుండి ఆరోగ్యమునకు భంగము కలిగించును.

ఒకసారి లోనికి దీసికొనిన ఆహారము పూర్తిగ జీర్ణము గాకముందు, మరల నే ఆహారమును దీసికొనరాదు. ఇట్లుచేయుట - ఉడుకుచున్న అన్నములో కొత్తగా మరికొన్ని బియ్యము పోసి వంటజేసినట్లే యుండును.

ఆహారమును పూర్తిగా నమలవలయును. ఇట్లుగా జేయుటవలన గొంత జీర్ణ క్రియము నోటియందె జరుగుచుండును. శాకాహారమే మంచిది. మాంసమును భ్యజింపవలయును. ఇతరజంతువులు విశేష ఆహారమును దినును గాని మనుష్యున కట్టి అవశ్యకత లేదు. మనుష్యుడు ప్రాణావసరమున కగత్యమగు ఆహారమును మాత్రమునే భుజింపవలయును. జీవించుటకుగాను దినవలయునుగాని తినుటకుగాను జీవింపరాదు. ఎక్కువగా దినినచో శరీరమునందు కొవ్వు పదార్థ మధికమగును. కొవ్వుపదార్థ మధిక మైనచో అనారోగ్యతకు విత్తనము నాటినట్లే యని యర్థము చేసికొనవలయును.

ఆహార సూత్రములు.

1. నీకెంత ఆహార మవసరమో అంత ఆహారమును ఒక్కసారిగనే వడ్డిం పించుకొనుము. దానిని దినిన పిమ్మట మారు వడ్డనకు జెయ్యి నడ్డుము. ఇదియే ప్రథమ సూత్రము.

2. ఇంకను కొంత ఆకలి యుండగనే విస్తరియొద్ద నుండి లెమ్ము.

3. నీ కెంత ఆహారము కావలసియుండునో దానిని నీ అనుదినానుభవమువలన నిశ్చయించుకొనుము. ఎక్కువ నాశింపకుము.

4. భోజనమునకు గూర్చుండునపుడు మనము కుక్కుటాసనమును వహింపవల యును గాని పద్మాసనమును వహింపరాదని మన శాస్త్రములు చెప్పుచున్నవి. కుక్కు-

టాసనమున గూర్చున్నచో జీర్ణాశయమును బూర్తిగా నింపుటకు వీలు లేకుండును. ఇందుల కిదియే కారణము. తక్కువగా దినుట కిదియే దీని ముఖ్యోద్దేశము.

5. వడ్డించిన భోజనపదార్థముల సంఖ్యలో సాధ్యమైనంతవరకు తక్కువగా నుండుట మంచిది.

6. ఒక ముద్దను బాగుగా నమలి మ్రింగిన పిమ్మట మరియొక ముద్దను నోటి లోనికి పోనిచ్చుచుండవలయును. ఇందువలన నాహారము ఊమ్మి ద్రవముతో గలిసి జీర్ణమున కనువగును.

మన పూర్వులు దినమునకు రెండు భోజనములను మాత్రమే నియమించియుండిరి. కాని, నలుబది సంవత్సరముల వయస్సు దాటినవారు దినమున కొకసారి భుజించుటయే మంచిది. గ్రీకులు, రోమనులు, పర్షియనులు — వీ రందరును పూర్వకాలములో దినమున కొక్క— భోజనమునే చేయుచుండెడివారనుమాట చరిత్రాంశమే అయియున్నది. దేవతలు దినమున కొక్క—మారే భుజింతురట! మనుష్యుడు రెండు సారులు భుజింపవలెనట! మృగములు ముమ్మారు భుజించునట! కావున మనుష్యులు మృగముల బోలి నడచుకొనకుండుట శ్రేయస్కరము.

మానసికచికిత్స.

మానసికచికిత్సయన ఔషధసేవనములు మొదలగు పద్ధతులవలన జికిత్స జేయ వెంచు తక్కిన చికిత్సాశాస్త్రము లెట్టివో యిదియు నట్టిదేగాని, దీనిని మతసంబంధమైనదనిగాని, భూతవైద్యమువంటి దనిగాని యెంచదగదు. ఇందలి పద్ధతులు ప్రకృతి సూత్రముల ననుసరించి యుండుటచే నట్టిసూత్రముల కీయనగు గౌరవమునే దీనికిని యియ్యనగును.

సృష్టియం దుండెడి శక్తిబలములు ప్రాణబోధితములై యున్నవి. ప్రాణమును వెంట నంటియే మనస్సుగూడ నుండి యున్నది. బ్రహ్మాండమున కంతకునుగూడ మనస్సు గలదు.

శరీరమునకు వర్తించు కొన్ని ప్రకృతిసూత్రములు గలవు. ఆ ప్రకృతి సూత్రముల నుల్లంఘించినయెడల వ్యాధి కలుగుచుండును. రోగికి వ్యాధిని గుదుర్చుటకు యత్నించుటలో నీమనశ్శక్తిని నీవుపయోగింపవలయును. రోగియు దనవ్యాధి కుదర గలదను నమ్మకమును గలిగియుండవలయును. ఇట్టి మనశ్శక్తులు బనిచేయని దే

యెట్టి వ్యాధియును కుదిరిక నందజాలదు. వైద్యున కుండెడి యిట్టి శక్తికే మనవారలు హస్తవాసి యని చెప్పుచుందురు.

పాఠకమహాశయా!

నీ మనశ్శక్తియందును నీ చికిత్సాశక్తియందును నమ్మకమును గలిగియుండుము. ఇట్టి సహజశక్తిని భగవంతుడు ప్రతిమానవునికిని పారితోషికముగ నిచ్చియున్నాడు. ఈ శక్తిని నీ వుపయోగించిన కొలదియు నద్దాని బల మధిక మగును. శరీరసాధకము జేసిన నీ కండరము లెట్లు వృద్ధినందునో అటులనే యీ విషయమునను నుపకరింప గలదు.

నీవు చేయు చికిత్సలయందు జయ మందినయెడల గర్వము నందకుము, ఇట్టి శక్తి నెవరు బ్రియత్నించినను బడయగలరు. ప్రకృతినూత్రిముల మాస్తమనందు నీ వొక సాధనముగా వర్తించు చున్నావు. అంతకు మించి మరేమియు లేదు. బ్రహ్మాండము నందలి శక్తులనుండి నీవు నీ శక్తిని గ్రహించుచున్నావు. నీ స్వశక్తివలన నీవు జేయున దేమియును లేదు.

రోగి కిచ్చునట్టి ఆహారపదార్థ విషయమై ప్రథమ జాగ్రత్తను బుచ్చుకొనవల యును. రెండవ ముఖ్యవిషయము శరీరమున కవసర మగు జలమును క్రమముగా నుప యోగించుట. ఆరోగ్యమున కగు మూడవ ఆవశ్యకత క్రమ ఊపిరి. ఊపిరి దీయుట క్రమముగా లేకపోయినయెడల రక్తము పరిశుభ్రపడదు. ఇంచుమూలమున ఆరోగ్యత చెడును. దీర్ఘ ఊపిరిని దీయుట సాధకమూలమున ముందుగా నీవు నేర్చుకొని పిమ్మట నీ పద్ధతిని యవలంబింప రోగికి బోధించుము.

శరీరసాధకము, స్నానముచేయుట మొదలగునవియు నావశ్యకములే. నిద్ర— అనగా— శరీరమున కంతకును విశ్రాంతి— ప్రకృతి నూత్రిముల ననుసరించి యిది యును వలసినదే. దీనినే మనోవిశ్రాంతిగ గూడ భావింపవచ్చును.

వీని కన్నిటి కంటె ముఖ్యము మనశ్శాంతి. ఈ మనశ్శాంతి లేనిదే శరీరము క్రమారోగ్యమును వహించి యుండనేరదు. ఈ మనశ్శాంతి రోగికిని వైద్యునకునుగూడ నవసరమే. వైద్యునియొక్క చికిత్సావిధానము ఈశ్వరాంశప్రబోధిత మైనదియు పవిత్రమైనదియు నయియున్నది. ఈ ఆశయము నెప్పుడును మనమునం దుంచుకొన్నచో వైద్యవృత్తి ఆనందదాయక మైనదియు జయప్రద మైనదియు నగును. ప్రకృతి మాత నుండి దూరముగ జనిన సోదరులకు శరీరారోగ్యబలములయొక్క సంతోషవార్త ను దెలిపి వారల ఋజుమార్గమునకు జే బ్రియత్నింపవలయును.

సూర్యకిరణస్నానము.

ఈ సూర్యకిరణస్నానచికిత్స గ్రీకుల రోమనుల కొన్నత్యస్థితి నాటినుండియు నుండియున్నది. ఆర్యులు ఆదినుండియు సూర్యునిమహిమ నెరిగియే యుండిరి. అను దినమును ఆర్యులు తమసంధ్యావందనమునందు సూర్యుని కభిముఖులై అర్ఘ్యమును విడుచుటను బట్టియే వారియొక్క నమ్మకమును మనము గ్రహింపవచ్చును.

వ్యాధిసహితమగు కీములు జీకటిలో బెరుగును. విశేషచెలుతు రున్న విశేష ఆరోగ్యమేగాక దీర్ఘమైనట్టియు సంతోషమైనట్టియు జీవితమున కనుకూలతయని మనము గ్రహింపవలయును. మనము దుస్తులను ధరించియుండుట మూలమున మన శరీరములు కొంతవరకు మాత్రమే యీ సూర్యకిరణస్నాన యవకాశమును బొందు చున్నవి.

సూర్యకిరణమును విభజించి చూచినయెడల నందు యేడురంగు లుండును; ఒక పైపున యెర్రనిరంగును రెండవపైపున నీలమును ఊదారంగును నుండును. ఈరెండవ పైపుననుండు ఊదావర్ణముగల కిరణములకు 'ఆత్యంత ఊదాకిరణములు' (Ultra-violet rays) అనిపేరు. ఇవియే రసాయన సంబంధమగు కిరణములు. చెమ్మ, దుమ్ము, వాయువు నందుండెడి జంతుపదార్థములు— యివన్నియు నీ చికిత్సాకిరణముల ధ్వంసముచేయును. వేడికిరణములయొక్క తీవ్రత యెక్కువపైనచో అపాయకరములగు ఫలితములు కలుగగలవు. ఇందుమూలమునే యిండియాదేశమునందు వడదెబ్బ తగిలి జనులు చనిపోవుచుందురు. సూర్యరశ్మి అన్నిజంతువులకును అన్నివృక్షములకును ఆవశ్యకమై యున్నది. చర్మమునందలి బిలములను చర్మముయొక్క సూక్ష్మమగు అల్లికలయందు ప్రచారము నందుచున్న రక్తమును ఈ కిరణముల నాకర్షించి శరీరము నందలి పరిస్థితులలో మార్పును గలుగజేయును. చిన్నబిడ్డలలో యెముకలు గట్టిపడ కుండ నుండు వ్యాధియందు ఈ చికిత్సవలన బ్రయోజన ముండగలదు. ఈ వ్యాధి యందు "విటమిన్ డి"ని గలిగియున్న కాడ్ లివరు చమురును వెన్నను గూడ నిత్తురు. క్షయవ్యాధియందును, అనేక చర్మవ్యాధులయందును, బట్టతలయందును, కీళ్లనొప్పి యందును, అనేక విధములగు ఆరోగ్యహీనతలయందును, నాడీబలక్షయమునందును ఈ సూర్యకిరణ చికిత్సాపద్ధతివలన ప్రయోజనము లందబడి యుండెను.

స్విట్జర్లాండు దేశములోని లెయిసిన్ పట్టణమునందు డాక్టర్ రోలియర్ యను నాయన యీ చికిత్సామార్గమున జాలసంవత్సరము లనేకవ్యాధుల గుదుర్చు చుండెను. ఈ సూర్యకిరణస్నానమువలన వ్యాధులను రాకుండ గూడ జేసికొన నగును. ఇట్టి స్నానాభ్యాసమువలన శరీరమునకు బలము కలిగి వ్యాధి అవహింపకుండ నడ్డగింపును గలిగించును.

సూర్యకిరణ స్నానమువలని ఔషధవిలువ యెప్పుకొనబడియుండుటను బట్టియు, చీకటిలో వ్యాధిహితకృములు వృద్ధినందుచుండుటను బట్టియు, యీ చికిత్సపద్ధతి ననుచరణయం దుంచుట కెంతమాత్రమును సందేహింపవలదు. శరీరమునకును సూర్యకిరణములకును యెంతమాత్రము అడ్డుయున్నను ఈ "అత్యంత ఊదాకిరణములు" పనిచేయజాలవు. కాబట్టి యీ చికిత్సవలని అధికారోగ్యదీవనల నందుటకుగాను పూర్తిగ దిగంబరియై యీ స్నానము నొనర్పవలయును.

మధ్యాహ్నసమయమున అనగా సుమారు ఒంటిగంటవేళ ఒక చాపనుగాని మరియే యితరపరికరమునుగాని బరచుకొని మస్తుల నన్నిటిని తొలగించి అందుపైన పది నిమిషములపాటు శరీరమున కంతకును సూర్యరశ్మి తగులునట్లు దొరలుట మూలమున నీ చికిత్సను గావింపవచ్చును. ఇట్టి చికిత్స 15 నిమిషములకు మించి చేయరాదు. వేడిమి అధికముగ సోకినయెడల జబ్బుచేయగలదు గావున జాగ్రత్తను వహించియుండవలయును.

ఈక్రింది పరిస్థితులయందు సూర్యకిరణస్నాన మాచరింపదగదు. ఒకవేళ ఆచరించినను తక్కువ కాలమును దీసికొనవలయును.

1. వేడిమిని అత్యధికముగ నాకర్షించుకొను చర్మమును గలిగినట్టి రోగులు.
2. హృద్రోగముల యందలి తీవ్రస్థితుల యందు.
3. స్పష్టమగునట్టి ధాతునష్టమునందు.
4. జ్వరముతో గూడిన క్షయవ్యాధియొక్క తీవ్రస్థితియందు.

క్షయ చికిత్స.

1. ఆహారమును విరివిగా నియ్యవచ్చును. పాలు, గుడ్లు, రొట్టె, పెన్న, శాకపదార్థములు, పండ్లు, మాంసాహారములు— యివన్నియు నియ్యవచ్చును.

2. విశ్రాంతికృమమును గమనించవలయును.

3. శరీరమునకు చలిగాలి సోకకుండునట్లు మస్తు లుండవలయును.

4. స్నానమును క్రమముగా చేయవలయును. ఒడలంతటిని గోరువెచ్చని నీటితో స్పంజిచేసి, పిమ్మట గట్టిగా తుడువవలయును. స్నానమును బహిరంగస్థలములో చేయరాదు.

5. అయాసమును గలుగజేయు పనిని చేయరాదు.

6. శరీరసాధకము మంచిదేగాని అందువలన దగ్గును, శరీరవేడిమియును కలుగకుండునట్లు చూడవలయును.

7. రోగియుండు గదిలోనికి సూర్యరశ్మియును పెలుతురుయును గాలియును బాగుగా వచ్చుచుండ వలయును.

8. సముద్రతీరమందుగాక లోపట్రిదేశమునం దుండుట మంచిది. తేమలేని పట్రిదేశమై యుండవలయును. క్షయవ్యాధులలో గొన్నిటియందు సముద్రపట్రియాణము మేలు చేయును. ఆంధ్రదేశమునందు మదనపల్లి క్షయరోగులకు మంచి నివాస స్థానముగ నెంచబడునున్నది.

9. జ్వరమునకు మంచుల నియ్యనక్కఱ లేదు. ఫారన్‌హీట్ 75 డిగ్రీల వేడిమిగల నీటితో చేతులు కాళ్ళుగాని, ఒడ లంతయుగాని, తుడువవలయును. రోగి ళరింపగలిగిన యెడల యీ నీటివేడిమిని 60 డిగ్రీలవరకు దింపవచ్చును.

10. పాడిదగ్గరనుండి నొస యున్నయెడల, టింక్చర్ బెంజాయిన్ కో నుగాని, మెంతాల్‌నుగాని, క్రియసోట్‌నుగాని, కర్పూరమునుగాని, కలిపిన ఉడుకునీటి నుండి వచ్చెడి ఆవిరిని బీల్చుటవలన నుపయోగకరముగ నుండగలదు.

11. చెమట లధికముగ నున్నయెడల యక్ట్రాక్టిక్టు బెలడోనాను అరగ్రైయిను మొదలు ఒక గ్రైయినువరకు మాత్రిగా జేసి యియ్యవచ్చును.

12. అజీర్ణవిరేచనములకు ఒక టీస్పూన్ చిట్లాముదము నియ్యవచ్చును.

13. ఎదురొమ్ములో నొప్పి యుండినయెడల పట్టును వేయవలయును.

14. రక్తసావ ముండిన యెడల ఆట్రాపీన్ 1/100 గ్రైయిను $\frac{1}{8}$ మార్ఫి యాతో గలిపిగాని కలపకుండగాని రక్తములోని కింజక్కు చేసినయెడల తరుచుగా చక్కని గుణము నిచ్చును.

ఆంటిఫ్లోజిస్టీక్ — Antiphlogistine.

శరీరమునం దేఅవయవమైనను సరియే వాచుటవలనగాని, లోపలిభాగముల యందు రక్తము కూడుకొనుటవలన నొప్పిమొదలగునవి కలుగుటవలనగాని, అస్వస్థత కలిగినయెడల దీనిని పట్టువేయుట కుపయోగింతురు. ఇదియొక విధమగు రేగటి మన్నుతో గొన్ని ఔషధములను గలిపి అమెరికాదేశమునందు తయారుచేసినది. ఇది అయిదుసెజుల డబ్బాలలో విక్రయింపబడును. దాని నుపయోగించు పద్ధతు

లన్నియు అందలి పత్రికటన పత్రమందు దెలియుపరపబడియుండును. క్షయవ్యాధి యందును న్యూమోనియాయందును అవసర మున్నయెడల నుపయోగింపగలదు.

రేడియం — **Radium.**

ఇది చాలావిలువగల పదార్థము. సృష్టియం దుండెడి క్షారపదార్థములలో నిది యొకటి. నిలువ యుంచినయెడల దీనియొక్క గుణము మారిపోవుచుండును. సృష్టి యందు మిక్కిలి తక్కువగా దొరకెడి పదార్థములలో నిది యొకటి. సామాన్యముగ స్త్రీలకు గలుగు స్తనవ్యాధియం దిది యుపయోగింపబడును. ఒక కురుపుగా లేచి మిగుల బాధపెట్టును. ఈవ్యాధికి యీ ఔషధసేవలన తప్ప నితరవిధముగా చికిత్సజేయ నలవి కాదు. ఇండియాదేశమునందు పెద్ద ఆసుపత్రులలో కొద్దివాటియందు మాత్రమే యీచికిత్స చేయబడును.

రాన్జన్ కిరణములు — **Roentgen Rays.**

(X - Rays)

జర్మనీదేశములోని ఊర్జుబర్గ్ పట్టణనందలి ప్రొఫెసర్ రాన్జన్ యను నాయన యీ కిరణములను కనుగొనెను. ఈ యంత్రమును బనిచేయుటయందలి వివరములు మన కనవసరమై యున్నవి. ఈ కిరణములు ప్రసరించుటకుగాను కొయ్యగాని యిటుకలుగాని అడ్డు రానేరవు. రక్తము, మాంసపదార్థము — యివి కూడ అడ్డు రానేరవు. పైబట్టలనైనను దీయకుండ మనిషియొక్క శరీరములోని యెముకలయొక్క ఫోటోగ్రాఫ్‌ను దీయవచ్చును. ఏదైన యెముక విరిగినచో కట్టుకట్టినయెడల నాకట్టు కట్టిన తరువాత యెముకయొక్క రెండు ముక్కలును సరియైన స్థానములో నున్నవో లేవో యీ రాన్జన్ కిరణముల సహాయమున బరీక్షింపవచ్చును. తుపాకీదెబ్బ తగిలి అందులోని గుండు శరీరమునందు చిక్కుకొనియున్నయెడల సరిగా యేస్థానమున నున్నదియు తెలిసికొనుటకు ఈ పరీక్ష యుపయోగించును. అనంతరము జరుగు శస్త్రమున కీ పరీక్ష మిక్కిలి సహాయకారిగ నుండును. హృదయమునందలి అల్లికలు గూడ ని కిరణములవలన యేస్థితియం దున్నదియు దెలిసికొనవచ్చును. ఇందుమూలమున హృదయము విస్తరింపు నందియున్న స్థితిని దెలిసికొనవచ్చును. ఒక పిల్లవాడొక నాణెమును మ్రింగియుండెను. ఈ కిరణసహాయమున నానాణె మెచ్చట నున్నదియు దెలిసికొని పిమ్మట క్లోరోఫారము నిచ్చి శస్త్రము చేయుటచే నానాణెము తేలికగా బయటికి తీయబడెను. ఇదే విధముగ ని కిరణసహాయమున వ్యాధిచికిత్సలలో నపరిమిత మగు సహాయమును బొందవచ్చును.

కొన్ని జాగ్రత్తలు.

1. కొడ్‌లివరు చమురు నెప్పుడును భోజనానంతర మియ్యవలయును. లోహమును పాషాణమును గూడ నటులనే యియ్యవలయును.

2. ఏ ఔషధమును దాని విరుగుడుతో గలిపి యియ్యరాదు.

3. బిస్మత్ సబ్ నైట్రిస్‌ను సోడియం బైకార్బనేటును గలిపి యొకే మిశ్రితౌషధమునం దియ్యరాదు. అంగారకామ్లవాయు వుత్పత్తి యగుటచే పేలుట కలుగవచ్చును.

4. పొటాసియం క్లోరేట్‌ను పొటాస్ అయొడైడ్‌ను గలిపి యియ్యరాదు. లోన విషముగ వర్తించును.

5. జీర్ణకారులను, క్షేపుపదార్థములను (కలంబా, చైరేటా, క్వాసియా) భోజనమునకు 15 లేక 30 నిమిషములకు పూర్వ మియ్యవలయును.

6. చిట్లాముదమును ఉదయమునసే పరగడుపున నియ్యవలయును.

7. కార్బనేట్లకు బదులుగా బైకార్బనేట్లనే యెప్పుడును ఉపయోగించవలయును; పొటాసియం లవణములకంటె సోడాలవణముల నెక్కువగా నుపయోగింపనగును.

8. బిడ్డలయొక్క అజీర్తియందు గోధుమరు చిన్న మోతాదులలో మిగుల నుపయోగించును.

9. గుండెకు చురుకుదనమును బుట్టించుటకు స్ట్రిక్నిన్ సంబంధము లుపయోగించును. గుండెయొక్క నడకను క్రమపరచుటకుగాను డిజిటాలిస్ నుపయోగించవలెను. స్ట్రోఫాంతస్ యొక్క యుపయోగములను గూడ జూడుడు.

10. స్త్రీయొక్క ప్రసవానంతరము మావి కెలువడిన పిమ్మటగాని యెర్గాట్‌ను యివ్వరాదు.

11. పాలను "పెప్టొనైజ్" చేయుట— అనగా, తేలికగా జీర్ణ మగునట్లు చేయుట. దీనికే "పెప్టొనైజ్డ్ మిల్క్" (Peptonised Milk) అందురు:— ఒక పైంటు పాలలో 4 ఔన్సుల జలమును గలుపవలయును; ఇందులో సగము పాలను పొంగువచ్చునట్లు గాచవలయును; పిమ్మట తక్కిన సగమునుకూడ యిందులో గలుప వలయును. దీనికి 2 టీ స్పూన్లు లైకర్ ప్యాంక్రియాటిస్‌ను గాని, లేక - 5 గ్రెయినుల ప్యాంక్రియాటిస్ యక్‌స్ట్రాక్టును 20 గ్రెయినుల సోడా బైకార్బనేటునుగాని - గలిపి 15 నిమిషములవరకు నిప్పుసెగ నుంచవలయును; నిప్పు లేనిచో మూడుగంటలకాలము

చలిగాలి తగులకుండ నుంచవలయును. దీనిని పెంటనే యుపయోగించుటకు కాక పోయిన యెడల పొంగువచ్చునట్లు కాచవలయును.

ఇన్సూలిన్ — Insulin.

అతిమూత్ర వ్యాధియందును, రాచపుండ్లు కలిగిన సితియందును లోనకు యింజక్టు చేయుటకుగాను యెద్దుయొక్క కడుపులో నుండు వృక్వకము (Pancreas) నుండి తయారు చేయబడిన యీమందు అప్పటి కప్పుడు గుణము నిచ్చునుగాని దీని యొక్క ఫలితము విశేషకాలము వర కుండునట్లు కనుపడదు. దీనిని అమెరికాఖండ మునందలి కనడాదేశములో నిద్దరు డాక్టరులు యిరోపాసంగ్రామ కాలమున గని పెట్టియున్నారు.

విటమిన్స్ — Vitamins.

విటమిన్స్ అనగా ఆహారములందు ఆరోగ్యపోషకములగు పదార్థములు. ఈ విట మిన్స్ శాకపదార్థములయందును పండ్లయందును ఉండును. ఈవిటమిన్స్ ఏ, బి, సి, డి, అని నాలుగుతరగతులుగా విభజింపబడినవి.

ఏ విటమిన్స్ — దీనిలోపమువలన రేజీకటి వ్యాధికలుగును; మరియు, కొన్ని శ్వాసకోశవ్యాధులును, చర్మవ్యాధులును కలుగును. పాలు, పచ్చని ఆకుకూరలు, వెన్న, కాడ్ లివరు చమురు, గుడ్డులోని పచ్చనిభాగము — వీనియందు యీజాతి విట మిన్స్ యుండును.

బీ విటమిన్స్ — దంపుడుబియ్యమును దినుటవలన యీ విటమిన్స్ లోపపరి పూర్తి చేయబడును. ఊర్లగడ్డలయందుకూడ యీ పదార్థము కొంచె ముండియున్నది. ఈ లోపమువలన నంజువ్యాధి కలుగును.

సీ విటమిన్స్ — స్కర్వీమొదలగు చర్మరోగములు యీ పదార్థలోపము వలన గలుగును. క్యాబేజి, నిమ్మ, నారింజ, టర్నిప్, నారింజ, కర్పూరపు వంగ (Tomatoes) — వీటియందు యీ పదార్థ ముండును.

డీ విటమిన్స్ — బిడ్డలయం దెముక గట్టిపడకుండ నుండునితి యీ పదార్థ లోపమువలన కలుగును. కాడ్ లివరు చమురు, వెన్న - వీనియందు యీ ఆహారపదార్థ ముండును.

ఈ విటమిన్స్ — పునరుత్పత్తి చేయుట కుపయోగించు విటమిన్స్‌కూడ నుండి యున్నట్లు ఇవాన్సు అను నాయన రుజువుచేయుచున్నాడు.

ప్యాన్‌క్రియసాల్ — Pancreasal.

అతిమాత్ర వ్యాధికై పైన నిర్ణయింపబడిన ఇన్సులిన్ మందు లోని కింజక్కు చేయుటకు మాత్రమే పనికివచ్చును. అది గాక దానియొక్క గుణము పెంటనే కను పడినను ఆపట్టు యొక్కవశాలము నిలువనేరదు దీనియం దుండెడి అనర్థ మిదియై యున్నది. దీనికి ప్రతి ఘటనముగ జర్మనీలోని బర్లిన్ పట్టణమునందలి డాక్టర్ రిచార్డ్ జైస్ అను నాయన ప్యాన్‌క్రియసాల్ యను నిమందును గనిపెట్టియున్నాడు. దీనిని పందియొక్క కడుపులో వృక్వకము (Pancreas) నుండి తయారుచేసినాడు. ఇది నెమ్మదిగా పనిచేయునుగాని దీనియొక్క పట్టు నిలచియుండి శరీరమునందు మరి యెవ్విధమగు కలతయును గలుగజేయదు. ఇది బిళ్లలుగా జేయబడును. మోతాదు యొకటికి 3 లేక 4 బిళ్లలను బుచ్చుకొనవలయును. దీనియొక్క విశేషోపయోగమును గూర్చి గొప్ప డాక్టరులు ఆమోదించియున్నారు.

లైకర్ హైడ్రోజెన్ పెరాక్సైడ్ — Liq. Hydrogen Peroxide.

ఇది శస్త్రసంబంధమున మిక్కిలి యుపయోగింపబడును. ముఖమునకు వచ్చె దెచ్చులకు పూసికొను పరిమళ ద్రవ్యములలోని సుగుణము దీనివల్లనే కలుగు చున్నది. దీని 1 కి 8 సాల్యూషనును, పుండ్లకును, చీముపట్టిన గాయములకును, సవాయి పాకునకును, చెవిలోనుండి వచ్చు దుర్వాసనాసహితమగు స్రావములకును ఉపయోగింపనగును.

పంటిచిగుళ్లనుండి చీము వచ్చినపుడును, డిఫ్తీరియా వ్యాధియందును, గండూష ముగ నుపయోగింపనగును. నాలుకపై పాచిపట్టినపుడు కూడ దీనిని పుక్కిలించి ఉమ్మి వేయుటవలన బ్రియోజనకారిగ నుండగలదు. చీముపట్టిన అన్నివిషయములయందును యిది మిగుల నుపయోగించును.

హెల్మిటాల్ — Helmitol.

ఇదికూడ గ్రంథమం దుదహరింపబడిన హైపరజీన్ తరగతిదే అయియున్నది. మూత్రకోశమున కిది యెట్టిరోగుదలను గలుగజేయదు. మూత్రకోశమునందు కుళ్లు స్థితిని బాగుజేయును.

ఆంగ్లేయౌషధగుణదీపిక.

ఈ యౌషధగుణదీపికయొక్క— యుద్దేశము, వ్యాధులయం దుపయోగింపదగు పదార్థములయొక్క— వివరముల నిచ్చుట, యీపదార్థముల నౌషధములుగ నుపయోగించు విధములను గమనించుట, శరీరావయవములపై నట్టిపదార్థముల (ఔషధముల) యొక్క— మార్పుదలలను గలిగించు గుణములను బోధించుట యయి యున్నది.

కంపౌండింగ్ Compounding.

ఈ సందర్భమున నౌషధములను మిశ్రీమమును జేయు విషయమై కొంచెముగా జెప్పదగి యున్నది. దీనికి ఆంగ్లేయభాషయందు కంపౌండింగు అందురు. ఈపనిని బహుజాగ్రత్తతోడను, పరిశుభ్రతతోడను జేయుటయేగాక, తూనికయందు గాని, కొలతయందుగాని కొంచెమైనను హెచ్చుతగ్గులు లేకుండగ నౌషధముల సేకరించుటయు ముఖ్యమై యున్నది. ఈపనిని జేయునప్పుడు పరధ్యానము లేకుండగ బహు శ్రీద్ధాభక్తులను వహించియుండవలయును. ఏలనన, నొకవస్తువు నుపయోగించుటకు బదులుగ నింకొకవస్తువు నుపయోగించినయెడల ప్రాణాపాయము దటస్థించుటయు గలుగును.

తూనిక.

ఔషధములను దూచుటయందు బహు ఖచితముగా నుండవలయును. ఒక ఔన్సునకంటె నెక్కువగ దూచుట యొన్నడును సామాన్యముగ దటస్థించదు. కొన్ని విషయములలో దార్మములవరకు మాత్రమ్ము దూచుటయును, మఱికొన్ని విషయములలో గ్రెయినులవరకు మాత్రమే దూచుటయును, దటస్థించుచున్నది. ఈతూనిక కొఱకై మధ్యస్థంభమును గలిగి యుండి యొకవైపున గాజుపళ్లెము గలిగియుండిన త్రాసును సంపాదించియుండుట మంచిది.

ఈ గాజుపళ్లెము యొక్క— ముఖ్యత యేమనగా పులుసుపదార్థముల దూచినను మాలిన్య మేర్పడ జాలదు. మందులను వేయుటకు గాజుపళ్లెరమును, తూనికరాళ్లను వేయుటకు రెండవదైన యిత్తడిపళ్లెమును, ఉపయోగింపనగును. పరితిడవయును

తూనిక అయిన పిమ్మట, రెండుపళ్లేములను శుభ్రముగా గుడ్డతో తుడిచివేయుట మిగుల మంచిది. ఇందువలన తాగిసునందు హెచ్చుతగ్గు తూనికలు రాకుండగ జాగ్రత్తగ జేయుటకు వీలుగ నుండును.

రెండు గ్రెయినులకు లోపుగ దూచనగు అభిని (Morphine) విషముష్టి (Strychnine) మొదలగు బలీయమగు ఔషధముల దూచుటకు బహు సున్నితమైన పేరుతాగిసు నుపయోగించుచు, దాగిములను దూచుట కుపయోగించు తాగిసునే ముందుల కుపయోగింపకుండ నుండవలయును.

కొలత.

ఔషధములను గొలుచుట తేలికయే గాని, తక్కిన వాటియందువలె దీనియందును జాగ్రత్తయు నలవాటును నుండవలయును. ఈ కొలతలు గుర్తుపెట్టబడిన వివిధాకారములు గల గాజుకొలతలు అమ్మబడును. ఈకొలతగుర్తులను సూచించు గీతలు రెండుపైపులను అనగా ముందుపెనుకపైపులను వేయబడియుండవలయును. కొలగ్లాసును యెడమచేతియొక్క బొటన వేలునకును పిమ్మటి రెండువేళ్లకును మధ్యగా బట్టుకొని, కంటితో సమానమైన యెత్తునకు దీసికొని రావలయును. దేనినుండియైతే మందును బోయవలయునో ఆబుడ్డిని కుడిచేతితో బట్టుకొని, దానియొక్క మూతను యెడమచేతి చిన్నివేలితో బట్టుకొని యుండవలయును. ఈమూతను (కార్క్) ఈపగ్గికారము బట్టుకొనుటకై కొంతవఱకు అలవాటు కావలయును గాన అట్లు చేయుటలో జారవిడిచి దానిని బగులగొట్టు అపాయమునుండి తొలగుటకు గాను, కొలుచునప్పుడు దానిని విడిగా నుంచుటయే యుత్తమము.

కొలతను సరిగా గుర్తించుటకుగాను ముందు పెనుకపైపుల గుర్తులకు రెండు పైపులను లోనిదగ్గివపదార్థము సమానపు ఎత్తుగ నుండునటుల జూచుకొనవలయును. దాగిములను గొల్చుటకు పెద్దదైన ఔన్సు కొలగ్లాసు ఉండును. మినిములను గొల్చుటకు చిన్నదైన దాగిము కొలగ్లాసు ఉండును. ఔన్సు కొలగ్లాసులో మినిములను గొల్చుట కుపయోగింప దగదు. ఇట్లుచేయుటలో ఖచితమైన కొలతకు భంగము కలుగుట తటస్థించును.

మిశ్రితౌషధములు Mixtures.

మిశ్రితౌషధములను జేయుటయందు, నియోగింపబడిన ఔషధములను కొలత పగ్గికారము ఒక పెద్దబుడ్డిలో గలుపుటయే అయియున్నది. కాని, దీనిని పద్ధతి పగ్గికా

రమును, బహు మెలకువతోడను జేయవలసియుండును. విశేషమైన యనుభవ ముండినచే తప్ప, నియోగింపబడిన ఔషధములబుడ్ల నన్నియు నొకచోట బెట్టుకొని కల్మి పరికార మొక్కొకదానినుండియే వలసినదానిని గైకొనినపిమ్మట యే మందుబుడ్డిని దానిదాని స్థానమం దుంచవలయును.

మిశ్రితౌషధములను జేయుటయందు కల్మము యేమనగా:— టింక్చర్లను గాని యితర ద్రవపదార్థములనుగాని ముందుగా కొలచి, మందును బోయుటకు యేర్పడిన సీసాలో బోయవలయును. వీటిని ముందుగా గలిపి, షరబత్ (Syrup) వగైరాల నేమయినను గలుపుట అవసరమున్నచో బిమ్మట గలిపి, చివరగా నవ సరమగు నీటినిగాని కషాయమును (Infusion) గాని కలుపవలయును. ఎక్కువనీటిలో విడివిడిగా నియౌషధములను గలుపుటకంటె పైపద్ధతి పరికారము చేయుట మంచిది. ఒక యౌషధయోగము (Prescription) నందు, 8 ఔన్సుల మిశ్రితౌషధ మునకు రెండు ఔన్సుల టింక్చరులును, ఒక ఔన్సు జిగురు (Mucilage) ను 5 ఔన్సుల జలమును, నియోగింపబడినయెడల, టింక్చర్లకు ముందుగా నీ జిగురును గలిపినయెడల నంతయు ముద్దయగును; అట్లు గాకుండునటుల నీటిని గలిపిన పిమ్మట నీ జిగురును చివరగా గలుపవలయును; లేదా, యీజిగురును అవసరమగు నీటిలో గలిపియుంచుకొని, అట్టినీటిని యీటింక్చర్లను గలుపవలయును. ఇట్టివేయగు నితర బాధకము లేమయినను దటస్థించినచో సామాన్యజ్ఞానమువలనను అనుభవము వలనను గ్రహించి సర్దుబాటు చేసికొనవచ్చును. ఒక్కవిషయము మాత్రము, బహుజనులు అశ్రద్ధ చేసెడి దైనను, జాగ్రతను వహించదగిన యంశమై యున్నది. మిగుల విషపదార్థమైన దానిని, అనగా నాభి (Aconite), పాషాణము (Arsenic), విష ముష్టి (Strychnine), ప్రూసిక్ అసిడ్ (Prussic Acid) మొదలగునవి ఔషధ యోగమునందు నియోగింపబడినయెడల వీటిని జివరగా జేర్చుటను ముఖ్యసూత్రముగా బెట్టుకొనవలయును; ఇట్లు జేయుటవలన నియౌషధములను పారబాటుగా సైనను రెండుసారులు జేర్చుట తప్పిపోవును; ఇట్టిది ఒకటికి రెండుసార్లు వేసినయెడల ప్రాణాపాయము తటస్థించును. అన్ని మిశ్రితౌషధములును జివరకు బాగుగ గలప బడుట మంచిది.

బిస్మత్ సబ్‌నైట్రిస్ (Bismuth Subnitras) మొదలగు కొన్నివస్తువులు నీటి లో గలువవు. అట్టివాటిని నీటితోజేర్చి, జిగురుతో గలిసినపిల్లను బోసి మార్టర్ (రాతిరోలు)లో గలియబెట్టినయెడల గలిసిపోవును.

జ ల ము .

మిశ్రితౌషధములయం దుపయోగింపబడు జలము, ఆవిరి చల్లార్చబడి చేయ బడినదైనయెడల శ్రేష్ఠము. అట్టిది వీలుకానియెడల సామాన్యముగ దార్గెడి నీటిని మసలగాచి చల్లార్చి ఉపయోగింపనగును. ఇట్లు మసల గాచుటవలన నందలి జంతు జాలము లన్నియు నశింపు నందును.

మోతాదు.

ఈగ్రంథమునందలి మోతాదులు ఇంగ్లాండుదేశమునందు సర్వజనులకు ప్రమాణ గ్రంథమగు "బ్రిటిష్ ఫార్మకోపియా" ననుసరించి వ్రాయబడినవి. ఈ ఫార్మకో పియాతో సంబంధించని కొద్దిపాటి యితర ఔషధములకు నితర ప్రమాణ గ్రంథ ములను బట్టి మోతాదులు యేర్పరచబడినవి. ఇందలి మోతాదులు సామాన్యగతుల యందు, వయస్కులకే ర్పరుపబడియున్నవి. శరీరితత్వమును, ఇతరసందర్భములను అనుసరించి మోతాదులందు వివేచనయుతమగు కొద్దిమార్పులను జేసికొనినను జేసి కొనవచ్చును. పటిమ తక్కువవారికిని, దుర్బలులకును, పసివారలకును మోతాదులు తగ్గించవలసి యుండును. సుకుమారులగు స్త్రీలకును అదేప్రకారము మోతాదును తగ్గించవలసి యుండును.

డాక్టరు యంగ్ గారియొక్క పద్ధతినిబట్టి నిర్మితమైన మోతాదును $\frac{\text{రోగియొక్క వయస్సు}}{\text{రోగియొక్క వయస్సు} + 12}$ చే గలిగిన భిన్నము ప్రకారము, అసలు మోతాదునందు భాగము నేర్పరచి యియ్యవలయునని స్థిరపరచి యున్నారు. ఎట్లనగా వయ స్కునకు 1 గ్రైయిను మోతాదుగ నేర్పరుపబడిన ఔషధము, యీక్రిందిప్రకా రము వయస్సునుబట్టి మోతాదును స్థిరపరుప నగును.

1	సంవత్సరము వయసుగల బిడ్డకు	... $\frac{1}{1+12}=\frac{1}{13}$	గ్రైయిను.
2	సం॥ల	,, ... $\frac{2}{2+12}=\frac{1}{7}$	,,
3	సం॥ల	,, ... $\frac{3}{3+12}=\frac{1}{5}$	,,
8	సం॥ల	,, ... $\frac{8}{8+12}=\frac{2}{5}$	,,
12	సం॥ల	,, ... $\frac{12}{12+12}=\frac{1}{2}$	,,

ఇందు, ఈ కిందిది సూచనాక్షరములను గమనింపనగును. దా్రా.=దా్రాము; గ్రె.= గ్రెయిను; మి.= మినిము. మొ= మొదలు. సాలిడ్ అనగా ఘనపదార్థము. లిక్విడ్ అనగా దా్రవపదార్థము.

ఘనపదార్థముల తూనిక.

20 గ్రెయినులు	...	...	1 స్క్రూపులు
3 స్క్రూపులులు	...	...	1 దా్రాము
8 దా్రాములు	...	...	1 ఔన్సు
12 ఔన్సులు	...	...	1 పౌను.

దా్రవపదార్థముల కొలత.

60 మినిములు	...	...	1 దా్రాము
8 దా్రాములు	...	...	1 ఔన్సు
20 ఔన్సులు	...	...	1 పైంటు
8 పైంట్లు	...	...	1 గాలను

ఈ కిందిపట్టీ వివిధవయసులయందు సుపయోగింపదగిన మోతాదులను దెలుపు చున్నది. ఘనపదార్థములకు, తా్రాసును తూనికరాళ్లను ఉపయోగించవలసి యుండును. దా్రవపదార్థములయందు, గ్రెయినులకు బదులుగా మినిములు వాడవలసి యుండును. 5 మినిములకు లోపుగా నున్నయెడల చుక్కలుగా వాడవలసి యుండును.

వయస్సనందు, యీ క్రింది వయస్సుకు మించియున్నప్పుడు.	పెద్దమోతాదు ఒక ఔన్సు అయియున్నప్పుడు	పెద్దమోతాదు ఒక డ్రాము అయియున్నప్పుడు	పెద్దమోతాదు 1 స్క్రూపులు అయియున్నప్పుడు
1 నెల	24 గ్రెయినులు	3 గ్రెయినులు	1 గ్రెయిను
6 నెలలు	2 స్క్రూపులులు	5 గ్రా॥	1¼ గ్రా॥
1 సం॥	1 డ్రాము	8 గ్రా॥	2½ గ్రా॥
2 సం॥	1¼ డ్రా॥	9 గ్రా॥	3 గ్రా॥
3 సం॥	1½ డ్రా॥	12 గ్రా॥	4 గ్రా॥
5 సం॥	2 డ్రా॥	15 గ్రా॥	5 గ్రా॥
7 సం॥	3 డ్రా॥	20 గ్రా॥	7 గ్రా॥
10 సం॥	4 డ్రా॥	½ డ్రా॥	½ స్క్రూ॥
12 సం॥	5 డ్రా॥	40 గ్రా॥	14 గ్రా॥
15 సం॥	6 డ్రా॥	45 గ్రా॥	16 గ్రా॥
20 సం॥	7 డ్రా॥	50 గ్రా॥	18 గ్రా॥
21 సం॥	1 ఔన్సు	1 డ్రా॥	1 స్క్రూ॥

దీనినిబట్టి చూడగా 21 సం॥ల వయసుగల యొక మనిషికి పెద్ద మోతాదు ఒక ఔన్సు అయియున్న ఔషధము, ఒక నెలకును ఆరునెలలకును మధ్యవయస్సునందున్న శిశువునకు, ఘనపదార్థమయియున్న యెడల 24 గ్రైయిసులను, ద్రవపదార్థమయియున్న యెడల 24 మినిములును యియ్యవలయును. ఆదేవయసుగల యొక మనిషికి పెద్దమోతాదు 20 గ్రైయిసులుగాని 20 మినిములుగాని అయియున్నయెడల ఆదేమందు 7 సం॥ల వయసుగల పిల్లవానికి, ఘనపదార్థమయి యున్నయెడల 7 గ్రైయిసులును, ద్రవపదార్థమయియున్న యెడల 7 మినిములును, ఉపయోగించవలయును; ఒక నెలవయసునందున్న శిశువునకు ఒక గ్రైయిను గాని, ఒక చుక్క—గాని యియ్యవలసి యుండును.

ఔషధములు.

వాటి లక్షణములు, గుణములు.

గం అకేసియా **Gum Acacia.**

గం అకేసియా అనగా తుమ్మజిగురు. తుమ్మచెట్టుయొక్క— లేతచిగుళ్లను, పంచదారతోడను నీటితోడను నూరి ఉదయమునను సాయంకాలమునను యిచ్చినయెడల దగ్గులయం దుపయోగించును.

తుమ్మబెరడుకషాయమును పిచికారీచేయుటవలన సెగరోగమునందలియు కుసుమవ్యాధి యందలియు స్రావమును నిలుపుజేసి, దురదను తగ్గించును. ఇందులకు పరిశుభ్రమయిన నీటి నుపయోగింపవలయును. ఈకషాయమును, కొరుకుసంబంధమగు పంటిచిగుళ్ల జబ్బులకు పుక్కిలించి ఉమ్మివేయుటవలన. నుపశాంతి గలుగగలదు.

లేతచిగుళ్లను నూరి, ఉడుకబెట్టి, మాలిన్యముతోగూడిన కురుపులకు నుపయోగింపనగును.

తుమ్మబెరడును చిన్న చిన్న ముక్కలుగాగొట్టి, 1½ ఔన్సులయెత్తుగల యీ ముక్కలను పది నిముషములవఱకు ఉడుకబెట్టి, వడియగట్టి, యిట్లు తయారైన కషా

యమును ½ ఔన్సు మొదలు 2 ఔన్సుల వరకుగల మోతాదుచొప్పున దీర్ఘవ్యాపిత మగు అతివిరేచనములయం దియ్యనగును. ఇది అతిమూత్రవ్యాధియందును నుపయోగ పడును.

లేతచిగుళ్లను ముద్దగాగొట్టి అతివిరేచనముల యందును, బంకవిరేచనముల యం దును, నుపయోగింతురు.

తుమ్మబెరడుయును, బాదంకాయయొక్క పైపేళ్ళను, కాల్చి, మెత్తగా పొడికొట్టి, యిందులో కొంచెము ఊప్పును గలిపినయెడల, మంచిపండ్లపొడియగును.

తుమ్మజిగురును పొడిగా గొట్టి క్వినిన్ సల్ఫేట్ పొడిలో గలిపి యిచ్చిన యెడల నతివిరేచనములతో గాని బంక విరేచనములతో గాని కూడియున్న జ్వరమున కుపయోగించును.

ఈజిగురుయొక్క పొడిని కోడిగుడ్డులోని తెలుపుతో గలిపి కాలినసలముల యం దుపయోగింతురు. ఈపొడినే నేత్రలో వేగించి యిచ్చినయెడల, బలవర్ధకౌషధ ముగను, మైథునసంబంధమగు దుర్బలత్వమును బోగొట్టునదిగను, నుపయోగింపగలదు.

మిశ్రితౌషధములయందు గలుపని బిస్మత్ సబ్‌నైట్రెట్ మొదలగు పొడర్లను గలియునట్లు చేయుటకు యీజిగురుయొక్క పొడిని ఉపయోగింతురు.

ఆసిటిక్ ఆసిడ్ గ్లేసియేల్ — Acetic Acid Glaciale.

నీటివర్ణము గలిగిన ద్రవము; పులుసు వాసనతోడను, మిగుల ఘాటుగను నుం డును; బలమైన పొక్కు గుణము కలదు. పొక్కుట కుపయోగించిన యెడల మిగుల బాధ పెట్టును.

ఉపయోగము— లోని కియ్యరాదు. పులిపిరికాయలకు పైనరాయుటవలన నూడిపోవును.

విరుగుళ్లు—సీమసున్నమును నీళ్లును గలిపి యియ్యవలయును; పిమ్మట పాలు గాని, కోడిగుడ్డులోని తెలుపుగాని, బాదంనూనెనుగాని గాని, యియ్యవలయును.

ఆసిటిక్ ఆసిడ్ ఆఫిషియల్ - Acetic Acid Official.

ఉపయోగము— తామరకు పైన రాయవలయును.

ఆసిటిక్ ఆసిడ్ డిల్యూట్ - Acetic Acid Dilute.

మోతాదు— అరద్రాము మొదలు రెండుద్రాములవఱకు. ఒక పాలు ఆసిటిక్ ఆసిడ్ (అఫిషియల్)ను ఏడుపాళ్ల నీటితో గలిపినయెడల ఆసిటిక్ ఆసిడ్ డిల్యూట్ అగును. జ్వరగతియందు వంటిపైన రాచినయెడల జల్లగ నుండును. లోనికిచ్చినయెడల మూత్రమును ప్రకోపింపజేయును.

ఉప్పు — Sodium Chloride (Common Salt).

ఉప్పునకు సంస్కృతమున లవణమందురు; ప్రకృతియందు సముద్రజలములో నూటికి 2½ చొ॥ అనగా నలుబదియవవంతు యీ యుప్పు యేర్పడుచున్నది. జీవరాసుల కుండెడి యీ యుప్పుయొక్క యావశ్యకతను గుర్తించియే భగవంతుడు దీని నింత విరివిగా సృజించుట యందలి యుద్దేశ్యమై యుండును. సముద్రజలమును భూమిపై జేయబడిన మడులలోనికి జేర్చి దానిని యారబెట్టుట మొదలగు పనులను జేయుటచే నది తయారగును. ఇది గాక సముద్రపార్శ్వంత స్థలములయందు గలుగు పోటుపాటుల మూలమున దానంతట నదియే గూడ నేర్పడుచుండును. ఇండియా దేశమునం దిది సరాకారుతనిఖీ క్రింద తయారు కాబడును. ప్రజ లెవ్వరును స్వతంత్రముగ దీనిని తయారు చేయరాదు.

ఇది పెద్దనైనగాని చిన్ననైనగాని పలుకులుగా నుండి తెలుపుగాని, యెరుపు గాని, నల్లమన్ను గలిసినచో గొంచెము నలుపుగాని, వర్ణమును వహించి యుండును. దీని నౌషధముగ సేవించుటయందు శుద్ధిపరచవలసి యుండును. ఎట్లనగా కొంత ఉప్పును విరివైన జలములో గలిపి దానిని తేరుకొన నియ్యవలయును. ఉప్పుభాగ మంతయు నీటిలో గలిసిపోవును. అందుండెడి మన్నుపదార్థ మంతయు నడుగునకు దిగును. అద్దానిని విడిగా దీసి పారవేయవలయును. మరి యే మాలిన్యమైనను యింకను యా మిశ్రితద్రవము నాశనయించి యుండిన యెడల నా నీటిని సన్నని గుడ్డద్వారా వడియగట్టుటచే నా మాలిన్యమును దొలగింపవచ్చును. ఇక మిగిలిన నీ లవణహితజలము నొక కుండలో మఱుగ గాచవలయును. నిరంతయు నావిరిగా బోయిన పిమ్మట నడుగున పరిశుద్ధమగు నుప్పు సన్నని స్ఫటికములుగ నిలుచును. దీని నొక గాజుకార్క్‌గల సీసాలో భద్రపరచి వలయునపు డౌషధసేవనముల కుప యోగించనగును.

ఉప్పు కుర్రిల్లకుండ జేయును. జ్వరసంబంధములగు విషముల హరింపజేయును. క్రిమిహరము; శరీర వ్యాపారములయందు గలుగు కొన్ని యాటంకముల దొల

గించును. ఈ లవణము మన శరీరనిర్మాణములోని యొక భాగమై యున్నది. శరీరమునం దంతటను సుమారు 3,000 గ్రెయినుల లవణ ముండుచున్నది. ఇందు 300 గ్రెయినులు మాత్రము స్వేదము, మూత్రము, మొదలగు వానిగుండా వెలు వడుచు ఆహారపదార్థముల మూలమున భర్తీ చేయబడుచుండును. రక్తమునందలి "గ్లాబ్యులిన్" నాబడు యొక అంతర్భాగ పదార్థమును గడ్డకట్టకుండ ద్రవరూపమున నుండునట్లు చేయుటయం దిది సహాయపడుచున్నది.

స్వేదము, మూత్రము, కన్నీరు మొదలగువానిద్వారా యీయుప్పు కొంత వెలువడిపోవుచున్నది. కావున, శరీరమునందు దీనిలోపమేర్పడిన చివరకు మరణము గూడ దటస్థించును. దీనియొక్క యుపయోగమువలన జీర్ణాశయమునందు జాతర రసోత్పత్తి (Gastric juice) అధికమగును. కాబట్టి, అజీర్ణవ్యాధివలన బాధనొందు వారు దీనిని జాగ్రత్తగా నుపయోగింపవలయును. స్థూలశరీరులు, నంజువ్యాధిపీడితులు, అధికదాహబాధ నొందువారు, చర్మవ్యాధిగ్రస్తులు - దీనిని మితముగా నుపయోగించ వలయును. సముద్రజలములోని లవణములో కొంచెముగా "అయొడిన్" పదార్థ ముండియున్నది. ఇయ్యది గండమాలా (Goitre) వ్యాధియును గ్రంధులయొక్క వాపుదలయును గలుగకుండజేయును.

సముద్రమునకు దూరముననున్న అమెరికాలోని మధ్యయునైటెడ్ స్టేట్స్‌లో గండమాలావ్యాధి పీడితు లెక్కువగనున్నారు. అచ్చటికి సముద్రము చాలదూరమున నుండియున్నది. సముద్రమధ్యమునన్న యింగ్లాండునం దీ వ్యాధిగ్రస్తులు చాల తక్కువగ నున్నారు.

కొద్దిమోతాదులలో లవణము నోటిలోనియు జీర్ణాశయములోనియు గ్రంధుల యొక్క స్రావము నధికపరచును; అది దాహమునుగల్పించి ద్రవాహారమును శరీరము నందు గ్రహింపజేయును, ఆకలిని గలిగించి, శాకాహారముయొక్క జీర్ణతను వృద్ధి పరచును; ద్రవరూపమున రక్తములో బ్రవేశించి కొన్ని ఘనపదార్థములను కరగింప జేయును.

పెద్ద మోతాదులో నిచ్చినయెడల అంతరావయవముల యొక్క పొరలకును, స్నాయువులకును, నరములకును రేగుదలను గలుగజేయును. దీనిని విశేషముగ పైన రుద్దిన యెడల నాయాస్థానములు పొక్కుదలనంది యెర్రబడును. పెద్దమోతాదు నుప యోగించినయెడల అమసార్వము తగ్గి, వెలువడిన సార్వములను శరీరమే మరల గ్రహించుకొనును. ఈలవణము మూత్రము ద్వారా వెలువరింపబడును. పెద్ద మోతాదు

లలో అనగా 2 దార్శములు మొదలు 4 దార్శములవరకు ఉప్పు వాంతికారిగ బని చేయును; ఇంకను పెద్దమోతాదులలో బలమైన విరేచనకారిగ వర్తించును.

ఉపయోగములు.

ఉప్పు:—ఇయ్యది రక్తముయొక్కయు సామాన్యముగ శరీరముయొక్కయు నొకభాగమగుటచే, ఆహారపదార్థమగుచున్నది. ఇండియా దేశమునం దూరుగాయలలో దీనిని విశేషముగ నుపయోగింతురు. లవణానందస్వామి యుప్పుయొక్క యుపయోగ మునుగూర్చి మిగుల గొనియాడుచున్నాడు. ఇంగ్లాండుదేశమునందు సంవత్సరమునకు మనిషి యొకటికి 72 పౌనులును, అమెరికాలోని యూనైటెడ్ స్టేట్సు రాష్ట్రములో మనిషియొకటికి 48 పౌనులును ఉప్పు నుపయోగించుటచే నిదేశములయందు మనిషి సకటున 45 సంవత్సరములు జీవించుచున్నాడనియు, యిండియాదేశమునందు మనిషి యొక్కంటికి 12 పౌనులు మాత్రమే యుపయోగించుటవలన నిదేశమందు మనిషి యొక్క సకటు జీవితము 23 సంవత్సరములవరకు మాత్రమే యేర్పడియున్నదనియు నీయన చెప్పుచున్నాడు. నానికొద్వారమును ఉప్పునీళ్ళతో గడుగుటమూలమునను, ఉప్పునీళ్ళను తాగుటమూలమునను, ఆరోగ్యాధిక్యత కలుగ గలదని యీయన బోధించుచున్నాడు.

మదార్సులోని అడయారు దివ్యజ్ఞానప్రకటనాగృహమువారు యుప్పును ఆహారపదార్థముగా నెంతమాత్రము నుపయోగింపరాదని యొక ప్రకటనను గావించిరి. ఆయుర్వేద చికిత్సలో మహోదరము - జలోదరము (Dropsy) వ్యాధియం దుప్పు యొక్క యుపయోగము పూర్తిగ నిషేధింపబడియున్నది. భగవద్గీతయందు లవణాహారము "బాధ, విచారము, వ్యాధి"ని కలుగజేయునని చెప్పబడియున్నది. ఎట్లున్నను, అధికమైనట్టియు, అవ్యక్తమైనట్టియు పద్ధతిని దీని నుపయోగించుట మానవలసియే యున్నది. ఔషధముగా కొద్ది మోతాదులలో దీనిని బలవర్ధకౌషధముగా నుపయోగింపవచ్చును. జ్వరములయందును, అజీర్ణవ్యాధియందును, పైత్యహితమగు అతి విరేచనముల యందును, నిది యుపయోగించగలదు. ఈకింది ఔషధయోగమును గమనింప నగును.

సామాన్యలవణము	...	...	1 తులము
వాము	...	...	1 తులము
పిప్పలికట్టె	...	...	1 తులము
శొంఠి	...	...	1 తులము
కరక్కాయ	...	...	1 తులము

పీనినన్నిటిని యొండబెట్టి పొడికొట్టి 20 గ్రా॥ మొదలు 60 గ్రా॥ వరకు నగు మోతాదులో దినమునకు రెండుసారులు చొప్పున జీర్ణకారిగ నుపయోగింపనగును. లేనెతో నియ్యవచ్చును.

శ్వాసను బీల్చుటయందు కష్టముతోగూడిన తీవ్రమగు అజీర్ణవ్యాధియందు పొడి యుప్పు నొక-చిటికను నాలుక్కపైవేసికొనినయెడల నది వెంటనే కరగి గ్రంధులపై బనిచేయుటచే నోటినిండ నుమ్మిదర్పివమేర్పడి - యద్దాని మ్రింగుటచే జీర్ణాశయము నం దేపదార్థము జీర్ణముకాకుండినను - ముఖ్యముగా పిండిపదార్థములు - వెంటనే జీర్ణమగుటకు సహాయపడును.

టైఫాయిడ్ జ్వరమునం దుప్పుయొక్క- యుపయోగమునుగూర్చి "ఇండియన్ మెడికల్ రికార్డు"యను పత్రికయం దొకరిట్లు వ్రాయుచున్నారు.

"టైఫాయిడ్ జ్వరములో నేను స్వస్థావస్థ నందుచున్నపుడు యీ చికిత్సవలన నా పార్శ్వము రక్షింపబడినది. నే నీ పద్ధతిని గూర్చి చాలమందికి జెప్పియుంటిని. వా రందువలన లాభము నందిరి. వేడినీటిలో గాని చన్నీటిలోగాని కలిపినదానికంటె పొడియుప్పు నుపయోగించుటవలన నది బాగుగా బనిచేయును. ఏలనన—నీటితో గలియుటవలన నది నోటిలోని గ్రంధులకు చురుకుదనమును బుట్టింపజాలదు."

అమెరికాదేశమునందలి జీవ-రసవాదశాస్త్రజ్ఞులు (Bio-chemists) తమ పరిశోధనల మూలమున లవణప్రయోగమువలన రక్తమునందలి యూరిక్ ఆమ్లము తగ్గునని కనిపెట్టి యున్నారు. ఈ యూరిక్ ఆమ్లవిశేషతయే కీళ్ళనొప్పివ్యాధిని గలుగజేయుచున్నది.

అట్లాంటిక్ మహాసముద్రమధ్యమున అయిదు నిలువులలోతున నున్న జలమును వ్యాధులను గుదుర్చుటయం దుపయోగించుచున్నారు. పాండువ్యాధి, జీర్ణాశయ వ్రణము, జలుబు, నాడీవ్యాధి, నాడీబలక్షయము— యీ వ్యాధులయం దద్భుతముగ బనిచేసినట్లు చెప్పబడుచున్నది.

నూటికి రెండుపాళ్లవంతున లవణమునుగలిపిన నీటి యుపయోగమువలన వాంతులు కట్టినట్లు అమెరికాలోని కొందరు గొప్ప డాక్టర్లు చేసియున్న పరిశోధనల వలన గనుగొని యున్నారు. ఉపశాంతి వెంటనే కలుగును. పట్టు యొక్క-వకాల ముండక పోవచ్చును.

భోజనానంతరము వాంతి వచ్చునట్లుండుట, నొప్పి- వీనితోగూడిన వేగులలోని వ్రణములలోగూడ, ఒకగ్లాసు చల్లనినీటిలో నొక టీస్పూన్ లవణమును గలిపి యిచ్చిన యెడల-తాత్కాలికమైనను-ఉపశాంతి కలిగినట్లు తెలియుచున్నది.

చలిజ్వరచికిత్స.

చలిజ్వరములలో—ఒకటి లేక రెండు మోతాదుల సామాన్య లవణము మంచి నమ్మకమగు నౌషధముగ బనిచేయగలదని డాక్టరు బూర్క్స్ చెప్పుచున్నాడు. దాని యొక్క యుపయోగమునకీ క్రింది పద్ధతి నాయన తెలిపియున్నాడు.

"పరిశుభ్రముగా గడిగిన యొకపెనమును పొయ్యిపైన బాగుగా గాలవేసి, అది బాగుగా కాలిన పిమ్మట పరిశుద్ధమగు లవణమును చేతికి నిండుగా వచ్చినంతదానిని ఆపెనముపైనవేసి లవణమునందలి తేమ పోవునట్లుగా గాచవలయును. పిమ్మట లవణమునకు గోధుమవర్ణము వచ్చునంతవరకును గాచవలయును. పెద్దవారలకు యీ లవణములోని ఒకఔన్సును మోతాదుగ నియ్యవలయును. ఒకగ్లాసు వేడినీటిలో నీఔన్సులవణమును గలిపి, దినము విడిచి దినమునకు జ్వరము వచ్చేడి విషయములో. జ్వరము వచ్చేడి దినమునకు మునుకటి దినపుటుదయమున పరగడుపున (కడుపులోనికి మరేమియు నియ్యకుండ) నియ్యవలయును. పర్యాదినమును వచ్చేడి చలిజ్వర విషయములో జ్వరము తగ్గిన పిమ్మటగాని, చలి తగ్గిన పిమ్మటగాని, పరగడుపున నియ్యవలయును. ఒక్కొక్కసారి ఒకఔన్సుకంటె నెక్కువగ నియ్యరాదు; తక్కువగ నిచ్చినను లాభములేదు.

"జీర్ణాశయమునం దే యితరపదార్థమును లేకుండ దీనిని బుచ్చుకొనినచే దప్ప ప్రయోజన ముండజాలదు. కొబటి, తత్పూర్వము ఆహారమేగాని జలమేగాని, దేనియు నియ్యరాదు. ఈమందును బుచ్చుకొనిన వెంటనే రోగికి మిగుల దాహము కలిగినను జలముదప్ప నితరపదార్థమేదియు లోని కియ్యరాదు. మందును వేసికొనిన 24 గంటలవరకును కొంచెము వేడిగానున్న జలమునుమాత్రమే కొద్దిపరిమాణములలో వలసినప్పుడెల్ల తాగుచుండవలయును. ఆనంతరము, ఆకలి అధికముగానుండిన యెడల తేలికగా జీర్ణమగు దగ్వాహారము దేనినైన నియ్యనగును. మందును సేవించిన 48 గంటలవరకును యితర ఆహారము నియ్యరాదు. ఈఆహారజాగ్రత్తను గమనించనియెడల మందువలన ప్రయోజన ముండజాలదు. ఈ కాలములో శరీరమునకు చలిగాలితగుల కుండ గాపాడవలయును." తన పదునెనిమిది సంవత్సరముల యనుభవములో పైపద్ధతుల నవలంబించుటవలన నెట్టిచలిజ్వరవిషయమందును గుదరికనందుటలో నపజయము

నందలేదని డాక్టర్ బూర్క్స్ చెప్పుచున్నాడు. ఈపద్ధతిని చికిత్సనందిన పర్శరోగి యును 48 గంటల యనంతరము వ్యాధిరాహిత్యత నందియుండెనని ఆయన చెప్పు చున్నాడు. ఏరోగికిని రెండవసారి యీమందు నిచ్చు ఆవశ్యకమే కలుగలేదు. హం గరీదేశమునందును అమెరికా దేశమునందును వందలకొలది చలిజ్వరపీడితు లీచికిత్స నందుచుందురు.

శస్త్రక్రియానంతరముగాని గర్భాశయ రక్తసావమునందుగాని, రోగి నీరసత నందుచుండినపుడు, లవణహితమగు జలమును యింజక్షనుగాని యెనిమాగాని యుపయోగింతురు. కలరావ్యాధియందు రాజర్సు మిక్చరును యింజక్షనుచేయుట శ్రేష్ఠము. ఈ మిక్చరునందు, 2 దాముల లవణము, 6 గ్రా॥ పొటాసియంక్లో రైడ్, 4 గ్రా॥ కాల్సియంక్లోరైడ్—20 ఔన్సుల జలముతో గలిసి యుండును.

ఇతరచికిత్సోపయోగము.

వాంతులతోడను, విరేచనములతోడను గూడిన ప్లేగ్ విషయములలో మామూలు లవణసహిత జలమును యింజక్షనుచేయదగునని డాక్టర్ సేన్ చెప్పు చున్నాడు. పాశ్చాత్యాయస్థితిలో నున్నపుడు సామాన్యముగ నిట్టి యింజక్షనులను వైద్యులిచ్చుచునే యుందురు.

సామాన్యజనులుగూడ లవణమిశ్రిత జలమును నాసికాద్వారమునగాని, నోటి మూలమునగాని, రోగికి లోనికిచ్చిన యెడల నదేఫలితముగాని అంతకంటె మెఱుగు ఫలితముగాని కలుగవచ్చును. ఫ్రాన్సు దేశమునందు, లోతుగల సముద్ర మునందలి జలమును బిడ్డలయొక్క సజీవత్వము నభివృద్ధిచేయుట కిచ్చుచుందురు. లవణసహిత జలమును సేవించుటవలనను యదేఫలితము కలుగును. ఈ లవణసహిత జల మును ముక్కుతో బీల్చుటవలన ఇన్‌ఫ్లూయంజావ్యాధిని, యితర శ్వాసకోశ అస్వస్థతలను, రాకుండచేయవచ్చునని యెప్పుకొనిన యంశమే యెయున్నది. లవణసహిత జలము నుపయోగించుటమూలమున న్యుమోనియావ్యాధి నడ్డగింపగలము.

బిడ్డలకు లవణసహితజలముతో ముక్కును శుభ్రపరచుట మిగులకష్టమైన పని కాదు. ఒకశేరు నీటి కొక తులముచొప్పునగాని లేక ఒకఔన్సుజలమునకు 6 గ్రా॥ యినులచొప్పునగాని – లవణపుపొడిని గలిపి మిశ్రితజలమును సిద్ధపరచవలయును. బిడ్డయొక్క ముక్కులోను నోటిలోను కొద్ది చెమిచాల జలమును బోయవలయును. ప్రతిరక్తవిషయుత స్థితియందును రక్తనీరసస్థితి యందును సామాన్య మోతాదులో

గోరుశెచ్చని లవణసహితజలమును నోటిద్వారా విరివిగా నియ్యనగునని డాక్టరు హెచ్. సి. సేత్ చెప్పుచున్నాడు. ఇట్టి ప్రయోగానంతరము జీర్ణాశయమునుండి వాంతి కాకుండినయెడల, యితరవిధముగా - అనగా - యిజక్షను మూలముగగాని ఎనిమా మూలముగగాని, దీని నియ్యరాదని యాయన అభిప్రాయ మిచ్చుచున్నాడు.

దీనిని యెనిమామూలమున - అనగా ఆసనముద్వారా యిచ్చినయెడల కడుపుబ్బరమును బోగొట్టి, కడుపునొప్పికి శాంతినికలుగజేసి, పెద్దపేగులలోనున్న పురుగులను (నులిపురుగులు మొదలైనవి) నశింపజేసి వెలువరింపజేయుచు, మూర్ఛయొక్క యుష్ణతగతిని దప్పించును.

ఉష్ణోత్తమగు తలనొప్పివిషయములో దీనిని పొడుముగా బీల్చనగును. గాయములనుండి గలుగు రక్తస్రావము నాపుటకుగాను నూటి కొకటి వంతున గలిపిన లవణమిశ్రితజలము నుపయోగింపనగును. జలబువిషయములో దీని పొడుమును బీల్చనగును. గొంతుసంబంధమగు దీర్ఘవ్యాపిత వ్యాధులలో దీనిని గండూషముగా నుపయోగింప నగును.

సిల్వర్ నైట్రేట్టును మ్రింగిన విషబాధలలో దీనిని విఱుగుడుగను, జలగను మ్రింగుట దటస్థించిన విషయము లందును, దీని నుపయోగింప నగును.

కీళ్ళనొప్పులకును, గండమాలసంబంధమగు గ్రంథుల వాపుదలయందును, వేగించబడిన యుప్పు కొపడిముల కుపయోగింపబడును. ఒక పౌను లవణమును వేగించిన పిమ్మట దాని నొక వమలైన సంచిలో వేసి పొత్తికడుపుపైన 20 నిమిషములు మొదలు 30 నిమిషముల వరకు గాపడమును బెట్టినయెడల అజీర్ణమువలన గలిగిన శూలనొప్పికి గుణము గనబడును.

ముప్పదిపాళ్ళ కొకపాలు లవణముతో గలిపిన జలము, వివిధములగు చర్మ వ్యాధులకును, కీళ్ళనొప్పులు, స్నాయునొప్పులు, బెణుకులు మొదలగు వానియందు పైపూత కుపయోగింపబడును.

మిగుల బడలిక నందిన విషయములలో నీ క్రిందిపద్ధతి నొక ప్రసిద్ధ వైద్యశాస్త్రజ్ఞుడు సలహా నిచ్చుచున్నాడు.

"రెండుపైంట్ల (40 ఔన్సులు) ఉష్ణజలములో 4 ఔన్సులసముద్రలవణమును గలిపి, చల్లారునంతవరకును అట్లుంచవలయును. 8 ఔన్సుల ఆల్కహాల్ (స్వచ్ఛ

మగుసారాయి)లో విడిగా 2 ఔన్సుల స్పిరిట్స్ ఆఫ్ అమ్మోనియాను 2 ఔన్సుల స్పిరిట్స్ ఆఫ్ క్యాంఫర్‌ను గలుపవలయును. ఈ రెండవ మిశ్రితౌషధము నంతట మొదటిదానితో గలుపవలయును; కలిపినపిమ్మట బాగుగా గదలించవలయును. ఒక స్పంజిని యీ లోషనులో దడిపి యద్దానితో నొడలంతయు, దడియునట్లు బలముగా రుద్ది శరీరమునకు వేడి కలుగునట్లు చేయవలయును. బడలికయంతయు మాయమై రోగి సునాయాసమైనట్టియు ఆనందహితమైనట్టియు నిద్రనొందును.'' ప్రతిదినము దంతము లను శుభ్రపరచుటకుగాను లవణసహితజలము మిక్కిలి శ్రేష్ఠమని జార్జిచకర్వర్తి గారి శస్త్రవైద్యులును దంతవైద్యులనగు సర్ హ్యారీ బాల్డ్విన్ గారు సెలవిచ్చి యున్నారు.

జంతుపదార్థములగు మాంసము మొదలైనవి క్రుళ్ళకుండ నుండుటకుగాను లవణ మును మిశ్రిత మొనరించినయెడల వానియెక్క ఆహారప్రవిలువ తగ్గిపోవుచున్నది. కొబట్టి, లవణముతోగూడిన మాంసముకంటె తాజామాంసము మిగుల మంచిది.

ఆర్సెనియస్ ఆసిడ్ - Arsenious Acid.

దీనినే ఆర్సెనిక్ (Arsenic) అనియు, వైట్ ఆర్సెనిక్ (White Arsenic) అనియు అందురు. తెలుగులో ఉల్లిపాషాణ మందురు.

మోతాదు—1/60 గ్రా॥ మొదలు 1/15 గ్రా॥ వఱకు.

నూరుసార్ళ నీటిలో గలిసిపోవును. పాషాణసంబంధమగు మందు లన్నియు భోజనానంతర మియ్యవలయును. దీనిని బలవర్ధకౌషధముగ వాడివచ్చును; ఊచ్ఛ్వాస నిశ్వాససంబంధ మగు శక్తిని బలపరచి, ముఖమునకు వర్చస్సును గలుగజేయుననియు జెప్పబడుచున్నది. నరములకు బలమును గలుగజేయును. అతిమాత్రము నందును, పాండువ్యాధియందును గూడ పనిచేయును. చలిజ్వరమునందును, దీర్ఘవ్యాపితమగు చర్మ వ్యాధుల యందును, నుపయోగింపబడుచున్నది. పాండురోగమునందు లోహ(Iron) సంబంధమగు మందులతోజేర్చి యియ్యనగును. పైన రాయుటలో దీనియందు పాక్ష్య గుణ మున్నది.

లైకర్ ఆర్సెనికాలిస్ — Liquor Arsenicalis.

వర్ణము రొరిగానుండును. పాషాణజాతియందు తఱుచుగా నుపయోగింపబడెడి దిదియే. ఈ పాషాణసంబంధ మగు మందు లన్నియు పారిభాషికములో కొద్ది మోతాదులలో మొదలుపెట్టి క్రమక్రమముగ మోతాదును హెచ్చింప జేయవలయును. పెద్ద

వారలకు 2 మి॥ మోతాదుతో మొదలుపెట్టి క్రమక్రమముగా 8 మి॥ మోతాదుకు హెచ్చింపుజేయుట మంచిది. ఎప్పుడును దీనిని భోజనానంతరమును, విరిశైన నీటిలో గలిపియును బుచ్చుకొనవలయును. ఆతిమూత్రిన్యాధియందు కొడీన్ (నల్లమందు సంబంధమైనది) యొక్క యుపయోగము వల్లనున్నూ, పథ్యము వల్లనున్నూ, శరీరావయవములయందు మధుపదార్థమును తగ్గించినపిమ్మట, దీనిని వాడినయెడల మిగుల గుణమునిచ్చును. అథమపక్షము మూడుమాసములైనను దీనిని వాడి చూడవలయును.

ఆర్సెనియస్ అయొడైడ్—Arsenious Iodide.

పసుపువర్ణముగల చిన్ని స్ఫటికములవలె నుండును. ఆల్టరెటివ్‌గను, బలవర్ధకౌషధముగను, వాడనగును.

మోతాదు—1/20 గ్రా॥ మొ॥ 1/5 గ్రా॥ వరకు.

లైకర్ ఆర్సినియై యెట్ హైడ్రార్జిరీ అయొడైడ్

Liquor Arsenii et Hydrargyri Iodide.

దీనినే డనవన్స్ సొల్యూషన్ (Donovan's Solution) అందురు. ఆల్టరెటివ్‌గను, కొఱుకువ్యాధి నిర్మూలనమునకును, ఉపయోగింపనగును. ఇందు నూటికి ఒక పాలు పాషాణ ముండును. కొఱుకువ్యాధియందలి చర్మరోగములలో నెక్కువగా బనిచేయును.

మోతాదు—5 మి॥ మొదలు 20 మి॥ వఱకు.

బెన్‌జాయిన్—Benzoine.

బెన్‌జాయిన్ అనగా సాంబ్రాణి. సాంబ్రాణిపొడిని సువాసనకై ఇండియాదేశమందు పొగవేయుదురు; దుర్వాసనను పోగొట్టును. కోరింతదగ్గునందు దీని పొగను వాసనచూచుటవలన గుణముగ నుండును.

బెంజాయిక్ ఆసిడ్—Benzoic Acid.

ఘనపదార్థము; నిర్వర్ణము; స్ఫటికరూపమున నుండును; కుళ్ళికుండ జేయును. కఫహారము; మూత్రిమును ప్రకోపింపజేయును.

మోతాదు—5 గ్రా॥ మొ॥ 15 గ్రా॥

టింక్చర్ బెంజాయిన్ కో — Tincture Benzoin Co.

ఉపదర్శివమయిన దగ్గుబాధయందు ½ ద్రాము మొదలు 1 ద్రాము వఱకు పంచదారపైన వేసి యిచ్చినచో గుణ మియ్యగలదు.

వేర్లలు తెగినప్పుడు మెత్తని గుడ్డముక్క—ను దీనిలో ముంచి కొంటు చుట్టును గట్టినయెడల, గాయము మిగుల పెద్దదైనచేతప్ప, ఒక్క—కట్టులోనే మానుపు నంద గలదు. ఇంపుల కుపయోగించుటయంను అసలు వందునే వాడవలయును; నీళ్లు కలుప గూడదు; మంటగా నుండునుగాని మిగుల పనిచేయగలదు.

స్వరపేటికయొక్క— వాపుదల (Laryngitis) యందు, ఒక పైంటు ఉడుకు నీటియందు ఒక చార్మును వేసి ఆవిరిని బీల్చిన యెడల మిగుల నుపయోగించగలదు.

బోరాక్సు — orax.

బోరాక్సు అనగా తెలిగారము. ఇది యిండియాదేశమునకు నేపాళము, టిబెట్, పర్షియా దేశములనుండి వచ్చుచున్నది. పరిశుభ్రమయిన తెలిగారము, నిర్వర్ణముగను, మెరయుచు స్ఫటికములవలెనుండి, గంధరహితమై రుచికి చల్లగను, ఊప్పగను, నుండును.

పెద్దవాళ్ళకు మోతాదు — 20 గ్రా॥ మొ॥ 40 గ్రా॥

బిడ్డలకు గలుగు సర్పివ్యాధి (నోటిలో తెల్లని చుక్క—లతో గూడిన పుండ్లు) యందు, ఒక డ్రాము తెలిగారమును పొడిగాగొట్టి ఒక ఔన్సు తేనెలో గలిపి, దీనిని దినమునకు రెండుమూడుసారులు బ్రేలితో రాయవలయును. పెద్దవారలయొక్క— నాలుక బీటికలు తీసినయెడల (క్షయవ్యాధి ముదరినప్పుడు యిది తటస్థించును) యిందులకు రెండు డ్రాముల తెలిగారమునకు ఒక ఔన్సు తేనెను గలిపి రాయవల యును. రససంబంధ మగు అధికమైన ఊమ్మిఊరుదలయందు అరఔన్సు తెలిగార మును 8 ఔన్సుల జలములో గలిపి గండూషముగ నుపయోగింపనగును.

స్తనాగ్రములయొక్క— వాపుదలకు, ఒక డ్రాము తెలిగారమును ఒక ఔన్సు జలములో గలిపి బిడ్డకు పాలిచ్చుటకు ముందును పిమ్మటయును — పైన రాయ వలయును; ఒక డ్రాము తెలిగారమును ఒక ఔన్సు నేతితో గలిపి రాసినను రాయవచ్చును.

జనేంద్రియభాగములయందలి దురదలను (పురుషులయందును, స్త్రీలయం దునుగూడ) పోగొట్టుటకుగాను, అరఔన్సు తెలిగారమును 8 ఔన్సుల జలములో గలిపి, యీ మిశ్రితజలమునందు గుడ్డలను దడిపి, ఆ యా భాగములయం దుంచవ

యును. స్త్రీలవిషయములో దీనిని పిచికారీకూడ చేయనగును. ఎండవేడిమివలన గలుగు చిటచిట లాడుటకును, యితర సామాన్యచర్మవ్యాధులయందును గూడ, దీని నుపయోగింపనగును.

గర్భాశయము (Uterus) యొక్క శక్తి తగ్గి, పిండమును బయటకు పెడ ల్చుట కష్టముగ గాన్పించినప్పుడును, యీ సందర్భములయందే గర్భస్రావము తటస్థించినప్పుడును, 30 గ్రైయినుల పెలిగారమును 10 గ్రైయినులు దాల్చినచెక్క పొడితో జేర్చి, గోరువెచ్చని గంజితో గంటకు లేక రెండుగంటలకు ఒకసారిచొప్పున మూడు నాలుగు సారులు యియ్యవచ్చును. ప్రసవవేదన సంబంధమగు మూర్ఛలు గలిగినప్పుడును యీ ప్రకారము యియ్యవచ్చును; 10 గ్రైయినుల పెలిగారపు పొడి యును, 10 గ్రైయినుల దాల్చినచెక్క పొడియును జేర్చి ఋతుస్రావసంబంధ మగు నిలుపుదలయందు గాని, క్రమముదప్పుటయందుగాని, యిచ్చినచో నుపయోగముగ నుండగలదు.

కురుపులుగా జేలిన నెత్తురుగడ్డల యందును, పక్కకట్టుచున్న పుండ్లయందును ఒక పైంటు జలములో రెండు డ్రాముల పెలిగారమును గలిపి, యీ మిశ్రితద్రవ ముతో వాటిని శుభ్రతజేయుచుండినయెడల త్వరలో మానిపోవును,

తామరకు, ఒక డ్రాము పెలిగారమును, రెండు ఔన్సుల వినిగర్ (Vinegar) లో గలిపి పైన రాసినయెడల ఉపయోగముగ నుండునట్లు తెలియుచున్నది.

బోరిక్ అసిడ్ — Boric Acid.

పెలిగారము (Borax) పైన గంధకధృతి (Sulphuric Acid) యొక్క పని యోగమువలన బోరిక్ అసిడ్ యేర్పడుచున్నది. దీనిని బొరాసిక్ అసిడ్ (Boracic Acid) అని కూడ అందురు. తెల్లని పొడిగ నుండును. 1కి 25 జలములోను, 1కి 3 ఉడుకునీళ్లలోను, 1కి 5 గ్లిసరీను (Glycerine) లోను, 1కి 25 రెక్టిఫయిడ్ స్పిరిట్ (Rectified Spirit) లోను, మిశ్రితమగును.

చీముపట్టు స్థలములయందు క్రుళ్ళకుండ జేయుటకుగాను పైన కట్టుకట్టుట కుప యోగింతురు; గండమూషముగ 1 ఔన్సు జలమునందు 10 మొదలు 15 గ్రైయినులు. పురుషులకు పెట్టిడి కండ్లకలకయందు కండ్లను కడుగుటకుగాను 1 ఔన్సు జలమునందు 2 మొదలు 5 గ్రైయినుల వరకు గలుపవలయును; గొంతులో పుండు యేర్పడినపుడు 1కి 5 గ్లిసరీన్‌లో గలిపి రాయవలయును. మూత్రమార్గమును శుభ్రముచేయుటకు

ముందుగా మూత్రమునందలి జీవాణువులను నశింపుజేయుటకుగాను బోరిక్ ఆసిడ్‌ను లోనికిత్తురు; ఈ ఆసిడ్‌ను లోనికిచ్చిన 12 గంటల లోపుగనే అందలి సగభాగము మూత్రముద్వారా వెలువడి పోవును; తక్కిన సగమును మూడు నాలుగు దినములు శరీరమునం దుండును; తరచుగా నిచ్చుటచే శరీరమునం దెక్కువగా నిలువయుండుట తటస్థించును. మోతాదు 5 గ్రా॥ మొ॥ 15 గ్రా॥

బోరిక్ లింట్ — Boric Lint.

ఇది గుడ్డవలె నుండును; ఇందు సగభాగము బోరిక్ ఆసిడ్ ఉండును. దీనిని కట్టు కట్టుట కుపయోగింతురు. బోరిక్ వూల్ (Boric wool) — దీనిలో 100 కి 40 భాగములు బోరిక్ ఆసిడ్ ఉండును.

బోరిక్ ఆయింట్‌మెంటు — Boric Ointment.

పారఫిన్ (Paraffin) 5 భాగములు, వాసలీన్ (Vaseline) 10 భాగములు, బోరిక్ ఆసిడ్ 3 భాగములు — వీటిలో మొదటి రెంటిని గలిపి బాగుగా కరగబెట్టి వేడిగా నున్నప్పుడే బోరిక్ ఆసిడ్‌ను గలిపి, చల్లారువరకును తరచుగా గలియబెట్టు చుండవలయును. ఇట్లు తయారయినదానిని కురుపులకు, పుండ్లకు, పగుళ్లకు, కాలిన స్థలములకు నుపయోగింప నగును.

కార్బాలిక్ ఆసిడ్ — **Carbolic Acid.**

ఇది విషము. దీనికి ఫెనాల్ (Phenol) అను పేరుకూడ కలదు; స్వచ్ఛమైనట్టిది నిర్వర్ణమై సూటికమువలె నుండి కర్రమువలె గట్టిపురంగుగాని బూడిదరంగుగాని తేలును. పదవవంతు నీళ్లుకలిసినయెడల నెల్లపుడును ద్రవముగనే యుండును, అన్ని చమురులలోను గ్లిసరీన్‌లోను, వాసలీన్ లోను, గలియును. వాసలీన్‌లో 1కి 20 వంతున గలియును.

దీనియొక్కగుణములు:—కుళ్లకుండ జేయుట, అంటు సంబంధమగు జీవాణువుల నశింపుజేయుట, నరములను బండిబారునట్లు చేయుట—అయియున్నవి. జీర్ణాశయమునందు వాయువు కూడుకొనియున్నపుడును, అతిసేచనముల నాపుజేయుటకును, 1 గ్రైయిను మొదలు 8 గ్రైయినుల వరకును 4 ఔన్సుల జలములో గలిపి యియ్యనగును.

కార్బాలిక్ ఆసిడ్, చర్మమునకుగాని దేహములోని భాగిలకుగాని తగిలినపుడు వాటిని చల్లగజేసి ముడుచుకొనిపోవునట్లు చేయును. దీనిని విశేషించిగాని, యొక్కువ

మోతాదులుగగాని యియ్యరాదు; అట్లుచేసినచో విషముగ బనిచేయును; ఇట్టి సందర్భములందు మూత్రము ఆకుపచ్చవర్ణముగాని నల్లనివర్ణముగాని కలిగి యీ ఆసిడ్ వాసన స్పష్టముగ గనిపించును. దీనితో కట్టుకట్టుటయందు యిది శరీరమునం దావహించి విషచిహ్నములు గనిపించినచో, 1 కి 20 వంతున నీటిలో గలుపబడిన సోడియం సల్ఫేట్ (Sodium Sulphate) ను పైన ప్రయోగింపనగును; ఈ ఆసిడ్ పైన దగిలిన చో పాక్కుగుణమును తగ్గించుటకు కొబ్బరినూనెను విరివిగా నుపయోగింపనగును.

విరుగుళ్లు:—ఇది విషస్థిని కలుగజేసినప్పుడు మరణము లెక్కువగా దటస్థించును. గొట్టముద్వారా బహుజాగ్రతతో జీర్ణాశయమును పెక్కుసారులు పరిశుభ్రము చేయవలయును; కోడిగుడ్డులోని తెలుపును, నిరపాయమైన చమురు పెద్దమోతాదులుగను నియ్యనగును, కెఫీన్ (Caffeine) కూడ పనిచేయును; టింక్చర్ అయొడిన్ (Tincture Iodine) నిజమైన విరుగుడుగా నమ్మబడుచున్నది. దీనియొక్క మోతాదు 2 మి॥ మొ॥ 5 మి॥

నం 1 రు కార్బాలిక్ ఆసిడ్ — No 1 Carbolic Acid.

ఇది గుణమునందు పెనుకటిదానివంటిదే కాని స్ఫటికాకారముగల గడ్డలవలె నుండును; శస్త్రసంబంధమగు పనులకు నీటిలో గలుపుటకు మిగుల వీలైనది.

నం 2 రు కార్బాలిక్ ఆసిడ్ లిక్విడ్ — No. 2 Carbolic Acid Liquid.

పైదానికే పదవవంతు నీటిని గలిపినయెడల యీలిక్విడ్ (ద్రవపదార్థము) అగును; సామాన్యమగు ఉష్ణస్థితియందు ద్రవముగనే యుండును; దీనిని పాక్కుమందుగ నుపయోగింతురు మోతాదుగ లోనికిచ్చుటకు 1 మి॥ మొ॥ 3 మి॥ వరకు విరివగు నీటిలో గలిపి యియ్యనగును.

నం 3 రు కార్బాలిక్ ఆసిడ్ — No. 3 Carbolic Acid

ఇది పెనుకటిదానియంత స్వచ్ఛమైనది కాదు; దీనిని 1 కి 20 మొ॥ 40 వరకు నీటిలో గలిపి రోగి పరుండియుండు గదులలో చల్లుటవలన అంటు సంబంధమగు జీవాణువుల నశింపుచేయుట కుపయోగింతురు.

నం 4 రు కార్బాలిక్ ఆసిడ్ — No. 4 Carbolic Acid.

దీనిలో 100 కి 10 వ వంతు మాత్రమే స్వచ్ఛమైన ఆసిడ్ ఉండి యుండును. జలదారులను, మూత్రవిసర్జనస్థలములను శుభ్రపరచుట కుపయోగించును. 1 కి 40 ఉదుంకునీళ్లలో గలిపి వాడవలయును.

నం 5 రు కార్బాలిక్ ఆసిడ్ — No 5 Carbolic Acid.

గుఱ్ఱపు లాయములు మొదలగువాటి కుపయోగింపబడెడి నల్లని వర్ణము కలది.

క్యాంఫరేటెడ్ కార్బాలిక్ ఆసిడ్ — Camphorated Carbolic Acid.

ఫెనాల్ 12 భాగములు, హారళకర్పూరము 4 భాగములు, తూనికప్రకారము జలము 1 భాగము—ఈప్రకారము కలుపవలయును. నీటిలో గలియదు. పంటినొప్పి కుపయోగించును; జాగ్రత్తతో వాడవలయును.

గార్గరిస్మా ఆసిడ్ కార్బాలిసై—Gargarisma Acid Carbolici.

2 గ్రా॥ ఫెనాల్‌ను 1 ఔన్సు జలములో గలిపి దుర్వాసన సహితమై బయలు పెడలు ఊపిరితోగూడిన గొంతులోని ప్రుండునకు నుపయోగింపనగును, దీనిని యీకతో రాయనగును.

గ్లిసరీనం ఆసిడ్ కార్బాలిసై—Glycerinum Acid Carbolici.

తూనికనుబట్టి 1 భాగము ఫెనాల్, 5 భాగములు గ్లిసరీన్, కొలనుబట్టి యీ రెంటితో సమానమైన జలమును, గలిపి దుర్వాసనతో గూడిన ఊపిరిగాలి వచ్చు స్థితి యందు గండూషముగ నుపయోగింప నగును,

అయొడైజ్డ్ ఫెనాల్—Iodized Phenol

అయొడిన్ (Iodine) 1 ఔన్సు, స్వచ్ఛమైన కార్బాలిక్ ఆసిడ్ 4 ఔన్సులు—ఈ రెంటిని కొంచెము వేడి కలుగునట్లుగా బాగుగా కలియ నూరవలెను. గ్రంథులు వాపుదల నందినపుడు దీనిని పైన రాసినచో బొబ్బలు (బిళ్లలు)గా తేలకుండ నుండును. దీనిని తామరకుగూడ జయప్రదముగ నుపయోగింపదగును.

కార్బాలిక్ ఆసిడ్ లోషన్—Carbolic Acid Lotion.

4 గ్రా॥ కార్బాలిక్ ఆసిడ్‌ను 1 ఔన్సు జలములో గలిపి దోమకాటుల కుప యోగింపనగును.

మిస్చ్యూరా ఆసిడై కార్బాలిసై—Mistura Acidi Carbolici

1½ మి॥ కార్బాలిక్ ఆసిడ్‌ను 2 మి॥ టింక్చర్ అయొడిన్‌తో ఒక ఔన్సు జలములో చేర్చి 4 గంటల కొకపర్యాయము టైఫాయిడ్ జ్వరమునం గియ్యనగును.

కార్బాలిక్ ఆయిల్—Carbolic Oil.

1 భాగము ఆసిడ్‌కు 7 భాగములు కొబ్బరినూనెను కలిపి దీనిని లేపనముగ నుపయోగింపనగును.

కార్బాలిక్ ఆసిడ్ ఆయింట్‌మెంట్—Carbolic Acid Ointment.

ఫెనాల్ 1, గ్లిసరీన్ 3 - యీరెంటిని గలిపి పారఫిన్ ఆయింట్‌మెంట్ (Paraffin Ointment) ను 21 భాగములను గలుపవలయును. కురుపులకును క్రిమి జాలములతో గూడిన చర్మవ్యాధులకును పైన లేపనముగ నుపయోగింపనగును.

క్రోమిక్ ఆసిడ్—Chromic Acid.

గాలిలోని చెమ్మను బీల్చుకొని ద్రవాకారమును వహించునట్టియు, దొరల్ నయినట్టియు, నూములవలె పొడవుగానుండునట్టియు, స్ఫటికాకారములుగ నుండును; గంధరహితము; ఆల్కహాల్ (సారాయి) గ్లిసరీన్ మొదలగువాటితో గలిపినయెడల వేడిని పుట్టించి, వాటిని భిన్నపరచి, పెద్దమోత కలిగించినను గలిగింపవచ్చును; ఇట్టి ఉపద్రవము రాకుండ వాటినుండి దూరముగ నుంచవలయును. పులిపిరికాయలకు, 1 కి 4 వంతున నీటిలో గలిపి గాజుపుడక (Glass rod) తో పైన రాయవలయును. గాజుపుడకకు గంధకధృతి తగిలియుండ గూడదు.

లైకర్ ఆసిడ్ క్రోమిక్—Liq. Acidi Chromici.

1 కి 4 వంతుల నీటిలో గలిపి పాక్కుమందుగ నుపయోగింతురు.

100 కి 5 వంతుల చొ॥ నీటిలో గలిపి కొఱకు సంబంధమగు నాలుకపైని పాక్కులకు పైనరాయుటవలన మిగుల నుపయోగముగ నుండును.

సిట్రిక్ ఆసిడ్—Citric Acid.

నిర్వర్ణమైన స్ఫటికములుగగాని తెల్లని పొడిగగాని యుండును; ఇది నిమ్మరసమునుండి చేయబడును. ఒక ఔన్సు నిమ్మరసమునందు 80 గ్రా॥ మొదలు 40 గ్రా॥ వఱకు యీ ఆసిడ్ ఉండును.

జ్వరగతియందు దాహము శమనచివేయును; స్కర్వీ (శీతాదము) వ్యాధియందు సిట్రిక్ ఆసిడ్‌కంటె నిమ్మరస మెక్కువ పనిచేయును; మోతాదు 5 గ్రా॥ మొదలు 20 గ్రా॥ వఱకు.

కీళ్ళనొప్పులయందును పచ్చకామాల వ్యాధియందును ఉపయోగించినట్లు తెలియుచున్నది.

8½ గ్రా॥ సిట్రిక్ ఆసిడ్ చేర్పబడిన 2 ఔన్సులు జలమును పొంగువచ్చు ద్రవముగ జేయుటకు అదివరకే 10 గ్రా॥ యినుల సోడియంబైకార్బనేటు (Sodium Bicarbonate) చేర్చియుంచబడిన 2 ఔన్సుల జలమునకు జేర్పవలయును.

దాల్చినచెక్క — Cinnamon.

ఇది సామాన్యముగా బజారులలో దొరకును, ఇందులో రెండురకము లుండును: చుట్టలోపల చిన్నచిన్న చుట్టలను గలిగియుండెడిది మంచిరకము, సువాసనగను, తియ్యగను, ఘాటుగను నుండును. రెండవరకపుది సాధారణముగ చుట్టలుగ లేక సాపుగ నుండి తక్కువ తీయ్యగను, తక్కువ సువాసనగను, కొంతవరకు నొగరుగను, నుండును.

దీనిని జీర్ణకారిగ నుపయోగింపనగును; నలుగగొట్టబడిన 3 దాకుమల దాల్చిన చెక్కను ఒక పైంటు మసలగాచిన నీళ్లలో వేసి చల్లారువరకును నిలువయుంచి, వడియగట్టి, దీనిని ఒక ఔన్సుమొదలు రెండుఔన్సుల వఱకును, ఆజీర్తియందును, కడుపునొప్పియందును, గర్భవత్సంబంధమగు వాంతులయందును, నియ్యనగును.

సిన్నమిక్ ఆసిడ్—Cinnamic Acid.

క్షయవ్యాధియందు దీనిని రక్తములోనికి నూదిద్వారా ప్రయోగింపనగును. కాని, యిందులకు బహు నూక్ష్మమగు పనిముట్లను కొలతలను దీసికొనవలసియుండును.

ఫార్మిక్ ఆసిడ్ — Formic Acid.

నిర్వర్ణమైన ద్రవము, నీటిలో గలియును. ఆస్లైనది పొక్కుగుణమును గలిగియుండును.

పక్షవాతవ్యాధియందు స్నాయువులకు బలము నిచ్చును; స్నాయుపటుత్వమును గలుగజేసి బడలికను పోగొట్టును; కీళ్లనొప్పులయందును బనిచేయును; కాని దీనివలన తరువాత జబ్బుచేయు నని యెంచబడుచున్నది.

మోతాదు—2 మి॥ మొ॥ 10 మి॥

ఈ ఆసిడ్, ఫార్మంథములో యెర్రచీమనుండి చేయబడుచుండెడిది. దురద గొండిఆకులో యీ ఆసిడ్ ఉన్నది. తేనెటీగలు, కుట్టుటయందు యీ ఆసిడ్‌ను వెలు వఱచును. కాబట్టియే ఇంగ్లాండు మొదలగు దేశములయందు తేనెటీగలను బెంచువారు ఈ యీగలచే దఱచుగ గుట్టబడుచుండుటచే కీళ్ళనొప్పిబాధ నెన్నడు ననుభ వించరు. తేనెటీగచే ప్రత్యేక మొకఅవయవమును గుట్టునట్లు చేయుటకు వలయు యంత్రసామగ్రి అమ్మబడును.

సోడై ఫార్మస్ — Sodii Formas.

మోతాదు: $\frac{1}{6}$ గ్రా॥ మొ॥ 3 గ్రా॥ వఱకు నీటిలో గలిపి యియ్యనగును. న్యూమోనియావ్యాధియందు దగ్గును, కఫమును తగ్గించును.

యెలిక్సిర్ సోడియం ఫార్మేట్ — Elixir Sodium Formate.

దీనిని యేఆసిడ్‌తోను గలిపి యియ్యగూడదు, మోతాదు 2 దామములు; గుండె సంబంధమైనట్టియు మూత్రాశయసంబంధమైనట్టియు వ్యాధులయందు మూత్రమును ప్రకోపింపజేసినను, మూత్రమునందలి శ్వేతధాతువును తగ్గించును; జీర్ణమునకు భంగము కలుగజేయదు; ఆకలిని బుట్టించును; మనస్సునకును శరీరమునకును చురుకుదనమును బుట్టించును. సోడియం ఫార్మేట్ 15 గ్రా॥ రెండు మోతాదుల నిచ్చినతోడనే నడుము నొప్పి అంతరించిన యనేకవిషయములు కలవు.

గాల్స్ (మాచికాయ) — Galls.

మాచికాయ సామాన్యముగ బజారులలో దొరకును. దీనిని 10 గ్రా॥ మొ॥ 20 గ్రా॥ వఱకు పొడిగజేసి యియ్యనగును. కషాయ మెక్కువ ఉపయోగముగనుండును, నలుగగొట్టబడిన $1\frac{1}{2}$ ఔన్సుల మాచికాయముక్కలను ఒకపైంటునీళ్లలో 10 నిమిషములవరకు నుడకబెట్టి చల్లారినపిమ్మట వడియగట్టి — దీనిని 1 ఔన్సు మొదలు 2 ఔన్సులవరకును దినమునకు మూడుసారు లియ్యనగును; దీర్ఘవ్యాపితమగు అతివిరేచనములయందు యిది ఉపయోగముగ నుండును; విరేచనములు విశేషించి యుండినయెడల

దీనితోగూడ ఒక అరగ్రెయిను నల్లమందును జేర్చి యియ్యనగును. ఈ కషాయమును గండూషముగగూడ నుపయోగింపనగును.

మాచికాయను మెత్తనిపొడిగ నూరి, అతివిరేచనములయందు 15 గ్రె॥ మోతాదు చొప్పున దినమునకు మూడుసారులు తేనెతో గలిపి యియ్యనగును; దీనితో గొంచెముదాల్చినచెక్క పొడిని జేర్చిన బాగుండును, విరేచనము లధికమయించిన దీర్ఘ వ్యాపితవిషయములలో పర్ప్యామోతాదుతోడను అరగ్రెయిను నల్లమందును జేర్చి యియ్యనగును.

ఈ పైప్రకరణములు పెద్దవారలకు మాత్రమే యుపయోగింపనగును గాని బిడ్డల కుపయోగింపరాదు.

ఎక్కువ వాపుదల లేనట్టియు, నేడిమితో గూడి యుండనట్టియు, మూలశంకయందు $1\frac{1}{2}$ దాము మెత్తగా నూరబడిన మాచికాయపొడిని 1 ఔన్సు నేతితో జేర్చి లేపనముగ నుపయోగింపనగును; దినమునకు రెండుసారులు దీనిని పైభాగమున రాయవచ్చును.

దీర్ఘ వ్యాపితమగు సెగరోగమందు 20 గ్రె॥ మాచికాయపొడిని దినమునకు రెండు లేక మూడుసారు లిచ్చినయెడల సాధ్యమును నిలుపుచేయుటయం దొకప్పుడు మంచిగుణమును గనబరచవచ్చును.

గాలిక్ ఆసిడ్—Gallic Acid.

పసుపు తెలుపు వర్ణములు గలిసిన వర్ణమును వహించి పట్టువలె మెరయు నూది ఆకారములు గలిగిన ఘనపదార్థము.

అంతరావయవములయొక్క సాధ్యమును నిలుపుజేయుట కుపయోగించును.

మోతాదు - 5 గ్రె॥ మొ॥ 15 గ్రె॥ వఱకు.

దీనినిగాని, మాచికాయనుగాని, లోహసంబంధమగు ఔషధములతో జేర్చి యియ్యరాదు.

బ్రాహ్మి – Hydrocotyle Asiatica.

(సరస్వతీ ఆకు)

బ్రాహ్మి అనునది సంస్కృత నామ మై యున్నది. ఆంగ్లమునందు ఇండియన్ పెన్నీవార్ట్ (Indian Pennywort) అనబడును. ఈ చిన్నితీగ యిండియాదేశమునం దంతటను సామాన్యముగ బెరుగుచు, తేమనేలలయందు విశేషించి వృద్ధినందుచుండును. ఆకులు వితులు, వేళ్లు మొదలైనవన్నియు ఉపయోగములు. వీనియందు వేళ్లు చురుకుగా బనిచేయును. దీనికి ల్యాటిన్ లో "హైడ్రొకొటైల్ యేషియాటికా" యంచురు.

వల్లరీన్ (Vellarin) నాబడు యిందలి చమురుతోగూడిన తెల్లని పదార్థము, చురుకుగ బనిచేయునట్టిదై యున్నది. గుగ్గిలమువంటి జిగురుగలపదార్థము, చక్కెర, బగరుపదార్థము, లవణములు- దీని అంతర్భాగము లైయున్నవి. వల్లరీన్ బలమైన వాసనగలిగి వాడియుండని చెట్టుయొక్క చేమరుచిని కలిగియుండును.

శరీరవ్యాపారముల యందు సుగుణసహిత మగు మార్పును గలుగజేసి, మూత్ర ప్రకోపకారిగను, చర్మముపై నుపయోగించినయెడల స్థానికోచురుకుదనమును బుట్టించి గర్భకోశ మూత్రకోశ మార్గములయందు ప్రత్యేక ఫలితమును గనబరచును. దీని నెక్కువ మోతాదులలోగాని యెక్కువకాలమువరకుగాని యుపయోగించిన యెడల నాయాకోశమార్గములయందు రేగుదలను బుట్టించి శరీరమం దంతటయును దురదలు కలుగును. కిమిహరగుణము కూడ నుండియున్నది. మిగుల పెద్దమోతాదులలో తలనొప్పిని, తలతిరుగుడును, గలుగజేసి కొందరివిషయములో మూర్ఛ కున్మత్తతనుగూడ గలుగజేయును. నిద్రనుగూడ చెప్పించు గుణము కలదు.

దీనితో తయారుకాబడు ఔషధములు.

(1) ఆకులయొక్క పొడి యిక్రింది విధముగ చేయబడును. ఆకులను మొక్క నుండి జాగ్రత్తగా దీసినపిమ్మట, నీడలో నొక చాపపైన బరచవలయును. సూర్యకిరణములుగాని వేడిమిగాని తగిలినయెడల నందలి సుగుణములు నశించును. బాగుగా నారిన పిమ్మట వానిని గాజుకూర్కు సీసాలలో నిలువచేయవలయును. దీనియొక్క మోతాదు దినమునకు 3 గ్రా॥ మొదలు 5 గ్రా॥ వరకు నైయున్నది.

(2) పలాశ్రీగగాని పిండికట్టుగగాని యుపయోగించుటకుగాను తాజా ఆకులను దెచ్చి చల్లనినీటితో పేస్టుగా నూరవలయును.

(3) 90 గ్రాములు (గ్రాము=14½ గ్రా॥) ఆకుపొడిని నాల్గవ వంతుగాలను జలములో నుడుకబెట్టి, పైంటు అగునంతవరకు గాచి, అంతట 2 పౌనుల చక్కెర

గలిపి, షరబతుఅగునట్లు కలుపవలయును. ఇట్లగుటకు దగినంత వేడిమిని గలుగ జేయవలయును.

(4) తాజామొక్క– ఆకులయొక్క– స్వరసమును 1 మినిము మొదలు 5 మినిములవరకు మోతాదు నిచ్చుచు, క్రమక్రమముగా మోతాదును 15 మినిములవరకును హెచ్చింపవచ్చును.

(5) లేపనము లేక ఆయింటుమెంటును జేయుటకుగాను స్వరసముయొక్క– యొకభాగమును 8 భాగముల వాసలీన్‌లోగాని లానొలీన్‌లోగాని గలుపనగును.

(6) కషాయమునకుగాను 1 భాగము యెండుమొక్క–కు 20 భాగముల జలము నుపయోగింపనగును.

(7) చర్మవ్యాధులలో స్నానమునకుగాను 1,500 గ్రాముల తాజా మొక్క–ల నొక తొట్టెడు వేడినీళ్ళలో గలుపనగును.

(8) పచ్చని ఆకులు $\frac{1}{4}$ తులము మొదలు 1 తులమువరకును చింతపండుతో గాని, నిమ్మరసముతోగాని చేర్చి, లవణమును ఇతర కారపుదినుసులనుగూడ గలిపి పచ్చడిగా (చట్నీ) జేసి సేవింపవచ్చును.

(9) ఎండు ఆకుల నొక టీ స్పూనుతోడిసి తేయాకుమాదిరిగ మసల కాగిన యొక కప్పునీటిలో వేసి తేనిరువలెనే పాలతోడను చక్కెరతోడను గలిపి సేవింపవచ్చును.

ఇది సామాన్యముగ సాధు మాత్రప్రకోపకారిగను, మెదడు సంబంధమగు బలవర్ధకౌషధముగను బనిచేయును.

దీర్ఘవ్యాపితమైనట్టియు, మొండితేరినట్టియు, గండమాలావ్యాధిహితమైనట్టియు, కొరుకు సంబంధమైనట్టియు, చాలకాలమునుంచి విడువకుండ నుండెడి చర్మవ్యాధుల యందును, కుష్ఠ మొదలగు త్వక్సంబంధరోగములయందును, గర్భంధుల వాపుదల యందును, దీర్ఘవ్యాపితమగు కీళ్ళనొప్పియందును, కురుపులయందును, దీనియుపయోగ మధికముగ గొనియాడబడుచున్నది. బిడ్డలయం దజీర్ణవ్యాధియందును, ముక్కునుండి కలుపడు దుర్వాసనసహితములగు సాధ్యములనారోగ్యస్థితికి దెచ్చుటయందును, దీని నుపయోగింతురు; స్త్రీలయందు బుతుసాధ్యము నిలచిపోయిన విషయములందు జయప్రదముగ బనిచేసీయున్నది.

లోనికిచ్చుటకుగాను, పొడిని, స్వరసమును, షరబతును, ఉపయోగింపనగును. పైన రాయుటకుగాను పొడిని, రసమును, ఆయింటుమెంటును (వాసలీన్‌తో గూడినది) ఉపయోగించుచు, మూలిక గలిసిన వేడినీటిస్నానమును గూడ జేయవచ్చును.

వ్రణసంబంధమగు సంచియొక్క వాపుదలయందును. బిలసంబంధమగు అల్లికల యొక్క అస్వస్థతలయందును, కంకుబెబ్బలయందును, యెర్రనైయున్న వాపుదల విషయములందును, క్లీల్లనొప్పి వాపులందును, ఆయింటిమెంటును రసమును వెలుపల నుపయోగింపుచు, ఆకురసము నొకచుక్క మొదలు 5 చుక్కలవరకును దినమునకు మూడుసారుల చొప్పున లోని కిచ్చినయెడల, సిఫిలిస్ వ్యాధిసంబంధమగు జ్వరములు కూడ హరించును.

కుష్ఠ, గండమాలావ్యాధి, కొఱకు — యీ సంబంధములగు అస్వస్థతలయందును, వ్రణములయందును, పొడిని 3 గ్రెయినులు మొదలు 5 గ్రెయినులవరకును, దినమునకు మూడుసారుల చొప్పున నియ్యవచ్చును. దీనితోపాటు కొంత పొడిని కురుపులపై జల్లవచ్చును, లేదా — యింకను యెక్కువ మేలు కలుగుటకుగాను, ఆకులను నలుగగొట్టి పిండికట్టువలె గట్టనగును.

కుష్ఠవ్యాధిలో, కొన్ని వారములవరకు దీనిని నుపయోగించుటచే రోగి కన్నివిధములను గుణము కనబడును. కొన్నిదినము లుపయోగించిన పిమ్మట చురదలు కనుపడిన యెడల నొక వారమునిదినము లా యుపయోగము నాపివేసి, సాధువిరేచనకారుల నుపయోగించవలయును.

కుష్ఠరోగులవిషయములో దీని నుపయోగించిన పిమ్మట, రోగికి చర్మముపైన నొకవిధమగు వేడిమియును, దురదయును, ముఖ్యముగా చేతులపైనియును పాదముల పైనియును, గలుగును. కొద్దిదినముల పిమ్మట శరీర మంతటను వేడిమి కలిగి, యొక ప్పుడు భరింప నలవిగాకుండు నంతగూడ నుండవచ్చును. మరియొకవారము పిమ్మట సూక్ష్మనాళములయందు రక్తప్రచార మధికమై, చర్మమునందు మృదులత యేర్పడి, మొద్దుబారిన చర్మభాగము వీడిపోయి, చర్మము పూర్వకార్యధర్మమును మరల గ్రహించును.

బిడ్డలయందు బంకవిరేచనములు మొదలగు పేగువ్యాధులయందు 3 లేక 4 ఆకులను పొడిచేసి జీలకర్రను చక్కెరను జేర్చి లోని కిచ్చుచు, నీటితో నూరిన ఆకులను బొడ్డుయొద్ద పట్టుగా వేయనగును. నత్తి విషయములలో చికిత్సకై 1 లేక 2

ఆకులు పక్షాతియుదయమున నీయవచ్చును. రక్తవేడిమినలన గలుగునట్టి దద్దురును బొగ్గాట్టుటకుగాను — యీ రసమును, కదంబ (శిశుపాల) వృక్షముయొక్క— బెరడుతోడను, నేతోడను, నల్లజీలకఱ్ఱతోడను, నూరి లేపనముగ జేసి యుపయోగింపనగును. మెదడుయొక్క— దుర్బలస్థితియందును, జ్ఞాపకశక్తిని వృద్ధిపరచుకొరకును, యెండుఆకులయొక్క— పొడిని పాలతో జేర్చి యియ్యవలయును.

బిడ్డలలో చర్మవ్యాధులయందును, రక్తము. మెదడు సంబంధములగు వ్యాధుల యందును, సెగవ్యాధి. పచ్చకామాల, జ్వరములు — వీనియందు ఆకులయొక్క— తాజా రసమును, పాలతోడను, అతిమధురము (Liquorice) తోడను, జేర్చి యియ్యనగును.

బిడ్డలయొక్క— పేగువ్యాధులయందును, జ్వరములయందును, యీ ఆకులను, కొంచెము మెంతులను, మసలగాచిన నీళ్ళలో వేసి 5నిమిషములు మూతవేసి అటులనే యుంచి యిట్లు యేర్పడిన కషాయమును సుమారు ఒక అరకప్పును మోతాదుగా నేర్పరచి యియ్యవచ్చును.

దీర్ఘవ్యాపితమైనట్టియు, విడిచి విడిచి వచ్చునట్టియు, నడుమ నడుమ కొంత తగ్గుచు హెచ్చుచుండునట్టియు, చలిజ్వరసంబంధమైనట్టియు — అన్నివిధజ్వరములందును — యీ ఆకులను, తులసిఆకులను, మిరియాలను సమభాగములుగ జేర్చి, పేస్టుగా నూరి, ఉదయమున 3 గ్రైయినులను సాయంకాలము 3 గ్రైయినులను యిచ్చిన యెడల మంచిగుణముగ నుండునని చెప్పబడినది.

ఈ మొక్కతో, వసయును, కరక్కాయయును, అడ్డసరమువేళ్లును, పిప్పలికట్టెయును సమభాగములుగ జేర్చి తయారుచేసిన కషాయము. గొంతు బొంగురునకును, శ్వాసవ్యాధియందును, ఉపయోగించగలదు.

ఈమూలిక 5 భాగములును, కుషం (Costus) 4 భాగములును, తేన 6 భాగములును జేర్చి 3 గ్రైయినులు మొదలు 5 గ్రైయినుల మోతాదులలో నిచ్చిన యెడల, పెట్టియందును (Lunacy) సదా రోగభీతితోగూడిన మనోవ్యాధియందును (Hypochondria) ఉపయోగ ముండగలదు.

సంజీవి వంటిది.

నూరుసంవత్సరములు జీవింపుచు, నలుబది సంవత్సరములకంటె నెక్కువ వయసు లేనివానివలె గనుపించు టెట్లో యీమార్గమును దెలియ, జాలమంది జనులయొక్క— జీవితాశయ మనుటకు, సందియ మెంతమాత్రమును లేదు.

ప్రపంచమునందలి వృద్ధులలో వృద్ధగు చీనాదేశ నివాసియగు లీ చింగ్ యఁ అనునాతడు తనప్రస్తుత వయస్సు 250 సంవత్సరములని వాకొనుచున్నాడు. నొక మూలిక నుపయోగించుటచే దీర్ఘాయువు నందవచ్చునని యీయనచెప్పుచున్నాడు. ఈ మూలిక యిండియాదేశమునందలి "హైడ్రొకొటైల్ యేషియాటికా" (సరస్వతాకు) బహుశః యైయుండును. దీనికి దీర్ఘాయువు నిచ్చు శక్తియుండినట్లు చాలకాలమునుండి ప్రతీతి యుండియున్నది. ఇది చిన్ని ఓషధిసంబంధమగు మొక్కయైయున్నది. ఇది భూమిపైన చిలగడదుంపతీగ వలె బాకును.

మనుజునియొక్క ఆహారపదార్థములందు ఈమొక్క అవశ్యకమనియు, నది లేకుండ వ్యాధిని బూర్తిగ నెన్నడును స్వాధీనపరచుకొనుటకు మార్గము గానరా దనియు భారతదేశమునందలి యొక ఋషీశ్వరుడనదగు నందో నారాయణుడు దృఢ ముగ జెప్పుచున్నాడు. దీని వేరునందు నిక్షిప్తమై గలుగజేయు గుణ మున్నందున, చాల వ్యాధులయందు జికిత్సజేయుట కుపయోగింపబడుచున్నది, కాని, దీనిని యితర మూలికలతోడనుగాని ఔషధములతోడనుగాని చేర్చిమాత్రమే యుపయోగింపవల యును. దీర్ఘాయువును బొందుటకు ఆకులుమాత్రమే యుపయోగింపగలవనియు, దిన మున కొకటిగాని రెండుగాని ఆకు లుపయోగించిన జాలుననియును జెప్పబడుచున్నది.

ఇండియాదేశమునందలియు, సిలోన్ దేశమునందలియు జనుల కీ మొక్కను గూర్చి చాలకాలమునుండి తెలియుటుగాని, పరాసు బ్రిటిష్ ప్రభుత్వనులవారు ఆహారముగను ఔషధముగను దీనియొక్క ప్రయోజన మెంతవరకుండునో తెలి యుటకు విచారణలను జేయుట కిటీవలనే ప్రారంభించియున్నారు.

వ్యాధిపై పట్టును బట్టును.

ఈ మొక్కను బరీక్షించిన యొక పరాసు రసాయనశాస్త్రజ్ఞుడు - మెదడు నందలి బిలములపై బలమును గలుగజేయు స్పష్టమగు నట్టి శక్తి ఈయాకులయం దుండి యున్నట్లు కనుగొనియున్నాడు. ఆఫ్రికాఖండమునందలి ఆల్జీర్స్ రాజ్యములోని ఫ్రెంచివార లీ మొక్కను జయప్రదముగ బెంచుచున్నారు.

సిలోన్‌లో ఆయుర్వేదపరిశోధనలను జేయుటకై యొక కలాశాలను స్థాపించుటకుగాను బ్రిటిషుగవర్న మెంటువారు కొంతద్రవ్యమును శాంక్షనుచేసియు న్నారు. అందలి ఔషధపరిశీలనలలో సరస్వతీయాకును మిక్కిలి విలుకైన నోష ధిగ బెంచుచున్నారు.

అడవులలో నీ సరస్వతీయాకు విరివిగ బెరుగుచుండ నద్దానిని బ్రీతితో దినుట మూలమునసే నడవియేనుగులు వాటి వన్యస్థితియందు దమ యౌవనమును బలమును వందలకొలది సంవత్సరములవరకు గాపాడుకొన గలుగుచున్నవని సింహళీదేశ వాసులకు గట్టినమ్మకము కలదు.

ప్రకృతియందు శరీరమునకును మెదడునకును గూడ నాహార మేర్పాటు చేయ బడియున్నది. ఈ హైడ్రోకొటైల్ (సరస్వతీ ఆకు) మెదడున కేర్పడిన యాహారము లలో నొకటైయున్నది. దీనిని సేవించునపుడు క్రిమియైన పథ్యమును జేయవలయును. దీనిని క్రిమముగా నుపయోగించుటవలన, నరముల సంబంధమగు నస్వస్థత గలుగుటయం దపాయ మంతగా లేకుండుటయు, వ్యాధిపై నెక్కువ పట్టుచిక్కుటయు, ముదిమి కొంతవర కాపుదలకాబడుటయు — కలుగుచున్నవి.

ఈ మూలికతో నికింది ఆయుర్వేదౌషధములు తయారుచేయబడుచున్నవి:— బ్రాహ్మీఘృతము, బ్రాహ్మీరసాయనము, సారస్వతారిష్టము.

డాక్టరు కోమన్‌గా రిట్లు వ్రాయుచున్నారు:—

"ఆయుర్వేదవైద్యమునందలి త్రిదోషముల ననుసరించిన నే యస్వస్థతయం దైనను యీ మొక్కను నుపయోగించుచున్నారు. ఆకులు మూత్రిపిండకోపకారిగను, చర్మ వ్యాధులయందు - ముఖ్యముగ కుష్ఠవ్యాధియందు - గుణము నిచ్చునట్టిదిగను, బరిగణింప బడుచున్నది. కుష్ఠవ్యాధియందు, పొడినిగాని, కషాయమునుగాని, షరబతునుగాని యియ్యవచ్చును. దీర్ఘవ్యాప్తమగు సోరియేసిస్ యను చర్మవ్యాధియందు రెండు విషయములలో నీషరబతు నుపయోగించుట మూలమున కొద్దిదినములలో నా సంబంధ మగు మచ్చలలో గొంత సుగుణము కనబడెను."

ఈ సరస్వతియాకు చాల వ్యాధులలో మిగుల నుపయోగముగ గనిపించుచున్నది. కనుక ప్రమాణవుడును ఈ మొక్కను బెంచుటయందు గొంత శ్రద్ధను వహించుట బాగని తోచుచున్నది. ఆంధ్రదేశమునందు పశ్చిమగోదావరిజిల్లా యందలి నరసా పురముతాలూకా పాలకొల్లు గ్రామములో నిది విశేషముగ దానంతట నది బెరుగుచుండు నట్లు తెలియుచున్నది. వలయువారలు దానిని దెప్పించుకొను ప్రయత్నమును జేయనగును.

ఆసిడ్ హైడ్రోబ్రోమిక్ డిల్యూట్ — Acid Hydrobromic Dilute.

నిర్వర్ణమైన ద్రవపదార్థము; మిక్కిలి పులుసు; వాసన లేదు; మనోనిస్త్రాణను తగ్గించుటకు నుపయోగించును; క్వినిన్ సల్ఫేట్ పొడిని నీటిలో గలియునట్లు చేయుటకు 5 గ్రెయినుల క్వినిన్‌కు 8 మినిముల యీ ఔషధము నుపయోగింప నగును.

పాండువ్యాధియందు లోహమును బుచ్చుకొనుచున్నపుడు తల బరువుగ గనిపించినప్పు డట్టిబరువును బోగొట్టుట కిది ఉపయోగించును; విశేషముగ తేయాకు నీళ్లనుగాని మత్తుపదార్థములను గాని సేవించినపుడు, వాటి చెడుఫలితములను బోగొట్టును; గుండె అదరు విశేషించియుండినయెడల ఉపశాంతిని గలుగజేయును; రాత్రులయందు దగ్గువిశేషముగ నుండినపుడును, తలనొప్పియుండి ముఖము యెర్రబారి చెవిలో ధ్వనులు కలిగినపుడును, 10 మినిముల మోతాదు చొప్పున నిచ్చిన నుపయోగించ గలదు.

మూర్ఛగతియందు సంపూర్ణమైన మోతాదు నియ్యవచ్చును; తరచుగా నియ్యనవసరము గనిపించినప్పుడు దినమునకు మొత్తముగ 3 ఔన్సుల నిచ్చినను నియ్యవచ్చును.

మోతాదు 15 మి॥ మొ॥ 60 మి॥

హైడ్రోక్లోరిక్ ఆసిడ్ — Hydrochloric Acid.

దాదాపుగా నిర్వర్ణమైనట్టియు, మిక్కిలి పులుసైనట్టియు, తెల్లని ఘాటయిన పొగలు వచ్చునట్టియు, పొక్కుగుణము కలిగినట్టియు, దార్వకము. దీనిని యిదే ప్రకారముగ లోని కియ్యరాదు. దీనిని తెలుగులో శంఖుదార్వక మందురు.

ఆసిడ్ హైడ్రోక్లోరిక్ డిల్యూట్—Acid Hydrochloric Dilute.

6 భాగములు హైడ్రోక్లోరిక్ ఆసిడ్ 14 భాగముల నీటితో గలిపిన నిదియగును.

మోతాదు—5 మి॥ మొ॥ 20 మి॥

పిత్తమును ప్రకోపింప జేయును; అజీర్ణవ్యాధియందు 5 మినిముల ఆసిడ్ హైడ్రోక్లోరిక్ డిల్యూట్‌ను అరదార్మము టింక్చర్ జన్షన్ కో (Tincture Gentian Co.) తో జేర్చి భోజనపూర్వము యియ్య నగును.

హైడ్రోసియానిక్ ఆసిడ్—Hydrocyanic Acid.

దీనికే ప్రూసిక్ ఆసిడ్ అను పేరుగూడ గలదు; ఇది మిగుల బలమగు విషము; నిర్వర్ణమైన ద్రవము, బలమైన వాసనతోగూడియుండును; ఇంత తొందరగా పని చేయు విషము మరియొకటి లేదు; గుండెపైనయును, మెదడుపైనయును, నరములపైన యును, బహుత్వరితముగా బనిచేయుటచే నొకనిమిషము లోపలనే ప్రాణమును దీయును. దీనిని మంచుగా నుపయోగింపరు.

హైడ్రోసియానిక్ ఆసిడ్ డిల్యూట్ — Hydrocyanic Acid Dilute.

ఈ పేరుగల ఔషధము తయారుచేసి సప్లయి చేయబడును; బ్రిటిష్ ఫార్మకోపియా ననుసరించి మోతాదు 2 మి॥ మొ॥ 6 మి॥ వఱకు నిర్ణయింపబడినది; కాని, ప్రెంచిదేశపు ఫార్మకోపియాను బట్టి ఒకేసారిగ పెద్ద మోతాదు నియ్యనెంచి నను $1\frac{1}{2}$ మి॥ కంటె నెక్కువగ నియ్యగూడదని స్థిరపఱచబడినది; దీనిని గాజుకార్క్ మూతగల సీసాయం దుంచి సీసాను చీకటిలో తలకిందుగ నుంచవలయును; పగిలిన చర్మమునకు దగుల గూడదు; దీనిని బాధతో గూడిన అజీర్ణమునకు సోడియం బైకార్బనేట్ (Sodium Bicarbonate)తో చేర్చి యియ్యనగును; వాంతిని, దగ్గును, కట్టించును.

ఇది మిగుల బలమైన విషయుతము గనుక దీనిని బహు జాగ్రత్తతో వాడవలయును; సామాన్యవైద్యులు వాడకుండుటయే మంచిది.

ల్యాక్టిక్ ఆసిడ్ — Lactic Acid.

నిర్వర్ణమైనటియు, గంధరహితమైనట్టియు, షరబతువలె నుండు ఫుల్లని రుచి గలిగినద్రవము; నీటిలో గలియును; బిడ్డలయొక్క— అతివిరేచనములయందును, ఆత్మూత్రమునందును, క్షయవ్యాధిలో దగ్గున కుపశాంతి గలుగజేయుటయందును, పనిచేయును; గొంతులోనియు, స్వరపేటికయొక్కయు, క్షయసంబంధమగు పుండ్లకు పైన రాయుట కుపయోగింపబడును.

ముక్కు, పెదవులు, మొదలగునవి తినివేయబడునట్టి వ్యాధులయందు యిది పైన రాయబడుటచే గుణ మియ్యగలదు. కాని మిగుల బాధను గలుగజేయును.

మోతాదు 5 మి॥ మొ॥ 20 మి॥

నైట్రిక్ ఆసిడ్ – Nitric Acid.

దీనికి తెలుగులో మహాద్రావక మందురు; నిర్వర్ణమైనట్టిదియు, బరువైన ట్టిదియు, నగుద్రావకము; ఘాటయిన పొగలు వెడలుచుండును; దీనిని లోని కియ్యరాదు.

ఆసిడ్ నైట్రిక్ డిల్యూట్ – Acid Nitric Dilute.

3 ఔన్సుల 7 ద్రామల నైట్రిక్ ఆసిడ్ ఒకపైంటు అగు వరకును నీటితో గలుపబడి నపుడు ఆసిడ్ నైట్రిక్ డిల్యూట్ అగుచున్నది.

బలవర్ధకౌషధముగను, పైత్యమును ప్రకోపింపజేయునదిగను, ఉపయోగించును.

మోతాదు – 5 మి॥ మొ॥ 20 మి॥

ఆసిడ్ నైటోహైడ్రోక్లోర్ డిల్యూట్ – Acid Nitro - Hydrochlor Dilute.

నైట్రిక్ ఆసిడ్ 3, హైడ్రోక్లోరిక్ ఆసిడ్ 4, జలము 25—ఈ పాళ్లప్రకారము జలములో రెండు ఆసిడ్లను ఒకదాని తరువాత నొకటి కలిపి గాజుమాత గలిగిన సీసాలో 14 దినములు నిలువయుంచిన పిమ్మట నుపయోగించవలయును, నిర్వర్ణమై, ఘాటు కలిగి, పుల్లని రుచి కలిగి, వాసనతో నుండును. కార్జమునకు చురుకుదనమును బుట్టించుట కుపయోగించును.

మోతాదు—5 మి॥ మొ॥ 20 మి॥

ఆక్వా రీజియా—Aqua Regia.

నైట్రిక్ ఆసిడ్ 3, హైడ్రోక్లోరిక్ ఆసిడ్ 4, యీరెంటిని జేర్చిన దానికి ఆక్వా రీజియా అందురు. ఇందులో బంగారము కరగిపోవును; దీనిని మంచుగా నుపయోగింపరు.

ఆసిడ్ హైడ్రోఫ్లూరిక్ – Acid Hydrofluoric.

దీనికే ఫ్లూరిక్ ఆసిడ్ అనికూడ అందురు; దీనిని లోని కియ్యరాదు; 1 పాలు యీఆసిడ్‌ను 3 పాళ్ల జలములో గలిపి—యిందుపైనుండి గాలిని పీల్చుటవలన క్షయపీడితులకు మంచిగుణము కలుగునట్లు తెలియుచున్నది. ఈ ఆసిడ్, గాజు (Glass) ను తినివేయును గనుక దీనిని సీసపు బుడ్లలో గాని, గట్టా పెర్చా (Gutta

Percha) బుడ్లలో గాని, నిలువ యుంచవలెను. గట్టాపెర్చా అనబడునది రబ్బరు వంటి ఒక పదార్థము.

ఆసిడ్ ఫాస్ఫారిక్ — Acid Phosphoric

నిర్వర్ణమై షర్బతువలె నుండెడి ద్రవపదార్థము: పొక్కు—గుణము గలదు. లోనికియ్య దగదు.

ఆసిడ్ ఫాస్ఫారిక్ డిల్యూట్ — Acid Phosphoric Dilute.

పై తరగతిదానికి 3 ఔన్సుల కొలతకు 17 ఔన్సుల జలమును జేర్చిన యెడల ఆసిడ్ ఫాస్ఫారిక్ డిల్యూట్ అగును.

విరివిగ నీటితో జేర్చి త్రాగినయెడల జ్వరగతియందు చల్లదనము నిచ్చును. అతిమూత్రవ్యాధియందు దాహము నణచివేయును; నరములకు బలము నిచ్చును.

మోతాదు — 5 మి॥ మొ॥ 20 మి॥

ఆసిడ్ సాలిసైలిక్ — Acid Salicylic.

తెల్లనై నూది ఆకారమును వహించిన స్ఫటికపు ముక్కలవలె నుండి రుచికి తియ్యగ నుండును; 1 కి 500 నీటిలో గలియును. 20 గ్రెయినులను ఒక ఔన్సు నీటిలో గలుపవలయునన్న 30 గ్రెయినుల బెలిగారమును గూడ గలుపవలయును.

స్పిరిట్స్ యీథర్ నైట్రస్, స్పిరిట్స్ అమోనియా ఆరొమేటిక్, క్వినిన్ సల్ఫేట్—వీటితో నియ్యరాదు.

షరబతులు మొదలైనవి కుళ్ళికుండ దీనిని గలుపుదురు. జ్వరగతిని తగ్గించుటకు దీనిని ఉపయోగింపవచ్చును. ముఖ్యముగా తీవ్రగతియం దున్న కీళ్ళ నొప్పులకు బాగుగా పనిచేయును, ఈ స్థితి యందలి జ్వరమును గూడ తగ్గించును.

మిక్కిలి పెద్ద మోతాదులుగ నిచ్చినయెడల హృదయము పైనయును శ్వాస కోశముల పైనయును విషముగ వర్తించును. రెండు లేక మూడుగంటల కొకసారి 15 గ్రె॥ మొ॥ 20 గ్రె॥ చొప్పున నిచ్చిన యెడల క్వినిన్ వలెనే దీనియందును బుద్ధి కుంది దుర్గుణముల గనబరచును; — తల బరువుగా నుండుట, చెవులలో

ధ్వనులు, దృష్టియందు కర్కిమము దప్పుట; మోతాదును హెచ్చించుచు యింకను దఱుచుగ నిచ్చిన యెడల — చెవుడు, వంకరచూపు, అయాసము, విశ్రాంతిలేని సంధిగుణము, నల్లని వర్ణముగల మూత్రము పెలువడుట, స్వాధీనము తప్పిన మలమూత్ర విసర్జనములు, మూర్ఛలు — యిట్టివి తటస్థమగును. ఈ స్థితి విశేషమయిన మోతాదుల నిచ్చినచే దప్ప కలుగనేరదు.

మోతాదు 5 గ్రా॥ మొ॥ 20 గ్రా॥.

ఒకేమోతా దైనచో 15 గ్రా॥ కంటె నెక్కువగ నియ్యరాదు; ఒక దినము అనగా 24 గంటల లోపల ఒక దార్మునకు మించరాదు.

సాలిసైలిక్ అయింట్‌మెంట్ — Salicylic Ointment.

పొడరుగా నుండెడి సాలిసైలిక్ ఆసిడ్ 1 భాగము. తెల్లనిపారఫిన్ అయింటు మెంటు 49 భాగములు— వీటిని చేర్చవలయును. దీనిని ముఖముపై లేచెడి కాయల వలె నుండెడి కణుతులకును, తామరకును, అంటుసంబంధమగు పుండ్లకును నుపయోగింప నగును.

సోడా సాలిసైలస్ — Soda Salicylas.

తెల్లగగాని మెరయునట్టిదిగ గాని యుండి పొడిగా నుండును; కీళ్లనొప్పులు, తలనొప్పి, అతి విరేచనములు, తల తిరుగుట, చలిజ్వరము, అతిమూత్రము — యీ వ్యాధులయం దుపయోగించును; అదే యెత్తుగల నీటిలో గలియును.

మోతాదు 10 గ్రా॥ మొ॥ 30 గ్రా॥

ఒకే మోతాదుగ నిచ్చుటయందు 30 గ్రా॥ కంటె నెక్కువగ నియ్యరాదు; దినమున కంతయు 3 దార్మములకు మించరాదు.

కీళ్ళనొప్పులయొక్క తీవ్రదశయందు పెద్ద మోతాదులుగ నియ్యదగును; అనగా దినమంతయు గలిపి 150 గ్రా॥ యియ్య నగును; దీనితో సెట్టింపు సోడా బైకార్బనేటును గూడ గలిపి యిచ్చినచో మూత్రముయొక్క గుణమును మార్చకుండగను, మలబద్ధము కలుగకుండగను, జేయును; సోడా బైకార్బనేట్ యొక్క ఉపయోగమువలన వాంతికూడ గలుగకుండ జేయును. దీని నెప్పుడును క్వినిన్‌తో జేర్చి యియ్యరాదు.

ఆసిడ్ సల్ఫూరిక్—Acid Sulphuric.

దీనికి తెలుగులో గంధకధృతి యందురు; పొక్కు—గుణము కలదు; లోని కియ్యరాదు.

ఆసిడ్ సల్ఫూరిక్ డిల్యూట్—Acid Sulphuric dilute.

40 భాగముల జలమునకు 4 భాగముల సల్ఫూరిక్ ఆసిడ్‌ను కొంచెము కొంచెముగ గలుపవలయును; ఆసిడ్‌కు జలమును గలుపరాదు; చల్లారిన పిమ్మట సుమారు మరి $4\frac{1}{2}$ భాగములను జలమును గలుప వలయును.

కొద్ది పరిమితిలో జేసికొను నపుడు గాజ్ గరాటీ (Glass funnel) గుండా బుడ్డిలో నొకదానితరువాత నొకటి పోయవచ్చును; జీర్ణకారిగ బనిచేయును.

రాచపుండును గలిగియున్నరోగికి విరివియగు నీటిలో గలిపి 20 మి॥ మోతాదును 4 గంటల కొక పర్యాయము యిచ్చినచో 12 గంటల కాలములోపుగనే అస్వస్థత భాగమునందు గుణమగు మార్పులు గనుపడ గలవు; పిమ్మట అస్వస్థస్థాన మందు కార్బాలిక్ ఆసిడ్ కలుపబడిన వాసలీన్‌ను రాయ నగును.

ఆసిడ్ ట్యానిక్ — Acid Tannic.

ఇది మాచికాయ (Gall) నుండి చేయబడును; కొంచెముగా బూడిద వర్ణము కలిగి పల్చని పలుకులుగా నుండును; వాసనతోగూడి ఒగరుగా నుండును; గాలిక్ ఆసిడ్ యును ట్యానిక్ ఆసిడ్ యును ఒకేపదార్థమునుండి వేఱువేఱువిధములుగా తయారు చేయబడును; గాలిక్ ఆసిడ్ లోని కియ్యబడును; ట్యానిక్ ఆసిడ్ వాపుదల నంది యున్న స్థానముల యందు ఊపశాంతిని గలుగ జేయుట కుపయోగింప బడును; గొంతు గాని నోరుగాని వాపుదల నందియున్న సందర్భములందు 1 కి 5 వంతుల గ్లీసరీనులో గలిపి రాయనగును. కొండనాలుక వాచి యున్నపుడును దీని నుపయోగింతురు. దీనిని లోపలికి దీసికొనిన యెడల గాలిక్ ఆసిడ్ పనినే చేయును, నీటిలో గలియును.

మోతాదు 2 గ్రా॥ మొ॥ 5 గ్రా॥

ఆసిడ్ టార్టారిక్ — Acid Tartaric.

స్ఫటికములుగా గాని పొడిగా గాని యుండెడి తెల్లని పదార్థము; పుల్లగా నుండును. ఇండియాదేశమునందలి చింతపండులో యీ ఆసిడ్ కలదు. సిట్రిక్ ఆసిడ్ ఉపయోగములే దీనికిని గలవు.

మోతాదు— 5 గ్రా॥ మొ॥ 20 గ్రా॥

ఆకొనైట్ (నాభి) — Aconite.

దీనికే వసనాభి అని కూడ వాడుక పేరు గలదు; ఇది యొక చెట్టుయొక్క పేరు; ఇండియాదేశమునందు హిమాలయపర్వతపాదాంతముల యందు యీవృక్షము పెరుగును; ఇది అనేక తరగతులు గలదిగా నుండును; సామాన్యముగా బజారునందు దొరకెడి వాటిలో తెలుపువర్ణము కలదియు, ఎరుపు బూడిదె వర్ణములు కలసినదియు, దొరకును.

తెల్లనాభియొక్క పొడి ఒకదాగ్రామును 7 దాగ్రాముల గోధుమపిండిలో గలిపి, కల్వములో కొద్దిగా నూరి, సీసాలో వేసి నిలువ యుంచుకొన వలెను; రెండవరకపు దానినిగూడ యిదేప్రకారము తయారు చేసికొనవలెను.

తెలుపుజాతిదానిలో యీ పొడరునుండి 4 గ్రాయినుల మోతాదు చొ॥ దినమునకు మూడుసారు లియ్యనగును; రెండవజాతిదానిలో యీపొడరు నుండి 3 గ్రాయినుల మోతాదు చొప్పున దినమునకు మూడుసారు లియ్యనగును; 8 గ్రాయినుల యీ పొడరులో 1 గ్రాయిను వసనాభి యుండును.

అతిమాత్రమునందును, ఇంద్రియనష్ట మందును, మాత్రము నిలుపుచేయబడిన పుడును, దీని నుపయోగింప నగును.

తల తిరుగుట, తలనొప్పి. గొంతు యెండిపోవుట—యీలక్షణములను బట్టి యీయౌషధము విషముగ బనిచేయు చున్న దని తెలిసికొని యీమందును నిలిపివేయ వలయును.

టింక్చర్ ఆకొనైట్— Tincture Aconite.

దీనియొక్క వాడుకవలన జ్వరగతియొక్క ప్రారంభమందు నాడియొక్క తీవ్రత తగ్గును; తలనొప్పి విశేషించి యుండినయెడల తగ్గును; పెద్ద మోతాదులుగ నిచ్చిన నోటియందును ఒడ లంతటను తిమ్మిరి కలుగును; ద్రవపదార్థము.

మోతాదు 5 మి॥ మొ॥ 15 మి॥; తలచుగా నియ్యదలంచిన యెడల 2 మి॥ మొ॥5 మి॥

లినిమెంట్ ఆకొనైట్ — Liniment Aconite.

ఇది పైన రాయుటకు మాత్రమే ఉపయోగింపబడును; రక్తపిత్తారమును దగ్గించి నొప్పిని దగ్గించును; దీనిని యెంతమాత్రమును లోని కియ్య రాదు.

ఈతర్ — Aether.

దర్వపదార్థము; దీనికి ఈతర్ సల్ఫూరిక్ (Aether Sulphuric) అనికూడ అందురు; 1 కి 10 వంతుల నీటిలో గలియురు.

మోతాదు 40 మి॥ మొ॥ 60 మి॥; మరల మరల నిచ్చు నెడల 10 మి॥ మొ॥ 30 మి॥

మూర్ఛస్థితియందు బహు శీఘ్రముగా చురుకుదనమును బుట్టించును; జీర్ణకారి; ఉబ్బసమునందు ఉపశాంతిని గలుగ జేయవచ్చును.

స్పిరిట్ ఈతరిస్ — Spirit Aetheris.

దీనిలో 3 కి 1 పాలు ఈతర్ ఉండును; పై ఉపయోగములకే వాడబడును.

మోతాదు 60 మి॥ మొ॥ 90 మి॥

స్పిరిట్ ఈతర్ నైట్రిస్—Spirit Aether Nitras.

చెమటను వృద్ధిపఱచి, మూత్రిగ్గింధులపై బని చేయుటవలన మూత్రిము నభివృద్ధి చేయును; జ్వరములందు మిగుల నుపయోగముగ నుండును; చురుకుదనమును బుట్టించును; ఉబ్బసమునందలి ఆయాసమును దగ్గించును; మూత్రికృచ్ఛ్రముయొక్క-కలుపడుట యందలి బాధను తగ్గించును, మూత్రికృచ్ఛ్రము అనగా మూత్రి ద్వారా రాళ్ళు కలుపడు నట్టి వ్యాధి.

మోతాదు—మరల మరల నిచ్చుటకు 30 మి॥ మొ॥ 40 మి॥ ఒకే మోతాదుగా నిచ్చుటకు 60 మి॥ మొ॥ 90 మి॥

ఆరుమాసముల బిడ్డకు 3 చుక్కలు మొదలు 5 చుక్కలవరకు నియ్యవలయును. ఒక సంవత్సరము వయసునందు 6 మొదలు 10 చుక్కల వరకు నియ్యవలయును.

ఆల్కహాల్ (అసలైన) — Alcohol Absolutum.

దీనిలో 100 కి 1 వంతుమాత్రమే జలము ఉండును; గాలిలో నుంచినయెడల ఆవిరియై పోవును.

ఆల్కహాల్ — Alcohol.

ఇందు అసలైన ఆల్కహాల్ 100 కి 90 వంతు లుండును; బ్రాందీ, విస్కీ, జిన్, రమ్, అనబడువాటియందు 100 కి 50 వంతులు మాత్రమే ఆల్కహాల్ ఉండును; పోర్టుషైనులో 100 కి 16 వంతులు; షెరీషైన్‌లో 100 కి 15 వంతులు; మెడీరా షైన్‌లో 100 కి 14 వంతులు; క్లారెట్ షైన్‌లో 100 కి 5 మొదలు 7 వంతులు.

ఆల్కహాల్ కాని ఆల్కహాల్ కలిసియున్న బ్రాందీ మొదలగునవి కాని, కొద్ది మోతాదులలో, నోటియందలి ఉమ్మిసిటినిస్సి జీర్ణాశయమునందలి జాతర రసము (Gastric Juice)నున్నూ అధికముగ స్రవింప జేసి, జీర్ణశక్తిని బలపఱచి, గుండెయొక్క పనిని బలపఱచి, మనోబలమునకు చురుకును బుట్టించును.

పెద్దపెద్ద మోతాదులలో, ఊపిరితిత్తులయొక్కయు గుండెయొక్కయు కార్యక్రమమునకు భంగము కలిగి, మత్తు కలిగి, మూర్ఛ పుట్టి, కనుపాపలు విస్తరించి, దేహము పాలిపోయి, నాడి క్షీణత నంది, శరీరపు వేడిమి తగ్గిపోయి ఆయాసము పుట్టి మరణము తటస్థించును.

విశేషముగ తాగుడు అలవాటు అయిన వారలకు కొద్ది మోతాదులవలన నేమియు ఉపయోగము కనబడదు.

కొన్ని ఉద్భిజవిషయములలో దీనిని యిచ్చుటవలన గుణము కనుపడగలదు; కొన్ని విషయములలో దీని ఉపయోగమువలన ప్రాణమునే గాపాడవచ్చును; ఎప్పుడును పెద్ద మోతాదులలో నుపయోగింపరాదు.

మూత్రగ్రంథులు అస్వస్థత నంది యున్నపుడును, నరముల సంబంధమగు వ్యాధులు అనగా హిస్టీరియా మొదలగు వ్యాధులయందును, దీనిని బహు జాగ్రత్తతో వాడవలయును.

బ్రాందీ యొక్క మోతాదు:— సామాన్యముగ రెండు మూడు గంటల కొక సారి ఒక ఔన్సు చొప్పున నియ్యవచ్చును.

ఆలోజ్ — Aloes.

దీనికే తెలుగులో కలబంద అందురు; కలబంద మట్టలను అడ్డముగా నరకినప్పుడు వచ్చునట్టి రసమును యెండబెట్టినయెడల పలుకులుగా నగును; దీనినే మూసాంబరము అందురు; సామాన్యముగా బజారులో దొరకునట్టిది మంచిది కాదు; మట్టలపై గూడుకొనియుండు జిగురును పోగుచేసి దీనిని పళ్లేరములలో పోసి యెండబెట్టినను, లేక నిప్పు సెగపైని గాచినను, గట్టిపడి యేర్పడుదానికే మూసాంబర మందురు.

3 గ్రా॥ మొ॥ 6 గ్రా॥ మోతాదు విరేచనకారిగ బనిచేయును; దీనిని ఒక్కదానినే యిచ్చిన యెడల, నొప్పిని కలుగ జేయుటయు వాంతి వచ్చున ట్లుండజేయుటయు, దటస్థించును; కాబట్టి ఘాటయిన కొన్ని యితరపదార్థములతో దీనిని చేర్చి యిచ్చుట మంచిది.

బిడ్డలకును, మూలశంకవ్యాధిగ్రస్తులకును, గర్భిణీస్త్రీలకును, దీని నియ్యరాదు; బుతుస్రావము యొక్క నిలుపుదలయందు గాని, బుతుస్రావము యొక్క క్రమము దప్పుటయందు గాని, యిది బాగుగ పనిచేయును; గర్భవత్కాలమునందును బుతుస్రావకాలమునందును యీ మందు నుపయోగించరాదు. పై సందర్భములందు ముఖ్యముగా రోగి పాలిపోయి శుష్కించి నీరసస్థితియం దున్నప్పుడు యీ కిర్రింది విధముగ నియ్యవచ్చును. మూసాంబరము 24 గ్రాయినులు, అన్నభేది (Sulphate of Iron) 24 గ్రాయినులు, దాల్చిన చెక్కపొడి 60 గ్రాయినులు — వీటి నన్నిటిని ముద్దగాజేయునంత తేనెతో గలిపి 24 మాత్రలుగా జేసి, దినమునకు రెండుమాత్రల చొప్పున నియ్యవలయును.

ఈ కిర్రింది పరికరణము, హిస్టీరియా పీడితులగు స్త్రీలకు పొత్తికడుపునందు వాయువు కూడుకొని యున్నప్పుడును, యీ స్థితులు మలబద్ధముతో జేరి యున్నప్పుడును, మిగుల నుపయోగముగ నుండును. బుతుస్రావ మతాతుగ నాగిపోయి నప్పుడును, మూలశంక సంబంధమగు చాల దినములనుండి ఊండియున్న రక్తస్రావము నిలుపు అయినప్పుడును, గలుగు తలనొప్పి నణచి వేయుటకును యీ ఔషధయోగము పనిచేయును.

మూసాంబరము	...	20 గ్రా॥
ఇంగువ	...	20 గ్రా॥

ఈ రెంటిని తేనెతో గలిపి ముద్దగా జేసి 12 మాత్రలుగా జేసి దినమునకు రెండు మాత్రలను బుచ్చుకొనవలయును. ఈపద్ధతి ననుసరించియే కొంచెముమార్పుతో యీకిర్రింది ఇంగ్లీషుమందు చేయబడుచున్నది.

పిల్యూలా అలోజ్ ఎట్ అసాఫటిడా—Pilula Aloes et Asafetidae.

మోతాదు— 4 గ్రా॥ మొ॥ 8 గ్రా॥

టింక్చర్ అలోజ్—Tincture Aloes

దీనిలో అతిమధురము (Liquorice) కలియును; మోతాదు—మరల మరల నిచ్చుటకు ఆరదార్శిము మొదలు ఒకదార్శిమువఱకు; ఒకేమోతాదుగ $1\frac{1}{2}$ దార్శిము మొదలు 2 దార్శిముల వఱకు.

అలం (పటిక) — Alum.

మంచిరకపు పటిక సామాన్యముగ బజారులో దొరకును; పులుపు తీపులతో గూడిన ఒగరు రుచిని గలిగియుండును; దీనిని లోనికిచ్చినను పైన నుపయోగించినను స్నాయువులను ముడుచుకొనునట్లు చేయును.

మోతాదు 10 గ్రా॥ మొ॥ 20 గ్రా॥

బిడ్డలకు కండ్లకలక గలిగినపుడు 3 గ్రా॥ పటికను ఒక ఔన్సు జలములోగలిపి దీనితో కండ్లను శుభ్రముగా దినమునకు నాలుగయిదు పర్యాయములు తప్పక కడుగ వలయును; పెద్దవారల కయినయెడల నింతకు రెట్టింపు మోతాదు నుపయోగింపవల యును.

శ్వాసకోశములు, జీర్ణాశయము, మూత్ర గ్రంథులు, గర్భాశయము, పీటినుండి రక్తస్రావము గలిగినపుడు దీని నుపయోగింప నగును; జ్వర ముండినయెడల నాపివేయ వలయును.

2 దార్శిముల పటికను ఒకపైంటు పాలలోగలిపి 10 నిమిషములవఱకు గాచి వడియ గట్టవలెను. బుతుస్రావ మధికముగ నున్నపుడును, మూలశంకవలన స్రావ మధికముగ నుండినపుడును, దీనిని $1\frac{1}{2}$ ఔన్సులు మొదలు 2 ఔన్సుల వఱకు దినము నకు మూడుసారు లియ్యనగును.

ముక్కు—నుండి రక్తము స్రవించిన యెడల ఒక ఔన్సు జలములో 20 గ్రా॥ పటికను గలిపి ముక్కు—లోనికి పిచికారీ చేసిన యెడల స్రావము నిలిచిపోవును.

ఇరువది ఔన్సుల జలమున కొక అరఔన్సు పటికను గలిపి సెగవ్యాధియందును కుసుమవ్యాధి యందును పిచికారీ చేయుట కుపయోగించును; దీనిచే గొంతునొప్పి యందు గండూషముగ నుపయోగింప నగును.

పైన చెప్పబడిన పాలతో నుడుకబెట్టబడిన పటిక అతిమూత్రవ్యాధియందు మూత్ర పరిమాణమును కొన్ని విషయములయందు తగ్గింపవచ్చును; ధాతు నష్టమునందు మూత్రమునుండ పెడలిపోవు శ్వేతధాతువుయొక్క పరిమాణమును గూడ తగ్గించునట్లు తెలియుచున్నది,

తేలుకుట్టుటకు:— పటికను తడిచేసి కుట్టినచోట అంటించినయెడల తఱుచుగా పెంటనే ఉపశాంతి గలుగ జేయునని ఒక డాక్టరుగారు వ్రాయుచున్నారు.

అమ్మోనియా — Ammonia.

అమ్మోనియా సంబంధమగు యీ క్రింది ఔషధములు సామాన్య వాడుకయందున్నవి.

అమ్మోనియై బెంజోస్ — Ammonii Benzoas.

నిర్వర్ణమైనట్టియు పొరలు కలిగినట్టియు పలుకులుగానుండెడి ఘనపదార్థము: 1 కి 5 వంతుల నీటిలో గలియును; మూత్రమును పరిశోపింపజేయును; నంజువ్యాధియందును గౌట్ వ్యాధియందును ఉపయోగించును. స్కార్లెట్ జ్వరమునందు 15 గ్రా॥ మోతాదు బాగుగ పనిచేయునట్లు తెలియుచున్నది; కార్బమునకు చురుకుదనమును బుట్టించును.

మోతాదు:— 5 గ్రా॥ మొ॥ 15 గ్రా॥ (జలములో గలిపి)

అమ్మోనియం బ్రోమైడ్ — Ammonium Bromide.

కోరింతదగ్గయందు కఫము పెలువడునట్లును, తెరలుగా వచ్చెడి ఆయాసమును తగ్గించుట యందును, గొంతులోనియును స్వరపేటికలోనియును పొరలయందలి రక్తనాళములను ముడుచుకొనునట్లును, చేయును; నరములపైన పొటాసియం బ్రోమైడ్ (Potassium Bromide) కంటె నిది తక్కువ నిరసత్వమును గలుగ జేయును.

మోతాదు—5 గ్రా మొ॥ 30 గ్రా॥

అమ్మోనియం కార్బనేట్—Ammonium Carbonate.

బలమగు వాసనతో గూడి తెల్లని గడ్డలుగ నుండును; పెద్ద మోతాదులుగ నిచ్చిన యెడల వాంతికారిగను విరేచనకారిగను బనిచేయును; సుమారు 8 గ్రా॥

మోతాదును నీటిలో గలిపి యిచ్చినయెడల కఫహరముగను, జ్వరముయొక్క తీవ్ర దశయందలి సిరసతను దగ్గించునదిగను, బనిచేయును. పాంగువ్యాధియందు జ్వరవేడి మిని గూడ దగ్గించునట్లు కనబడుచున్నది.

కండిరీగ మొదలైనవి కుట్టిన స్థలములందు పైన రాయుటవలన బాధ అంత రించగలదు.

అమ్మోనియం క్లోరీడ్ — Ammonium Chloride.

తెల్లని పలుకులుగా నుండెడిది శ్రేష్ఠమైనది; 1 కి 3 వంతుల నీటిలో గలి యును; దీర్ఘ కాలమునుంచి యుండెడి రొమ్ములపడిసెము (Bronchitis) నందు కఫ హరముగ బనిచేయును; ఇందులకు 20 గ్రె॥ మోతాదులో నియ్యవలసి యుండును; నాడీవ్యాధి (నరముల సంబంధమైన ఉచ్ఛ్రితమగు బాధ) యందు విడిగా దీనినే గాని, టింక్చర్ ఓపియం తోడను మెగ్నీసియం సల్ఫేట్ తోడను గలిపి గాని, యిచ్చిన యెడల నిశ్చయముగ నెమ్మదించునని చెప్పబడు చున్నది. దీనికి శాల్ అమ్మోనియాక్ (Sal Ammoniac) అను పేరు కూడ గలదు.

మోతాదు— 5 గ్రె॥ మొ॥ 20 గ్రె॥

లిక్కర్ అమ్మోనియా—Liquor Ammonia.

పాముకాటునకు ఉపయోగింప నగును; చురుకుదనమును బుట్టించునదిగను, మూత్రప్రకోపకారిగను, చెమటను బుట్టించునదిగను, బనిచేయును.

మోతాదు 10 మి॥ మొ॥ 20 మి॥

లిక్కర్ అమ్మోనియా ఫార్టిస్—Liquor Ammonia Fortis.

పైదాని కంటె నిది చాలా బల మైనది. ఇదియును పాముకాటున కుపయో గించును.

మోతాదు—3 మి॥ మొ॥ 6 మి॥

లిక్కర్ అమ్మోనియా బుడ్డిని జెఱుచుటలో బహుజాగ్రతతో దెరవవలయును; లేనియెడల, లోని వాయువకము పొంగి వచ్చి, ఆవిరి యయి, ఆఘాటునకు మనిషి స్మార కములేక పడిపోవుటయు, దటస్థింప గలదు.

లిక్కర్ అమ్మోనియా అసిటేటిస్—Liquor Ammonia Acetatis.

ఒకటొన్ను అమ్మోనియం కార్బనేట్‌ను, యిందులకు 10 అంతలు యెత్తుగల జలములో మిశ్రితము చేయవలయును; ఇది యెర్రటి లిట్మస్ కాగితమును నీలవర్ణ

మునకు మార్చును; ఈగుణము పోవువఱకును వలసినంత అసిటిక్ ఆసిడ్‌ను గలుపవల యును; పిమ్మట యిది యంతయు 20 ఔన్సులు అగుటకు వలసినంత నీటిని గలుప వలయును; దీనిని ఆకుపచ్చవర్ణముగల గాజుకార్కు- మూతగల సీసాలలో నుంచ వలయును.

మూత్రిపగ్రికోపకారిగను, చెమటను బుట్టించునదిగను, బనిచేయును.

మోతాదు — 2 దా॥ మొ॥ 6 దా॥

స్పిరిట్స్ అమ్మోనియా ఆరోమేటిక్ — Spirits Ammonia Aromatic.

హిస్టీరియా, తలనొప్పి, తల త్రిప్పుట, గుండెఅదరు, మూర్ఛ, కొన్నిఆజీర్తులు, కడు పుబ్బరము—యీవ్యాధులయం దీ ఔషధము నుపయోగింప నగును.

మోతాదు—మరల మరల నిచ్చుటకు 20 మి॥ మొ॥ 40 మి॥ వరకును,ఒకటే మోతాదుగ నిచ్చునెడల 60 మి॥ మొ॥ 90 మి॥ వరకును, నియ్య నగును.

ఆమిగ్డాలా (బాదం) — **Amygdala.**

ఈ బాదంవిత్తుల యందు తియ్య బాదంవిత్తు లనియు చేదుబాదం విత్తులనియు రెండు రకములు కలవు. తియ్యబాదం విత్తులు బలము నిచ్చును. చేదుబాదం విత్తులనుండి తీయబడిన చమురునందు హైడ్రోసియానిక్ ఆసిడ్ అనబడు విషము ఉండును. దీనిని లోని కిచ్చుట కుపయోగింప రాదు; తియ్యబాదం నూనెను కురుపులు మొదలగు వాటికి పైన రాచిన పిమ్మట పిండికట్లు వగైరాలను గట్టవచ్చును.

ఆమిల్ నైట్రిస్ — **Amyl Nitris.**

పసుపువర్ణము గలిగి, గాలికి ఆవిరియై పోవునట్టి ఒకవిధ మగు వాసన గలిగిన ద్రవపదార్థము; ఆల్కహాల్‌లో మిళిత మగును; నీటిలో గలియదు; చల్లని ప్రదేశమం దుంచబడవలయును; గాలి తగిలిన యెడల దీనియొక్క గుణము చెడిపోవును.

తెరలతో గూడిన ఊబ్బస సంబంధమగు ఆయాసము, నొప్పితో గూడిన ఋతుస్రావవ్యాధి, ప్రసవానంతరపు రక్తస్రావము, మూర్ఛలు — వీటియం దుప యోగించును.

మోతాదు — దీనినుండి వచ్చెడి గాలిని బీల్చుటకు 2 మి॥ మొ॥ 5 మి॥; నోటిద్వారా లోనికి బుచ్చుకొనుటకు ½ మి॥ మొ॥ 1 మి॥

అనీసి (సోపు గింజలు) — Anisi.

సోపుగింజలు బజారులలో దొరకునవే అయి యున్నవి; రొగచువల్ల దేహము నందు గలుగు యీడ్పును ఆణచివేయునట్టిదిగను, జీర్ణకారిగను, బనిచేయును.

ఆక్వా అనిసి — Aqua Anisi.

ఒక పౌను సోపుగింజలను రెండు గాలనుల నీటితో గలిపి బట్టీ పెట్టినయెడల 1 పౌను ఆక్వా అనిసి తేలును.

మోతాదు — 1 ద్రాక్షము మొదలు 2 ద్రాక్షముల వరకు (ఒక సంవత్సరము వయసుగల బిడ్డకు); పై ఉపయోగములకే:

ఓలియం అనిసి — Oleum Anisi.

ఇది చమురుగా చేయబడినది.

మోతాదు — ½ మి॥ మొ॥ 3 మి॥

స్పిరిట్ అనిసి — Spirit Anisi.

1 ఔన్సు ఓలియం అనిసిని 9 ఔన్సుల ఆల్కహాల్‌తో గలిపినయెడల స్పిరిట్ అనిసి అగును; ఇదియును పై యుపయోగములకే.

మోతాదు — 5 మి॥ మొ॥ 20 మి॥; 1 సం॥ వయసు గల బిడ్డకు 3 మి॥

ఆంటిమోనియం టార్టరేటం—Antimonium Tartaratum.

ఆంటిమోనియం సంబంధమగు ఔషధములలో తఱుచుగా వాడుకయందుండెడిది ఆంటిమోనియం టార్టరేటం (Antimonium Tartaratum) అయి యున్నది. ఆంటిమోనియం టార్టరేటంకు టార్టార్ యెమిటిక్ (Tartar Emetic) అని కూడ అందురు; నీటిలో గలియును; వాంతికారి; గుండెయొక్క కార్యశక్తిమునకు దుర్బలతను గలుగజేయును; కఫము తెలువడునట్లు చేయును.

మోతాదు—వాంతికొఱకు 1 గ్రా॥ మొదలు 2 గ్రా॥

ఒక సంవత్సరము వయసుగల బిడ్డకు:—

మోతాదు — $\frac{1}{6}$ గ్రా॥ ; చెమటను బుట్టించుటకు $\frac{1}{24}$ గ్రా॥ మొ॥ $\frac{1}{8}$ గ్రా॥ వఱకు; కఫహరముగ $\frac{1}{8}$ గ్రా॥ మొదలు $\frac{1}{4}$ గ్రా॥ వఱకు; నీటిలోగలిపి యియ్యనగును.

ఆంటిమోనియల్ వైన్ — Antimonial Wine.

ఆంటిమోనియం టార్టరేటం 40 గ్రెయినులను 1 ఔన్సు మసలగాచిన నీటిలో గలిపి, ఒక పైంటు కొలతకు సరిపోవు నట్లుగ షెర్రీ వైనును గలిపిన — ఆంటిమోనియల్ వైన్ అగుచున్నది; ఇది తెలుపు, పసుపు, బూడిదవర్ణము కలిసినదిగ నుండును; మోతాదును గొలచుటకు పైదాని కంటె నిది యెక్కువ వీలుగ నుండును.

మోతాదు — 10 మి॥ మొ॥ 30 మి॥; వాంతికొరిగ రెండుద్రాములు మొ॥ 4 ద్రాముల వఱకు నియ్యనగును.

ఒక సంవత్సరము వయసుగల బిడ్డకు:—

కఫహరముగ 3 మి॥; వాంతికొరిగ 15 మి॥

జ్వరగతియందు ఒడలు వేడిగను పొడిగను నుండినచో ఆంటిమోనియం సంబంధ మగు నౌషధమును నిచ్చుటచే జెమటను బుట్టించి జ్వరమును దగ్గించును; శ్వాసకోశములతో సంబంధించిన దగ్గు ఉండి కఫము వెలువడని స్థితియం దుండినచో మిగుల బనిచేయును; శ్వాసకోశములు తీవ్రమైన వాపుదల స్థితియందున్న న్యుమోనియావ్యాధియందు గుండెకాయపై బనిచేయు గుణమును బట్టి నాడియొక్క తీవ్రతను దగ్గించి జ్వరమును గూడ కొంతవరకు శాంతపఱచును.

కింకవాయువునందు బిడ్డలకు యీక్రింది ఔషధయోగము నియ్యనగును.

ఆంటిమోనియం టార్టరేటం	...	...	1 గ్రా॥
వైనం ఇపికాక్	...	...	4 ద్రా॥
షరబతు (రుచికరముగ నుండుటకు)	...	...	1 ఔన్సు
జలము	...	...	3 ఔన్సులు

వీటిని భాగుగా గలిపి వాంతి కలుగు వఱకును 15 నిమిషముల కొకసారి ఒక ద్రాము నిచ్చుచుండ వలయును; పిమ్మట అవసరమును బట్టి పరిమితకాలమును దగ్గించి గంట లేక రెండుగంటలకు లేక మూడు గంటలకు ఒకసారి, యియ్యనగును.

తీవ్రమయిన సంధిగుణమందు డాక్టర్ గ్రీవ్‌జ్ అనునాయన ¼ గ్రెయిను అంటిమోనియం టార్టరేటంను అదే తూనికగల నల్లమందును గలిపి యిచ్చుటచే గుణమును గనుగొనెను.

ఆక్వా (జలము) — Aqua.

జ్వరగతియందు మంచుగడ్డరూపమున నుండెడి జలము దాహము శమించి వేయుట కుపయోగించును; ఇందులకు కొంచెము మంచుగడ్డ ముక్కను నోటిలో బీల్చ వలయును, నోటిలో నుండెడి యీమంచుగడ్డయొక్క చల్లదనమువలన మెదడు నందలి రక్తప్రిచార మధికము కాగలదు; మిగింగక మునుపే జీర్ణాశయము నందలి జాఠరరసము యొక్క పరిమాణమును అధికమగును; జీర్ణాశయమునందు పుండుయేర్పడి నపుడును, జీర్ణాశయము రేగుదల స్థితియం దున్నపుడును, నొప్పిని తగ్గించును.

అరపైంటు మొదలు ఒకపైంటువరకు చల్లని నీళ్లను ఉదయపు భోజనమునకు పూర్వమునసే పుచ్చుకొనుటవలన, పేగులనుండి కలుపడనున్న మలము యీనీటితో గలిసి పేగులలోని గ్రంథులకు చురుకుదనమును బుట్టించి, సాధుశైన విరేచనకారిగ బని చేయును.

అజీర్తి యందును మలబద్ధమునందును మిగుల వేడిగ నుండు నీళ్లను దాగిం చుట యొక చికిత్సామార్గముగ గొందతీవలన సెంచబడు చున్నది గాని యిట్టి చికిత్స జీర్ణాశయమునందలి పొరలకు రంధ్రమును బడునట్లు చేసియున్న విషయముల దా మె టీగియున్నట్లును, యిట్టి పద్ధతి అపాయకర మనియును, డాక్టరు విట్లాగారు చెప్పు చున్నారు.

పేగులయందు నిలువ యుండెడి మలమును కలుపడునట్లు చేయుటకుగాను 98 డిగ్రీల వేడిమిగలిగియున్న నీటిని ఆసనము ద్వారా "యెనిమా"ను యియ్యవచ్చును; ఇందులకు 3 మొ॥ 8 పైంట్లవఱకు వేడినీళ్లనుపయోగింప నగును.

చిట్లాముదము మొదలగునవి గలిసియుండిన చల్లని నీటిని ఆసనముద్వారా "యెనిమా" యిచ్చుటకుగాను, 1 పైంటు జలము చాలును.

బలము నిచ్చువాటిని ఆసనముద్వారా "యెనిమా"నియ్యవలెనన్న వీటియొక్క పరిమాణము కొద్ది కొన్నులకంటె నెక్కువగ నుండరాదు; ఇంతయేగాక వీటిని పల్చని

గంజివలె నుండునట్లు చేయవలయును; ఇందుతో కొంచెముగా టింక్చర్ ఓపియం (Tincture Opium) ను గలిపినయెడల యిది జీర్ణ మగునంతవరకు శరీరమునందు నిలుపు చేయబడి యుండును.

జలము విశేషపరిమాణముగ దీసికొనబడినయెడల మూత్రిగ్రంథులను మూత్రా శయమును గడిగి మూత్రము నధికముగ బెలువడ జేయును; వేడినీళ్లను విశేషముగ దీసి కొనినయెడల వాంతికొరిగ బనిచేయును.

వివిధ పరిమితుల వేడిమిగల నీటియందు స్నానమును జేయుటలో వేరువేరు గుణములు గలవు:—

కోల్డు బాత్ (చల్లని స్నానము) — Cold Bath.

జ్వరమందు 45-66 డిగ్రీలకు మధ్య నుండెడి ఫారన్‌హీట్ వేడిమిగల నీటి యందు స్నానము చేయనగును, దీనికే కోల్డు బాత్ అందురు, నరముల సంబంధమగు అనేక వ్యాధులయందు మంచి బలవర్ధకౌషధముగ బనిచేయును; సముద్రస్నానమువలని బలవర్ధక ఫలితములను మనము గమనింప దగి యున్నవి.

టెపిడ్ బాత్ (గోరువెచ్చని నీళ్ల స్నానము) — Tepid Bath.

85-95 డిగ్రీలకు మధ్య నుండెడి వేడిమిగల నీటియందలి స్నానమునకు టెపిడ్ బాత్ అందురు.

వాం బాత్ — Warm Bath; హాట్ బాత్ — Hot Bath.

98-100 డిగ్రీల వేడిమిగల స్నానము వాం బాత్ అనబడును; 103-108 డిగ్రీల వేడిమిగలస్నానము హాట్ బాత్ నాబడును, ఈ రెండువిధములగు స్నానము లును నంజు, మూత్రవ్యాధి, పడిసెము, కడుపునొప్పి మొదలగువాటియం దుప యోగించును.

నొప్పులు, వాపులు, రక్తము గూడుకొనుట, మొదలయిన వాటికి వేడినీటి యొక్క— కాపడములయొక్క— ఉపయోగమును గుఱించి విశేషముగ వ్రాయ నక్కర లేదు.

జ్వరము ఉదుర్తగతికి నడచి 106 డిగ్రీలుగాని 108 డిగ్రీలుగాని ఉండి అటులనే నిలువబడినపుడు మరణము నిశ్చయము గనుక చల్లని నీళ్లలో స్నానము చేయించి ప్రాణమును గాపాడవచ్చును; కీళ్లనొప్పుల జ్వరమందు ముఖ్యముగ నిట్లు

చేయుటవలన బ్రాణమును రక్షింపవచ్చును. ఇట్టి రోగి 98 డిగ్రీల వేడిమిగల నీటిలో కూర్చుండ బెట్టబడి నీటియొక్క వేడిమి 70 లేక 60 డిగ్రీలవరకు తగ్గువరకు చన్నీళ్లనుగాని మంచుగడ్డనుగాని కలుపవలయును; శరీరపువేడిమి 3 మొదలు 5 డిగ్రీలవరకు తగ్గినపిమ్మట రోగి నచ్చటనుండి దీసి శుభ్రముగా చుడిచి, పరుండ బెట్టవలయును; తదనంతరము గూడ నొక యరగంటవరకు గాని, అంత కెక్కువ పరిమితివరకుగాని, శరీరమయొక్క వేడిమి తగ్గుచునే యుండును; ఈస్నానమునకు కాలపరిమితి 5 నిమిషములుమొదలు యొక గంటవరకును పరిస్థితులను బట్టి మారుచుండును. కఠినమగు విషయములలో రెండు లేక మూడు లేక నాలుగు గంటల కొకసారి యీస్నానమును మరల మరల జేయింపవచ్చును.

టైఫాయిడ్ జ్వరమునందు శరీరపువేడిమి 102 డిగ్రీలకు మించినపు డెల్లను కోల్డు బాత్ను గాని టెపిడ్ బాత్నుగాని తప్పకుండ జేయించుటవలన నీవ్యాధి యందలి మరణములు జాలవరకు తగ్గియుండడ మయినదని తెలియ దగును. సాధారణ విషయములలో చల్లనినీళ్లతో స్పంజి చేసినను ఉపయోగముగనే యుండును.

మహాత్మాగాంధీ యుపదేశము.

"వాయు వదృశ్యమై యుండుటచే దాని కార్యక్రమముయొక్క అద్భుతమార్గమును మనము తెలిసికొనలే కున్నాము. కాని, జలముయొక్క కార్యక్రమమును, దాని చికిత్సాఫలితములను, దేలికగ జూచి గ్రహింపగలుగుచుము.

ఆవిరిని జికిత్సాసందర్భమున నుపయోగించు విషయమై యెల్లరకును గొంతవరకును తెలిసినవిషయమే. జ్వరవిషయములందు దానిని దరుచుగ నుపయోగించుచుందుము; తీక్ష్ణతను వహించిన తలనొప్పులు దాని ఉపయోగమూలమునసే తరుచుగ కుదిరిక నందగలవు. కీళ్ళయందు వాతనొప్పి విషయములలో ఆవిరి నుపయోగించి, వెంటనే చన్నీటిస్నానమును జేసినయెడల శీఘ్రశమనమును గాంచవచ్చును.కురుపులను, వ్రణములను, పట్టీలతో నయముకానివాటిని, ఆవిరిప్రయోగమువలన బూర్తిగ గుదర్చవచ్చును.

"అధికబడలిక విషయములో ఆవిరిస్నానమునుగాని ఉడుకునీటిస్నానమునుగాని చేసినపిమ్మట చన్నీటిస్నానమును జేసినయెడల మిగుల గుణముగ నుండగలదు. అదే విధముగ, నిద్ర పట్టకపోయిన విషయములందు, ఆవిరి స్నానానంతరము చన్నీటి స్నానమును జేసి, బహిర్వాయువునందు బరుండుటవలన తక్షణమే గుణము నిచ్చును.

"ఆవిరికి బదులుగ నెల్లపుడును వేడినీటి నుపయోగించవచ్చును. జీర్ణాశయమునం దుగ్రబాధ కలిగినపుడు, నడుము చుట్టును దళమగు బట్టను జుట్టి, మసలా గాచిన నీటిలో నిండియున్న సీసాతో నైన గాచినయొడల నెంటనే గుణము గనబడును. వాంత జేసికొనవలయునని యిచ్ఛకలిగినపుడు వేడినీటిని విశేషముగ ద్రాగుటవలన వమనము కాగలదు. మలబద్ధముచే బాధ నొందుచున్న వారలు, పరుండు ముందర గాని, ఉదయమున లేచిన పిమ్మట ముఖప్రక్షాళనానంతరముగాని, 8 ఔన్సుల వేడి జలమును ద్రాగినయొడల దరుచుగ మంచిగుణము నందుదురు. పరుండు ముందర యును, నిద్ర లేచిన పిమ్మటయును, ఒక గ్లాసు (8 ఔన్సులు) ఉడుకునీటిని ద్రాగు అలవాటును జేసికొనుట మూలమున దాను ప్రశస్తారోగ్యమును గలిగియుండె నని సర్ గార్డన్ స్ప్రింగ్ చెప్పియున్నాడు. ఉదయమున తేనీటిని బుచ్చుకొనినపిమ్మటనే చాలమందికి విరేచన మగును. అట్టివార లవివేకముగ తేనీటిమూలమునే విరేచన మగుచున్నదని తలంతురు. కాని, నిజమైన సంగతికి తేయాకు హానికేకలుగజేయును; అందలి ఉడుకునీరు మాత్రమే విరేచనకారిగ బనిచేయుచున్నదని తెలియవలయును.

"తరుచుగ నావిరిస్నానములకు బ్రత్యేకవిధమగు నొక మంచ ముపయోగింప బడుచున్నది; కాని, అది ముఖ్యావశ్యకము కాదు. సామాన్యమగు బెత్తపుకుర్చీకింద, స్పిరిట్ స్టోవ్‌గాని, కిరోసైన్ ఆయిల్ స్టోవ్‌గాని,కట్టెమంటగాని, బొగ్గుమంటగాని, యేర్పరచనగును. మంటపైన నొకపాత్రతో జలమునుంచి అందుపైన మూతను బెట్ట వలయును. నిప్పయొక్క సెగ రోగికి దగులకుండునట్లు కుర్చీకి యెదుటపైపున గుడ్డ నుగాని దుప్పటినిగాని గట్టవలయును అంతట రోగిని కుర్చీలో గూర్చుండబెట్టి, చుట్టును గుడ్డలనుగాని దుప్పట్లనుగాని అమర్చవలయును. అనంతరము, పాత్రనుండి వెలువడు ఆవిరి రోగికి దగులుటకు వీలుగ నుండునట్లుగా పాత్రయొక్క మూతను దీయవలయును. రోగియొక్క శిరస్సునుగూడ మనము మూసియుంచు సామాన్యపు అలవాటు అనవసరజాగ్రతను సూచించుచున్నది. ఆవిరియొక్క వేడిమి శరీరముగుండ సరాసరి శిరస్సునకు బోయి ముఖముపైన విస్తారముగ చెమటపోయును. రోగి కూర్చుండుట కళక్తుడుగ నుండినయొడల, సందులుగల మంచముపైన బరుండనగును; ఈసందుల గుండ ఆవి రేమియు తొలగిపోకుండ జాగ్రతను బుచ్చుకొనవలయును. రోగియొక్క బట్టలుగాని దుప్పట్లుగాని నిప్పంటుకొనకుండునట్లు గూడ దగుజాగ్రత నందవలయును. రోగియొక్క ఆరోగ్యస్థితిని బాగుగా గమనించవలసియుండును. వివేచనజ్ఞానము లేకుండ నావిరిని బ్రయోగించినయొడల హాని కలుగును. ఆవిరిస్నానానంతరము నిజముగ రోగికి నిరసముగా నుండునుగాని యీ నిరసత అధికకాల ముండనేరదు. ఆవిరిని విశేష

తరచుగ నుపయోగించుట మూలమున శరీరనిర్మాణమునకు బలహీనతను గలుగజేయును గాన, నావిరి నుపయోగించుటయందు గ్రమమైన విచారణచేయుట ముఖ్యావశ్యకమై యున్నది. శరీరముయొక్క యేయొక భాగమునకైనను ఆవిరి నుపయోగింపవచ్చును. తలనొప్పివిషయములలో శరీరము నంతను ఆవిరి బట్టవలసిన అవసరము లేదు. మసలకొగు చున్న నీటితోనున్న సన్నమాటి పాత్రపైన దలను వంచి, చుట్టును గుడ్డను ముసుకుగా వేసికొనవలయును. అంతట ఆవిరి తల కెక్కునట్లుగా ముక్కుగుండా లోనికి బీలువ వలయును. నాసికాద్వారము బంధించియున్నయెడల నీకార్యక్రమఫలితముగ దెరపి నంయును. ఇదే విధముగ శరీరమునం దేభాగమైనను వాపుదల నందియున్నయెడల దానిని మాత్రిమే ఆవిరిని బట్టనగును.

"వేడినీటికంటె నధికచికిత్సావిలువను గలిగి, నిక్కిలి బలహీనులకుగూడ నుపయోగించునట్టి చన్నీటియొక్క ఉపయోగమునుగూర్చి తెలిసినవారలు కొద్దిగ నున్నారు. జ్వరము, మశూచి, చర్మవ్యాధులు—వీనిలో, గుడ్డను చన్నీటిలో దడిపి గట్టినచో అద్భుతఫలితముల నిచ్చును. ఎంతమాత్రిము నపాయభయము లేకుండ నెవ రైనను దీనిని బరిశోధింపవచ్చును. తల తిరుగుటయందుగాని, మగతయందుగాని, మంచునీటిలో దడిపిన గుడ్డను దలకుజుట్టిన యెడల, హెంటనే శమనము నిచ్చును. మల బద్ధముచే బాధనొందువారు మంచునీటిలో దడిపినగుడ్డను కొంతసేపు జీర్ణాశయము (పొత్తికడుపు) చుట్టు గట్టుకొనినచో దరుచుగ నెక్కిడులాధిమును బొందుదురు. ఆప్రియత్నముగ దానంతట నది యగు నింద్రియస్ఖలనమునుగూడ నీచికిత్సాపద్ధతిని మాన్పవచ్చును. శరీరమునం దేభాగమునుండి రక్తము స్రవించినను మంచునీటిలో దడి పినగుడ్డను గట్టుటవలన నాపుచేయవచ్చును. శిరస్సుపైన చన్నీటిని బోయుటవలన నాసికారంధ్రమునుండి రక్తస్రావమును నిలుపుచేయవచ్చును. నాసికావ్యాధులు, జలుబు, తలనొప్పి—వీనియందు నాసికాద్వారముగుండ పరిశుద్ధమగు చల్లనినీటిని యెగబీల్చుటవలన—నయము నందవచ్చును. జలము నోక నాసికాద్వారమునుండి లోనికి బీల్చుచు రెండవనాసికాద్వారమునుండి వెలిబుచ్చవచ్చును; లేదా, రెండు నాసికాద్వారములనుండియు లోనికి బీల్చుచు నోటినుండి వెలువరింపవచ్చును. నాసికా ద్వారములు పరిశుభ్రముగా నుండినయెడల జలము జీర్ణాశయములోనికి బోయినను హాని లేదు. నాసికాద్వారముల పరిశుభ్రముగా నుంచుట కిదియే ఉత్తమమార్గము. నాసికా ద్వారములగుండ జలమును బీల్చజాలనివారలు పిచికారీ నుపయోగింపవచ్చును; కొద్ది ప్రయత్నముల పిమ్మట చాలా సులభముగా జేయవచ్చును. తలనొప్పులు, ముక్కు యందు దుర్వాసనలు, నాసికారంధ్రములయందు మురికి చేరుట—వీని కన్నిటికి నిది

మంచిచికిత్స యగుటచేతను, చాలా సులభపద్ధతి యగుట చేతను, యీ పద్ధతి నందరును నేర్చుకొనవలయును.

"చాలమంది యెనిమా (Enema) ను ఉపయోగించుటకు భయపడుదురు. అందు మూలమున శరీరము సిరసించు ననికూడ గొందరు తలంతురు. అట్టిభయమున కెంతమా త్రము నాస్పదము లేదు. పేగులను బరిశుభ్రపరచుట కింతకంటె మంచిపద్ధతి యేది యును లేదు. తక్కిన ఔషధము లన్నియు నిరుపయోగములైన అనేకవ్యాధులలో నిది ప్రయోజనకారిగ నుండెను. ఇది పేగులను శుభ్రపరచి విషయుతపదార్థములొక్క కూడిక నాటంకపరచును. కీళ్లనొప్పివ్యాధితోగాని, అజీర్ణవ్యాధితోగాని, పేగుల యొక్క అనారోగ్య ఫలితమగు బాధతోగాని, యుండియున్నపుడు రెండుపౌనుల జలమును యెనిమాక్రింద నుపయోగించినయెడల నెంతశీఘ్రముగ గుణము నిచ్చునో చూడ నగును. దీర్ఘ అజీర్ణవ్యాధిచే బాధనొందుచు, యేమందులను ఉపయోగింపక, శుష్కించినపుడు, యెనిమా నుపయోగించుటమూలమున వెంటనే అకలి జనించి, కొద్ది దినములలోనే తనకు వ్యాధిరాహిత్యత గలిగెనని— యిందునుగురించి వ్రాసిన యొక గ్రంథకర్త చెప్పుచున్నాడు. ఎనిమాయొక్క ఉపయోగమువలన పచ్చకామాలవంటి వ్యాధులుకూడ కుదరిక నందగలవు. ఎనిమాను దరుచుగ నుపయోగించవలసివచ్చిన యెడల జన్నిటి నుపయోగించవలయును; వేడినీటిని దరుచుగ నుపయోగించుటమూల మున శరీరమును బ్రాయశః సిరసపరచును.

"జర్మనీ వాసియగు డాక్టర్ లూయీ కుహ్నె అనేక పరిశోధనలను జేసినపిమ్మట నన్ని వ్యాధులకును నీటిచికిత్స సర్వోత్తమమని చెప్పియున్నాడు. ఇండియాదేశ సహిత ముగ ప్రపంచమునందలి దాదాపు అన్ని భాషలలోనికిని జలచికిత్సను గూర్చిన యీ యన గ్రంథములు తర్జుమా చేసియుండుటనుబట్టి యీ విషయ మెంత జనరంజకమయ్యె నో తెలిసికొననగును. అన్ని వ్యాధులకును పొత్తికడుపు స్థాన మని యీయన వాదనయై యున్నది. పొత్తికడుపునం దుద్రుతవేడిమి యుండి యుండినయెడల నది జ్వరము, కీళ్ళ నొప్పి, శరీరముపై పొక్కులు మొదలగు రీతిని పైకి గనబడును. కుహ్నెకి చాలా కాలము పూర్వమునసే జలచికిత్సయొక్క విశేషతను జూలమంది గురించి యుండిరిగాని —వ్యాధుల కన్నిటికిని ఒకే ఉత్పత్తిస్థానమని మొదటగా సూచించిన దీయనయే. ఆయనయొక్క అభిప్రాయములను మనము సంపూర్ణగ నంగీకరింప నావశ్యకత లేదు గాని, ఆయనయొక్క ప్రధాన సూత్రములును, పద్ధతులును జాల వ్యాధులలో నుపయోగ కరములై యుండె ననునది నిస్సంశయమై యున్నది. నా అనుభవమునందు జూచిన చాలవిషయములలో నొకటి మాత్రమే యిచ్చట చెప్పుచున్నాను. తక్కిన అన్ని

మందుల నుపయోగించినపిమ్మట నవి సంపూర్ణనిరర్థకములని తెలిసినపిదప నొక దుష్ట మగు కీళ్ళనొప్పివ్యాధిలో కుహ్నిపద్ధతివలన బూర్తియైన కుదిరిక గలిగెను.

"పొత్తికడుపు నందలి వేడిమిని చన్నిటిపర్యోగముమూలమున తగ్గింపవచ్చునని డాక్టర్ కుహ్నె అభిప్రాయ పడుచున్నాడు. ఈకారణమున పొత్తికడుపును దానిచుట్టు పట్లభాగములను సంపూర్ణముగ జల్లనినీటితో దడుపవలయునని యీయన నియమించియున్నాడు. ఇట్టి స్నానోపయోగమునకై ప్రత్యేకవిధమగు నొకసత్తుపేకుతొట్టిని యీయన గనిపెట్టియున్నాడు. ఇది అంత ముఖ్యావశ్యకము కాదు. కోడి గ్రుడ్డు ఆకారముననుండి వివిధకొలతలతో మనకు బొజారులలో దొరకు తొట్టి మనకు పనికివచ్చును. తొట్టికి ముప్పాతికవరకు చన్నిటిని బోసి, రోగియొక్క పాదములును శరీరముయొక్క పై భాగమును నీటికి వెలుపలనుండి, తుంట్లవరకును శరీరముయొక్క తక్కినభాగ మంతయును నీటిలో నుండునట్లుగ, నంచులో గూర్చుండవలయును. పాదముల నేదైన సెత్తు తక్కువగల పీటపైన బెట్టుకొనుట వీలుగనుండును. రోగి నీటిలో దిగంబరిగనే కూర్చుండవలయును; కాని చలిగా నున్నయెడల పాదములపైనయును పైభాగమునను దుప్పటిని గప్పవలయును. చొక్కాయిని ధరించి యున్నయెడల దానిని నీటికి దాకకుండ నుంచవలయును. పరిశుభ్రమగు గాలియును, వెలుతురును గలిగినట్టిగదిలో నిట్టి స్నానమును జేయవలయును. రోగి తొట్టిలో గూర్చున్న అనంతరము 5 నిమిషములు మొదలు 30 నిమిషములవరకు పొత్తికడుపుపైన నొకముతుకగుడ్డతో దోముకొనవలయును; ఇతరులు తోమినను దోమవచ్చును. చాల విషయములలో గుణము వెంటనే కనబడును; కీళ్ళనొప్పి వ్యాధిలో జీర్ణాశయమునందలి వాయువు తేనుపు మొదలగువాని మూలముగ బయలువెడలి పోవును. జ్వరవిషయములో తెర్మామెటరునందు ఒకటి రెండు డిగ్రీలు తక్కువగ గనబడును. ఈపద్ధతివలన పేగులు త్వరితగతిని శుభ్రత గాంచుచున్నవి; బడలిక అంతరించుచున్నది, నిద్రారాకపోవుట మాయ మగుచున్నది; గత సత్తువకు జోటిచ్చుచున్నది. నిద్రారాకపోవుటయును, నిద్ర అధిక మచ్చుటయును, నొకే కారణఫలితముగ గలుగుచున్నట్లు కనబడుచున్నది. ఇట్టి ఫలితప్రాప్తి మన కట్లుగా గనబడునేగాని నిశ్చయమైనది కాదు. అదే విధముగ జీర్ణఫలితములగు జిగటవిరేచనములును మలబద్ధమును యీపద్ధతి మూలమునసే చికిత్స చేయబడును. క్రమమగు ఆహారనియమముతోగూడ నీతొట్టిస్నానముల జేసినచో దీర్ఘవ్యాపితమగు మూలశంకను గూడ గుదర్పవచ్చును. తఱచుగ నుమ్మివేయు నావశ్యకతతో బాధనందువారలీవిధచికిత్సను వెంటనే గావింప వలయును. ఈచికిత్సా పద్ధతి ననుసరింపటవలన బలహీనులు దృఢశరీరు లగుదురు; దీర్ఘవ్యాపితమగు కీళ్ళ

నొప్పి వ్యాధి అందువలన గుదిరికనందెను. రక్తస్రావములు, తలనొప్పులు, రక్తము విషయుతమగుట—వీని కన్నిటికి నిది సమర్థవంతమగు చికిత్స. కొంకుపుండువంటి వ్యాధులగుహూడ్డనిది అమోఘు చికిత్సగా కుహ్నె నియమించియున్నాడు. క్రమముగా ని చికిత్స ననుసరించు గర్భిణిస్త్రీ సుఖప్రసవమగును. వేయేల! వయస్సు భేదమును స్త్రీ పురుష విచక్షతయును లేకుండ నెల్లరు ని చికిత్సవలని ప్రయోజనము ననుభవింపవచ్చును.

"తడిగుడ్డను జుట్టుట మూలమున జేయు నింకొక విధమగు స్నానచికిత్స యున్నది. ఇది చాల వ్యాధుల కమోఘముగ బనిచేయును. ఈస్నానము సికిందు విధముగ జేయవలయును. రోగి పూర్ణముగా జూచుకొని పండుకొనుటకు వీలుగా నుండునొక బల్లనుగాని కుర్చీనిగాని బహిరంగవాయువునం దుంచవలయును. అందుపైన నాలుగు దుప్పట్లనుగాని, వాయుగతి ననుసరించి అంతకు తక్కువగాని యెక్కువగగాని, ప్రక్కకు వేలాడుచుండునటుల పరచవలయును. రెండు తెల్లని ప్రక్కదుప్పట్లను చల్లనినీటిలో ముంచి వానిపైన పరచవలయును. ఒక పైపున దుప్పట్ల కిందనొక దిండు నుంచవలయును. రోగి కోరినయెడల నడుమునొద్దమాత్రము చిన్న గుడ్డను జుట్టి, తక్కిన శరీర మంతయు వస్త్రహీనముగ నుంచి, తెల్లనిదుప్పట్లపై రోగిని పరుండబెట్టి, చేతులు చంకలలో బెట్టుకొనియుండునట్లు చేయవలయును. అంతట అడుగుదుప్పట్లను పైదుప్పట్లను గూడ నొకటి తరువాత నొకటి రోగికి శరీరమునకు జుట్టవలయును; ఇట్లు చేయుటలో పాదములకిందవేలాడుచున్న గుడ్డలను గూడ పాదములపై బాగుగా గప్పవలయును. రోగికి సూర్యరశ్మి దగులుచున్న యెడల శిరస్సు పైనయును ముఖముపైనయును దడిగుడ్డను వేయుచు నాసికాద్వారములను మాత్రము గప్పకుండ చూడవలయును. మొదటగా రోగికి గొంత చలి కలుగునుగాని, శీఘ్రమునవే యిది అనుగుణమగు వేడిమికిందమారును. ఈస్థితిలో రోగి 5 నిమిషములు మొదలు యొక గంటవరకుగాని హెచ్చుకాలము యుండవచ్చును. కొంతకాలమైన పిమ్మట చెమట కలుగును; ఒకప్పుడు నిదర్శనము కలుగవచ్చును. ఈ తడిగుడ్డలనుంచి బయటికి వచ్చిన పిమ్మట రోగి చన్నిటి స్నానము చేయవలయును. మశూచి, జ్వరము, గజ్జి మొదలగు చర్మవ్యాధులు తామర, మొటిమలు, మచ్చలు—వీని కన్నిటికి నిది శ్రేష్ఠమగు చికిత్సయై యున్నది. అటాలమ్మ, మశూచి—వీని పెద్దపాటులలోగూడ నీపద్ధతి సంపూర్ణచికిత్స నిచ్చును. ఈపద్ధతి కాంగ్లమునందు వెట్ షీట్ ప్యాక్ (Wet-sheet Pack) అందురు; అనగా, 'తడిగుడ్డలను జుట్టుట' అని అర్థము. ఈ విధమగు చికిత్సను యెవరంతట వారు

చేసికొనుట మూలమునగాని యితరులకు జేయుట మూలమునగాని, యింపుల అద్భుత ఫలితమును గాంచవచ్చును. ఈవిధమగు స్నానచికిత్సను జేయుటయందు శరీరము యొక్క— మురికంతయు గుడ్డల కంటుకొనునుగాన నాగుడ్డలను ఉడుకునీటిలో గడుగ కుండ మరల నుపయోగింపరాదు,

"ఆహారము, వ్యాయామము మొదలగువాని సంబంధమున యవసర మగు నిబంధనల క్రమముగ నాచరింపకుండ నీ స్నానముల జేసిన సంపూర్ణప్రయోజన ముండ నేరదని చెప్ప నవసరము లేదు. ఇంపులకు దృష్టాంతముగ నొక కీళ్ళనొప్పి వ్యాధిగ్రస్తుడు ఆనారోగ్యహితభోజనము జేయుచు, అపరిశుద్ధవాయువునందు నివసించుచు, శరీర సాధకము నుపేక్ష చేయుచు, కుహ్నిస్నానములనుగాని, షెట్ షీట్ ప్యాక్‌నుగాని, చేసినయెడల నేమి ప్రయోజనసాధ్యత యుండగలదు? ఆరోగ్యనిర్ణయముల నన్నిటిని గ్రమముగ గమనించుచు జలచికిత్స ననుసరించినపుడే యది ఉపయోగముగ నుండ గలదు; అపకారముగ జేసినపు డందుల ఫలితములు నిశ్చితములుగను వ్యవధాన విరహితములుగను నుండును." (మహాత్ముని ఆరోగ్యదిగ్దర్శిని).

మృత్తిక. – **Earth.**

(మహాత్ముని ఆరోగ్యదిగ్దర్శిని నుండి ఆంధ్రీకరణము)

కొన్నివిషయములలో జలమకంటె నధికముగ నన్యభచికిత్సాఫలితముల నిచ్చు నట్టి మన్ను యొక్క— గుణలక్షణముల గురించి వివరింప గడంగెదము. మనశరీమే కొంత వరకు పృథివీపదార్థముతో గూడియుండు కారణమునబట్టి—మన్ననం దట్టిస్వభావ లక్షణము లుండుటయందు మన కచ్చెరువుకలుగనక్కరలేదు. మన్ను పరిశుద్ధపరచు పదార్థముగ మన ముపయోగించుచునే యుందుము. దుర్వాసనలు పోవుటకుగాను నేలను మన్నుతో నలకుదుము; వాయువు మాలిన్యము నందకుండుటకుగాను క్రుళ్లుపదార్థముపై మన్ను నుపోయుదుము; మన్నుతో మన చేతులను దోముకొందుము; రహస్యస్థానముల శుభ్రపరచుటకుగూడ నుపయోగింతుము. యోగులు దానిని శరీరముపై బూసికొందురు. కురుపులకును వ్రణములకును చికిత్సకై కొందరు మన్ను నుపయోగింతురు. శవములు కుళ్ళి వాయువును బాడుచేయకుండునటుల వాని భూశయనము చేయుచున్నారు. ఈసంగతుల నన్నిటినిబట్టి మన్ననకుండెడి పరిశుద్ధపరచు శక్తి యొక్కయు చికిత్సా శక్తియొక్కయు విశేషోపయోగము దెలియుచున్నది.

డాక్టర్ కుహ్ని జలచికిత్సకు బ్రత్యేక లక్ష్యము నిచ్చినట్లుగనే, యింకొకజర్మను వైద్యశాస్త్రజ్ఞుడు మన్ను యొక్క— గుణఫలితములగూర్చి ప్రత్యేకపరిశోధనా విచా

రణను జేసియున్నాడు. మిక్కిలి చిక్కుస్థితిని వహించిన వ్యాధులయొక్క చికిత్స యందుగూడ దీని నుపయోగించి జయప్రదఫలితముల గాంచవచ్చునని యీయన చెప్పుచున్నాడు, ఒక పాముకాటు విషయములో. మనిషి మృతినొందెనని తక్కిన వారందరును ఆశలు విడువగా, గొంతకాలమువరకు నాసర్పదష్టుని మన్నుతో గప్పి పునర్జీవితుని జేసెనని యీయన చెప్పియుండెను. ఈవృత్తాంతముయొక్క సత్యమును గూర్చి అనుమానించుటకు గారణము కనబడదు. శరీరమును మన్నులో బూడ్చి పెట్టుటవలన మిక్కుటమగు వేడిమి జనించునని తెలిసినవిషయమే. చికిత్సాఫలిత మెట్లు గలిగినదియు మనము సరిగ పెప్పలేకపోయినప్పటికిని విషము నాకర్షించుకొను శక్తి మన్నునందుండియున్నదని యొప్పుకొనక తప్పదు. పాముకాటు ప్రతివిషయమనందు నీపద్ధతి ననుసరించి చూడవలసినదే. తేలుకుట్టునకును, తత్సంబంధములకును, తడిమన్ను నుపయోగించిన మిగుల బ్రయోజనకరముగ నుండగలదని నాస్వానుభవమూలమున జెప్పగలను.

"ఈకింది విధములగు మృచ్చికిత్సలను జయప్రదఫలితములతో నేను స్వయముగ బరిశోధించి చూచితిని. మలబద్ధము, జిగటవిరేచనములు, దీర్ఘవ్యాపితమగు కడుపునొప్పి—యీవిషయములలో రెండు లేక మూడుదినములవరకు పొత్తికడుపుపైన తడిమన్నును పిండికట్టువలె గట్టినమీదట కుదిరికనందెను. తలనొప్పివిషయములో తలచుట్టును తడిమన్ను కట్టుట మూలమున నెంటనే ఉపశాంతి కలిగియుండెను. కన్ను యెర్రబడినపుడుగూడ యీచికిత్స వినియోగించెను. వాపుదల యుండినను లేకున్నను అన్నివిధములగు గాయములును యీచికిత్సవలన నయమందెను. పూర్వదినములలో ఈనోజ్ ఫ్రూట్ సాల్ట్ మొదలగునవి లేకుండ నేను స్వస్థతగ నుండలేకపోయెడివాడను. ఈ మృచ్చికిత్సయొక్క విలువను తెలిసికొనిన 1904 సంవత్సరమునుండి ఆట్టివాని నుపయోగింప నవసర మొకసారియైనను గలిగియుండలేదు. తీవ్రజ్వరగతియందు పొత్తికడుపుపైనయును శిరస్సుపైనయును తడిమన్నుకట్టును గట్టినయెడల స్పష్టమగు గుణము కనబడును. చీమును పెలువరచునట్టి వ్రణములు మాత్రము అంతసులభముగ గుదరకపోయినను, గజ్జి, తామర మొదలగు చర్మవ్యాధులు, కురుపులు, మట్టి చికిత్సవలన గుదరికనందెను. కొల్పులు, బొబ్బలు—వీనివిషయములో నీమృచ్చికిత్సవలన వాపుదల నిలచిపోవుటయేగాక మానుదలకూడ నందును; ఈచికిత్సవలనే మూలశంకగూడ నయమగును. అతిశీతలతవలన వాతములును పాదములును యెర్రనై వాపుదల నందినయెడల నీచికిత్స తప్పక పనిచేయును. కీళ్లలో గలుగు నొప్పికూడ యిందుమూలమున నంతరించును. ఈ మృచ్చికిత్సావిషయమున నేను జేసియున్న యీపై నుదహరింపబడినట్టియు నింక నితరములగునట్టియు బరిశోధనల

మూలమున—వ్యాధులయెడ జేయనగు గృహచికిత్సా సందర్భమున మన్ను బాగుగ నుపయోగించునని నేను నిశ్చయించుకొంటిని.

"అన్నివిధములగు మన్నును సమానఫలితము నియ్యజాలదు. పరిశుభ్రి స్థలము నుండి తవ్వినపాడిమన్ను మిగుల ప్రయోజనకారిగ నుండినట్లు కనుగొంటిని. మన్ను మిగుల జిగురుగా నుండరాదు. ఇసుకకును బంకమన్ననకును మధ్యస్థముగా నుండెడిది బాగుండును. (ఇందులకు పాటిమన్ను బాగుండునని తోచెడిని.) ఆవుపేడయును, యితరచెత్తయును గలియకుండ నుండవలయును. దానిని సన్నని జల్లెడతో జల్లించి ఉపయోగమునకు ముందర చన్నిటితో మెత్తగా బిసుకవలయును. ఈ పిసికినమన్నును పరిశుభ్రిమగు మెత్తనిగుడ్డపైన బరచి పిండికట్టును గట్టినట్లుగా గట్టవలయును. ఈ బురదమన్ను ఆరుదలనంబక పూర్వమే కట్టును విప్పివేయవలయును. సామాన్యముగా నిది రెండు లేక మూడు గంటలవరకు బనికివచ్చును. ఒకసారి ఉపయోగించిన మన్నును మరల నింకెప్పుడు నుపయోగించరాదు; కాని, ఒకసారి ఉపయోగించిన గుడ్డను, రక్తముగాని యితర మురికిగాని లేకపోయినయెడల, శుభ్రిముగా గడిగి మరల నుపయోగించవచ్చును. ఈ మన్నుకట్టును పాత్రికడుపున కుపయోగించవలసివచ్చినపుడు పాత్రికడుపుపైన ముందుగా పెచ్చనిగుడ్డను గప్పవలయును. అవసరము కలిగినప్పుడు మన్నుకొరకు పెదకుకొనకుండ నుండునట్లు ప్రియవాడును ఒకడబ్బానిండ మన్నును జాగ్రత్తచేసి యుంచుకొనవలయును. అట్లు పిసికొనకపోయినయెడల, జాలకాలమును వృథాపరచుటవలన తేలుకుట్టు మొదలగువాని విషయమున నాలస్య మధిక అపాయకరముగ నుండును."

ఆర్జన్‌టి నైట్రిస్ — **Argenti Nitras.**

దీనికి లూనార్ కాస్టిక్ (Lunar Caustic) అందురు; సిల్వర్ నైట్రేట్ అను వాడుకపేరు కూడ గలదు. దీనికి పొక్కు-గుణము కలదు.

సెగవ్యాధి యందు 2 గ్రా॥ సిల్వర్ నైట్రేట్‌ను 1 ఔన్సు జలమునందు గలిపి పిచికారీ చేయనగును.

చీముతోగూడిన కండ్లకలకలయందు ఔన్సు జలమునందు 5 గ్రా॥ సిల్వర్ నైట్రేట్‌ను గలిపి దీనిని కనురెప్పల చెఱచి, దూది చుట్టబడిన పుడకతో లోపలిభాగములలో రాయవలయును; కంటిలోపల యింఫ్లోషన్ పోయరాదు; అట్లు చేసినయెడల యింఫ్లోషన్ యిటు నటు పారలి కన్నుయొక్క కెలుపటిభాగమందు మచ్చలు పడును.

తామర, పులిపిరికాయలు, మొదలయినవాటిని నశింపజేయును.

జీర్ణాశయమునందు పుండుతో గూడియుండి అతివిరేచనము లగుచున్నయెడల దీనిని యిచ్చుటవలన నిలుపుచేయవచ్చును.

మూర్ఛ వ్యాధియందు పొటాసియం బ్రోమైడ్, అమ్మోనియం బ్రోమైడ్ యొక్క వాడుకవలన బ్రియోజనము కనుపడనపుడు దీని నుపయోగింపవచ్చును. కాని యిందువలన చర్మము నల్లబడి యెప్పటికిని ఆవర్ణము మారకుండ నుండు కారణమును బట్టి దీనియొక్క వాడుకకు అభ్యంతర మగుచున్నది.

మోతాదు ¼ గ్రా॥ మొ॥ ½ గ్రా॥

ఉప్పు, సిల్వర్ నైట్రేట్‌కు విరుగుడుగ వర్తించుచున్నది గనుక యీయౌషధమును ఉప్పు గలియ నట్టి రొట్టెలో గలిపి యియ్యరాదు.

అసాఫటీడా (ఇంగువ) – **Asafetidae.**

ఒకవిధమగు చెట్లయొక్క వేళ్లను నరకుటవలన నేర్పడెడి జిగురును నిలువ యుంచినయెడల నల్లగ నగును. దీనినే ఇంగువ అందురు. ఇది చురుకుదనమును బుట్టించునదిగను శరీరమునందలి యీడ్పును బోగొట్టునదిగను బనిచేయును.

మోతాదు—5 గ్రా॥ మొ॥ 15 గ్రా॥

పిల్యూలా అలోజ్ యెట్ అసాఫటీడా— Pilula Aloes et Asafetidae.

ఇది విరేచనకారిగాను, యీడ్పును పోగొట్టునదిగను, బనిచేయును.

మోతాదు — 4 గ్రా॥ మొ॥ 8 గ్రా॥

టింక్చర్ అసాఫటీడా — Tincture Asafetidae.

4 ఔన్సుల ఇంగువను ఒక పైంటు అగునట్లుగ ఆల్కహాలులో బేర్చినయెడల టింక్చర్ అసాఫటీడా యేర్పడుచున్నది.

మోతాదు ½ డ్రా॥ మొదలు 1 డ్రాము.

దీనినిగూడ పై యుపయోగములకే వాడనగును.

ఆరంటీ (చేదు నారింజ) — Aurantii.

చేదునారింజ, టింక్చర్ సింకోనా కో లోను, టింక్చర్ జన్షన్ కో లోను చేరుచున్నది. ఇది యీక్రింది వాటిగ దయారు చేయబడుచున్నది.

ఇన్ఫ్యూజన్ ఆరంటీ — Infusion Aurantii.

చేదు నారింజకాయయొక్క— యెండబెట్టబడిన 1 ఔన్సు యెత్తుగల తోలు నుసలగాచిన ఒకపైంటు నీళ్లలో వేయబడి అరగంటకాలము నిలువ యుంచబడిన పిమ్మట వడపోయవలెను. జీర్ణాశయముయొక్క— కార్యక్రమము వృద్ధిపరచుట కుపయోగించును.

మోతాదు — అరఔన్సు మొ॥ ఒక ఔన్సు వరకు.

టింక్చర్ ఆరంటీ—Tincture Aurantii.

5 ఔన్సుల యెత్తుగల చేదునారింజకాయయొక్క— పచ్చితోలును చిన్ని చిన్నిముక్కలుగా గోసి నలుగగొట్టి ఒకపైంటు ఆల్కహాలులోబోసి మూతబెట్టి అటులనే ఏడుదినముల వరకు నుంచి వడపోయవలయును. దీనిని యీ యేడుదినములలో మధ్యమధ్య గలియబెట్టుచుండ వలయును. ఇది బలవర్ధకౌషధముగ బనిచేయును.

మోతాదు—ఆరడ్రాము మొ॥ 1 డ్రాము వఱకు.

సిరప్ ఆరంటీ— Syrup Aurantii.

ఒకఔన్సు టింక్చర్ ఆరంటీని 9 ఔన్సుల సిరప్ (షరబత్)లో గలుపవలయును.

మోతాదు— ½ దాఁమ్ము మొ॥ 1 డ్రాము.

టోలూ — Tolu.

ఒకవిధమగు చెట్టుయొక్క— మానుపై నరకుటవలన నేర్పడిడి సువాసన గలిగి నట్టియు, మృదువైనట్టియు, తైలము. - బాల్సం ఆఫ్ టోలూ (Balsam of Tolu) అనబడుచున్నది. దీనితో జేయబడిన యీక్రింది యౌషధము (సిరప్) కఫహరములను రుచికరముగ జేయుట కుపయోగింపబడుచున్నది.

సిరప్ టోలూ—Syrup Tolu

$1\frac{1}{4}$ ఔన్సు బాల్సం ఆఫ్ టోలూను ఒక పైంటు ఆవిరిని జల్లార్చిన నీళ్ళలో కలిపి 2 పౌనుల చక్కెరనుగూడ కలిపినచో నేర్పడుదానికి సిరప్ టోలూ అందురు.

మోతాదు— $\frac{1}{2}$ డ్రాము మొదలు 1 డ్రాము.

బెలడోనా — **Belladonna.**

అట్రోపా బెలడోనా అనబడు ఒకవిధమగు చెట్టుయొక్క— ఆకులనుండియు వేళ్లనుండియు చేయబడు ఔషధము; ఈసంబంధమగు ఔషధమును బైనరానిన యెడల నాస్థాన మందలి నరములను బండబారజేయును; ఇందుమూలముననే కీళ్ల నొప్పియందును నరముల సంబంధమగు తలనొప్పియందును, యిట్టి యితర నొప్పుల యందును, గుణము నిచ్చును. సహజముగ మలబద్ధగుణముగల శరీరతత్వములకు ఆలోజ్ (మూసాంబరము) సంబంధమగు నౌషధముతోడను సల్ఫేట్ ఆఫ్ ఐరన్ (అన్నభేది) తోడను, కలిపి యిచ్చినయెడల, ఉపయోగముగ నుండగలదు. ఈసంబంధమగు నౌషధమును లోని కిచ్చుటచే గ్రంథులయొక్క— స్రావమును తగ్గించును; స్త్రీలయందు స్తన్యమును నశింపజేయును; కొబట్టి బిడ్డకు పాలిచ్చునట్టి స్థితియందు యీవిషయమును గుర్తెరింగి మతీయు స్త్రీల కుపయోగింపనగును; అయినను, ప్రసవించిన పిమ్మట స్తనముయొద్ద రక్తము అధికముగా గూడుకొని వాపుదలనంది కురుపుగా దేల నున్నపుడును, చీముపట్టు స్థితియం దున్నపుడును, దీని నుపయోగింపక తప్పదు గావున ఆట్లు చేయవలయును. కొద్దిమోతాదులయం దైనను గొంతును ఆరుదల నందింపజేయును; పెద్దమోతాదులతో సంధిగుణమును బుట్టించి, ఒడలుపై దద్దుర్లు లేచి, ముఖము యెర్రి బారి, స్నాయువులయొక్క— పటుత్వమును తగ్గించును.

యక్ట్రాక్టిక్టు బెలడోనా (సాలిడ్) — Extract Belladonna (Solid).

ఒకవిధమగు బలమైన వాసనకలది; ఈచెట్టుయొక్క— లేతాకులయొక్కయు కొమ్మలయొక్కయు రసమునుండి, యీ మెత్తనైనట్టియు ఆకుపచ్చనలుపు వర్ణములు కలిసిన రంగు గలిగినట్టియు యీ ఔషధము తయారుచేయబడుచున్నది. నరముల సంబంధమగు బాధను దగ్గించును.

మోతాదు — $\frac{1}{4}$ గ్రా॥ మొ॥ 1 గ్రా॥

స్త్రీలకు స్తనము వాపుదలనంది బాధగానున్నపుడు, యక్ట్రాక్టిక్టు బెలడోనా సాలిడ్ ఒక ఔన్సును 1 డ్రాము వేడినీళ్లలోను 7 డ్రాముల గ్లిసరీనులోను కలిపి పైన రాయ నగును.

యక్ట్రాక్టిక్టం బెలడోనా లిక్విడ్ — Extractum Belladonna Liquid.

దీనిని లోని కిచ్చుటకుగాని పైన రాయుటకుగాని ఉపయోగించరు; దీనిని, లిని మెంట్, ప్లాస్టర్, టింక్చర్, ఆయింట్‌మెంట్ — వీటిని జేయుటయం దుపయో గింతురు; దగ్గివముగ నుండును;

లినిమెంట్ బెలడోనా — Liniment Belladonna.

దగ్గివముగ నుండును; కొద్దిగా పసుపు బూడిద వర్ణములు కలసినదై యుండును; నొప్పులను దీని వేయుటకు పైనరాయుటకు మాత్రమే ఉపయోగింపబడును; లోని కియ్యరాదు.

యంప్లాస్ట్రం బెలడోనా — Emplastrum Belladonna

గుండెయొద్ద నొప్పిగానుండి గుండెయొక్క కార్యక్రమము అస్వస్థత నంది యున్నపుడు యీ పలాస్త్రీని పట్టీగావేసినయెడల మిగుల బ్రియోజనకారిగ నుండ గలదు.

టింక్చర్ బెలడోనా — Tincture Belladonna.

ఉబ్బసపుదగ్గునందు అయాసము కలిగినపుడును, రొమ్ము పడిసెము (Bronchitis) సంబంధమగు దగ్గునందు ఉచ్ఛ్వాసక్రియ కలిగినపుడును, మూత్రకోశముద్వారా రాళ్లు పెలువడునపుడు కలిగెడి బాధ నణగించుటకును, దీని నుపయోగింతురు.

మోతాదు — 5 మి॥ నుండి 15 మి॥

మూత్రము స్వాధీనము తప్పి పెలువడుటయందు దీనియొక్క నిండుమోతాదు యెడల నుపయోగముగ నుండును.

ఆయింట్‌మెంట్ బెలడోనా — Ointment Belladonna.

యక్ట్రాక్టు బెలడోనా లిక్విడ్ 2 ఔన్సుల పరిమాణమును పావుఔన్సు అగు నట్లుగ గాచి, 3½ ఔన్సుల బెంజోయేడ్ ల్యార్డ్ (Benzoated Lard)ను గలిపిన యెడల, ఆయింట్‌మెంట్ బెల్లడోనా అగు చున్నది.

[1 పౌను పందియొక్క కొవ్వును దెచ్చి 3½ దార్శముల బెంజాయిన్ (సాం బ్రాణి)తో గలిపి రెండుగంటల కాలము వఱకు ఉడుకునీళ్ళయొక్క వేడిమివలన గాచి, వడపోసి యుంచుకొనిన దానిని బెంజోయేడ్ ల్యార్డ్ అందురు.]

పైన చెప్పబడిన ఆయింట్‌మెంట్ మూలశంకయొక్క వాపుదలస్థితి యందు ఉపశాంతిని గలుగ జేయును.

బిస్మత్ — Bismuth.

బిస్మత్ సంబంధ మగు లవణములు జీర్ణాశయము నందలి పొరలతో దగిలినపు డు జీర్ణాశయమునందు కొన్ని మార్పులను గలుగ జేయుచున్నవి; ఈమార్పులయొక్క వివరము లింకను గనిపెట్టబడియుండలేదు గాని, జీర్ణాశయసంబంధ మగు నొప్పుల యందును, అజీర్తియందును. జీర్ణాశయమునందు పుండు యేర్పడినపుడును, అనేక కారణముల వలన గలిగెడి వాంతు లగుచున్నపుడును, యీ లవణములు పనిచేయు చున్నవి. పెద్దమోతాదు అనగా ఒకదార్ఫము మోతాదువలన నవి విరేచనములయందు గూడ బనిచేయు చున్నది.

బిస్మత్ కార్బనస్—Bismuth Carbonas.

తెల్లని పొడి; నీటిలో గలియదు; జీర్ణాశయమునందు ఆమ్లస్థితి అధికముగనున్న యెడల బోగొట్టును; నొప్పిని గూడ బోగొట్టును.

మోతాదు—5 గ్రా॥ మొ॥ 20 గ్రా॥

బిస్మత్ సాలిసైలస్—Bismuth Salicylas.

తెల్లనిపొడిగా నుండును; నీటియందు గలియదు; కొన్ని విధముల అతివిరేచ నములయందును, టైఫాయిడ్ జ్వరమునందును, జలుబు పైన జీర్ణాశయ మస్వస్థత జెందియున్నపుడును, యిది ఉపయోగించును.

మోతాదు—5 గ్రా॥ మొ॥ 20 గ్రా॥

బిస్మత్ సబ్‌నైట్రస్—Bismuth Subnitras.

జీర్ణాశయమునందు పుండు యేర్పడి నపుడును, గ్రహణి విరేచనములకును, అజీ ర్ణమునకును, అతి విరేచనములకును, నిది ఉపయోగించును; మలమును నల్లబరచును; నీటిలో దానంతట అది కలియదు కావున తుమ్మజిగురుతో కలిపినయెడల నీటిలో గలియును; ఇది బరుపైన తెల్లని పొడిగ నుండును.

మోతాదు—5 గ్రా॥ మొ॥ 20 గ్రా॥

బక్కు — Buchu.

చిన్న సైనట్టియు, పసుపు ఆకుపచ్చ వర్ణములు కలసిన రంగు గలిగినట్టియు, మెరయు నట్టియు, బలమైన వాసన గలిగినట్టియు, సాఫుగానుండెడి ఆకులు — దీని యొక్క ఔషధమునకు బనికివచ్చు భాగమైయున్నది; జీర్ణకారిగను, మూత్రప్రకోపకారిగను, బని చేయును. మూత్రాశయము యొక్క రోగదలస్థితియందును, సెగ వ్యాధియందును, బని చేయును.

ఇన్‌ఫ్యూజన్ బక్కు—Infusion Buchu.

20 ఔన్సుల మసలగాచిన నీళ్లలో నొక ఔన్సు యీ ఆకులను వేసి ఒక సావుగంట కాలము పిమ్మట వడపోయవలెను.

మోతాదు—1 ఔన్సు మొ॥ 2 ఔన్సులు.

టింక్చర్ బక్కు—Tincture Buchu.

మోతాదు—½ దా॥ మొ॥ 1 దా॥

కెఫీన్ — Caffeine.

ఒక విధమగు చెట్టుయొక్క యెండిపోయిన ఆకులనుండి గాని, యెండిపోయిన కాఫీగింజల నుండిగాని, 'కోలా' విత్తుల నుండిగాని తయారు చేయబడునట్టి ఔషధము. దీనిని కొద్ది మోతాదులలో అనగా రెండు లేక మూడు గ్రెయినుల మోతాదులలో నుపయోగించిన యెడల, మనస్సునకు జురుకుదనమును బుట్టించి, నిద్రరాకుండ జేసి, మెదడునకును జురుకుదనమును గలిగించుచు దానియొక్క కార్యకారిమములను బలపరచును; మోతాదును మరల మరల నిచ్చినయెడల నేత్రములు మిరుమిట్లు గొంది, చెవుల యందు ధ్వనులు పుట్టి మూత్రవిసర్జనావసర మధికమయి, శరీర వేడిమియును హెచ్చును; మోతాదుల నింకను హెచ్చించిన యెడల మూర్ఛలు పుట్టి సంధిగుణము కూడ జనించును.

కొద్ది మోతాదులలో నాడియొక్క నడక తీవ్రతను వహించి, రక్తప్రచార మధికమగును. ఈ ఔషధము గుండెయొక్క స్నాయువులపై బనిచేయుటచే గుండె దెబ్బను బలపరచి చురుకుగ నడచునట్లు చేయును; గుండె అదివరకు గ్రమము దప్పి నడచుచుండిన యెడల అట్టి లోపమును సరిచేయును; పెద్ద మోతాదుల నిచ్చినయెడల

నదివరకు గ్రిమముగ బనిచేయుచున్న గుండెయొక్క— క్రిమమును దప్పించును. గుండె నంజు విషయములో డిజిటాలిస్ పనిచేయని స్థితియందు దీనిని పెద్ద మోతాదులలో నిచ్చినయెడల తఱుచుగ బహు శీఘ్రిముగ బనిచేయును. గుండె వ్యాధియందు యిది డిజిటాలిస్‌వలె నంత ఉపయోగకారి కాదుగాని డిజిటాలిస్‌తో దీనినిగూడ యిచ్చిన యెడల నెక్కువ ఉపయోగముగ నుండగలదు.

మూత్రి గ్రింథులయొక్క— క్షీణదశ స్థితియందు దీనిని నుపయుగించినయెడల మూత్రిముగుండ పెడలెడి శ్వేతధాతువును తగ్గించి మూత్రిమును పరిశోపింప జేసినట్లు తెలియుచున్నది.

మోతాదు—1 గ్రి॥ మొ॥ 5 గ్రి॥

కెఫీన్ సిట్రిస్—Caffeine Citras.

పొడిగా నుండును; దీనికిని కెఫీన్‌యొక్క ఉపయోగములే కలవు; పార్శ్వపు సంబంధమగు తలనొప్పికి 4 గ్రి॥ కెఫీన్ సిట్రిసును 5 గ్రి॥ ఫెనాసిటిన్ (Phenacetin) తో గలిపి యిచ్చినయెడల నయము కాగలదు.

మోతాదు—2 గ్రి॥ మొ॥ 10 గ్రి॥

కెఫీన్ వెలిరియానస్—Caffeine Valerianas.

పలుకులుగానిగాని పొడిగానిగాని ఉండును; హిస్టీరియా వ్యాధియందు వాంతిని గట్టించును.

మోతాదు—½ గ్రి॥ మొ॥ 3 గ్రి॥

క్యాజిపట్ ఆయిల్ — Cajuput Oil.

దీనికి తెలుగులో యాలకు అరఖు అంచుము; ఇది బలమైన వాసనతో గూడి యుండును; చురుకుదనమును బుట్టించునగిగను, శరీరమునందలి గూడ్పును బోగొట్టు నదిగను, బనిచేయును; తలనొప్పియందు మైన రాయుటకును నుపయోగించును.

మోతాదు—½ మి॥ మొ॥ 3 మి॥

స్పిరిట్స్ క్యాజిపట్—Spirits Cajuput.

1 ఔన్సు ఆయిల్‌లో 9 ఔన్సుల ఆల్కహాల్‌ను గలిపినయెడల స్పిరిట్స్ క్యాజిపట్ అగుచున్నది.

మోతాదు—5 మి॥ మొ॥ 20 మి॥

కాల్సియం — Calcium.

సున్నముతో సంబంధించినట్టి "కాల్సియం" నాబడు పదార్థము కలసియుండెడి ఔషధములను కొద్ది మోతాదులలో నిచ్చుటవలన శరీరమునందలి ఆల్లికలయందుగనుగొనబడు యొకవిధమగు వస్తువును రక్తమునందుజేర్చి బలమును కలుగజేయును; విశేషమగు మోతాదులలో నిచ్చుటవలన రక్తముయొక్కయు ఆల్లికలయొక్కయు అంతర్భాగములను నశింపుజేయును.

కాల్సియం క్లోరైడ్—Calcium Chloride.

క్షయవ్యాధియందును, గ్రంథులు వాపుదల నందిన స్థితియందును, బాగుగ బనిచేయును.

ఋతుస్రావకాలమునకు ముందుగా నొకవారము దినముల కాలము దినమునకు 10 గ్రా॥ మొ॥ 15 గ్రా॥ వరకు నిచ్చినయెడల విశేషించియగు స్రావము నిలుపుదల యగునట్లు తెలియుచున్నది; మూత్రగ్రంథి సంబంధమగు వ్యాధి ఉండిన యెడల యీ ఔషధమును వాడరాదు.

మోతాదు 5 గ్రా॥ మొ॥ 15 గ్రా॥

కాల్సియై ఫాస్ఫస్—Calcii Phosphas.

ఎముగుచుండెడి యెముకలకు వలయు సున్నపు పదార్థము జేర్చుటయందును, సాధారణముగా శరీరమునకు బలము నిచ్చుటయందును, యిది పనిచేయును; ఇదే ఉపయోగమునకు గర్భిణీస్త్రీలకు నియ్యబడును; బలవర్ధకౌషధము.

మోతాదు— 5 గ్రా॥ మొ॥ 15 గ్రా॥

కాల్సియై హైపోఫాస్ఫిస్ — Calcii Hypophosphis.

ఇదియు బలవర్ధకౌషధముగ నుపయోగించును.

మోతాదు—3 గ్రా॥ మొ॥ 10 గ్రా॥

కలంబా — Calumba.

ఇది యొకచెట్టుయొక్క వేళ్లతో సంబంధించినది; మిగుల వాడుకయం దుండునట్టి, చేదురుచిగల బలవర్ధకౌషధము; దీనిని లోహపుజాతి ఔషధములతో గలిపి యియ్యవచ్చును. నేలవేము (Chirata) ను యిదియు జీర్ణాశయమునై నొకవిధముగ

బనిచేయును; నాలుకయొక్క—యు నోటియొక్క—యు, నరములయొక్క— కొనలపై బనిచేయుటచే ఉమ్మిపిటిని యెక్కువగ స్రవింపజేయుచు, జీర్ణాశయమునందును యిదే విధముగ జాఠరరసము నధికముగ స్రవింపజేయుచు, జీర్ణశక్తిని బలపఱచి ఆకలిని బుట్టించును.

దీనిని అజీర్ణవ్యాధియందును, వ్యాధులయొక్క— స్వస్థావస్థయందును, జీర్ణమును క్రమపఱచి ఆకలిని బుట్టించును; జీర్ణాశయముయొక్కయు పేగులయొక్కయు వాపు దల నందియున్న స్థితియందు దీనిని ఉపయోగింపగూడదు.

ఇన్ ఫ్యూజన్ కలంబా — Infusion Calumba.

1 ఔన్సు కలంబావేళ్ళను ఒకపైంటు చన్నీళ్ళలో ఒకవారము దినములవరకు నానబెట్టి, మధ్యకాలమందు అప్పుడప్పుడు కలియబెట్టుచు, పిమ్మట వడపోయవలయును.

మోతాదు — $\frac{1}{2}$ ఔన్సు మొ॥ 1 ఔన్సు.

టింక్చర్ కలంబా — Tincture Calumba.

ఇదియుగూడ పైన చెప్పబడిన ఉపయోగములకే వాడబడును.

మోతాదు—$\frac{1}{2}$ దా॥ మొ॥ 1 దా॥

క్యాంఫర్ (హారతికర్పూరము) — **Camphor.**

హారతికర్పూరము విశేషముగా జపాను దేశమునందు తయారుచేయబడుచున్నది. ఇందులో మంచిరకము తెల్లగానుండి మెఱయుచుండును. సువాసనగలదిగను కారముగను నుండును. ఇది లోని కిచ్చినయెడల బాధను తగ్గించునదిగను, శరీరము నందుగలిగెడి యీడ్పును ఆణచివేయునదిగను, జీర్ణకారిగను, కఫమును పెలంవరచునదిగను, చెమటను బుట్టించునదిగను సంభోగశక్తిని నీరసపఱచు నట్టిదిగను, క్రుళ్ళికుండజేయునదిగను, పడిసెమును తగ్గించునదిగను, వెక్కిలిని బోగొట్టునదిగను, అతి విరేచనముల నాపుచేయునదిగను, బనిచయుచున్నది,

మోతాదు— 2 గ్రా॥ మొ॥ 5 గ్రా॥

ఆక్వా క్యాంఫర్ — Aqua Camphor.

12 గ్రా॥ హారతికర్పూరమును **40** మినిముల ఆల్కహాల్‌లో గలిపిన పిమ్మట **24** ఔన్సుల జలమును గలుపవలయును. ఇతర ఔషధముల నిచ్చుటయందు నీటికి బదులుగా దీనిని గలుపనగును.

లినిమెంట్ క్యాంఫర్ — Liniment Camphor.

1 ఔన్సు హారతికర్పూరమును 4 ఔన్సుల ఆలివ్ ఆయిల్‌లో గాని, కొబ్బరి నూనెలోగాని, నువ్వులనూనెలో గాని, కలిపి—కీళ్ల నొప్పులకును, నడుము నొప్పికిని, కీళ్ళయొక్క వాపుదలకును, గ్రంథులయొక్క వాపుదలకును, కంకుదెబ్బలకును, బెణుకులకును, పైన రాయుట మూలమున నుపయోగింపనగును.

టింక్చర్ క్యాంఫర్ కో — Tincture Camphor Co.

దీనియందు ఓపియం (నల్లమందు) బెంజాయిక్ ఆసిడ్ (సాంబ్రాణి సంబంధమైనది) హారతికర్పూరము— ఈమూడును గలిసి యుండును; దగ్గు విషయములందు కఫహరముగ బాగుగ పనిచేయును.

మోతాదు— ½ దా॥ మొ॥ 1 దా॥

న్యుమోనియా వ్యాధియందు యీక్రింది ఔషధ యోగము బాగుగ పనిచేయునట్లు చెప్పబడుచున్నది.

క్యాంఫర్ (Camphor)	15 గ్రా॥
టింక్చర్ సింకోనా (Tincture Cinchona)	1 దా॥
గ్లిసరీన్ (Glycerine)	1 దా॥
సిరప్ ఆఫ్ టోలు (Syrup of Tolu)	4 ఔన్సులు
సిరప్ ఆఫ్ ఆరంజ్ (Syrup of Orange)	1 ఔన్సు
జలము (Water)	5 ఔన్సులు

గంట కొక ఔన్సు చొప్పున నియ్య నగును.

కెనేబిస్ ఇండికా (గంజాయి)— **Cannabis Indica.**

గంజాయి చెట్లయందు పూచునట్టిగాని కాయలు కాచునట్టిగాని వాని యెండిన చిగుళ్లు—వాటియం దుండెడి జిగురుపదార్థము సయితము—ఔషధముగా నుపయోగింపబడు చున్నవి. వీటియొక్క గుణములు—నొప్పిని బోగొట్టుటయు, మత్తతను గలుగజేయుటయు—అయి యున్నవి.

ఊబ్బసమునందు బనిచేయును; సంభోగశక్తిని బలపఱచును; మోతాదు అధికమగుటచే తమాషాకలలు వచ్చుటయు, సంధిగుణము జనించుటయు, గలుగును. ఋతుస్రావమునందు నొప్పికలుగు విషయములో టింక్చర్ కెనేబిస్ ఇండికాను టింక్చర్

క్లెల్సీమియంతో గలిపి యియ్య నగును. విశేషముగ శ్వాసగుడువలన కలిగెడి సంధి గుణమునందును, శ్వయవ్యాధియొక్క- దగ్గునందును, కడుపునొప్పియొక్క- తెరలయం దును, టింక్చర్ కెనేబిస్ ఇండికాను టింక్చర్ నక్సువామికాతో గలిపి యియ్యనగును; కొద్ది మోతాదులలో దఱుచుగ నియ్య నగును.

ఎక్ట్రాక్టం కెనేబిస్ ఇండికా—Extractum Cannabis Indica

నల్లమందువలెనే నొప్పిని పోగొట్టి మత్తును గలుగజేయునది; జిగురుగ నుండును.

మోతాదు— $\frac{1}{4}$ గ్రా॥ మొ॥ 1 గ్రా॥

టింక్చర్ కెనేబిస్ ఇండికా — Tincture Cannabis Indica

బాగుగా ఆకుపచ్చవర్ణము కలిగిన ద్రవపదార్థము. మోతాదు— 5 మి॥ మొ॥ 15 మి॥; వైన్‌లో గలిపి యియ్యవచ్చును.

కెంతారిడీస్—Cantharidis.

దీనియందు పొక్కు-గుణము కలదు; దీనిని లోనికి యిచ్చుటయందు వాడుక తగ్గిపోయినది; దీనితో జేయబడినట్టి లైకర్ యెపిస్‌పాస్టికస్ (Liquor Epispasticus) అనబడు ద్రవపదార్థము పొక్కు-ట కుపయోగింతురు. టింక్చర్ కెంతారిడీస్ (Tincture Cantharidis) తలనూనెలయందు వాడుదురు; తల వెండ్రుకలయొక్క- కుదుళ్లకు యెక్కువ పరిమితిగల రక్తప్రచారమును గలిగించును. వెండ్రుకలు ఊడి పోవు చున్నపుడు యీక్రింది ఔషధయోగము నుపయోగింప నగును.

ఆలివ్ ఆయిల్ (Olive Oil)	2 ఔన్సులు
పొటాష్ బైకార్బనేట్ (Potash Bicarbonate)	2 డ్రాములు
అమ్మోనియా సొల్యూషన్ (Ammonia solution)	2 డ్రాములు
టింక్చర్ కెంతారిడీస్ (Tincture Cantharidis)	2 డ్రాములు

వీటి నన్నిటిని బాగుగా గలిపి, చన్నీళ్ళతో గడిగిన పిమ్మట వెండ్రుకల యొక్క- కుదుళ్ళలో దీనిని బాగుగా రుద్దవలయును,

పై విధమునే యీక్రింది పరికరణమును గూడ నుపయోగింప నచ్చును.

యూడికొలోన్ (Eaudecologne) ... 2 ఔన్సులు

టింక్చర్ కెంతారిడీస్ (Tincture Cantharidis)	2 చా॥
రోజ్ మెరీనా ఆయిల్ (Rosmarina Oil)	10 మి॥
లవండర్ ఆయిల్ (Lavender Oil)	10 మి॥

కాప్సికం (మిరిచి) — Capsicum.

మిరిచిని నోటిలో వేసికొనినపుడు నోటియందలి గ్రంథు లెక్కువగ స్రవించును; జీర్ణాశయమునందు జేరినపుడు యిదేవిధముగ నందలి సాన్నివము నధికపఱచును; తరుచుగ నిచ్చుటచే సంభోగావయవములయొక్క చురుకుదనము నధికపఱచి, కొంచెముగ మత్తతగూడ గలుగజేయును; పెద్దమోతాదులలో నొకప్పుడు మూత్రప్రకోపకారిగ గూడ బనిచేయును. అజీర్ణమునందు ఉపయోగముగ నుండును. త్రాగుడు అలవాటు అయినవారలకు దీనిని నిలిపివేయుటకు — అనగా తాత్కాలికముగ యిచ్చుకలిగినపుడెల్లను—ఈక్రింది ఔషధయోగము నుపయోగింపనగును.

టింక్చర్ కాప్సికం (Tincture Capsicum)	2½ ద్రాములు
స్పిరిట్స్ అమ్మోనియా అరోమేటిక్ (Spirits Ammonia Aromatic)	1 ఔన్సు
టింక్చర్ సింకోనా (Tincture Cinchona)	½ ఔన్సు
టింక్చర్ కార్డమం కో (Tincture Cardamom Co.)	5½ ద్రాములు
జలము	7½ ఔన్సులు

వీటిని బాగుగా గలిపి పన్నెండుగంటలకు ఒక అరఔన్సును యింకొక అర ఔన్సు జలములో గలిపి యియ్యవలయును; లేదా, తాత్కాలికముగ యిచ్చు గలిగినపుడెల్ల నిచ్చినను నియ్యవచ్చును;

టింక్చర్ కాప్సికం—Tincture Capsicum.

మోతాదు — 5 మి॥ మొ॥ 15 మి॥

కార్డమం (ఏలకులు) — Cardamom.

ఏలకులచెట్టు దక్షిణ యిండియా యందును సింహళమునందును బెంపొందుచున్నది; అల్లమువలెనే నిదియు జీర్ణాశయమునందు జీర్ణమునకు సహాయ మొనర్చును.

జాఠరరసమును (Gastric Juice) స్రవింపజేయును. ఆకలిని బుట్టించును; విరేచన కారులతో దీని నిచ్చినయెడల జీర్ణకోశముయొక్క కార్యక్రమమును సరిచేయును; రేగుదలనందిన జీర్ణాశయమునందు యిది ఔషధము నిమిడింపజేయును; దీనితో లోహ (Iron) సంబంధమగు నౌషధముల జేర్చరాదు.

టింక్చర్ కార్డమం కో—Tincture Cardamom Co.

ఏలకులతో జేయబడిన ముఖ్యౌషధ మిదియై యున్నది. పైన చెప్పబడిన గుణముల కుపయోగించును.

మోతాదు — ½ దా॥ మొ॥ 1 దా॥

కాస్కారా సాగ్రిడా — Cascara Sagrada.

ఒకవిధమగు చెట్టుయొక్క బెరడునుండి చేయబడుచున్నది; పెద్ద మోతాదులుగ నిచ్చిన యెడల జీర్ణాశయమునుండి పేగుల చివరవరకును రేగుదలను బుట్టించును; సామాన్యమోతాదులలో, అనగా ½ డ్రాము లిక్విడ్ యక్ట్రాక్టును యిచ్చిన యెడల, జీర్ణకోశమునందలి గ్రంథుల కన్నిటికిని జురుకుదనమును బుట్టించి, స్రావమును గొంచెముగ వృద్ధిపఱచుచు, పేగులనుండి మలము వెలువడుటయందు ఆరోగ్యహేతువై నట్టియు పూర్ణమైనట్టియు విరేచన మగునట్లుచేయును. దీర్ఘవ్యాపితమగు మలబద్ధవ్యాధి సంవత్సరములనుంచి యుండియున్నను, దీనియొక్క క్రమయిన మోతాదువలన స్వాభావికమైన విరేచన మగునట్లు చేయుటకు యింతకంటె మంచిమందు యిప్పటివరకు గనుగొనబడి యుండలేదు. ఈ మందువలని మంచిగుణములు నిలచియుండగనే మోతాదును క్రమముగ తగ్గింపవచ్చును. ఈఔషధమును వాడుటయందు రోగియొక్క స్వానుభవమువలననే మోతాదు నిశ్చయపఱచుట ముఖ్యమైయున్నది. అనగా నెంత మోతాదు నుపయోగించినయెడల రోగికి సాఫయిన విరేచన మగుచున్నదో దానిని గమనించి మోతాదును నిశ్చయింపనగును; ఇట్లు చేయుటవలన మలబద్ధవ్యాధిని నిస్సంశయముగ బారదోలవచ్చును. ఈ ఔషధమును అధమపక్షము రెండుమాసములైనను సేవింపవలసియుండును. కొంతకాలమైన పిమ్మట యీమందును బూర్తిగా మానివేయవచ్చును,

యక్ట్రాక్టం కాస్కారా సాగ్రిడా (సాలిడ్)—

Extractum Cascara Sagrada Solid.

ఇది పొడిగా నుండెడిది; దీనిని మాత్రలుగా జేసి యియ్యనగును.

మోతాదు— 2 గ్రా॥ మొ॥ 8 గ్రా॥

యక్ట్రాక్టిక్టం కాస్కారా సాగ్రిడా (లిక్విడ్)—Extractum Cascara Sagrada Liquid.

మోతాదు—½ దా॥ మొ॥ 1 దా॥

కాచు (కవిరి) — Catechu.

ఇది సామాన్యముగా బజారులలో దొరకునట్టిదై యున్నది. జ్వరముతో గూడి యుండునట్టి అతివిరేచనములలో 10 లేక 15 గ్రెయినుల కాచుపొడిని సమానమైన పరిమితిగల దాల్చినచెక్క పొడితో జేర్చి తేనెలో గలిపి దినమునకు మూడు లేక నాలుగు పర్యాయము లిచ్చినయెడల నుపయోగముగ నుండగలదు. రససంబంధమగు ఊమ్మి ఊరుటయందును, పంటిచిగుళ్లు వాపుదలనందుటయందుగాని జిగురుగనుండుటయందుగాని, కొంచెము కాచుముక్కను నోటిలో చప్పరించుటవలన గుణము కనుపడగలదు. పంటినొప్పియందు నొప్పిగల పంటియొక్క లోభాగమునందు చిన్న ముక్కను ఉంచి అది హరించువరకు నుంచినయెడల నొకప్పుడు మంచి గుణము కనుపడవచ్చును.

టింక్చర్ కాచు—Tincture Catechu.

ద్రవపదార్థము; కాఫీవర్ణము కలిగియుండును; అతివిరేచనములయం దుపయోగింపనగును.

మోతాదు — ½ దా॥ మొ॥ 1 దా॥

సిరియై ఆక్సాలస్ — Cerii Oxalas.

తెల్లనిపొడి; నీటిలో గలియదు; బిస్మత్‌వలెనే నిదియు వాంతి గలుగకుండ జేయును; గర్భవత్సంబంధమగు వాంతుల కుపయోగింపబడుచున్నది.

మోతాదు—2 గ్రె॥ మొ॥ 10 గ్రె॥

చైరేటా (నేలవేము) — Chirata.

నేలవేము చెట్టుయొక్క పత్రిభాగమును చేదుగానుండును, ఇది బలవర్ధకౌషధముగ నుపయోగింపబడును; నలుగగొట్టబడిన నేలవేము 1 కొన్నను దీనిలోని

1 పైంటు వేడినీళ్ళలో వేసి ఆరుగంటల కాలము నిలువయుంచి, పిమ్మట వడపోయ వలయును. దీనిని దినమునకు మూడుసారులు రెండు ఔన్సులు మొదలు మూడు ఔన్సులవఱకు నియ్యవచ్చును; దీనితో లవంగములనుగాని, దాల్చిన చెక్కనుగాని, ఏలక గింజలనుగాని, నలుగగొట్టి, యీ పొడినిగూడ జేర్చినయెడల—దీనియొక్క ఉపయోగ మధికమగును. జ్వరముల పిమ్మట నుండెడి నీరసస్థితి యంతను, అజీర్ణము నంతను, ఆకలి లేనట్టి స్థితియంతను, యిది గుణమును గలుగజేయును.

ఇంకొక ప్రకారణము—నలుగగొట్టబడిన వేలవేము కొమ్మలు రెండు ఔన్సులను ఒక బుడ్డి షెరీవైనులో గలిపి దానిని వారము దినములు నిలువయుంచిన పిమ్మట, అది రియంతను ఆకలి నశించినస్థితియంతను దినమున కొకసారిగాని రెండుసారులుగాని భోజనపూర్వ మొకగంటకు ముంచుగా దీసికొనినయెడల గుణము నిచ్చును.

వాంతి గుణమున్నయెడల దీనిని బిస్మత్ సబ్ నైట్రస్‌తో గూడ జేర్చి యియ్యనగును.

టింక్చర్ చైరేటా—Tincture Chirata.

తేయాకు నిళ్లయొక్క రంగుగ నుండును; పై ఉపయోగములే దీనికిని గలవు.

మోతాదు—½ దా॥ మొ॥ 1 దా॥

క్లోరల్ హైడ్రస్ — Chloral Hydras.

నిర్వర్ణమైన స్ఫటికములుగ నుండును; స్వాభావికముగ వచ్చునట్టి నిద్రవలెనె (కలలు లేకుండగ) 5 గంటలు మొదలు 8 గంటలవఱకు నిద్రను పుట్టించును; ఓపియం (నల్లమందు) నందు వలె దీనిని బుచ్చుకొనుటవలన బాధ నివారణ నంద జాలదు; దీనిని పెద్దమోతాదులలో బుచ్చుకొనిన యెడల బాధను నివారింప వచ్చును కాని యిట్లు చేయుటవలన హృదయము యొక్కయు శ్వాసకోశముల యొక్కయు కార్యశక్తిమునకు భంగము కలుగును, చివరకు మరణమే సంభవింప వచ్చును; శరీరపు వేడి మియు చాలవరకు తగ్గిపోవును.

ఎక్కువగా బని చేసియుండుట వల్లగాని, మనసునను వ్యాకులత గలిగి యుండుటవలన గాని, నిద్ర పట్టనపుడు దీని నుపయోగింతురు; ఇదిగాక విశేషమగు తాగుడువలన గలిగెడి సంధిగుణమునకు 20 గ్రా॥ మొ॥ 30 గ్రా॥ వఱకు నిచ్చుటవలన మంచి ఫలితము గనిపించినట్లు తెలియుచున్నది.

చంటిబిడ్డలకు వచ్చు మూర్ఛలయందును, ప్రసవసంబంధ మగు మూర్ఛలయందును, ఊబ్బసమునందును, పిచ్చిగుణముయొక్క తీవ్రస్థితి యందును, యిది ఉపయోగించును; కోరింతదగ్గునందు మూడుగంటల కొక పర్యాయము 2 సంవత్సరముల వయసుగల బిడ్డకు 1 గ్రె॥ మొదలు 2 గ్రె॥ వఱకు నిచ్చిన యెడల మంచిగుణము కనుపడినట్లు తెలియు చున్నది.

గుండెయందు కొవ్వు వహించియున్న స్థితియందు దీని నుపయోగింపరాదు. నిద్రను బెప్పించెడి దీనియొక్క గుణము మందు నుపయోగించిన యొక అరగంట లోపుగనే గనబడును; కాబట్టి యీ మందును బుచ్చుకొనుటకు ముందుగనే పరుండి నిద్రపోవుటకును సిద్ధముగ నుండవలయును.

క్షయవ్యాధి యందు గలిగెడి రాత్రిచెమటలను ఆణచివేయుటకు, రెండు డ్రాముల క్లోరల్ హైడ్రేట్‌ను రెండు ఔన్సుల బార్లిందిలోనును 6 ఔన్సుల జలము లోనును మిశ్రితము జేసి యొడలంతకు బైన రాయవలయును.

ఒక ఔన్సు జలమునందు 5 గ్రె॥ క్లోరల్ హైడ్రేట్‌ను గలిపి తలలోని చుండునకును రెండుకీలు ఊడిపోవుటకు నుపయోగింపనగును.

మోతాదు — 5 గ్రె॥ మొ॥ 20 గ్రె॥

క్లోరోఫారం — Chloroform.

స్వచ్ఛమైనట్టియు నిర్వర్ణమైనట్టియు ద్రవపదార్థము; శస్త్రము చేయునపుడు నొప్పిని బొందకుండుటకుగాను దీనిని రోగికి వాసనజూపుట నుపయోగింతురు; దీనిని వాసన జూచుటవలన స్మారకము తప్పిపోవును, దీనిని వాసనజూచుట యందు ప్రథమమున దగ్గుగాని, ఊపిరిని బీల్చుటయం దొకవిధమగు ఆయాసముగాని, పుట్టును; క్రమముగా నిది మతుసిత్రిలోనికి దిగును, తఱుచుగా నీ స్థితినుండి మారి, ముఖము నల్ల బారి, నరములయొక్క నొప్పిని బొందెడి గుణము బండబారి, కనుపాపలు విస్తరింపు నంది, యీస్థితినుండి వృద్ధిబొందుచు, పూర్ణమైన మగతగలిగి, మెదడునందలి చురుకు దనము బొత్తుగా క్షీణతనంది, అవయవములయందు పక్షవాతస్థితి ప్రవేశించి, నాడి యొక్క బలమును చురుకుదనమును దగ్గిపోయి, కనుపాపలు ముడుచుకొనిపోవును.

ఈచివరస్థితి యందు వాసనజూపుట నింకను నడపినయెడల మరణము సంభవింప వచ్చును; మరణము సంభవించుట (1) శ్వాససంబంధ మగు నాటంకము కలుగుట

లనగాని (2) గుండెసంబంధమగు దుర్బలత కలుగుటవలన గాని (3) శ్వాసయు గుండెయు నొక్కసారిగనే నిలచిపోవుటవలన గాని — కలుగుచున్నది.

శ్వాససంబంధ మగు కష్టమత తప్పుట గలిగినప్పుడు క్లోరోఫారం యొక్క వాసన జూపుటను పెంటనే నిలుపు చేయవలయును. ఈసితియంచు, గడ్డము ఉదరము పైపులనుండి బలవంతముగ రోగిని పెనుకకు లేవనెత్తి, నాలుకను పెలుపటికి లాగవలయును; కల్పితమైన శ్వాసకృత్యమును ప్రారంభింపవలయును.

గుండెయొక్క నిలచిపోవుట తటస్థించినయెడల రోగియొక్క తలను శరీరము కంటె తక్కువ యెత్తున నుంచవలయును. ఈసిత్థియంచును కల్పితమైన శ్వాసకృత్యమును ప్రారంభింపవలయును.

కల్పితశ్వాసకృత్యము — (Artificial Respiration.)

[కల్పితమైన శ్వాసకృత్యమునందు, యీ క్రిందియంశములను గమనింపవలయును. రోగియొక్క శిరమును భుజములను దిండుపై అనించి పరుండబెట్టి, మొదటగా చేతులను పైకెత్తి నిశ్చలముగాను మెల్లగాను రెండు సెకనుల కాలములో చేతులను పెనుకపైపులకు జాచవలయును; ఇందుమూలమున శ్వాసకోశములోనికి పరిశుద్ధమగు గాలి ప్రవేశించును. పిమ్మట, రోగియొక్క చేతులను ముందుకు ద్రిప్పి, మడచి, మెల్లగా రెండుసెకనుల కాలమువఱకు ఎదురురొమ్ముపై అనించి ఉంచవలయును. ఇందుమూలమున శ్వాసకోశములయందలి దుర్వాయువు బయటికి దోలివేయబడును. ఈ రెండు విధములగు పనులను మినిటునకు పదునైదు పర్యాయముల చొప్పున ఊచ్ఛ్వాసనిశ్వాసములు వాటంతట నవి కలుగువరకును జేయవలయును.

ఈ పైపనులను జేయుచున్నపుడు స్మెలింగ్ సాల్టును వాసనజూపుట వలనను గొంతునందు యీకతో గిలిగింతపెట్టుట వలనను, ముఖమును ఎదురురొమ్మును తోముటవలనను, వాటిపై చన్నీళ్లను వేడినీళ్లను ఒకటి తరువాత నొకటి కొట్టుట వలనను, పొడిగుడ్డలతో ఒడలంతను రుద్దుట వలనను, ఎలెక్ట్రిక్ బ్యాటరీ అందుబాటునం దుండినయెడల దానిని గుండెపైనయును మెడపైనయును ప్రయోగించుటవలనను, ఉపయోగ ముండగలదు. ఈపరికారము ఒకగంటకాలము చేసినపిమ్మట, ఉపయోగము లేకపోయిన యెడల, మరణము కలిగియున్నదని నిశ్చయింపవచ్చును.]

క్లోరోఫారంను లోని కిచ్చుటవలన జీర్ణాశయమునందు జాఠరరసమును పరిశోపింప జేయును; మగతగూడ గలుగ జేయును; ఒక మినిము మోతాదును రెండు

ఔన్సుల నీటిలో గలిపి యిచ్చినయెడల, కడుపునొప్పిని, వాంతులను, పార్శ్వపు తల నొప్పిని—నయముచేయును; 10 మి॥ మొ॥ 20 మి॥ వఱకు నుండెడి మోతాదును యిచ్చినయెడల, వాసన జూపుటవలన గలిగెడి గుణములే కలుగును. టేపు వర్మ్ (Tape Worm) పేగులలో నుండి యున్న స్థితియందు పెద్ద మోతాదులలో దీనిని లోని కిచ్చినయెడల నశించిపోవును.

[వాసనను జూపించుటయందు $\frac{1}{4}$ గ్రె॥ మార్ఫీన్ (Morphine) ను ముందుగా లోనకు యింజక్టు (సూదితో రక్తమునందు జేర్చుట) చేయుటవలన దీనివలన గలిగెడి అపాయము తగ్గిపోవును.]

ఆక్వా క్లోరోఫారం—Aqua Chloroform

ఇతర ఔషధముల లోన కిచ్చుటయందు సహకారిగ నుపయోగించును; 30 మినిముల క్లోరోఫారమును 25 ఔన్సులు జలముతో జేర్చిన నిది యేర్పడును.

మోతాదు — $\frac{1}{2}$ ఔన్సు మొ॥ 2 ఔన్సులు.

స్పిరిట్స్ క్లోరోఫారం — Spirits Chloroform.

ఔషధములను లోనికి బుచ్చుకొనుటయందు హితవుగ నుండుటకుగాను దీనిని గలుపుదురు.

మోతాదు— మరల మరల నిచ్చుటకు 5 మి॥ మొ॥ 20 మి॥ ఒకేసారిగ నిచ్చుటకు 30 మి॥ మొ॥ 40 మి॥ జలములో గలిపి యియ్యనగును.

క్రైసారోబైన్— Chrysarobin.

కొంచెము పసుపువర్ణము కలిగి ముముగయిన పొడిగానుండును; ఇది కెలుతురు నకు నిలువ యుంచబడినపుడు నలుపురంగు తేలును. ఇది చర్మవ్యాధులయం దుపయోగింపబడును; దీనిని తామరకును సోరియెసిస్ (Psoriasis) నాబడు చర్మవ్యాధికిని నుపయోగింపనగును. ఇది రాయబడిన స్థలమందు దఱుచుగా నెర్రినగునట్లు చేయును; దీనిని పైన రాయుటచే లోనికిగూడ దీనియొక్క స్పర్శ తగులును; దీనిని యొకభాగమందు రాయుటవలన రక్తముగుండా లోనికి బీల్వబడుటచే మరియొక స్థలమందలి వ్యాధి కూడా మాన్పునందును; దీనిని యెక్కువదినములు రాయుటచే పుండుపడునుగాన జాగ్రత్తలో నుపయోగింపనగును; ఇది నేత్రములకు తగులరాదు.

20 గ్రా॥ మొ॥ 60 గ్రా॥ వఱకు ఒక ఔన్సు వాసలీన్‌లో గలిపి దీనిని రాయ నగును.

సింకోనా — Cinchona.

సింకోనావృక్షము నుండియే "క్వినిన్" అనబడెడి ఔషధము చేయబడు చున్నది; ఈవృక్షము ఇండియా దేశమునందు దక్షిణమున నీలగిరి పర్వతములయందు ను, ఉత్తరమున డార్జిలింగ్ పట్టణ పార్శ్వంతములందును. సింహళము. జావా, జమేకా యీ ద్వీపముల యందును, పెంపు చేయబడుచున్నది.

సింకోనా సంబంధమైన "క్వినిన్ సల్ఫేట్" (Quinine Sulphate) అనబ డెడి తెల్లనిపొడి విశేషముగ వాడబడుచున్నది. ఒకే మోతాదుగ విశేషముగానీ, సామాన్య మోతాదులు - అనగా 2 గ్రా॥ మొదలు 5 గ్రా॥ వరకు - తరచుగానీ, యిచ్చుటచే శరీరమునందు చెడుగుణములు కలుగును; ఈ చెడుగుణములు కలిగిన స్థితికి "సింకోనిజం" (Cinchonism) అందురు. ఈస్థితి యందు యీ దుర్గుణములు పుట్టును:—చెవులలో ధ్వనులు, కొంచెముగానీ విశేషముగ గాని చెవుడు, కొంత వరకు దృష్టి నశించిపోవుట, తలనొప్పి, సంధిగుణము. వాంతి వచ్చునట్లుండుట, నిద్రారామి.

పెద్ద మోతాదులను దరచుగ నిచ్చినయెడల పై చెడుగుణములు వృద్ధినందు టకు దోడుగ యీక్రింది లక్షణములు గూడ గనబడును:—తల తిరుగుట, కను పాపలు విస్తరింపు నందుట, శ్వాసయందు ఆయాసము యేర్పడుట, మూర్ఛలు, పక్ష వాతము, మత్తు— తుదకు మరణము.

జ్వరములయందు పెద్దమోతాదుల నిచ్చుటవలన దుర్గుణములు కనుపడిజాలవు. జ్వరములందు ఒకే మోతాదుగ సామాన్యముగ 10 గ్రా॥ మొ॥ 20 గ్రా॥ క్వినిన్ సల్ఫేట్ (Quinine Sulphate)ను యియ్యవచ్చును; కాని, కొన్ని విషయములందు 40 గ్రా॥ నున్నూ 1 ఔన్సు నున్నూ యిచ్చినట్లును, జయ పరిదమను చికిత్స నంది నట్లును, డాక్టరు విట్లాగారు చెప్పుచున్నారు; ఎటులయినను నింత పెద్దమోతాదులుగ వాడుట మంచిదికాదు.

కొద్దిమోతాదులలో (2 గ్రా॥) క్వినిన్ బలవర్ధకౌషధముగ నుపయోగింప బడును; జీర్ణాశయమునందు ఆరంభములో పార్శ్వముల నధికపరచును; విశేషకాల

ముపయోగించిన యెడల గాని, మోతాదును వృద్ధిపరచిన గాని, జీర్ణశ క్తి తగ్గిపోయి ఆకలి మందగించి, జీర్ణాశయమునందలి పొరలు రేగుదలస్థితి నందును.

కొద్ది మోతాదులు నాడిపైన నేవిధమైన మార్పును గలుగజేయవు. సామాన్యముగ పెద్దమోతాదు అనగా 10 గ్రే॥ మొ॥ 20 గ్రే॥ వరకు నిచ్చినయెడల నాడి యొక్క సంఖ్య అధికమయి, నాడియొక్క బలమునందు మాత్రము క్షీణత గన బడును.

ఆరోగ్య స్థితియందు క్వినిన్ శరీరవేడిమిపైన నేవిధమైన మార్పును గలుగజే యనట్లు కనబడుచున్నది, కాని, వ్యాధిస్థితియందు దీనియొక్క పూర్ణమైన మోతా దును యిచ్చినయెడల, శరీరవేడిమి సామాన్యగతికి నెక్కువగ మించి యున్నపుడు క్రమముగ తగ్గుదల నందును.

చలిజ్వరములయందు జ్వరగతికలుగుటకు మూడుగంటలకు ముందుగా 15 గ్రే॥ మొ॥ 20 గ్రే॥ వరకు క్వినిన్ సల్ఫేట్‌ను ఒకే మోతాదుగా నిచ్చిన యెడల మరల నింకొకసారి జ్వరము రాకుండ నాగిపోవచ్చును; పిమ్మట గూడ 3 గ్రే॥ మోతాదుల చొప్పున దినమునకు మూడుసారులుగా కొన్ని (నాలుగు) దినము లియ్యవలయును; ఇట్టి చికిత్సకు యే జ్వరమును లొంగకపోదు, దీర్ఘకాలము వ్యాపించియున్న జ్వర మైయుండిన యెడల యీక్రింది పద్ధతి నవలంబింప వలయునని డాక్టర్ లావిరాన్ గారు చెప్పుచున్నారు.—

దినమునకు 15 గ్రే॥ మోతాదు చొ॥ మూడుదినములు వరుసగా నియ్య వల యును; పిమ్మట నాలుగుదినముల వరకు నేమియు నియ్యనక్కరలేదు; తరువాత నింకను తగ్గిన మోతాదులలో ననగా దినమునకు 10 గ్రే॥ చొప్పున మూడుదినము లియ్యవలయును. అనంతరము నాలుగు దినముల వరకు మరల నేమియు నియ్యరాదు; అటు తరువాత నింకను తగ్గిన మోతాదులల మూడుదినము లియ్యవలయును: అటుపిమ్మట నీమందును పూర్ణముగా నిలుపు చుచు వచ్చును.

ఉచ్ఛ్రితమగు తలనొప్పి బాధవలనను, పాండువ్యాధివలనను, దీర్ఘమైన మనో వ్యాకులతవలనను, మెదడు సంబంధమగు విశేషమైన పనివలనను, బాధనందెడివారు పరుండబోవు ముందు 5 గ్రే॥ మొ॥ 10 గ్రే॥ వరకు గల మోతాదును ఓపియం యొక్క బలమగు మోతాదు సహితముగా బుచ్చుకొనిన యెడల నుపయోగముగ నుండగలదు.

వివిధవిషయముల యందును బైన మోతాదులుగ జెప్పబడినది 'క్వినిన్ సల్ఫేట్' అయియున్నది. కనుక దానియొక్క విషయముల సీక్రింద జెల్పడ మయినది.

క్వినిన్ సల్ఫేట్ — Sulphate of Quinine.

తేలికైనటియు, తెల్లనైనటియు, పొడి; మిగుల జేదుగనుండును. జలము నందును ఆల్కహాల్ యందును కొద్దిగా మిశ్రితమగును; నీటిలో గలియ వలెనన్న ఒక్కొక గ్రైయిను క్వినిన్ సల్ఫేటునకు ఒక్కొక మినిము డైలూట్ సల్ఫూరిక్ ఆసిడ్ ను గలుపవలయును.

టింక్చర్ సింకోనా — Tincture Cinchona.

మోతాదు — ½ డ్రా॥ మొ॥ 1 డ్రా॥

క్వినిన్ వెలిరియేనస్ — Quinine Valerianas.

తెల్లని పలుకుగానిగాని పొడిగానిగాని యుండును; నీటిలో కొద్దిగా గలియును; మాత్రగాచేసి యియ్యనగును; హిస్టీరియా వ్యాధియందును నరముల సంబంధమగు తల నొప్పియందును ఉపయోగించును.

మోతాదు — 1 గ్రె॥ మొ॥ 4 గ్రె॥

వార్బర్గ్స్ ఫీవర్ టింక్చర్ —Warburg's Fever Tincture.

ఈ టింక్చర్ నందు, క్వినిన్, మూసాంబరము, నల్లమందు, రేవల్చిన్ని, హారతి కర్పూరము, సువాసనగల వస్తువులు కొన్నియు, గలియును. దీనియొక్క మోతాదు ½ ఔన్సు అయియున్నది. ఈ ఔషధమును యిచ్చుటకు ముందుగా విరేచనకారి నిచ్చి జీర్ణకోశమును పరిశుభ్రి పరచవలయును. అంతట దీని నొక మోతాదు నిచ్చి మూడుగంటల కాలము పిమ్మట [illegible]

[illegible] యును. ఈ మధ్య [illegible] యునుగాని యేవ్యర్థపదార్థమును త్రాగుటకుగాని యియ్యరాదు. షధీ చలిజ్వరములందు బహు బాగుగ పనిచేయునట్టి యౌషధముగా చెప్పబడు చున్నది.

కోకా — Coca.

కోకా ఆకులను కొద్దిపరిమాణములో తీసినయెడల కెఫీన్ వలెనె నిదియు మెద డుయొక్క కార్యక్రమములకు వికాసమును గలిగించి, ఆయాసమును పోగొట్టి,

స్నాయువులకు బలమునిచ్చి, నాడికి చురుకుదనమును బుట్టించి, శరీరముయొక్క బేడిమిని వృద్ధిచేయును; పెద్ద మోతాదులలో బుచ్చుకొనిన యెడల సింకోనాయందు వలెనే దీనియందును దుర్గుణములు పుట్టును.

యక్ట్రాక్టం కోకా లిక్విడ్ — Extractum Coca Liquid.

బలవర్ధ కౌషధము, ఆయాసమును బోగొట్టును; మోతాదు — ½ డ్రా॥ మొ॥ 1 డ్రా॥

కొకేన్ — Cocaine

నిర్వర్ణమైన పలుకులుగ నుండును; నీటిలోగలియదు, ఆల్కహాల్‌లోను, ఈతర్‌లోను, గలియును. పైన రాయుటవలన నొప్పిని గలుగకుండ చేయును; శస్త్రము చేయుటయందు నొప్పి గలుగకుండు నటుల ఆయా స్థానములయం దిది రాయబడును.

కొడీనా — **Codeina.**

నల్లమందునుండి చేయబడి స్ఫటిక రూపమును వహించి యుండును; నిద్రవచ్చునట్లు చేయును; శ్వాసవ్యాధి యందలి దగ్గునందు ఉపశాంతిని గలుగజేయును; ఆంత్రమాతృ వ్యాధియందు మాత్రము నందలి చక్కిరను తగ్గించును; దీనిని ఉపయోగించుట వలన జీర్ణశక్తికి లోపము కలుగకయును, మలబద్ధ మేర్పడకుండగను, నుండును.

మోతాదు— ¼ గ్రా॥ మొ॥ 2 గ్రా॥

కొడీనా ఫాస్ఫస్ — Codeina Phosphas.

నిద్రను గలిగించును.

మోతాదు — ¼ గ్రా॥ మొ॥ 2 గ్రా॥

కాల్చికం — **Colchicum.**

దీనిని కొద్దిమోతాదులలో నిచ్చినయెడల, జీర్ణాశయము యొక్కయు, పేగుల యొక్కయు, కార్జము యొక్కయు, స్రావముల నధికపఱచును; పెద్దమోతాదులలో వాంతులు, విరేచనములు కలుగును; చివరకు మరణమును తటస్థించును.

మూత్రపిండోపకారిగ దీని యొక్క యుపయోగము మిగుల అనుమానింప దగినదై యున్నది; విరేచనకారిగ నిది మిగుల బలీయముగ బనిచయును.

గౌట్ వ్యాధియందు దీనిని దీసికొనినవెంటనే బాధ అణగిపోయి, వాపుదల తగ్గి, యొకటి రెండు మోతాదులయొక్క వాడుక పిమ్మటనే వ్యాధి అంతరించిపోవు నని కొందఱి యభిప్రాయమైయున్నది. మరికొందఱు, దీనివలన గుదురుబాటునంద దనియును, అప్పటి కప్పుడు నెమ్మదించినను మఱల నాబాధ వచ్చునప్పుడు అత్యధికముగా వచ్చుననియును, నభిప్రాయ పడుచున్నారు.

అయినప్పటికిని, గౌట్ వ్యాధియొక్క అన్నితరగతుల యందును, గౌట్ వ్యాధిగ్రస్తుల యందు గలిగెడి దాదాపు యేజబ్బునకైనను, యీమందు ఉపయోగముగ నుండునని యొక అభిప్రాయము వ్యాప్తియం దుండియున్నది. వ్యాధి తీవ్రస్థితి యం దుండినపుడు ప్రతి 4 లేక 6 గంటలకును 15 మినిముల కొల్చికం వైన్ ను యియ్యనగును.

ఎక్స్ట్రాక్ట్ ఆఫ్ కొల్చికం—Extract of Colchicum.

మోతాదు— $\frac{1}{4}$ గ్రా॥ మొ॥ 1 గ్రా॥—మాత్రగా జేసి యియ్యవలయును.

వైనం కొల్చికం (కొల్చికం వైన్)—Colchicum Wine.

మోతాదు— 10 మి॥ 30 మి॥

కలోడియం — Collodium.

నిర్వర్ణమైనట్టియు, షరబతువలెనుండు నట్టియు, ద్రవపదార్థము; దీనిని గాయములకు వైనరాయుటకు మాత్రమే యుపయోగింతురు; దీనిని పైన రాయగనే అందుండెడి ఈథర్ గాలికి ఆరిపోయి గాయములపైన నొకపొరమాదిరిగ నేర్పడి గాయములోనికి గాలి చొరకుండ జేయును, ఇందువలన ద్వరగ మానుదల నందుటకు వీలుగనుండును.

ఫ్లెక్సిబిల్ కలోడియం—Flexible Collodium.

12 ఔన్సుల కలోడియం కు $\frac{1}{2}$ ఔన్సు టర్పన్‌టీన్ (కర్పూరతైలము)ను $\frac{1}{4}$ ఔన్సు చిట్లాముదమును గలిపినయెడల ఫ్లెక్సిబిల్ కలోడియం యేర్పడును.

దీనికిని బైదానియుపయోగమేకాని, యెండినపిమ్మట నిది విడిపోవుటకు తక్కువ అస్పదమును గలిగినదై యుండును. ఎరిసిపిలాస్ వ్యాధి యందును, స్తన్యాగ్రములు బీటలు తీసిన స్థితియందును, దీనిని పైన రాయనగును; మశూచివ్యాధియందు ముఖముపైన గుంటలు పడకుండునట్లు చెయుటకు దీని నుపయోగింప నగును.

చెణుకునొప్పి యందు గాయముకూడ సంశ్లేషించి యుండినపుడును, కీళ్ల నొప్పులయందు బాధ కలిగియుండి నపుడును, దీని నుపయోగింప వచ్చును.

కాలొసింత్ — Colocynth.

ఇది మిగుల బలమైన విరేచనకారి; విశేషముగ పల్చని విరేచనము లగునట్లు చేయును; మిగుల నొప్పినిగూడ గలుగజేయును; పెద్ద మోతాదులలో నిచ్చినయెడల మిగుల అపాయకరము; సామాన్యముగ దీనిని విడిగా నియ్యరు; దీని నుపయోగించుట వలన పేగులకు గలిగెడి మెలివేయుటను ఆపివేయుటకుగాను, దీనిని యక్ట్రాక్టిక్టు అఫ్ హయొశామస్ (Extract of Hyoscyamus) తో గలిపి యియ్యనగును; ఎందులకైనను యీమందు నుపయోగించుట అంత మంచిదికాదు.

యక్ట్రాక్టిక్టం కాలొసింత్ కో—Extractum Colocynth Co.

నల్లని ముద్దగా నుండును, బలమైన విరేచనకారి.

మోతాదు— 2 గ్రా॥ మొ॥ 8 గ్రా।

పిల్యూలా కాలొసింత్ కో—Pilula Colocynth Co.

దీర్ఘకాలము నుంచి ఉండి యున్న మలబద్ధమున కిది యుపయోగించును గాని, దీనివలనను పేగుల యందు మెలివేయు గుణము కలదు.

మోతాదు—4 గ్రా॥ మొ॥ 8 గ్రా॥

పిల్యూలా కాలొసింత్ యెట్ హయొశామి-Pilula Colocynth et Hyoscyami.

ఒక ఔన్సు యక్ట్రాక్టు అఫ్ హయొశామస్ ను రెండు ఔన్సుల పిల్యూలా కాలొసింత్ కో తో కలిపిన యెడల నిది యేర్పడును.

ఇది పైదాని యంత నొప్పిని గలుగజేయదు.

మోతాదు—4 గ్రా॥ మొ॥ 8 గ్రా॥

కోనియం — Conium.

దీనికి హెమ్‌లాక్ (Hemlock) అనెడి పేరుకూడ కలదు; ఈచెట్టుయొక్క ఆకులును ఫలములును గూడ నియౌషధముకొరకు నుపయోగ మగుచున్నవి; విషసం బంధ మైనది.

ఈ సంబంధ మగు నౌషధములు. శ్వాసకోశసంబంధమగు ఆయాసము లందును ముఖ్యముగా కోరింతదగ్గు ఊబ్బసము లందును. మూర్ఛల యందును, తీవ్రస్థితీయం దుండెడి ఉన్మాదమునకు శాంతి కలిగించుటకును, — వాడబడుచున్నవి.

సక్కస్ కోనియం — Succus Conium.

కోనియం ఆకులయొక్కయు లేత కొమ్మలయొక్కయు రసమునకు అందులో మూడవభాగము ఆల్కహాల్‌ను గలుపవలయును; ఇది బూడిదవర్ణమును గలిగియుం డును.

మోతాదు—1 దాగి॥ మొ॥ 2 దాగి॥

కోనియం అయింట్‌మెంట్—Conium Ointment.

ఇది పసుపువర్ణముగా నుండును: దీనిని ఆసనముయొద్ద గలిగెడి నొప్పులకును, యితరబాధలకును, పైన రాయుటమూలమున నుపయోగింప నగును.

టింక్చర్ కోనియై — Tincture Conii.

దీనిలో 5 వ వంతు కోనియం ఫలములయొక్క రస ముండును.

మోతాదు—½ దాగి॥ మొ॥ 1 దాగి॥

కొపేబా — Copaiba.

కొపేబా జీర్ణాశయమునకు కొంచెముగ రేగుదలను గలుగజేయును; పెద్ద మోతాదులుగ నిచ్చినయెడల, విరేచనములను — గలుగజేయును; ఒకప్పుడు మూత్రమును బంధించుటనుగాని, రక్తవర్ణమైన మూత్రమును పోలువఱచుటనుగాని, కలుగజేయును. ఇది ముఖ్యముగా ఆమ సంబంధ మగు పొరలపై బనిచేయును; మూత్రమార్గముపైన నిది గలుగజేయు మార్పు లైయిది ముఖ్యముగ వాడుక చేయబడుచున్నది.

గనోరియా (సెగ) వ్యాధియందు యిది ముందుగ సాధ్యమును గాంచెముగ నధికపఱచి పిమ్మట నణచివేయును. ఈ వ్యాధియొక్క— ఆరంభదశయందుగాని తీవ్రస్థితియందుగాని దీని నుపయోగించరాదు. 30 మినిములకంటె పెద్ద మోతాదులలో నియ్యరాదు. ఈమోతాదే తఱుచుగ జీర్ణాశయము నస్వస్థత పఱచును. మూత్రము నందలి జలభాగమును యిది అధికపఱచును; పిత్తాశయసంబంధ మగు నంజువ్యాధి యందు మూత్రపిండికోపకారిగ నిది యొకప్పుడు ఉపయోగింపబడు చున్నది గాని, దీని యొక్క— ఉపయోగమువలన మూత్రాశయమునకు రేగుదల అధికమయి ధాతునష్టము కలుగవచ్చును.

దీర్ఘ వ్యాపిత మగు రొమ్ము పడిసెము (Bronchitis) నందు, కఫము విశేష ముగ నుండియున్న స్థితులలో, నిది తఱుచుగ బహుచక్కగ బని చేయునట్లు తెలియు చున్నది. లుకోరియా (కుసుమవ్యాధి) యందుగూడ నిది యుపయోగింపబడుచున్నది. ఇతరమందు లేమియు నుపయోగించనట్టి సోరియేసిస్ (Psoriasis) వ్యాధియం దిది జక్కపఱచినట్లు తెలియుచున్నది. దీనియొక్క— ఉపయోగమువలన నొకప్పుడు శరీరముపై పొంగునందువలె పొక్కులు కనుపడవచ్చును. దీనిని విడిగా నిచ్చినను నియవచ్చును; లేదా, నీటిలో గలిపి యిచ్చినను యియ్యవచ్చును. గనోరియా వ్యాధియందు యీక్రింది ఔషధయోగము మిగుల వాడుకయం దున్నది.

కోపేబా (Copaiba)		5½ ద్రా॥
లైకర్ పొటాస్ (Liquor Potass)		4 ద్రా॥
జిగురు (Gum)		1 ఔన్సు
స్పిరిట్ ఈతర్ నైట్రస్ (Spirit Aether Nitras)		2½ ద్రా॥
ఆక్వా సిన్నమన్ (Aqua Cinnamon)		7½ ఔన్సులు

దీనిని పరిశుభ్రపఱచిన బుడ్డియను బాగుగా గలిపి దినమునకు మూడుసారులు రెండు ద్రాక్షల చొప్పున నియ్యవలయును.

కోపేబాయొక్క మోతాదు — ½ ద్రా॥ మొ॥ 1 ద్రా॥

కొరియాండర్ (ధనియము) — Coriander.

ఇది జీర్ణకారిగ నుపయోగించును; టింక్చర్ రీయై కో, టింక్చర్ సెన్నా కో— ఈ యౌషధములలో గలియును. అనిసివలెనే యిదియు పనిచేయును.

కొరియాండర్ ఆయిల్ — Coriander Oil.

పసుపువర్ణము గల నూనె; ధనియపు గింజలనుండి చేయబడునది.

మోతాదు — ½ మి॥ మొ॥ 3 మి॥

క్రియసోట్ — Creosote.

నిర్వర్ణముగ గాని, కొంచెము పసుపు వర్ణమును గలిగిగాని, యుండి, యొక విధమైన వాసనను గలిగియుండును. క్రియసోట్ చాలవఱకు కార్బాలిక్ ఆసిడ్ గుణములనే కలిగియున్నది గాని, దానియంత విషకరమైనది కాదు. ఋయవ్యాధి యందిది సామాన్యముగ వాడుక చేయబడెడి ఔషధమై యున్నది. పైన రాచినయెడల పాక్కు గుణము కలది; దుర్వాసనను బోగొట్టునదియును, కుళ్ళికుండ జేయునదియును, గూడ నయి యున్నది. మూత్రమునందలియు, మలమునందలియు, కుళ్ళువాసనను బోగొట్టును; ఇంచులకు రెండు లేక మూడు మినిముల మోతాదులను యిచ్చిన జాలును. ఋయవ్యాధియందు కాడ్ లివర్ ఆయిల్‌తో దీనిని గలిపి యిచ్చిన యెడల నీవ్యాధియం దింత బాగుగ పని చేయునది మరి యొకటి లేదని చెప్పబడుచున్నది.

క్రియసోట్, అతిమూత్రమునందును కలరాయందును గూడ పనిచేయు నట్లు తెలియుచున్నది. దీనిని వాసన జూచుటనలన స్వరపేటిక యందును శ్వాసనాళము నందును రక్తము గూడుకొనుటను నాపివేయును.

పుపిపన్ను నొప్పిని గలుగజేసినప్పుడు అట్టిపన్ను యొక్క బెజ్జమునందు, పుల్లకు దూదిని చుట్టి క్రియసోట్‌లో ముంచి ప్రయోగించుటవలన, గుణముగ నుండగలదు.

మోతాదు — 1 మి॥ మొ॥ 5 మి॥

క్రియసోట్ ఆయింట్‌మెంట్ — Creosote Ointment.

1 ఔన్సు క్రియసోట్‌ను, 4 ఔన్సుల పారఫిన్ (మైనమువలె నుండును) 5 ఔన్సుల వాసలీన్‌ను గలిపి కరగబెట్టి, చల్లారువరకు కలియ బెట్టవలయును. దీనిని తామరకును, కురుపులకును, పాగలు తేలెడి చర్మవ్యాధులకును, నుపయోగింప నగును.

క్రేటా ప్రెపరేటా — Creta Preparata.

ఇది కాల్సియం (సున్నము) సంబంధమైన చై యున్నది; బిడ్డలకు అతివిరేచనము లగునపుడు యిది మిగుల ఉపయోగకారిగ నుండును; జీర్ణాశయమునందు ఆమ్ల గుణమును బోగొట్టునదిగను, స్నాయువులను ముడుచుకొనునట్లు చేయునదిగను, బని చేయును.

మోతాదు — 10 గ్రా॥ మొ॥ 60 గ్రా॥

పల్విస్ క్రేటా ఆరొమేటిక్—Pulvis Creta Aromatic.

దాల్చినచెక్క— 4 ఔన్సులు, జాజికాయ 3 ఔన్సులు, లవంగములు $1\frac{1}{2}$ ఔన్సులు, ఏలకులు 1 ఔన్సు, చక్కెర 25 ఔన్సులు—వీటి నన్నిటిని విడిగా పొడి కొట్టి సీమసున్నపు పొడి 11 ఔన్సులలో జేర్చిన యెడల—పల్విస్ క్రేటా ఆరొమేటిక్ అగుచున్నది; ఇది కొంచెముగా బూడిద వర్ణము కలిగిన పొడి.

బిడ్డలకు అతివిరేచనము లగుచున్నపుడు యీక్రింది ఔషధయోగము నుపయోగింప నగును.

పల్విస్ క్రేటా ఆరొమేటిక్ (Pulvis Creta Aromatic)		$1\frac{1}{2}$ దా॥
సిరఫ్ సింపిల్ (Syrup Simple)	...	1 ఔన్సు
స్పిరిట్స్ క్లోరోఫారం (Spirits Chloroform)		$\frac{1}{2}$ దా॥
జలము		$2\frac{1}{2}$ ఔన్సులు

నాలుగు సంవత్సరముల వయసుగల బిడ్డకు యీపై ఔషధయోగమును 3 గంటల కొకసారి 2 దార్శముల చొప్పున నియ్యవలయును.

మోతాదు—10 గ్రా॥ మొ॥ 60 గ్రా॥

పల్విస్ క్రేటా ఆరొమేటిక్ కం ఓపియం —

Pulvis Creta Aromatic cum Opium.

కొంచెముగా బూడిద వర్ణము కలిగిన పొడి; తూనిక ప్రకారము యిందులో 40 వ వంతు నల్లమందు ఉండును; తక్కినది పల్విస్ క్రేటా ఆరొమేటిక్ అయి యున్నది; అతి విరేచనముల యందలి నొప్పిని గూడ బోగొట్టు గుణము దీనియందు గలదు.

మోతాదు—10 గ్రా॥ మొ॥ 40 గ్రా॥

క్రోటన్ ఆయిల్—Croton Oil.

క్రోటన్ అనగా నేపాళము; నేపాళపువిత్తులు బజారులో దొరకెడివి చాల కాలము నిలువ యుండుటచే, తఱుచుగా చెడిపోయి యుండును; వలసినప్పుడు క్రొత్తగా దెచ్చుకొనుట శ్రేష్ఠము; ఈ గింజలు గుండ్రముగాను కొంచెము నాలుగు పల కలుగాను ఉండి, పైన పొప్పరగా నుండి. యీ పొప్పరలోపల కొంచెము పసుపు వర్ణముగల పప్పు ఉండును; యీ పప్పులోపల ఆకులతో గూడిన వృక్షపిండ ముండును; వాసన యేమియు లేక ఉండును; రుచికి. మొదటలో సాధువుగనుండును గాని, పిమ్మట ఒగరుగను కారముగను నుండును; దీనియొక్క స్వాభావికస్థితి యందు మిగుల బలమైన విరేచనకారిగ బని చేయును: కొద్దిపరిమాణములుగ గూడ విషముగ వర్తించును.

నేపాళ విత్తులతో మాత్రను యీ క్రింది విధముగ జేయనగును:—

కొన్ని నేపాళ విత్తనములను దీసికొని వచ్చి వాటి పైపొప్పరను దీసివేసి పాలలో మూడుసారులు ఉడుకబెట్టవలయును; పిమ్మట—పై పొరనున్నూ, పప్పులయొక్క రెండు భాగముల మధ్యనుండెడి ఆకులతో గూడిన వృక్షపిండములనున్నూ, దీసివేసి మిగిలిన భాగములను విడిగా నుంచవలయును. (ఈ ఆకులతోగూడిన వృక్షపిండములను గూడ నుంచినయెడల—పేగులను మెలివేయుటయును, వాంతులను, గలుగజేయును.) ఈ ప్రకారముగ దయారు చేయబడిన 30 గ్రైయినుల విత్తనములకు 60 గ్రైయినుల మెత్తగా బొడి కొట్టబడిన కాచు (కవిరి) పొడిని గలిపి, 2 గ్రైయినుల యెత్తుగల మాత్రలుగా జేయవలయును. దీనిలో నొకమాత్ర బలమైన విరేచనకారిగ బని చేయును; దీనిని మూర్ఛలయందును, ఉన్మాదమునందును, ఉద్ధృత జ్వరములందును, బలమైన విరేచనకారి అవసరమైనపుడు మాత్రమును, పెద్దవాండ్రికు మాత్రమును, యీమాత్రల సుపయోగించవలసియుండును. పేగుల నెక్కువగ మెలివేయుటయు, వాంతులును, విశేషముగ విరేచనములును, దటస్థించిన యెడల యిందులకు విరుగుడుగ నిమ్మకాయరసమును పెద్దమోతాదుగ నియ్యవలయును; వాంతవగైరాలు కట్టనియెడల నొక యరగంట పిమ్మట మరికొంత నిమ్మరసమును నియ్యనగును. (మాత్రలు కట్టునపుడు తేనెనుగాని బిగురునుగాని ఉపయోగింపవచ్చును.)

ఈవిత్తులనుండి దీయబడిన చమురు (Croton Oil)ను, అతిత్వరితముగ విరేచనమగుట అవశ్యకమయినప్పుడు—అనగా, ఉన్మాదస్థితియొక్క తీవ్రదశయందును, ప్రాణసంకటములగలిగెడి సంధిగుణమందును, మెదడువ్యాధియందును. మిగులపట్టుదలతో

గూడిన మలబద్ధస్థితియందును, ఉపయోగింపవచ్చును. దీనియొక్క మోతాదు ½ మి॥ మొ॥ 1 మి॥ మాత్రగాజేసి యియ్యనగును. అంగవిక్రియ రోగమందు దీనిని లోనికిచ్చుటకు వీలు లేనప్పుడు, పంచదారతోగాని తెన్నతోగాని గలియజేసి నాలుకపైన బెట్టనగును.

క్రోటన్ ఆయిల్‌ను పైన రాచినయెడల పొక్కు గుణము కలదు.

తలపైన లేచెడి తామరకు క్రోటన్ ఆయిల్‌ను రాచినయెడల నయమగును గాని, యొకప్పుడు బట్టతల యేర్పడవచ్చును.

క్యుబెబ్స్ (చలువ మిరియాలు) – **Cubebs.**

ఇది నల్లమిరియముల పరిమాణమునే వహించియుండి, గుండ్రముగ నుండి, తీరతికారపు రుచినిగలిగి, ఒకవిధమగు ఘాటును గలిగియుండును. లోపలి పప్పు గట్టిగ నుండి చమురుగలిగి తెల్లగనుండును.

చలువమిరియాలయొక్క యుపయోగము సెగవ్యాధియందు ముఖ్యమైయున్నది; కాని, యీవ్యాధియొక్క తీవ్రస్థితి గడచినపిమ్మట మాత్రమే దీని నుపయోగింపవలయును; ప్రారంభదశయందు దీని నుపయోగించినచో హాని కలుగవచ్చును. ఈ క్రింద పద్ధికరణము గుణముగ నుండగలదు.

పొడిగొట్టబడిన చలువ మిరియాలు	...		2 ఔన్సులు
పటికపొడి	...	...	½ ఔన్సు

ఈ రెంటిని బాగుగా గలిపి 9 సమాన భాగములుగ జేసి—ఒక్కొక భాగము చొప్పున దినమునకు మూడుసారు లియ్యవలయును; ఈ ఔషధమును కుసుమవ్యాధియందును స్త్రీలకు గలిగెడి యితర బుతుసాధ్యము లందునుగూడ నుపయోగింపనగును.

టింక్చర్ క్యుబెబ్ — Tincture Cubeb.

మోతాదు — ½ దా॥ మొ॥ 1 దా॥

డిజిటాలిస్ — Digitalis.

డిజిటాలిస్ చెట్టు సంబంధమగు నౌషధములు గుండెకు నిజమైన బలవర్ధకౌష ధముగ నెంచబడు చున్నది. కొద్ది మోతాదులలో నిచ్చుటవలన, గుండెయొక్క— జఠరిక (Ventricle) భాగముల నెక్కువ పరిమితకాల మెక్కువ బలయుతముగ ముడుచుకొనునట్లు చేసి, రక్తపరిచారమునందు బలీయమును గనబఱచి, నాడిని నెమ్మ దితో స్థిరపఱచును. సామాన్యమగు పెద్దమోతాదుల నిచ్చినయెడల నాడియొక్క— కొట్టుట లధికమగును. ఇంకను పెద్దమోతాదుల నిచ్చినయెడల గుండెయొక్కయు నాడియొక్కయు క్రమత తప్పిపోవును; ఈ పెద్దమోతాదులను మఱల మఱల నిచ్చిన యెడల రక్తపరిచారము క్షీణించి గుండెయొక్క— వ్యాపారమునకు భంగముకలుగును; మెదడున కెట్టి అస్వస్థతయు నేర్పడక పోయినను, శ్వాసకోశ సంబంధమగు అస్వస్థత అదివఱకే యేర్పడి యుండును.

డిజిటాలిస్‌యొక్క— ఉపయోగమువలని ఫలితముల నిక్రింద నాలుగు గతులుగ సంగ్రహించి చెప్పవచ్చును.

1. గుండెయొక్క— కొట్టుకొనుట అతిశయించుట; నాడి స్థిరతను వహించుట; రక్తపరిచారము బలమందుట.

2. నాడి చురుకుదనము నందుట; రక్తపరిచారాధిక్యత అటులనే యుండుట; మూత్రము అధిక మగుట,

3. గుండెయొక్కయు నాడియొక్కయు క్రమము తప్పుట.

4. గుండెయొక్కయు నాడియొక్కయు క్రమత తప్పుట అధిక్యమగుట; రక్తపరిచారబలిమి క్షీణించుట; గుండె యొక్కయు శ్వాసయొక్కయు కృత్యములు నిలుపుదల నందుట; తుదకు మరణము.

వ్యాధిచికిత్సయందు యీ ఔషధముయొక్క— వాడుక పై నుదహరింపబడిన పరిధమగతిని మించ నియరాదు; రక్తపరిచారము నధికము చేయుటవలన మూత్ర గ్రంధులకును నధికరక్తము ప్రవహించి మూత్ర మధికముగ వెలువడును. ఆరోగ్యస్థితి యందు దీనియొక్క— మూత్రప్రకోపగుణము కొద్దిగా నుండును గాని, గుండెవ్యాధి యం దిది స్పష్టముగ గనబడును.

నాడియొక్క— క్రమత తప్పినపు డెల్లను డిజిటాలిస్‌ను ఉపయోగించ వలసిన అవశ్యకతను గ్రహించ వలసియే యుండును. గుండెయొక్క— ద్వారముల (Valves)

యం దుండెడి వ్యాధి ననుసరించి యుండని గుండె అదరు, గుండెనడక యొక్క— క్రమము తప్పుట—అయియున్నయెడల, తఱుచుగ నీమందు నుపయోగించుట ప్ర యోజనకారిగ నుండును.

ఋతుస్రావము నందు—అధికస్రావ మగుటగాని, తఱుచుగనగుట గాని, లేక అధికకాలము వరకు అగుటగాని—యేర్పడి నపుడు దీని నిచ్చుటవలన నుపయోగ ముగ నుండగలదు.

వ్యాధియందు దీనియొక్క— యుపయోగమువలన గలిగెడి మూత్రప్రకోపఫలి తము తఱుచుగ నత్యాశ్చర్యకరముగ నుండును. మూత్రగ్రంథులకు రక్తప్రచారము క్రమముగ లేక, మూత్రగతి క్షీణించియుండి, ఆంత్రవేష్టనరంధ్రము (Peritoneal cavity) నందుగాని, అంతరావయవముల యొక్క— అల్లికలయందుగాని, రక్త ప్రచార మునకు గలిగియున్న ఆటంకమువలన గూడుకొనియున్న ద్రవభాగములను వెలువఱ చుటయందు యీ ఔషధము బాగుగ పనిచేయును; ఈసితియందు దీనియొక్క— ఉప యోగమువలన మూత్రహీనత గతినుండి—అనేక ఔన్సులను, నొకప్పుడు అనేక పైంట్లను, మూత్రమును వెలువరింపజేసిన విషయములు గలవు. ఇట్టి విషయములందు నంజుయొక్క— అసలైన కారణమును దొలగించుటచే నీవ్యాధిని నశింపజేయుచున్నది.

నంజుగుణము అంతరించిన పిమ్మట యీ ఔషధమునకు మూత్రమును బ్రికో పింప జేయుట యందు బలము తగ్గిపోవును.

డిజిటాలిస్‌ను గొంతకాలమువఱకు వాడుకచేసిన పిమ్మట నకస్మాత్తుగ విష చిహ్నముల నగబఱచును; మూత్రము ద్వారా యీ ఔషధభాగము వెలువరింపబడ కుండినపుడు యీస్థితి పారిరంభమగును. రక్తప్రచారబలిమి మిగుల నతిశయించినపుడు మూత్రముయొక్క— వెలువడుట నిలిచిపోయి, యీఔషధము త్వరితముగ రక్తమునందు గూడుకొని యుండును. ఈవిషమస్థితి తట్టకుండ నుండుటకుగాను, రోగి నెల్లపు డును పరుండ బెట్టియేయుంచి, మూత్రపరిమాణము తగ్గుదల నందినపుడును, నాడి మిక్కిలి మాంద్యతను వహించినప్పుడును, గుండెదెబ్బ క్రమత దప్పినపుడును— ఈమందును నిలుపు చేయవలయును.

డిజిటాలిస్ ఫోలియా (ఆకులు) —Digitalis Folia

డిజిటాలిస్ చెట్టుయొక్క— యెండినఆకులను పొడిచేయవలయును; ఈపొడిని మందుగ నుపయోగింతురు. మూత్రప్రకోపకారి; గుండెకు బలవర్ధకౌషధము.

మోతాదు ½ గ్రా॥ మొ॥ 2 గ్రా॥

ఇన్‌ఫ్యూజ్ డిజిటాలిస్ —Infusion Digitalis.

60 గ్రా॥ డిజిటాలిస్ ఆకులను ఒక పైంటు మసలగాచిన నీళ్లలోవేసి ఒక గంటకాల ముంచి తరువాత వడపోయ వలయును.

మోతాదు — 2 దా॥ మొ॥ 4 దా॥

టింక్చర్ డిజిటాలిస్ — Tincture Digitalis.

నలుపును బూడిదవర్ణమును కలసిన ద్రవపదార్థము. దీనిలో 8 వ వంతు డిజిటాలిస్ ఉండును

మోతాదు — 5 మి॥ మొ॥ 15 మి॥

☞ తాగుడు అలవాటయినవారలయందు సంధిగుణము జనించినయెడల, 2 దా॥ మొ॥ 4 దా॥ వఱకు నియ్యవచ్చునని డాక్టరు విట్లాగారు చెప్పుచున్నారు.

యెర్గోటా — Ergota.

ఇది కుక్కగొడుగు సంబంధమైనది; దీనిని విశేషముగు పెద్దమోతాదులలో నిచ్చినయెడల, వాంతులును, విరేచనములును, పక్షవాతమును, స్నాయువులయుక్క పట్లు దప్పిపోవుటయును, మూర్ఛలును, శరీరపువేడిమి తగ్గుటయును, చివరకు మరణమును, దటస్థించును.

సామాన్యముగు పెద్దమోతాదులలో నిచ్చినయెడల శరీరమం దంతట నుండెడి స్వతంత్రిస్నాయువులు (Involuntary muscular fibres) ముడుచుకొని, శుద్ధ రక్తనాళముల యొక్కయు అపరిశుద్ధ రక్తనాళముల యొక్కయు రంధ్రిము బహు కృశ్రిగతిని సన్న నగును; రక్తప్రిచారమునం దాధిక్యత స్పష్టముగ గనబడును.

సామాన్యమోతాదుల నిచ్చినయెడల, నాడియొక్కగతి కొంచెముగ తీణించినను గుండెయొక్క కార్యక్రిమమునం దేమియు మార్పు కనబడదు. కాని, గర్భాశయముయొక్క వ్యాపారమునందు మాత్రిము బలమైన మార్పు కలుగగలదు.

దగ్గునందు కఫముతో రక్తము పెలువడు విషయములందు శాంతిని గలుగ జేయువరకును యక్స్ట్రాక్టు యెర్గోటా లిక్విడ్‌ను మూడుగంటల కొక పర్యాయము 20 మినిములచొప్పున నియ్యనగును; అన్నివిధములగు రక్తస్రావములందును దీని

నుపయోగింతురు గాని, గర్భాశయ సంబంధ మగు స్త్రీవములయందు దప్ప యితర స్త్రీవములయందు బనిచేయువిషయమై నమ్మకము లేకున్నది.

యెర్గాట్ యొక్క ప్రయోగములు ప్రసవసంబంధ మగు విషయములందు విశేషముగ నుపయోగింప బడుచున్నవి. గర్భాశయముయొక్క స్నాయువులను మిగుల బలముతో ముడుచుకొనునట్లు చేయుటవలన నిది దానిలోని వస్తువులను వెలు వరచుటకు సహాయము చేయును; 30 మినిముల యక్ట్రాక్టిక్టు యెర్గోటా లిక్విడ్‌ను ఒకే మోతాదుగ రెండు ఔన్సుల జలములో వేసి యిచ్చినయెడల, నంతవఱకు నిశ్చలముగ నున్న గర్భాశయము పది నిమిషములలోపల చురుకుదనమును వహించును. దీనియొక్క ఉపయోగమునందు జాగ్రత్తను గలిగి యుండవలయును; శిరస్సుయొక్క బయటికి వచ్చుటకు నేదయిన అటంక ముండిన యెడలగాని, యిదివరకే నొప్పులు బాగుగ నుండినయెడలగాని, దీని నియ్యరాదు; ఒకప్పుడు గర్భాశయము పై నిది కలుగజేయు మార్పు వలన పిండముపై నధిక యొత్తిడిని గలుగజేసి పిండముయొక్క గుండెకు బలహీనతను గలుగ జేయ వచ్చును; ఒకప్పుడు స్నాయువులయొక్క కృమత తప్పిన చర్యవలన మావిని గర్భాశయమునందు నిలుపు చేయవచ్చును.

కొద్ది మోతాదులలో నిచ్చినయెడల అప్పు డప్పుడు గర్భాశయము కొద్దిగ ముడుచుకొనుట తటస్థించును; పెద్దమోతాదుగ నిచ్చినయెడల దీర్ఘమై నట్టియు బలమైనట్టియు ముకుళనము కలుగును. గర్భధారణముయొక్క మొదటినెలలలో నా అవయవముపై యీమందుయొక్క మార్పు కొద్దిగా నుండును; గర్భధారణకాల మతిశయించిన కొలది యీమందుయొక్క బలము విశేషించి కనుపడును. ప్రసవించిన పిమ్మట గలిగెడి రక్తస్రావమును నిలుపు జేయుటకై లిక్విడ్‌యొక్క ఒకదార్ము మోతాదును గూడ నియ్య వచ్చును; ప్రసవసంబంధమగు విషయములయందు ప్రసవానంతరము యీమందును యిచ్చుటకు ముఖ్యసూత్రముగ చెట్టుకొనవలయును.

యక్ట్రాక్టిక్టు యెర్గోటా లిక్విడ్ — Extract Ergota Liquid.

మోతాదు—10 మి॥ మొం॥ 30 మి॥ (ఎక్కువగను నియ్యవచ్చును.)

యూకలిప్టస్ — Eucalyptus.

యూకలిప్టస్ గ్లాబ్యులస్ (Eucalyptus Globulus) అనబడెడి చెట్టు యొక్క యెండుఆకులను చలిజ్వరము నందును, రొమ్ములపడిసెము నందును, నుపయో

గింతురు; ఈ ఆకులయొక్క 10 గ్రా॥ పొడిని యొక ఔన్సు మసల గాచిన నీళ్లలో జేసి చల్లారిన పిమ్మట వడపోసి యిచ్చినయెడల ఆ మూత్రవ్యాధి కుదిరిక నందినట్లు తెలియుచున్నది. గుండె సంబంధ మగు ఉబ్బసపువర్గు నందు యీ ఆకులతో జేసిన సిగరెట్లను గాల్చ నగును.

యూకలిప్టస్ ఆయిల్—Eucalyptus Oil.

ఈ ఆకులనుండి తీయబడిన చమురును లోని కిచ్చిన యెడల క్రుళ్ళికుండ జేయు గుణమును గలిగి, జీవాణువులను నశింపు గూడ జేయును. టర్పన్‌టీన్ కువలె దీని యందు జురుకును బుట్టించు గుణము కలదు. రక్తమునందు మాలిన్యము ప్రవేశించి విష ఫలితములు కనుపడి నపుడు దీనివలన గుణ మియ్యగలదు, అనగా, ప్రసవానంతరము మావి సంబంధమగు పదార్థము శరీరమునందు జీర్ణించి యించువలన జ్వరము కలిగిన విషయములందును, యిట్టి యితరజ్వరములందును, దీనివలన నుపయోగముండగలదు. ఇది శరీరపు వేడిమిని తగ్గించును. క్షయవ్యాధియందును, సెగవ్యాధియందును నిది ఆ యా సాధ్యములతో గూడి శరీరమునుండి వెలువడుటవలన వాటియందలి అంటు దోషమును గొంతవరకు బోగొట్టును. క్షయవ్యాధి యందు దీనిని వాసన జూచుట వలనను గొంతవరకు గుణము కనుబడును,

దీనిని సమానపరిమాణముగల ఆలివ్ ఆయిల్ (Olive Oil)తో గూడ గలిపి కీళ్లనొప్పులకు రాయ నగును.

మోతాదు — ½ మి॥ మొ॥ 3 మి॥

యూకలిప్టస్ ఆయింట్‌మెంట్ — Eucalyptus Ointment.

హార్డ్ (గట్టి) పారఫిన్ 4 ఔన్సులు, సాఫ్ట్ పారఫిన్ 5 ఔన్సులు — యీ రెంటిని కరిగి 1 ఔన్సు యూకలిప్టస్ ఆయిల్‌ను గలిపి చల్లగువరకును గలియబెట్టు చుండవలయును. దీనిని చీము పట్టకుండునట్లు కురుపులు వగైరాలకు పైనకట్టుట కుప యోగింతురు.

యూనమిన్ – Euonymin

ఒకవిధమగు చెట్టుయొక్క వేళ్ల పైబెరడు నుండిచేయబడునది. ఇది కార్జమునకు జురుకుదనమును బుట్టించి, సాధుగ విరేచనము లగునట్లు చేయును. విశేషముగ భుజించుచుండు నూలవరీయ లగువారలకు కార్జము మాంద్యస్థితిని వహించియున్న పుడు

దీని ఉపయోగమువలన గుణముగ నుండగలదు. దీర్ఘవ్యాపితమగు మలబద్ధమునందు దీనిని 1 గ్రా॥ యిచ్చిన డ్రొడల గుణము కనుపడ వచ్చును.

యక్ట్రాక్టిస్ యూనమి సిక్కం — Extract Euonymi Siccum,

బూడిదవర్ణముగ నుండు పొడి, దీనికే యూనమిన్ అనెడి వాడుక పేరు గలదు.

మోతాదు — 1 గ్రా॥ మొ॥ 2 గ్రా॥

యక్ట్రాక్టిస్ యూనమి లిక్విడ్ — Extract Euonymi Liquid.

మోతాదు — 10 మి మొ॥ 60 మి॥

ఫెర్రం (లోహము) — Ferrum (Iron)

లోహము కొంతవరకు నాహారముగ సేంచుకొనబడి దగినది; ఇది ఆకలిని గొంతవరకు హెచ్చింప జేయును గాని లోహసంబంధ మగు నౌషధములలో గొన్ని వెగటును, విరేచనబద్ధమును, బుట్టించును, అన్ని విషయములలోను విరేచనము నల్లగ నేర్పడి, మూత్రికోశ మొకప్పుడు రేగుదల నంద వచ్చును,

లోహము ముఖ్యమైన బలకారకౌషధమై యున్నది. పాండువ్యాధియందు ఉపయోగకారి. దీనియొక్క కొన్నిగుణముల వలన మెదడునకు గూడ లాభకారిగ నుండును. ముఖ్యముగా సంధ జనించియున్న విషయములలో జ్వరానంతరము దీనివలన మంచి ఫలితములను గాంచవచ్చును.

మూత్రము తీగగల నంది యున్న వ్యాధియందును, గుండెవ్యాధుల యందును గూడ దీని యుపయోగమును గనుగొనవచ్చును.

సల్ఫేట్ ఆఫ్ ఐరన్ (అన్నభేది) Sulphate of Iron.

అన్నభేది, కొంచె మెచ్చు తగ్గువగ స్వచ్ఛమయినది, బజారులయందు దొరకును; కొద్దిగా ఆకుపచ్చవర్ణము గలిగి, నీటిలో వేసినయెడల కరగిపోవునట్టి, పలకలు పలకలుగా నుండి పెద్దముక్కలుగా గాని చిన్న పలుకులుగా గాని యుండునట్టిది మాత్రమే మంచిదిగా సెంచబడి, ఔషధమునకై వాడనగును. పసుపువర్ణము కలిగినట్టియు తెలుపు పసుపు వర్ణములు కలిసి యుండునట్టియు, తోసివేయ బడవలయును. పావు గ్రాయిను మొదలు రెండు గ్రాయినుల వరకు మిగుల నుపయోగ మగు బలవర్ధకౌషధముగ బనిచేయును.

త్వరితముగ వృద్ధి నందుచుండెడి .యెరీసిపిలాస్ (Erysipelas) అనబడెడి చర్మవ్యాధి యందు, అన్నభేదితో జేయబడిన సొల్యూషన్ (అనగా నొక ద్రవపదార్థముతో చేర్చబడిన పిమ్మట)ను పైన రాయుట వలన మిగుల నుపయోగముగ నుండును. ఇందులకు గాను 10 గ్రెయినుల అన్నభేదిని ఒక ఔన్సు స్పిరిట్ (సారాయి) నందు గలిపి (నీటిలో కాదు) యీ సొల్యూషనును యెర్రబడిన చర్మముపై రాసి ఆరనీయ వలయును. ఈ యెరుపుదనము తగ్గిపోవువరకు దినమున కొక్కసారి రాయుచు, గాలి తగుల కుండునట్లు శుభ్రమయిన పట్టీని పైన వేసి కట్టవలయును.

[యెరీసిపిలాస్ వ్యాధియందు సామాన్యముగ ముఖముపై యెర్రబారి, అంతకు పూర్వమే, చలి, వణకు, తలనొప్పి, వెకటుతో ప్రారంభమై, పిమ్మట వాంతికలిగి ఉష్ణోతజ్వరమువచ్చి, మలబద్ధ మేర్పడియుండును. ఈ యెరుపునందిన భాగము ఉబ్బుదలనొంది, మిగుల మంట బెట్టుచు, పాక్కులగూడ యేర్పడి, పోటుకూడ కలుగవచ్చును; పుండ్లు యేర్పడిన యెడల హాని అధికమగును. ఈ వాపుదల మెదడు వఱకు వ్యాపించిన యెడల త్వరితగతని మరణము గలుగవచ్చును.]

1. అన్నభేదిని ఉపయోగించు కాలమునందు మలము నల్లని వర్ణమును వహించి అసహ్యమగు వాసననుగూడ గలిగియుండును, కాని యీమందును ఆపివేసినప్పుడు విరేచనమునకు మామూలు రంగు కలుగును. ఈ మందును ద్రవరూపమున లోనికి దీసికొనినయెడల నాలుకకూడ నల్లగ నుండును.

2. దీనియొక్క ఉపయోగతను తెలిసికొనుటకుగాను దీనిని కొన్నివారముల వరకుగాని, యింకను దీర్ఘకాలముగాని, వాడివలసి యుండును.

3. దీనిని పెద్దమోతాదులలోనిచ్చుటవలన లాభములేదు. విరేచనము మిగులనల్లగ నుండిన యెడల, మోతాదును దగ్గించవలయునని నూచనను తెలిసికొనవలయును.

4. విరేచనకారుల నుపయోగించుటవలన అన్నభేదియొక్క ఉపయోగముఅధిక మగును; ఈ అన్నభేదినిగాని యితరములగు లోహపదార్థములనుగాని సేవించుచున్నప్పుడు, వారమున కొకసారిగాని, పదిదినముల కొకసారిగాని, చిట్లాముదమును లేక యితరమగు తేలిక విరేచనకారులనుగాని, పుచ్చుకొనుట మంచిది. మలబద్ధ ముండిన యెడలగాని, అడువారలలో బుతుబద్ధమునందుగాని, విరేచన కారుల నుపయోగించుట మిగుల ముఖ్యము.

5. ఈ ఔషధమును సేవించుకాలమునందు పులుపు వస్తువులను, పులుపుగ నుండెడి ఫలములను, ద్యజించవలయును.

6. ఈ ఔషధమును బిడ్డలకును ఉపయోగింపవచ్చును; బిడ్డలకును జక్కగ బని చేయును.

7. రోగికి మలినయుతమగు నాలుక యుండినగాని, జ్వరము వచ్చుచుండిన గాని, యీఔషధమును ఎప్పుడును యియ్యరాదు.

8. లోహముతో కలిసియుండు అన్నభేదినిగాని, యితర ఔషధములనుగాని, ద్రవరూపమున లోనకు బుచ్చుకొనునపుడు, అంగిలిలో వేసికొనుటవలనను, త్రాగిన వెంటనే పండ్లను కడుగుకొనుటవలనను, పండ్లు వివర్ణములు గాకుండ నుండును.

శరీరము రక్తహీనమై, కనుఱెప్పల లోపలిభాగములు, నాలుక, అరచేతులు, పాలిపోయినాని, లేక తెల్లగా నుండిన సందర్భములందుగాని, అన్నభేది మిగుల పని చేయును. దీనిని ద్రవరూపముగ నిచ్చుట కీ క్రిందివిధముగ తయారుచేయవలయును.

1. నాలుగు గ్రాయినుల అన్నభేది

2. ఆరు ఔన్సుల వామువాటరు

3. ఆరు ఔన్సుల నేలవేము కషాయము - [నలుగగొట్టిన నేలవేముకట్టె ఒక ఔన్సును మసలకాగిన ఒకపైంటు (20 ఔన్సులు) నీళ్ళలో వేసి ఆరుగంటల కాలము నిలువయుంచవలయును. దీనిలో యొక ద్రాము, లవంగములుగాని, దాల్చిన చెక్కగాని, యాలకులుగాని, పొడిగొట్టి కలిపినయెడల, మిగుల ప్రయోజనకారిగ నుండుటయేగాక సువాసనయు గలిగి యుండును. ఇదియే నేలవేము కషాయమన బడును.]

ఈ మూటిని గలిపినదానిలోనుంచి, వయసువారలకు ఒకటిన్నర ఔన్సు చొప్పునను, బిడ్డలకు ఒకదాముమునుండి వయస్సునుబట్టి నాలుగు దాముల వరకును, దిన మునకు మూడుసారులు యియ్యవలయును.

ఆడువారలు, కుసుమవ్యాధివలనగాని, ఋతుబద్ధమువలనగాని, బాధనందుము, పాలిపోయి యున్నయెడల అన్నభేదిని యీక్రిందివిధముగ వాడుటవలన చక్కగ ఉపయోగకారిగ నుండగలదు.

1. శుద్ధిపఱచబడిన మూసాంబరము 24 గ్రైయినులు

2. అన్నభేది 24 గ్రైయినులు

3. దాల్చినచెక్క— మెత్తగ నూరబడిన పొడి 60 గ్రైయినులు

ఈమూటిని జక్కగ గలిపి, తేనెను గలుపుటవలన ముద్దగజేసి, అంతను 24 మాత్రలుగా జేయవలయును; ఉదయమున రెండుమాత్రలును సాయంకాలమున రెండు మాత్రలును, బుచ్చుకొనగును.

జ్వరము చాలదినము లుండి నెమ్మదించిన పిమ్మట గలిగిన పాండువ్యాధి సందర్భమున అన్నభేది తఱుచుగ మిగుల నుపయోగకారిగ నుండును.

1. అన్నభేది 24 గ్రైయినులు

2. మిరియాలు 30 గ్రైయినులు

ఈ రెంటిని తేనెతో గలిపి ముద్దగా గొట్టి 12 మాత్రలుగా జేయవలయును. దినమునకు రెండుగాని లేక మూడుగాని మాత్రలను, పైన చెప్పబడిన ప్రకారము చేయబడిన ఒకటిన్నర ఔన్సు నేలవేము కషాయముతోగాని, లేక ఒకటిన్నర ఔన్సు తిప్పతీగ కషాయముతోగాని, యియ్యవలయును. (నలుగగొట్టబడిన ఒక ఔన్సు తిప్పతీగను పదిఔన్సుల చన్నీళ్లలో మూడుగంటలవఱకు నానబెట్టి వడియగట్టవలెను. దీనికే తిప్పతీగ కషాయ మని పేరు.)

ఈ మాత్రలను బుచ్చుకొనునప్పుడు పులుపుపదార్థములను, పులుసుతోగూడిన ఫలములను, బుచ్చుకొనగూడదు; విరేచనము క్రిమముగ నగునటుల జూడవలయును. జీర్ణాశయము రేగుదలస్థితియం దుండినపుడుగాని, అతివిరేచనము లుండినపుడు గాని, యీ మాత్రలను సేవించరాదు.

పాండువ్యాధి యే జాతిదైనను లోహసంబంధమగు నౌషధముల నుపయోగింప వచ్చును.

చాలదినములవఱకు జ్వర ముండియుండుటవలన గాని, తఱుచుగా జ్వరము వచ్చుచుండుటవలనగాని, రొడమజాపుల ప్రక్కయెముకల క్రింద నొకవిధమగు వాపుదలగాని గట్టితనముగాని యేర్పడుట సామాన్యముగ దటస్థించు చుండును. దీనికే ప్లీహము (ఒకఅవయవము) యొక్క అభివృద్ధి (Enlargement of the Spleen) యందురు. ఈవిషయములో నైన చెప్పబడిన మాత్రలనే సేవింపుచు, వారమున

కొక పాఠిగాని, రెండుసారులుగాని బలమైన విరేచనకారినిగూడ నిచ్చుట మిగుల నుపయోగముగ నుండ గలదు. స్థానికబాధకై కర్పూరతైలమును పైనరాచి, వేడి కాపడములను గాచుటచే, నుపశాంతి గలుగ గలదు.

తలనొప్పిగాని, నుదురునొప్పిగాని, ఉండిఉండి వచ్చునప్పుడును, ముఖ్యముగా బలహీనమైనట్టియు పాలిపోయినట్టియు స్థితియం దుండినప్పుడును, అన్న భేదిని 2 లేక 3 గ్రాయినుల మోతాదులలో నిచ్చుటవలన, మిగుల బ్రయోజనకారిగ నుండ గలదు. దీనిని కొంచెము దాల్చినచెక్క–పొడితోడను లేసెతోడను, మాత్రగా జేసి యియ్యవచ్చును; లేదా, నేలవేము కషాయముతో గాని, తిప్పతీగ కషాయముతో గాని, యియ్యవచ్చును.

లోహసంబంధ మగు నౌషధము లన్నియు భోజనానంతరము దీసికొనుటకే యేర్పాటు చేయవలయును.

ఫెర్రీయి ఆర్సినస్ — Ferri Arsenas.

ఆకుపచ్చని వర్ణముగల పొడి; ఇందులో పాషాణము గూడి కలిసి యుండును. పాషాణమున కుండెడి గుణమే దీనికిని గలదు.

మోతాదు — $\frac{1}{16}$ గ్రా॥ మొ॥ $\frac{1}{4}$ గ్రా॥

ఫెర్రీయి కార్బనస్ సాకరేటా — Ferri Carbonas Saccharata.

తెలుపుబూడిద వర్ణములు కలిసినపొడి; ఇందులో చక్కెర కలిసి యుండును; లోహము నిచ్చుటకు నిది మంచి పరికరణమే అయి యున్నది.

మోతాదు — 10 గ్రా॥ మొ॥ 30 గ్రా॥

మిస్చ్యూరా ఫెర్రీయి కంపాజిటా — Mistura Ferri Composita.

మడ్డిగా నుండెడి ఆకుపచ్చవర్ణముగల ద్రవపదార్థము; ఒక్కొన్ను నందు $2\frac{1}{2}$ గ్రా॥ అన్నభేది యుండును. దీనిని క్రిమమయిన స్థితిలో, నసగా చెడిపోకుండ దీసికొనిన యెడల, ఋతుస్రావము నిలిచిపోయినప్పుడు గాని, ఋతుస్రావము కొద్ది పరిమాణముగ గలుగునప్పుడు గాని, పనిచేయును. మోతాదు — $\frac{1}{2}$ ఔన్సు మొ॥ 1 ఔన్సు.

ఫెర్రియి యెట్ అమ్మోనియా సిట్రిస్ — Ferri et Ammonia Citras.

నలుపు యెరుపు వర్ణములు గలిసిన పలుకులుగ నుండును. నీరసస్థితి యందును పాండువ్యాధి యందును నుపయోగించును.

మోతాదు — 5 గ్రా॥ మొ॥ 10 గ్రా॥

ఫెర్రియి యెట్ క్వినిన్ సిట్రిస్ — Ferri et Quinine Citras.

ఆకుపచ్చ పసుపు వర్ణములు గల పలుకులుగా నుండును; బలవర్ధకౌషధము; జ్వరహరము.

మోతాదు — 5 గ్రా॥ మొ॥ 10 గ్రా॥

సిరప్ ఫెర్రియి అయొడైడ్ — Syrup Ferri Iodide.

ఇందులో లోహమును అయొడిన్ యును గలిసి యుండును; నిర్వర్ణమైన షరబతు; 11 మినిములలో 1 గ్రా॥ లోహ ముండును.

మోతాదు — ½ దా॥ మొ॥ 1 దా॥

టింక్చర్ ఫెర్రియి పెర్‌క్లోర్ — Tincture Ferri Perchlor.

బూడిద వర్ణముగల ద్రవపదార్థము.

మోతాదు — 5 మి॥ మొ॥ 15 మి॥ — వివిధ నీటిలో గలుపబడి వాడుయును.

జెల్సీమియం — Gelsemium.

ఒక విధమగు చెట్టుయొక్క వేళ్ళతో సంబంధించిన ఔషధము; నాడీవ్యాధి (Neuralgia) యం దుపయోగించును.

టింక్చర్ జెల్సీమియై — Tincture Gelsemii.

మోతాదు — 5 మి॥ మొ॥ 15॥ మి॥

జెన్షన్ — Gentian.

ఈ చెట్టువేళ్ళ సంబంధమగు నౌషధము చేదు రుచి గలిగి బలవర్ధకౌషధముగ బనిచేయును; కలంబా యొక్క పనినే యిదియు జేయును; కార్జముపై నిది కొంచెము చురుకుదనమును బుట్టించు నని నమ్మబడుచున్నది.

ఇన్ఫ్యూజక్ జన్షక్ కో — Infusion Gentian Co.

జన్షన్ వేళ్ళు $\frac{1}{4}$ ఔన్సు, ఎండిన చేదునారింజ తోలు $\frac{1}{4}$ ఔన్సు, అప్పుడే ఒలచిన నిమ్మకాయ తోలు $\frac{1}{2}$ ఔన్సు—వీటి నన్నిటిని మసలగాచిన ఒకపైంటు నీళ్ళలో వేసి చల్లార్చవలెను.

మోతాదు — $\frac{1}{2}$ దా॥ మొ॥ 1 ద్రా॥

ఈక్రింది ఔషధయోగము గర్భవత్సంబంధమగు వాంతుల యందు బనిచేయును.

ఇన్ఫ్యూజన్ జన్షన్ కో	...	...	$7\frac{1}{2}$ ఔన్సులు
ఆసిడ్ హైడ్రోక్లోర్ డిల్యూట్		...	4 దా॥

కొంచెము నీటిలో గలిపి 2 దా॥ చొప్పున దినమునకు మూడుసారు లియ్యవలయును.

టింక్చర్ జన్షన్ కో — Tincture Gentian Co.

దీనిలో చేదు నారింజయు, ఏలకులును గలియును; బూడిదవర్ణము గలిగి మెరయు నట్టి ద్రవపదార్థము.

మోతాదు — $\frac{1}{2}$ దా॥ మొ॥ 1 దా॥

గ్లిసరీన్ — Glycerine.

నిర్వర్ణమైనట్టియు, చమురువలె గాన్పించునట్టియు, ముదుగుగా నుండునట్టియు, తీయ్యని ద్రవపదార్థము. పెద్దమోతాదులలో దీనిని దీసికొనినయెడల విరేచనకారిగ బనిచేయును; దగ్గు మందులలో గలుపబడును; జీర్ణాశయమునందు వాయు పూరితమై అజీర్ణముగ నుండినపుడు దీని నుపయోగింప నగును. రెండు వంతులు లేక

మూడువంతులు నీళ్లలో గలిపి పైన రాచినయెడల చలిగాలికి చేతులు కాళ్లు పగులుటలు అగిపోవును. చర్మవ్యాధులకు పైనరాయుట కుపయోగించు వాటిలో ననేకములందు దీనిని గలుపుదురు. కాలిన స్థలములందు రాయుటచే మిగుల నుపయోగముగ నుండును. కాటన్ వూల్ (Cotton wool) ను గ్లిసరీన్‌లో ముంచి కాలిన స్థలముపై వేసికట్టును గట్టవలయును.

జ్వరగతులయందు, నోరును గొంతును ఆరుదల నందిన స్థితియందు దీనిని రాయుటవలన నుపశాంతిని గలుగజేయును, గొంతుకయందు నొసగా నుండి వచ్చు దగ్గునుగూడ నిలుపుచేయును. గ్లిసరీన్ యందుఁ కుళ్లకుండజేయు గుణముకూడ గలదు.

హమామిలిస్ — Hamamelis.

ఇది యొకవిధమగు చెట్టుయొక్క బెరడు; ముక్కునుండి రక్తమును గక్కుకొనుటను, జీర్ణాశయమునుండి రక్తమును గక్కుకొనుటను, దగ్గునందు రక్తమును గక్కుకొనుటను, మూత్రము రక్తవర్ణము వహించుటను, ఋతుసాధ్యమునందు అధిక సాధ్యమగుటను—వీటిని నిలుపుచేయును. చివరవ్యాధియందు బాధను దగ్గించుట యందును, నిరసతను తగ్గించుట యందును, విశేషగుణము కలిగియున్నట్లు చెప్పబడుచున్నది. దగ్గునందు రక్తమును గక్కుకొనుటలో యెర్గాట్ కంటెను డిజిటాలిస్ కంటెను గొన్ని విషయములలో నిదెక్కువగ బనిచేసియున్నట్లు డాక్టర్ బ్రన్‌టన్ గారు చెప్పుచున్నారు. మూలశంకయందు గలుగు రక్తసాధ్యవిషయము లందును నిది ఉపయోగించును.

టింక్చర్ హమామిలిస్ — Tincture Hamamelis.

దీనిలో 10 భాగములలో నొక భాగము హమామిలిస్ ఉండును.

మోతాదు — ½ దా॥ మొ॥ 1 దా॥

హమామిలిస్ అయింట్‌మెంట్ — Hamamelis Ointment.

ఈ అయింట్‌మెంటులో 10 వంతు హమామిలిస్ ఉండును; వాపుదల నందిన మూలశంకయందు లేపనముగ నుపయోగించ నగును.

పమిగ్రినట్ బార్క్ (దానిమ్మచెరడు) — Pomegranate Bark.

దానిమ్మచెట్టు కొమ్మల యొక్కయు వేళ్ళయొక్కయు యెండిన చెరడుతో జేయబడిన కషాయము ఉష్ణదేశముల యందలి గ్రహణి విరేచనములకును, అతివిరేచనములకును, బనిచేయును. పెద్ద మోతాదులలో నిది పేగులలోనుండెడి టేప్ వరం (Tape Worm) అను పురుగును జంపును. తెల్లగా టేపువలె నుండెడి యీపురుగునకు యిదియే మంచి ఔషధమని చాలమంది చెప్పుచున్నారు. 4 ఔన్సుల యెత్తుగల దీని చెరడును 24 ఔన్సుల నీటితో గలిపి 20 ఔన్సులు అగునట్టుగా గావలయును. దీనిని ప్రతినాలుగు గంటలకును $\frac{1}{2}$ ఔన్సు మొదలు 4 ఔన్సులవఱకు నియ్యవచ్చును.

1 భాగము బోరిక్ ఆసిడ్‌లో $3\frac{1}{2}$ భాగముల గ్లిసరీన్‌ను గలిపి కురుపుల కుపయోగింపనగును.

1 భాగము కార్బాలిక్ ఆసిడ్‌ను 5 భాగముల గ్లిసరీన్‌లో గలిపి దీనిని కురుపుల కుపయోగింప నగును.

1 భాగము ట్యానిక్ ఆసిడ్‌ను 5 భాగముల గ్లిసరీన్‌లో గలిపి గొంతుసంబంధమగు వ్యాధుల కుపయోగింప నగును.

లైకరిస్ (అతిమధురము) — Liquoris.

కురువిందవేరుతో సంబంధించిన దీనికి అతిమధుర మను వాడుకపేరు కూడ గలదు. దీనిని దగ్గులయందు కఫహరముగ నుపయోగింతురు. రుచికి తియ్యగనుండును. దీనియొక్క కొత్తగా దీయబడిన వేరు సాధువగు విరేచనకారిగ బనిచేయును. దీని వేళ్ళయొక్క పొడి నౌషధముగా నుపయోగింతురు.

మోతాదు — 5 గ్రా॥ మొ॥ 20 గ్రా॥

హైడ్రార్జిరం (పాదరసము) — Hydrargyrum.

దీనికే మెర్క్యూరీ అనికూడ వాడుదురు; ఈసంబంధమగు నౌషధములు నిప్పుపై వేసి వాసనజూచుట వలనను, లోనికి బుచ్చుకొనుట వలనను, శరీరముపై రుద్దుట వలనను,

నూదితో రక్తములోనికి యింజక్టు చేయుటవలనను, — ఉపయోగింపబడుచున్నది. కొద్ది పరిమాణమేగాని, కొద్దికాలము వఱకేగాని. ఉపయోగింపబడిన యెడల రక్తము నందు యెర్రనికణము లధికమయి, రక్తప్రచార మధికమగుచు, శరీరము తూనికయందు హెచ్చునందును. ఈ కొద్దిమోతాదులే చాలాకాలమువఱకు తీసికొనబడినను, లేక మోతాదు హెచ్చింపబడినను, రక్తమునందలి యెర్రనికణములు నశించిపోయి మాలిన్య పదార్థము లధికమగును; నోటియందు చిలుమురుచి బయలుదేరును; పంటిచిగుళ్లు ఉబ్బు దల నంది నీలవర్ణముగల చారలను గలిగియుండును; పండ్లు బలహీనతను వహించును; ఉమ్మి అధికముగ నూరును, ఊపిరిగాలి దుర్వాసన గలిగినదిగ నుండును, జిగురుగ నుండెడి పంటిచిగుళ్లు త్వరలోనే పుండ్లగును. నోటిలోని గ్రంథులు పెద్దవగును; అంతట పాదరసము, చర్మములోను, నోటిలోను, పేగులలోను, మూత్రాశయములోను, గల గ్రంథుల వెంబడి వెలువడును; నరముల సంబంధమగు వణుకుదల, పట్లు తప్పి పోవుట, ఆరంభమగును; శుష్కించుట, సాగిలబడుట, తుదకు మరణము, తటస్థించును. ఈ పై లక్షణము లన్నియు, కొద్దిమోతాదులలో సైనను రససంబంధమగు నౌషధముల జాలకాలము వాడుటచే గనబడును.

అద్దములకు కళాయి చేయుటయందు దాని ఆవిరిని లోనికి బీల్చుటచే పనివారలకు నొకవిధమగు నరముల సంబంధమగు అస్వస్థత కలుగును. దీనివలన తలయును, హస్తముల యొక్కయు పాదములయొక్కయు స్నాయువులును, వణకుట పుట్టును,

రసమువలని శారీరకసంబంధ మగు మార్పులు వలయునన్న రసభస్మము (Calomel), హైడ్రార్జరీ కం క్రేటా (Hydrargyri cum Creta), పిల్యూలా హైడ్రార్జరీ (Pilula Hydrargyri) — వీటిని వాడుదురు. హైడ్రార్జరీ పెర్‌క్లోరైడ్ (Hydrargyri Perchloride), రెడ్ ఆక్సైడ్ ఆఫ్ మెర్క్యురీ Red Oxide of Mercury)—యివి కూడ వాడబడును; కాని యివి శరీరమందు విశేషమగు రోగుదలను బుట్టించును. రససంబంధమగు లవణములు జీర్ణాశయము నందును పేగులయందును మిశ్రితమయి, రక్తమునందు బ్రివేశించి, అందునుండి మూత్రము, మలము, చెమట, పిత్తము, మూలముగా వెలువడును. రసము రక్తమునందుండగ నందలి కొంతకు వ్యాధి సంబంధమగు జీవాణువుల నశింపజేయునని యూహింపబడుచున్నది.

వ్యాధియందు రసమును అధికముగ వాడుటచే కొన్ని దుష్ఫలితములు గాన్పించునుగాని, చాలమంది యనుకొనునట్లు రసముయొక్క క్రమముగ వాడుకవలన శరీ

రమునందు అపాయకరమైన ఫలితములు కలుగునని యెంచదగదు. రససంబంధమగు నౌషధముల జాగ్రత్తతో వాడుక చేసినయెడల బిడ్డలు ఆరోగ్యస్థితి నందుటయేగాక, స్థూలతను గూడ వహించియున్నట్లు, తెలియుచున్నది.

రససంబంధమగు నౌషధములు, లోని కిచ్చుటలో, ఏ క్రింది ఉపయోగములకై వాడుక చేయబడు చున్నవి:—

1. తీవ్రమగు వాపుదలను అణచివేయుటకును.

2. వాపుదలవలని స్రావములు మొదలగువాటిని శరీరము జీర్ణము చేసికొనునట్లు చేయుటకును.

3. కొఱుకు సంబంధమగు విషమునకు వ్యతిరేకముగ బనిచేయుటకును.

ఇంకను నితరవిధములగు వ్యాధిలక్షణములందును రససంబంధములు వాడుక చేయబడు చున్నవి. బిడ్డలయొక్క అతివిరేచనములును, మిగుల పట్టుదలతో గూడిన వాంతులును—ప్రతి గంటకును 1/10 గ్రా॥ రసభస్మము నిచ్చుటవలన దఱుచుగ కుదిరిక నందునట్లు తెలియుచున్నది. పెద్దవారలయందు 'పైత్యాధిక్యము' లేక 'పిత్తాశయత' యనబడెడి స్థితి, రసభస్మముయొక్కగాని పిల్యూలా హైడ్రార్జిరీ యొక్కగాని పూర్ణమైన మోతాదు నిచ్చినయెడల, క్రమపఱచబడును. ఈ రెంటిలో నేదియో యొకమందు నిచ్చుటవలన, పేగులయందలి రేగుదల కారణముల నన్నిటిని దొలగించి, కార్జముయొక్క భారమును దగ్గించుటనుగాని, పైత్యవాహికలయొక్క అమాధిక్యస్థితిని స్వస్థపరచుటగాని, కలుగ జేయును రసభస్మము విరేచనకారిగ బనిచేయుటకు కారణము కార్జమునకు చురుకుదనమును బుట్టించుట వలన గాదు; అది పేగులలోని మొదటిభాగమునకు రేగుదలను గలుగజేసి, పైత్యస్రావమును రక్తమునందు జీర్ణింపబడుటకు వ్యవస్థ లేకమునుపే—మలముగుండా వెలువరింప జేయును. రసభస్మము నిచ్చుట మూలమున విరేచనము లగుటచే రక్తప్రిచారమునం దదివఱకుండెడి పైత్యస్రావభాగము తగ్గుదల నొందును. రసభస్మము నిచ్చిన పిమ్మట విరేచనము యొక్క వర్ణము మారుదల నందుటకు కారణము — యీ ఔషధము, పేగులయందెల్లపుడు నుండెడి జీవాణువులవలన పైత్యస్రావము కుళ్ళునట్లు చేయుస్థితినుండి ఆటంకపఱచుట వలన యని తెలియనగును.

గుండెనంజానందు పెద్దమోతాదుల నిచ్చినయెడల రసభస్మము బలమైన మూత్ర ప్రకోపకారిగ బనిచేయును. దీనియొక్క వాడుకవలన నొకదినమునందే 10

పైంట్లు మూత్రము పెలుపడినట్లు డాక్టర్ లీచ్ గారు చెప్పుచున్నారు; అయినప్పటి కిని, దినమునకు 3 గ్రా॥ మోతాదులచొప్పున మూడుసారు లిచ్చుటచే రెండు దినముల పిమ్మట ఉద్భుత లక్షణములు గాన్పించినట్లు తెలియుచున్నది.

ఐరోపాఖండమునందలి డాక్టరులు టైఫాయిడ్ జ్వరముయొక్క ప్రారంభ స్థితియందు రసభస్మము నుపయోగించుటవలన దాని తరువాత గలిగెడి తీవ్రస్థితిని తగ్గింప గలుగుచుమని నమ్ముచున్నారు.

కొఱుకువ్యాధియందలి విషమునకు రససంబంధములు నిజమైనట్టియు ముఖ్యావశ్యకమైనట్టియు నౌషధములుగ నమ్మబడుచున్నవి. ఈ వ్యాధిసంబంధమగు పుండు (సవాయిపాకు) గట్టిబడిన స్థితియందు త్వరితముగ నేరససంబంధమగు మందుల నిచ్చిన యెడల నీవ్యాధియొక్క ద్వితీయగతియందు దానియొక్క స్వాభావికలక్షణములను గనపఱచ దనియును, నొకవేళ నీలక్షణములు గనుపడినను సాధుస్థితియందు మాత్రమే కనుపడుననియును, డాక్టరు హచిన్సన్ గారు నమ్ముచున్నారు.

ఈ మధ్యకాలమునందు జేయబడిన పరిశోధనలవలన నీయౌషధము రక్తప్రచారమునందు గలిసి, కొఱుకుపుండునకును వ్యాపించి, కొఱుకువిషమునకు బ్రత్యహితముగ బనిచేయునని బుజువు చేయబడినది.

కొఱుకుసంబధమగు పుండు మెత్తని స్థితియందుండినప్పుడు రససంబంధమగు నౌషధమును సేవించుట అపాయకరమైయున్నది ఈపుండు గట్టిపడిన పిమ్మట సాధ్యమైనంత త్వరలో రససంబంధౌషధమును సేవించుట ప్రారంభించి, పుండు యొక్క వాపును గట్టిదనమును అంతరించువఱకును వాడుచు నుండవలయును. నోటియందు ఉమ్మి ఊరుట మొదలగు రససంబంధమగు విషలక్షణములు కనబడకుండునట్లు మాత్రము జాగ్రత్తను బుచ్చుకొనుచుండవలయును. ఇందులకై రసమును, పిల్యూలా హైడ్రార్జిరీ సబ్‌క్లోరీడై కంపొజిటా (Pilula Hydrargyri Subchloridi Composita) మూలమునగాని, హైడ్రార్జిరీ కం క్రేటా (Hydrargyri cum Creta) మూలమునగాని, నిలుకడగా వాడినగును. పంటిచిగుళ్లియందు మార్పుదల కలిగినపుడుగాని, నోటియందు ఉమ్మియొక్క ఊరుదల అధికమయి నపుడుగాని దీనిని నిలుపు చేయవలయును. 1 గ్రాయిను రసభస్మమును $\frac{1}{4}$ గ్రాయిను నల్లమందుతో గలిపిగాని, 2 గ్రాయినుల పిల్యూలా హైడ్రార్జిరీని గాని, —దినమునకు రెండుసారు లియ్యనగును.

లోనికి మందు నిచ్చుటవలన నుపయోగించని స్థితియందు రససంబంధమగు ఆయింట్‌మెంటును శరీరముపై రుద్దుటవలన మంచి ఫలితములు కలుగవచ్చును. పొటాసియం అయొడైడ్ వలని చికిత్స ప్రయోజనకారిగ లేనట్టి స్థితియందు కొఱుకువ్యాధియొక్క తృతీయగతియందు యీ రుద్దుటమూలమున కొన్నివిషయములలో స్థిరమైన స్వస్థత కలిగినట్లు తెలియుచున్నది.

స్పిరిట్ దీపముపై రసభస్మమును గాచి దానియొక్క పొగను శరీరమున కావహించునట్లు చేయుటవలన జేసెడి చికిత్స ఆయాసకరమైనదియు అనిశ్చయమైనదియు నై యున్నది.

$\frac{1}{8}$ గ్రా॥ బైక్లోరీడ్ ఆఫ్ మెర్క్యూరీ (Bichloride of Mercury) ని $\frac{1}{8}$ ద్రాము జలములో గలిపి తుంటియొక్క స్నాయువులలోనికి వారమున కొకసారి చొప్పున 30 వారముల కాలము యింజక్టు చేసినయెడల వ్యాధి నివారణ నొందునని చెప్పబడుచున్నది. 1 గ్రా॥ యెల్లో ఆక్సైడ్ ఆఫ్ మెర్క్యూరీనిగాని రసభస్మమును గాని వాసలీన్‌లో గలిసి యిదేప్రకారము చేయవచ్చును. ఈ పద్ధతులన్నియు ఐరోపాఖండమునందు వాడుకలో నున్నవి. ఇంజక్షన్ పద్ధతివలన కుహుపుగా దేలుటయు కొన్ని విషయములలో మిగుల శీఘ్రను గలుగ జేయుటయు, దటస్థమగును గావున నీ చికిత్స ఆవలంబనీయము కాదు.

రససంబంధమగు చికిత్స యొక సంవత్సరమైనను విడువకుండ ననుచరణయుంచుచవలయును. పిమ్మట నొక సంవత్సరము కాలము (మధ్య మధ్య కొంచెము అవకాశములతో) వఱకు గూడ నిచికిత్సను జేయ నగును. ఈ వ్యాధిగ్రస్థుడు మూడు లేక నాలుగు సంవత్సరముల వఱకు వివాహము చేసికొనకుండుట మిగుల మంచిది. పై చెప్పబడిన దుర్గుణములు కనుపడినపు డెల్లను, మందును నిలిపివేయుట మూలముగ గాని మోతాదును విశేషముగ దగ్గించుట మూలమున గాని. ఔషధసేవనమును క్రమపఱచవలయును.

పుట్టుకతోడనె యుండియున్న కొఱుకువ్యాధికి హైడ్రాజరీ కంక్లోరేటాతో సమానమైన యౌషధము వేఱొకటిలేదు: ఇట్టిబిడ్డలకు దీని నెంతమాత్రమును సంశయము లేకుండగ సేవింపవచ్చును, కొఱుకుసంబంధమగు విషము శరీరమునం దున్నంత వఱకును, యీమందు యేమియు హానిని గలుగజేయ నేరదు: ఏలయన నీమందుయొక్క బల మంతయు నావిషముపై వినియోగపఱచబడును. బలహీనమైనట్టియు, శుష్కించినట్టియు బిడ్డలు కొఱుకువ్యాధిపీడితులై యున్నపుడు ఆమందుయొక్క పెద్దమోతాదు

లను భరింతురు; కాని, వ్యాధియొక్క తీవ్రత తగ్గినపిమ్మట మాత్రము యింత మోతాదులను భరింపజాలరు; కొంతకాల మశ్శిద్ధ జేసినపిమ్మట మఱల కొఱుకులక్షణములు స్పష్టముగ గాన్పించినయెడల మఱల పెద్దమోతాదులను భరింప జాలుదురు. ఒక ఆర్థ సంవత్సరము వయసుగల బిడ్డకు ½ గ్రా॥ మోతాదుగల హైడ్రార్జిరీ కం క్రేటాను దినమునకు మూడుసారుల చొప్పున మూడుదినము లిచ్చి, ఆటుపిమ్మట ప్రతి రాత్రి యును ½ గ్రా॥ చొప్పున నిచ్చుచు బిడ్డ అభివృద్ధి నొందుచున్నంత వఱకును నిట్లు యియ్య నగును.

రససంబంధ మగు హైడ్రార్జిరీ పెర్‌క్లోరీడ్ — ఈ సంబంధ మగు నౌషధములలో నెల్ల మిగుల విషకరమైయున్నది, దీనిని నిర్ణయింపబడిన మోతాదునకంటె నధికముగ దీసికొనిన యెడల,విశేషమగు విరేచనములు, జీవకళ తప్పుట, కొద్ది గంటల లోనే మరణమును గలుగును. జీవాణువుల నశింప జేయుటకు, దీనియొక్క 1 గ్రా॥ యిను ను 5 గాలనుల నీళ్లలో గలుప నగును. దీనితో గూడ పొటాసియం అయొడైడ్ కలిసిన నిక్కింది యౌషధయోగము కొఱుకువ్యాధి యందు బాగుగ బని చేయును.

హైడ్రార్జిరీ పెర్‌క్లోరీడ్ (Hydrargyri Perchloride)...		1½ గ్రా॥
పొటాసియం అయొడైడ్ (Potassium Iodide)	...	1½ డ్రా॥
జలము	...	12 ఔన్సులు

దీనిని బాగుగా గలిపి ½ ఔన్సు మోతాదు చొప్పున దినమునకు మూడు సారులు భోజనానంతర మియ్యవలయును.

హైడ్రార్జిరీ కం క్రేటా — Hydrargyri cum Creta

బూడిద నిలివర్ణములు గలిసిన వర్ణముగల పొడి; ఒక ఔన్సు పాదరసమును 2 ఔన్సుల సీమసున్నపు పొడితో గలిపి రుద్దుటవలన సిద్ధపడును; దీనికి గ్రే పౌడరు (Grey Powder) అని పేరు కూడ గలదు. దీనియొక్క ఉపయోగములు పైన జెప్ప బడియే యున్నవి.

మోతాదు — 1 గ్రా॥ మొ॥ 5॥ గ్రా॥; ఒక సంవత్సరము వయసుగల బిడ్డకు 1 గ్రా॥

పిల్యూలా హైడ్రార్జిరీ — Pilula Hydrargyri.

దీనియందు అతిమధురము గూడ గలిసియుండును;దీనికి బ్లూ పిల్ (Blue Pill) అను వాడుక పేరు కూడగలదు.

మోతాదు — 4 గ్రా॥ మొ॥ 8 గ్రా॥

అంగ్యుయెంటం హైడ్రార్జిరీ — Unguentum Hydrargyri.

దీనిని హైడ్రార్జిరీ ఆయింట్‌మెంట్ అనికూడ అందురు. ఇది నీలివర్ణమును వహించి యుండుటచే "బ్లూ ఆయింట్‌మెంట్" అను వాడుకపేరు కూడకలదు; దీనిని యొడలిపై రుద్దుటచే రసము లోని కావహించునట్లు చేయుట కుపయోగింతురు.

అంగ్యుయెంటం హైడ్రార్జిరీ కంపాజిటం — Unguentum Hydrargyri Compositum.

కొంచెముగా నీలివర్ణము కలిగి యుండును, పైన చెప్పబడిన హైడ్రార్జిరీ ఆయింట్‌మెంట్ 10 ఔన్సులును, 6 ఔన్సుల తేనెమైనమును, 6 ఔన్సుల ఆలివ్ ఆయిల్ ను, 3 ఔన్సుల హారతికర్పూరమును — గలిపి నూరిన యొడల నిది యగును.

గ్రంధులు వాపుదల నందినపుడును; కొఱుకుసంబంధ మగు మొటిమలు లేచినపుడును, దీనిని పైన మర్దన చేయ నగును.

హైడ్రార్జిరీ అయొడైడ్ రుబ్రం — Hydrargyri Iodide Rubrum.

దీనికి మెర్క్యూరిక్ అయొడైడ్ (Mercuric Iodide) అనియు, బైనైయొడైడ్ ఆఫ్ మెర్క్యూరీ (Biniodide of Mercury) అనియు, పేరులు గలవు. దీనియందు పొటాసియం అయొడైడ్ కూడ కలిసి యుండును.

మోతాదు — 1/32 గ్రా॥ మొ॥ 1/16 గ్రా॥ (మాత్ర రూపముగా)

అంగ్యుయెంటం హైడ్రార్జిరీ అయొడైడ్ రుబ్రం — Unguentum Hydrargyri Iodide Rubrum.

దీనికి, ఆయింట్‌మెంట్ ఆఫ్ రెడ్ అయొడైడ్ఆఫ్ మెర్క్యూరీ (Ointment of Red Iodide of Mercury) అను పేరు కూడ గలదు. పైన రాయుటకు మాత్రమే ఉపయోగింపనగును,

అంగ్యుయెంటం హైడార్జిరీ నైట్రేటిస్ — Unguentum Hydrargyri Nitratis.

దీనికి సిట్రిన్ ఆయింట్‌మెంట్ (Citrine Ointment) అని కూడ అందురు; కొంచెము పసుపువర్ణమును వహించి యుండును. పైన రాయుటకు మాత్రమే ఉపయోగించును; స్థానిక చురుకుదనమును బుట్టించును.

అంగ్యుయెంటం హైడార్జిరీ నైట్రేటిస్ డిల్యూట్ — Unguentum Hydrargyri Nitratis Dilute.

దీనికి పైనచెప్పబడినదానికే 1 ఔన్సునకు 4 ఔన్సుల వాసలీన్‌ను గలిపిన యెడల నిది యిగును. దీనిని గోరుచుట్టునకు పైన రాసి పలాస్త్రీని వేసినయెడల నయ మగును.

హైడార్జిరీ పెర్‌క్లోరిడ్ — Hidrargyri Perchloride.

దీనికి, పెర్‌క్లోరిడ్ ఆఫ్ మెర్క్యూరీ (Perchloride of Mercury) అనియు, కరోసివ్ సబ్లిమేట్ (Corrosive Sublimate) అనియు, పేరులు గలవు. నిర్వర్ణమైన ముద్దలుగాగాని తెల్లని పొడిగాగాని యుండును. కొద్దిమోతాదులలో నైనను నిది బలమైన విషముగ బనిచేయును.

మోతాదు— 1/32 గ్రా॥ మొ॥ 1/16 గ్రా॥ (జలములో గలిపి ప్రుచ్చుకొన నగును)

హైడార్జిరీ సబ్‌క్లోరిడ్ — Hydrargyri Subchloride.

దీనికి క్యాలోమెల్ (Calomel) అను వాడుకపేరు గలదు, తెలుగులో రస భస్మ మందురు; తెల్లని వర్ణమును వహించి బరువుగా నుండును.

మోతాదు — ½ గ్రా॥ మొ॥ 5 గ్రా॥

హైడాస్టిస్ — Hydrastis.

ఒకవిధ మగు చెట్టుయొక్క వేళ్లతో సంబంధించి చేయబడు నీ యౌషధము, జీర్ణాశయమునందలి కార్యక్రమమును సరిచేయుటకును, ఆమమును కెలిబుచ్చునట్టి అన్నివ్యాధులయందును స్వస్థతను గలుగజేయుటకును, వాడుక చేయబడుచున్నది. కార్జము మాంద్యతను వహించి యున్నపుడును, బుతుస్రావమునందు — నధికస్రావ మగుటగాని, తఱుచుగ నగుటగాని, లేక అధికకాలమువఱకు అగుటగాని యేర్పడి నపుడును, దీని నుపయోగింపనగును.

టింక్చర్ హైడాస్టిస్ — Tincture Hydrastis.

మోతాదు — 30 మి॥ మొ॥ 60 మి॥

హయోస్కామి — Hyoscyami.

ఈసంబంధమగు నౌషధములు, యీచెట్టుయొక్క ఆకులు, పువ్వులు, కొమ్మలు జాగ్రత్తగ నెండబెట్టబడిన పిమ్మట, వానినుండి తయారు చేయబడును.

దీనివలన బెలడోనాయందు వలెనే—సంధిగుణము, నోటియందు అరుదల, కనుపాపయొక్క విస్తరింపు, నిద్ర—కలుగును.

కొద్ది మోతాదులలో గుండెకు బలవర్ధకౌషధముగ బనిచేయును. మూత్రాశయము రేగుదలస్థితియం దుండినపుడుగాని, వాపుదలనందినపుడుగాని, యిది గుణమును గలుగజేయును. ఇది కొద్దిగా మూత్రప్రకోపకారిగ బనిచేయును. మూత్రాశయము అనవసరముగ కొద్దిపరిమాణముల మూత్రమును వెలువరచుటకు దఱుచుగ ముడుచుకొనుచుండెడి స్థితియం దుండినపుడు యిది ఉపయోగకారిగ నుండును.

బిడ్డలు దీనియొక్క పెద్దమోతాదులనైనను ధరింతురు, పెద్దవార లొకప్పుడు చిన్నమోతాదులనే ధరింపలేకుందురు; విరేచనకారులయొక్క పేగులను మెలిపేయు గుణమును దగ్గించి, మలమును వెలువఱుచుటకుగాను పేగులయొక్క కదలికలకు సహాయము చేయుచు నొప్పిరేపుదయిన నుండినయెడల సరిచేయును.

యాక్స్ట్రాక్ట్ హయోస్కామి — Extract Hyoscyami (Viride).

మోతాదు — 2 గ్రే॥ మొ॥ 8 గ్రే॥

టింక్చర్ హయోస్కామి — Tincture Hyoscyami.

ఆకుపచ్చ బూడిదరంగు గలిసిన వర్ణము కలిగి యుండును; ద్రవపదార్థము.

మోతాదు — ½ దా॥ మొ॥ 1 దా॥

అయొడొఫారం — Iodoform.

మెరయునట్టియు, పసుపువర్ణము గలిగినట్టియు, స్ఫటికములవలెనుండు పలుకులు; చాలకాలము లోని కిచ్చుటవలనగాని, గాయ ముండిన భాగములపై గట్టుటచే శరీరమునందు బ్రవేశించుటవలనగాని, జీర్ణక్రమమునకు భంగము కలిగి, ఆకలి మందగించి, తలత్రిప్పుడు ప్రారంభమయి, నాడి తీవ్రతను వహించి, నిద్రరాకుండ నుండి, శరీరపువేడిమి అధికమయి, మెదడునకు అస్వస్థత గలిగి—యీస్థితి క్రమముగ హెచ్చి దీర్ఘమయిన మత్తగలిగి, కొన్ని విషయములలో మరణముగూడ తటస్థమగును; ఇది విశేషప్రదేశమున ప్రయోగింపబడి యుండినయొడల యీలక్షణము లన్నియు నకస్మాత్తుగనే గనిపించవచ్చును; శరీరపువేడిమి 104 డిగ్రీలవఱకును వ్యాపించి, సంధిగుణము కనుపడి, ఊన్మాదస్థితి గలిగి, మూర్ఛ ప్రవేశించి, త్వరితముగనే మరణముకూడ గలుగవచ్చును. ఇతరపదార్థములతో జేర్చకుండ దీని నొక్కదానినే యుపయోగించిన యొడల విషలక్షణములు కనుపడనేరవని డాక్టర్ మూర్‌హౌఫ్‌గారు చెప్పుచున్నారు. అయొడొఫారం వలన విషఫలితములు గాన్పించినయొడల బైకార్బనేట్ ఆఫ్ పొటాష్ (Bicarbonate of Potash) ను దీనికి విరుగుడుగ లోని కియ్యవలయును.

సగమువంతు అయొడొఫారం కలిగియున్న సాల్యూషనులో జీవాణువులు విడిగానుంచబడినయొడల సజీవములుగనే యుండుననియును, మిగులచుర్బలమైన సాల్యూషనైనను శరీరపువేడిమిపై చీముతో గలసినప్పుడు జీవాణువులను మిగుల బలీయముగ నశింపజేయు ననియును, బరిశోధనలవలన దెలియుచున్నది.

అయొడొఫారమును లోని కిచ్చినపుడు, దీనిలోని భాగమైన అయొడిన్ శ్వాసకోశమార్గమునను మూత్రమార్గమునను వెలువరింపబడును; దీనివలన నాయా యవయవ భాగములయం దెంతమాత్రమును రేగుదలమాత్రము కాన్పించదు. శస్త్రవిషయములయందు దీనియొక్క కుళ్ళకుండజేయు గుణమును బట్టియే యిది యుపయోగింపబడుచున్నది; మెత్తనిపొడిని బైన జల్లినయొడల, కురుపులు, పుండ్లు, బొబ్బలు మొదలైన వాటియందు కుళ్లకుండజేయుటయేగాక స్వస్థపఱచుటయందును సహాయము చేయును. తొఱుకుసంబంధమగు పుండ్లపై, దీనియొక్క 1 పాలును 12 పాళ్ల ఫ్లెక్సిబిల్ కలోడియం (Flexible Collodium) లో గలిపి పైన రాయనగును.

కర్బాలిక్ ఆసిడ్ వలెనే యిదియు ప్రయోగింపబడిన స్థలములయందు నరములను బండబారునట్లు చేయు గుణము కలదు.

పేగులనుండి రక్తస్రావము కలిగి నప్పుడును, కొంకుపువ్యాధియొక్క తృతీయ గతియందును, కార్బజు పరిమాణమునందు హీనగతిని వహించినప్పుడయందును, పేగుల యందలి టేప్ వరం (Tape worm)ను నశింపు చేయుటయందును — దీనిని లోని కిత్తురు.

మోతాదు ½ గ్రా॥ మొ॥ 3 గ్రా (మాత్రారూపముగా)

[అయొడోఫారం — 8 వంతుల ఈతర్‌లోను, 14 వంతుల యూకలిప్టస్ ఆయిల్‌లోను, 10 వంతుల కలోడియం లోను, 60 వంతుల వాసలీన్ లోను, 95 వంతుల ఆల్కహాల్ లోను గలియును.]

అయొడోఫారం ఆయింట్‌మెంట్ — Iodoform Ointment.

¼ ఔన్సు అయొడోఫారంను 2¼ ఔన్సుల పారఫిన్ ఆయింట్‌మెంట్ (యెల్లో) లో గలిపిన నిది యగును.

ఇది క్రుళ్లకుండ జేయుటకును, కొంకుపువ్యాధి యందలి పుండ్లకు పైన రాయుటకును, నుపయోగింపబడును.

అయొడోఫారం గాజ్ — Iodoform Gauze.

అయొడోఫారంతో తయారు చేయబడిన గుడ్డ 100 కి- 5 వంతులు, 10 వంతులు, 20 వంతులు బలము కలిగినదిగ దయారుచేయబడును. దీనిని గ్లిసరీన్‌లోను నీటిలోను ముంచి కాలినస్థలములయందు వేసి పైన కాటన్‌వూల్‌ను వేసి కట్ట దగును.

అయొడిన్ — Iodine.

లోహసంబంధము కాంటియు, నల్లగ నుండి మెఱయుచు పొరలుగా నుండి పలుకులుగా నుండునట్టియు, ఘనపదార్థము; ఈసంబంధ మగునది పైన రాసినయెడల రేగుదలను బోగొట్టును; గ్రంథులయొక్క వాపుదలను బోగొట్టును. వాపుదల నందియున్న స్థలములపై దీనిని రాసినయెడల చీము పట్టకుండ జేసి కురుపులు తేల కుండునట్లు చేయును; క్రుళ్లకుండ జేయుటకు యిది బలీయ మగు నౌషధముగ నెంచబడుచున్నది.

దీర్ఘవ్యాపితమగు చీముతో గూడిన రొమ్ములపడిసెము సంబంధ మగు వ్యాధుల యందు అయొడిన్ యొక్క పొగను వాసనజూచుటవలన నుపయోగ ముండును. ఇందులకుగాను మామూలుగా నుపయోగించెడి కొర్విప్పవత్తులందు అయొడిన్‌ను గలిపి వెలిగించుటచే దీనియొక్క వాసన కలుగగలదు.

మూత్రాశయమునందు క్రుళ్లుసిలి యేర్పడియున్నయెడల దీనిని 1 కి 50 వంతుల జలముతో గలిపి పిచికారీ చేయుటవలన నాస్తిల నిలచిపోవును.

అయొడిన్ మిగుల బలమైనట్టియు, రేగుదలను గలుగజేయునట్టియు, విషమైయున్నది; దీనియొక్క ఉపయోగమువలన ఉన్మత్త మగు వాంతిబాధ, విరేచనములు, తలత్రిప్పట, మూర్ఛలు, తుదకు మరణమును గలుగును.

లోని కిచ్చుటకు అయొడిన్‌ను ఉపయోగించినయెడల జీర్ణాశయముయొక్క రేగుదల కలుగును; ఈ రేగుదల లేకుండగ దీనియొక్క ఉపయోగమును బొందుటకు గాను యింకుతో సంబంధించిన పొటాసియం అయొడైడ్ (Potassium Iodide) ను ఉపయోగింప నగును. నడుమునొప్పి యందును, స్నాయువులయొక్క నొప్పుల (Muscular Rheumatism) యందును 3 లేక 4 మినిముల టింక్చర్ అయొడిన్‌ను జిగురుతోడను నీటితోడను గలిపి యిచ్చినమీదట స్పష్టమైన గుణము గనుబడినట్లు డాక్టర్ కోట్స్‌గారు చెప్పియున్నారు.

లోని కిచ్చుటకుగాను సామాన్యముగ పొటాసియం అయొడైడ్ (Potassium Iodide) నుగాని, సోడియం అయొడైడ్ (Sodium Iodide) ను గాని, నియమించుదురు; కావున వాటివిషయమై గొన్ని వివరముల నిచ్చుట యుపయోగముగ నుండగలదు. ఆరోగ్యవంతున్న మనిషికి పొటాసియం అయొడైడ్‌ను కొద్దిమోతాదులలో నిచ్చినయెడల, అకలి అధికమై, శరీరముయొక్క తూనిక యును అధిక మగును. ఇది త్వరితముగనే జీర్ణింపబడి రక్తమునందు బహుశః సోడియం అయొడైడ్ రూపమున నుండును; మోతాదును హెచ్చింప జేయుచు నెక్కువ తఱుచుగ బుచ్చుకొనుట నారంభించినయెడల "అయొడిజం" అనబడు కొన్నిదుర్లక్షణములు గనిపించును. నోటియందు చిలుమురుచి ప్రారంభించి, ఉమ్మియొక్క ఊరుదల అతిశయమయి కంటియొక్కయు, ముక్కుయొక్కయు, గొంతుయొక్కయు, శ్వాసకోశములయొక్కయు, అవభాగములయందు రేగుదల లక్షణములు గనిపించి కనుఱెప్పలు ఉబ్బుదల నందును; నుదురును పండ్లును నొప్పుల నొందును; శరీరమునైన బొక్కలు లేచును; అకలి నశించును; వాంతి వచ్చు నట్లుండి విరేచనములును గలుగును; శుష్కంపు అధికమయి,

రోగి మిగుల శోషణము నంది, నీరసత విశేషమయి, గుండెసమీపమున ననగా యిరు పైపుల నుండెడి పరిక్ర—యెముకలకు మధ్యభాగమున కుర్రింగుచున్నట్టి చిత్తవృత్తిగలు గును; సంభోగశక్తి నశించిపోయి, మూత్రముయొక్క— బెలువడుట అధిక మయి, మగత కలిగి, క్షయవ్యాధి గనిపించవచ్చును. శరీరము నందలి గ్రంథు లన్నియు విశేష మగు చురుకుదనమును వహించి యెదురురొమ్మును వృషణములును తీణత నందును.

కొందఱు రోగులు కొద్దిమోతాదులలో సైనను నీ మందును ధరింపజాలమిచే పైపుర్లక్షణములు బెంటనే గానిపించును. కొందఱు రోగులు 1 లేక 2 గ్రెయిను లను బుచ్చుకొనినప్పుడే మిగుల బాధను బెందియున్న విషయములలో, 4 లేక 6 లేక 8 గ్రెయినులకు మోతాదును హెచ్చింప చేసినప్పు డెంతమాత్రమును అయాసము కలుగకుండ నుండి రని డాక్టర్ బ్రిన్టన్ గారు చెప్పుచున్నారు.

శరీరమునందు కురుపులు యేర్పడియున్న స్థితియందు బెలువడునట్టి అనారోగ్య కరమగు సార్వములను జీర్ణింపజేయు శక్తి అధిక మగునటుల గాని, అట్టి సార్వము లను అధికదర్వాకారము వహించునట్లు గాని, బేయుట దీనియొక్క— ఉపయోగ మై యున్నది. ఇందు జెప్పబడిన రెండవ ఉపయోగమునకై శ్వాసకోశసంబంధ మగు వ్యాధులయందు కఫమును బెలువడునట్లు బేయుట కీ మందు మిగుల నుపయోగించును.

శస్త్రమునకు వీలుకానట్టి అంతరావయవములయందలి రక్తనాళములయొక్క— వాపుదలల యందు, పొటాసియం అయొడైడ్ పెద్ద మోతాదులలో అనగా 20 గ్రె యినుల మోతాదులలో నుపయోగింపబడుచున్నది. వ్యాధిని బెందియున్న రక్త నాళముయొక్క— పొరలపై నిది బనిచేయుచు రక్తముయొక్క— పరిక్రుతసంబంధ మగు గుణములయందు మార్పును గలుగ జేయును.

బిరోపాఖండములో సైఫాయిడ్ జ్వరమునందు పొటాసియం అయొడైడ్ యొక్క— ఉపయోగమువలన జయప్రద మగు చికిత్సను బొందు చున్నట్లు తెలియు చున్నది.

పొదరసమువలన గాని సీసమువలన గాని శరీరము విషయుక్తమై యున్నపుడు పొటాసియం అయొడైడ్ వాటికి విరుగుడుగ బనిచేయగలదు. ఇదే విధముగ కొయికు వ్యాధియొక్క— తృతీయగతియందు కొయికువిషముపై నిది పనిచేసి దానిని నశింపు కొంద జేయును. కొయికుసంబంధమగు అస్వస్థతపై నిది త్వరితమైనట్టియు నిశ్చయ

మైనట్టియు గుణఫలితమును గనబఱచును. పంటి చిగుళ్లయొక్క వాపుదల హరించి పోవును; ఎముకలయొక్క వికారమగు పెంపుదల శీఘ్రగతిని అణగిపోవును; కాని, యిట్టి ఫలితములు కలుగుటకు గాను పొటాసియం అయొడైడ్‌ను పెద్ద మోతాదులలో ననగా 20 గ్రె॥ మొ॥ 40 గ్రె॥ వఱకు నియ నగును. ఆట్టి విషయములలో గొందఱు వైద్యులు 24 గంటలలోపల నొక ఔన్సును యిచ్చిన విషయములును గలవు; 4 సం॥ లకును 8 సం॥ లకును మధ్య వయసుగల బిడ్డలకు యెట్టిగుప్తఫలితములును గలుగకుండ 2 దార్యముల మోతాదులలో దినమునకు మూడుసారు లిచ్చినట్లు డాక్టర్ సెగూయిన్ గారు చెప్పుచున్నారు. ఇట్టి చికిత్సాపద్ధతి అమెరికాదేశమునందు వాడుకయున్నట్లు తెలియుచున్నది. ఇంత పెద్దమోతాదులు అవసరమైయున్న విషయములు బహు అరుదుగ దటస్థించును. ఈ ఔషధమువలన గుణములు బహుస్పష్టముగ గనబడినను దీనితోగూడ రససంబంధ మగు నౌషధముల సేవించినచో గాని యీ గుణములు నిలుకడగ నుండజాలవు.

పుట్టుకతోడనే నుండిన కొఱుకువ్యాధియందు, పాదరససంబంధ మగు నౌషధము వలెనే నిదియు కొఱుకువ్యాధియొక్క విషమును నశింపజేసిన పిమ్మట, శరీరము ఈమంచును ధరింపజాలదు. ఈ యౌషధము కొఱుకువ్యాధి యొక్క పారంభదశయం దేమియు బనిచేయజాలదు.

పొటాసియం అయొడైడ్‌ను మాత్రగా జేయుటకుగాను ముందుగా గొంచెము నీటితో గలిపి మెత్తని పేస్టువలె చేయవలయును. దీనిని పిమ్మట మాత్రియగుటకు వలసినంత అతిమధురము (Liquorice) యొక్క మెత్తనిపొడిని గలిపి మాత్రగా జేయనగును. ఆరు గ్రెయినుల పొటాసియం అయొడైడ్‌తో చేయబడిన యీ మాత్ర సామాన్య పరిమాణము గలదిగ నుండును.

టింక్చర్ అయొడిన్ — Tincture Iodine.

మిగుల నెర్రనివర్ణముగల దర్వపదార్థము; అయొడిన్ ½ ఔన్సు, పొటాసియం అయొడైడ్ ½ ఔన్సు, జలము ½ ఔన్సు—వీటి నన్నిటిని జేర్చి ఒక పైంటును అగునట్లుగా ఆల్కహాల్‌ను గలిపిన యొడల టింక్చర్ అయొడిన్ యేర్పడుచున్నది. వాపుదల స్థలములయందు పైన రాయనగును.

మోతాదు— 2 మి॥ మొ॥ 5 మి॥

లినిమెంట్ అయొడిన్—Liniment Iodine.

నల్లనైనట్టియు, యెరుపు బూడిద వర్ణములు గలిగినట్టియు, రంగుగల ద్రవ పదార్థము; అయొడిన్ $1\frac{1}{4}$ ఔన్సులు, పొటాసియం అయొడైడ్ $\frac{1}{2}$ ఔన్సు, జలము $\frac{1}{2}$ ఔన్సు—వీటి నన్నిటిని జేర్చి ఒకపైంటు అగునట్లుగా ఆల్కహాల్‌ను గలిపిన యెడల లినిమెంట్ అయొడిన్ యేర్పడుచున్నది. ఇది టింక్చర్ అయొడిన్ కంటె $4\frac{1}{2}$ రెట్లు అధికబలమైనది. రేగుదలను అణచివేయును. పైన రాయుటకు మాత్రమే ఉపయోగింపనగును.

అంగ్యుయెంటం అయొడిన్—Unguentum Iodine.

బూడిదవర్ణముగల ఆయింట్‌మెంట్; 25 భాగములలో 1 భాగము అయొడిన్ ఉండును. 20 గ్రా॥ అయొడిన్‌ను, 20 గ్రా॥ పొటాసియం అయొడైడ్‌ను, 60 గ్రా॥ గ్లిసరీన్‌తోడను 400 గ్రా॥ లార్డు (Lard) తోడను గలిపి నూరినయెడల ఆయింట్‌మెంట్ యేర్పడుచున్నది. వాపుదల భాగములను వారింపు నందజేసి, స్వస్థత పఱచును, రేగుదలను బుట్టించును.

పొటాసియం అయొడైడ్ — Potassium Iodide.

దీనియొక్క గుణములు పైన చెప్పబడియే యున్నవి. కొఱుకువ్యాధియందు దీని యొక్క ఉపయోగము విశేషమైయున్నది.

మోతాదు— 2 గ్రా॥ మొ॥ 20 గ్రా॥

ఇపికాక్ — Ipecac.

ఇపికాక్వానా చెట్టుయొక్క వేళ్ళతో జేయబడు ని యౌషధము అనగా ని వేళ్లయొక్క పొడిని పెద్దమోతాదులుగా నిచ్చినయెడల సరాసరి జీర్ణాశయమునందలి నరములపై బనిచేయుటవలన వాంతులను గలిగించును. ఏదైన విషప్రయోగమునందు వాంతికొరిక బనిచేయవలెనన్న నిది త్వరితముగ బనిచేయజాలదు గనుక దీని నుపయోగింపదగదు; కాని, బిడ్డలకు వచ్చు కింకవాయువునందును రొమ్ములపడిసెమునందును మిగుల నుపకారిగ నుండగలదు. కొద్దిమోతాదులలో ($\frac{1}{2}$ గ్రా॥) జీర్ణాశయమునందు స్రావము నధికపఱచి కార్జమునందలి పిత్తస్రావమునుగూడ హెచ్చింపజేసి, జీర్ణక్రమమునకు సహాయము చేయును; దీనిని సమానపరిమాణముగల పొటాసియం అయొడైడ్

తో గలిపియిచ్చినయెడల నొప్పితో గూడిన అజీర్ణవ్యాధియందు బనిచేయును. ఇంకను కొద్దిమోతాదులు అనగా 1 మినుము ఇపికాక్ వైన్ (Ipecac Wine) ను యిచ్చిన యెడల, గర్భవత్సంబంధ మగునట్టియు త్రాగుడు సంబంధమైనట్టియు వాంతులను గట్టించును.

పల్విస్ ఇపికాక్ కో — Pulvis Ipecac Co

దీనిలో 1 భాగము ఇపికాక్, 1 భాగము నల్లమందు, 8 భాగములు పొటాసియం సల్ఫేట్ ఉండును; కొంచెము పసుపువర్ణము గలిగిన పొడి; లోని కిచ్చుటవలన వెమటను బుట్టించి నొప్పిని బోగొట్టును, శ్వాససంబంధమగు వ్యాధులయందు తెమడను వెలిబుచ్చుటయేగాక అందుసంబంధమగు సాధ్యములు చక్కగ నున్నయెడల అధికముగ ద్రవపఱచి వెలువడుటకు సులభము చేయును. జిగటవిరేచనములు తీవ్రస్థితి వహించియున్నపుడు యిది బహు చక్కగ బనిచేయును; కొని పెద్దమోతాదులలో 20 గ్రా॥ నియ్యవలసి యుండును; రోగి పరుండియుండి ద్రవపదార్థములను లోనికి బుచ్చుకొనుట తగ్గించినయెడల నిది జీర్ణాశయమునందు యిముడగలదు. దీని యొక్క సామాన్యమోతాదులయందు వెమటను బుట్టించి జ్వరము తగ్గునట్లు చేయు గుణము కూడా గలదు.

మోతాదు— 5 గ్రా॥ మొ॥ 15 గ్రా॥

ఇపికాక్ వైన్ — Ipecac Wine.

దీనియందు షెరీ వైన్ కలిసి యుండును. కొంచెముగా బూడిదరంగుగ నుండెడి ద్రవపదార్థము.

మోతాదు— కఫహరముగ 10 మి॥ మొ॥ 30 మి॥; వాంతికొరిగ 4 దా॥ మొ॥ 6 దా॥, 1 సం॥ వయసుగల బిడ్డకు వాంతికొరిగ 1 దా॥ నియ్య నగును.

జాబరాండి — **Jabarandi.**

జాబరాండి నాబడు చెట్టుయొక్క—ఆకులతో నిసంబంధమగు యౌషధములు చేయబడును. ఈమందుయొక్క ఉపయోగమువలన వెమట అధికమయి, నోటి యందు ఉమ్మి ఊరుటయు వెక్కువయి, మూత్రమందు స్రవ్యము నధికము చేయును; పెద్దమోతాదుగ నుపయోగించినయెడల, కొంచెము కాలమయిన పిమ్మట వాంతి కొరిగ బనిచేసి, కనుపాపకు ముకుళితమును కలుగజేసి, కంటిచూపును దగ్గించును.

ఉబ్బసము, అతిమూత్రము, నంజు, రక్తమునందు మూత్రము గలిసినస్థితి— వీటియందు జాబరాండి ఉపయోగించును; బెలడోనా వలనను నల్లమంచువలనను విషపరియోగస్థితి సంభవించి నపు డిది విరుగుడుగ బని చేయును.

టింక్చర్ జాబరాండి — Tincture Jabarandi.

దీనిని తలనూనెలలో వేయుటచే తెండుర్రికలయొక్క— కుదుళ్లకు జొరుకును బుట్టించి తెండుర్రికల నభివృద్ధిచేయును.

మోతాదు— 30 మి॥ మొ॥ 60 మి॥; 24 గంటలలో నిచ్చుపరిమాణము ½ ఔన్సునకు మించరాదు.

జాలప్ — Jalap.

ఇది యొక చెట్టుయొక్క— వేళ్లతో జేయబడిన యౌషధము; ఇది బలమైన విరేచనకారి, నిళ్లవిరేచనము లగునట్లు చేయును. పేగులపైన రేగుదలను గలుగజేయుటచే విరేచనము లగునట్లు జేయును. ఈసంబంధ మగు నౌషధములందు పల్విస్ జాలప్ కో మాత్రమే పరిశుద్ధిముగ బని చేయును; తక్కినవాటియందు పేగులను మెలివేయు గుణము కలదు. ఒడ లంతయు నంజు గనుపడినపుడును, ఉదరభాగమునందు నంజు గనుపడినపుడును, దీని నుపయోగింప నగును. ఈ వ్యాధులయందు 1 దాక్షి మోతాదును ఒక టంబ్లరు నిళ్లలో గలిపియియ్యవచ్చును.

పల్విస్ జాలప్ కో — Pulvis Jalap Co.

వర్ణమునందు పల్విస్ ఇపికాక్ కో వలె నుండును; దీనిలో 5 భాగములు జాలప్, 9 భాగములు అసిడ్ పొటాసియం టార్టరేట్, 1 భాగము కొంతి — ఉండును.

మోతాదు — 20 గ్రా॥ మొ॥ 60 గ్రా॥

జూనిపర్ ఓలియం — Juniper Oleum.

నిర్వర్ణమైనట్టిగాని, కొంచెముగా పసుపువర్ణము కలిగినట్టి గాని, చమురు. కొద్ది మోతాదులలో, సాధువుగ జొరుకుదనమును బుట్టించి, జీర్ణమును క్షీణపఱచును; ఇది త్వరితముగ రక్తమునందు బ్రవేశించి, మూత్రగ్రంథులయందు చేరి, వాటికి

మిగుల బలీయముగ జొరుకును బుట్టించి, శరీరమునందు నంజు ఉండినయెడల అశేషయ మైన పరిమాణమున మూత్రమును వెలువఱచును. మూత్రపిండోపమునకై ఉపయోగించు ఔషధయోగములందు దీనినిగూడ గలిపినయెడల బాగుగ నుండును.

మోతాదు—½ మి॥ మొ॥ 3 మి॥

కైనో — Kino.

ఇది బలమైన ఆస్ట్రింజెంట్; అతివిరేచనములయందును రక్తస్రావములందును నుపయోగించును; ఇది యొక చెట్టుయొక్క మానుపై నరుకుటచే గలిగెడి రసము నెండబెట్టుటవలన నేర్పడెడి పొడి; లోహసంబంధమైన నౌషధములతో దీని నియ్యగూడదు.

మోతాదు—5 గ్రా॥ మొ॥ 20 గ్రా॥

పల్విస్ కైనో కో—Pulvis Kino Co.

దీనిలో కైనో పొడియును, నల్లమందును, దాల్చినచెక్కపొడియును, నుండును; దీనియందు రక్తస్రావమును నిలుపుజేయునట్టియు, నొప్పులను బోగొట్టునట్టియు, మగతను గలుగజేయునట్టియు, గుణములు గలవు.

మోతాదు—5 గ్రా॥ మొ॥ 20 గ్రా॥

లవండర్ ఆయిల్ — Lavender Oil.

లవండర్ చెట్టుయొక్క పుష్పములనుండి దీయబడిన దాదాపు నిర్వర్ణమైన చమురు; జీర్ణకారిగను, శరీరమునందలి యీడ్పును బోగొట్టునదిగను, బనిచేయును. 3 మినిముల యీచమురును చక్కరపైన వేసి లోని కిచ్చినయెడల శూలనొప్పిని బోగొట్టును.

మోతాదు— ½ మి॥ 3 మొ॥ మి॥

లైమ్ (నిమ్మ) — Lime.

నిమ్మపండు సంబంధ మగు నూనెయును, దీనియొక్క సైత్రోలును, వాటి యొక్కనువాసనకై యౌషధముల యందు వాడుక చేయబడును; కాని వేగులయందు

వాయుపూరితమై పీగులయందు మెలిపేయు నొప్పికలిగి యుండినపుడు నూనె యొక్క— 3 మి॥ మొ॥ 5 మి॥ వరకుగల మోతాదుల నుపయోగించుటవలన మిగుల గుణముగ నుండగలదు.

నిమ్మపండును లోలు తీయకుండగనే ముక్కలుగా గోసి కషాయముగ గాచి దీనిని చలిజ్వరముల కుపయోగింతురు. గౌట్ వ్యాధియందును స్కర్వీవ్యాధియందును నిమ్మరసముయొక్క ఉపయోగ మమితమై యున్నది.

లెమన్ ఆయిల్—Lemon Oil.

నిమ్మనూనె; కొంచెము పసుపుపర్ణము గలిగి సువాసనను గలిగియున్న నూనె; గాలికి ఆవిరియై పోవును.

మోతాదు — ½ మి॥ మొ॥ 3 మి॥

లిన్ సీడ్ — Linseed.

అగిసె (లేక అవిసె) విత్తులు మొరముగా నుండెడి పిండిగా గొట్టబడి, నీటిలో నుడుకబెట్టబడి, వేడిగా నున్నదానినే చీముపట్టియున్న కురుపులం మొదలగు వానికి గట్టవలయును. సామాన్యముగ భరింపగలిగినంత వేడిగ నుండిన దానినే గట్టవలయును గాని, మిగుల వేడిగ నున్న దానిని గట్టినయెడల బాధ అతిశయమయి అస్వస్థమును బిగదీయును.

ఉడుకబెట్టబడిన యీ పిండికట్టను యెప్పుడు కట్టవలయును? ఉదాహరణముగా గోరుచుట్టును దీసికొందము. దీనియొక్క ఆరంభమునందే యీ పిండికట్టను ప్రారంభించినయెడల గోరుచుట్టు పైకి దేలకుండగనే హరింపుకొందవచ్చును. లేదా చీముపట్టుట ప్రారంభించి వాపుదల అతిశయమయి యున్న స్థితియందును యీ పిండికట్టవలన చీము పైకి వచ్చుటకు వలయు సహాయమును జేయును; కాబట్టి యిట్టి వాటియొక్క అన్నిగతుల యందును అవిసె పిండికట్టు ఉపయోగముగ నుండును.

లిన్‌సీడ్ ఆయిల్ — Linseed Oil.

లిన్‌సీడ్ (అవిసె) విత్తులనుండి తీయబడెడి నూనెను శరీరముపై బిగిసిన భాగములయందు రాయుటవలన మెత్త నగును; లోని కియ్యరు.

లిథియం — Lithium.

లిథియం సంబంధ మగు లవణములు గౌట్ వ్యాధియం దుపయోగింపబడు చున్నవి; వీటియందు లిథియా కార్బనస్ (Lithia Carbonas) ముఖ్యముగ బనిచేయు నట్లు చెప్పబడుచున్నది; మూత్రకృచ్ఛ్రమునందు లిథియం లవణములను దీర్ఘకాల ముపయోగించుటవలన హరింపు నంద గల దని నమ్మబడుచున్నది.

లిథియా కార్బనస్ — Lithia Carbonas.

తెల్లని పొడిగ గాని, స్ఫటికాకారముగల చిన్ని పలుకులుగ గాని, యుండును; మూత్ర ప్రకోపకారి; ఆమ్లసితని మార్పుజేయును.

మోతాదు — 2 గ్రా॥ మొ॥ 5 గ్రా॥

లిథియా సిట్రస్ — Lithia Citras.

ఇదియు తెల్లని పొడిగనే యుండును; కార్బనేట్ పలెనే యిదియు బని చేయును.

మోతాదు — 5 గ్రా॥ మొ॥ 10 గ్రా॥ (విరివియగు నీటిలో గలిపి)

ఎఫర్ వెసెంట్ లిథియం సిట్రేట్ — Effervescent Lithium Citrate.

ఈ తెల్లని పొడియందు — లిథియం సిట్రస్‌యును, సిట్రిక్ ఆసిడ్‌యును, టార్టారిక్ ఆసిడ్‌యును, సోడియం బై కార్బనేట్‌యును, గలియును. లిథియం సంబంధ మగు నౌషధములలో నెల్ల నిది రుచి కింపైనదిగ నుండును.

మోతాదు ఔ 60 గ్రా॥ మొ॥ 120 గ్రా॥

లోబేలియా — Lobelia.

లోబేలియా అనగా ఇండియాదేశమునందలి పొగాకుగా జెప్పబడుచున్నది. దీని సంబంధ మగు నౌషధమును పెద్ద మోతాదులలో నిచ్చిన యెడల, వాంతులు విరేచనములు కలిగి, నీరసత పుట్టి, శ్వాసకోశములయొక్క కార్యకర్తమునందు తీవ్రత జనించి, గుండెయొక్క నడకయందును బలహీనత గలిగి, మరణము సంభవింప వచ్చును. ఊబ్బసమునందును రొమ్ములపడిసెము నందును దప్ప యితరవ్యాధులయం

దుపయోగింపబడదు. ఇది, మిగుల బలమైన కఫహారముగను, యీడ్పును బొగొట్టు నదిగను, బని చేయును.

కొద్ది మోతాదులతో నిది యొకప్పుడు పేగులయందు మలము కూడి యుండు టచే గలిగెడి నొప్పిని తగ్గింపవచ్చును. కోరింతదగ్గునందు నిది యుపయోగింప బడు చున్నది; చెమటను బుట్టించి మూత్రప్రకోపకారిగ గూడ బని చేయును.

టింక్చర్ లూబేలియా ఈతరిస్ — Tincture Lobelia Aetheris.

ఆకుపచ్చరంగు కలిగిన ద్రవపదార్థము; ఈ సంబంధ మగు నౌషధ మిది యొక్కటే.

మోతాదు — 5 మి॥ మొ॥ 15 మి॥

మెగ్నీసియం — Magnesium.

చీకటి ప్రదేశములయందుగాని రాత్రులయందుగాని ఫోటోగ్రాఫులను దీయు టకు తెల్లని వెలుతురు వచ్చుటకుగాను మెగ్నీసియం లోహమును గాల్చుదురు. ఇందు సంబంధ మగు లవణములు విరేచనకారులుగ బనిచేయును.

మెగ్నీసియా కార్బనస్ — Magnesia Carbonas.

ఇది జీర్ణాశయమునందలి ఆమస్థితిని బోగొట్టి సాధుమైన విరేచనకారిగ బని చేయును. ఇందు రెండువిధములు గలవు; ఒకటి బరువుగ నుండును; రెండవది తేలికగ నుండును. ఇందు బరుమైనదియే పై యుపయోగమునకై వాడుక చేయబడును.

మోతాదు—మఱల మఱల నిచ్చుటకు 5 గ్రా॥ మొ॥ 30 గ్రా॥; ఒకే మోతా దుగ నైనయెడల 30 గ్రా॥ మొ॥ 60 గ్రా॥

మెగ్నీసియా సిట్రస్ — Magnesia Citras.

దీనిని నీటిలో వేయగనే పొంగును. ఒకటి లేక రెండు పెద్దచెమిచాలతో దీసి, దీనిని ఒక టంబరు నీటిలో వేసి పుచ్చుకొనుటవలన, సాధువగు విరేచనకారిగ బని చేయును. నీరసస్థితిని వహించియున్న జనులు 20 చుక్కల టింక్చర్ జింజిబ్రిస్‌తో గూడ గలిపి పుచ్చుకొననగును. ఒక చిన్న చెమిచాకొలతగల దానిని నీటిలో వేసి పుచ్చు

కొనుటవలన, జ్వరగతులయందు జల్లదనమును బుట్టించును; ఈస్తితియందు 20 మిని ముల స్పిరిట్ ఈతర్ నైట్రిస్‌ను గూడ గలుపవచ్చును.

మెగ్నీసియం సల్ఫేట్ — Magnesium Sulphate.

లవణసంబంధమగు విరేచనకారులలో నిది యొక్కువనమ్మకముతో విరేచనము లగునట్లు జేయును. నిళ్లవిరేచనము లగునట్లు చేయును. సీసపు సంబంధమగు విష ప్రయోగములందు దీనిని విరుగుడుగ నుపయోగింపనగును.

మోతాదు—మఱుల మఱుల నిచ్చుటకు 30 గ్రా॥ మొ॥ 120 గ్రా॥; ఒకే మోతాదైన యెడల 2 డ్రా॥ మొ॥ 4 డ్రా॥

పెప్పర్ మింట్ ఆయిల్ — Peppermint Oil.

ఒకవిధమగు చెట్టునుండి తీయబడిన చమురు; నిర్వర్ణముగాని కొంచెము పసుపు వర్ణముగాని యుండును. ఇది బహు త్వరితముగనే జీర్ణింపబడి శరీరము నందు సాధువైన చురుకుదనమును బుట్టించును; వాంతి వచ్చునట్లుండు స్థితిని బోగొట్టును; ఉదరమునందు వాయువు కూడుకొని యుండినయెడల తొలగింపజేయును; జీర్ణకారిగ బనిచేయును. తలనొప్పియందు పైన రాయుటకు గూడ నుపయోగింప వచ్చును.

మోతాదు — ½ మి॥ మొ॥ 3 మి॥

ఆక్వా మెంతా పిప్—Aqua Menthae Pip.

77 మినిముల పెప్పర్‌మింట్ ఆయిల్‌ను 1½ గాలనుల నీటిలో గలుపుట వలన నేర్పడును; 1 కి 1000 భాగముల జలములో గలియును.

మోతాదు — 1 ఔన్సు మొ॥ 2 ఔన్సులు; 1 సం॥ వయసుగల బిడ్డకు 1 డ్రా॥

మెంతాల్ (పెప్పర్‌మింట్ పువ్వు) — Menthol.

మెంతాల్ క్రుళ్లకుండ జేయుటయందును, దానిని రాసిన స్థలములయందు నరములను బండబారునట్లు చేయుటయందును. నుపయోగించును. పిప్పిపన్ను యొక్క—

బెజ్జమునందు దీనిని ఉంచినయెడల పంటినొప్పిని బోగొట్టును; చర్మవ్యాధులయం దుపయోగించిన యెడల జీవాణువుల నశింపజేయును; లోని కిచ్చుటవలన కఫమును కెలిబుచ్చునట్టి గుణము కలదు.

మోతాదు — ½ గ్రా॥ మొ॥ 2 గ్రా॥

మెంతాల్ పలాస్త్రీ — Emplastrum Menthol.

1 ఔన్సు పసుపు వర్ణముగల తేనెమైనమును 7½ ఔన్సుల రెజిన్ (Resin) తో కరగబెట్టి, 1½ ఔన్సుల మెంతాల్‌ను వేసి కలియబెట్టుటవలన పలాస్త్రీవలె నగును. నొప్పులున్న స్థలములయందు దీనిని రాయుటమూలమున నుపయోగింప నగును.

కాడ్ లివర్ ఆయిల్ — Cod Liver Oil

చమురులలోని కెల్ల శ్రేష్ఠముగా జీర్ణము కాబడునది. కాడ్ లివర్ ఆయిల్ అయి యున్నది; ఇది కొంచెము పసుపువర్ణమును గలిగి యుండును; కాడ్ అనబడు చేప నుండి ఆప్పుడే తెలువఱచబడిన కొర్రమునుండి దీయబడిన చమురు; మనిషిని శుష్కిం పజేసెడి వ్యాధులయందు, యితర ఆహారమును జీర్ణింప జేయుటలో గూడ నిది సహా యము చేయును. కఫమును కెలిబుచ్చుటయందు పని చేయును. కొఱుకు, క్షయ, మొదలగు వ్యాధులందు యిది శరీరమునకు మిగుల బలమును గలుగజేయును. నర ముల సంబంధ మగు బలహీనతయందు గూడ కాడ్ లివర్ ఆయిల్ అయా అస్వస్థత స్థానములకు బలమును గలుగ జేయును.

జ్వరగతులయందుగాని, జీర్ణాశయముగాని పేగులుగాని రోగదల నందియున్న స్థితియందు గాని, దీని నుపయోగించ రాదు. క్షయవ్యాధియందు విశేష మగు శరీరపు బేడిమి ఉండియుండినపుడు దీనివలన నుపయోగము లేదు; కాని జీర్ణావయవములు స్వస్థతయం దుండినపుడు కొంచెముగా జ్వర ముండియొన్నను దీనిని వాడుకచేయ వచ్చును.

దీనిని పెద్దమోతాదులలో నిచ్చుటవలన నేమియు లాభము లేదు; అధికమైన పరిమాణము సాధువిరేచనకారిగ బనిచేయుచు, యొకప్పుడు జీర్ణాస్వస్థతను గలుగ జేసి, కార్జమునందు రక్తము గూడుకొను నట్లుగూడ జేయవచ్చును. దాని మోతా దులలో ప్రారంభించి దినమునకు మూడు పర్యాయము లిచ్చుచు, క్రమముగా ఏ మో

తాదును 4 గ్రాములకు హెచ్చింప జేయవచ్చును. మొదటి కొద్ది దినములలో నిద్రి పోవుటకు ముందుగా దీనిని వాడుక చేయనగును, పిమ్మట, భోజనానంతరము 1 లేక 2 గంటలకు దీని నియ్య నగును.

దీనియొక్క— అరుచిని బోగొట్టుటకు గాను అనేక విధములుగ దీనిని మార్పు చేసిన మందులు అమ్మబడు చున్నవి గాని, అట్టి మార్పులవలన దీనియొక్క— అసలైన గుణములు మార్పు నందవచ్చును గావున వాటిని మానుకొనుటయే యుచితము. మాల్ట్ తో గలిసిన కాడ్ లివర్ ఆయిల్ మాత్రము గుణము నిచ్చునదై యున్నది. దీనియొక్క— వాసనను భరింపజాలని వారు — నీళ్లు, పాలు, కాఫీ, వైన్ — వీటిలో యిష్టము వచ్చిన దానితో దేనితోనైనను బుచ్చుకొనవచ్చును. కొందఱు రోగులు దీనిని ఆయాసము లేకుండ తాగగలుగుదురు గాని, పిమ్మట గలిగెడి తేర్పులవలన మిగుల బాధ నొందుదురు. ఇట్టి విషయములలో వాసనగల పదార్థమును దేనినైనను గలుపుటవలన గుణముగ నుండు నని యెంచుట పొరబాటై యున్నది. ఇందులకుగాను, యీ ఆయిల్ ను నోటియందు పుక్కిలిబట్టి, నాలుకను నలుపైపులను దిప్పుటచే, నిది ఉమ్మిదర్పము తో గలిసి త్వరితముగా జీర్ణము నందును.

జీర్ణాశయమునం దిది యిముడుటకు యెట్టి మార్గమును గాన్పించనప్పుడు యీ ఆయిల్ ను మర్దన చేయుటవలన లోని కింకునట్లు చేయవలయును. వేడినీళ్లి స్నానము పిమ్మట 2 డ్రా॥ మొ॥ 4 డ్రా॥ వఱకు నొడలిపై మర్దన జేయనగును. బిడ్డలు శుష్కించుచున్న స్థితియం దిట్టి పద్ధతివలన మంచిగుణము కనుపించును.

కస్తూరి — Musk.

తిబెట్ దేశమునందలి కస్తూరిమృగ మనబడెడి జంతువుయొక్క— నాభియొద్ద నుండెడి యొక తిత్తినుండి స్రవించెడిదాని నెండబెట్టిన పిమ్మట, చిన్ననైనట్టియు క్రమత లేనట్టియు యెరుపు నలుపు వర్ణములు గలిగిన పలుకులుగా నేర్పడును; దీనికే కస్తూరి అని పేరు. నరములసంబంధమైన ఉద్రిక్తను వహించునట్టియు, రోగిని సొగిలబడ జేయునట్టియు, మాంద్యగతి నందింపజేయునట్టియు సాధు జ్వరగతులయందును, టైఫాయిడ్ జ్వరము నందును, యిది గుణమును గలుగజేయు నని ప్రతీతి గలదు. శ్వాస సంబంధమగు మెదడునందలి మధ్యస్థానమునకు జొరుకుదనమును బుట్టించును. హిస్టీరియా వ్యాధియందును, మూర్ఛలుగా వచ్చెడి వివిధమగు నస్వస్థతలయందును, నిది యుపయోగింపబడుచున్నది. ఇది విశేషధరను గలిగియుండుటచేత దీనియొక్క—

పూర్ణమైన గుణములను గనిపెట్టుట కంతగా నవకాశము లేకున్నది; స్వచ్ఛమైనది దొరకుటయు గష్టమై యున్నది.

మోతాదు — 5 గ్రా॥ మొ॥ 10 గ్రా॥

నట్‌మెగ్ (జాజికాయ) — Nutmeg.

సువాసన గలిగిన యీ జాజికాయ జీర్ణకారిగ బనిచేయును. కొద్ది మోతాదు లలో (10 గ్రా॥) నిది జీర్ణాశయమునందు జారరసమును స్రవింపజేసి జీర్ణతను గలుగజేసి, ఆకలిని బుట్టించును. జీర్ణకోశముయొక్క యింకను గ్రిందిభాగమునందలి వాయువును దొలగించి శూలనొప్పి మొదలగు బాధలను నివారణ నందింపజేయును. పెద్ద మోతాదులలో నిది మిగుల మత్తును గలుగజేసి మెదడునందు విషఫలితముల గని పింపజేసి, తల తిరుగుట, మూర్ఛ, మొదలగు దుర్గుణములను బుట్టించును.

మోతాదు—5 గ్రా॥ మొ॥ 15 గ్రా॥

నక్సు వామికా (విషముష్టి) — Nux Vomica.

నక్సు వామికాయును స్ట్రిక్‌నిన్‌యును తెలుగునందు విషముష్టి యనబడెడి యొకే చెట్టుయొక్క విత్తులనుండి జేయబడును; కాని, యీ రెండవది మొదటిదాని కంటె మిగుల బలీయమైనదై యున్నది.

పెద్దమోతాదు నిచ్చినయెడల నరముల సంబంధమగు అస్వస్థత యేర్పడి, స్నాయువులయందు పటుత్వము తప్పిపోయి, శ్వాసయందు అయాస మేర్పడి, ఉదర భాగమునందు బిగదీయుటవలనగాని శ్వాససంబంధమగు నరములయందు చచ్చు పడుటవలనగాని మరణము సంభవించును.

దీనియొక్క మితిదప్పిన ఉపయోగమువలన పరిశుద్ధరక్తనాళముల యందలి రక్తప్రిచార మధికమయి, మూర్ఛలు కలుగుటమూలమున స్నాయుపరిశ్రమ మధికమయి, రక్తమునందు ఆంగారకామ్లవాయువు (Carbonic Acid Gas) ప్రబలమయి, ధనుర్వాతమును బోలిన స్నాయువులయొక్క బిగిసికొనిపోవుట తటస్థించును. కాని ధనుర్వాతమునందువలె దవుడలు కఱచుకొనిపోవుటయందు ప్రారంభము కాక పోవుటయు, మఱియు దానికి భిన్నముగా నీ విషస్థితియందు పట్టువిడుపు లుండు

టయును, గలుగును. ఈవిషలక్షణము లొకప్పుడు మరణమును గలుగజేయవచ్చును; లేదా, శరీరమునకు తగినంత పటుత్వ మున్నయెడల నట్టితొందరను గలుగజేయక పోవచ్చును, పెద్దమోతాదులలోనైనను మనస్సు చివరవఱకును చలింపకనే యుండును.

కొద్దిమోతాదులలో వాడుకచేసినయెడల, కొంచెముకొలముపిమ్మట నింద్రియ జ్ఞానమును బలపఱచి యింద్రియములకు అసామాన్యమైన చురుకుదనమును బుట్టించును.

విషముష్టిసంబంధమగు నౌషధములు, శరీరమున కంతకును వ్యాపించెడి నరము లకు ముఖ్యస్థానమై యున్న వెన్నుపాము (Spinal Cord)పైన జురుకుదనమును బుట్టిం చుగుణమును గలిగియుండుటచే, నరముల సంబంధమగు నస్వస్థతలయం దుపయో గింపబడుచున్నవి. పక్షవాతమున, స్నాయువులను గదుపుటయందు మాత్రమే స్వాధీనము తప్పి, గిల్లినయెడల గాని నూదితో గుచ్చినయెడల గాని నొప్పిని బొందుటయందు శక్తి తప్పనట్టి విషయములలో, నిది ఉపయోగించును. శరీరము యొక్క సగభాగము నందే, అనగా యొక ప్రక్కనే, పక్షవాత మేర్పడిన స్థితియం చును, క్రింది భాగమునందే అనగా తుంటి క్రింద నుంచి పక్షవాత మేర్పడిన స్థితియందును, ప్రత్యేకించి కొన్ని స్థానములయందే యేర్పడిన నరములయొక్క చచ్చు పడిన స్థితియందును, స్ట్రిక్‌నిన్ మిగుల బనిచేయునట్టి యౌషధ మైయున్నది; కాని, యీ క్రిందివిషయములందు దీనిని వాడుక చేయగూడదు:—

1. అప్పుడే కొత్తగా యేర్పడిన వ్యాధియందును.
2. అస్వస్థతభాగమును వంచుటకు ప్రయత్నించినయెడల వంగని స్థితియం దుండినపుడును.
3. మెదడు అస్వస్థత నొందియుండి శిరస్సుయొక్క అస్వస్థతాలక్షణములు గనబడినపుడును.
4. అస్వస్థత నొందియున్న స్నాయువులు శుష్కించి మిగుల క్షీణత నొందియున్నపుడును.
5. విద్యుచ్ఛక్తి సంబంధమగు చురుకునకు (Electric Current) స్నాయు వులు కదలిక నొందనపుడును.

జీర్ణకోశముపై స్ట్రిక్‌నిన్ బహు గుణముగ బనిచేయును. పూర్ణముగ జేదైనది గనుక జీర్ణాశయముయొక్క సాధ్వస్థితిని వృద్ధిపఱచును, దానిని బలపఱచి, ఆకలిని హెచ్చుచేసి, జీర్ణము నభివృద్ధి పఱచును. పులితేర్పులు విచ్చుచు నుండెడి అజీర్ణ

వ్యాధియందును, జీర్ణాశయముయొక్క ఫారలు ఆమసితీయం దుండినపుడును, యిది మంచి బలవర్ధకౌషధముగ బనిచేయును. పేగులయందలి మలబద్ధమునకుగాను విరేచన కారులతో గలిపి యిచ్చుటవలన నిశ్చయమైన గుణము గనబడగలదు.

అజీర్ణవ్యాధియందు గాని పక్వాతస్థితియందు గాని యీ క్రింది యౌషధయోగము బాగుగ బని చేయగలదు.

టింక్చర్ నక్సు వామికా (Tincture Nux Vomica) ... 3 డ్రా॥

ఆసిడ్ నైట్రిక్ హైడ్రోక్లోర్ డిల్యూట్ (Acid Nitric Hydrochlor Dilute)... 5½ డ్రా॥

టింక్చర్ ఆరంటి (Tincture Aurantii) ... ... 4 డ్రా॥

ఇన్ఫ్యూజన్ జన్షన్ కో (Infusion Gentian Co) ... 10 ఔన్సులు

½ ఔన్సు మోతాదు చొప్పున దీసికొని 1 ఔన్సు జలములో గలిపి భోజనమునకు పూర్వము దినమునకు 3 సారు లియ్యవలయును.

మూత్రాశయమునకు స్నాయుపటుత్వము తగ్గినపుడును, సంభోగశక్తియందు నీరసత్వము కలిగినపుడును, నిది యుపయోగించ గలదు.

ప్రత్యేకసలములయందు నరముల యొక్క చచ్చుపడుట తటస్థించి నపుడు స్ట్రిక్నీన్ యొక్క 1/50 గ్రా॥ మొ॥ 1/20 గ్రా॥ ను నూదితో రక్తము లోనికి యింజక్టు చేయుట వలన గుణము గనబడును.

స్ట్రిక్నీన్ యొక్క వాడుకవలన మూత్రగ్రంథుల యొక్క రక్తనాళములు ముకుళీనము నంది, యిది పెలువడుటకు మార్గము బంధింపబడుటచే విషమస్థితి ప్రారంభము కావచ్చును. కనుక దీనియొక్క ప్రయోగమును జాగ్రతతో గాపాడవలయును.

దీనియొక్క వాడుకను పెద్దమోతాదులతో నెన్నడును ప్రారంభించరాదు. టింక్చర్ నక్సు వామికా (Tincture Nux Vomica)ను 10 లేక 12 మినిముల తోడగాని, యక్స్ట్రాక్టుయొక్క ½ గ్రా॥ తోడగాని, మోతాదును వేర్పఱచనగును. నక్సు వామికాకంటె స్ట్రిక్నీన్ యొక్క బలీయమైనది గనుక ½ గ్రా॥ స్ట్రిక్నీన్తో మరణము దటస్థమయిన విషయములుగూడ గలవు.

ఇందిర్రియస్థానములపైన నిది గనబఱచునట్టి శీఘ్రగ్రాహియైన చురుకుదనమునుబట్టి, హిస్టీరియావ్యాధియం దదివఱకే మిగుల రేగుదలను వహించియున్న యిందిర్రియావ యవములకు మఱింత యొత్తిడిని గలుగ జేయుటవలన అపాయకరము కావచ్చును గనుక, నీవ్యాధియం దిది యుపయోగించరాదు.

క్లోరల్ హైడ్రస్ను, ఆల్కహాల్ (సారాయి)ను విశేషముగ నుపయోగించి నందువలన గలిగెడి అస్వస్థతకు స్ట్రిక్నిన్ను విరుగుడుగ నుపయోగించ వచ్చును. స్ట్రిక్నిన్ వలన గలిగెడి విషమస్థితికి పెద్ద మోతాదులుగ ఆల్కహాల్ను ఉపయో గించుటయు బ్రియోజనకరముగ నుండగలదు. క్లోరల్, క్లోరోఫారం, ల వలన గలి గెడి విషమస్థితికి లెకర్ స్ట్రిక్నిన్ 2 లేక 3 మినిములను నూదిద్వారా రక్తము లోనికి యింజక్టు చేయనగును. దీనిని కొరపదార్థములతోడను, ట్యానిక్ ఆసిడ్, గ్యాలిక్ ఆసిడ్లతోడను, నుపయోగించరాదు.

విషముష్టివిత్తుల పొడి యొక్క మోతాదు — 1 గ్రా॥ మొ॥ 4 గ్రా॥

యక్ట్రాక్టు నక్సు వామికా లిక్విడ్ — Extract Nux Vomica Liquid.

బూడిద రంగుగల ద్రవపదార్థము; 110 మినిమల యందు $1\frac{1}{2}$ గ్రా॥ స్ట్రిక్నిన్ ఉండును.

మోతాదు — 1 మి॥ మొ॥ 3 మి॥

యక్ట్రాక్టు నక్సు వామికా సాలిడ్ — Extract Nux Vomica Solid.

బూడిద రంగును వహించి మెత్తగ నుండెడి పదార్థము.

మోతాదు — $\frac{1}{4}$ గ్రా॥ మొ॥ 1 గ్రా॥

టింక్చర్ నక్సు వామికా — Tiucture Nux Vomica.

110 మినిములయందు $\frac{1}{4}$ గ్రా॥ స్ట్రిక్నిన్ ఉండును.

మోతాదు — 5 మి॥ మొ॥ 15 మి॥

స్ట్రిక్నీన్ — Strychnine.

నక్సు వామికా నుండి తయారు చేయబడునట్టిదియే యగు కొరపదార్థము; గుణ ములకై నక్సు వామికా క్రింద జూడవలయును.

మోతాదు — 1/60 గ్రా॥ మొ॥ 1/15 గ్రా॥

లైకర్ స్ట్రిక్‌నిన్ హైడ్రోక్లోర్ — Liquor Strychnine Hydrochlor.
110 మిమిములలో 1 గ్రా॥ స్ట్రిక్‌నిన్ ఉండును; నిర్వర్ణమైన ద్రవపదార్థము.
మోతాదు — 2 మి॥ మొ॥ 8 మి॥

ఆలివ్ ఆయిల్ — Olive Oil.

ఆలివ్ ఫలములనుండి దీయబడిన పసుపువర్ణము గలిగినట్టి చమురు; ఒక ఔన్సు మోతాదులో దీనిని తీసికొనినయెడల, మెత్తనెనట్టియు బాధలేనట్టియు విరేచనము లగునట్లు చేయును; కొబ్బట్టి మలబద్ధమునందును, ఆసనముయొద్ద పుండునందును, పేగుల యందు పుండు గలిగియున్నపుడును, యిది మిగుల నుపయోగముగ నుండ గలదు. నల్లమందు యొక్క ఉపయోగములవలన మలబద్ధ మేర్పడినపుడు దీనిని సాధువగు విరేచనకారిగ నుపయోగింపవగును. "బ్లూపిల్"ను ఉపయోగించిన 12 గంటలపిమ్మట దీనిని 6 ఔన్సుల మోతాదుగా నుపయోగించిన యెడల పైత్యసంబంధమగు రాళ్లు (Gall Stones) కలుగుట నని తెలియుచున్నది.

దీనియొక్క మృదుత్వమును బట్టి దీనిని లినిమెంట్లు, పిండికట్లు, ఆయింట్‌మెంట్లు — వీటిలో గలుపుట నుపయోగింతురు.

మోతాదు — 2 డ్రా॥ మొ॥ 1 ఔన్సు.

ఓపియం (నల్లమందు) — Opium.

నల్లమందు యొక్క సామాన్య మగు మోతాదు నోటి యొద్దనుండి ఆసనము వఱకును జీర్ణకోశ మంతటి పైనయును బనిచేయును; సాధ్యము తగ్గిపోవుట వలనగాని పూర్ణముగ నాగిపోవుటవలన గాని, కొద్దికాలములోనే పెదవులు, నాలుక, గొంతు, యివి యన్నియు నారుదల నొందును; జాతరరసము యొక్క స్రవించుట నిలిచి పోయి, జీర్ణత మాంద్యమును వహించి, ఆకలి తగ్గిపోవును. పేగులయందలి స్రావ ములు గూడ కొనుకటి కంటె తగ్గుదలనొంది, కొంతకాలమునకు మలబద్ధ మేర్పడును. పరిశుద్ధర క్తనాళముల యందలి రక్తప్రసార మధికమయి, కనుపాపలు ముకుళితము లయి, నరముల సంబంధమగు కలత యేర్పడును; ప్రారంభమునందు మనశ్శక్తులకు ఆనందయుత మగు చురుకుదనము కలిగి, మనస్సునందు భావములు త్వరితగతిని బ్రవ

హించుచు, సాధుశైన మగతకు సమీపించిన మనోల్లాసమును గలిగి, కొంచెము కాల మువఱకు శాంతసిథిని వహించి, యీ స్థితినుండి మైకములోనికిని పిమ్మట నిదర్రలోని కిని నభివృద్ధి నొందును. నల్లమందు అలవాటయినవారల యందు దీని యందలి పర్రథమలక్షణము గనుబడకపోవచ్చును.

నిదర్రలేచిన పిమ్మట తలనొప్పి, చిత్తవైకల్యము, మనస్థిమితము లేకపోవుట— తఱుచుగ నీగుణములు పుట్టును.

పెద్దమోతాదులలో నుపయోగించినయెడల పైలక్షణములే మిగుల నుర్రిత గతి ననుసరించి యుండును; చురుకుదనమును వహించిన గతి స్వల్పకాలము వఱకు మాత్రమే యుండి, శీఘ్రముగ కునుకునిదర్రి పర్రవేశించి, యీగతినుండి వెంటనే పూర్ణనిదర్రలోనికి దిగి, శ్వాస క్రమతను దప్పియు మాంద్యతను వహించియు నుండి మోతాదు తగినంత పెద్దదై యుండినయెడల మూర్ఛయు దటస్థించును. విషతుల్య మగు మోతాదులలో నిదర్రి బహుత్వరితముగ వచ్చి చురుకుదనముతోగూడిన ర్రారంభ గతిని దెలిసికొనుటకు వీలే యుండదు; కనుపాపలు బలముగ ముకుళనము నొందును. మొదటగా శాంతతను వహించి యున్నట్టియు గుఱకతో గూడియుండి నట్టియు శ్వాస బలహీనమై కర్రమతను దప్పి యుండును. ముఖము నల్లనై యొడ లంతయు జల్లగను జెమటతో గూడినదిగను నుండును; మొదటగా పూర్ణము గను బలముగను నుండిన నాడి బలహీనమై త్వరితగతి నవలంబించును; మూర్ఛగతి మొదట నసంపూర్ణగ నుండి, కొంతకాలమువఱకు నిస్థితినుండి లేవగలిగిన స్థితి యం దుండినను, గర్రమముగా నిస్థిత విజృంభమునొంది, యేవిధమైన ప్రేరేపణవలనను రోగి తెలివి నందక, ముందుగా శ్వాసయొక్క నిలుపుదలవలనను పిమ్మట గుండె యొక్క నిలుపుదలవలనను మరణము కలుగును.

నల్లమందు, చర్మమునందలియు స్తనములయందలియు గర్రంథులనుండి కలుగు స్రావములను దప్ప, శరీరమునందలి తక్కిన యన్ని స్రావములను నిలుపు చేయును.

పెద్దమోతాదులలో మెదడునందు మాత్రమే మార్పులు కలుగును; యీపెద్ద మోతాదులను మఱల నిచ్చినయెడల మెదడు సంబంధమగు కర్రిందిభాగములు కూడ మార్పుజెందును; యీ సందర్భములం దొకప్పుడు మూత్రము బంధింపబడును; ఒడలు నను స్పర్శశక్తి తప్పిపోవును.

నల్లమందుయొక్క వాడుకవలన గలిగెడి — పర్రథమగతి యందలి మెదడు సంబంధమగు నుద్రేకితయును, ద్వితీయగతి యందలి నిదర్రయును — వేఱువేఱు

మనుష్యాలయందు వేఱువేఱు విధములుగ నుండును; ఇంతియగాక దీనిని వాడుక చేయు పద్ధతి ననుసరించియు నుండును. ఎట్లనగా, బలహీనమైనట్టియు సులభముగా గోపము వచ్చునట్టియు స్త్రీయందు మొదటి లక్షణము మాత్రమే కాన్పించి నిద్రరాకుండ నుండవచ్చును; మఱియు, పెద్దమోతాదు నిచ్చినయెడల నిద్ర బహుత్వరిత ముగ నావహించి మొదటి లక్షణము గనబడకనే యుండవచ్చును; ఒకవేళ గనబడినను బహునూత్నకాలము మాత్రమే వ్యాపించియుండును. నల్లమందును దినువాడు (నల్లమందు భాయి!) మోతాదును క్రమపరచుటవలన ద్వితీయగతి నొందకుండ ప్రథమ ఆనందగతినే దీర్ఘపరచుటకు వీలు కలదు. ఇందువలననే యీ దురభ్యాసమును వదలజాలక "నల్లమందు పిచ్చి"ని బడి యీ భ్రాంతృవర్గమువారు కొట్టుకొనుచుందురు.

నల్లమందు రక్తప్రచారమార్గమున మెదడునందలి అంతశ్ఛాగ బిలములయందు బ్రవేశించి నాటియొక్క సహజ వ్యాపారమునందలి చురుకుదనమును దగ్గించుట వలన నిద్ర గలుగుచున్నదని యిటీవల గొందఱు డాక్టరులు అభిప్రాయము నిచ్చియున్నారు.

నల్లమందుయొక్క ఉపయోగములు.

నిద్ర రాదగియున్న అన్ని సందర్భములయందును, ముఖ్యముగా నేదయిన బాధచే నిద్ర రాకుండ నుండినపుడును, నిద్రను గలుగజేయుటకు నల్లమందు సంబంధమైనవి మిగుల విశ్వసనీయములగు నౌషధములై యున్నవి; జ్వరగతులయందు విశ్రాంతి హీనమైన సంధిగుణము నందును, ఊనుగ్రస్తమైన వాపుదలల యందును, తాగుడు సంబంధమగు సంధిగుణమునందును, మతిభ్రమణమునందును, మనోవ్యాకులతయందును, నిది ఉపయోగించునగును.

బాధను బోగొట్టుటయందు యింత నిశ్చితమైనట్టియు, నింత క్షేమకరమైనట్టియు మందు మఱొకటి లేదు. తుంటినొప్పి, తలనొప్పి, నడుమునొప్పి, కడుపునొప్పి, కొఱుకు పుండునందలి నొప్పి, — వీటియందును, పైత్య సంబంధమైన రాళ్లు పెలువడునపుడును మూత్రసంబంధమగు రాళ్లు పెలువడునపుడును గలిగెడి బాధయందును, నిది ఉపయోగముగ నుండును. ఈ విషయములయందు మార్ఫియాను నోటిద్వారా లోని కిచ్చుటకంటె సూదిద్వారా లోనికి యించక్టుచేయుటవలన నెక్కువ గుణము నిచ్చును. కాని, రోగికి యిట్లు తఱుచుగ పిచికారీ చేసికొనుట అలవాటు కాకుండునట్లు జాగ్రత్తను బుచ్చుకొనవలయును; లేనిచో నిది దురభ్యాసము కింద నేర్పడును. నల్లమందును దినుట అలవాటును జేసికొనినందువలన గలిగెడి నష్టములను గూర్చి

విశేషముగ చెప్పనవసరము లేదు. ఇట్లు అలవాటు యేర్పడిన వారికి ఆ అలవాటును మాన్పుటకుగాను నల్లమందును అపిచేసి, 2 లేక 3 లేక 4 దినముల వఱకును అల్కహాల్‌ను పెద్ద మోతాదులలో నిచ్చి, నల్లమందుయొక్క మాంద్యతయును దాని యెడల తృష్ణయును అణగిపోవువఱకును దీని నిచ్చుచు క్రమముగా దీనిని గూడ మాన్పవలయును. నల్లమందు అలవాటుపోయి తాగినడు అలవాటు గాకుండునటుల మాత్రము జాగ్రత్తను బుచ్చుకొనవలయును.

నల్లమందుయొక్క ఉపయోగమువలన దగ్గును మాన్పవచ్చును. విశేషముగ తెమడ వచ్చుచుండెడి దగ్గునందు దీని నుపయోగించరాదు; తెమడ విశేషముగ పెలువడకుండ నుద్రిక్తమైన దగ్గ వచ్చుచుండెడిస్థితియందు మాత్ర మిదియొక వరముగ నెంచవచ్చును.

ఉద్రిక్తమగు వాపుదల లుండియున్న స్థితియందు నది మిగుల గుణము నిచ్చును అస్వస్థతాకాలపరిమాణమును గూడ తగ్గించును; కాని, దీనియొక్క ఉపయోగము వలని ఫలితమును జాగ్రత్తతో గమనించుచు మఱియు వాడుక చేయవలయును.

దీనియొక్క ఉపయోగమువలన పేగులయొక్క కదలిక తగ్గిపోవుటచే, పేగులయొక్క వాపుదలలయందుగాని పేగులనుండి కలుగు రక్తస్రావములందుగాని మిగుల గుణముగ నుండగలదు.

అతిసారములవలన పేగులయం దస్వస్థత యేర్పడిన విషయములలో, పేగులకు కారణ పదార్థమును విరేచనకారి నుపయోగించుట వలన దొలగింప జేసి, నల్లమందు నుపయోగించిన యెడల గుణ మియ్య గలదు; గ్రహణివిరేచనములయం దిది మిగుల నుపయోగము.

బిడ్డలకు నల్లమందు సామాన్యముగ సరిపడదు; వైద్యుడు తాను కొత్తగ పైద్యమును బారంభించిన మొదటి కొద్ది సంవత్సరములలో సంవత్సరము లోపు వయసుగల బిడ్డలకు నల్లమందు సంబంధ మగు మందుల నియ్యకుండ నుండుట మంచిది. గౌట్ వ్యాధియందును మూత్రగ్రంథులయొక్క తీవ్రదశ యందును నల్లమందును వాడుక చేయగూడ దని చెప్పుదురు; కాని, డాక్టరులయొక్క అనుభవమువలన రక్తమునందు మూత్రము గలిసియున్న స్థితియందు మార్ఫీన్‌ను నూదితో రక్తములోనికి యింజక్టు చేయుటవలన నుపయోగకరముగ నుండునట్లు తెలియుచున్నది. అతిమూత్ర వ్యాధియందు మూత్రముతో పెలువడు చుండెడి చక్కెరను నల్లమందుయొక్క ఉపయోగమువలన తగ్గింప నగును.

కొందఱు ప్రకృతిఫలితముగ కొద్ది మోతాదులను భరించుటకే బహు శ్రమ పడుదురు; తలనొప్పి, వాంతి వచ్చున ట్లుండుట, ఉద్రిక్తమైన దురద— వీటి నాశక పరిమాణములుగ బొందుదురు. నల్లమందు అలవాటయినవారలు పెద్ద మోతాదులనే అనర్గళముగ నెట్టి శ్రమయును గలుగకుండ బుచ్చుకొందురు.

ఓపియం (నల్లమందు) యును, మార్ఫీన్ (Morphine) యును నొకే తరగతివి గాని యీ రెంటికి నుండు భేదముల నిక్రింద వివరించడ మయినది.

1. ఓపియం కంటె మార్ఫీన్ చికిత్సావిషయమున 6 రెట్లు బలీయమైనది; అనగా 1 గ్రా॥ మార్ఫీన్‌కు చికిత్సాసందర్భమున 6 గ్రా॥ ఓపియం సమానముగ నుండును.

2. స్నాయువులను ముడుచుకొనునట్లు చేయుటయందును మలబద్ధగుణమును బుట్టించుట యందును ఓపియం కంటె మార్ఫీన్ తక్కువ బల మైనది.

3. స్వేదమును బుట్టించుటయందు ఓపియం కంటె మార్ఫీన్ తక్కువ బల మైనది.

4. ఉద్రిక్తమగు వాపుదలలయందు, ముఖ్యముగా నుదరభాగమందలి వాటిలో—ఓపియం కంటె మార్ఫీన్ తక్కువ ఉపయోగమై యున్నది.

5. ఉద్రేకతను, తలనొప్పిని, వెగటును బుట్టించుటయందు ఓపియం నందు కంటె మార్ఫీన్‌యందు తక్కువ అస్పదము కలదు.

6. నిద్రను బుట్టించుట యందును, నొప్పిని బోగొట్టుట యందును, ఓపియం కంటె మార్ఫీన్ నిశ్చయముగ నెక్కువ బలమును కలిగినదై, దురదను బుట్టించుట యందును, మూత్రమును బంధించుట యందును, గూడ నెక్కువ అస్పదమును గలిగి యున్నది.

మార్ఫీన్‌ను రక్తములోనికి యింజక్టు చేయుటవలన సామాన్యముగ గలిగెడి అపాయకరచిహ్నములను దొలగించుటకుగాను దీనియొక్క ప్రతి మోతాదునకును 1/100 గ్రా॥ ఆట్రొపీన్ (Atropine) ను గలుప నగును; ఈ పద్ధతిని యింజక్టు చేయుట ఎ $\frac{1}{6}$ గ్రా॥ మొ॥ $\frac{1}{4}$ గ్రా॥ మోతాదుకంటె హెచ్చుగ మార్ఫీన్‌ను ఉపయోగించరాదు.

మందుగా నుపయోగించుటకు గాను పర్షియాదేశమునందలియు ఇండియాదేశమునందలియు ఓపియం కంటె తుర్కస్థానమునుండి వచ్చెడి ఓపియం శ్రేష్ఠమైనదై యున్నది.

ఓపియం మోతాదు — $\frac{1}{2}$ గ్రా॥ మొ॥ 2 గ్రా॥

యక్ట్రాక్టిక్టు ఆఫ్ ఓపియం — Extract of Opium.

1 పాను ఓపియం $\frac{1}{2}$ పాను అగునంతవఱకును గాచబడి తయారు చేయబడి నలుపు బూడిద రంగులు గలిసిన, ఘనపదార్థము; ఇది మిగుల బలమైనది; కాని, చురుకుదనము నందు బలహీన మైనదని చెప్పబడుచున్నది.

మోతాదు — $\frac{1}{4}$ గ్రా॥ మొ॥ 1 గ్రా॥

లినిమెంట్ ఓపియం—Liniment Opium.

టింక్చర్ ఓపియం 1 భాగమును సోప్ లినిమెంట్ 1 భాగమును ఉండును; పైన రాయుటకు మాత్రమే ఉపయోగింప నగును; లోని కియ్యరాదు; నొప్పిని బోగొట్టును.

టింక్చర్ ఓపియం—Tincture Opii.

నలుపు యెరుపు బూడిద వర్ణములు గలిసిన ద్రవపదార్థము; 15 మినిముల యందు 1 గ్రా॥ ఓపియం ఉండును, దీనికే లాడనం (Laudanum) అను పేరు కూడ గలదు; అరద్రాము మోతాదులో సామాన్యముగ నిద్రను బుట్టించును; మత్తును గలుగ జేసి నొప్పినిగూడ బోగొట్టును.

మోతాదు—మఱల మఱల నిచ్చుటకు 5 మి॥ మొ॥ 15 మి॥; ఒకేమోతాదుగ నిచ్చుటకు 20 మి॥ మొ॥ 30 మి॥

పిల్యూలా ఇపికాక్ కం సిల్లా — Pilula Ipecac cum Scilla.

ఇందులో 100 కి 5 వంతులు ఓపియం ఉండును; ఘనపదార్థము; దీనియందు పిల్యూలా ఇపికాక్ కో గూడ గలిసియుండును; మత్తును గలుగ జేయుటకును, కఫమును వెలిబుచ్చుటకును, ఉపయోగించును.

మోతాదు — 4 గ్రా॥ మొ॥ 8 గ్రా॥

పిల్యూలా ప్లంబి కం ఓపియో —Pilula Plumbi cum Opio.

బూడిద నలుపు రంగులు గలిసిన ముద్దగా నుండును; 100 కి 12½ వంతున ఓపియం యును, లెడ్ అసిటేట్ యును, గలియును; ఆస్ట్రింజెంట్ గను మత్తత గలుగ జేయునదిగను బని చేయును.

మోతాదు—2 గ్రా॥ మొ॥ 4 గ్రా॥

[పల్విస్ కేంఫొరేటస్ ఆరొమేటిక్ కం ఓపియం, పల్విస్ ఇపికాక్ కో, పల్విస్ కైనో కో—వీటియందుగూడ ఓపియం కలియును.]

టింక్చర్ క్యాంఫర్ కో — Tincture Camphor Co.

దీనికి ప్యారిగారిక్ (Paregoric) అనియు ప్యారిగారిక్ యెలిక్సిర్ (Paregoric Elixir) అనియు పేరులు గలవు; ఒక దార్శమునందు ¼ గ్రా॥ ఓపియం ఉండును. నొప్పిని బోగొట్టునదిగను, కఫమును పెలిబుచ్చునదిగను, చురుకు దనమును బుట్టించునదిగను, బనిచేయును; ఎర్రని వర్ణముగల దర్శవపదార్థము.

మోతాదు — ½ దార్శ॥ మొ॥ 1 దార్శ॥ ఒక సంవత్సరము వయసుగల బిడ్డకు 4 మి॥ ఓపియం గలిసియున్న దర్శవపదార్థములలో బిడ్డలకు శ్రేమకరముగ నియ్యదగిన దిది యొక్కటియే.

హార్డు పేరఫిన్ — Hard Paraffin.

నిర్వర్ణ మైనట్టియు, మెరయు నట్టియు, మైనమువలె గనబడునట్టియు, విశేష మగువేడిమి (130° — 135°F) కిగాని కరుగనట్టియు, ముద్దవలె నుండునది; వాసన యుండదు; నీటిలో గలియదు. ఆయింట్‌మెంట్లను జేయుటయందు గలు పుట కుపయోగింతురు.

లిక్విడ్ పేరఫిన్ — Liquid Paraffin.

పరిశుభ్ర మయినట్టియు, నిర్వర్ణ మయినట్టియు, మెరపు లేనట్టియు, చమురు వలె నుండెడి దర్శవపదార్థము; అమపర్శదేశముల యందు ఆల్టరేటివ్ గను సెడెటివ్ గను బనిచేయును;

సాఫ్టు పేరఫిన్ — Soft Paraffin.

తెల్లనై నట్టిగాని పసుపురంగు గలిగినట్టిగాని అర్ధదర్శవ పదార్థము; మెరు పును గలిగి, మెత్తనై యుండును. నిలువ యుంచుటవలన దుర్వాసనను బొందు

టకు తక్కువ ఆస్పదమును గలిగి యున్నది. రేగుదలను బుట్టించునట్టిగాని, మార్పు దలను జెందునట్టిగాని, గుణములు దీనియందు లేకుండుటం జేసి ఆయింట్‌మెంట్లలో నుపయోగించుటకు వీలైనదై యున్నది. కొద్దివేడిమికి మాత్రమే కరగు గుణము దీని యం దుండుటచేత నొడలిపై నుపయోగించుటవలన గరగి పైనగట్టిన గుడ్డలకు అంటు కొనును. ఇట్టి లోపము గలుగకుండ నుండుటకుగాను దీనిని హార్డ్‌పేరఫిన్‌తో గలుప నగును. ఈ రెండును గలిసినది ఆయింట్‌మెంటునందు పరిశుభ్రముగ బనిచేయును. క్రుళ్ళికుండ జేయుట కుపయోగించు ఆయింట్‌మెంట్ల యందు (అనగా కార్బాలిక్ ఆసిడ్, బొరాసిక్ ఆసిడ్, సాలిసైలిక్ ఆసిడ్, యూకలిప్టస్, మొదలగు వాటి యందు) దీని నుపయోగింతురు.

పెప్సిన్ — Pepsin.

పంది, గొఱ్ఱె, దూడ—వీటియొక్క ఆరోగ్యస్థితియం దున్న జీర్ణాశయము నందలి ఆమసంబంధమగు పొరలనుండి తీయబడిన తేలికగు-కొంచెము పసుపు బూడిద వర్ణములు కలిగిన—పొడి; ఈ పొడి యొకప్పుడు తెల్లగనూడ నుండ వచ్చును; కొంచెము వాసనగా నుండును; ఈ వాసన ధరింప దగనిదిగా నుండును.

మనిషియొక్క జీర్ణాశయమునందు గలిగెడి జాఠరరసమునందు పెప్సిన్ కలిసి యుండును; ఏ కారణము వల్ల నైనను యీ జాఠరరసముయొక్క స్రవింపు తగ్గి పోయిన యెడల పెప్సిన్ ను ఉపయోగింప నగును; పెప్సిన్ రకములలో పెప్సిన్ పోర్సి (Pepsin Porci) అనబడునది శ్రేష్ఠమై యున్నది; ఇది జీర్ణాశయమునందు సారజనక సంబంధమగు నాహారపదార్థములను (అనగా, మాంసము, చేపలు, గుడ్లు, మిగడ, పెన్న, గోదుమలు మొదలగునవి) జీర్ణింప జేయుటయందు సహాయము చేయును. దీనిని పెద్దమోతాదులలో వాడుకచేయ నవసరములేదు; మలము పెంబడి జీర్ణము కానట్టి పదార్థములు పెలుపరింప జేయబడుచు బిడ్డల కతి విరేచనము లగు చున్న యెడల నిది ఉపయోగకరముగ నుండగలదు; పూర్ణమైన జీర్ణత నొందని విషయ ములలో గలుగు వాంతుల యందును నిది ఉపయోగింప గలదు. ఆహారములయందు దీనిని గలుపుటవలన ఆహారముయొక్క రుచి చెడిపోవును. కనుక నట్టి పనిని జేయ గూడదు. 5 గ్రా॥ పెప్సిన్ కు 1 గ్రా॥ కెఫీన్ ను గలిపి యిచ్చినయెడల పెప్సిన్ యొక్క చురుకుదనము బలీయమగును.

మోతాదు—5 గ్రా॥ మొ॥ 10 గ్రా॥

పెప్సిన్ వైన్ — Pepsin Wine.

పెప్సిన్ 3 భాగములు, డైలూట్ హైడ్రోక్లోరిక్ ఆసిడ్ 3 భాగములు, షెరీ వైన్ 60 భాగములు—కలిసి యుండును; ఇవి యన్నియు 2 దినములు కలిసి యున్న పిమ్మట వడపోయ వలయును.

మోతాదు—భోజనముతో 1 దా॥ మొ॥ 2 దా॥

ఇన్‌గ్లూవిన్ — Ingluvin.

కోడియొక్క జీర్ణాశయమునుండి తయారు చేయబడిన పెప్సిన్ వంటి పొడి; గర్భవత్సంబంధమగు వాంతులను నిలుపుచేయుటకు ఇది ముఖ్యముగా నుపయోగింప బడును.

మోతాదు—5 గ్రా॥ మొ॥ 20 గ్రా॥

ఫాస్ఫరస్ — Phosphorus.

కొద్ది మోతాదులలో నిది నరములసంబంధమగు శరీరభాగమునకు బలవర్ధ కౌషధముగను చురుకుదనమును బుట్టించునదిగను బనిచేయును; మనశ్శక్తులు చురుకును వహించి, రక్తప్రిచార మధికమయి, నాడి తీవ్రతను గలిగియుండును; శరీరపు వేడిమి గూడ అధికమగునని చెప్పబడు చున్నది, మాత్రము నంబలి వ్యర్థపదార్థము లధిక మగును; ఆకలి యధికమగును. చాలకొల మయిన పిమ్మట నెముకలయందు గూడ మార్పు కలుగును; జీర్ణమైన యెముకభాగములు గట్టిపడి స్వస్థతని బొందును.

పెద్దమోతాదులలో, వాంతులు, విరేచనములు, ధాతునష్టము, మామూలు విష చిహ్నములును గన్పించును; మోతాదును దీసికొనిన చాలసేపైన పిమ్మట నే యీ లక్ష ణములు గనబడ వచ్చును. ఈ దుర్లక్షణములు నిలిచిపోయి, నెమ్మది కలిగినట్లుగనే యుండి, పిమ్మట గుండెయొక్క దుర్బలత, కామాలవ్యాధి, రక్తస్రావములు, మూర్ఛలు కలిగి, మరణము తటస్థింప వచ్చును.

అస్వస్థతను పొందియున్న నరముయొక్క బలహీనతను పూర్తి పఱచుటకుగాను తలనొప్పియందు దీని నుపయోగింతురు; ఈ ఔషధము వలన నొకప్పుడు మేలు కలు గ వచ్చును; ఒకప్పుడు గుణము కనుపడకను పోవచ్చును. విశేషముగ మనఃపరి

శక్తిమను జేయుటవలన మొదడునకు గలిగెడి అలసటను బోగొట్టుటకు గాను యిది మిగుల ఉపయోగ మయినది. నపుంసకస్థితియందు తత్సంబంధ మగు అవయవముల పై బనిచేయుటచే నుపయోగించును. దీనిని చర్మవ్యాధుల యందును నుపయోగింతురు.

దీర్ఘవ్యాపిత మైన పాండువ్యాధి యందు ఫాస్ఫరస్ యొకప్పుడు ఉపయోగమై ఁ ండవచ్చును. రికెట్సు వ్యాధియందు యిది మిగుల గుణము నిచ్చునని డాక్టర్ కసోవిజ్ గారు చెప్పుచున్నారు; ఎముకలకు బలము చాలక, నిలు చుండుటకు గాని సరిగా గూర్చుండుటకు గాని శక్తిలే నట్టి బిడ్డలకు, దీని నొకటి రెండుమాసములు వాడుక చేయుటవలన పరుగెత్తుటకు గూడ శక్తి గలిగినట్లు వినుచున్నాము. 12 పౌనుల యెత్తుగల బిడ్డకు మోతాదు దినమునకు 1/120 గ్రా॥ మొ॥ 1/60 గ్రా॥ అయియున్నది. ఎముకలు విఱిగి యున్న విషయములలో ఆతుకును జెంద కున్నపుడు దీనివలన నుపయోగ ముండ గలదని కొందఱి యభిప్రాయమై యున్నది.

మొదటగా 1/80 గ్రా॥ కంటె నెక్కువగ నియ్యరాదు; దీనిని యిచ్చిన పిమ్మట దానియొక్క ఫలితములను గమనించు చుండ వలయును.

ఫాస్ఫరస్ సంబంధ మగు పదార్థములు చల్లని ప్రదేశములో నుంచ బడి, వెలుతురు దగుల కుండ నుంచ బడవలయును. ఫాస్ఫరస్, గాలిలో మండునట్టిది కాబట్టి దీనిని మాత్రలుగా జేయుట యందు బహు జాగ్రత్తను వహించి యుండ వలయును. ఫాస్ఫరస్, యెల్లో (పసుపువర్ణముగల) ఫాస్ఫరస్, రెడ్ (యెఱుపువర్ణము గల) ఫాస్ఫరస్, అని రెండువిధము లయి యున్నది. ఇందు యెల్లో ఫాస్ఫరస్ (Yellow Phosphorus) ను మాత్రలు చేయుటయం దుపయోగింతురు. ఇది గాలి తగులగనే తెల్లని పొగలు వెడలుచు మండును గావున, దీనిని నీటియం దుంచి బహు జాగ్రత్తతో దీసికొన వలయును. రెడ్ ఫాస్ఫరస్ (Red Phosphorus) మందు లలో నుపయోగపడదు.

పిల్యూలా ఫాస్ఫారీ (మార్టిన్‌డేల్)—Pilula Phosphori (Martindale).

డాక్టర్ మార్టిన్‌డేల్ గారి ప్రకరణము ననుసరించి తయారు చేయబడిన దీని యొక్క మోతాదు 1 గ్రా॥ మొ॥ 3 గ్రా॥

పిల్యూలా ఫాస్ఫారీ (ఆఫీషియల్)—Pilula Phosphori (Official).

ఇంగ్లాండునందు ఆఫీషియల్ ఫార్మకోపియా ననుసరించి తయారు చేయ బడిన దీనియొక్క మోతాదు 1 గ్రా॥ మొ॥ 2 గ్రా॥

ఫిల్యూలా ఫాస్ఫారీతో జేర్చి చేయబడు మాత్రలు అనేకములు గలవు; వాటిలో గొన్నిటిని యీక్రింద నుదహరించడ మయినది.

1. పిల్యూలా ఫాస్ఫారీ కం ఫెరో — Pilula Phosphori cum Ferro.

పిల్యూలా ఫాస్ఫారీ 1/50 గ్రా॥ లోహము (Ferrum) 3 గ్రా॥ — ఒక్కొక్క మాత్రయందు యీపాళ్లవంతున గలిసి యుండును.

2. పిల్యూలా ఫాస్ఫారీ కం ఫెరో ఎట్ నక్సు వామికా — Pilula Phosphori cum Ferro et Nux Vomica.

పైదానికి పైది మాత్రకును ½ గ్రా॥ నక్సు వామికా యక్ట్రాక్టు కలియును.

3. పిల్యూలా ఫాస్ఫారీ కం క్వినిన్—Pilula Phosphori cum Quinine.

పిల్యూలా ఫాస్ఫారీ 1/50 గ్రా॥ క్వినిన్ 1 గ్రా॥

4. పిల్యూలా ఫాస్ఫారీ కం క్వినిన్ ఎట్ ఫెరో—Pilula Phosphori Cum Quinine et Ferro.

ఫిల్యూలా ఫాస్ఫారీ 1/50 గ్రా॥ క్వినిన్ ½ గ్రా॥ లోహము 3 గ్రా॥

పైమాత్ర లన్నిటిని భోజనమయిన పెంటనే యొకటి చొప్పున బుచ్చుకొన వలయును.

అమ్మోనియా హైపోఫాస్ఫిస్ — Ammonia Hypophosphis.

తెల్లనైన స్ఫటికములవలెనుండి, గాలి తగులుటవలన దర్వీకారమును వహించును; పెగలైన క్షారపదార్థముయొక్క రుచిని గలిగి యుండును; నరముల సంబంధమగు బలవర్ధకౌషధము; నీటిలో గలియును.

మోతాదు — 1 గ్రా॥ మొ॥ 6 గ్రా॥

కాల్సియై హైపోఫాస్ఫిస్ — Calcii Hypophosphis.

తెల్లనైన స్ఫటికములవలెనుండు క్షారపదార్థము; నీటిలో గలియును.

నరములకు బలవర్ధకౌషధము; సంభోగావయవములకు బలమును గలుగజేయును. క్షయవ్యాధియందు రాత్రిచెమటలను బోగొట్టును; మొటిమల నంతరింప జేయును.

మోతాదు — 3 గ్రా॥ మొ॥ 6 గ్రా॥

ఫెనాసిటిన్ — Phenacetin.

నిర్వర్ణమై నట్టిదియు, రుచిరహిత మైనట్టిదియు, వాసన లేనట్టిదియు, నై పలు కులుగ నుండును. జ్వరమును దగ్గించుటయందును నొప్పిని బొందకుండునట్లు చేయుట యందును బనిచేయును. 5 గ్రా॥ మొ॥ 10 గ్రా॥ వఱకు గల మోతాదులో జ్వరవేడి మిని శ్లేమకరముగను నిశ్చితముగను తగ్గించును; దీనిని 8 గంటల కొకపర్యాయము నియ్యవచ్చును. కీళ్లనొప్పులు, తలనొప్పి, హిస్టీరియా — వీటియం దుపయోగించును. ఇన్‌ఫ్లూయంజా యొక్క ప్రారంభగతియం దిచ్చినయెడల తలనొప్పిని బోగొట్టి కాళ్ళయొక్కయు చేతులయొక్కయు నొప్పులను దగ్గించును. జ్వరగతియందలి జ్వర వేడిమిని సుమారు నాలుగుగంటల వఱకు తగ్గుదలయం దుంచును.

మోతాదు — 5 గ్రా॥ మొ॥ 10 గ్రా॥

ప్లంబి ఆసిటస్ — Plumbi Acetas.

తెల్లనైనట్టియు, స్ఫటికాకారమును వహించినట్టియు, గుబురులుగా నుండును; దీనికి శుగర్ ఆఫ్ లెడ్ (Sugar of Lead)అను పేరుకూడగలదు. దీనికే అసిటేట్ ఆఫ్ లెడ్ (Acetate of Lead) అని కూడ అందురు. దీనియొక్క బలమైన సొల్యూషను కొత్త గాయముపైన గాని పుండుపైనగాని రాసినయెడల నిది పైన యొక పొరగా నేర్పడును; దీనియొక్క సాధువైన సొల్యూషనును పైన రాసినయెడల నచ్చటి రక్తనాళములను ముడుచుకొనునట్లు చేయును; ఈముడుచుకొనుటవలన యా స్థానము నకు రక్తప్రచారము హీనమై కురుపులు గాయములు బొబ్బలు మొదలగు వాటిలో నధిక స్రావములను దగ్గింపజేయును; ఈప్రక్రియ దురద తగ్గిపోవును. ఔన్సుజల మునకు 5 గ్రా॥ అసిటేట్ ఆఫ్ లెడ్ చేర్పబడిన సొల్యూషనును గనోరియావ్యాధి యందు పిచికారీచేయుట కుపయోగింతురు.

లోనికి బుచ్చుకొనుటవలన శ్వాసకోశసంబంధ మగు స్రావములను దగ్గింప జేయును. దగ్గుటయందు రక్తమును గ్రక్కుకొను స్థితియందును, అతివిరేచనముల యందును, గూడ బనిచేయును. ఇట్టి అస్వస్థతలయందు, ప్రతి రెండు లేక మూడు గంటలకు 2 గ్రా॥ మొ॥ 5 గ్రా॥ వఱకు నియ్యవచ్చును.

మోతాదు — 1 గ్రా మొ॥ 5 గ్రా॥ (సొల్యూషనుగా గాని మాత్రగా గాని).

ప్లంబం (Plumbum)అనగా లెడ్ (సీసము) సంబంధమగు నౌషధ ములను విశేషముగ లోని కిచ్చుట వలనగాని గాయములు మొదలగు వానిపై నెక్కు వగ బ్రియోగించుట వలనగాని యొకప్పుడు యింప సంబంధమగ విషసితి సంభవింప వచ్చును; ఆకలి మందగించి, శుష్కించి, పాలిపోయి, మలబద్ధ మేర్పడి, నాడి క్షీణత నంది, గుండెదెబ్బ నెమ్మదిని వహించి, ఉద్రిక్తమైన కీలనొప్పి కలిగి, స్నాయువుల యందు నొప్పి పరివేశించి, యొకప్పుడు గుర్డిత్తనము, చెవుడు, మత్తు, మూర్ఛ కూడ గలుగవచ్చును. పండ్లసమీపమున చిగుళ్లపై నిలవర్ణము గల గీర కనుపడ వచ్చును. దీనియొక్క విషస్థితివలన గర్భిణీస్త్రీలకు తఱుచుగ గర్భసాన్నివము కలుగును.

దీనికి విరుగుళ్లుగ వాంతికారుల నిచ్చుచు, విరేచన మగుటకు మెగ్నీసియం సల్ఫేట్‌ను గాని సోడా సల్ఫేట్‌ను గాని యిచ్చుచు, చురుకుదనమును బుట్టించు ఔషధములను గూడ నియ్యవలయును.

పొడాఫైలీ రెజైనా — Podophylli Resina.

ఈచెట్టుయొక్క యెండిన వేళ్లనుండి దీయబడిన జిగురుగలిగినట్టి పదార్థము; ఒడలిపైన దాకినయెడల రేగుదలను బుట్టించును; దీనిని నూరు నప్పుడు గలిగెడిధూళి యొడలిపై దగిలి పుండ్లను గలుగజేసి నేత్రములకు దురదను బుట్టించును.

దీనిని లోనికి బుచ్చుకొనుటవలన సాధయిన నిళ్లవిరేచనములను గలుగ జేయును. పేగులయందలి గ్రంథులనుండి సాన్నివముల నధికపఱుచును.

సామాన్యముగ విరేచనకారిగ బనిచేయు మోతాదు ($\frac{1}{6}$ గ్రా॥ మొ॥ $\frac{1}{3}$ గ్రా॥) బహు నెమ్మదిగ బనిచేయును. ఒకప్పుడు $\frac{1}{4}$ గ్రా॥ మాత్రమే కొంద గంటలలో విరేచనకారిగ బనిచేసి, మఱియొకరిలో $\frac{1}{3}$ గ్రా॥ యిచ్చినను 10 మొదలు 14 గంట లవఱకును బనిచేయక, యింకొకరిలో అసలే పని చేయకపోపుటయు దటస్థించును. ఎర్రనికాంతి గలిగిన శరీరము గలవారలయందు యీ ఔషధము త్వరితముగ బనిచే యునట్లు చెప్పబడు చున్నది. పొడాఫైలిన్ యొక్కఉపయోగమునందు — ముఖ్య ముగా పరిశుద్ధమైనది కానట్టి రకము నుపయోగించుట వలన — మిగుల బాధను గలుగజేయును; సామాన్యలవణము (Common Salt) ను జేర్చుటవలన విరేచన గుణము బలీయమగును.

ఈఔషధము కార్జముపైనయును పేగులపైనయును గలుగజేయునట్టి గుణమును బట్టి, కార్జముయొక్కయు పేగులయొక్కయు అనేకము లగు నస్వస్థతలయం దిది యుపయోగించబడు చున్నది; కార్జము మాంద్యస్థితిని వహించి యున్నస్థితియందును, పట్టుదలతోగూడిన మలబద్ధమునందును, ½ గ్రా॥ చక్కగ బనిచేయును; దీనిని పెద్దమోతాదులలో నుపయోగించిన యెడల కార్జముపై బనిచేయదు; కార్జముయొక్క కార్యక్రమమునందు మార్పును గలుగజేయ వలె నన్న చిన్నమోతాదును మాత్రమే ఉపయోగించ వలయును. దీనియొక్క ఉపయోగము వలన గలిగెడి పేగులను మెలివేయు గుణమును బోగొట్టుటకుగాను దీనిని యక్ట్రాక్ట్ ఆఫ్ బెల డోనా తోగాని యక్ట్రాక్ట్ ఆఫ్ హయోశామస్ తో గాని కలిపి యియ్యనగును.

మోతాదు — ¼ గ్రా॥ మొ॥ 1 గ్రా॥ (కాలోసింత్, ఆలోజ్ మొద లగు వాటితో సామాన్యముగ గలిపి యియ్యబడును.)

పొటాసియం — Potassium.

పొటాసియం సంబంధమగు లవణము లన్నియు పెద్దమోతాదులలో నియ్యబడిన యెడల నిజమైన విషములుగ బనిచేయును. శ్వాసావయవములు, సుషుమ్న (Spinal Cord) నరములయొక్క మధ్యస్థానములు — వీటి నన్నిటిని బలహీనత నందజేసి గుండెయొక్క చురుకుదనమును అణగింపజేసి, దానియొక్క నడకను మాంద్యపఱచి, క్రమతనుగూడ దప్పింప జేయును; శరీరపు వేడిమియు తగ్గి ప్రచార మునందు బలము తగ్గిపోవును.

దీనియొక్క వాడుకను గొన్నిదినములవఱకు విడువకుండ నడపిన పిమ్మట, రక్తము పల్చ నయినదియు నిస్సార మైనదియు నయి, శరీరమునందు వ్యాపించి యుండెడి కొవ్వుపదార్థము అంతర్గాహ్యా మగుటచే శరీరముయొక్క బరువు తగ్గిపోయి, జీర్ణావయవములయొక్క స్వస్థత చెడిపోయి, పెద్దమోతాదు లైనచో జీర్ణాశయము యొక్కయు పేగుల యొక్కయు స్నాయుసంబంధ మగు పొరలకు పక్షవాతస్థితిని గలుగ జేయును. కొద్దిమోతాదులలో నైనచో నీ లవణములు రక్తకణముల యందలియు స్నాయువుల యందలియు జీర్ణభాగములను బూర్తి పఱచుటచే, శరీరమునకు బలమును గలుగజేయును. పొటాసియం సంబంధమగు నీ లవణములు దళమయిన అల్లికలయందు నిలువ యుండును; సోడియం సంబంధ మగు లవణములు శరీరమందలి దర్వపదార్థములతో గలిసి యుండును. ఈ లవణము

లలో నానేకములు మాత్రిపర్బిక్లోపకారులుగను, నూత్మ్మమగు విరేచనకారులుగను, బనిచేయును. పొటాసియం సంబంధ మగు లవణములు త్వరితముగ రక్తము నందు గలియును; సోడియం లవణములు అట్లు కానేరవు, పొటాసియం లవణములు పైత్య సాత్వికము నధిక పఱుచును. పొటాసియం లవణములు గుండెకాయను మెద డును నీరస పఱుచునట్టి గుణములు గలిగి యున్నవి గావున, దీర్ఘ కాలము వాడుక జేయు నవసరము గలిగియున్న విషయములలో సోడియం లవణములనే ఉపయోగించ వలయును.

ఈ లవణములు (క్షార పదార్థములు) జీర్ణాశయమునందు జేరగనే చురుకుదన మును గలుగ జేసి, భోజనపూర్వ మియ్యబడిన విషయములయందు జొరరరసము యొక్క సాత్వికము నధిక పఱుచవచ్చును; ఈ కారణమున తేన్పులతో గూడియున్న అజీర్ణవ్యాధియం దిది ఉపయోగకారి యగుచున్నది. ఈ క్షారపదార్థము లన్నియు ఆమ్ల (Acid) సంబంధమగు సాత్వికముల నధిక పఱచి క్షారహిత మగు సాత్వికములను అపు చేయును.

కేగుదలతో గూడియున్న అజీర్ణవ్యాధియందు ఆమ్లసాత్వికములతో జేరి వాటి యొక్క సత్తువను బ్రతిహత పఱచుటచే మిగుల సుపశమనమును గలుగజేయును.

కాస్టిక్ పొటాష్ — Caustic Potash.

గట్టియై నట్టియు, తెల్లనై నట్టియు, గాలినుండి చెమ్మను ఆకర్షించు కొను నట్టియు, పుడకలుగా గాని బిళ్లలుగా గాని యుండును. దీనిని బ్రయోగించిన స్థ లమందు అచ్చటి అల్బికలను నాశనము చేసి పక్వమును గట్టునట్లు చేయును. ఇది లోతై నట్టియు విశాలమై నట్టియు పరిదేశమునకు వ్యాపించు గుణమును గలిగియున్నది. కావున దీనిని సున్నితమై నట్టిగాని జీవాధార మైనట్టిగాని అవయవములకు సమీప మున బ్రయోగించుట మంచిది కాదు. దీనియందు పాత్రికుదల నొందు గుణము కలదు. కావున దీనిని వేయదలచుకున్న స్థానమునకు చుట్టును పలాస్త్రీని దేని నైనను వేసి యిది ప్రయోగింపబడు స్థానమును ముందుగా నిర్ధారణ పఱచుకొనుట మంచిదై యున్నది.

ఏదైనను ఉపరిభాగము మాత్రమే నశింపు నందజేయవలె నన్న ని కణికను కొద్దిసేపు మాత్రమే అంటించి చెమ్మను లాగి వేయుటకుగాను పైన అద్దుడు కాగిత మును దగిలించవలయును; లేనిచో ననుకొనిన దానికంటె లోతుగ ని పక్వమ్ గట్టుట యేర్పడగలదు. ఆనారోగ్యకర మగు నానుడు కురుపులకు దీనిని బ్రయోగిం చుటవలన గుణ మియ్యగలదు. దీనిని లోని కిచ్చుట కుపయోగించరు.

లైకర్ పొటాస్—Liquor Potassae.

దర్వపదార్థము; 1 ఔన్సునందు 27 గ్రెయినుల కాస్టిక్ పొటాస్ ఉండును; నిర్వర్ణమై యుండును; దీనిని నీటిలో గలుప కుండ లోని కిచ్చినయెడల నది తాకినట్టి భాగములయందు పొక్కు—నట్లు చేయును. సోరియేసిస్ మొదలగు చర్మ వ్యాధులయందు దీనిని 8 రెట్ల నీటిలో గలిపి పైన రాయనగును; దురదతో గూడి యున్న చర్మవ్యాధు లయందును దురదను అణచివేయుటకును నుపయోగింతురు.

లైకర్ పొటాస్‌ను లోనికి దీసికొనినప్పుడు ఇది త్వరితముగనే రక్తమునందు బ్రవేశించును; కాని, యింతకు పూర్వమే జీర్ణాశయమునందలి ఆమ్లస్రావమునకు బ్రతిహతముగ బనిచేసి ఆమ్లసితిని బోగొట్టును.

ఆమ్లసితిని బోగొట్టునట్టి దీనియొక్క గుణమును బట్టియే రేగుదల నందియున్న అజీర్ణవ్యాధియందు గాని మూత్రాముయొక్క ఆమ్లసితియందుగాని, యుపయోగింతురు; కాని యీ ఆమ్లసితులను దగ్గింపు నందునట్లు చేయుటకు వలయు మోతాదుల నిచ్చుటవలన జీర్ణాశయము కలతనొందుట యేర్పడును గాన, నిందులకై పొటాసియం బైకార్బనేట్‌ను గాని పొటాయం సిట్రేట్‌ను గాని యిచ్చినయెడల జీర్ణాశయము పీటిని తక్కువ శ్రమతో భరింపజాలును. రొమ్ములపడిసెము (Bronchitis) నందలి స్రావము నధికపఱుచుట యందును దర్వపఱుచుట యందును లైకరు పొటాస్ పని చేయును; ఇంతియకాక కీళ్లనొప్పుల యందును, గౌట్ వ్యాధి యందును దీనిని దఱుచుగ నుపయోగింతురు. ఇది కొంతవఱకు మూత్రపిండకోపకారిగ బనిచేయును; కాని, పొటాసియం కార్బనేట్, పొటాసియం సిట్రేట్,—వలె నిది యంతగా మూత్రముయొక్క ఆమ్లసితిని తగ్గించుట కుపయోగించదు. అయినను మూత్రమునందలి సారజనక సంబంధమగు పదార్థములను హెచ్చింప జేయును. కొవ్వు పదార్థము విశేషమై యొక్కువ స్థూలశరీరులుగ నుండిన మనుష్యులకు లావు తీయుటకు గాను దీని నుపయోగింతురు.

మూత్రాశయముగాని మూత్రద్వారముగాని వాటిమార్గమున నసారోగ్యహేతుమగు మూత్రము ప్రవహించుట వలన బొందెడి రేగుదల నణచివేయుటకు గాను లైకర్ పొటాస్ ప్రత్యేకమైన యుపయోగముండినటుల గనబడు చున్నది; కాని యీ గుణము నందు పొటాస్ బైకార్బనేట్ నకును పొటాస్ సిట్రేట్ నకును యీ ఔషధము రెండవ పక్షముగ మాత్రమే యుపయోగింప నగును.

భోజనపూర్వము వృత్తసంబంధమగు బలవర్ధకౌషధములతో దీనిని చిన్న మోతాదులలో నిచ్చినయెడల జీర్ణాశయము నందలి జాఠరరసము యొక్క సాత్వము నధికపఱచును.

మోతాదు— 10 మి॥ మొ॥ 30 మి॥ (విరివిగ నీటిలో గలుపబడి)

పొటాస్ అసిటస్; పొటాస్ సిట్రస్; పొటాస్ టార్టరస్ — Potass Acetas, Potass Citras, Potass Tartras.

ఈలవణములు సామాన్యమోతాదులలో (షుమారు 30 గ్రా॥) రక్తమునందు త్వరితములో మిశ్రిత మగును. పొటాసియం లవణములను గలిగియుండెడి అన్నిఅల్లికలకును స్నాయువులకును రక్తప్రిచారమార్గమున నీ లవణములు వ్యాపింప జేయబడి వాటికి బలమును గలుగ జేయును; మూత్రిగ్రంథులకు జేరుటలో నధికభాగము మూత్రిముగుండ మొలువరింపబడును. ఈలవణములు మూత్రిమునుండి మొలువరింపబడుటకు పూర్వము మూత్రిము యొక్క ఆమ్లస్థితిని బోగొట్టును. ఈలవణములకు అంతర్భాగము లను పొక్కునట్లు చేయు గుణము లేమి కావున విరివియగు మోతాదులలో నుపయోగించినను నుపయోగించ వచ్చును.

ఈవిధముగ మూత్రిము నానేకవారముల వఱకునుగూడ క్షారసహితముగ నుండునటుల జేయుటవలన, మూత్రికృచ్ఛ్రిములను గరగింప జేయుటనుగాని లేక వాటిని పరిమాణమునందు తగ్గింప జేయుట వలన మూత్రిద్వారము గుండ మొలువరింప జేయుటనుగాని, చేయును. ఆరోగ్యస్థితియందు ఈ లవణములు మూత్రిము యొక్క పరిమాణమును వృద్ధి నందింప జాలవు.

పెద్ద మోతాదులలో (2 దా్రా॥ మొ॥ 4 దా్రా॥) నీ లవణములు నీటిలో గలిపి పుచ్చుకొనబడినయెడల సాధువిరేచనకారులుగ బనిచేయును. ఈమోతాదులలో చెమటను బుట్టించి జ్వరమునుగూడ తగ్గించును. జ్వరస్థితియందు రక్తము నందలి యేలో పమువలన జ్వరము కలుగుచున్నదో అట్టి కారణలోపమును తొలగింప జేయుటయందుగాని సాధుపఱచుట యందుగాని యీలవణములు బహుళః పనిచేయు చున్నవని కొందఱిచే నమ్మబడు చున్నది.

కీళ్లనొప్పులు తీవ్రస్థితియం దుండినపుడు యీలవణములు గుణసహితములైయున్నవి; రక్తముయొక్క క్షారస్థితిని ఆధికపఱచుటచే కీళ్లనొప్పుల సంబంధ మగు విషము యొక్క ఫలితములను నివారింపజేసి, యీ విధముగ శరీరపుపీడమిని తగ్గించియు వ్యాధియొక్క స్వస్థతను గలుగజేసియు, బనిచేయును. ఈలవణముల యొక్క

అమ్లవ్యతిరేకమగు గుణములనుబట్టి మూత్రపిండ యీవ్యాధియందు హితము గలుగుచున్న దని యెంచరాదు. ఇంతవఱకు తెలియరాని, యీలవణములవలన గలుగు నెవ్వియో యి తరమార్పుల వలనను, నివ్యాధియందు సుగుణము గలుగుచున్నదని తెలియదగి యున్నది.

పైనజెప్పబడిన మూడు పొటాసియం లవణముల యందును, పొటాసియం అసిటేట్ యొక్కవ నిశ్చితముగ చెమటను బుట్టించి జ్వరమును దగ్గించును; పొటాసియం సిట్రేట్ యొక్కవ నమ్మకమైన మూత్రపిండోపకారియై యున్నది; పొటాసియం టార్టరేట్ నిర్ణీతముగ జెప్పదగు విరేచనకారి యై యున్నది. జీర్ణాశయము రేగుదల నంది యున్న స్థితియందు, పొటాసియం కార్బనేట్ను గాని పొటాసియం బైకార్బనేట్ను గాని నీటిలో గలిపి, దీనికి నిమ్మరసమును జేర్చి, పొంగుచున్న నీరవపదార్థమును దాగిన మీదట, శాంతి కలుగును; ఇట్లు తాగిన మీదట నిందుమూలమున జీర్ణాశయమునందు పొటాసియం సిట్రేట్ యేర్పడును; ఈరీతిని యియ్యబడిన పొటాసియం సిట్రేట్ జీర్ణాశయమునందు స్వస్థతను గలుగ జేయును. ఇంతియేగాక, నిందు వలన నుద్భవించెడి అంగారకామ్ల వాయువు జీర్ణాశయమునందు రేగుదల నంది యున్న అమసంబంధ మగు పొరలయొక్క కొనరములపై దాకుటవలన గొంతవఱకు గుణమును గలుగజేసి యుండును. శరీరమునందు పొటాసియం లవణము యొక్కలోపము వలన గలుగు చున్నదని నమ్మబడెడి స్కర్వ్యాధి యందు, యీలవణముల (ముఖ్యముగా సిట్రేట్ ను) నుపయోగింప నగునని కొందఱు డాక్టరులు అభిప్రాయము నిచ్చి యున్నారు.

పైన జెప్పబడిన పొటాసియం బైకార్బనేట్ నిమ్మరసములకు కొంచెముగా లైకర్ మార్షియా హైడ్రోక్లోర్ ను గూడ జేర్చి యిచ్చినయెడల, శరీరము వేడిమిని వహించి ఆరుదలస్థితియం దుండి, దగ్గు ఉద్భవావస్థయందుండి, నాలుకపై అట్టకట్టి యుండిన, తీయవ్యాధియందు మిగుల నుపయోగకారిగ నుండగలదు.

మూత్రముయొక్క ఆమ్లస్థితిని బోగొట్టి దానిని చాల కాలము క్షారసహితముగ నుంచవలసిన యెడల, పొటాసియం సిట్రేట్ నే మనము ఉపయోగించవలసి యుండును; ఏలయన, యిది రక్తమునందు నే విధ మగు లోపమును గలుగ జేయకుండ, దానియొక్క దీర్ఘోపయోగము వలన జీర్ణస్థితికిని నెట్టి భంగమును గలుగ జేయకుండ, నుండును.

పొటాస్ అసిటస్ యొక్క మోతాదు — 10 గ్రా॥ మొ॥ 60 గ్రా॥; 1 సం॥ వయస్సుగల బిడ్డకు 1 గ్రా మొ॥ 3 గ్రా (మూత్రపిండోపకారి; సాధువిరేచనకారి)

పొటాస్ సిట్రిస్ యొక్క మోతాదు — 10 గ్రా॥ మొ॥ 40 గ్రా॥
(జ్వరమును దగ్గించి, చెమటను బుట్టించి, సాధువిరేచనకారిగ బనిచేయును.)

పొటాస్ టార్టరస్ యొక్క మోతాదు — 30 గ్రా మొ॥ 240 గ్రా॥
(నిర్మలవిరేచనము లగు నట్లు చేసి, మూత్రప్రకోపకారిగ బనిచేయును.)

పొటాస్ కార్బనస్ — Potash Carbonas

దీనియొక్క ఉపయోగము లైకర్ పొటాస్‌ను బోలియే యుండును; దీనిని లోనికి దీసికొనుటవలన గొంతవఱకు పొక్కుగుణమును గలిగి యున్నది. ఒక పెద్ద మోతాదు నిచ్చుటవలన, కాస్టిక్ పొటాష్ వలె గాని లైకర్ పొటాస్ వలె గాని యంతగా దుష్ఫలితమును గలుగజేయకున్నను, దాని స్పర్శకు వచ్చునట్టి అల్లికల నన్నిటిని నశింపజేసి మరణమును గలుగ జేయును. దీనిని మందులలో సామాన్యముగ నుపయోగించరు. దీనియొక్క రేగుదల గుణము లేకుండగ మంచి గుణములను మాత్రమే గలిగియున్న పొటాసియం బైకార్బనేట్‌ను లోని కిచ్చుట కుపయోగింతురు.

దీనికి సాల్ట్ ఆఫ్ టార్టార్ (Salt of Tartar)అను పేరుకూడ గలదు. సమానమైన యెత్తుగల నీటిలో గలియును.

మోతాదు — 5 గ్రా॥ మొ॥ 20 గ్రా॥

పొటాస్ బైకార్బనస్ — Potass Bicarbonas.

నిర్వర్ణమైన స్ఫటికముల వలె నుండును; 4 రెట్ల బరువు గల నీటిలో గలియును. పొటాసియం సంబంధ మగు నౌషధముల కన్నిటి కుండెడి గుణములు యీ లవణమునం దొక్కటే యున్నవి. ఇది సాధువుగ నామ్లనివర్తిని జేయును; కొద్ది మోతాదులలో నిచ్చిన యెడల, భోజనపూర్వము జాఠరరసముయొక్క సాంద్రమును వృద్ధిపఱచి, తేర్పులతోగూడి యుండిన అజీర్ణములయందు బనిచేయును. బాధతో గూడిన జీర్ణాశయసంబంధ మగు నస్వస్థతలయందు, అనగా భోజనానంతరము ఆమ్లహిత మైనట్టియు కారముతో గూడి నట్టియు జీర్ణాశయసాంద్రములు కలుగునప్పుడు, దీనిని పెద్దమోతాదులలో వాడుక చేసినయెడల ఆమ్ల స్వభావమును బోగొట్టి శీఘ్రమైన స్వస్థతను గలుగ జేయును; ఇట్టి సందర్భములలో దీనిని దఱచుగ నుపయోగించుటవలన నిలుకడైన లాభము గలుగు విషయమై నిశ్చయము లేకున్నది. ఆధిక మగు ఆమ్లసాంద్రసంబంధము కానట్టి కడుపు నొప్పియందు,

బహుశః పొటాస్ బైకార్బనస్ యొక్క విచ్ఛేదము వలన జీర్ణాశయమునం దుద్భవించెడి ఆంగారఖారవాయువు యొక్క స్పర్శవలన గొంత ఉపశాంతి కలుగగలదు.

పొటాస్ బైకార్బనస్, రక్తము నధిక ఖారసహితముగ చేసి, మూత్రగ్రంథులకు చురుకుదనమును బుట్టించుటచే అంగారఖారసంబంధ మగు వ్యర్థ పదార్థములను మూత్రముగుండ వెలువరింప జేయును. ఇందిర్రియమూత్రిమార్గపర్రిదేశముల యొక్క అమసంబంధ మగు పొరలపై నిది గతింపు నొందుట వలన నచ్చటి నరములను బండ బారునట్లు చేయుటచే, నొప్పిని దగ్గించుట వల్లనైనను, లేదా - మూత్రస్థితిని రేగుదల లేకుండ జేయుటవల్ల నైనను, సెగవ్యాధి మొదలగు వాటియందలి వాపుదలపర్రిదేశములకు శమనమును గలుగ జేయును. మూత్ర మిదివఱకే ఖారసహితమై, క్రుళ్లు స్థితియందుండి, మూత్రాశయమునందు నవాసారమిశ్రపదార్థములను చేర్పఱచి, రేగుదలను గలుగజేయు విషయములయందు, పొటాసియం లవణముల నుపయోగించిన యెడల వానిని గలుగ జేయవచ్చును. యూరిక్ అమ్లము యొక్క విశేషపరిమాణము నిలువ యుండుటచే గలిగిన రేగుదల యైనచో పొటాస్ బైకార్బనస్ ఉపశాంతిని కలుగ జేయును.

ఉద్భుర్తస్థితిని వహించి యున్న క్లోమనొప్పులయందు ఖారపదార్థము లెంతవఱకు బనిచేయు నవెడి విషయమై విశేషభిన్నాభిప్రాయ ముండి యున్నది, ఈ చికిత్సా పద్ధతివలన వ్యాధియొక్క కాలపరిమితి తగ్గింపు నందునవెడి విషయము రుజువు కాక పోయినను, యీ అస్వస్థతయందు పీటియొక్క ఉపయోగము వలన నిజమయిన ఉపశాంతి గలుగు చున్నదని యందఱును యొప్పుకొనిన యంశ మైయున్నది.

క్లోమ్లు వాపునందియున్న స్థితియందును, దీర్ఘవ్యాపిత మగు క్లోమనొప్పుల యందును, సోడియం బైకార్బనేటును పొటాసియం అయొడైడ్ తో జేర్చి ఉపయోగించి నందువలన గుణము కనుపడి యున్నది.

ఈ ఖారపదార్థములను ఔషధమోతాదులయందు చాలకాలము వఱకు నుపయోగించిన యెడల రక్తముయొక్క గుణమునందు నష్టసూచక మగు మార్పు కలిగి శరీరముయొక్క తూకము తగ్గిపోవును: ఈ విధముగ, నేవ్యాధికొఱకై యీ మందు లుపయోగింప బడినవో ఆవ్యాధి నెమ్మదించిన పిమ్మట, మాంద్యతతో గూడిన అస్వస్థతావస్థ శరీరమునందు బ్రవేశింపవచ్చును.

పొటాసియం బైకార్బనేట్‌ను వాడుకచేయువిధములలో నుత్తమమైన పద్ధతి 25 గ్రా॥ మొ॥ 30 వఱకుగల యీ లవణమును ½ ఔన్సు నిమ్మరసముతో జేర్చి

యిచ్చుట—అయి యున్నది. నిమ్మరసమునకు బదులుగా సిట్రిక్ ఆసిడ్‌ను ఉప యోగించ వచ్చును గాని, స్వభావసిద్ధమైన యీ నిమ్మరసమే యెన్నబడ దగి యున్నది.

మోతాదు — 5 గ్రా॥ మొ॥ 30 గ్రా॥

పొటాస్ క్లోరస్—Potass Chloras.

నిర్వర్ణమైన పలుకులుగ నుండును; 16 రెట్లు తూనికగల జలములో గలి యును; సామాన్య మగు పెద్ద మోతాదులో (20 గ్రా॥) నిది మూత్రగ్రంథులకు జురుకుదనమును గలుగజేసి, కొంతభాగము మూత్రముగుండా పెలువడును; విషముగ వరించు మోతాదులలో (1 ఔన్సు) మూత్రగ్రంథులయందు రక్తమును గూడుకొను నట్లు చేసి, ముందుగా రక్తవర్ణమైన మూత్రమును పెలువరింపజేసి, పిమ్మట మూత్ర మును బంధింపజేయును; రక్తమునందు గలుగు మార్పులచే కొద్ది గంటల కాలము లోపలనే మరణము సంప్రాప్తము కావచ్చును.

అనారోగ్యస్థితియం దున్న అవస్థానముల యందు యిది చేయునట్టి మంచిపనిని బట్టియే వైద్యమునం దిది ఉన్నతస్థానమును వహించు చున్నది. నోటియందును గొంతునందును తెల్లని పొక్కులు లేచియున్నస్థితిలో మెత్తనై యున్న పంటి చిగుళ్లకు దీనియొక్క సౌల్యూషనును రాసినయెడల గుణము కనుపడును; గవద కాయలు వాపుదల నందియున్న స్థితియందును, సప్తపథ (Pharynx) యొక్క అవయవదేశము వాపుదల నొందియున్న పుడును గూడ, పంటిచిగుళ్లకు దీని యొక్క సౌల్యూషనును రాయుట వలన గుణము నిచ్చును. ఈ ఉపయోగము శారీర శాస్త్రసంబంధమగు నేమార్పులవలన గలుగు చున్నదియు చెప్పుటకు వీలుగాకున్నది. గవదకాయలయొక్క ఉచ్ఛ్రిత మగు వాపుదలయందు దీనిని గండూషముగ నుపయో గించిన యెడల స్వచ్ఛమైన గుణము కనుపడును; కాని, దీనిని జాలకాల ముపయోగిం చుట వలన నొకవిధమగు రేగుదల యేర్పడును; ఈ రేగుదలను మాన్పుటకుగాను యీ గండూషమును నిలిపివేయవలసి యుండును. దీనియొక్క ఉపయోగము వలన నోటియందలి ఉమ్మిని స్రవింప జేసెడి గ్రంథులయొక్క చురుకుదనము క్రమపఱచ బడును; స్రావము తక్కువగ నుండినయెడల నధికపఱచి, అత్యధికముగ నుండినయెడల సాధుపఱచి, స్వస్థపఱచును. రససంబంధమగు ప్రయోగముల వలన గలిగెడి హానివలన ఉమ్మియం దధికస్రావము గలుగుట తటస్థించిన యెడల నిది మిగుల ఉపయోగ మగు బనిని చేయునని చెప్పబడుచున్నది.

ఒక ఔన్సు జలమునందు 6 గ్రా॥ పొటాస్ క్లోరస్‌ను గలిపి అనారోగ్య హితమగు కురుపులను బుండ్లను గడుగుట కుపయోగింప నగును; మూత్రాశయము యొక్క— దీర్ఘమగు వాపుదలల యందు దీనిని లోనికి యింజక్షుచేసినయెడల మంచి చురుకుదనమును బుట్టించును. చెంపలు, నాలుక, పంటిచిగుళ్లు—వీటిపై లేచెడి తెల్లని పొక్కులకు యీలవణము యొక్క— పొడిని బ్రయోగించిన యెడల, నయము కలుగును. స్వరపేటిక, శ్వాసనాళములు—వీటియొక్క—దీర్ఘస్వస్థతల యందు యీ లవణము యొక్క— చిన్న ముక్కలను చప్పరించిన యెడల, ఆరోగ్యహితమగు ఆమమును స్రవింప జేసి, వెలువడునట్టి తెమడను అధికముగ దగ్గివపఱచి తక్కువజిగురుగ నుండునట్లుజేసి, త్వరితముగ వెలువరింప జేయును.

ఇది శరీరమునందు జీర్ణతనంది రక్తమునందు బ్రవేశించినపిమ్మటగూడ తక్కిన ఆమపక్వదేశముల యందు—ముఖ్యముగ పేగుల సంబంధ మగు ఆమప్రదేశముల యందు యిదేవిధమగు చురుకును బుట్టించునట్టియు, క్రమతను గలుగ జేయునట్టియు మార్పులను గలుగజేయును. బిడ్డలయందు జీర్ణకోశముయొక్క— అనగా నోటియొద్దనుండి ఆసనము వఱకును—ఆమసంబంధ మగు పొరలు అనారోగ్యహితమగు వాపుదలల నందినప్పుడు యీ ఔషధము మిగుల నుపయోగించినట్లు డాక్టరు విట్లాగారు చెప్పుచున్నారు.

ముక్కు పెంబడి రక్తము స్రవించినపుడును, యితర రక్తస్రావములందును నిది యుపయోగించునని డాక్టర్ హార్క్‌న్‌గారు చెప్పుచున్నారు; పొడియావుల పైన నియన చేసియున్న శోధనలచే, దీనియొక్క ఉపయోగమువలన పాలయొక్క పరిమాణ మధికమగు ననియు నియన చెప్పుచున్నాడు.

ఈ క్రింది ఔషధయోగము బాగుగ పనిచేయును.

పొటాస్ క్లోరస్	...	2½ దా॥
టింక్చర్ ఫెర్రియి పెర్ క్లోర్		2 దా॥
గ్లిసరీన్	...	5½ దా॥
జలము	...	12 ఔన్సులు.

ఇవన్నియు బాగుగ గలిపి 1 ఔన్సుమోతాదులో దినమునకు మూడుసారులుపయోగించబడును.

మోతాదు— 5 గ్రా॥ మొ॥ 15 గ్రా॥

పొటాస్ నైట్రస్ — Potass Nitras.

దీనికి నైటర్ (Nitre) అనియు, సాల్ట్‌పీటరు (Saltpetre) అనియు వేఱు నామములు గలవు. దీనికి తెలుగులో సూరేకారము అందురు. మెరయునట్టియు పొడుగైనట్టియు, స్ఫటికములవలె నుండును. ఇది బహు చురుకైన పదార్థము; శీఘ్ర గతిని రక్తమునందు బ్రివేశించి, రక్తకణములయొక్క స్వభావమును మార్పుజేసి, వాటికి ప్రాణవాయువును గొంపోవు శక్తిని పోగొట్టును. గుండెపై నిది బనిచేయుటచే దానియొక్క నడకను నెమ్మదిపఱుచును; ఇంకను నధికముగ దీని నుపయోగించిన యెడల, గుండెయొక్క చెబ్బను త్వరితపఱుచి, సిరసతనుగూడ జెందజేసి, చిట్టచివరకు గుండెయొక్క కార్యక్రమమును నిలిపివేయును. దీనియొక్క అతిశయోపయోగము నందు జీర్ణకోశముపై ఉష్ణ్రితమగు రేగుదలను బుట్టించి విశేషముగ వాంతులను విరేచనములను గలుగజేసి మరణముకూడ తటస్థింపవచ్చును.

మూత్రగ్రంథులనుండ సీ లవణము బెలువరింప జేయబడుటయందు మూత్ర ప్రకోపకారిగ బనిచేయును. ఇది యెడలిపై బనిచేయుటలో స్వేదమును బుట్టించుచు, పరుండబోవు ముందర దీని నుష్ణజలములో వేసి పుచ్చుకొనిన యెడల స్వేదము నధికముగ బుట్టించును. ఒక ఔన్సుబ్రాందిని 4 ఔన్సుల ఉష్ణజలముతో గలిపి, 2 దాక్షాముల చక్కెరను, 30 గ్రా॥ పొటాస్ నైట్రస్‌ను గూడ గలిపి యిచ్చినయెడల జ్వరాస్వస్థతలయందు స్వేదము నధికపఱచి, నాడిని కొద్దిగ మాంద్యతను వహింపజేసి, శరీరవేడిమినిగూడ కొంచెముగ తగ్గింపజేయును. జీర్ణాశయముగాని పేగులుగాని మూత్రగ్రంథుల సంబంధమగు నవయవములుగాని వాపుదల నందియున్న స్థితియందు దప్ప, దక్కిన యన్ని వాపుదలల యందును యీలవణము చెమటను బుట్టించునదిగను మూత్రప్రకోపకారిగను బనిచేయును. శ్వాసనంబంధమగు నస్వస్థతలయందు, శ్వాసనాళముగాని శ్వాసమార్గమందలి పెద్దభాగము లేదైనగాని రేగుదలనుగాని వాపుదలనుగాని పొందియున్నపుడు నమ్మకముతో నియ్యదగిన కఫమును జెలిబుచ్చునట్టి యౌషధమై యున్నది. ఆస్పుడు కాగిదమువలెనుండి బిబ్యులస్ పేపర్ (Bibulous Paper) అన బడెడి దానిని పొటాస్ నైట్రస్ యొక్క బలమైన సాల్యూషనులో దడిపి, రోగి పరుండియుండెడి గదిలో మెల్లగా గాల్చిన యెడల దానియొక్క పొగవలన ఉబ్బసపు దగ్గునకు ఉపశాంతిగ నుండునని యెంచబడుచున్నది.

మోతాదు — 5 గ్రా॥ మొ॥ 20 గ్రా॥

పొటాస్ పర్మాంగనస్ — Potass Permanganas.

నల్లనైనట్టియు గొంచెము యెరుపువర్ణము గలిగినట్టియు సన్నసైనట్టియు పలుకులుగా నుండెడి ఘనపదార్థము; నీటిలో గలిపినయెడల యెర్రనివర్ణము తేలును. దినియం దుండెడి ప్రాణవాయువు, దుర్వాసనగల వాయువులతోడను దగ్గివపదార్థములతోడను గలిసి నిరపాయకరమగు మిళ్రిపదార్థములుగ నేర్పడి, యివ్విధముగ దుర్వాసనను బోగొట్టునదిగ బని చేయుచున్నది. ఇదే విధముగ వ్యాధియొక్క- అంకుర జీవములను నశింపు నందజేసి, కుళ్ళికుండ జేయునదిగ బరిణమించుచున్నది. పంటిచిగుళ్లు, నోరు, గొంతు — వీటి సమీపమున నుండు దుర్వాసనతోగూడిన పుండ్లకు నుపయోగమయినట్టియు నసహ్యము కానట్టియు గండూషముగ జేయుటకు 2 గ్రా॥ లను 10 ఔన్సుల జలములో గలిపి ఉపయోగించ నగును. చీముపట్టిన పుండ్లను గడుగుటకు గూడ దీని నుపయోగించ వచ్చును. కొఱుకు సంబంధ మగు వ్యాధులలో మాంసమును హరించు చుండు నట్టి పుండ్లయందు, దీనిని మెత్తని పొడిగా నుపయోగించుట వలనగాని, 1 డ్రాము పొటాస్ పర్మాంగనస్‌ను 6½ ఔన్సుల జలములో గలిపి యీ సొల్యూషనుతో గడుగుట వలనగాని, ఉపయోగముగ నుండును. 2 ఔన్సుల జలమునందు 1 గ్రా॥ ను గలిపి కొలినస్థలములను గడుగుట కుపయోగించును.

గనోరియా (సెగ) వ్యాధియందు దీనిని 1 ఔన్సు జలమునకు ½ గ్రా॥ నును గలిపి పిచికారీ చేయుటవలన మిగుల నుపయోగకారియై యున్నది; ఈ వ్యాధి ముదిరి అమసంబంధ మగు స్రావము కలుగుచున్నపుడు 1 ఔన్సు జలమునందు 1 గ్రా॥ ను గలిపి పిచికారీ చేయవలయును.

ఋతుస్రావము తగ్గదల నంది యున్నపుడు 2 గ్రా॥ ను మాత్రగా జేసి యిచ్చుట వలన నుపయోగ ముండగలదు.

పాము కఱచి నప్పుడు, ఱెంటనే కఱచిన స్థలమునందు గీరి, కొంచెముగా దీని నుపయోగించిన యెడల, నెమ్మది నందగలదు.

మూతులలో నీటిని పరిశుభ్రిపఱచుటకుగాను దీనిని గలుపుదురు.

దీనిని మాత్రగా జేయుటయందు బహుజాగ్రత్తను వహించి యుండవలయును. దీనిని మాత్రగా జేయునప్పుడు వృక్షసంబంధ మైనట్టిగాని జంతుసంబంధ మైనట్టిగాని పదార్థములతో గలియ నియ్య గూడదు; అట్లు గలిసినచో దీనియం దుండెడి

పారిణవాయువు బయలు పెడలి దీనియొక్క— యౌషధగుణము నశించిపోవును. సాఫ్ట్ పారఫిన్ (Soft Paraffin) హార్డ్ పారఫిన్ (Hard Paraffin) —మాత్రల జేయుటయందు వీటి నుపయోగింప నగును. సీమసున్నపు పొడిని బైన మాటుగ బెట్ట వచ్చును.

మోతాదు 1 గ్రా॥ మొ॥ 3 గ్రా॥

పొటాసియం అయొడైడ్—Potassium Iodide.

నిర్వర్ణమై స్ఫటికములుగ నుండును. దీనియొక్క— ఉపయోగమునకై అయొడిన్ క్రింద జూడవలయును. కొఱుకువ్యాధియందు దీని యుపయోగము ముఖ్యమై యున్నది.

మోతాదు—5 గ్రా॥ మొ॥ 20 గ్రా॥

లినిమెంట్ పొటాసి అయొడైడ్ కం సెపాని—Liniment Potassi Iodidi. cum Sapone.

పెన్నవలె నుండును; ఇందు గ్లిసరీన్, పొటాసియం అయొడైడ్, సోప్—కలిసి యుండును; ఇందులో 10 వ భాగము పొటాసియం అయొడైడ్ ఉండును.

కొఱుకు సంబంధ మగు చర్మవ్యాధులకు బైన రాయుట కుపయోగింప నగును; చర్మమునకు రంగు కా నియ్యదు.

అంగ్యుయెంటం పొటాసి అయొడైడ్—Unguentum Potassi Iodidi.

దీనియందు 10 వ భాగము పొటాసియం అయొడైడ్ ఉండును; దీనిలో బెంజోయేడ్ ల్యార్డు కలియును. తెల్లగ నుండును; దీనికిని లినిమెంట్ ఉపయోగమే అయి యున్నది.

పొటాసియం బ్రోమైడ్ — Potassium Bromide.

నిర్వర్ణమైన స్ఫటిక రూపమున నుండును; శరీరమునందలి నరములసంబంధమగు భాగమునకు మాంద్యతను గలుగ జేయును; ఇది జీర్ణాశయములో గాని పేగులలో గాని రక్తమునందు జేరి, అచ్చటినుండి రక్తప్రిచారమార్గమున మెదడునకును పెన్ను పాము ననుసరించి యుండెడి నరములకును బ్రిసరించి, మెదడునకు బ్రివహించెడి రక్తమును దగ్గరల నందునటుల జేయుటవలనను, సుషుమ్న (Spinal Cord)

కుండెడి సహజోద్రేకశక్తిని హీనపఱచుట వలనను, మగతను గలుగజేసి నిద్రను రప్పించును. దీనియొక్క ఉపయోగమువలన గొంతునందు వ్రేలుపెట్టి గిలిగింత పెట్టినను దా నంతట నది డోకు వచ్చుటగాని మ్రింగుడు పడుటగాని కలుగదు; ఏలయన, గొంతులోని ఆమపర్శదేశముల గుండ నిలవణమునందలి ఆధికపదార్థము పెలువడు చుండుట చేత నాభాగములయందలి నరములు బండబారి స్పర్శశక్తి యందలి బలము నందు నీరసత నందుచున్నవి.

బ్రోమైడ్ సంబంధ మగు లవణములను విశేషకాలమువఱ కుపయోగించుట చేత బ్రోమిజం (Bromism) అనబడెడి యొక విధమగు దుర్లక్షణములు గలుగు చున్నవి. పాలిపోవుట, మనోమాంద్యము, స్థిరతలేని వాలకము, స్నాయుసంబంధ మగు బలహీనత, నిస్త్రాణ, పనిచేసిన యెడల నాయాసము, సంభోగశక్తి యొక్క నశింపు, నిద్రమత్తు, నోటినుండి దుర్వాసన. శరీరమున కంతకును స్పర్శశక్తి తగ్గిపోవుట, ముఖము భుజములపైపున మొటిమలు బయలు దేరుట — ఈ దుర్లక్షణములు గనబడును. పొటాసియం బ్రోమైడ్, చర్మము, ఊపిరి, మూత్రము, మలము— వీటి పెంబటి సోడా బ్రోమైడ్‌గా మారి పెలువడి పోవును. పొటాసియం బ్రోమైడ్, సోడా బ్రోమైడ్, అమ్మోనియం బ్రోమైడ్ — ఇవి యన్నియు శరీరమునందు కొంచె మెచ్చుతక్కువగ నొకేపనిని జేయును; వీటిలో నొకదానితో మఱియొకటి చేర్చి యిచ్చినను నియవచ్చును; అమ్మోనియం బ్రోమైడ్‌ను ముఖ్యముగా కోరింత దగ్గునందును శ్వాససంబంధ మగు మూర్ఛాస్వస్థతల యందును నుపయోగింతురు. సోడియం బ్రోమైడ్, పొటాసియం బ్రోమైడ్ అంత చురుకుగ బనిచేయక పోయినను యీ రెండవది గుండెపైనయును రక్తపరిచారము నందును దుర్బలతను గలుగ జేయును గనుక దీర్ఘవ్యాపిత వ్యాధులయందు సోడియం బ్రోమైడ్ నే ఉపయోగింపనగును.

మూర్ఛసంబంధ మగు నస్వస్థతలయందు పొటాసియం బ్రోమైడ్ ఉపయోగింపబడుచున్నది. మూర్ఛలలో కఠినమైన విషయములయందు మాత్రమే పని చేయుచు కొద్దివాటిలో దఱుచుగ నుపయోగింప కుండినటుల దెలియుచున్నది. పై విషయములలో 20 గ్రా॥ మొ॥ 40 గ్రా॥ వఱకు గల పెద్దమోతాదును దినమునకు మూడుసారు లియ్య వలయును; ఈమందును సేవించు చున్నంతకాలమును మాంసభక్షణమును ద్యజించవలయును; లేదా, తగ్గించుట యైనను మంచిది. వ్యాధి యొక్క జాడ అంతరించిన పిమ్మట 2 లేక 3 సంవత్సరముల వఱకు గూడ నిమందును వడపుట ఉత్తమమై యున్నది. దినమునకు 1 దా॥ మోతాదు చొప్పున సోడి

యం బ్రాహ్మైడ్‌ను దీర్ఘకాలము వఱకు గూడ నుపయోగింపవచ్చును. కోరింతదగ్గు, ఊబ్బసము, తాగుడు సంబంధ మగు సంధిగుణమునందలి ప్రథమగతి, పిచ్చియొక్క తీవ్రస్థితి, ఋతుస్రావముయొక్క నిలుపుదలవలన గలిగెడి నరముల సంబంధ మగు నస్వస్థతలు, ఋతుస్రావమునందు అధికస్రావ మగునట్టి కాని తఱుచుగ నగునట్టిగాని లేక అధికకాలమువఱకు నగునట్టిగాని స్థితి, ఋతుస్రావమునందు నొప్పి గలిగెడి స్థితి, నిద్రావస్థయందు ఇంద్రియస్ఖలనము, — యీ వ్యాధులయం దన్నిటి యందును బ్రాహ్మైడ్ యొక్క ఉపయోగమువలన నిశ్చయముగ గుణము కలుగ గలదు. ఈ స్థితులయందు దీనియొక్క, నరముల కుండెడి ప్రతిఫలితక్రియాగుణమును (Reflex Action) హీన పఱచుట యందలి శక్తివలన, నుపయోగమును గలుగ జేయుచున్నదని నమ్మబడు చున్నది. రక్తహీనతను వహించియున్నవారలందు కంటె శరీరదృఢతను వహించియున్నవారల యందు నిది యొక్క—వగుణమును గనబఱచు నట్లు తెలియుచున్నది. తలనొప్పియందు ముఖ్యముగ నీ భేదమును గమనింపవచ్చును.

దీర్ఘమైన మనఃపరిశ్రమ వలనగాని మనోవ్యాకులతవలన గాని గలిగెడి నిద్రారామియందు బ్రాహ్మైడ్ మిగుల నుపయోగకారియై యున్నది. పరుండబోవు ముందర పూర్ణమైన 40 గ్రా॥ మోతాదును దీసికొని, అవసరమైనయెడల 2 గంటల కాలములో అదేమోతాదును మఱియొకసారి దీసికొనినచో, అలసటను బోగొట్టునట్టి యు స్వాభావికమైనట్టియు నగునిద్రను గలుగజేయును; ఈ నిద్రను గలుగజేయుట యందు శిరస్సునందలిరక్తము పరిమాణము హీనత నందుచున్నదని గ్రహింపవలెను.పిచ్చి యందును, శిరస్సునందు రక్తము కూడుకొనినలక్షణములు గనబడినవిషయముల యందును నీ బ్రాహ్మైడ్ యిదేవిధముగ బనిచేయుచున్నదని తెలిసికొనవలయును. ఇత రౌషధములు బనిచేయ నప్పు డొకానొకప్పుడు, మెదడు నందలి యస్వస్థతల వలన గలిగెడు వాంతులను, గర్భవత్సంబంధ మగు వాంతులను, యిది నిలుపు చేయును. ఇది, అనేకవ్యాధులయందు గలిగెడి మూర్ఛలను మాత్రము నిలుపుచేసి, అసలైన వ్యాధులను చికిత్స నొందింప లేకున్నది. అతిమాత్రివ్యాధియొక్క కొన్ని విషయ ములయం దిది మంచి ఫలితముల నిచ్చినట్లును దెలియుచున్నది.

ధనుర్వాయువునందును, స్ట్రిక్‌నిన్ విషప్రయోగమునందును, 1 డ్రా॥ మొ॥ 4 డ్రా॥ వఱకు గల మోతాదు నియ్యవలయును. దీనియొక్క ఉపయోగమువలన తఱు చుగ మొటిమలు లేవవచ్చును; ఈ మొటిమలు ముఖముపై లేచినప్పుడు మందును నిలిపివేయవలసి యుండును. ఈ క్రింద గనబఱచబడెడి యౌషధప్రయోగమునందు

వలె కొంచెము పాషాణము (Arsenic)ను గలిపి యిచ్చిన యెడల, మొటిమలు లేవకుండ నుండును.

రక్తహీనస్థితుల యందు బ్రొమైడ్‌ను వాడుక చేయరాదు. క్లోరల్ హైడ్రేట్, ఓపియం, హయోస్కామి—వీటియొక్క మత్తుసిద్ధియందు దీని నిచ్చిన యెడల మత్తత నధికపఱచు నని జ్ఞాపక ముంచుకొనుట మంచిదియున్నది. నల్లమందు అలవాటు అయినవారలయొక్క యీ అలవాటును దప్పింపజేయుటకు గాను, ప్రతి రెండు గంటలకును 2 దాగ్రాముల బ్రొమైడు మోతాదు నిచ్చి దీర్ఘమైన నిద్ర వచ్చునట్లు జేసినయెడల, యీ నల్లమందుభ్రాయి నిద్రలేచునప్పటికి నల్లమందు నందలి అసక్తి తగ్గిపోవును. మూర్ఛగతుల యందు పొటాసియం బ్రొమైడ్, సోడియం బ్రొమైడ్—యీ రెంటిని యీ క్రిందివిధముగ జేర్చి యియ్యవగును.

పొటాసియం బ్రొమైడ్	...	...	5½ దాగ్రా॥
సోడియం బ్రొమైడ్	...	...	5½ దాగ్రా॥
లైకర్ ఆర్సెనికాలిస్	...	...	1½ దాగ్రా॥
సిరప్ ఆరంటి	...	...	1½ ఔన్సు
ఆక్వా క్లోరోఫారం	...	...	20 ఔన్సులు

వీటిని భాగుగ గలిపి అరఔన్సు మోతాదు చొప్పున భోజనానంతరము దిన మునకు మూడుసారులు దీసికొనవలయును.

మెగ్నీసియం బ్రొమైడ్ — Magnesium Bromide.

హిస్టీరియాయందును మూర్ఛయందును నరములకు శాంతతను గలుగ జేయుటకు గాను 10 గ్రా॥ మొ॥ 20 గ్రా॥ వఱకు గల మోతాదులో నియ్యబడును. నీటిలోను ఆల్కహాల్ లోను గలియును.

మేంగనీజ్ బ్రొమైడ్ — Manganese Bromide.

నరములకు బలవర్ధకౌషధముగ బనిచేయును.

మోతాదు — 1 గ్రా॥ మొ॥ 3 గ్రా॥

కాల్సియం బ్రొమైడ్ — Calcium Bromide.

మూర్ఛయందు మంచి ఫలితముల నిచ్చును.

మోతాదు — 10 గ్రా॥ మొ॥ 20 గ్రా॥

అమ్మోనియం బ్రొమైడ్ — Ammonium Bromide.

ఇతర బ్రొమైడ్‌ల కంటె నిది యొక్కువ బలహీనతను గలుగ జేయును.

మోతాదు — 5 గ్రా॥ మొ॥ 30 గ్రా॥

రీయం — Rheum.

దీనికి రుబార్బ్ (Rhubarb) అను వాడుకపేరు గలదు, తెలుగులో రేవల చిన్ని అందురు; ఇది యొకవిధమగు చెట్టుయొక్క వేఱుతో సంబంధించినదై యున్నది; హిమాలయపర్వతపాంతముల యందును, కాశ్మీరము, నేపాళము, సిక్కిం, భూటాను రాజ్యములయందును దొరకును. ఈ వేళ్లయొక్క పైపెరడును దీసివేసి, యెండబెట్టి మెత్తని పొడిగజేసి, ఔషధముగ నుపయోగింతురు; వాసన యొకవిధమైన వాటును వహించియుండును.

దీనిని చిన్ని మోతాదులుగ (2 గ్రా॥ మొ॥ 5 గ్రా॥) నుపయోగించిన యెడల జీర్ణాశయమునందు జాఠరరసస్రావము నధిక పఱచి జీర్ణకారిగ బనిచేయుచు, ఆకలికి జొరుకుదనమును బుట్టించును. ఇంకు సంబంధమగు టింక్చరు చాలకాలము నుండి బలవర్ధకౌషధముగ నుపయోగింపబడు చున్నది. ఇది త్వరితముగనే రక్తమునందు బ్రవేశించి, కార్జమునకు జొరుకును బుట్టించి పైత్యస్రావమును యొక్కువ చేయును.

పెద్దమోతాదులలో (20 గ్రా॥) వాడుక జేసిన యెడల విరేచనకారిగ బనిచేయును; పేగులయందలి స్రావములను కొంచెముగ నధిక పఱచును.

ఇది కొంత వఱకు విరేచన కారిగ బనిచేసినపిమ్మట దీనియం దుండెడి ట్యానిక్ ఆసిడ్ యొక్క గుణఫలితముగ జీర్ణకోశస్రావములు తగ్గింపు నంది మలబద్ధ మును గలుగజేయును; ఈకారణముచేత దీర్ఘవ్యాపిత మగు మలబద్ధము నందు దీనిని వాడుక చేయగిట్టదు.

దీనియందు పైన చెప్పబడిన గుణ ముండి యుండుటచే, అతివిరేచనవ్యాధి యందు జీర్ణకోశమునందలి రేగుదలను గలుగజేసెడి యాహారపదార్థమును దేనినైనను సుందుగ దొలగింపజేసి, పిమ్మట విరేచనములను గట్టునట్లు చేయుట కిది మంచి యౌషధమై యున్నది.

రక్తస్రావము (మూలశంక మొదలగునవి) లందు దీనివలె నుపయోగమైనవి వేఱుగ లేవని చెప్పవచ్చును; దీనియొక్క వేరును మెల్లగ నోటిలో నమలినయెడల నేక్కువ గుణము నిచ్చునని కొందఱి యభిప్రాయమై యున్నది; కాని దీనియొక్క విరేచనబద్ధగుణమును గ్రమపఱచుటకుగాను రాత్రియందు పాలపై అరఔన్సు ఆలివ్ ఆయిల్ ను వేసి పుచ్చుకొనవలయును.

పైత్యస్రావ మధికమగుటచేతను, రీయంయొక్క వర్ణగుణముచేతను, విరేచనములు మొదటగా నల్లగనుండును; పిమ్మట కొంచెముగ దెల్లనై యుండును. దీనియొక్క వర్ణపదార్థమునందు క్రైసోఫానిక్ ఆసిడ్ (Chrysophanic Acid) ఉండి యున్నది; దీనిని, చెమట యందును, పాలయందును, మూత్రమునందును—ముఖ్యముగ జీవరదానియందు కనుగొన వచ్చును.

సమానభాగముగ సోడియం బైకార్బనేటును గలిపి యిచ్చినచో దీనియొక్క స్రావముల నణచివేయు గుణమును బ్రేరితపరచుటయే గాక, రుచియందలి అసహ్యతను బోగొట్టును.

దీనిని వాడుక చేయుటలో నితరపదార్థములతో గలిసియున్న పల్విస్ రీయై కో (Pulvis Rheii Co)ను ఉపయోగించుట మంచిది; దీనిని పాలతో గలిపి యియ్యనగును; బిడ్డలకు గలిగెడి వివిధములగు జీర్ణకోశాస్వస్థతల యందు ఉపయోగకరమగు విరేచనకారిగ ఇనిచేయును. సిరప్ రీయై (Syrup Rheii) ధనియపు వాసనను గలిగియుండి, దీనియొక్క అసలైన వాసన నణచివేయు గుణమును గలిగియుండుటచేత, బిడ్డలకు ముఖ్యముగ దగియున్నది.

రీయం పౌడియొక్క మోతాదు — మఱల మఱల నిచ్చుటకు 3 గ్రా॥ మొ॥ 10 గ్రా॥; ఒకేమోతాదు — 15 గ్రా॥ మొ॥ 30 గ్రా॥: 1 సం॥ వయసుగల బిడ్డకు 3 గ్రా॥

ఎక్స్ట్రాక్టు రీయై — Extract Rheii.

బూడిదవర్ణము గలిగి ఆరుదలస్థితియం దుండెడిది.

మోతాదు — 2 గ్రా॥ మొ॥ 8 గ్రా॥

ఇన్ఫ్యూజన్ రీయై — Infusion Rheii.

ఒకఔన్సు రేవలచిన్ని (Rhubarb) వేరును ముక్కలుగా గోసి 1 పైంటు మసల కాగిన నీటిలో నొక పావుగంటకాల ముంచి వడపోయవలయును.

మోతాదు—½ ఔన్సు మొ॥ 1 ఔన్సు.

పిల్యూలా రీయై కో — Pilula Rheii Co.

దీనిలో రుబార్బు, ఆలోజ్, (మూసాంబరము) మెగ్నీసియా, పెప్పర్‌మింట్ ఆయిల్ — యివి కలియును.

మోతాదు — 4 గ్రా॥ మొ॥ 8 గ్రా॥

పల్విస్ రీయై కో — Pulvis Rheii Co.

దీనికి గ్రగరీజ్ పౌడర్ (Gregory's Powder) అను పేరుకూడ కలదు. కొంచెముగా పసుపు వర్ణము కలిగినపొడి; అమ్లసిత్తికి బ్రతిహతముగ బనిచేసి, జీర్ణ కారిగను, విరేచనకారిగను, బనిచేయును,

మోతాదు — 20 గ్రా॥ మొ॥ 60 గ్రా॥; పాలలో గలిపి యియ్యనగును; 1 సం॥ వయసుగల బిడ్డకు 5 గ్రా॥.

సిరప్ రీయై — Syrup Rheii.

2 ఔన్సుల రుబార్బు వేరును, 2 ఔన్సుల ధనియములను— దీసి వీటితో 24 ఔన్సుల జలమును 8 ఔన్సుల ఆల్కహాల్‌ను గలిపి 14 ఔన్సులు అగునట్లుగా గాచి, పిమ్మట 24 ఔన్సుల చక్కెరను గలిపి నిప్పుసెగపైన చక్కెర గలిసి పోవునట్లుగ జేయవలయును.

మోతాదు — ½ దా్రా॥ మొ॥ 2 దా్రా॥; ఒకసంవత్సరము వయసుగల బిడ్డకు ½ దా్రా॥

టింక్చర్ రీయై కో — Tincture Rheii Co.

దీనిలో రుబార్బుయును, ఏలకులును, ధనియములును, గ్లిసరీన్‌యును, గలియును.

మోతాదు — మఱల మఱల నిచ్చుటకు ½ దా్రా॥ మొ॥ 1 దా్రా; ఒకే మోతాదుగ 2 దా్రా॥ మొ॥ 4 దా్రా॥

ఓలియం రిసైని (క్యాస్టర్ ఆయిల్) — Oleum Ricini (Castor Oil).

దీనికే చిట్టాముదము అను వాడుకపేరు గలదు; జిగురుగ నుండి దాదాపు వాసన లేకుండగ, నిర్వర్ణమైనట్టి చమురు; చిట్టాముదపు గింజలనుండి తీయబడినది.

ఇది సాధువిరేచనకారిగ బనిచేయును; పొత్తికడుపుపై దీనిని రుద్దుటవలనగూడ విరేచనము లగునట్లు చెప్పబడుచున్నది. పేగులయందలి గ్రంథులకు గొంచెముగా జురుకు గలుగజేయబడి, సుమారు అరుగంటల కాలములో మిగుల మెత్తనైన విరేచనము లగునట్లుచేయును; ఈవిరేచనము లగునపుడు అంతగా నొప్పి లేకుండగను శరీరమం దెట్టి విధమైన కలతయును గలుగకుండగను, నుండును. విరేచనములు నిల్లివిరేచనములుగ నుండవు. ఈచమురు మలము గుండ్ర వెలువడును; స్త్రీలకు స్తన్యముగుండ గూడ నీచమురు వెలువడును; ఇందులకు నిదర్శనముగ జిట్టాముదమును బుచ్చుకొనిన స్త్రీలకు బాలుదార్వి బిడ్డ లుండినయెడల నట్టి బిడ్డలకు గూడ విరేచనము లగును.

ఈచమురు దీయబడు ఆముదపుగింజలు విషయుతములై యున్నవి; వీటియందు బలమైన రేగుదలను గలుగజేయు గుణము కలదు; ఇది వృక్షసంబంధమగు బలమైన విషములలో నొకటి. ఈ విషసంబంధ మేమియు ఆముదమునందు లేదు.

కొన్ని విషయములలో దీనియొక్క యుపయోగమువలన రీయం నందు వలెనే "అస్ట్రింజెంట్" గుణములు గనబడును. గర్భిణీ స్త్రీలకు నిది శ్లేమకరమైన విరేచనకారియై యున్నది; కాని, యిది కృమముగను తఱుచుగను నుపయోగింపబడుచున్నపుడు పెద్దమోతాదుల నిచ్చినగాని పనిచేయక పోవచ్చును; ఈవిషయములలో నొకప్పుడు పెద్ద మోతాదు (1 ఔన్సు) నియ్యక, 1 లేక 2 దార్మిల నిచ్చినంతటనే యీ ఔషధమునకు సహజబలము మఱల గలిగి విరివైన విరేచనము లగుట బ్రారంభించును.

దీనియొక్క సౌమ్యగుణములను బట్టి బిడ్డలకును పసివారలకును నిది శ్లేమకర మగు విరేచనకారిగ నెంచ బడుచున్నది. పసివయస్సునందు జీర్ణకోశమునం దుండెడి రేగుదల పదార్థమువలన గలిగెడి అతివిరేచనముల నాపుజేయుటకుగాను నిది మంచి ఔషధమై యున్నది.

పేగులయందు మలము పేరుకొని యున్నస్థితులయం దిది చాలకాలము మంచి పేరును వహించియున్నది. కాని, విశేషపరిమాణముగల ఉడుకునీటిని ఆసనము ద్వారా "యెనిమా"ను యియ్యకుండ బ్రత్యేకముగ దీనిపై నాధారపడి యుండ దగదు. రేగుపండ్లు మొదలగువాటి తోళ్లు పేగులలో నిలువయున్నపుడు చిట్టాముదము వల్ల నుపయోగము లేకపోవచ్చును; ఇట్టి విషయములలో రసభస్మము నియ్యనగును.

కంటియందు అన్యమైన పదార్థమేదైన జిక్కుకొని యున్నపుడు ఒకచుక్క చిట్టాముదమును కంటిలో వేసిన యెడల శమనముగ నుండి సంరక్షకరమైయుండును.

దీనియొక్క వెగటును, అరుచిని, బోగొట్టుటకుగాను కాఫీతోగాని, అల్లపు రసముతోగాని, దీనిని బుచ్చుకొనవచ్చును; జిగటదనమును దగ్గింప జేయుటకును, యెక్కువ దర్వాకారమును వహించి యుండునటుల జేయుటకును, పుచ్చుకొనుముంద ర దీనిని గొంచెముగ వెచ్చజేయుట మంచిది. ఉదయమున 4 గంటలకును 5 గంటల కును మధ్యకాలములో నోటియందలి స్రావములు అరుదల స్థితియం దుండినపుడు దీనిని బుచ్చుకొనిన యెడల, దీనిరుచి నంతగా గ్రహించుటకు వీలుగ నుండదు గావున, నాసమయమున దీనిని సేవించుట మంచిదైయున్నది.

పేగులయొక్క మెలివేయుటను అటంకపఱచుటకై ½ ఔన్సు చిట్టాముదము లో 10 మి॥ మొ॥ 20 మి॥ వఱకు టింక్చర్ ఓపియంను గలుపుట మంచిది.

బిడ్డలు పెద్దమోతాదులను బాగుగ భరింతురు; అప్పుడు పుట్టిన బిడ్డలకుగూడ నసౌఖ్యకరమగు ఫలితములు లేకుండగ 1 దా॥ము చిట్టాముదము నియ్యవచ్చును. పెద్దవారలకు మొదటగా దీనిని సేవించునప్పుడు ½ ఔన్సు మోతాదుకంటె నెన్నడు హెచ్చు నియ్యగూడదు.

స్నానాగ్నిములు వాపుదల నందినపుడు పైన దఱుచుగ చిట్టాముదమును రాయు టవలన నుపయోగకారిగ నుండగలదు.

మోతాదు— 1 దా॥ మొ॥ 8 దా॥; 1 సం॥ వయసుగల బిడ్డకు 1 దా॥

ఆముదపు ఆకులు — Castor Leaves.

పాలను వృద్ధిపఱచుటకుగాను ఆముదపు ఆకులు ఈక్రింది విధముగ నుపయో గింపబడును. చేతిలోండా ఆముదపు ఆకులను దీసికొని 6 మొదలు 8 పైంట్లవఱకుగల నీటిలో నుడుకబెట్టి గోరువెచ్చగ నుండెడి యీ కషాయముతో స్తనములను ఒక పావుగంటసేపు తడిపి, పిమ్మట నీ యుడుకబెట్టిన ఆకులను స్తనములపై పరువవలయును. కొద్దిగంటల కాలములోపలనే దీనియొక్క ఫలితములు గాన్పించును. ఇంతకంటె తేలికయిన పద్ధతియైనను సమానఫలితమునే యిచ్చునట్టి యింకొకమార్గము గలదు; ఆముదపు ఆకులను నిప్పుసెగపై వెచ్చచేసి యొకదానిపై నొకటి పొరలు పొరలుగా స్తనములపై వేసినను పాలయొక్క స్రావ మధికమగును.

రోజ్‌మెరీని ఆయిల్ — Rosmarini Oil.

నిర్వర్ణమైనట్టిగాని కొంచెముగా పసుపురంగు గలిగినట్టిగాని, రోజ్‌మెరీ పుష్పములనుండి తయారు చేయబడిన చమురు. లోనికి దీసికొనినయెడల మిగుల జొరుకుదనమును బుట్టించును; పెప్పర్‌మింట్ వలెనే పనిచేయును.

పైన రాయుటవలన నట్లు రాయబడిన స్థలమునకు రక్తమధికముగ బ్రవహించి యెర్రగ నగును; బట్టతల యేర్పడిన విషయములలో దీనిని తలపై రాసినచో జెండుకి కలయొక్క— కుచ్చుళ్లకు అధికముగ రక్తప్రచార మేర్పడి పోషణను గలుగజేయునని యెంచబడుచున్నది. దీనితో కెంతారిడీస్‌ను గలిపినయెడల నుపయోగము అధికమగును. దీనియొక్క— వాసనను బట్టి దీనిని లినిమెంట్లలో దఱుచుగ గలుపుదురు.

ఈకిందిది ప్రక్షేపణము బట్టతలకు మిగుల నుపయోగమై యున్నది.

రోజ్‌మెరీని ఆయిల్	...	...	... 4 దా్రా.
లైకర్ యెపిస్‌పాస్టికస్	...	...	... 2 దా్రా.
ఓలియం అమిగ్డాలా డల్సిస్ (తియ్యబాదం నూనె)			... 1½ ఔన్సు.
స్పిరిట్ క్యాంఫర్	...	...	... 2 ఔన్సులు.
బొరాక్సు (పెలిగారము)	...	...	... 2 దా్రా.
గ్లిసరీన్	...	...	... 6 దా్రా.
రోజ్ ఆయిల్	...	...	... 8 చుక్కలు.
టింక్చర్ జాబరాండి	...	...	... 1 ఔన్సు.

వీటి నన్నిటిని బాగుగా గలిపి ప్రతిరాత్రియును జెండుకిలయొక్క— కుదుళ్ళకు రాయనగును.

మోతాదు — ½ మి॥ మొ॥ 3 మి॥

రోజ్ — Rose.

రోజ్ అనగా గులాబీ పుష్పము; దీనితో జేయబడెడి ద్రవములు సువాసనకై ఉపయోగింపబడును; దీనితో జేయబడెడి నేత్రశుద్ధికారులను గండూషములును శమనమును గలుగజేయునని కొందఱు నమ్ముచున్నారు. దీనితో జేయ

బడు అత్తరునకు యింగ్లీషులో ఆటో ఆఫ్ రోజ్ (Otto of Rose) అందురు; ఇది మిగుల బలమైన వాసనను గలిగియుండును.

రోజ్ వాటర్ — Rose Water.

దీనికే పన్నీరు అందురు; గులాబీపుష్పములను బట్టీపెట్టి దీనిని తయారు చేయుదురు. దీని నుపయోగించుటకు ముందుగా రెట్టింపునీటిలో గలుపవలయును. నేత్రములను బరిశుభ్రపఱచి చల్లదనమును గలుగజేయును.

కన్ఫెక్షన్ ఆఫ్ రోజెస్ — Confection of Roses.

1 పౌను అప్పుడు కోసిన గులాబీ పుష్పములయొక్క రేకులను 3 పౌనుల పంచదారతో గలిపి కొట్టుటవలన నేర్పడెడి ఊదారంగుగల మెత్తని ముద్దవలె నుండెడిది. మాత్రలను చేటి నైనను దినుటకు వీలుగ నుండునటుల నుపయోగింప దగినది.

రోజ్ సిరప్ — Rose Syrup.

దీనికే గులాబీ షరబత్ అను వాడుక పేరు గలదు. 2 ఔన్సుల యెర్రగులాబీ పుష్పములయొక్క యెండిన రేకులను 1 పైంటు మసలకాగిన నీటిలో వేసి 2 గంటలు నిలువయుంచి, దళసరిగుడ్డ గుండా పిండి, మసలగాచి, వడపోసి, 30 ఔన్సుల పంచదారను గలిపి, సన్నని నిప్పుసెగపై యీపంచదార కరగునట్లు చేయవలెను. దీనికే గులాబీ షరబత్ అందురు. దీనిని నీటిలో వేసి త్రాగినచో జలవచేయునని కొందఱు యభిప్రాయమై యున్నది.

మోతాదు — ½ దా॥ మొ॥ 1 దా॥

సుగర్ (చక్కెర) — **Sugar.**

ఆహారపదార్థముగ నిది మంచిగుణములను గలిగియున్నది; శరీరమునందలి కొవ్వుపదార్థమునకు బోషణ చేయుచు, శ్వాసకోశవ్యవహారముల కింధనముగ వ్యంచుచున్నది. వైద్యుడు దీనిని ఔషధయోగములను రుచికరముగ జేయుటకై యుపయోగింప నగును.

మిల్క్ సుగర్ — Milk Sugar.

దీనికి ల్యాక్టోస్ (Lactose) అను పేరుకూడ గలదు; పేరబెట్టిన పాలలో పెరుగు కాగా నిలుచు సీళ్లనుండి తయారుచేయబడి, తెల్లని స్ఫటికములవలె నుండి,

తియ్యని రుచి గలది. అజీర్ణవ్యాధిగ్రస్తులకు ఆహారమును దియ్యబఱచుటకు చెఱకు పంచదారకు బదులుగా నుపయోగించబడును. ఇది మిగుల నుపయోగమగు మూత్ర పరిశోధకౌషధగ నెంచబడుచున్నది; గుండెనంజు నందు మూత్రమును విశేషముగ నధికపరచును. ధాతునష్టమునందుగూడ మూత్రపరిశోధకౌషధగ బనిచేయును గాని యీ విషయమున నిగుణ మంతగా స్పష్టీకరించి కనబడదు. దీనియొక్క మోతాదునందు మిగుల వార గలదు. ఒకదినమునందు వాడదగిన మోతాదు 3 దా॥ మొదలు 3 ఔన్సుల వరకు నేర్పరచబడి యున్నది.

సిరప్ — Syrup.

నిర్వర్ణమై చిక్కగనుండెడి షరబత్; 4 పౌనుల చక్కెరను $2\frac{1}{2}$ పౌనుల జలములో గలిపి చేసెడిది. మందులను రుచికరముగ జేయుటకై కలుపనగును.

సాలోల్ – Salol.

నీటిలో గలియనట్టియూ, నిర్వర్ణమైనట్టియు, స్ఫటికములు; దీనిని లోని కిచ్చిన తరువాత జీర్ణాశయమునందు శిథిల మందక, పేగులలోనికి బ్రవేశించినజెంటనే మధురసము (Pancreatic Juice)తో గలిసి, దానివలన సాలిసైలిక్ ఆసిడ్ క్రిందను ఫెనాల్ క్రిందను మార్పుచేయబడును; శీఘ్రముగనే దీని అంతర్భాగములు మూత్రమునందు గనబడును. సాలోల్‌ను పెద్దమోతాదులలో నుపయోగించిన యెడల, మూత్రము ఆకుపచ్చ నలుపు వర్ణములు గలిసిన రంగును జెంది, కార్బాలిక్ ఆసిడ్, సాలిసైలిక్ ఆసిడ్‌ల వలన విషమస్థితి గటసించిన విషయములందు గలిగిన దుర్లక్షణములు గనబడును. అయినప్పటికిని, ఆ రెంటి యంతటి విషఫలితములను గనబరచనేరదు; దుష్ఫలితము లేమియు గలుగ కుండ జ్వరములలో 15 గ్రా॥ మొ॥ 30 గ్రా॥ వఱకు నియ్యవచ్చును. అట్టిమోతాదు నిచ్చినపిమ్మట శరీరపువేడిమి యందు 5 డిగ్రీల వఱకును తగ్గుదల గనబడవచ్చును. తీవ్రసీలియందున్న కీళ్లనొప్పులలో నిది మిగుల నుపయోగకారిగ బనిచేయును. ఇట్టి సందర్భములో నీ వ్యాధియందు యిది సాలిసైలిక్ ఆసిడ్ వలెనే బనిచేయును, కీళ్లనొప్పులయొక్క ఉద్ధృతావస్థయందును, దీర్ఘ వ్యాపితస్థితియందును, నడుమునొప్పి, తుంటినొప్పి, తలనొప్పి, ఋయవ్యాధి—నీటియందు గుణమును గనపఱచును. మూత్రము యొక్క కుళ్ళుదల స్థితియందు లోని కిచ్చుటవలన బోరిక్ ఆసిడ్ వలెనే పనిచేయుచు పిచికారీ వగైరాల ఉపయోగము నక్కర లేకుండ జేయును; పేగులయందు కుళ్ళుదల స్థితి లేకుండజేసి పైత్యసాధ్యము

నధికముగ దర్శివపఱుచుటచేత పైత్యసంబంధ మగు రోగాల్లను హరింపజేయును; దీని యొక్క సాల్యూషనును, గండూషముగను, గాయములను శుభ్రపఱుచుటకును గూడ నుపయోగింప నగును. 12 గ్రా॥ ను సామాన్య మోతాదుగ నెంచి, దీనిని 4 గంటల కొకసారి యియ్యవచ్చును. దీనిలో పేగులయందు రాళ్లుగ నేర్పడిడి గుణము కలదు గావున దీనిని బిస్మత్ సబ్‌నైట్రిస్ తో జేర్చి యిచ్చినయెడల ఏ బాధ కలుగనేరదు. శరీరమునకు ఉపరిభాగమునం దుపయోగించుటలో నిది అయిడోఫారం వలెనే బనిచేయును; చాలమంది దీనిని అయిడోఫారంకు బదులుగా నుపయోగింప నగు నని స్థిరపఱచి యున్నారు. దీనియందు 100 కి 38 పాళ్లు కార్బాలిక్ ఆసిడ్ కలదు.

2 భాగముల హారతి కర్పూరమును 3 భాగముల సాలోల్‌తో గలిపి కాచిన యెడల జిక్కని దర్శివపదార్థము యేర్పడును. దీనికి సాలోల్ క్యాంఫర్ (Salol Camphor) అందురు. చీము పట్టకుండ జేయుటకు గాను పైనరాయుట కుపయోగింతురు. 2 దార్శిముల సాలోలును, 2 దార్శిముల ఈథర్‌ను, 2 ఔన్సుల కలోడియంను— ఈమూటిని గలిపినచో జిక్కని దర్శివపదార్థ మేర్పడును. దీనిని కీళ్లనొప్పులయందు నొప్పులతో గూడిన కీళ్లకు పైన లేపనముగ నుపయోగింప వచ్చును.

మోతాదు— 5 గ్రా॥ మొ॥ 15 గ్రా॥

సాండల్ వుడ్ ఆయిల్ — Sandalwood Oil.

దీనికి సామాన్య వాడుక యందు చందినీ అత్తరు అందురు; మంచిగంధపు చెక్క నుండి దీయబడిన చమురు; దళసైనట్టియు, కొంచెముగ బసుపు రంగు గలిగి నట్టియు, మంచి వాసనను గలిగి నట్టియు, నూనె.

దీనియొక్క గుణమునందు కాపేబాను బోలి, గనోరియా వ్యాధియందలి చికిత్సకై ఉపయోగింపబడును. మూత్రిముగుండ నిది పెలువరింపజేయ బడునపుడు మూత్రాశయముయొక్కయు మూత్రకోశముయొక్కయు ఆమసంబంధ మగు పొరలపై నిది పనిచేయును.

దీనిని 20 మినిమల మోతాదులలో నిచ్చుట వలన 60 గంటల లోపలనే గనోరియా (సెగ) సంబంధ మగు స్రావమును తగ్గుదల నందింప జేయును; ఈకొలములో నుగుణము గనబడక పోయినయెడల, దీనివలన నిక మంచిగుణము గలుగజాలదని చాలవఱకు నెంచనగును. సెగవ్యాధియొక్క జాడ పూర్తిగ నంతరించిన పిమ్మట గూడ

కొంతకాలమువఱకు దీనిని ఉపయోగించ వలయును. దీర్ఘవ్యాపిత మగు రొమ్ముపడిసె మునందు, 8 చుక్కలను పంచదారపై వేసి తీసికొనువటలన, పాడిదగ్గును నెమ్మది పఱచును. 15 మినిముల మోతాదును దినమునకు 3 సారు లిచ్చుటవలనను నొకప్పుడు గనోరియా వ్యాధియందు ఉపయోగ ముండ గలదు.

మోతాదు—5 మి॥ మొ॥ 30 మి॥

లైకర్ శాంటాల్ కం బక్కు– యెట్ క్యుబెబ్ —Liquor Santal cum Buchu et Cubeb.

పసుపు వర్ణముగల మంచిగంధపుచెక్క– పొడి 4 భాగములు, బక్కు–పొడి 1 భాగము, క్యుబెబ్ (చలువ మిరియాలు) పొడి 1 భాగము, 14 భాగములు ఆల్కహాల్— ఇవి కలియును.

గనోరియా వ్యాధియం దుపయోగింప దగినది.

మోతాదు — 1 దా॥ మొ॥ 2 దా॥

శాంటోనీన్ – Santonine.

నిర్వర్ణమైనట్టి చిన్న పలుకులుగ నుండును; కొలుతురు దగిలినచో పసుపురంగు దేలును. పేగులయం దుండెడి, నులిపురుగులను, వానపాముల వలె నుండెడి పురుగు (Round worms) లను, నశింపు నంద జేయును; కృిమమైన విధమున దీని నుప యోగించిన యెడల ఏ పురుగులను నశింపుజేయుట కిది మంచి మందై యున్నది. టేపుపురం (Tape worm) పైన నిది యేవిధమైన పనిని జేయజాలదు.

దీనిని పెద్దమోతాదులలో నిచ్చిన యెడల విరేచనములను గలుగజేయుటయే గాక మెదడు సంబంధ మగు నస్వస్థతలను గూడ గలుగ జేయును. ప్రేగులలోని పురుగులను జంపుటకు, విరేచనములను గలుగచేయునట్టి కొద్దిమోతాదులే చాలును. మిక్కిలి పపిడ్డలయందు గొన్నివిషయములలో దీనియొక్క– ఉపయోగము వలన మూర్ఛలు కలిగి మరణము గూడ దటస్థించి యున్నది.

ఒకవూట నిరాహారస్థితియం దుండిన పిమ్మటగాని, సాధువిరేచనకారి నుప యోగించిన పిమ్మటగాని, దీనిని వాడుక చేసినయెడల సెక్కు–వ నిశ్చితమైన గుణఫలిత ముల నిచ్చును. దీనిని యితరమైన విరేచనకారులతో నిచ్చుటకంటె చిట్టాముదముతో

నిచ్చుటయే శ్రేష్ఠమని, డాక్టర్ కుచిన్ మాస్టరుగారు యొక్క బిడ్డల ఆసుపత్రిలో గొన్నివేల సంఖ్యగల విషయములలో దమ అనుభవమువలన దెలిసికొని పరిచురము చేసిన యంశమైయున్నది. ఈ యౌషధము పెద్దమోతాదులలో నియ్యబడినను ఆసౌఖ్యకరములగు గుణములు గనబడలేదు. చిట్టాముదము, యెట్టి దుష్కలితములను గలుగనియ్యకుండ, శాంటొనిన్ యొక్క అపాయగుణములను జాలవఱకు దగ్గింప జేయునట్లు కనబడుచున్నది. రెండు సంవత్సరముల వయసుగల బిడ్డకు నిచ్చింపబోవు ముందర 2 గ్రా॥ శాంటొనిన్ను ఒకదాము చిట్టాముదమునందు గలిపి యిచ్చి, ఉదయమున అవసరమని తోచినచో మఱికొంత చిట్టాముదము నియ్యవచ్చును. సామాన్యముగ బుఱుగు మరణము నందియే మలముగుండ వెలువడును; ఈమందు పురుగులందు మూర్ఛగతియందలి కదలికలను గలుగజేయుటచే వ్రేగులయందును గదలిక గలిగి, యీపురుగులను వెలువరింప జేయును.

శాంటొనిన్ యొక్క ఉపయోగమువలన గొన్ని అపరూపమైన గుణములు గనబడును; దీనిని వాడుకచేసిన యొకగంటకాలములోపల పసుపువర్ణమును వహించిన దృష్టి కలుగవచ్చును, పదార్థమును పసుపు వర్ణమునుగాని ఆకుపచ్చవర్ణమునుగాని వహించి యుండును; ఊదావర్ణమును గష్టముతో గుర్తింపవచ్చును. ఆఘ్రాణమునందును, రుచియందును గూడ నిట్టి వింతైన గుణములు గనబడివచ్చును. మూత్రము, పసుపు వర్ణమునుగాని, నారింజవర్ణమునుగాని, యెరుపువర్ణమునుగాని, తెఱుగవహించి యుండును. శాంటొనిన్ మూత్రగ్రంథులకు జురుకుదనమును బుట్టించి మూత్రపరీక్షకారిగ బనిచేయుచు మూత్రముగుండె నిది వెలువడిపోవును; ఒకప్పుడు మూత్రాశయమునకు రేగుదలనుగూడ గలిగింపవచ్చును. గనోరియావ్యాధి ముదిరి ఆమము వెలువడు చుండెడి స్థితియందును, ధాతునష్టమునందు ధాతుపదార్థమును మును దగ్గించుట యందును, నిది పనిచేయునని చెప్పబడుచున్నది. బ్రోమైడ్లయొక్క ఉపయోగము గనబడిక పోయినపుడు మూర్ఛస్థితియందు దీని నుపయోగించుటకు గొందఱు సిఫారసు చేసియున్నారు.

చిట్టాముదముయొక్క రుచిని భరింప జాలని వారికి దీనిని గొంచెము రసభస్మము (Calomel) తో గలిపి యియ్యవచ్చును.

బిడ్డలకు వెన్నలోగాని రొట్టెలోగాని పాదిగి యిచ్చినను యియ్యవచ్చును.

మోతాదు — 2 గ్రా॥ మొ॥ 5 గ్రా॥ (చక్కరలో)

సార్సపరిల్లా (సుగంధిపాల) Sarsaparilla.

సుగంధిపాల చెట్లయొక్క వేళ్లనుండి తయారు చేయబడిన ఔషధము; ఈ ఓషధినిగూర్చి భిన్నాభిప్రాయము లుండియున్నవి. కొందఱు వైద్యశాస్త్రజ్ఞులు దీనిని బొత్తుగ నిరుపయోగమైనదని యెంచుచున్నారు; కాని చాలమందిచే నిది మూత్ర ప్రకోపకారిగను, జ్వరమును దగ్గించునదిగను, కొఱుకువ్యాధియందు బ్రియోజనకారి గను, నెంచబడుచున్నది. దీని నితర ఔషధములతో జేర్చి, దీర్ఘ వ్యాపితమగు కీళ్లనొప్పుల యందును, చర్మవ్యాధుల యందును, రక్తమును బరిశుద్ధిపఱచుట యందును, నుపయోగింతురు.

ఎక్స్ట్రాక్టు సార్సా లిక్విడ్ — Extract Sarsae Liquid.

కాఫీవలె బూడిదరంగును గలిగిన ద్రవపదార్థము; దీనియందు సుగంధిపాల యును, ఆల్కహాల్ యును, గ్లిసరిన్ యును, గలియును,

మోతాదు — 2 డ్రా॥ మొ॥ 4 డ్రా॥

ఇన్ఫ్యూజన్ సార్సా — Infusion Sarsa.

అరపైంటు మసల గాగిన నీళ్లలో ఒక ఔన్సు యెత్తుగల సుగంధిపాలవేళ్లను ముక్కలుగా గొట్టివేసి, ఒకగంటసేపు నిలువయుంచి, వడపోసి, దీనిని దినమున కు 2 ఔన్సులు మొదలు 3 ఔన్సుల వఱకు బుచ్చుకొనవచ్చును. ఈ కషాయము కొంచెము వెచ్చగ నుండగనే బుచ్చుకొనుట శ్రేష్ఠము. దీనిలో గొంచెము పాలను పంచదారయును గలిపినయెడల తేయాకు నీళ్లవలె నుండును. అజీర్ణవ్యాధి, ఆకలి మందగింపు, కొఱుకుసంబంధమగు చర్మవ్యాధులు, పుండ్లు, దీర్ఘవ్యాపితమగు కీళ్ళ నొప్పులు, శరీరము పాలిపోయినస్థితి— వీటియం దుపయోగింప నగును.

సెనిగా — Senega.

ఒక విధమైన చెట్టుయొక్క వేళ్లతో జేయబడిన యీ ఔషధము శ్వాసకోశ ములయొక్క అవసంబంధమగు పొరలపై బనిచేయుటచే కఫమును వెలిబుచ్చును. కఫము విశేషించి యుండి జిగురును వహించియున్న స్థితియందు నిది యియ్యబడును. దీనితో అమ్మోనియం కార్బనస్ను గలిపి యిచ్చినయెడల దీనియొక్క ఉపయోగ మధికమగును

దీనియొక్క వేరును నమలినయెడల కారముగా నుండి నోటియందలి ఉమ్మి యొక్క స్రావము నధికపఱుచును; పెద్దమోతాదులలో వాంతికారిగ బనిచేయుచు, విరేచనములను గూడ గలిగింపవచ్చును. ఆరోగ్యస్థితియందు ఇది మూత్రపరిమాణము నధిక పఱుచును; కాని, గుండెయొక్కగాని మూత్రగ్రంధుల యొక్కగాని వ్యాధి స్థితులయందు మూత్రము నధికపఱుచును.

దీర్ఘ వ్యాపిత మగు రొమ్ములపడిసెము (Bronchitis) నందు ఈ క్రింది ఔషధ యోగము బాగుగ బనిచేయగలదు.

టింక్చర్ సెనిగా (Tincture Senega) ... ... 4 డ్రా
టింక్చర్ క్యాంఫర్ కో (Tincture Camphor Co.) ... 4 డ్రా
అమ్మోనియా కార్బనస్ (Ammonia Carbonas) ... ... 1½ దా
ఇన్ఫ్యూజన్ సెనిగా (Infusion Senega)... ... ... 7 ఔన్సులు

½ ఔన్సు మోతాదుచొప్పున మూడు గంటల కొకపర్యాయ మియ్యవలయును.

ఇన్ఫ్యూజన్ సెనిగా — Infusion Senega.

సెనిగావేళ్లు 1 ఔన్సును 1 పైంటు మసల డ్రాగిన నీళ్ళలో వేసి యొక అర గంటకాల మంచి వడపోయవలయును.

మోతాదు ½ ఔన్సు మొ॥ 1 ఔన్సు; దగ్గుల కుపయోగించు మందుల యందు గలుపబడును.

టింక్చర్ సెనిగా — Tincture Senega.

దీనిలో అల్కహాల్ గలిసి యుండును; 5 వ పాలు సెనిగా పొడరు ఉండును.

మోతాదు — ½ దా॥ మొ॥ 1 దా॥

సెన్నా (సునాముఖి) — Senna.

సునాముఖి అకు దక్షిణ ఇండియా యందు ముఖ్యముగా తిరునల్వేలి జిల్లా యందు దొరకును. ఈఆకులు పూర్ణమైనవిగను, శుభ్రమైనవిగను, పెళుసు గలవి గను, కొంచెము ఆకుపచ్చవర్ణముగాని పసుపువర్ణముగాని గలవిగను, బలమైనవాసన

గలవిగను, నుండవలయును. సునాముఖీ ఆకులు 1 ఔన్సును, నలుగ గొట్టిన అల్లమును లవంగములను చెరియొక అరదాృమును, మసలగాృగిన నీళ్లను 10 ఔన్సులను—వీటి నన్నిటిని గలిపి యొక గంటసేపు నిలువ యుంచవలయును; అప్పుడు వడపోసి 1½ ఔన్సు మొదలు 2 ఔన్సులవఱకు గలమోతాదులో నియ్యవచ్చును. బిడ్డలకు వయస్సును బట్టి తగ్గించి యియ్యవలసి యుండును. మలబద్ధమునొక్క— అన్నివిధముల యంచును దీని నియ్యనగును. పైవలెగాక దీనిని విడిగా నిచ్చుటవలన ప్రేగులను మెలి వేయు గుణము కనబడవచ్చును. అజీర్ణవ్యాధియందుగూడ వాడుక చేయవచ్చును. బిడ్డలకిచ్చుటంతగా మంచిది కాదు; బిడ్డలకు చిట్టాముదమును వాడుటయే మంచిది.

ఇన్‌ఫ్యూజన్ సెన్నా—Infusion Senna.

2 ఔన్సులు సునాముఖీ ఆకునున్నూ 55 గృ॥ అల్లమునున్నూ, మసలగాృగిన నీళ్లు 1 పైంటులో 1 పావుగంటసేపు ఉంచి వడపోయవలయును.

మోతాదు— ½ ఔన్సు మొదలు 1 ఔన్సు.

మిస్ట్యూరా సెన్నా కో — Mistura Senna Co.

దీనికి బ్లాక్ డ్రాఫ్ట్ (Black Draught) అనియు వాడుకపేరు గలదు; మెగ్నీసియం సల్ఫేట్ 5 ఔన్సులు, లిక్విడ్ యక్ట్రాక్టు ఆఫ్ లైకరిస్ 1 ఔన్సు, స్పిరిట్స్ అమ్మోనియా ఆరోమేటిక్ 1 ఔన్సు, టింక్చర్ కార్డమం కో 2 ఔన్సులు—యివి యన్ని యు జేరినమీదట 1 పైంటు అగునట్లుగా ఇన్‌ఫ్యూజన్ ఆఫ్ సెన్నాను గలపవలయును. నీళ్లవిరేచనము లగునట్లు చేయును.

మోతాదు — 1 ఔన్సు మొదలు 2 ఔన్సులు.

టింక్చర్ సెన్నా కో — Tincture Senna Co.

దీనిలో సెన్నాయును, ధనియములును, సీమ సోపుగింజలును, — గలియును.

మోతాదు—మఱల మఱల నిచ్చుటకు ½ దాృ॥ మొ॥ 1 దాృ॥; ఒకేమోతాదుగ 2 దాృ॥ మొ॥ 4 దాృ॥

సినేపిస్ (ఆవాలు) — Sinapis.

సినేపిస్‌కు మస్టార్డ్ (Mustard) అనెడి ఇంగ్లీషు వాడుకపేరు కూడ గలదు. ఆవాలపిండిని ఒకపెద్ద చెమిచాతో దీసి ఒకటంబ్లరు ఉదుకునీళ్ళలో వేసి యిచ్చి

తరువాత ఉడుకుసీటిని విరివిగ దాగిపట్ట కిచ్చినయెడల, విషప్రయోగముల యందు వాంతికారిగ బనిచేయును. దీనియొక్క స్థానికకార్యకర్తృమునందు జారరసము నధికముగ స్రవింప జేయకపోయినను, ఊరుగాయల యందు దీని నుపయోగించుట వలన ఆకలిని వృద్ధిపఱచునని తలపబడుచున్నది.

పైన లేపనముగ నుపయోగించి అంతరావయవముల యొక్క రోగుదలను బోగొట్టవచ్చును. ఆవాలపిండిని పట్టువేయుటకు గాను యీక్రింది అంశములను గమనింపనగును.

1. ఇది కొంచెముగా ముద్దయగునటుల చన్నీటితో గలుప వలయును; వేడినీళ్లనుగాని వినిగర్ ను గాని ఉపయోగించుట కూడదు.

2. ఇది బహుత్వరితముగ గాని బహుతీవ్రముగ గాని పనిచేయవలె నన్న మునగచెట్టుయొక్క వేరు పైపొప్పరను గూడ గొంచెముగ గలుపవచ్చును.

3. సున్నిత శరీరులకును, స్త్రీలకును, బిడ్డలకును — సన్నని మజ్లిన్ గుడ్డను ముందుగా వేసి అందుపై ని పిండిముద్దను బ్రయోగింపనగును; పరిశుభ్రతకు గూడ ని పద్ధతి బాగుండును.

4. చర్మము యెర్రబడిన వెంటనే, బాధ ఉండినను లేకపోయినను, ఈ పిండి పట్టును దొలగింప నగును.

5. కొన్ని చర్మములు మిక్కిలి సున్నితము లగుటచే బాధ అతిశయింప గనే పట్టును దీసివేయవలయును.

6. ఒడలుపై ని అవపిండిపట్టు 20 లేక 30 నిమిషము లుండినయెడల, పొక్కు పొక్కి, పుండ్లు పడును; ఈపుండ్లు మానుట కష్టమై యున్నది.

7. జ్వరముగాని తీవ్రముగ నే వ్యాధిగాని యుండిన యెడల సాయంకాల వేళకంటె నుదయపువేళ నిపట్టును వేయుట మంచిదై యున్నది.

లినిమెంట్ సినేపిస్ — Liniment Sinapis.

ఆవాలు నూనె (Mustard Oil) $1\frac{1}{2}$ దాగిములను 5 దాగిముల చిట్టాముదము తో గలిపి, అదివఱకే 120 గ్రా॥ హారలికర్వూరము మిశ్రితము చేయబడి యున్న

4 ఔన్సుల ఆల్కహాల్‌ను గూడ వీటితో గలుప వలయును. దీనిని పైన రాయుటకు మాత్రమే ఉపయోగింతురు; చురుకును బుట్టించి చర్మము యెర్రబడునట్లు చేయును.

సోడియం — Sodium.

సోడియం సంబంధములగు లవణములు, రసాయనగుణము లందును పైద్యలక్షణములందును పొటాసియం లవణములను జాలవఱకు పోలియే యున్నవి గనుక నిచ్చట వేఱుగ వాటిని గుఱించి మిక్కిలి వివరములతో జెప్ప నావశ్యకము లేదు; అయినను యీ రెండువిధము లగు నా యా సంబంధమైన లవణములకును గల భేదముల నిచ్చట వివరించుట ఉపయోగముగ నుండగలదు.

1. పైకి నుపయోగించుటలో పొటాసియం లవణములకంటె సోడా లవణములు తక్కువ పాక్కుదల గుణమును గలిగి యున్నవి.

2. గుండెపైన పొటాసియం లవణములవలె సోడాలవణము లెంతమాత్రమును బలహీనతను గలుగజేయవు గావున — పొటాసియం లవణములు విషములుగ వర్ణించునట్టి దోషగుణములు సోడాలవణముల యందు లేవు.

3. సోడాలవణములు పొటాసియం లవణము లంత మూత్ర ప్రకోపగుణమును గలిగి యుండవు.

4. మూత్రమునందలి యూరిక్ ఆమ్లముతో సోడాలవణములు అంతగా మిశ్ర పదార్థములు కొజాలవు.

5. శరీరమునం దంతటను రక్తము సహితముగ సోడాలవణముతో నింపబడి యుండుటచేత నౌషధ మోతాదులలో వీటిని దీసికొనిన యెడల శరీరతత్వమునం దెట్టి మార్పును గలుగ జాలదు.

6. సోడా లవణములు పొటాసియం లవణము లంత విరివిగా శరీరమునందు వ్యాపకము నంద జాలవు.

సోడా టార్టరేటా — Soda Tartarata.

దీనికి, సోడియం పొటాసియం టార్టరేట్ (Sodium Potassium Tartarata) అనియు, టార్టరేటెడ్ సోడా (Tartarated Soda) అనియు వేఱు పేరులు గలవు;

నిర్వర్ణమైనట్టియు, మెరయు నట్టియు, బలుకులుగ నుండును. దీనియొక్క మూత్రపరి
కోపగుణము అనుమానాస్పదము గలదై యున్నది. పేగులయందలి గ్రంథులకు బల
మైన చురుకుదనమును గలుగజేసి విరేచనకారిగ బనిచేయును. దీనిని కొద్దిమోతాదు
లలో నిచ్చిన యెడల పొటాసియం లవణము లంత నిశ్చితముగ గాకపోయినను గొంత
కఱకు మూత్రము క్షారసహిత మగునదిగ జేయును.

పూర్ణమైన మోతాదు నిచ్చినచో తెప్ప విరేచనకారిగ బనిచేయునని నమ్ముటకు
వీలులేదు. 4 దార్శముల నిచ్చినను నొకప్పుడు విరేచనములు గాకపోవచ్చును. 5 లేక
6 దార్శముల నిచ్చిన యెడల విరివిగ విరేచనములు కాగలవు; నిశ్చయవిరేచనము లగును.

మోతాదు — 2 దార్శ॥ మొ॥ 4 దార్శ॥; లెమనేడ్‌లో గలిపి తీసికొనుట
యందు రుచికరముగ నుండును.

పల్విస్ సోడా టార్టరేటా యెఫర్వెసెంట్ — Pulvis Soda Tartarata Effervescent.

దీనికి సెడ్లిజ్ పౌడర్ (Seidlitz Powder) అను వాడుకపేరు కలదు.

120 గ్రా॥ టార్టరేటెట్ సోడానున్నూ 40 గ్రా॥ సోడియం బైకార్బనేట్
నున్నూ 10 ఔన్సుల జలములో మిశ్రితము జేసి, దీనికి 38 గ్రా॥ టార్టారిక్ ఆసిడ్
ను గలిపి, పొంగువచ్చు చున్న పుడు త్రాగవలయును; ముందటి రెండు పౌడర్లను
గలిపి బ్లూకాగిదములో పొట్లము గట్టి, టార్టారిక్ ఆసిడ్‌ను గుర్తుగా బెల్లకాగిదములో
వేఱుగా గట్టవలయును; సాధువిరేచనకారిగ బనిచేయును.

సోడియం ఆర్సెనేట్ — Sodium Arsenate.

తెల్లనిపొడి; ఈలవణము గాలి తగిలిన యెడల చెమ్మను గ్రుడ్డుకొనును గనుక
దీనియందలి పాషాణ (ఆర్సెనిక్) భాగము నిర్ధారణచేయ వీలు లేకుండును. దీనిని
లోని కిచ్చుటవలన లైకర్ ఆర్సెనికాలిస్ ఉపయోగములే కలుగును. ఊబ్బస వ్యాధి
యం దుపయోగించెడి సిగరెట్లయందు యిది ముఖ్యమైన పదార్థమై యున్నది. అతి
మూత్రవ్యాధియందు, లిథియా కార్బనస్ 5 గ్రా॥ ను, 1/20 గ్రా॥ సోడియం ఆర్సె
నేట్ యును గలిపిన సోడా వాటరును భోజనముతోగూడ దినమునకు 2 లేక 3 సా
రులు త్రుచ్చుకొనుటవలన నుపయోగముగ నుండగలదు.

సోడియై బెంజోస్ — Sodii Benzoas.

తెల్లని స్ఫటికాకారమును వహించిన పొడి; జ్వరహరముగను, కుళ్ళుగుణము నకు వ్యతిరేకముగను, బనిచేయును; కీళ్లనొప్పుల యందును, గౌట్ వ్యాధియందును గూడ నుపయోగించును; మూత్రపిండికోపకారిగను బనిచేయును.

మోతాదు — 5 గ్రా॥ మొ॥ 30 గ్రా॥

సోడా బైకార్బనస్ — Soda Bicarbonas.

తెల్లని పొడిగనుండును; 11 రెట్ల నీటిలో గలియును; 20 పాళ్ల సోడా బైకార్బనస్‌ను పరిహత పఱచుటకు 17 పాళ్ల సిట్రిక్ ఆసిడ్‌నుగాని 38 పాళ్ల టార్టారిక్ ఆసిడ్‌నుగాని ఉపయోగించవలయును, అజీర్ణవ్యాధియందు విశేషముగ వాడుక చేయబడును; అతిమూత్రవ్యాధి యందును గుణము నిచ్చును. కొంచెము సోడాపొడిని అస్వస్థత నందియున్న పంటియొక్క— చిగురుపై రుద్దుటవలనగాని, పంటియొక్క— బెజ్జమునందు బ్రయోగించుట వలనగాని, పంటినొప్పి నిలచిపోవును. బిడ్డలకు వాంతులు కలుగుచున్నపుడు పెద్దమోతాదుల నియ్యనగును; కాని, మధ్యకాల మెక్కువగ లేకుండగ ననగా గంటకొకసారి 10 గ్రా॥ మొ॥ 15 గ్రా॥ వఱకు నియ్యవచ్చును.

ఆమ్లవ్యతిరేకముగ గూడ బనిచేయును: 24 గ్రా॥ సోడా బైకార్బనస్‌ను ½ ఔన్సు నిమ్మరసముతో గలిపిన యెడల పొంగు వచ్చునట్టి చక్కని ద్రవపదార్థ మేర్పడును.

సోడా బైకార్బనస్, గుణములయందు పొటాస్ బైకార్బనస్‌ను (దీనిని జూడుడు) జాలవఱకు బోలియుండును. దానివలెనే ఆమ్లవ్యతిరేకముగ బనిచేయును, తక్కువ రేగుదలను గలిగియుండి విశేషముగ జీర్ణింపబడు శక్తిని గలిగియుండును. జీర్ణాశయముపై పొటాసియం లవణముకంటె నిది యెక్కువశమనమును గలుగజేయును. కాని, మూత్రమునం దేర్పడు మూత్రికృచ్ఛ్రము విషయమైన యిది పొటాసియం లవణముతో సమానమగు పనిని చేయజాలదు; ఎందుచేత ననగా యూరిక్ ఆమ్లము (Uric Acid) తో నిది యేర్పడెడి లవణములు కొంచెముగ మాత్రమే కరగునట్టి గుణము కలిగి యున్నవి. దీనియొక్క— ఉపయోగమువలన గౌట్ వ్యాధియందు కీళ్ళ సమీపమున నేర్పడెడి యిందు సంబంధ మగు సోడియం యూరేట్ (Sodium-Urate) పదార్థమును బట్టి యీగుణమును మనము గ్రహింపవచ్చును. మూత్రమునందు ఫాస్ఫరస్ సంబంధమగు నిలువపదార్థము లుండియుండిన యెడల సోడా బైకార్బనస్ వానిని గలుగజేయును. జీర్ణాశయసంబంధమగు అధికామ్లగుణము (Hyperacidity) ను

బ్రతిహత పఱచుటకై 30 గ్రా॥ మొ॥ 60 గ్రా॥ వఱకును దీని నుపయోగించుటవలన మిగుల గుణము గలుగ గలదు; దీనిని దీర్ఘకాల ముపయోగించినను నుపయోగింప వచ్చును.

కాలిన స్థలములయందు గాని ఉడుకునీళ్లు మొదలైనవి పడిన స్థలములయందు గాని సోడియం బైకార్బనస్‌ను బైన బ్రయోగించుటవలన మంత్రిమువలె బని చేయును. అధికమగు వేడిమి తగిలిన వెంటనే దీని నుపయోగించినయెడల, (లేకపోతే) బొబ్బలెక్కి మిగుల బాధను గలుగజేయునట్టి స్థలము- శ్రమనివారణము నంది కొద్ది గంటలకాలము లోపలనే చుట్టు నుండెడి ఆరోగ్యసహితమగు చర్మమునకు ఎంతమాత్రి మును భేదము లేకుండునట్లు చేయును.

గవదకాయలు వాపుదల నంది యున్న విషయములలో దీనిని గండూషముగ నుపయోగించుట వలన గాని, వాపుదల నందియున్న గ్రంథుల పై దీనిని రాయుట వలన గాని, మంచి గుణము కలుగును.

అనేకములగు చర్మవ్యాధుల యందు, 1 పైంటు జలములో 1 ఔన్సు సోడా బైకార్బనస్‌ను గలిపి పైనన్దిన యెడల గుణముగ నుండును;కుక్క-ముండ్లు(Urticaria) అనబడు చర్మవ్యాధి మొదలగు వాటియందు శమనమును గలుగ జేయును. కందిరీగ కాట్లయందలి బాధను నివారణచేయును గాని, యీవిషయములో నిది అమ్మోనియాతో సమానముగ బనిచేయ జాలదు.

మోతాదు—ఆమ్లబ్రతిహతకారిగ బనిచేయుటకు 5 గ్రా॥ మొ॥ 30 గ్రా॥ వఱకు నీటిలో గలిపి యివ్వవలయును.

సోడియం బ్రోమైడ్ — Sodium Bromide.

పలుకులుగా నుండెడి తెల్లనిపొడి; రుచికి సామాన్యపు ఉప్పువలెనే యుండును. మూర్ఛయందును, నిద్రరామియందును, పిచ్చిచేష్టల యందును, హిస్టీరియా యందును, నుపయోగించును. నిండు మోతాదులతో నిచ్చిన యెడల నల్లమందు అలవాటును మాన్పవచ్చును.

ఏదైనను నొక్క- దానిని విడిగా నిచ్చుట కంటె 3 విధములగు బ్రోమైడ్లను యీక్రింది విధముగ గలిపి యిచ్చినచో నెక్కువ మంచిగుణము నిచ్చునని చెప్పబడుచున్నది:—పొటాసియం బ్రోమైడ్ 2, సోడియం బ్రోమైడ్ 2, అమ్మోనియం బ్రోమైడ్ 1; ఈపాళ్లుగ మొత్తమున పైమోతాదును మించనియ్యకుండ నుండవలయును.

మోతాదు — 5 గ్రా॥ మొ॥ 30 గ్రా॥

సోడా కార్బనస్ — Soda Carbonas.

నిర్వర్ణమైనట్టియు, మెరయు నట్టియు, పెద్దదైన స్ఫటికములవలె నుండును; రెట్టింపు నీటిలో గలియును. చర్మవ్యాధుల యందును, గౌట్ వ్యాధియందును, మూత్రముయొక్క ఆమ్లస్థితిని బోగొట్టుటకును, నుపయోగింపబడును. పనిముట్లు తుప్పు పట్టకుండు నట్లును, జీవాణువులనుండి రాహిత్యత (Sterilization) నందుటకును వీటిని 100 కి 1 పాలు సోల్యూషనులో గాచెదరు.

మోతాదు — 5 గ్రా॥ మొ॥ 30 గ్రా॥

సోడియం క్లోరీడ్ — Sodium Chloride.

సామాన్యలవణమును బరిశుద్ధిపఱుచుటచే నేర్పడునట్టిది; శరీరమునందలి ప్రతి అల్లికయందు నుండి, దీనిని నిలుపుచేయుటవలన ప్రాణమునకే ధంగము కలుగునట్టిదై యున్నది. శరీరమునందలి యే యవయవభాగములు పెంపొందుటకును యిది ముఖ్యాధారమై యున్నది. ఇది లేకుండినచో జంతుజాలములు — ముఖ్యముగా నెదుగుచుండెడి జంతువులు — త్వరితముగ మరణము నందును. శాకభక్షణమును మాత్రమే చేయునట్టి జంతువులయందు ఈ లవణమునకై యుండెడి తృష్ణ కిదియే కారణమగుచున్నది. శాకాహారములయం దుండెడి మిక్కుటమగు పొటాసియం లవణములు రక్తమునందలి సోడియం లవణముతో జేరి పొటాసియం మిశ్రపదార్థములతో నీ సోడియం లవణము గూడ వెలువడంప జేయబడును. ఈకారణముచేత శరీరమునందు సోడియం క్లోరీడ్ మఱల నవసరమగుచున్నది. కొద్దిమోతాదులలో నిది శరీరమునకు బలము నిచ్చును. పెద్దమోతాదులలో (1 ఔన్సు మొ॥ 2 ఔన్సులు) నిది కొంచెముగ విరేచనకారిగను వాంతికారిగను బనిచేయును.

ప్రతి 2 లేక 4 గంటల కొకసారి 1 డ్రాము మోతాదులో నిచ్చినయెడల కఫమును వెలిబుచ్చునట్టి గుణము కలదు; ½ ఔన్సు సోడియం క్లోరీడ్‌ను 3 లేక 4 ఔన్సుల జలములో గలిపి అసనముగుండ "యెనిమా"ను యిచ్చిన యెడల నులిపురుగులు నశింపు నందును.

3 గాలనుల నీటిలో 1 పౌను సోడియం క్లోరీడ్‌ను గలిపినచో సముద్రపు నీటికి బదులుగ నుపయోగించవచ్చును; సముద్రస్నానమునందలి గుణమునకు నందలి యీ లవణమే కారణమై యున్నది. సముద్రస్నానమువలన కీళ్లనొప్పులవ్యాధియందు మంచిగుణము కలుగును.

గొంతులోని అవసంబంధమగు పొరలు దీర్ఘవ్యాపితమగు నస్వస్థతను జెంది యున్న విషయములలో నొకప్పుడు 1 వంతు సోడియం క్లోరీడ్‌కు 30 వంతుల బల మును గలిపి గండూషముగ నుపయోగింపనగును.

మసలగాచి చల్లారబెట్టబడిన 1 పైంటు నీటిలో 1 డ్రాము సోడియం క్లోరీడ్ నువేసి కలరావ్యాధిలో రక్తములోనికి యింజక్టు చేయుటవలన గుణము నిచ్చునని చెప్పబడుచున్నది. రక్తమునందు మూత్రము గలిసియున్న విషయముల యందును, ఆత మూత్రవ్యాధిసంబంధమగు మూర్ఛలయందును, రక్తస్రావములందును, దీనిని పెద్ద మోతాదులలో లోని కిచ్చుటవలనను, రక్తము లోనికి యింజక్టు చేయుటవలనను కొన్ని పాణములు రక్షింపబడియున్నట్లు కొందఱు వైద్యశాస్త్రజ్ఞులు చెప్ప చున్నారు.

విరేచనకారిగను, వాంత్యకారిగను, పేగులలోని నులిపురుగులను నంతరింప జేయునదిగను బనిచేయును. (ఇందు గూర్చి 9-16 పుటలు గూడ జూడుడు.)

మోతాదు — 4 డ్రా॥ మొ॥ 8 డ్రా॥

సోడియై హైపోఫాస్ఫిస్ — Sodii Hypophosphis.

ఊలవణము తెల్లని పలుకులుగ నుండును; సమానమగు తూనికగల నీటిలో గలియును. నరములకు బలవర్ధకౌషధముగ బనిచేయుచు, క్షయవ్యాధియందు తక్కువ హైపోఫాస్ఫయిట్ల వలెనే యిదియు మంచిగుణము నిచ్చును.

మోతాదు—3 గ్రా॥ మొ॥ 10 గ్రా॥

సోడియం అయోడైడ్ — Sodium Iodide.

తెల్లని పలుకులుగ నుండెడి పొడి; దీనియొక్క కార్యకారిత్వము పొటాసియం అయోడైడ్‌ను బోలియే యుండును, కాని, దానికంటె పెద్దమోతాదులలో దీనికొని నను జీర్ణాశయము అస్వస్థత నందనేరదు గావున దీని నెక్కువ లాభకరముగ నుపయోగింప వచ్చును; ఇది గుండెకును మెదడునకును పొటాసియం లవణము కంటె తక్కువ విషమతను గలుగజేయును. ఇందునుగూర్చి తక్కువ విషయముల కొఱకై అయోడిన్ క్రింద జూడవలయును.

మోతాదు — 5 గ్రా॥ మొ॥ 20 గ్రా॥

సోడియం నైట్రేట్ — Sodium Nitrate.

తెల్లనైనటియు, గాలి తగిలినయెడల ద్రవాకారమును వహించునట్టియు పలు కులుగ నుండును; నీటిలో బహుత్వరితముగ గలిసిపోవును తేరలతో గూడిన ఉబ్బస

సంబంధమగు ఆయాసమునందు బాగుగ బనిచేయును; ఆమిల్ నైట్రైట్, నైట్రోగ్లిసరీన్—వీటియొక్క గుణములనే కలిగియున్నది గాని, ఆమిల్ నైట్రైట్ కంటె నిది నిశ్చయముగ నెక్కువ స్థిరమైన గుణమును గలుగజేయును; తెరవచ్చుటకు ముందుగనే దీనిని యిచ్చినచో తప్ప త్వరితముగ బనిచేయలేదు. మూత్రగ్రంథులయందు సుర్మాంస కణములు పెరిగిన స్థితి (Granular Kidney) యందు పరిశుద్ధరక్తనాళములయొక్క అతిశయమగు బిగువుదల వ్యాపారము ప్రారంభమయినపుడు దీని యుపయోగమువలన మంచి గుణఫలితములు గనుగొనబడెను: ఈవ్యాధిలో ముఖ్యముగ గుండె బలహీనత నంది యున్న విషయమునందు ఈ మందు బాగుగ బనిచేయును.

దీనిని పెద్దమోతాదులలో (5 గ్రా॥) నుపయోగించిన యెడల, ముఖమంతయు నెర్రిబారి, శిరముపైపుల దడదడ కొట్టుకొనుట కలిగి, నాడి త్వరితగతి నంది, పరిశుద్ధరక్తనాళముల యందు గట్టిప్రసారబలము తగ్గిపోయి — యిట్టి దుర్లక్షణములు గనబడును.

దీనియొక్క క్రమమైన ఉపయోగమునందు ట్రినిట్రిన్ యొక్క వాడుకలో గలిగెడి యంత విశేషమగు తలనొప్పి కలుగనేరదు.

మోతాదు — 1 గ్రా॥ మొ॥ 2 గ్రా॥

సోడియై ఫాస్ఫస్—Sodii Phosphas.

నిర్వర్ణమైనటియు, పెద్దదైనటియు, కొంచెముగ మెరయునటియు, పలుకులుగ నుండును; మిక్కిలి ఉపయోగమైన లవణసంబంధమగు విశేషనకారి. పేగులయొక్క అస్వస్థత యేర్పడియున్న టైఫాయిడ్ జ్వరము మొదలగు వాటియందు లవణవిరేచనకారుల నియ్యగూడని విషయములలో దీని నియ్యనగునని డాక్టరు విట్లాగారు చెప్పుచున్నారు. దీనియందు అరుచి లేకయుండుటచేత సామాన్యలవణమునకు బదులుగ దీని నుపయోగించి జ్వరములయందు సాధువిరేచనము లగునటుల జేయవచ్చును. కొద్ది మోతాదులలో నిచ్చిన యెడల నిది తక్కిన సోడియం పొటాసియం లవణములవలెనే ఆమ్లవ్యతిరేకముగను, మూత్రప్రకోపకారిగను, పైగులయందలి నులిపురుగులను నశింపు నందింపజేయునట్టగను, నుపయోగించును.

మోతాదు — మఱుల మఱుల నిచ్చుటకుగాను ½ దా॥ మొ॥ 2 దా॥; ఒకే మోతాదుగ నుపయోగించుటకు 2 దా॥ మొ॥ 4 దా॥

సోడా సాలిసైలస్ — Soda Salicylas.

(సాలిసైలిక్ ఆసిడ్ కిందఁ జూడవలయును.)

సాలిసైలిక్ ఆసిడ్‌గాని, సోడా సాలిసైలస్ గాని, తీవ్రస్థితియందున్న కీళ్ళ నొప్పులలో మంచి ఫలితముల నిచ్చును; సామాన్యముగ 24 గంటల లోపుగా జ్వరమును దగ్గించును. 12 గంటల లోపుగనే తఱుముగ బాధను శరీరపుబేడిమిని స్పష్టముగ తగ్గుదల నందింప జేయును.

20 గ్రా॥ సాలిసైలిక్ ఆసిడ్‌నుగాని, సోడా సాలిసైలస్‌ను గాని, యేదైన కషాయములో గలిపి ప్రతిరెండుగంటల కొక మోతాదు చొప్పున, బాధయొక్క— యుద్రిక్తావస్థను బట్టియు, జ్వరముయొక్క— తీవ్రదశను బట్టియు, 3 మొదలు 6 మోతాదుల వఱకు నిచ్చుట మంచి పద్ధతియై యున్నది. దినమంతయు నుపయోగించునది 2 దార్శములకు మించ గూడదని కొందరు డాక్టరులును, 3 దార్శములకు మించ గూడదని మఱికొందరు డాక్టరులును నభిప్రాయము నిచ్చుచున్నారు.

మొదటి మోతాదుయొక్క— లేక రెండవ మోతాదుయొక్క— అనంతరమే రోగికి గుణము కనుపించును; 24 లేక 48 గంటలపిమ్మట 3 డిగ్రీలు మొదలు 5 డిగ్రీ లవఱకును జ్వరము తగ్గుదల నందుట అసామాన్యము కాదు. ఈకాలములో నొకప్పుడు వ్యాధియొక్క— అన్నిలక్షణములను బూర్ణముగ నశింపు నందవచ్చును.

దీనియొక్క— ఉపయోగము, జ్వరముపలన గలిగెడి గుండె అస్వస్థతల యెడల నాస్పదము తగ్గిపోవు ననియు, యీచికిత్సచే వ్యాధియొక్క— కాలగతి క్షీణత నందు ననియు, దృఢముగ జెప్పబడు చున్నది. ఈ మందును నిలిపివేసినయెడల బాధయును జ్వరమును మఱల గలుగును, కాని, మందును మఱల బ్రారంభించిన యెడల నీ గుణములు లొంగుదల నందును, జ్వరము కనుపడినది మొదలు పదిదినముల వఱకును నీమందును తక్కువ మోతాదులలో నియ్యవలయును. ఇట్టి చికిత్సచే నీవ్యాధి తప్పకుండ కుదిరిక నంతు నని డాక్టరు లాదాంగారు చెప్పుచున్నారు.

కీళ్లనొప్పుల వ్యాధియందు మిక్కిలి యెక్కువ గను జ్వరము కలిగినప్పుడు జ్వరముయొక్క— తగ్గుదలకు సోడా సాలిసైలస్ మీదనే నమ్మియుండుట అంతగా మంచిదికాదు. రోగికి యిట్టిస్థితియందు కోల్డుబాత్‌ను (50,51 పుటలు చూడుము) యిచ్చి జ్వరమును తగ్గింపుజేయుట మంచిది. లేనిచో, అతిశయజ్వరమునం చెప్పబడును గుండెకాయకు అస్వస్థత కలుగుట కాస్పద మండి ఆపాయము కలుగవచ్చును.

ఇతర వ్యాధులలో (టైఫాయిడ్ జ్వరము, న్యుమోనియా మొదలైనవి) గూడ జ్వరమును దగ్గించుట యందు సోడా సాలిసైలస్ ఉపయోగముగ గనుగొన బడెను గాని కీళ్ల నొప్పులయందు దప్ప తక్కిన వ్యాధుల యం దిది క్వినీన్‌కు మించిన పనిని చేయజాల కున్నది.

దీనియొక్క ఉపయోగము వలన పైత్యసార్వ మధికమయి, పైత్యసార్వము యొక్క దర్వాకారమును నధిక మగును; దీనికుండెడి ఈ గుణములచే, పైత్యసార్వ సంబంధ మగు రోళ్ళు యేర్పడినపుడు దీని నుపయోగించ వచ్చును.

తలనొప్పిని శాంతపఱచుటకు కొద్ది మోతాదులలో దీని నుపయోగించినగును, పెద్దమోతాదులలో, పార్శ్వపునొప్పి, తుంటినొప్పి, నడుమునొప్పి—వీటియం దుప యోగించును. గర్భవతులగు స్త్రీలకు గర్భస్రావమును గలుగ జేయవచ్చును గనుక పెద్ద మోతాదులలో నుపయోగించ రాదు.

మోతాదు — 10 గ్రా॥ మొ॥ 30 గ్రా॥

సోడా సల్ఫస్ — Soda Sulphas.

పెద్దవిగను, మెరయునవిగను, నున్నపలుకులు; దీనికి గ్లాబర్స్ సాల్ట్(Glauber's salt) అనుపేరుగలదు. నీళ్లలోవిలీనము లగునట్లు చేయును. పేగులయందలి గర్భంధు లకు జుఱుకుదనమును బుట్టించుటను బట్టి, దీనిని నిశ్చితమైనట్టియు తేమకర మైనట్టియు విరేచనకారిగ నుపయోగించవచ్చును. దీనిని ముఖ్యముగ పశువ్యాధి చికిత్సలయం దుపయోగించుచున్నారు. డాక్టర్ రూదర్‌ఫర్డ్‌గారి పరిశోధనల వలన, నిది కాళ్ల మునకు జుఱుకుదనమును బుట్టించుననియు, పైత్యసంబంధ మగు రోళ్లు యేర్పడినపుడు 1 దార్మము మోతాదులో దీని నియ్యవచ్చుననియు, తెలియుచున్నది. రక్తసార్వ ములు కలుగు చున్నపుడు ప్రతిగంటకును దీనిని 2 గ్రా॥ మోతాదులో నిచ్చిన రెండల రక్తమునకు గడ్డకట్టునట్టి గుణ మధికమై రక్తసార్వము నిలచిపోవును.

మోతాదు — మఱల మఱల నిచ్చుటకు 30 గ్రా॥ మొ॥ 120 గ్రా॥. ఒకే మోతాదుగ నైనచో 2 దార్మ మొ॥ 4 దార్మ॥

సోడా సల్ఫిస్ — Soda Sulphis.

దీనిని పైదానిలో బారపడ గూడదు; ఇదియు ఘనపదార్థమే; దీనియందు గొంచెముగ కుళ్ళికుండ జేయునట్టి గుణము గలదు; చర్మవ్యాధులలో దీని సాల్యూ

షనును బైన రాయనగును, జీర్ణాశయాస్వాసతలయందు జీర్ణాశయములో కుర్గిల్లుదనము గలుగకుండ జేయుటకు దీనిని లోని కియ్యవచ్చును.

మోతాదు — 5 గ్రా॥ మొ॥ 20 గ్రా॥

స్ట్రామోనియం — Stramonium.

స్ట్రామోనియం అనగా ఉమ్మెత్త; దీనియొక్క— యెండిన ఆకులు కొంచెముగ నాకుపచ్చవర్ణము కలిగి యుండును. దీనియొక్క— గుణములు బెలడోనా వలెనే యుండుము. రొమ్ములపడిసెము సంబంధమగు తెరలు కలుగునప్పుడును, ముఖ్యముగ నుబ్బస వ్యాధియందును, దీనియొక్క— యెండినఆకులను, విడిగానైనను, పొగాకుతో గలిపి గాని, చుట్టను చుట్టి కాల్చుటవలన నుపయోగ ముండగలదు. 1 ఔన్సు ఉమ్మెత్త ఆకుల పొడుమును, ½ ఔన్సు సోపువిత్తుల (Anisi) పొడుమును, ½ ఔన్సు సూచే కారము (Nitre) ను— యీమూడిటి పొడుములు గలిపి నిప్పుమీద వేయుటవలన గలిగెడి పొగను వాసన జూచుటవలన నుబ్బసవ్యాధియందలి ఆయాసమున కుపయోగించునని డాక్టరు సాయర్ గారు చెప్పుచున్నారు. బజారులయందు విశేషమగు ఖరీదుల కమ్మెడి హిమ్‌రాడ్సు ఆస్తమా క్యూర్ (Himrod's Asthma Cure) మొదలగు నౌషధముల యందలి పొగ్లు కొంచె మెచ్చుతక్కువగ నిదేపద్ధతి ననుసరించి యుండును. ఉమ్మెత్త విత్తులనుండి చేయబడెడి యక్ట్రాక్టును ½ గ్రా॥ మొ॥ 1 గ్రా॥ మోతాదులలో ఉబ్బసపుతెర వచ్చుటకు కొద్ది గంటలకు ముందుగా నిచ్చినయెడల నట్టి తెరను రాకుండ జేయును.

దీనియందు మగతను గలుగజేయునట్టి గుణమును, యీడుపును బోగొట్టు నట్టి గుణమును, గలవు. బెలడోనా, హయోస్కామస్, స్ట్రామోనియం, దతూరా (Datura) ఇవియన్నియు నొక సముదాయము నందలివే యైయున్నవి.

టింక్చర్ స్ట్రామోనియై—Tincture Stramonii.

దీనిలో 5 భాగములకు 1 భాగము స్ట్రామోనియం ఉండును.

మోతాదు— 5 మి॥ మొ॥ 15 మి॥ (నీటిలో గలిపి)

యక్ట్రాక్టు ఆఫ్ స్ట్రామోనియం—Extract of Stramonium.

నల్లనైన ముద్దవలె నుండును.

మోతాదు— ¼ గ్రా॥ మొ॥ 1 గ్రా॥ (మాత్ర రూపమున)

స్ట్రోఫాంతస్ - Strophanthus.

ఆఫ్రికాఖండ సంబంధమగు నిపేరుగల చెట్టుయొక్క విత్తులకు గొన నుండెడి ముల్లును దీసివేసి, విత్తులయొక్క తక్కిన భాగమును యీ సంబంధ మగు నౌషధ ములయం దుపయోగింతురు.

దీనిని ముఖ్యముగ గుండెవ్యాధియం దుపయోగింతురు. దీనిని పెద్ద మోతా దులలో నుపయోగించిన యెడల స్నాయువులకు ముందుగ నధిక మగు చురుకుదనము ను బుట్టించి, పిమ్మట వాటికి సీరసతను గలుగజేసి, అంత్యమునకు గుండెయొక్క నడకను గూడ నిలిపి వేయును. దీనియొక్క గుణములు చాలవఱకు డిజిటాలిస్‌ను బోలి యే యుండునుగాని, గుండెపై దానికంటె నిది యొక్కువ బలీయముగ బనిచేయును; ఈకార్యక్రమమువలననే రక్తప్రసారము అధికమగును, కాని యిది డిజిటాలిస్ వలె సరాసరిగ పరిశుద్ధరక్తనాళములను ముడుచుకొనునట్లు చేయుటయందు అంతగా శక్తికలిగి యుండలేదు.

ఇది మూత్రప్రకోపకారియునై యున్నది గాని డిజిటాలిస్ యంతగా కాదు; జ్వరమును తగ్గించునదియునై యున్నట్లు చెప్పబడుచున్నది. ఎట్టి అస్వస్థత వలన జనించినటిదైనను గుండెవ్యాధియందు యిది పనిచేయును గాని, డిజిటాలిస్ నకు రెండవపక్షముగ మాత్రమే బనిచేయును. ఇదియు గాక, డిజిటాలిస్‌ను శరీరము భరింపజాలనట్టి స్థితులయం దున్నపుడు దీనిని వాడుక చేయవచ్చును. ఇది శరీరము నుండి వెలువరింపబడునది గాక మిగులునది కొంచెముగ మాత్రమే శరీరమునందు నిలువ యుండి, డిజిటాలిస్ కంటె చక్కువ జీర్ణాస్వస్థతను గలుగ జేయును; దీనియొక్క ఫలితము లంతగా నిలుకడగ నుండకపోయినను, డిజిటాలిస్ కంటె నిది త్వరితముగ బనిచేయును. డిజిటాలిస్‌యొక్క ఉపయోగమువలన నే యస్వస్థతలైనను గన్పట్టి దానిని నిలిపివేయవలసి వచ్చినపుడు స్ట్రోఫాంతస్‌ను ఉపయోగించుట మేలై యున్నది. సామాన్యస్థితియం దుండెడి గుండెవ్యాధియందు, రెండుమాసములకాలము డిజి టాలిస్‌ను వాడుకచేసి, పిమ్మట నొకమాసము ఈస్టన్స్ సిరప్ (Easton's Syrup) తో గూడ స్ట్రోఫాంతస్‌ను వాడుక చేయుట వలన మిగుల సంతుష్టికరమగు ఫలిత ముల నిచ్చును.

టింక్చర్ స్ట్రోఫాంతస్ — Tincture Strophanthus.

స్ట్రోఫాంతస్ సంబంధమగు నౌషధములలో ముఖ్యమైన దిదియే యైయున్నది.

మోతాదు— 5 మి॥ మొ॥ 15 మి॥

సల్ఫొనల్—Sulphonal.

నిర్వర్ణమైనట్టియు, వాసన లేనట్టియు, రుచి లేనట్టియు, నీటిలో గలియునట్టియు, పలుకులుగ నుండును. దీనియొక్క ఉపయోగమువలన నిదర్శి కలుగును; సొప్పిని బోగొట్టునట్టి గుణము దీనియందు లేదు. సొప్పితో సంబంధము లేకుండగ గలిగెడి నిర్ణిద్రావస్థయందు, క్లోరల్ హైడ్రిస్యం గుండెడి దుర్గుణములు లేకుండ, సల్ఫొనల్ యొక్కవ నిశ్చితముగ బనిచేయును. సల్ఫొనల్ యందు శరీరములో నిలువ యుండెడి గుణము కొంచెముగ నున్నను, దీనియొక్క మోతాదును హెచ్చింప జేయవలసిన అవసరము లేదు; ఇదిగాక, నల్లమందు వలె నిది అలవాటు చేర్పడిన విషయములును గనబడ జాలవు. సల్ఫొనల్ బహు నెమ్మదిగ బనిచేయును గావున నిదర్శి వెంటనే రాజాలదు. ఒక్కొకప్పుడు మూడునాలుగు గంటల కాలము గూడ బట్టవచ్చును. దీనియొక్క ఉపయోగమువలన నొకప్పుడు మగత మాత్రమే కలిగి యీ మగత ఆ దినమున జాలసేపటి వఱకు వ్యాపించి యుండవచ్చును; దీనియొక్క ఉపయోగానంతరము సకాలములో పూర్ణమైనట్టి విశ్రాంతికరమగు నిదర్శి రానప్పుడు, యిట్టి మగత కలుగవచ్చును; ఈ మగత తఱుచుగ మరునాటి రాత్రివఱకును వ్యాపించి అప్పుడు దీనియొక్క ఫలితముగ మంచి నిదర్శి కలుగవచ్చును. ఈ కారణము చేతనే, సాధునిర్ణిదర్శి (Simple Insomnia) యందు దినము విడిచి దినము పూర్ణమైన మోతాదుల నియ్యు నగునని డాక్టరు విల్లాగారు చెప్పుచున్నారు, దీర్ఘమైన మనఃపరిశ్రమను జెందియున్న బారిస్టర్లకు నిదర్శి పట్టని విషయములలో పూర్ణమైన మోతాదు నిచ్చుటకు డాక్టర్ శావేజిగారు సిఫారసు చేయుచున్నారు. దీనియందు గుండెకు బలహీనతను గలుగజేయునట్టి కాని, శ్వాసకోశావస్థతలను గలుగ జేయునట్టి కాని, గుణములు లేవు. ఎప్పుడైన నొకప్పుడు మాత్రము మనోవిభ్రమము, తలత్రిప్పుడు, చిత్తచాంచల్యము—యివి నిదర్శికు బదులుగ సంప్రాప్తమై, మెలకువ గలిగిన పిమ్మటను గూడ కొంతవఱకు నిలిచి యుండును.

దీని నుపయోగించిన పిమ్మట నొకప్పుడు స్నాయుపటుత్వము తగ్గిపోయి కెట్టి ఆకారమును వహించి, పూర్ణమైన మోతాదుయొక్క ఉపయోగానంతర మైనచో తాగినబోతువాని స్థితని బోలియుండును. మూత్రమందు శ్వేతధాతువు గనుపించ వచ్చును.

పరుండుటకు 1 గంట మొదలు 3 గంటల పూర్వము 30 గ్రెయినుల నియ్యవచ్చును. దీనిని భ్రాంది లో గలిపి యిచ్చుచెడల బహు త్వరితముగ బని చేయును గనుక, రోగి పరుండబోవు ముందరనే యీ ప్రకార మియ్య నగును.

దీనిని మెత్తని పొడిగ చేసి, నాలుక్కై చేసికొని, ఏళ్ళను తాగినట మూలమున లోనికి బోనియ్యను వచ్చును.

ఏ విధమైన బాధయు లేకుండగ నిద్రిపట్టని విషయములలో దీనిని ఉపయోగింపనగును. బిడ్డలకు నిద్రిను గలిగించుట కిది మంచి యౌషధమై యున్నది.

మోతాదు—10 గ్రా॥ మొ॥ 30 గ్రా॥

సల్ఫర్ (గంధకము)—Sulphur.

గంధకము 2 విధములై యున్నది.

(1) పసుపు వర్ణము కలిగినట్టి మెత్తనిపొడి; ఈ మెత్తనిపొడికి ప్రెసిపిటేటెడ్ సల్ఫర్ (Precipitated Sulphur) అందురు; దీనికి మిల్క్ ఆఫ్ సల్ఫర్ (Milk of Sulphur) అని గూడ వాడుక పేరు గలదు.

(2) సబ్లయిమ్డ్ సల్ఫర్ (Sublimed Sulphur) పలుకులుగ నుండును; దీనికి ఫ్లవర్స్ ఆఫ్ సల్ఫర్ (Flowers of Sulphur) అను పేరుకూడ గలదు.

సల్ఫర్‌ను పూర్ణమైన మోతాదులో (2 గ్రాములు) నిచ్చిన యెడల జీర్ణాశయమునం చెట్టి మార్పును గలుగకుండి, అనంతరము కొంత భాగము మధురసము (Pancreatic Juice) తోడను పైత్యస్రావము (Bile) తోడను గలిసి, రక్తప్రిచారము నందు జేరి చెమటగుండ గంధకమిశ్రమైన జలవాయు (Sulphuretted Hydrogen) రూపమున పెలువడును; మటికొంత భాగము మూత్ర గ్రంధులచే మూత్రము గుండ పెలువరింప బేయబడును; ఇంక గొంతభాగము శ్వాసకోశముల యొక్క ఆమప్రిదేశములకు జారుకుదనమును బుట్టించి తదవయవములగుండ బయలు పెడలును. ప్రేగులయం దుండెడి మిగతభాగము పైత్య స్రావమూలమున మార్పుపొంది సాధు వగు రేగుదలను గలుగ జేయునదిగ బనిజేయును. ఈ రేగుదలవలన మృదు వైన పెద్ద విరేచనము లగును; విరేచనములు మిక్కుటముగ మాత్రిము గానేరవు. పైత్యస్రావము హీనమైన విషయములలో దీని నిచ్చినయెడల పైత్యస్రావము నధికము చేసి శరీరమును క్రమస్థితిలోనికి దీసికొని వచ్చును. ఇదియును గాక, దీనియందు కుగ్లిద్ధదనమును గలుగజేయకుండ నుండెడి గుణము కూడ కలదు.

రక్తసార్వముతో గూడియున్న మూలశంకవ్యాధియందు, దీని కుండెడి విరేచన కారిగుణమును బట్టి దీని నుపయోగింపనగును; ఇందువలన రక్తసార్వ గుణము తగ్గి పోయి శమనముగ నుండును.

చర్మవ్యాధులయందు విరేచనకారిగ నిది నుపయోగింపబడును గాని చర్మము పై జుఱుకుతోగూడిన వాపుదల యుండిన యెడల నత్యుశయమయి కురుపులుగ నేర్పడుట కాస్పదమును గలుగజేయును.

గంధకము నందు కఫమును తెలిబుచ్చునట్టి గుణముకూడ గలదని తెలియనగును. సల్ఫర్ లాజెంజెస్ (Sulphur Lozenges) అనగా గంధకముతో జేయబడిన మంచు బిళ్లలను, ఆసనబాధలతో గూడిన దీర్ఘవ్యాపితమగు మలబద్ధము నందును, దీర్ఘవ్యాపితమగు కీళ్లనొప్పులయందును, నుపయోగించుటకు వీలుగను ఆనసహ్యముగను నుండును.

గంధకమునం దుండెడి యన్ని సుగుణములను వృక్షసంబంధమగు పదార్థములలో నీరుల్లిగడ్డ (Onion) యందు (దానియందు విశేషపరిమాణముగ నుండెడి గంధకమును బట్టి) కనుగొన బడుచున్నవి. నీరుల్లిగడ్డను ఒకగంట లేక రెండుగంటల కాలమువఱకు నుడుకబెట్టి పరుండబోవు ముందర దినినయెడల, నిశ్చితమైన విరేచన కారిగ బనిచేయును. కఫమును తెలిబుచ్చుటయందుకూడ సహాయము జేయును. శ్వాసకోశనాళముల యందలి పెద్దవాటియొక్క దీర్ఘవ్యాపితమగు ఆమసంబంధమైన వాపుదలలయందు, దీనిలో నుండెడి గంధకమువలన నేగాక యిందుండెడి వాసన ద్రవ్యసహాయముచేత, నితరమగు నౌషధములకంటె గూడ నెక్కువ భాగుగ బని చేయునని చెప్పబడుచున్నది.

తుంటినొప్పియందు, తుంటిపై గంధకమును రుద్ది, ఆ యవయవముపై గంధకపు పొడి నొక పొరగా వేసి, అందుపై ఫ్లానల్‌ను గట్టి యుంచుటవలన, మంచి గుణస్ఫలితములు కలిగియున్నట్లు తెలియబడుచున్నది. ఇట్టి పద్ధతులవలన గంధకము శరీరమునందు త్వరితగతిని బ్రవేశమగును.

సల్ఫర్ సంబంధమగు కాల్సియం సల్ఫయిడ్ (Calcium Sulphide) కురుపులను కయము చేయుటయందు విశేషమగు నిన్నిక నందియుండెనుగాని డాక్టర్ విల్లూగారు యీఔషధముకంటె నీరుల్లిగడ్డయే యెక్కువ నిశ్చితమైనట్టియు తక్కువ దుస్సహమైనట్టియు గుణములను గలిగియున్నదని తమ స్వానుభవముతో గూడిన యభిప్రాయము నిచ్చియున్నారు.

గజ్జియందు పైన రాయుటకుగాను గంధకము మంచి చికిత్సయై యున్నది; కేడి నిళ్లతో పరిశుభ్రముగా గజ్జిభాగమును గడిగి, సబ్బుతోగూడ రుద్ది, పిమ్మట సల్ఫర్ ఆయింట్‌మెంటును పూర్ణముగ రాచినయెడల, మంచిగుణము కలుగగలదు. 4 ఔన్సుల గంధపుపొడిని 4 ఔన్సుల ఉడుకబెట్టబడిన సున్నముతో గలిపి—యీరెంటిని 40 ఔన్సుల నీటితో గలిపి ఉడుకబెట్టి, చల్లారిన పిమ్మట ఏ సౌల్యూషనును గజ్జిపరిదేశముల రాచినచో నెక్కువ ఉపయోగకారిగ నుండునని చెప్పబడుచున్నది; దీనిని పైన తేలికగా రాయనగును. దీనిని పైనరాసినవెంటనే గంధక మిశ్రమైన జలవాయువు పేర్పడి గజ్జిసంబంధమగు పురుగును నశింపజేయును. ఆయింట్‌మెంటునం దుండెడి జిగురు దీనియం దుండదు; ఇదిగాక. యిట్టివిషయములో ముందుగ రుద్దుట యవసరములేదు. గావున మంటను బుట్టించదు

గట్టిగనుండెడియు, కాయలవలె నుండెడియు, మొటిమలకు సల్ఫర్ ఆయింటుమెంటును బాగుగ రుద్దనగును.

ప్రెసిపిటేటెడ్ సల్ఫర్ — Precipitated Sulphur.

కొంచెముగ పసుపువర్ణము గలిగి, మెత్తని పొడిగ నుండెడిది. విరేచనకారిగ బనిచేయును.

మోతాదు — 20 గ్రా॥ మొ॥ 60 గ్రా॥

సబ్‌లైమ్‌డ్ సల్ఫర్ — Suublimed Sulphur.

ఇసుకవలె నుండి ఆకుపచ్చ పసుపు వర్ణములను గలిసియున్న రంగును వహించియుండును; విరేచనకారిగను, కిల్బిసంహారిణిగను, బనిచేయును; గజ్జిమందునందు దీని నుపయోగించవలయును.

ట్రొచిస్కస్ సల్ఫూరిస్ — Trochiscus Sulphuris.

సల్ఫర్ లాజెంజెస్ అనబడును వివియే; ఒక్కటి 5 గ్రా॥ ఉండును; దీనియందు సల్ఫర్‌కు తోడుగా క్రీం ఆఫ్ టార్టార్ (Cream of Tartar) చక్కెర, జిగురు. టింక్చర్ ఆఫ్ ఆరంజ్ (Tincture of Orange) ఉండును.

మోతాదు — 1 మొదలు 6 లాజెంజెస్ (బిళ్లలు).

సల్ఫర్ ఆయింట్‌మెంట్ — Sulphur Ointment.

సబ్‌లైండ్ సల్ఫర్ 1 ఔన్సును బెంజోటెడ్ ల్యార్డ్ 9 ఔన్సులతో చేర్చి రుద్దుటవలన నేర్పడును; పసుపురంగును వహించి యుండును; దీనిని గజ్జియం దుపయోగింపనగును.

సల్ఫరస్ అయొడైడ్ — Sulphurus Iodide.

4 ఔన్సుల అయొడిన్‌ను 1 ఔన్సు సబ్‌లైండ్ సల్ఫర్‌తో జేర్చి కాచుట వలన నేర్పడెడి, బూడిద నలుపు వర్ణములు గలిసిన మెరయునట్టి ఘనపదార్థము.

పైన రాయుటవలన అంతరావయవములలోని రేగుదలను బోగొట్టి, కిల్మి జాలములను గూడ నశింపు నంద జేయును; లోనికి బుచ్చుకొన రాదు.

టామరిండ్ (చింతపండు) — Tamarind.

దీనియొక్క— గుంజును సాధారణముగా విడిగా నుపయోగించరు; గింజలు తీసిన దీనిని 1 ఔన్సు మోతాదును యిచ్చిన యొడల సాధువిరేచనకారిగ వర్తించును. ఇం డియా దేశమునందు అను దినమును నెద్దియో యొక రూపమున దీనిని దినుట కలవాటు పడినవార లందు యిది యెంతవఱకు బనిచెయునో అనుమానాస్పదమై యున్నది; దీనియందు జ్వరమును దగ్గించునట్టి గుణము కూడ గలదని చెప్పబడుచున్నది. మసల గాచిన 4 ఔన్సుల నీటిలో 1 ఔన్సు చింతపండును వేసి యొక అరగంట నిలువ యుంచి, వడపోసి దీనికి 20 ఔన్సుల పాలను గలిపి పుచ్చుకొనినయొడల, జ్వరమును దగ్గించు నని యెంచబడు చున్నది; దీని నొక్క—సారిగ బుచ్చుకొనుట అధిక మని తోచిన యొడల, తగ్గించియు బుచ్చుకొన వచ్చును. చింతపండు నం దుండెడి సిట్రిక్ ఆసిడ్ మొదలగు వాటియొక్క— ఆమ్లగుణములను బట్టి దీనివలన నీ ఫలితము గలుగు చున్న దని తలపబడు చున్నది.

టెరిబీన్ — Terebene.

బలమైన వాసన గలిగి నిర్వర్ణమైనట్టి ద్రవపదార్థము; ఆయిల్ ఆఫ్ టర్పన్ టీన్ (కర్పూర తైలము) తో సల్ఫ్యూరిక్ ఆసిడ్ ను గలిపి, ఆవిరిమార్గమున దీనిని ద్రవపఱచుటనే టెరిబీన్ యేర్పడు చున్నది.

ఇది కుళ్ళకుండ జేయుటయందు మిగుల బలీయమైనదై దుర్వాసనను గూడ బోగొట్టి, సవ్యమగు మంచి వాసనను గలిగియున్నదై యున్నది. 1 పైంటు ఉడుకు నీళ్లలో, ½ డ్రా॥ చొప్పున సమాన భాగములుగ టెరిబీన్‌ను, తైమాల్ (థాము

పువ్వు) ను, కార్బాలిక్ ఆసిడ్‌ను, గలిపి శ్వాసవ్యాధియందు వాసన జూచుట కుప యోగింతురు.

దీర్ఘవ్యాపిత మగు రొమ్ములపడిసెము (Bronchitis) నందును, శీతకాలము నందు వచ్చుచుండెడి దగ్గు నందును, యిది జయప్రదమగు ఫలితము నిచ్చి యుండి నటుల తెలియుచున్నది.

ఏదైన షరబతునందు 10 మి॥ మొ॥ 15 మి॥ వఱకుగల మోతాదులలో దినము నకు 3 సారు లియ్య వచ్చును, దీనియందు చురుకును బుట్టించి కఫమును జెలిబుచ్చు నట్టి గుణముగూడ కలదు.

మోతాదు — 5 మి॥ మొ॥ 15 మి॥

ఆయిల్ ఆఫ్ టర్పన్‌టీన్ — Oil of Turpentine.

స్వచ్ఛమైనటియు, నిర్వర్ణ మైనట్టియు, అవిరిమూలముగ దయారు చేయబడు నట్టియు, చమురు; దీనికే కర్పూరతైల మందురు. బజారులలో దొరుకునట్టిదాని యందు సామాన్యముగ కిరోసైన్ అయిల్‌ను గలుపుదురు. కావున పరిశుద్ధమైన దానిని స్వీకరింప నగును. ఇది బహుశః గుగ్గిలమునుండి తయారు చేయబడుచున్నది. నొప్పు లున్నట్టి స్థలముయందు బైన రాయ నగును. ఫ్లానల్ గుడ్డను మిగుల వేడిగల నీటిలో ముంచి, నీటిని పిండివేసి, అందుపై కర్పూరతైలమును జల్లి, అస్వస్థత నంది యున్న కురుపునకు గాని, యితర శరీరభాగమునను గాని, ప్రయోగించి బాధగా నుండ కుండునటుల దీనిని పెంట పెంటనే దీయుచుండవలయును. దీనియందు క్రిళ్లకుండ జేయు గుణ మున్నది; కిణ్వమిజాలములతో గూడియున్న చర్మవ్యాధుల యందును, పక్కు కట్టుచున్నట్టి కురుపుల యందును, నిది గుణము గలుగ జేయును.

కొద్ది మోతాదులలో నిది చర్మము ననుసరించియుండెడి సూక్ష్మరంధ్రము లను ముడుచుకొనునట్లు చేయును; దీనిని వాసన జూచుటవలన నందలి ఘాటునకు శ్వాసకోశసంబంధ మగు రక్తనాళములు ముడుచుకొను నట్లు చేయబడి, అంగ సంబంధ మగు స్రావము ఆగిపోవబడును.

పెద్ద మోతాదులలో శరీరమున కంతకును జురుకుదనమును బుట్టించును; ఇది విరేచనములను గలుగజేయుట మూలమునగాని, లేక విడిగాగాని, పేగులనుండి పెలు వరింపబడక పోయినయెడల, మైకమును గలుగజేయును; మిగుల పెద్ద మోతాదులలో

నైనయెడల మెదడుయొక్క— కార్యక్రమములకు బలహీనతను గలుగ జేసి, రక్తప్రచార బలమును గూడ తగ్గించి, శ్వాసకోశములయొక్క— పనికిగూడ భంగము కలుగును.

ఇది రక్తప్రచారమునందు గలిసిన పిమ్మట, చర్మముగుండ చెమటమూలమునను, శ్వాసకోశసంబంధ మగు ఆమపక్రదేశముల గుండ కఫమూలమునను, మూత్ర గ్రంథులగుండ మూత్రమూలమునను — శరీరమునుండి వెలువడును. ఇది రొమ్ము పడిసెము నందును, పిత్తాశయసంబంధ మగు నంజు (Hepatic Dropsy) నందును, గుణమును గలుగజేయును. మూత్రము వెలువడుటయందు విశేషకష్టమును గలుగ జేయునట్టియు, మూత్రమును రక్తవర్గమును వహింపజేయునట్టియు, గుణములు దీని యం దున్నవి కావున, మూత్రగ్రంథులు అస్వస్థతను పొందియున్న విషయములందు దీనిని జాగ్రత్తతో వాడుకచేయవలయును. పేగులయం దుండెడి పురుగులను జంపుట యందు దీనికి నిశ్చితమైన శక్తి కలదు; ఇంగులకు పెద్ద మోతాదులలో ($\frac{1}{2}$ ఔన్సు) నియ్యవలయును; దీనిని చిట్టాముదముతో గలిపి యిచ్చినయెడల మూత్రసంబంధ మగు నస్వస్థతను గలుగజేయుటయం దాస్పదము తగ్గిపోవును. ఈయౌషధమును నుప యోగించిన పిమ్మట వెలువడెడి టేప్‌వరం (Tape - worm) మరణము నొందును.

రక్తమును గ్రక్కుకొను చుండెడి వ్యాధియందు, రోగి పరుండియుండు గది లో కర్పూరతైలము వాసన వేయుచుండునటుల జేసిన యెడల, రక్తస్రావము నిలుపుదల యగుట యందు బనిచేయును. అంతర (రక్త) స్రావములయందు, పరిశుద్ధ రక్తనాళములను ముడుచుకొను నట్లు చెయుటయందును, రక్తము గడ్డగట్టుకొనునట్లు జేయుట యందును, పెద్దమోతాదులు పనిచేయును; సైఫాయిడ్ జ్వరమునందును, రక్తవిరేచనముల యందును, రక్తస్రావ మధికముగ నగుచున్నపుడు ప్రతిగంటకును 20 మి॥ మోతాదు చొప్పున నిచ్చుట వలన నొకప్పుడు ప్రాణమునే కాపాడ వచ్చును. జీర్ణాశయసంబంధ మగు పుండునందు వాంతిని గలుగ జేయు గుణము నధిక పఱచ వచ్చును గాన యీ వ్యాధియందు దీని నుపయోగింప రాదు.

కడుపు ఉబ్బుదల నందియున్న స్థితియందు దీనిని "యెసిమా" గా నిచ్చుట వలన మంచిగుణము నియ్యగలదు; పేగులయందు నింపబడి యున్న వాయువు నంతను వెలువరింపజేయును; పైత్యసంబంధమగు రాళ్లను గలుగజేయకుండుట యందును, యిది వఱకే కలిగియున్న విషయములో హరింపుచేయుటయందును, యిది పనిచేయవచ్చును. కీనిని లోనికి బుచ్చుకొనినచో సోరియేసిస్, యెజ్జీమా మొదలగు చర్మవ్యాధులయం దు చర్మము ననుసరించి యుండెడి నూత్నరంధ్రములను ముడుచుకొనునట్లు చేయుట వలన, గుణమును గలుగ జేయును; కనుపాప చుట్టునుండెడి తారామండలము (Iris)

వాపుదల నందియున్న పుడును, మూత్రాశయముయొక్క ఆస్వస్థతలయందును, ప్రసవానంతరము గలుగు రక్తస్రావములయందును, దీనియుపయోగము విశేషమైయున్నది. టైఫాయిడ్, టైఫస్ జ్వరముల యందు బలహీనతను వహించి యున్నవిషయములలో నిది చురుకును బుట్టించునదిగ వర్తించుచున్నది. ఇట్టివిషయములలో నిక్రింది యౌషధ యోగమును వాడుక చేయవచ్చును.

టర్పన్‌టీన్ ఆయిల్	...	...	...	...	3 డ్రా॥
ఈథర్	...	...	...	...	3 డ్రా॥
సిరప్ ఆఫ్ టోలూ	...	...	...	...	1 ఔన్సు
మ్యూసిలేజ్ (జిగురు)	...	...	...	...	1 ఔన్సు,
అక్వా మెంతా పిప్	...	...	...	...	5 ఔన్సులు

దీనిని అరఔన్సు మోతాదులో 3 గంటల కొకపర్యాయ మియ్యవచ్చును.

మోతాదు—2 మి॥ మొ॥ 10 మి॥; పేగులలోని టేప్‌వరంను జంపుటకుగాను 3 డ్రా॥ మొ॥ 4 డ్రా॥ వఱకు చక్కెరతో గలిపిగావి జిగురుతో గలిపిగాని యియ్యనగును.

లినిమెంట్ టెరిబింథినీ—Liniment Terebinthinae.

$1\frac{1}{2}$ ఔన్సుల సాఫ్ట్ సోప్ (Soft Soap)ను దీనికొని 2 ఔన్సుల ఆవిరిని చల్లార్చిన నీటి (Distilled water)తో గలిపి విడిగా నుంచుకొన వలయును. 1 ఔన్సు క్యాంఫర్ (హారతికర్పూరము)ను, 13 ఔన్సుల Turpentine (కర్పూరతైలము)తో విడిగా గలుపవలయును; ఈరెండవదానిని మొదటిదానితో గొంచెము కొంచెముగ గలుపుచు కలియబెట్టుచుండ వలయును; ఇందుమీదట నిది దళ్ళమైనట్టియు గొంచెముగ దెలుపు పసుపు వర్ణములను వహించినట్టియు మిశ్రోపచారమగును; చివరకు నిది యంతయు 1 పైంటు అగునట్లుగ ఆవిరిని జల్లార్చిన నీటిని గలుపవలయును. ఇదియే లినిమెంట్ టెరిబింథీనీ అనబడును.

దీనిని పైన రాయుటకు మాత్రమే ఉపయోగింపవగును; అంతరావయవముల యొక్క రోగదలకు వ్యతిరేకముగ బనిచేయునదిగ వర్తించును.

థైమాల్—Thymol.

బలమైన వాసన గలిగినట్టి పలుకులుగను, గడ్డలుగను, నుండెడిది; దీనికి తెలుగులో వాముపువ్వు అను వాడుకపేరు గలదు. 2 ఔన్సుల జలములో 1 గ్రాయిను

గలిపి, కుళ్ళిపోవు చున్నట్టి యేదర్శికపదార్థమునకు గలిపినను కుళ్ళిపోవుటను నిలుపు చేయును; ఈ విధముగ కార్బాలిక్ ఆసిడ్ కంటెను సాలిసైలిక్ ఆసిడ్ కంటెను బలముగ బనిచేయును; కిమిజాలములతో గూడిన చర్మవ్యాధులయందు 1 భాగము తైమాల్‌ను 8 భాగముల వాసలీన్‌తో గలిపి రాయనగును. తలపై గాని గడ్డముపై గాని లేచినట్టి తామరకు 1 భాగము తైమాల్‌ను, 18 భాగముల పెట్రోలియంలో గాని 15 భాగముల ఈథర్‌లోగాని కలిపి రాచినయెడల పెండుకల కుమ్ములలోనికి బాగుగ నంటును.

స్వరపేటిక యొక్కయు గొంతుసంబంధ మగు నట్టియు అస్వస్థతల యందు యీ కిందివిధముగ దయారు చేయబడిన ఔషధమును వాసన జూచుటకుగాను లండన్ పట్టణమునందలి గొంతు ఆస్పత్రి (Throat Hospital) లో నుపయోగించు చున్నారు. 20 గ్రా॥ తైమాల్‌ను, 3 దార్శిముల స్పిరిట్‌ను, 10 గ్రా॥ మెగ్నీసియా కార్బనసును— యివన్నియు 3 ఔన్సులు అగునటుల జలమును జేర్చి నిలువ యుంచు కొనవలయును; దీనిలోనుంచి 1 దార్శిమును దీసి 1 పైంటు ఉడుకునీటిలో వేసి వాసన జూచుటవలన బై యస్వస్థతల కుపయోగముగ నుండ గలదు.

1 భాగమునకు 1,000 భాగముల నీటిలో జేర్చి, కుసుమవ్యాధియందు పిచికారీ చేయుటకును, పుండ్లు, సోరియేసిస్, గొంతువ్యాధులు — వీటియందు గడుగుటకును లోషన్‌గా చేయనగును.

తైమాల్‌ను పెద్దమోతాదులలో నిచ్చిన యెడల టర్పన్‌టీన్ నందువలెనే విషఫలితములు గాన్పించును. తైమాల్ వలన విషఫలితము లేర్పడినపుడు, శ్వాసకోశములును మూత్రపిండములును వాపుదల నందును, సామాన్యమోతాదుల నిచ్చిన పిమ్మట మూత్రము తఱుముగ ఆకుపచ్చరంగును వహించును. దీనిని, టైఫాయిడ్ జ్వరము నందును, న్యుమోనియా జ్వరము నందును, పెద్ద మోతాదులలో (25 గ్రా॥ మొ॥ 45 గ్రా॥) వాడుక చేయుటవలన జ్వరము తగ్గుదల నందినట్లు తెలియు చున్నది; మూత్రవ్యాధులయందు యిట్టి పెద్దమోతాదుల నుపయోగించుటవలన నెట్టి దుష్ఫలితములును గాన్పించనట్లు తెలియు చున్నది. అతిమూత్రవ్యాధి యందును నిది ఉపయోగకారిగ జెప్పబడుచున్నది.

కలరావ్యాధియందు తైమాల్‌ను ఉపయోగించెడి ఆవశ్యకతనుగూర్చి డాక్టర్ బోజోలోగారు విశేషముగ చెప్పుచున్నారు.

మోతాదు—½ గ్రా॥ మొ॥ 2 గ్రా॥

థైరాయిడ్ సిక్కం – Thyroid Siccum.

గొఱ్ఱెయొక్క గొంతునుండి కొత్తగా దీయబడి ఆరోగ్యతను వహించియున్న థైరాయిడ్ పేరుగల యీగ్రంథినుండి తయారుచేయబడి, తేలికయినట్టియు, కొంచెము గోధుమవర్ణమును గలిగినట్టియు, పొడి; గాలి తగిలినయెడల నీ పొడి చెమ్మదగిలి గుణమునందుగూడ బలము తగ్గిపోవును; ఈ జంతువులను జంపిన వెంటనే యీ గ్రంథులను విడదీసి, వాటికి వెలుపల నుండెడి కొవ్వుపదార్థమును అల్లికలను దొలగించి, వాటిని నడుమకు గోయుదురు; అస్వాభావికముగ నున్నవాటిని దీసివేయుదురు. ఆరోగ్యతను వహించి యున్న వాటిని ముక్కలుగ గొట్టి సుమారు 100 డిగ్రీల ఫారన్‌హీట్ వేడిమికి ఆరబెట్టి, పొడిగొట్టి, అందుండెడి క్రొవ్వుపదార్థమును దొలగించుటకు గాను పెట్రోలియం స్పిరిట్‌తో గడిగి మఱల నెండ బెట్టుదురు.

[థైరాయిడ్ గ్రంథి శరీరమునందు లేకపోవుటచేత గాని, ఉండియు నస్వస్థత వందియుండుట వలనగాని, మైక్సోడీమా (Myxoedema) అనబడెడు రొక వ్యాధి ప్రవేశించును. ఈ వ్యాధియందు, నీరసత, అయాసము, చల్లదనము, ప్రవేశించును; ఒడలు పొడిగా నుండును; శరీరముపై నంజు కనబడును. ఈస్థితి ముఖ్యముగ ముఖముపై గనబడి, ముఖము తెలివిహీనతను వహించి, బరువైనట్టియు వికాసత లేనట్టియు వైఖరిని వహించును; కన్నుయొక్క కొంది ఱెప్పలు సంచులవలె నుండి, పైయెప్పలు ఉబ్బుబదల నంది కనుపాపలపై వ్రాలి యుండును; చెక్కిళ్లు వ్రేలాడుచుండి, ముక్కు విశాలతనంది, పెదవులును గడ్డమును మోటుదనము గలిగియుండును; ఒడలంతయు పైనమువలె నుండు పసుపువర్ణమును వహించి యుండును; ఈ లక్షణములును, రక్తప్రిచారలోపముచేత పెదవులకు నీలమైన వర్ణ మేర్పడుటయు నీ వ్యాధికి ముఖ్యమైన గుర్తులుగ నెంచ దగును. శిరము పైనియు కనురెప్పల పైనియు వెండ్రుకలు ఊడిపోవును; నంజు క్రమముగ మెడవైపులకు వ్యాపించి, కడుపును, హస్తములును, పాదములును గూడ నిస్థితిని బొందును. మనిషికి వికారస్వరూప మేర్పడి, నడకయేగాని యేకదలిక గాని వెట్టివిధముగ నుండును. స్వేదగ్రంథులు క్రియ ముగ బనిచేయక పోవుటచేత చెమట తగ్గిపోయి ఒడలంతయు పొడిగా నుండును. గోళ్లు వెలుసు లెక్కును; పండ్లకును పోషణ తక్కువగుటచేత వీటి కస్వస్థత కలుగును. శరీరపు వేడిమి తగ్గుదల యందుండును. జ్ఞాపకశక్తి తగ్గిపోయి, చెప్పిన విషయమును గ్రహించుట యందును జవాబిచ్చుటయందును మాంద్యత ప్రవేశించి, వేళపాళలు లేకుండ నిద్ర కలుగుచుండును; రోగి పాలిపోవుటయు గలుగును; నాడి క్షీణత నంది, గుండెయొక్క కార్యక్రమము నీరసతను గలిగియుండును; ఆకలి మందగించి, మల బద్ధము తఱుచుగ గనబడును.

బిడ్డలయం దుండెడి యిదేవ్యాధికి క్రెటినిజం (Cretinism) అందురు; కొం దఱి బిడ్డలయందు పుట్టుకతోడనే యీగ్రంథి లేకుండును. ఈ కారణముచేత శరీర సంబంధమైనట్టిగాని మనస్సు సంబంధమైనట్టిగాని అభివృద్ధికి అటంకము కలుగును. ఇట్టి విషయమునందు బిడ్డయొక్క యెదుగుదల గిడసబారి, శిరము, చేతులు, కాళ్లు, మాత్రము శరీరముయొక్క తక్కిన భాగమునకు మించిన పరిమాణమును వహించి యుండును; ముఖము విశాలమైయుండి, పెదవులు మోటుగ నుండి, ముక్కుచదునై యుండి, నాలుక వాపుదలనంది, ఒడలంతయు బొడిగా నుండి, పొండుర్రికలను కొం చెముగా నుండును. గాయిటర్ వ్యాధి వ్యాపించి యుండిన స్థలములయందు యీ పై పెప్పబడిన వ్యాధులును వ్యాపించి యుండును; ముఖ్యముగ పర్వతప్రాంతముల యం దిది వ్యాప్తి నందియుండును.]

పైన నుదహరింపబడిన మైక్సోడీమా క్రెటినిజం అనబడెడి రెండు వ్యాధుల యందును థైరాయిడ్ సిక్కం (థైరాయిడ్ పొడి) ను ఉపయోగించినయెడల మంచి గుణముల నిచ్చును. దీనియొక్క ఉపయోగమువలన ఆకలి అభివృద్ధినంది, ముఖవర్చస్సు మారుదలనంది, మనోవికారతలు మాపుజెంది, రోగి తన స్నేహితులచే గూడ గుర్తింపబడ వీలులేనట్టి మంచి మార్పును బడయును; మెరుగు నందిన దంతమువలె మునుపుజెందిన శిరముపై మిక్కుటముగ పొండుర్రికలు పెరిగియున్న విషయమునుగూర్చి డాక్టరు విట్లాగారు చెప్పియున్నారు.

పూర్ణమైన మోతాదు నిచ్చుటవలనగాని, మందును యొక్కువ అసక్తితో దఱు చుగ నిచ్చుటవలన గాని, మూర్ఛ కలుగవచ్చును గాన, నిట్టి విషయములలో రోగిని బరుండబెట్టియే యుంచవలయును. నిశ్చయముగ గుర్తింపదగిన నాడియొక్క తీవ్రత, శుష్కించిపోవుట, జ్వరవేడిమి, జీర్ణాస్వస్థత—యివి యన్నియు, మందును నిలుపు జేయుటకుగాని, లేక కొద్దిమోతాదులలో నిచ్చుటకుగాని, లేక దీర్ఘవ్యవస్థలతో నిచ్చుటకుగాని, గురుతులుగా నెంచవలయును. లైకర్ థైరాయిడ్ (Liquor Thyroid) ను 5 మినిముల మోతాదులో దినమున కొక్కసారి యిచ్చుచు, సిద్ధికారము 10 లేక 14 దినములు చేసినపిమ్మట గుణము కనబడక పోయిన యెడల, మోతాదును 10 మినిములకు హెచ్చింప జేయవచ్చును. 1 మినిము అనగా ఆరుదల నందిన థైరాయిడ్ గ్రంథిలోని 100 వ భాగము అయియున్నది; థైరాయిడ్ పొడియొక్క 5 గ్రా॥ సామాన్యమోతాదు అయి యున్నది. పైన పెప్పబడిన దుర్లక్షణములు అంతరించిన పిమ్మట మఱల నీమందును ప్రారంభించి రెండు దినముల కొకసారిగాని మూడుదిన ముల కొకసారిగాని, పై మోతాదులో సగముచొప్పున నియ్య నగును; ఇట్లిచ్చుట వలన నారోగ్యాభివృద్ధికి భంగము కలుగకుండ నుండును.

పుట్టుపొట్టులుగ నుండి శరీరము గిడసబారిన వారియందు పుట్టుకతోడనే థైరాయిడ్ గ్రంధి లేనిలోపముచే నిట్టిస్థితి సంభవించిన దని రుజువుగ గనుగొనబడెను; మతీయు నిట్టివారికి యీ ఔషధమును సేవించగనే అద్భుత మైన నట్టియు నమ్మటకు వీలు లే నట్టియు ఫలితములు గాన్పించినట్లు చెలియుచున్నది. ఇట్టి విషయములలో దినమునకు 1 మి॥ మొ॥ 3 మి॥ వఱకు గల మోతాదులలో లైకర్ థైరాయిడ్‌ను ఉపయోగింపనగును; గుణఫలితములను బట్టి మోతాదును హెచ్చించినను హెచ్చింప వచ్చును; తగ్గించినను దగ్గింపవచ్చును. దీనియొక్క— ఉపయోగములవలన, సామాన్యపు పుట్టు పొట్టితనము, పిచ్చితనము — వీటియందుగూడ నయము కలిగిన విషయములు కలవు. అతిస్థూలత యందును నిది పనిచేయును గాని యీ విషయమున దీనికి జాగ్రత్తతో వాడుక చేయవలసి యుండును; సోరియేసిస్, ఏనుగుగజ్జి, మొదలగు ననేక విధములగు చర్మవ్యాధుల యందును యిది పనిచేసి నట్లు చెప్పబడుచున్నది. గాయిటర్ వ్యాధి కొత్తగా సేర్పడిన విషయములలో బహు శీఘ్రగతిని నెమ్మదిని గలుగ చేయును.

మోతాదు — 3 గ్రా॥ మొ॥ 10 గ్రా॥

లైకర్ థైరాయిడ్ — Liquor Thyroid.

గొఱ్ఱెయొక్క— శరీరమునుండి నూతనముగ దీయబడి నట్టియు, ఆరోగ్యహిత మైనట్టియు, థైరాయిడ్ గ్రంధిని 34 మినిములగ్లిసరీన్ తోడను, 34 మినిముల (100 మినిముల జలములో ½ మి॥ కార్బాలిక్ ఆసిడ్‌ను గలిపిన) కార్బాలిక్ సొల్యూషను తోడను, నలుగ గొట్టి, గుడ్డలో వేసి పిండి, — యిది యంతయు 100 మినిములగు టకు అవసరమైన (100 మినిముల జలములో ½ మినిము కార్బాలిక్ ఆసిడ్‌ను గలిపిన) కార్బాలిక్ సొల్యూషనును గలిపి నిలువ యుంచుకొనవలయును. దీనిని గాజు మూత కలిగిన సీసాలో వేసి నిలువ యుంచుకొనవలయును.

మోతాదు — 5 మి॥ మొ॥ 15 మి॥

ట్రినిట్రిన్ — Trinitrin.

ట్రినిట్రిన్‌కు మతియొక పేరు నైట్రోగ్లిసరీన్ (Nitroglycerine) అని కలదు. ఇది అమిల్ నైట్రిస్ వలెనే పనిచేయును, కాని దీనియొక్క— ఫలితములు యొక్కువ కాలమువఱకు నిలిచియుండును. ఇందు సంబంధమగు 1 గాని లేక 2 గాని బిళ్ళలను దీసికొనగనే సుమారు 3 నిమిషముల కాలములో శిరస్సు బరువుగ నుండి లోన

కొట్టుకొను చున్నట్లుగనుండి, త్వరగనే యీ చురుకుదనము శరీరమున కంతకును వ్యాపించును. నాడి త్వరితగతి నంది, ముఖము యెర్రబారును. రక్తప్రిచారబలము తగ్గిపోయి, సామాన్య మోతాదులలో శరీరపు వేడిమి కొంచెముగ మాత్రమే తీసింది, తల తిరుగుటయును ఉచ్ఛ్రితమగు నుదురునొప్పియును చాలకాలమువఱకు నుండును. మోతాదును హెచ్చింప జేసినయెడల, నాడియును ఉచ్ఛ్వాసనిశ్వాసములును దీవ్రగుణమును వహించును. శరీరమున కెట్టిహానియు గలుగకుండ నీయౌషధము యొక్క పెద్దమోతాదులను దీసికొనవచ్చు ననియు, ఎచురురొమ్ములొప్పి సంబంధమగు శ్వాసాస్వస్థతలయం దిది స్వస్థతను గలుగజేయకున్నంత వఱకును దఱచుగ దీని యొక్క మోతాదు చాలలేదని గ్రహింప వలయు ననియు, డాక్టర్ విట్లాగారు చెప్పుచున్నారు.

దీనియొక్క చిన్న మోతాదు (1/100 గ్రా॥) నందే యీకనబఱచుచున్నట్టి ఆశ్చర్యకర మగు చురుకుదనమునకు కారణము, యిది జీర్ణాశయమునందు యెట్టి మార్పును జెందకుండగనే రక్తమునందు గలిసిపోవుటచే, నయి యున్నదని డాక్టరు హే గారు రుజువు చేయుచున్నారు.

ఊబ్బసవ్యాధి మొదలగు వాటి సంబంధమగు శ్వాసాస్వస్థతలయందు, యిది అమిల్ నైట్రిస్ వలె నంత త్వరితముగ బనిచేయకున్నను, దీనియొక్క గుణము యెక్కువ నిలుకడను వహించియుండునని డాక్టర్ మరెల్ గారు చెప్పుచున్నారు; 3 లేక 4 గంటల కొకసారి యొక బిళ్ల నిచ్చుచు, తెర వచ్చునట్టి సమయములో 3 మొదలు 6 బిళ్లలవఱకు క్రిమముగ మోతాదును హెచ్చింపజేయ నగునని యీయన యభిప్రాయము నిచ్చు చున్నాడు.

డాక్టరు విట్లాగారు, తక్కిన పద్ధతు లన్నిటికంటె నిక్రింది పద్ధతి ప్రికారము యీమందును సేవించుట మిగుల ప్రయోజనకారిగ నుండునని నమ్ముచున్నారు; ప్రతి బిళ్లను 6 గాని అంత కెక్కువగాని ముక్కలుగా గొట్టి, దినమం దంతటను ఒక్కొక్క ముక్కను ప్రతి 15 లేక 20 నిమిషముల కొక్కొక్కసారి తీసికొనుచుండవలయును. ఇట్లుగా నుపయోగించుటవలన నేబాధయును గలుగదు; వ్యాధియొక్క తెరను రాకుండ జేయును; ఇట్టి యుపయోగమునందు తలనొప్పి, తలతిరుగుట, మొదలగు దుర్గుణములు కలుగజాలవు. ఈ విధముగ నుపయోగించిన విషయమునందు యెప్పుడును గుణము కనబడక పోలేదు. ఈ పద్ధతి శారీరశాస్త్రసంబంధఫలితముల ననుసరించి యేర్పరచబడిన దైయున్నది. వ్యాధియొక్క తెర రాని యున్నప్రతు పెద్దమోతాదు

నిచ్చి; ఔషధబలము తగ్గిపోకుండునటుల చిన్న మోతాదుల నిచ్చుచు శరీరస్వస్థతను గాపాడవలయును.

గుండెసంబంధమగు శ్వాసకృచ్ఛ్రము, మూర్ఛ, మూత్రిగ్రంథుల యొక్క క్షీణదశ, పార్శ్వపునొప్పి, ప్రసవసంబంధమగు మూర్ఛ, ఉబ్బసము - ఈవ్యాధులయందు మంచిగుణము నిచ్చును. లైకర్ ట్రినిట్రిన్ యొక్క మోతాదును 1 మి॥ మొ॥ 3 లేక 5 మి॥ వఱకు నియ్యవచ్చును. కొద్దిమోతాదులు ఎండబెబ్బ తగులకుండ జేయును.

ట్రినిట్రిన్ టేబ్లెట్స్ — Trinitrin Tablets.

టేబ్లెట్ అనగా బిళ్ళ; ఒక్కొక బిళ్ళ 5 గ్రా॥ తూనికయుండి 1/100 గ్రా॥ ట్రినిట్రోగ్లిసరీన్‌ను గలిగి యుండును.

మోతాదు — 1 లేక 2 బిళ్ళలు.

లైకర్ ట్రినిట్రిన్ — Liquor Trinitrin.

దీనియందు ఆల్కహోల్ యును ట్రినిట్రిన్ యును గలిసి యుండును; 110 మిని ములలో 1 గ్రా॥ కలిసియుండును.

మోతాదు — ½ మి॥ మొ॥ 2 మి॥

వెలీరియన్ - Valerian.

వెలీరియన్ చెట్టుయొక్క వేళ్లతో జేయబడిన యౌషధములు, బలవర్ధకౌషధముగను, శరీరము నందలి నరముల సంబంధమగు భాగములకు జొరుకుదనమును బుట్టించునదిగను, బనిచేయును. హిస్టీరియావ్యాధియందు యిది ముఖ్యముగ బనిచేయును. దీనియం దుండెడి యొకవిధ మగు చమురు, మెదడు సంబంధ మగునట్టి మధ్యస్థాన ములను సుషుమ్న (Spinal Cord) ను దుర్బల పఱచి, రక్తప్రిచారబలమును దగ్గించి, నాడిని శాంత పఱచును. పెద్దమోతాదుల నుపయోగించిన యెడల, చెమటను అధికపఱచి, పెక్కులిని గలుగ జేసి, వెగటును బుట్టించి తల తిరుగునట్లు చేసి, కొంచెముగ మనోవికలతను గలుగ జేయును.

జింక్ వెలీరియానిన్‌ను నల్లమందు తోడను క్వినిన్ తోడను జేర్చి మాత్రలను జేసి యిచ్చిన యెడల, తలనొప్పి—ముఖ్యముగా ఉండి ఉండి వచ్చునట్టిది—నయమగును. దీనిని అతిమూత్ర వ్యాధియందు గూడ నుపయోగింతురు.

టింక్చర్ వెలీరియేనా అమ్మోనియేటా—Tincture Valeriana Ammoniata.

మిగుల నల్ల నైనట్టియు, కొంచె మగు యెరుపు బూడిదరంగులను గలిగి నట్టియు, ద్రవపదార్థము; 5 వంతులను 1 వంతు వెలీరియన్ ఉండును.

మోతాదు— ½ డ్రా॥ మొ॥ 1 డ్రా॥ (విరివియగు నీటితో)

ఫెర్రియి వెలీరియేనస్—Ferri Valerianas.

మిక్కిలి యెర్రగ నుండెడి పొడి; నీటిలో గలియదు; వగరుగ నుండును, నర ములకు జూరుకును బుట్టించును; బుతుస్రావము నధిక పఱచును; పాండువ్యాధియం దును, హిస్టీరియా యందును, ఉపయోగించును,

మోతాదు — 3 గ్రా॥ మొ॥ 15 గ్రా॥

సోడా వెలీరియేనస్ — Soda Valerianas.

తెల్లని పలుకులుగ నుండును; హిస్టీరియాయందును, వెట్టియందును, నరములకు శాంతతను గలుగ జేయును.

మోతాదు — 1 గ్రా॥ మొ॥ 6 గ్రా॥

జింక్ వెలీరియేనస్ — Zinc Valerianas.

తెల్లని పలుకులుగ నుండును; నరములకును, సామాన్యముగ శరీరమున కంత కును, బలవర్ధకౌషధముగ వ్యవహరించును.

మోతాదు — 1 గ్రా॥ మొ॥ 3 గ్రా॥

జింక్ — Zinc.

జింక్ సంబంధమగు లవణములు, పైన బ్రయోగించబడినయెడల రక్తనాళ ములను ముడుచుకొనునట్లు చేయునవిగను, ఉపరిభాగమును పొక్కునట్లు చేయునవి గను, వ్యవహరించుచున్నవి.

ఈ లవణములను లోని కిచ్చిన యెడల రక్తమునందు త్వరితగతిని బ్రవేశించి రక్తమునందు కొద్దికాల మున్నపిదప మెల్లగా మలమార్గమునను కొంచెముగ మూత్ర మార్గమునను వెలువరింపబడును. జింక్ సంబంధమగు నౌషధములను దీర్ఘకాలము

సేవించిన పిమ్మట లెడ్ సంబంధమగు విషఫలితములయందు వలెనే దీనియందును విష ఫలితములు గాన్పించవచ్చును.

జింక్ ఆసిటేట్—Zinc Acetate.

పల్చనైనట్టియు, మెరయు నట్టియు, నిర్వర్ణమైనట్టియు. పలుకులుగా నుండును; 2½ రెట్లు నీటిలో గలియును.

మోతాదు — బలవర్ధకౌషధముగ 1 గ్రా॥ మొ॥ 2 గ్రా॥ ; వాంతికారిగ 15 గ్రా॥ మొ॥ 20 గ్రా॥ ; గనోరియా (సెగ) వ్యాధియందు పిచికారీ చేయుటకుగాను 1 ఔన్సు జలములో 2 గ్రా॥ ను గలుపుదురు.

జింక్ క్లోరీడ్ — Zinc Chloride.

దీనిని గూడ గనోరియావ్యాధి యందు పిచికారీచేయుట కుపయోగింతురు; ఇందులకు 1 ఔన్సు జలములో 1 గ్రా॥ను మాత్రమే గలుప నగును; ఇది కుళ్లిపోదన మును బోగొట్టునదిగను వర్తించును.

జింక్ ఆక్సైడ్ — Zinc Oxide.

దాదాపు తెలుపు వర్ణమును వహించినట్టియు, మెత్తనైనట్టియు, నీటిలో గలి యని నట్టియు పొడి; నరముల సంబంధమగు నీర్సును గలుగ జేయునట్టి అస్వస్థత యందు బలవర్ధకౌషధముగ బనిచేయును; మూర్ఛలయందు విశేషముగ నుపయోగించ బడును.

పైన ఉపయోగించుటవలన రక్తనాళములను సాధువుగ ముడుచుకొనునట్లు చేయునదిగను, చెమట మొదలగునవి స్రవించు చర్మవ్యాధులయందు స్రావము లను నిలుపు చేయునదిగను, బనిచేయును.

మోతాదు— 3 గ్రా॥ మొ॥ 10 గ్రా॥ (మాత్రరూపమున); రాత్రిచెమటల యందు దఱుచుగ బెలడోనాతో గలిపి యియ్యబడును.

జింక్ ఆయింట్‌మెంట్—Zinc Ointment.

3 ఔన్సులు జింక్ ఆక్సైడ్‌ను 17 ఔన్సుల కరగబెట్టబడిన బెంజోటేడ్ ల్యార్డుతో జేర్చి చల్లారువఱకును గలియబెట్టినయెడల ఆయింట్‌మెంట్ యేర్పడును. పుళ్ళిడ్డలయందు గలుగు గజ్జి, తీట మొదలగు చర్మవ్యాధుల కిది ఉపయోగించును.

జింక్ సల్ఫేట్ — Zinc Sulphate.

జింక్ (తుత్తునాగము)యొక్కయు డైల్యూట్ సల్ఫూరిక్ ఆసిడ్ యొక్కయు నన్యోన్యక్రియాక్రమము చేత నేర్పడినట్టి నిర్వర్ణమైన చిన్న పలుకులిది; గనోరియా వ్యాధి యందు 2 గ్రెయినులను, లుకోరియా (కుసుమ) వ్యాధియందు 3 గ్రెయినులను, కంజంక్టివైటిస్ యందు 1 గ్రెయినును — గలిపి ఉపయోగింతురు.

దీనిని కొరియా వ్యాధియందు బిడ్డల కిచ్చుటవలన మిగుల గుణము నిచ్చును; మూర్ఛల యందును అతివిరేచనముల యందును గూడ దీని నుపయోగింతురు.

విషప్రయోగముల యందు 30 గ్రా॥ మోతాదులలో నిచ్చిన యెడల నిది త్వరిత ముగ బని చేయునట్టియు హేమకరమైనట్టియు వాంతికారి యైయున్నది; ఇపికాక్ కంటె త్వరితముగ బనిచేయును; టార్టార్ యెమిటిక్ నందువలె నిరసతను గలుగ జేయదు. జీర్ణాశయమునందలి నరములయొక్క కొనభాగములకు రేగుదలను గలుగజేసి త్వరితముగ వాంతికలుగునట్లు చేయును. బిడ్డలకు నిది హేమకరముగు వాంతికారి గాదు; అయినను త్వరితముగ వాంతి కావలసి వచ్చినపుడు 1 సం॥ వయసుగల బిడ్డకు $2\frac{1}{2}$ లేక 3 గ్రా॥ మోతాదు నిచ్చి, వాంతి కాకపోయిన యెడల 15 నిమిషములలో మఱల నిదే మోతాదు నియ్యవచ్చును. 5 సం॥ వయసుగల బిడ్డకు 10 గ్రెయినుల నిచ్చి వేడినీళ్లను మిక్కుటముగ దాహమున కియ్యవచ్చును.

మోతాదు — బలవర్ధకౌషధముగ 1 గ్రా॥ మొదలు 3 గ్రా॥; వాంతికారిగ 10 గ్రా॥ మొ॥ 30 గ్రా॥

జింజిబర్ — Zingiber.

ఇంగ్లీషులో జింజర్ (Ginger) అను వాడుకపేరు గలదు; జింజర్ అనగా శొంఠి; ఈ శొంఠియొక్క పై పొట్టును దీనిపొడి అరుదల నందివదాదిని యిందు సంబంధమగు నౌషధములయం దుపయోగింతురు. శొంఠిపొడి జీర్ణకారిగను శరీరమునందలి యీడ్పును బోగొట్టునదిగను బనిచేయును.

మోతాదు 10 గ్రా॥ మొ॥ 20 గ్రా॥

టింక్చర్ జింజిబ్రిస్ — Tincture Zingiberis.

దీనికే టింక్చర్ ఆఫ్ జింజర్ (Tincture of Ginger) అందురు. 2 ఔన్సుల శొంఠిపొడిని 1 పైంటు ఆల్కహాల్‌తో గలిపి తయారు చేయబడును. జీర్ణకారి; కార్మినేటివు మిక్‌శ్చర్ నందుపయోగింపబడును,

మోతాదు — ½ డ్రా॥ మొ॥ 1 డ్రా॥

శొంఠియొక్క కార్యక్రమము, కొప్సికం, కార్డమం, వలెనే యుండును; శొంఠిని నమలినయెడల నోటియందలి ఉమ్మిసంబంధ మగు గ్రంథులకు జురుకుదన మును బుట్టించి ఉమ్మిద్రవము నధికపఱచును.

క్యాంఫారిక్ ఆసిడ్ — Camphoric Acid.

తెల్లనైన స్ఫటికములవలె నుండెడి పదార్థము; వాసన యుండదు; క్యాంఫర్ పై నైట్రిక్ ఆసిడ్ యొక్క కార్యక్రమమువలన నేర్పడును; మూత్రము స్వాధీనము తప్పి పెలుపడునపుడును, నరముల సంబంధ మగు నస్వస్థతలయందును అనగా మూర్ఛ మొదలగు వ్యాధుల యందును, 5 గ్రే॥ మొ॥ 10 గ్రే॥ వఱకుగల మోతాదులలో నియ్యబడును. ఋయవ్యాధి సంబంధ మగు నలివిరేచనముల యందును, యిదే వ్యాధి సంబంధ మగు రాత్రిచెమటల యందును, నీ యౌషధము మంచి గుణము నిచ్చును. ఈ స్థితులయం దీమందు నుపయోగించిన మరుచటినాటికే మంచి గుణము నిచ్చునని తెలియు చున్నది.

మోతాదు — 10 గ్రే॥ మొ॥ 20 గ్రే॥

పిక్రిక్ ఆసిడ్ — Picric Acid.

పొగలు వచ్చుచుండెడి నైట్రిక్ ఆసిడ్ (మహాద్రావకము)తో కార్బాలిక్ ఆసిడ్‌ను మెల్లగ గలుపుటచేత నేర్పడు నట్టి పసుపు రంగుగల ఘనపదార్థము. 200 రెట్లు జలములో గలిపిన దీనియొక్క సొల్యూషనులో లింటును దడిపి, కాలినస్థలముల యందు గట్టుట వలన, మిగుల నుపయోగముగ నుండగలదు; రెండు దినముల వఱకును యీకట్టును ఊడదీయక యుంచవలయును. ఈ సొల్యూషనును అస్వస్థతభాగము లోనికి యీడ్చుకొనుట వలన గుణము కలుగును. ఎరీసిపిలాస్, యెగ్జీమా, మొదలగు చర్మవ్యాధుల యందును యిది గుణమును గలుగజేయు నని చెప్పబడు చున్నది.

1 దాగ్రాము పిక్రిక్ ఆసిడ్‌ను షుమారు 18 ఔన్సుల మసలగ్రాగిన నీటిలోవేసి పగిలినమును యీ ఆవిరిని 2 లేక 3 గంటల వఱకు వాసనను జూచినయెడల ఈయ వ్యాధియందు మంచిగుణము కలుగ ననియు, యొకప్పుడు కుదిరికనే కలుగజేయవచ్చు ననియు, చెప్పబడు చున్నది.

అనాకార్డియం (జీడిమామిడి) — **Anacardium.**

దీనికి కాషూ నట్ (Cashew Nut) అనెడి పేరును గలదు. ఈజీడిమామిడి నూనె కుష్ఠువ్యాధియం దుపయోగించు నని చెప్పబడు చున్నది. ఈవ్యాధియందు పైన రాయుటకు మాత్రమే ఉపయోగింతురు.

గోల్డ్ బ్రోమైడ్ — **Gold Bromide.**

బూడిదరంగుగల పొడి; 75 శాట్ల నీటిలో గలియును; మూర్ఛలయందును, హిస్టీరియా యందును, బాగుగ బనిచేయును. దీనిని బుచ్చుకొనిన మూర్ఛవ్యాధిగ్రస్తులు గొన్ని సంవత్సరముల వఱకుగూడ మరల మూర్ఛను బొందరు.

మోతాదు—1/60 గ్రా॥ మొ॥ 1/10 గ్రా॥ (నీటిలోగలిపి)

ఆరి ఎట్ సోడియై క్లోరీడం — **Auri et Sodii Chloridum.**

నారింజవర్ణము గల పొడి; కొద్ది మోతాదులలో (1/25 గ్రా॥) నిది ఆకలిని వృద్ధిచేయును; ఇది హిస్టీరియా, మూర్ఛ, సంభోగదుర్బలత్వము, ఈయ, బుతుస్రావముయొక్క నిలుపుదల, కొఱుకువ్యాధి యొక్క తృతీయగతి — వీటియందు పనిచేయును.

మోతాదు—1/30 గ్రా॥ మొ॥ 1/12 గ్రా॥

షాల్‌మొగ్రా ఆయిల్ — **Chaulmogra Oil.**

గైనొకార్డియా విత్తులనుండి తీయబడి నట్టి కొంచెము పసుపు రంగు కలిగిన చమురు; ఈచమురు ఇంగ్లాండు మొదలగు చలిప్రదేశములయందు ఘనపదా

ర్థముగ నుండును; ఇండియాదేశమునందు మాత్రము ద్రవపదార్థముగ నుండును. దీనిని మాత్రారూపమున 1 గ్రా॥ మోతాదులో దినమునకు 3 సారు లిచ్చుచు, క్రమముగ మోతాదును 3 గ్రా॥ లకు హెచ్చింప జేయవచ్చును. ఋయవ్యాధియందు యీ చమురును యెముర్రొమ్మ్మపై రుద్దవచ్చును; దీర్ఘ వ్యాపిత మగు కీళ్లనొప్పుల యందును అస్వస్థతను జెంది యున్న కీళ్లకును జైన దీనిని తోమవచ్చును. కుష్ఠువ్యాధి, ముక్కిడి, సోరియేసిస్, మొదలగు వ్యాధులయందును యిది మంచిగుణము నిచ్చు నటులి దెలియు చున్నది. కుష్ఠువ్యాధియొక్క వివిధగతులయందును దీనిని 1 భాగము చముురునకు 2 భాగముల ల్యార్డును జేర్చి పైన రాయ నగును. ఈ వ్యాధియందు దీని యొక్క కుదిరికవిషయమై అంతగా నమ్మకము లేకపోయినను, దీనిని పైన రాయు చు, పైన జెప్పబడిన మోతాదులలో లోని కిచ్చు చుండుట వలన, కుష్ఠువ్యాధియొక్క అభివృద్ధిని ఆణచివేయ నగు నని మాత్రము చెప్ప నగును.

డయూరిట్‌న్ — Diuritin.

సోడా సాలిసైలస్‌ను గలిసి యున్న మిశ్రపదార్థము; తెల్లని పొడిగ నుండును. ఇది నీటిలో గలియును; దీనియొక్క మంచి ఫలితముల నొంద వలయు నన్న 15 గ్రా॥ మోతాదులో దినమున కథమపక్షము నాలుగుసారు లైనను వాడుక చేయవలయును. అన్ని విధములైన నంజుల యందును యిది మంచిగుణము నిచ్చును. మూత్రగ్రంథుల యొక్క క్షీణదశయందును మంచిపనిని జేయును; అస్వస్థతాలక్షణముల నేమియు గనబఱచకుండగనే మూత్రమును బ్రికోపింప జేయును. కెఫీన్ యును డిజిటాలిస్ యును గుణమును గనబఱచలేక పోయినప్పు డిది గుణము నిచ్చిన విషయములు కలవు; నరముల పై నెట్టి నిరసతయును గలుగ జేయదు. సామాన్యమగు ఉష్ణజలములో గలిపి యిచ్చిన యెడల నెక్కువ మంచిగుణము నిచ్చును.

మోతాదు—5 గ్రా॥ మొ॥ 15 గ్రా॥

యూక్వినీన్ — Euquinine.

పలుకులుగ నుండి, యేమియు రుచి లేకుండ నుండును; ఇది క్వినిన్ సంబంధ మైనదేగాని క్వినిన్ యొక్క చేదురుచి లేకుండ నుండును; ఎట్టి జీర్ణాస్వస్థతయును గలుగజేయ నేరదు. చలిజ్వరమువంటి బాగుగ బనిచేయును. చలిజ్వరము రాకుండ

జేయుటయందుగూడ దీనియందు మంచి గుణము కలదు; దీనియొక్క ఉపయోగానంతరము చలిజ్వరము వచ్చినను, తేలికయైనగతిలో వచ్చును; ఈ విషయములో క్వినిన్‌కంటె యూక్వినిన్ యొక్కువ గుణసహితమైనదని చెప్పబడుచున్నది.

మోతాదు — 3 గ్రా॥ మొ॥ 15 గ్రా॥

ఫుల్లర్సు అర్థ్ — Fuller's Earth.

ఇది మనదేశమునందలి చౌడును బోలియుండును గాని పరిశుభ్రపఱచబడియుండును; దీనియందు గొంచెముగ లోహ ముండును; దీనియొక్క గుణములు జింక్ ఆక్సైడ్‌ను బోలియుండును.

గ్రిండేలియా — Grindelia.

ఊబ్బసవ్యాధియందు యింపుసంబంధమగు మందులు ఉపయోగించబడును. లాబేలియావలెనే పనిచేయుచు, కఫమును వెలిబుచ్చునట్టి గుణమును గలిగియున్నవి. ఈచెట్టుయొక్క ఆకులు సూర్కారము (Nitre)తో గలిపి, పొడిగాగాని, సిగరెట్‌గాగాని, స్ట్రామోనియం వలెనే సమస్తవిధములగు ఊబ్బసములయందును ఉపయోగింపబడును.

ఎక్ట్రాక్టు ఆఫ్ గ్రిండేలియా లిక్విడ్ —Extract of Grindelia Liquid.

ద్రవపదార్థము; ఊబ్బసముయొక్క తెర వచ్చినపుడు పారంభించి ప్రతి అరగంటకుగాని లేక పావుగంటకుగాని యియ్యవలయును; పాలలోగాని పంచదారను గలిపిన నీళ్లలోగాని యియ్యనగును.

మోతాదు — 10 మి॥ మొ॥ 20 మి॥

గ్వైషల్ కార్బనేట్ — Guaiacol Carbonate.

నిర్వర్ణమైన పొడి; గ్వైషల్ సంబంధమగు వాటిలో గ్వైషల్ కార్బనేట్ యొక్కువ ముఖ్యముగ నెంచబడుచున్నది. ఇది క్షయసోట్‌లోని చురుకుదనమును వహించిన భాగమైయున్నది. దీనియొక్క ఉపయోగమువలన క్షయవ్యాధిసంబంధమగు—దగ్గు, చెమట, జ్వరము, చలి, ఆకలి యొక్కువమాంద్యత, దాహము—మొద

లగున వన్నియు అంత్యమందును. దీనియొక్క గుణములు క్రియసోట్‌ను బోలియే యుండునుగాని, జీర్ణాశయమునకు దానికంటె తక్కువ రేగుదలను గలుగజేయును. ఇది సిటిలో గలియదు. 5 గ్రా॥ మొ॥ 15 గ్రా॥ వఱకు చక్కెరతో గలిపి దినమునకు 4 పర్యాయము లియ్యవచ్చును. టైఫాయిడ్ జ్వరమునందు దీనిని వాడుక చేయుట వలన గుణము కలిగినట్లు తెలియుచున్నది.

మోతాదు — 3 గ్రా॥ మొ॥ 8 గ్రా॥

గర్జన్ బాల్సం — Gurjun Balsam

దీనికి ఉడ్ ఆయిల్ (Wood Oil) అనుపేరుకూడ గలదు; తెలుగులో కర్ర నూనె అందురు. ఇండియాదేశమునందు కొన్నిప్రదేశములలో కొప్పేబాకు బదులుగ దీని నుపయోగింతురుగాని, మూత్రపిండోపకారిగ కొప్పేబాకు నిది యెంతమాత్రమును సరి రాదు. 1 డ్రాము మోతాదులో దీనికి కఫమును తెలిబుచ్చునట్టి గుణము కలదు. కుష్ఠ వ్యాధియందు బైన రాయుచు లోనికిగూడ 2 డ్రా॥ మోతాదులలో నిచ్చినందువలన మంచి ఫలితములు గాన్పించినవి; లోని కిచ్చుటయందు 3 రెట్లు లైం వాటర్ (Lime Water)తో మర్దన చేసి యిచ్చుట వలన లోనికి బుస్సుకొనుటకు వీలికగ నుండును.

మోతాదు — ½ డ్రా॥ మొ॥ 2 డ్రా॥

ఇక్తీయాల్ — Ichthyol.

తారువలె నుండెడి జిగటైన ద్రవపదార్థము; దీర్ఘ వ్యాపితమగు చర్మవ్యాధు లకు మిగుల నుపయోగముగ నుండును; కుళ్ళికుండజేసి, వ్యాధిసంబంధమగు క్రిమిసం హారిణిగ బనిచేయును; దీనియందు గంధకమున కుండెడి మంచి గుణములును గలవు; దురదను బోగొట్టును. 10 రెట్ల వాసలీన్‌తో గలిపి, గాయములకు కాలిన స్థలములకు నుపయోగించ వచ్చును; సమానభాగ మగు లానొలీన్ (Lanolin) తో గలిపి, యెరీసీపిలాస్ వ్యాధి యందు రాయనగును. ఇక్తీయల్ ఆయింట్‌మెంట్‌ను, 2 మొ దలు 5 రెట్లవఱకును, లానొలీన్‌తోగాని, ఆలివ్ ఆయిల్ ల్యార్డులతోగాని, కలిపి తయారు చేయవచ్చును. ఈ ఆయింట్‌మెంటును అన్నివిధము లగు చర్మవ్యాధులకును, కురుపులకును, రాచపుండ్లకును, నుపయోగింపవచ్చును.

జాంబూల్ (నేరేడు) — **Jambul.**

నేరేడు విత్తుల యొక్క— పొడిని అతిమూత్ర్యవ్యాధియం దుపయోగింతురు; దీని వలన కొన్ని విషయములలో నేగుణమును గనబడక పోయినను, మఱికొన్ని విషయములలో ననుకొనినంత మంచి గుణము గనబడినది; 2½ గ్రా॥ మోతాదులో దినమునకు మూడు పర్యాయములు యిచ్చుట వలన మూత్రిము నందలి మధుపదారము సగమువఱకు తగ్గిపోయినది. నేరేడు చెక్క—యొక్క— కషాయమును దీర్ఘ వ్యాపిత మగు అతివిరేచనములను, ఆమవిరేచనములను, నాపుజేయుటకు దేశీయ వైద్యులుపయోగింతురు.

విత్తుల నుపయోగించుటకు వీటిని గొత్తవిగా దీసికొనవలసి యుండును; పైగుంజును తీసివేయ వలయును; వీటికి ఉష్ణతను దగుల నీయ రాదు.

మోతాదు — 5 గ్రా॥ మొ॥ 40 గ్రా॥

యక్ట్రాక్టిక్టు జాంబూల్ లిక్విడ్ — Extract Jambul Liquid.

మోతాదు — ½ ద్రా॥ మొ॥ 2 ద్రా॥ (దినమునకు 3 పర్యాయములు).

కోలా — **Kola.**

మధ్య ఆఫ్రికాయందు పెరిగెడి యీ చెట్టు యొక్క— విత్తులయందు కెఫీన్ కలదు; ఆదేశీయులు దీనిని తేయాకు కాఫీ నీళ్లకు బదులుగా నుపయోగింతురు. దీని వలన నిద్ర రాదు; సంభోగావయవములకు బలమును గలుగ జేయును; మెదడునకు జురుకుదనమును బుట్టించును; మూత్రపిండోపకారి, అతివిరేచనములయందును బనిచేయును. కొద్దిమోతాదులలో జీర్ణతను గలుగ జేసి అజీర్ణవ్యాధిని స్వస్థపఱచును.

యక్ట్రాక్టిక్టు కోలా లిక్విడ్ — Extract Kola Liquid.

మోతాదు — 10 మి॥ మొ॥ 20 మి॥

మాల్ట్ — **Malt.**

బార్లే బియ్యము నుండి తయారు చేయబడునట్టిది; జీర్ణశక్తి తక్కువగా నున్నపుడు దీని నుపయోగింప నగును. దీనిని, పాలు, వైన్ (సారాయి), తేయాకు నీళ్లు వీటితో గలిపి యియ్యవచ్చును. ఈయ మొదలగు శరీరమునందు కృశింపును గలుగ జేసెడి

వ్యాధుల యం దిది బలమును గలుగ జేయును. జీర్ణాశయమునకు ఆమ్లసితి తక్కువగ నున్న విషయములలో దీనిని వాడుక చేయ నగును. దీనిని కాడ్‌లివర్ ఆయిల్‌తో గలిపి యిచ్చిన యెడల దీని యొక్క గుణ మధిక మగును.

పాపేన్ — Papain.

ఇండియాదేశము నందును అమెరికాదేశము నందును వ్యాపించి యున్న బొప్పాయిచెట్టు యొక్క పచ్చికాయలను నరకుటవలన గారెడి పాలను గూడబెట్టి యెండబెట్టిన మిదట నేర్పడిడి తెల్లనిపొడి; దీనియందు మంచి జీర్ణగుణము కలదు; జీర్ణాశయము అస్వస్థతయం దున్నపుడు, సామాన్యముగ క్షారహితముగాని, ఆమ్లక్షారగుణములకు మధ్యమముగ గాని, యుండును. ఇట్టి విషయములందు పెప్సిన్ పనిచేయ జాలదు, పాపేన్ బాగుగ బనిచేయును. ఇందేగాక, పెప్సిన్ యొక్క కార్యగుణము క్షారసహిత మగు దవ్యములతో గలియగనే నిలచిపోవును; పాపేన్ పేగుల పాడుగునను బనిచేయుచు బాధనుగూడ దగ్గించు సుగుణమును గలిగి యున్నది. పేగుల యం దుండెడి గుండ్రని పురుగులను, పేపురవరను, జంపుటయందు గూడ దీనికి శక్తికల దని చెప్పబడు చున్నది. కొందఱు డాక్టరులవలన పెప్సిన్ కంటె నిదియే యొక్కువగ బనిచేయు నని యెంచబడు చున్నది; దీనిని సోడా బైకార్బనస్ తోడను, బిస్మత్ కార్బనస్ తోడను, గలిపి యిచ్చుటవలన మంచి ఫలితములు గలిగినట్లు తెలియు చున్నది.

దీనిని గ్లిసరీన్‌తో గలిపి, నాలుకపై— పుండ్లుగాని, పగుళ్లుగాని యేర్పడిన విషయములందు, రాయుటవలన గుణముగ నుండును.

మోతాదు 1 గ్రా॥ మొ॥ 10 గ్రా॥

పైపరజీన్ — Piperazine.

నిర్వర్ణమై నూది ఆకారమును వహించిన పలుకులుగ నుండును. పొక్కుగుణము లేక నిరపాయకరమైనది, చల్లని నీటిలో లీటరియం కార్బనస్ కంటె నిది 12 రెట్లు అధికముగ యూరిక్ ఆమ్లము (Uric Acid)ను కఱిగి పోవు నట్లు చేయును. మూత్రమునందు యీ యూరిక్ ఆమ్లము అధికముగ గూడి ఘనపదార్థమగుటవల్లనే మూత్రకృచ్ఛ్రము (మూత్రాశయమునందు రాళ్లు కలుగుచున్నది. పైపరజీన్, శరీరము నందు యితర మార్పు లేమియు నందక యూరిక్ ఆమ్లముతో మాత్రమే గలిసి

మూత్రముగుండ శరీరమునుండి పెలువడు చున్నది. మూత్రకృచ్ఛ్రవ్యాధి యందు యిది మిగుల యుపయోగమని కొంతకాలము క్రిందట యెక్కువైన నమ్మక ముండెడిది గాని మూత్రకృచ్ఛ్రములను గరగించు గుణము దీనియందు లేదని సిద్ధాంతపఱచ బడినది. దీని యందుండెడి మూత్రప్రకోపగుణమును బట్టి గౌట్ వ్యాధియందు నుపయోగ ముండి నటుల పెప్పబడు చున్నది.

మోతాదు— 4 గ్రా॥ మొ॥ 10 గ్రా॥ (నీటిలో గలిపి గాని, వీలైనచో సోడా వాటరులో గలిపి గాని).

సాలిసైనం — Salicinum.

నిర్వర్ణమై, మెరయు చుండెడి పలుకులుగ నుండును; వాసన లేకుండి కొంచెము గా చేదుగ నుండును; కొందిమోతాదులలో దఱుచుగ పెలీరియన్ సంబంధములతో డను పిల్యాలా రీయై కోతోడను గలుపబడి, సాధుబలవర్ధకౌషధముగ నుపయోగింప బడును. ఇన్‌ఫ్లూయంజా వ్యాధియందు తక్కిన యే చికిత్స కంటెను యిది బహు త్వరితముగ గుణము నిచ్చును. కీళ్లకొప్పులు తీవ్రస్థితిని వహించి యున్నపుడు పెద్ద మోతాదులలో నుపయోగముగ నుండును. సాలిసైలస్ సంబంధమగు నౌషధము నీరసతను గలుగజేయ వచ్చును; సాలిసైనం యందు అట్టిగుణము లేకుండుట నిది యెక్కువ యుక్తముగ పెంచబడు చున్నది. చలిజ్వరములయందుగూడ నుపయోగింప బడుచున్నది. కొనుకు వ్యాధియందు రససంబంధములు శరీరమునకు సరిపడనప్పుడు దీని నుపయోగింప వచ్చును.

మోతాదు— 5 గ్రా॥ మొ॥ 20 గ్రా॥ (గ్లిసరీన్‌తో మాత్రగా జేసి యియ్య వచ్చును).

సాలిక్స్ నైగ్రా — Salix Nigra.

బ్లాక్ విల్లో (Black Willow) అనబడెడి ఉత్తర అమెరికాలో పెంపొందెడి చెట్టుయొక్క బెరడు నుండి తయారు చేయబడు నట్టి ఔషధము. సంభోగసంబంధమగు ఉద్రేకతను అణచివేయునదిగ నుపయోగించును. నిద్రలోని ఇంద్రియస్ఖలనము (వీర్యనష్టము) నందును, మూత్రద్వారసంబంధమగు నొప్పులయందును, ఉపయోగించును; హిస్టీరియా వ్యాధియందును మంచి ఫలితము లందబడి యున్నవి. ఈ

చెట్టు యొక్క బెరడు, వేళ్లు, చిగుళ్లు— వీటినుండి లిక్విడ్ యక్ట్రాక్టు తయారు చేయబడు చున్నది; ఏటితో గలియము; గనోరియా వ్యాధి యందు గూడ నుపయోగించ బడును.

సాలిడ్ యక్ట్రాక్టు యొక్క మోతాదు— 1 గ్రా॥ మొ॥ 5 గ్రా॥

లిక్విడ్ యక్ట్రాక్టు యొక్క మోతాదు — 15 మి॥ మొ॥ 60 మి॥

యురేనియై నైట్రిస్ — Uranii Nitras.

పసుపురంగును వహించిన పలుకులు; ఏటిలో గలియును; వగరుగ నుండును. ఇది అతిమూత్రివ్యాధియం దుపయోగింపబడు చున్నది. దాహమును దగ్గించి, మూత్రిమునందలి మధుపదార్థమును హీనపఱుచుచు, మూత్రిపరిమాణమును గూడ తగ్గించును. ఇందువలన రోగి కెనుకటికంటె నధికబలమును వహించి తూనికయందు గూడ హెచ్చుదలను గలిగియుండును. ఆరోగ్యస్థితియందున్నవారు పెద్దమోతాదులను బుచ్చుకొనినయెడల మూత్రమునందు మధుపదార్థమును ధాతుపదార్థమును గనబడును. 3 గ్రాయినుల మోతాదును దినమునకు మూడు పర్యాయము లియ్యవచ్చునని డాక్టరు విట్లాగారు చెప్పుచున్నారు.

సామాన్య మోతాదు — ½ గ్రా॥ మొ॥ 5 గ్రా॥

వైబర్నం ప్రూనిఫోలియం — Viburnum Prunifolium.

ఈచెట్టునకు బ్లాక్ హా (Black Haw) అనెడి పేరుకూడ గలదు. దీనియొక్క బెరడు నుండి ఔషధము తయారు చేయబడును; అమెరికా దేశమునందు దీని వేరు యొక్క బెరడుగూడ మందున కుపయోగింపబడును. ఋతుస్రావమునందు నొప్పిగలిగెడి విషయములందును, హిస్టీరియాయందును, ఋతుస్రావము అధికముగ నగుటగాని, తఱుచుగ నగుటగాని, అధికకాలమువఱకు నగుటగాని, యేర్పడిన స్థితులయందును, దీని నుపయోగింతురు. గర్భస్రావములు తఱుచుగ సంభవించు చుండెడి స్త్రీలకు దీనిని యిచ్చుటవలన గర్భస్రావము కలుగ నేరదు. సామాన్యముగ గర్భస్రావము కలుగునట్టి స్త్రీలకు దీనిని కొన్ని మాసములకు ముందుగనే యిచ్చుటకు ప్రారంభించవలయును. సాలిడ్ యక్ట్రాక్టును దినమునకు 2 గ్రాయినుల చొప్పున యియ్యవచ్చును,

వైబర్నం ప్రూనిఫోలియో సాలిడ్ యక్ట్రాక్టు (Viburnum Prunifolio Solid Extract) యొక్క మోతాదు—2 గ్రా॥ మొ॥ 3 గ్రా॥

వైబర్నం ప్రూనిఫోలియో లిక్విడ్ యక్ట్రాక్టు (Viburnum Prunifolio Liquid Extract) యొక్క మోతాదు — 1 డ్రా॥ మొ॥ 2 డ్రా॥

యోహింబీన్ — Yohimbine

పశ్చిమ ఆఫ్రికాలో నుండెడి కెమిరూన్ చెట్టుయొక్క బెరడునుండి తయారు చేయబడిన యోహింబీన్ హైడ్రోక్లోరీడ్ యొక్క 1 భాగమును 100 రెట్ల నీటి లో గలిపి సొల్యూషనుగా నుంచుకొని, దీనినుండి 5 మి॥ మొ॥ 10 మి॥ గల మోతాదు నిచ్చినయెడల సంభోగావయవములకు బలము నిచ్చును. కేవలము నరముల యొక్క బలహీనతవలన గలిగెడి నపుంసకత్వమునందు దీని నుపయోగించిన యెడల నెట్టి విధమైన హానియును గలుగజేయక ఆశ్చర్యకరమగు గుణము నిచ్చునని గొప్ప వైద్యశాస్త్రజ్ఞులు చెప్పుచున్నారు. డాక్టరు విట్లాగారు తమ అనుభవమం దొక విషయములో విశేషమగు గుణము కనబడినట్లు చెప్పియున్నారు. సామాన్యజనులయందిది యెట్టి గుణమును గనబడజేయదు.

యోహింబీన్ హైడ్రోక్లోరీడ్ (Yohimbine Hydrochloride)ను 1/10 గ్రా॥ మోతాదులో మాత్రగా జేసి యిచ్చినను నియమచ్చును.

డామియానా — Damiana.

ఈ సంబంధమగు చెట్టుయొక్క ఆకులనుండియు, పుష్పములనుండియు, తయారుచేయబడిన ఔషధములు, మెదడుయొక్క నిస్త్రాణయందును, ఇంద్రియ మూత్రిసంబంధములగు నరములయొక్క మధ్యస్థానములు బలహీనతను వహించియున్న విషయములందును, బనిచేయును. సంభోగసంబంధమగు బలహీనతయందు బాగుగ బనిచేయును; వీర్యనష్టమును బోగొట్టును; బలవర్ధకౌషధముగ బనిచేయుచు, ఆకలిని బుట్టించు విషయమున, క్వినీన్ వలెను కలంబావలెను బనిచేయును; మూత్రిపిండోప గుణమును గలిగి, సాధువిరేచనకారిగ గూడ బనిచేయును. ఫాస్ఫరస్ స్ట్రిక్నిన్ల వలె నిది విషముగ వర్తింపదు.

యక్ట్రాక్టిక్టు డామియానా సాలిడ్ (Extract Damiana Solid) యొక్క— మోతాదు — 2 గ్రా॥ మొ॥ 10 గ్రా॥

యక్ట్రాక్టిక్టు డామియానా లిక్విడ్ (Extract Damiana Liquid) యొక్క— మోతాదు — ½ డ్రా॥ మొ॥ 1 డ్రా॥

బేల్ (మారేడు) — Bael.

మారేడువృక్షము ఇండియాదేశమునందు సామాన్యముగ వ్యాపించి యుండెడిదే అయి యున్నది. దీనియొక్క— సగముపండిన కాయ, జీర్ణకారిగను, రక్తనాళములను ముడుచుకొనునట్లు చేయునదిగను, బనిచేయును. అతివిరేచనముల యందును, అమవిరేచనముల యందును,యీ వ్యాధులు ముదిరిన స్థితియం దున్నను, ఇది యుపయోగించిన యెడల మంచి గుణమును గలుగ జేయును. దీని నౌషధముగ నుపయోగించుట కీ క్రింది యక్ట్రాక్టిక్టు మంచిదై యున్నది.

యక్ట్రాక్టిక్టు బేలే లిక్విడ్—Extract Belae Liquid

మోతాదు—1 డ్రా॥ మొ॥ 2 డ్రా॥

ఆరికానట్ (పోకచెక్క) — Areca Nut.

ఇండియాదేశములో తాంబూలమునందు పోకచెక్క— నుపయోగింతురు. ఇది, చిగుళ్ళకు బలమును గలుగ జేసి, ఊపిరిగాలిని శుభ్రపఱచి, జీర్ణావయవములకు బలమును గలుగ జేయును.

బీటిల్ లీఫ్ (తమలపాకు) — Betel Leaf.

తమలపాకు యొక్క— ఉపయోగమువలన నోటియందలి గ్రంథులు ఉమ్మి ద్రవము నధికముగ స్రవించును. ఇది జీర్ణమునకు సహాయ పడును.

టార్ ఆయింట్‌మెంట్ — Tar Ointment.

2 ఔన్సుల పసుపురంగుగల తేనెమైనమును 5 ఔన్సుల తారు (Tar) తో గలిపి కాచి, చల్లారువఱకును గలుపుచుండి వలయును. దీనికే టార్ ఆయింట్‌మెంట్ అందురు.

దీర్ఘవ్యాపిత మగు పొట్టు ఊడునట్టి చర్మవ్యాధులయందు దీని నుపయోగింప నగును. ఆరోగ్యస్థితియం దున్న చర్మముపై దీని నుపయోగించుట వలన వాపు దలయు బాధయు బ్రివేశించును; కొండుగిక లున్న స్థలమందు దీని నుపయోగించిన యెడల బాధ అత్యధికముగ నుండును. సోరియేసిస్ వ్యాధియం దొకప్పుడు కుదిరి కను గలుగజేయ వచ్చును. యెక్జీమా వ్యాధియందు మిగుల దురదతో గూడియున్న విషయములలో, దురదను బోగొట్టి వ్యాధినే నిర్మూల పఱచ వచ్చును.

క్రైసోఫానిక్ ఆసిడ్ — Chrysophanic Acid.

77వ పుటయందు వివరింపబడిన క్రైసారోబైన్ నే, గోఆ పౌడర్ (Goa Powder) అనియు, క్రైసోఫానిక్ ఆసిడ్‌ను గలిగి యుండుటచే ని పేరు ననే దానిని బిలచుటయు దటస్థించు మున్నది.

20 గ్రా॥ క్రైసోఫానిక్ ఆసిడ్‌ను 1 ఔన్సు బెంజోఇడ్ ల్యార్డుతో గలిపి కరగ బెట్టుచు కలియునట్లు చేయుటవలన క్రైసోఫానిక్ ఆయింట్‌మెంట్ (Chrysophanic Ointment) యేర్పడు చున్నది. దీనిని తామర, సోరియేసిస్, మిందలగు చర్మవ్యాధుల కుపయోగింప నగును.

ఆట్రోపీన్ — Atropine.

నిర్వర్ణమైన పలుకులుగ నుండెడి క్షారపదార్థము; బెలడోనా యొక్క ఆకులు, వేళ్లు—వీటినుండి తయారు చేయబడునది.

ఆట్రోపిన్‌యును, యిందు సంబంధమగు లవణములును, కనుపాపను విస్తరింపు చేయుటకును, అందలి నరములను బండబారునట్లు చేసి నేత్రచికిత్సా సందర్భమున వీలును గలుగజేయుటకును, నుపయోగింప బడును.

లోని కిచ్చుటయందు, ఓపియం, మార్ఫీన్, జాబరాండీ, ఆక్సైట్ (నాభి) హైడ్రోసియానిక్ ఆసిడ్ — వీటికి విరుగుడుగ నుపయోగింపబడును.

మోతాదు — 1/200 గ్రే॥ మొ॥ 1/100 గ్రే॥

నాఫ్తాల్ – Naphthol.

నాఫ్తాల్ అనునది బీటా నాఫ్తాల్ (Beta - Naphthol) అనియు ఆల్ఫా నాఫ్తాల్ (Alpha - Naphthol) అనియు రెండువిధములై యున్నది.

బీటా నాఫ్తాల్ — Beta - Naphthol.

తెల్లనిపలుకులుగ గాని, పొడిగ గాని, యుండును; దీనిని హైపాయిడ్ జ్వరము నందు పేగులయందలి క్రుళ్లుదల స్థితిని కర్పూరమపఱుచుటకు గాను నుపయోగింతురు గాని, యొకప్పుడు జీర్ణాస్వస్థతను గలుగజేయవచ్చును. కలరావ్యాధిలో ఆరంభస్థితియం దును నుపయోగింతురు.

మోతాదు — 3 గ్రా॥ మొ॥ 10 గ్రా॥

నాఫ్తాల్ ఆయింట్‌మెంట్ — Naphthol Ointment.

1 దార్మము బీటా నాఫ్తాల్‌ను 8 దార్మముల ల్యార్డ్‌తో గలిపి నూరినయొడల నాఫ్తాల్ ఆయింట్‌మెంట్ యేర్పడు చున్నది. దీనిని సోరియేసిస్, యెగ్జీమా మొద లగు చర్మ వ్యాధులయం దుపయోగింతురు. ఇది టార్ ఆయింట్‌మెంట్ (Tar Ointment) వలెనే పనిచేయును.

ఆల్ఫా నాఫ్తాల్ — Alpha - Naphthol.

ఇది బీటా నాఫ్తాల్‌కంటె కుళ్లుదనమును బోగొట్టుట యం దెక్కువ బలమైన దిగ నమ్మబడు చున్నది. లోని కిచ్చినయొడల నెక్కువ రేగుదలను గలుగజేయును గనుక యిందులకై ఉపయోగించుట యంతగా శ్రేష్ఠము గానేరదు. దీనియొక్క పొడిని కురుపులు మొదలగువానిపై జల్లవచ్చును. 1 దార్మము ఆల్ఫానాఫ్తాల్‌ను 10 దార్మముల ల్యార్డ్‌తో గలిపి నూరి ఆయింట్‌మెంటుగా జేయవచ్చును. దీనిని గూడ గాయములు మొదలైనవాటి కుపయోగింప వచ్చును.

లోని కిచ్చుటవలన నొకప్పుడు అపాయస్థితి సంభవింపవచ్చును గాన దీనిని గూడ లోని కుపయోగించుట మంచిదికాదు.

మోతాదు — 2 గ్రా॥ మొ॥ 5 గ్రా॥

ఏ. బి. సి. లినిమెంట్ — A. B. C. Liniment.

సమానభాగములుగ, లినిమెంట్ అకొనైట్ (Liniment Aconite) ను, లినిమెంట్ బెలడోనా (Liniment Belladonna) ను, లినిమెంట్ క్లోరోఫారం (Liniment Chloroform) ను — గలిపినదానికి ఏ. బి. సి. లినిమెంట్ అందురు. దీనిని కీళ్లనొప్పి, తుంటినొప్పి, నడుమునొప్పి, — వీటియందు పైన రాయ నగును. దీనిని యేసందర్భమునను లోని కియ్యరాదు; ఇది విషమై యున్నది.

ఏ సి. ఇ. మిక్శ్చర్ — A. C. E. Mixture.

శస్త్రసంబంధ మగు చికిత్సలయందు రోగి నొప్పి నొంద కుండుటకు గాను క్లోరోఫారంను వాసన జూపుదురు. ఇందులకు గాను ఈ క్రిందిపాళ్ల ప్రకారమున గలుపుటవలన నేర్పడెడి ఎ. సి. ఇ. మిక్శ్చరును ఉపయోగించుట మంచి దని కొందఱు డాక్టరులు అభిప్రాయపడు చున్నారు:— 1 భాగము ఆబ్సల్యూట్ ఆల్కహాల్ (Absolute Alcohol), 2 భాగములు క్లోరోఫారం (Chloroform) 3 భాగములు ఈతర్ (Ether).

ట్రాగకంతా — Tragacantha.

వంక రైన పలుకులుగ నుండెడి తెల్లని జిగురుపదార్థము. దీనిని నీటితో గలిపిన యెడల ఉబ్బుబదల నంది నీటిలో గలియని కొన్ని పదార్థములను నీటితో గలియ జేయును.

మ్యూసిలేజ్ ట్రాగకంతా — Mucilage Tragacantha.

60॥ గ్రా॥ ట్రాగకంతా పొడిని 2 డ్రా॥ ఆల్కహాల్‌తో గలిపి, 10 ఔన్సు లు అగువఱకును ఆవిరిని జల్లార్చిన నీటితో గలిపి, నిలువ యుంచుకొనిన దానికి

మ్యూసిలేజ్ టాగకంతా అందురు. ఇది బ్లాక్ వాష్ (Black Wash) లో గలియును.

బ్లాక్ వాష్ — Black Wash.

30 గ్రా॥ క్లోరీడ్ ఆఫ్ మెర్క్యురీని, ½ ఔన్సు గ్లిసరీన్ తోడను, 1¼ ఔన్సు మ్యూసిలేజ్ టాగకంతా తోడను, గలిపి నూరి కర్మకర్మముగా లైమ్ సొల్యూషను (Lime Solution)ను, అంతయు 10 ఔన్సులు అగువఱకును, గలుపవలయును.

కొఱుకు సంబంధమగు పుండ్లను గడుగుటకు దీని నుపయోగింతురు; ఇందువలన నట్టి కురుపులకు నయము గలుగును.

యెల్లో ఆక్సైడ్ ఆఫ్ మెర్క్యురీ — Yellow Oxide of Mercury.

రససంబంధమగు నట్టి పసుపు రంగును వహించిన పొడి; 10 గ్రా॥ యీపొడిని 8 దా॥ 10 గ్రా॥ వాసలీన్ తో గలిపి తయారగు ఆయింట్‌మెంట్‌ను, కొఱుకు సంబంధ మగు పుండ్లకును, వాపుదల నందియున్న కనుఱెప్పలకును, నుపయోగింతురు.

లైం సొల్యూషన్ — Lime Solution.

2 ఔన్సుల తడిసున్నమును 1 గాలను నీటిలో గలిపి 12 గంటల కాలము నిలువ యుంచిన పిమ్మట, పై తేటనీటిని వంచివేయ వలయును. ఈ వంచిననీటికే లైం సొల్యూషన్ అందురు. ఆమ్లప్రతిహతముగను, రక్తనాళములను ముడుచుకొను నట్లు చేయునదిగను, బనిచేయును.

మోతాదు—1 ఔన్సు మొదలు 4 ఔన్సులు (పాలలో గలిపి); 1 సం॥ వయసుగల బిడ్డకు ½ దా॥ మొ॥ 1 దా॥

క్యారన్ ఆయిల్ Carron Oil.

2 ఔన్సుల లైం వాటరును, 2 ఔన్సుల కొబ్బరినూనెను, ఒకదాని తరువాత నొకటి కొంచెము కొంచెముగ కల్వములో బోసి నూరుట వలన దళసైన

తెల్లని ద్రవపదార్థ మేర్పడును. దీనికే క్యారన్ ఆయిల్ అందురు. తెలుగులో దీనికి నవసితము అను వాడుక పేరు కలదు. కొబ్బరినూనెకు బదులుగ ఆలివ్ ఆయిల్‌ను గాని లిన్‌సీడ్ ఆయిల్‌నుగాని యుపయోగించినను ఉపయోగింప వచ్చును. కాలిన స్థలముల యందు దీనిని పెంటనే ఉపయోగించుటవలన చల్లగనుండి మంచి గుణము నిచ్చును.

కాల్సియం సల్ఫైడ్ – Calcium Sulphide.

బూడిదరంగుగల పొడి; కురుపులు, రాచపుండ్లు, మెడ సంబంధ మగు పుండ్లు మొదలగువాటి యందు దీని నిచ్చిన యెడల, నయమగును; మాత్రగా జేసియిత్తురు.

మోతాదు — $\frac{1}{4}$ గ్రా॥ మొ॥ 1 గ్రా॥

గార్లిక్ (వెల్లుల్లి) – Garlic.

ఇది నీరుల్లి వలెనే పనిచేయును; పేగులలోని పాములను (Roundworm) నశింపుచేయును, విశేషించి తీసికొనినయెడల వాంతులను విరేచనములను గలుగ జేయును. దీనియొక్క చమురునందు కఫమును పెలిబుచ్చునట్టి గుణము గలదు. దీని యందు కుళ్ళుదనమును గలుగకుండ జేయు గుణముగలదు. తక్కిన వివరములకై నీరుల్లి క్రింద జూడవలయును.

నీమ్ (వేప) – Neem.

వేపచెట్టు నాటబడియున్న స్థలముయొక్క చుట్టుపట్ల ఆరోగ్యతకు అనుకూల ముగ నుండు ననియు, చలిజ్వరవ్యాధికి బ్రతికూలముగ నుండు ననియు, నమ్మబడు చున్నది. ఈచెట్టుయొక్క దాదాపు పరిత్యాగమును వైద్యమునకు బనికివచ్చుచున్నది. ఈచెట్టుయొక్క వేళ్లకు సంబంధించిన బెరడు, కొమ్మలయొక్క బెరడు, పచ్చికాయలు— వీటియందు రక్తనాళములను ముడుచుకొను నట్లు చేయుగుణమును, బల వర్ధకౌషధగుణమును, చలిజ్వరరహితగుణమును, నుండి యున్నవి. బలహీనత యందును, జ్వరానంతరము స్వస్థావస్థయందును, ఆకలి మందగింపు నందును, బెరడు యొక్క పొడిని దాగిము మోతాదులో నుపయోగింతురు. ఈపొడికంటె నీ క్రింది విధముగ దయారు చేయబడెడి కషాయ మెక్కువ యుపయోగముగ నుండును. వేళ్ల యొక్క బెరడునుగాని, కొమ్మయొక్క బెరడును గాని, ముక్కలుగా గొట్టబడిన దానిని 4 ఔన్సులను 2 పైంట్ల నీటిలో వేసి, 1 పైంటు అగునట్లుగా నిప్పుపై నెమ్మ

దిగా కాచి, వేడిగ నుండగనే వడపోయవలయును. దీనియొక్క మోతాదు 1½ ఔన్సు మొదలు 3 ఔన్సుల వరకు నయియున్నది.

ఈ చెట్టుయొక్క విత్తులనుండి తీయబడెడి పసుపురంగును గలిగిన వేపనూనెను, కార్బాలిక్ ఆయిల్ వలెనే, కురుపులు మొదలైన వాటి కుపయోగించవచ్చును. ఈ నూనెను పాల్ మొగ్రా ఆయిల్‌తోగాని గర్జన్ బాల్సంతోగాని కలిపి కుష్ఠువ్యాధి యం దుపయోగింప నగును. వేగులయం దుండెడి పురుగులను నశింప నందింప జేయుటకు 30 మి॥ మొ॥ 60 మి॥ వఱకు ని నూనెను లోని కియ్యవచ్చును.

వేలను జంపుటకుగాను వేపనూనెను తలకు రాయవచ్చును.

ఎండిన గింజలను నూరి సీటితో గలిపినయెడల నూనెవలెనే పనిచేయును. వేపాకును నూరి గోరుచెచ్చని సీటిలో గలిపి ముద్దగా జేసి కురుపులకు బెనగట్టినచో జూరుకుదనమును బుట్టించును. వేపాకును సీళ్లలో వేసి కాచి యీసీటితో గురుపులను గడుగుటయును, వాపునందిన గ్రంథులను, నలిగిన స్థలములను, బెణికిన స్థలములను— గాచుటయును, చేయవచ్చును.

బెరడునుండి కెలువడునట్టి జిగురు చురుకుదనమును బుట్టించునదిగ బనిచేయును.

వేపపువ్వు, చురుకుదనమును బుట్టించుచు, బలవర్ధకౌషధముగ బనిచేయును. జీర్ణ కారిగ బనిచేయుచు అకలిని గలిగించును.

వేపచెట్టుయొక్క మాన్యనుండి స్రవించెడి ద్రవము బలవర్ధకౌషధముగ బని చేయు ననియు, క్షయ, దీర్ఘ వ్యాపిత మగు కుష్ఠువ్యాధి, యితర చర్మవ్యాధులు— వీటియం దుపయోగముగ నుండుననియు జెప్పబడు చున్నది. ఈస్రవమును 2 ఔన్సులు మొదలు 4 ఔన్సుల వఱకు మోతాదుగ నెంచవచ్చును; ఈ మోతాదు పరికారము దినమునకు మూడు లేక నాలుగు పర్యాయములు పుచ్చుకొన వచ్చును.

వేపచెట్టుయొక్క చిన్న పుల్లలను పండ్లు తోముకొనుట కుపయోగించుట వలన ఆరోగ్యకరముగను, నోరు పరిశుభ్రముగను, నుండునని యెంచబడుచున్నది.

సాల్యుబిల్ ఫెనైల్ — Soluble Phenyle.

తారు (Tar) నుండి తయారు చేయబడినట్టియు, నలుపు బూడిద రంగులను గలిసినట్టియు ద్రవపదార్థము; దీనిని సీటిలో గలిపిన యెడల తెల్లగ నగును. దీనిని

నీటిలో గలిపి బరిశుభ్రపఱచుటకై, కార్బాలిక్ ఆసిడ్ వలెనే, ప్రక్షాసనగల స్థలములయందు జల్లవచ్చును.

ఈసరీన్ సల్ఫేట్ – Eserine Sulphate.

నిర్వర్ణమైనట్టిగాని, యెరుపు రంగును గలిగినట్టిగాని, పలుకులుగ నుండును. ఇది కనుపాపను ముడుచుకొనునట్లు చేయును. ఔన్సు జలమునకు 2 గ్రా॥ కలుప బడును. ఆట్రోపీన్‌కు వ్యతిరేకముగ నిది పనిచేయును. దీనిని కంటివైద్యమును దెలిసిన శస్త్రవైద్యులు మాత్రమే యుపయోగింతురు. ఇది బలమైన విషము.

లైకర్ ఫెర్రియి డయాలిసేటస్ – Liquor Ferri Dialysatus.

స్వచ్ఛమై, నలుపు బూడిద రంగులు కలసిన వర్ణమును గలిగియుండిన ద్రవ పదార్థము, ఇందు లోహము కలిసి యుండును. లోహసంబంధము లగు ఆమ్లపదార్థములను జీర్ణాశయము సహించలే కున్నపుడు దీని నుపయోగించుట వలన లోహమును శరీరమునందు యిముడునట్లు చేయవచ్చును. ఇది నీటిలో గలియదు; కాబట్టి విడిగా నియ్యవలయును; లేదా 3 రెట్ల గ్లిసరీన్‌తో గలిపి యియ్యవచ్చును.

మోతాదు — 10 మి॥ మొ॥ 30 మి॥

కోడిగుడ్డు – Egg.

రెండు కోడిగుడ్లయొక్క పసుపువర్ణముగల భాగమును ½ ఔన్సు చక్కెర (Sugar)తో నూరి, దీనికి 4 ఔన్సుల బాగందిని 4 ఔన్సుల సినమన్ (దాల్చిన చెక్క) నీటిని, గలిపి తయారు చేసిన దానికి యగ్ ఫ్లిప్ (Egg Flip) అందురు. ఇది బలమునిచ్చునదిగను, కొంచెముగ, మగతను గలుగజేయునదిగను, బనిచేయును. తేలికగ జీర్ణమగును.

కోడిగుడ్డులోని తెలుపుభాగమునందు, ధాతుపదార్థమును, ఆమపదార్థమును, కొంచెముగ లవణములును ఉండియున్నవి. శరీరమునందలి విశేషముగ నల్లికలలో గను గొనబడు పదార్థమును రకమున కంద జేయుటవలన నిది మిగుల బలము నిచ్చునదై యున్నది. దీనిని మాత్రలకు బైన పూతగాగూడ నుపయోగింతురు. రససంబంధముగు

నట్టియు కాపర్ (రాగి లేక తామ్రము) సంబంధమగు నట్టియు విషములకు విరుగుడుగ బనిచేయును.

కాపర్ సల్ఫేట్ (మైలతుత్థము) — Copper Sulphate

నీలవర్ణమైన గడ్డలుగ నుండును; కొద్దిమోతాదులలో ($\frac{1}{2}$ గ్రా॥) బలమైన అతి విరేచనముల యందును, కలరాయందును, ($\frac{1}{2}$ గ్రా॥) ఓపియంతో గలిపి యియ్యనగును. వరములకు బలమును గలుగజేయు గుణమును బట్టి మూర్ఛలయం దియ్యబడును. పెద్ద మోతాదులలో (5 గ్రా॥ మొ॥ 10 గ్రా॥) ఫాస్ఫరస్, నల్లమందు, విషముష్టి, ఉమ్మెత్త, నాభి, పాషాణము— వీటియొక్క విషపర్యోగములందు వాంతికారిగ నుపయోగింప నగును. 5 గ్రా॥ ను 1 పైంటు గోరువెచ్చని నీటిలో గలిపి యియ్యవలెను. ఒక ఆరగంట కాలములో దీనివలన బ్రయోజనము లేకపోయినయెడల మఱల నొకమోతాదును యిదేప్రకారముగ నియ్యవలయును; అవసరమైనచో నింకొక పర్యాయమును యియ్యవచ్చునుగాని, యింతకు మించరాదు. మఱియు నిది వాంతితో బెలువరింప బడక పోయినయెడల నిదియే విషముగ బనిచేయును గావున దీని నింత కెక్కువగ నుపయోగించరాదు. దీనిని వాంతికారిగ బైన చెప్పబడిన విషపర్యోగముల యందు మాత్రమే ఉపయోగింప వలయునుగాని యితరవిషయములందు వాడుక చేయరాదు. దీనివలన నేమైన నసాధ్యారోగ్యస్ఖలితములు గాన్పించిన యెడల కోడిగుడ్డులోని తెలుపు పదార్థము నియ్యవలయును.

1 ఔన్సు జలము నందు 3 గ్రా॥ కాపర్ సల్ఫేట్‌ను గలిపి కురుపులను గడుగుట కుపయోగింప నగును.

బిడ్డలకు గలిగెడి కండ్లకలకయందు సాధ్యపథికముగ నుండిన విషయములలో 1 ఔన్సు జలమునందు 1 గ్రా॥ కాపర్ సల్ఫేట్‌ను గలిపి లోషనుతో నేత్రములను దఱచుగ గడుగవలయును; అవసరమని తోచినచో నిందులకు రెట్టింపు మోతాదును గూడ నీటిలో గలిపి ఉపయోగింప వచ్చును.

తామరమందు:— కాపర్ సల్ఫేట్ పొడి 20 గ్రా॥, మాచికాయపొడి 1 డ్రా॥, పిరోమెల్ 1 ఔన్సు, వీటి నన్నిటిని గలిపి ఆయింట్‌మెంట్ గా జేసి అస్వస్థత భాగమున రోగుగ రుద్ద నగును.

జలగల యొక్క కాటు వలన విశేషముగ రక్తస్రావ మగుచున్నపుడు కాపర్ సల్ఫేట్ యొక్క పొడిని అద్దుటవలన స్రావమును నిలుపు చేయవచ్చును. ముక్కు నుండి రక్తస్రావ మగుచున్నపుడు పటిక వలన బ్రియోజనము గనుపించ నపుడు 4 గ్రా॥ కాపర్ సల్ఫేట్‌ను 1 ఔన్సు జలములో గలిపి నాసికాద్వారమునందు బ్రియోగించుటవలన నొకప్పుడు గుణము కనుపడవచ్చును.

మోతాదు — స్రావముల నణచివేయుటకు మాత్రారూపమును $\frac{1}{2}$ గ్రా॥ మొ॥ 2 గ్రా॥; వాంతికొరిగ పైనచెప్పిన రీతిని 5 గ్రా॥ మొ॥ 10 గ్రా॥

సిరొమెల్ — Ceromel.

1 ఔన్సు పసుపు వర్ణముగల మైనమును 4 ఔన్సుల శుభ్రీకృతమగు తేనెతో గలిపి సన్నని నిప్పుసెగలోగాచి వడపోసి యుంచుకొననగును. దీనికే సిరొమెల్ అని పేరు. ఆయింట్‌మెంట్లను జేయుటలో ఉష్ణదేశములయందు జంతుసంబంధమగు కొవ్వు పదార్థములు త్వరితముగ క్రుళ్ళిపోయి కంపువేయును గనుక దీని నుపయోగింప వచ్చును. నానుడు కురుపులకు పైన రాసినచో చురుకుదనమును బుట్టించును.

హనీ (తేనె) — Honey.

ఇండియాదేశమునం దనేక ప్రదేశములలో మంచిరకపు తేనె దొరకును. దీనియందు స్వచ్ఛమైన సైద్యగుణము లేవియు లేకున్నను, బిడ్డలకు పొడర్లను యిచ్చుటలో దీనిని గలిపి యిచ్చుటకు వీలుగ నుండగలను. కావున, కొంతతేనెను నిలువయం చుంచుకొనుట మంచిది; మాత్రల జేయుటకును నుపయోగింప వచ్చును. బిడ్డలకు సూక్ష్మవిరేచనకొరిగ బనిచయగలను. ఇది మలినయుతమై యున్నయెడల, క్రొగుచున్న వెడిసిటిలో నొకపాత్ర నుంచి, అందు దీని నుంచి, కరగబెట్టి గుడ్డతో వడపోయవలయును; అప్పు డిది పరిశుభ్రముగ నుండును.

ప్లాస్టర్స్ (పలాస్త్రీలు) — Plasters.

పలాస్త్రులు ముఖ్యముగ నవి కలుగజేయు పట్టుకై ఉపయోగింపబడుచున్నవి. అనారోగ్యభాగమును జుట్టుకొని సాగుదల స్థితిని బొందియున్న అల్లికప్రదేశము లను పట్టునం గుంచి యొక్క మైన యొత్తిడిని గలుగ జేయుట మూలమున వాపుదల

ఫలితములను శరీరమునందు హరింపు నందజేయును; కొఱుకు సంబంధమగు నిట్టి ఫలితములను హరింపు నంద జేయుటకు మెర్క్యురీ పలాస్త్రి (Mercury Plaster) ను పయోగింప నగును. మెంథాల్, బెలడోనా, ఓపియం పలాస్త్రిలను వేయుట వలన నొప్పిని శాంతిపఱచ వచ్చును.

కెంతారిడీస్ పలాస్త్రి (Emplastrum Cantharides) ప్రతిహతమగు రేగుదల (Counter- Irritation) ను గలుగజేయును. ఈ కెంతారిడీస్ పలాస్త్రి తప్ప తక్కిన వన్నియు అస్వస్థతాభాగమును బయటి శీతోష్ణస్థితుల మార్పులకు లోనుగాకుండ జేసి వాపుదల సంబంధమగు నిలువపదార్థములను శరీరమునందు జీర్ణింప జేయును; అవిరిగా మారు స్థితిని ఆపుచేయుట వలన నాభాగమునందలి యుష్ణమధికమై అంతరావయవములు పొందునట్టి లాభముల నిడియు బొందును.

ల్యానోలీన్ — Lanoline.

ల్యానోలీన్ అనునది గొఱ్ఱెయొక్క బొచ్చునుండి తయారుచేయబడిన కొవ్వు పదార్థము. దీనిని డాక్టర్ లీబ్రిక్ గారు, మనుష్యునియొక్క చర్మమునందును, పెండ్లికలయందును, పక్షులయొక్క యీకలయందును, తక్కిన జంతువులయొక్క అనేకభాగముల యందును, గనుగొనినట్లు చెప్పియున్నారు, కొంచెము పసుపువర్ణమును గలిగి, జిగురుగ నుండి, వాసనలేకుండ నుండి, పల్లికుండునట్టిదై, యుండును; నీటిని యీడ్చుకొనునుగాని గ్లిసరీన్‌తో గలియదు; ఆయింట్‌మెంట్లను జేయుటకు దీనితో సమానమైనది మఱియొకటి లేదు. చర్మముపై రాసినయెడల నిది శరీరములోనికి బహుత్వరితముగ నింకిపోవును. ఈ గుణమును బట్టియే, యిందుతో గలిపి యొడలుపై పయోగింపబడిన అయొడిన్ మాడునిమిషముల పిమ్మట మూత్రమునందు గనుగొన బడెను. త్వరితముగ నేదైన శరీరమున నింకిపోవలెనన్న విషయములో దీనితో గలిపి ఉపయోగింప నగును. కాలిన స్థలములయందును ఉడుకునీళ్ళు పడియున్న స్థలములయందును దీనిలో 100 కి 4 వంతున కొకేన్ (Cocaine) ను గలిపి ఉపయోగించిన యెడల నొప్పిని దగ్గించి, ఆభాగమునందు గాలి తగులకుండ జేయును.

వాసలీన్ — Vaseline.

137 వ పుటయందు వివరము లియ్యబడిన సాఫ్టు పెరఫీన్ కే వాసలీన్ అను మఱియొక పేరు గలదు.

సిల్లా (స్క్విల్) — Scilla (Squill).

స్క్విల్ రేగుదలను గలుగ జేయునట్టి బల మైన విషమై యున్నది; ఇది వాంతులను విరేచనములను గూడ గలుగ జేయును.

దీనియొక్క— గుణము డిజిటాలిస్‌ను బోలియే యుండునుగాని, డిజిటలిస్ కంటె నిది జీర్ణాశయమునకును బ్రేగులకును నెక్కువ రేగుదలను గలుగజేసి, డిజిటాలిస్‌యందు లేనట్టి కఫము వెలిబుచ్చునట్టి గుణమును గలిగియున్నది. ఇది మూడుమార్గముల గుండ శరీరమునుండి వెలువడును:—(1) ప్రేగులగుండ సాధువిరేచనకారిగ బనిచేయును. (2) మూత్రిగ్రంథులకు జురుకుదనమును బుట్టించి మూత్ర ప్రకోపఫలితములను గనబఱచును. (3) శ్వాసకోశసంబంధ మగు ఆమప్రదేశముల యందలి స్రావమును దగ్గివపఱచి కఫమును వెలిబుచ్చజేయును. ఈ చివరఫలితము నకై ముఖ్యముగ నిది ఉపయోగింపబడును; దీనిని ఇపికాక్‌తో జేర్చి యిచ్చిన బాగుండును. ఈసంబంధమగు సిరప్ (షరబతు)ను 10 మినిముల మోతాదులో దీర్ఘ వ్యాపితమగు శ్వాసాస్వస్థతలలో నిచ్చినయెడల కఫమును వెలిబుచ్చును. మూత్ర ప్రకోపకారిగ దీనిని విడిగా నిచ్చుట యరుదై యున్నది; డిజిటాలిస్‌తో గలిపి యియ్యనగును.

సిరప్ సిల్లా — Syrup Scillae.

మోతాదు :—కఫమును వెలిబుచ్చుటకు ½ డ్రా॥ మొ॥ 1 డ్రా॥.

వాంతికారిగ 1 ఔన్సు; 1 సం॥ వయసుగల బిడ్డకు కఫహారముగ 5 మి॥: వాంతికారిగ ½ డ్రా॥ మొ॥ 1 డ్రా॥.

టింక్చర్ సిల్లా — Tincture Scillae.

మోతాదు — 5 మి॥ మొ॥ 15 మి॥

సాకరిన్ — Saccharin.

తేలికయినట్టియు, తెల్లనైనట్టియు, పొడి; నీటియందు గొంచెముగ గలియును; ఉడుకునీళ్ళయం దెక్కువగ గలియును; సోడాబైకార్బనస్ సాల్యూషనునందు విరివిగ గలియును. సాకరిన్‌యొక్క విశేషమగు తీపిదనమును బట్టియు లోనికి బుచ్చుకొనుటవలని నిరపాయతను బట్టియు, ఆసహ్యతను పహించియున్న సాలిసిన్,

కాస్కారా సాగ్రడా మొదలగువాటి అరుచిని బోగొట్టుటకును, అతిమాత్ర వ్యాధి గ్రస్తులయొక్క ఆహారమునకు చవి గలుగజేయుటకును, యిది ఉపయోగింపబడు చున్నది. ఇది చక్కెరకంటె 250 మొదలు 300 రెట్ల తీపిని వహించి 'యున్నది; 450 మొదలు 500 రెట్ల తీపివఱకు గూడ దీని గుణముండు నటుల కొన్నిరకముల సాకరిన్ తయారు చేయబడుచున్నది. సాకరిన్‌ను విశేష పరిమాణములుగ నుపయోగించినను, విశేషకాలమువఱ కుపయోగించినను, జీర్ణస్వస్థతల నేమియు గలుగజేయనేరదు.

మోతాదు—½ గ్రా॥ మొ॥ 2 గ్రా॥ కాని, యింక నెక్కువగాగాని.

క్లోరొడీన్ — Chlorodyne.

దీనియందు, క్లోరోఫారం, మార్ఫీన్ హైడ్రొక్లోర్, డైల్యూట్ హైడ్రోసియానిక్ ఆసిడ్, టింక్చర్ కాప్సికం. పెప్పర్మింట్ ఆయిల్, గ్లిసరీన్, టింక్చర్ కాసేబిస్ ఇండికా, ఆల్కహాల్—యివన్నియు గలియున్నవి. దగ్గులు, అతివిరేచనములు, కడుపునొప్పి, మొదలగు వాటియం దుపయోగించును.

మోతాదు — 5 మి॥ మొ॥ 15 మి॥

ఆలెట్రిస్ — Aletris.

దక్షిణ అమెరికా యందలి యొక్క విధమగు చెట్టుయొక్క తీగతోడను వేళ్ల తోడను జేయబడిన యౌషధము. బుతు సాధ్యము కృమముగ గాకపోవుటయందును, బుతుసాధ్యము నొప్పితో గూడి యగుటయందును. గర్భాశయము వాలిపోవుట యందును, గర్భధారణస్థితి కలుగని విషయమునందును, దీని నుపయోగింపనగును. గర్భ సాధ్యము కలుగకుండుటకును నుపయోగింతురు. గర్భసాధ్యము మామూలుగ గలుగు చుండెడి విషయములలో దీనిని గర్భధారణ కాలమందు విడువకుండ నుపయోగించుట వలన గర్భాశయమునకు బలమును గలుగ జేసి గర్భసాధ్యము కలుగ కుండ జేయును.

ఇందు సంబంధ మైనట్టియే ఆలెట్రిస్ కార్డియల్ (Aletris Cordial) అన బడునట్టి ఔషధమును 1 దాధ్యము మోతాదులో దినమునకు 3 లేక 4 పర్యాయము లియ్యనగును.

ఈస్టన్స్ సిరప్ — Easton's Syrup.

దీనియందు, ఐరన్ (లోహము), ఫాస్ఫరస్, క్వినిన్, సల్ఫేట్, స్ట్రిక్నిన్— కలిసియుండును. బలవర్ధకౌషధముగ నుపయోగింప బడును.

మోతాదు— $\frac{1}{2}$ దా॥ మొ॥ 1 దా॥

సినరేరియా — Cineraria.

సినరేరియా మెరీటిమా (Cineraria Maritima) అనబడెడి చెట్టు యొక్క— ఆకుల నుండి కొత్తగ దీయబడిన రసమును దినమునకు 3 మారులు 2 మినిముల మోతాదులో కంటిలో వేయుటచే రెండు మాసములలో కంటి యొక్క— పొర (Cataract) రాహిత్యత నందినటుల దెలియుచున్నది. దీనివలన నెట్టి రేగుదల కాని వాపుదల కాని గలుగ నేరదు; ఒక నిమిషము మాత్రమేగాని లేక రెండు నిమిషములు మాత్రము గాని కొంచెముగ చిమచిమ లాడును.

ఆరిస్టాల్ — Aristol.

తేలికయి నట్టియు, యెరుపు బూడిద వర్ణములు గలిసిన వర్ణమును గలిగినట్టి యు, పొడి; కొత్తదై యున్నపుడు యెట్టిరుచియును వాసనయును లేకుండ నుండును; నీటిలో గలియదు; ఆల్కహాల్‌లో కొద్దిగ గలియును; తెలుతురుగాని వేడిమిగాని తగులగనే చెడిపోవును కాబట్టి, నల్లని సీసాలలో నుంచబడవలయును. చమురులలోను వాసలీన్‌లోను గలియును. దీనియందు, తైమాల్, అయొడిన్, పొటాసియం అయొడైడ్, కలసి యుండును. సిఫిలిస్ (కొఱుకు) వ్యాధియందు అయొడోఫారంకు బదులుగ దీనిని అవ్యాధి సంబంధమగు కురుపులకు నుపయోగించుట వలన గుణముగ నుండ గలదు. అయొడోఫారమున కుండెడివాసనలేకుండుటయు, దానివలె నిది శరీరమునందు జీర్ణతనంది విషఫలితముల గనబరచకుండుటయు— యీరెండును దీనియందలి సుగుణములై యున్నవి. దీనిని ముఖ్యముగ — చెంపపైపొక్కులు, సోరియేసిస్, తామర, ఏనుగగజ్జి — మొదలగు చర్మవ్యాధుల యందు బాగుగ బనిచేయును.

100 కి 5 లేక 10 వంతున చొప్పున ల్యానొలీన్‌లో గాని వాసలీన్‌లో గాని కలుపబడి తయారుచేయబడిన ఆయింట్‌మెంట్‌ను మూలశంకవ్యాధి యందు లేపనముగ నుపయోగింప వచ్చును.

క్సైలాల్ – Xylol.

నిర్వర్ణమైనట్టియు కొంచెముగ బసుపువర్ణమును కలిగినట్టియు సూక్ష్మమైన వాసన కలిగినట్టియు, ద్రవపదార్థము; తారు (Tar) సంబంధమైనది; మశూచి వ్యాధియందు దీనిని లోనికి బుచ్చుకొనుట వలన, గొంతునందలి వాపులను, గొంతులోని పొక్కులను, నెమ్మదిపఱచి, పైఊపిరి యందలి దుర్వాసనను బోగొట్టును.

మోతాదు — 10 మి॥ మొ॥ 15 మి: (ఆలివ్ ఆయిల్ తో గలిపి యియ్యవచ్చును.

ఆంటిఫెబ్రిన్ – Antifebrin.

నిర్వర్ణమైనట్టియు, మెరయునట్టియు, పలుకులుగ నుండును. దీని ఉపయోగము వలన జ్వరమును తగ్గునట్లు జేయుననియు, నరముల సంబంధమగు తలనొప్పి మొదలగు వాటి నంతరింప జేయుననియు, వాడుక గలదుగాని — యీఫలితములు కొంచెము కాలము వరకు మాత్రమేయుండి, నిరసతనుగూడ గలుగజేయును గావున, నీ మందు నుపయోగించుట మంచిది కాదు. ప్రకృత వైద్యమునందు యీ ఔషధము వాడుక చేయబడుచున్నటులలేదు గనబడదు. ఫేనాసిటిన్ వలె నిది క్షేమకరమగు జ్వరనివారిణి కాదు.

మోతాదు — 1 గ్రా॥ మొ॥ 3 గ్రా॥

ఆంటిపైరిన్ – Antipyrin.

నిర్వర్ణమైనటియు, వాసనలేనట్టియు, చేదుగుణమును గలిగినట్టియు, పలుకులుగ నుండును; నీటిలో గలియును. ఇదికూడ జ్వరమును తగ్గించునదిగను, నొప్పిని బోగొట్టునదిగను, వర్తించును. దీనియొక్క వాడుక తగ్గిపోయినది. జ్వరము విశేషించియున్న విషయములందు దీనియొక్క గుణమునం చెప్పుటకు నమ్మక ముంచుటకు వీలు లేదు. క్షయవ్యాధియందు మాత్రము జ్వరము మిక్కుటముగ నున్నపుడు, మొదటగా 10 గ్రాయినులను, ఒకగంట పిమ్మట 5 గ్రాయినులను, మటియొకగంట తరువాత యింకొక 5 గ్రాయినులను, యిచ్చిన యెడల పూర్ణమైనట్టియు సంతుష్టికరమైనట్టియు మోతాదుగ నెంచదగును. ఇందువలన శరీరవేడిమి 10 డిగ్రీలు సయితము తగ్గి, దుర్గుణములయొక్కయు ఆయాసముయొక్కయు తీవ్రతను తాత్కాలికముగ తగ్గిం

చును. చిన్న మోతాదుల నింక నెక్కువ దఱుచుగ నిచ్చినయెడల జ్వేమకరమై యున్నను, సంతుష్టమగు ఫలితముల నియ్యజాలవు. ఎట్టులైనను, దీని యుపయోగానంతర మొక ప్పుడు క్షీణగతి కలిగి అపాయము జనింపవచ్చును గావున, దీనియొక్క ఉపయోగ మును గూర్చి యంతగా బోధ్రత్సాహింప దగియుండలేదు.

మోతాదు — 5 గ్రా॥ మొ॥ 20 గ్రా॥

రిసార్సిన్ -- **Resorcin.**

స్ఫటికమువలె నుండు తెల్లనిపొడి; దీనియొక్క గుణములయందు కార్బా లిక్ ఆసిడ్‌ను బోలియుండును; కుళ్ళికుండ జేయుటయందు బలమైనది. **100** కి **1** పాలు వంతున కుళ్ళికుండ జేయును; **100** కి **2** పాళ్ళవంతున గలిపి ఉపయో గించినచో పుండ్లకు రేగుదలను గలుగచేయకుండ నుండును.

చనుము

బిడ్డలకు అతివిరే లు కలిగినప్పుడు **1** గ్రా॥ మోతాదు నిచ్చిన యెడల మంచి గుణము నిచ్చును.

జ్వరమును తగ్గించుటకు గాను యిది పెద్దమోతాదులలో నుపయోగింప బడు చుండెడిది గాని, యీ పద్ధతి అపాయముతో గూడి యున్నది.

గోకూరి (పల్లేరు) — **Gokhru.**

పల్లేరు యిసుక నేలలో నెక్కువ యభివృద్ధి నందును; చెన్నపురి రాజధాని యందును, సంయుక్తరాష్ట్రముల యందును, విశేషించి దొరకును. వేళ్ళసహితముగ చెట్టుఅంతయు మందున కుపయోగించు చున్నది. పల్లేరుకాయలలో పండినవాటిని రెండుబెట్టి వీటినుండి తయారు చేసిన కషాయమును, చలువచేయుటకును, మూత్రిప్ర కోపకారిగను బలవర్ధకౌషధముగను బనిచేయుటకును, సంభోగావయవములకు బల మును గలుగ జేయుటకును, నిద్రియందలి యింద్రియ స్ఖలనము నాపుచేయుటకును, నిద్రియందు స్వాధీనము తప్పి మూత్రము విసర్జనమగుటను నిలిపివేయుటకును, వీర్య నష్టమును బోగొట్టుటకును, ఇంద్రియ మూత్రిమార్గముల యొక్క మూత్రి విసర్జనమునం దలి బాధ కలుగుటయు మొదలుగాగల అస్వస్థతలను బోగొట్టుటకును, మూత్రిసంబం ధమగు నితర జబ్బులను స్వస్థ పరచుటకును, నపుంసకత్వ స్థితిని బాగుపరచుటకును, నుపయోగించును.

దురభ్యాసములవలన గలిగిన నపుంసకత్వమునకు సమాన భాగములుగల పల్లేరు విత్తులను నువ్వుగింజలను నూరి మేకపాలతోటిని తేనెతోటిని దీసికొనిన యెడల స్వస్థతను గలుగజేయునని చెప్పబడు చున్నది.

కషాయము:—ఎండబెట్టబడిన ముదురు పల్లేరుకాయలను 3 ఔన్సులను నలుగగొట్టి, $1\frac{1}{2}$ పైంట్ల జలములో జేసి, సన్నని నిప్పుసెగను మఱుగబెట్టి, 1 పైంటు అగునంతవఱకును గాచి, చల్లారినపిమ్మట వడపోయవలయును దీనియొక్క మోతాదు 1 ఔ॥ మొ॥ 3 ఔ॥ లు; దినమునకు 4 లేక 5 పర్యాయములు పుచ్చుకొన నగును. ఆకులయొక్క రసము :—అప్పుడే కోసిన ఆకులను నీళ్ళు కలుపకుండ నూరి ఆ రసమును వడపోయవలయును; దీనియొక్క మోతాదు— 1 ఔ॥ మొ॥ 2 ఔ॥ లు; దినమునకు 4 లేక 5 పర్యాయములు పుచ్చుకొన నగును.

కమల (కాపిలపొడి) — Kamala.

దీనికి తెలుగులో కాపిలపొడి అందురు; ఎఱ్ఱని పొడిగా నుండును. పేగులలో నుండెడి టేపువరం (Tape-Worm) ను నశింపజేయుట కుపయోగింతురు; ఇతర విధములగు పురుగుల కుపయోగించదు. 2 లేక 3 డ్రాముల పొడిని తేనెలో గలిపి యియ్యనగును; దీనికి ముందుగాని వెనుకగాని వేరు మందేమియు నియ్యనక్కఱ లేదు. దీనియొక్క ఉపయోగానంతరము కడుపులో దిగ్భ్రమయు పేగులు మెలి వేయుటయు కలుగవచ్చును; 3 వ లేక 4 వ విరేచనమునందు టేపువరం నిర్జీవముగ వెలువడును. ఒకసారి దీని నుపయోగించుటవలన నుపయోగము లేకపోయినయెడల నొకవారము పిమ్మట మరల దీని నుపయోగింప నగును; అప్పుడును నుపయోగించని యెడల వేఱు మందుల నుపయోగించవలయును.

లినిమెంట్ క్లోరోఫారం — Liniment Chloroform.

క్లోరోఫారం 1 భాగము, లినిమెంట్ ఆఫ్ క్యాంఫర్ 1 భాగము, కలియును; దీనిని పైన రాయుటకు మాత్రమే ఉపయోగింతురు; చురుకుదనమును బుట్టించును.

మార్ఫీ ఆసిటస్ (మార్ఫీ ఆసిటేట్) — Morphine Acetas.

తెల్లనిపొడి; $2\frac{1}{2}$ రెట్ల జలములో గలియును; 5 రెట్ల గ్లిసరీలో గలియును.
మోతాదు — $\frac{1}{8}$ గ్రా॥ మొ॥ $\frac{1}{4}$ గ్రా॥

లైకర్ మార్ఫియా హైడ్రోక్లోర్-Liqour Morphia Hydrochlor.

ఏదయిన బాధచే నిద్రరాకుండునుండు విషయములలో నిద్రను గలుగజేయుటకు మార్ఫియా సంబంధమైనవాటి నుపయోగింతురు; అట్టివాటిలో నిది యొక్కువ వాడుకయందు కలదు.

మోతాదు — 10 మి॥ మొ॥ 60 మి॥

పెరీరా – Pareira.

పెరీరా అనబడు చెట్టుయొక్క వేరు మూత్రపరికోపకారిగ బనిచేయును; మూత్రాశయముయొక్క ఆమసంబంధమగు పొరలయందలి నొప్పిని పోగొట్టును.

యక్ట్రాక్టస్ పెరీరా లిక్విడ్ — Extract Pareira Liquid.

మోతాదు — ½ డ్రా॥ మొ॥ 2 డ్రా॥

మిస్తూరా క్రేటా – Mistura Cretae.

సీమసున్నపుపొడి 50 పాళ్లు, టragకంతా 7 పాళ్లు, చక్కెర 100 పాళ్లు-వీటి నన్నిటిని గలిపి యుంచుకొని, వలసినప్పుడు 40 గ్రెయినులను 1 ఔ॥ సినమన్ వాటర్ (ఆక్వా సినమన్)లో గలిపి ఉపయోగించవచ్చును. దీనికి చాక్ మిక్చర్ (Chalk Mixture) అని కూడ వాడుక పేరుగలదు. బిడ్డలయొక్క అజీర్ణములయందుపయోగించును.

మోతాదు — ½ ఔ॥ మొ॥ 1 ఔ॥

లైకర్ హైడార్జిరీపెర్క్లోర్ – Liquor Hydrargyri Perchlor.

పెర్క్లోరీడ్ ఆఫ్ మెర్క్యురీ 1 పాలు, జలము 875 పాళ్లు, కలిసినచో నిది యేర్పడును; అనగా, 1 డ్రామునందు 1/16 గ్రె॥ ఉండును.

కొయ్యకు వ్యాధియందు కొద్ది మోతాదులలో నియ్యబడును; పేగులయందు కుళ్లకుండ జేయును; బిడ్డయొక్క కొన్నివిధములగు అతివిరేచనముల యందుపయోగముగ నుండును.

మోతాదు — ½ డ్రా॥ మొ॥ 1 డ్రా॥

అనుబంధము 1.

కొన్ని ప్రసిద్ధ ఆంగ్లేయౌషధ యోగములు.

గర్భసాధివము (Abortion)

క్వినిన్ సల్ఫేట్	10 గ్రా॥
యక్ట్రాక్టు యెర్గాట్ లిక్విడ్	1 ద్రా.
ఆసిడ్ సల్ఫూరిక్	30 మి.
టింక్చర్ డిజిటాలిస్	20 మి.
జలము	3 ఔ.

ఒక ఔన్సు మోతాదులో దినమునకు మూడుసారు లియ్యవలయును.

జలోదరము (Ascites)

1. పల్విస్ డిజిటాలిస్	1 గ్రా.
పల్విస్ స్కిల్లే	1 గ్రా.
రసభస్మము	1 గ్రా.

యక్ట్రాక్టు జనన్ మాత్రియగుట కవసర మగునంత. ఒక్కొకమాత్ర చొ॥ దినమునకు రెండు సారులు.

(లేక)

2. పొటాస్ ఆసిటస్	45 గ్రా.
కెఫీన్ సిట్రస్	6 గ్రా.
జలము	3 ఔ.

ఒక ఔన్సు చొ॥ దినమునకు మూడు సారులు.

చుండు (Dandruff)

క్లోరల్ హైడ్రస్	1 ద్రా.
టార్టారిక్ ఆసిడ్	1 ద్రా.
సీమ ఆముదము	½ ద్రా.
ఆల్కహాల్	1 ఔ.
జలము	1 ఔ.

బట్టతల (Alopecia)

1. సల్ఫర్ ఆయింట్‌మెంట్	4 ద్రా.
కార్బొలిక్ ఆసిడ్	1 ద్రా.
ఆలివు ఆయిల్	1½ ఔ.

(లేక)

2. స్పిరిట్స్ అమ్మోనియా ఆరోమేటిక్	1 ఔ.
స్పిరిట్ రోజ్‌మేరీ	1 ఔ.
గ్లిసరీన్	1 ఔ.
టింక్చర్ కాంథారిడీస్	4 ద్రా.
పన్నీరు	4½ ఔ.

వీటిని బాగుగా గలిపి తెండుకీకల యొక్క కుదుళ్ళలో బాగుగా రుద్దవలయును.

ఋతుసాధివముయొక్క క్షీణత లేక నిలుపుదల (Amenorrhoea)

1. పొటాస్ పర్మాంగనస్	1 గ్రా.

కెయొలిన్ - మాత్రిగాచేయుటకు వీలగునంత. దినమునకు రెండుసారులు.

(లేక)

2. రిడ్యూస్డ్ ఐరన్ 36 గ్రా.
ఫెర్రియి ఆర్సెనస్ $1\frac{1}{2}$ గ్రా.
యక్ట్సాక్ట్ ఆఫ్ నక్సు
వామికా 3 గ్రా.
క్వినిన్ సల్ఫేట్ 12 గ్రా.
యక్ట్సాక్టు ఆఫ్ జన్షన్ 24 గ్రా.

వీని నన్నిటిని గలిపి 18 మాత్రలుగా జేయవలెను. అరమాత్రనుండి పావురం భించి కర్పూరముగా నొక మాత్రకు పెచ్చింపుచు దినమునకు మూడు సారులు భోజనానంతరము యియ్యవలయును. ఈ మాత్రల నుపయోగించుట క్రమముగా మానవలయునుగాని ఆకస్మికముగా నాపవలదు. ఆర్సెనిక్ (పాషాణము) కొందరి జీర్ణతత్వమునకు సరిపడక పోవచ్చును. అట్టివిషయములలో దానిని మాత్రల నుండి పూర్ణముగా త్యజింపవచ్చును.

ఊబ్బసము — Asthma.

(ఉద్రుతగతియందు)

పొటాస్ అయోడైడ్ 9 గ్రా.
టింక్చర్ బెలడోనా 15 మి.
టింక్చర్ లొబేలియా
యితర్ 30 మి.
స్పిరిట్స్ అమ్మోనియా
ఆరొమేటిక్ 1 ద్రా.
స్పిరిట్స్ క్లోరొఫారం 30 మి.
జలము 3 ఔ.

ఒక్కొక్క ఔన్సు చొ॥ దినమునకు మూడుసారులు.

కురుపులు, వ్రణములు, రాచకురుపులు.

Boils, Abscesses, Carbuncles.

1. 1 భాగము కార్బాలిక్ ఆసిడ్ను 10 భాగములు గ్లిసరీన్‌తో గలిపి పైన రాయవలయును.
2. వేడికాపడములును, పిండికట్టును.
3. హోమోపతీ వైద్యశాస్త్రజ్ఞులు టింక్చర్ ఆర్నికో ఒకచుక్కను, ఒక ఔన్సు జలములో గలిపి మూడుగంటల కొకసారి లోని కియ్యనగునని సూచించిరి.

పాండురోగము (Anaemia)

ఫెర్రయి యెట్ అమ్మోనియా సిట్రస్ 10 గ్రా.
యక్ట్సాక్టు నక్సు వామికా
ద్రవము 2 మి.
లైకర్ ఆర్సెనికాలిస్ 4 మి.
గ్లిసరీన్ 20 మి.
జలము 2 ఔ.

1 ఔ. చొ॥ దినమునకు రెండుసార్లు భోజనానంతరము.

కురుపులు (Boils)

1. కాల్సియం సల్ఫయిడ్ 10 గ్రా.

మాత్ర లగుటకు అవసరమైనంత యా క్టాన్ఫిక్టు జన్షన్‌తో గలిపి 100 మాత్ర లుగా జేయవలయును. దినమునకు మూడు మాత్రల నుపయోగింపవలయును.

2. బోరిక్ ఆయింట్‌మెంట్	2 డ్రా.
ఇక్తియాల్	½ డ్రా.
ఫ్లెక్సిబిల్ కలోడియం	1 డ్రా.

వీనినన్నిటిని గలిపి కురుపులకు పైన రాయవలయును.

---

6 సం॥ల వయస్సుగల బిడ్డలకు డొబ్బసము.

పొటాస్ అయొడైడ్	6 గ్రా.
అమ్మోనియా కార్బనస్	3 గ్రా.
పైనం ఇపికాక్	15 మి.
సిరప్ టోలు	1 డ్రా.
స్పిరిట్స్ క్లోరోఫారం	10 మి.
జలము	3 ఔ.

ఒక్కొక ఔన్సు చొ॥ దినమునకు మూడు సారులు.

కనురెప్పల డొబ్బుదల (Blepharitis)

బోరిక్ ఆసిడ్	5 గ్రా.
లానొలీన్	1 డ్రా.

కనురెప్పల అంచులకు రాయవలయును.

గొంతు బొంగుపోవుట (హిస్టీరియా సంబంధముగ) Aphonia

జింక్ క్లోరిడమేనస్	1 గ్రా.

కెయోలిన్ మాత్రియగుటకు అవసర మగునంత. ఒక్కొకమాత్ర చొ॥ దినమునకురెండు సారులు.

కాలినగాయములు (Burns)

1. అవిసినూనెను (లేక కొబ్బరినూనె) సున్నపునీళ్ళను సమానభాగములుగ కల్వములో వేసి మర్దించి — దీనిని గాయములపైన రాయవలయును. దీని కే నవసీత మంచిది.

2. బోరిక్ ఆసిడ్	15 గ్రా.
గ్లిసరీన్	1 డ్రా.
ఆలివ్ ఆయిల్	1 ఔ.

వీని నన్నిటిని గలిపి పైన రాయవల యును.

రొమ్ములపడిసెము (Bronchitis.)

పొటాస్ సిట్రస్	1 డ్రా.
లైకర్ అమ్మోనియా సిట్రస్	6 డ్రా.
పైనం ఇపికాక్	30 మి.
స్పిరిట్స్ క్లోరోఫారం	5 మి.
జలము	3 ఔ.

ఒక్కొక ఔన్సు చొ॥ దినమునకు మూడుసారు లియ్యవలయును.

రొమ్ములపడిసెము.

(1 సం॥ వయసుగల బిడ్డకు తీవ్రసిద్ధియందు)

పొటాస్ సిట్రిస్	5 గ్రా.
లైకర్ అమ్మోనియా సిట్రస్	1 ద్రా.
పైనం ఇపికాక్	10 మి.
సిరప్ టోలు	30 మి.
ఆక్వా క్లోరోఫారం	5 ఔ.

3 గంటల కొక ఔన్సు చొ॥ యియ్యవలయును.

రొమ్ములపడిసెమునకు లోసకు వాసనజూచుట.

టింక్చర్ బెంజాయిన్ కో	3 ద్రా.
యూకలిప్టస్ ఆయిల్	1 ద్రా.
క్రియసోట్	½ ద్రా.

ఈ మిశ్రితౌషధమునుండి ఒకద్రామును ఉడుకు నీటిలోవేసి వాసన జూడవలయును.

బాధతోగూడినపుండు (Cancer)

బాధను తగ్గించుటకుగాను ½ దామ్ము సిట్రిక్ ఆసిడ్‌ను 4 ఔన్సుల జలములో గలిపి - లింటును యించులో దడిపి పుండుపైన వేయవలయును.

ధాతునష్టము.

(మూత్రగ్రంధులయొక్క క్షీణదశ)

(Bright's Disease)

1. ఫెర్రయి యెట్ అమ్మోనియా సిట్రిస్ 15 గ్రా.

లైకర్ స్ట్రిక్నీన్ 6 మి.

గ్లసరీన్ 45 మి.

స్పిరిట్స్ క్లోరోఫారం 20 మి.

జలము 3 ఔ.

ఒక్కొక్క ఔన్సు చొ॥ దినమునకు మూడు సారులు.

2. థియోసిన్ సోడా ఆసిటేట్ 15 గ్రా.

కెఫీన్ సిట్రిస్ 9 గ్రా.

టింక్చర్ డిజిటాలిస్ 15 మి.

జలము 3 ఔ.

ఒక్కొక్క ఔన్సు చొ॥ దినమునకు మూడు సారులు.

తేనెటీగ కాటు.

దాల్చిన అరళు (Cinnamon Oil)ను పైన రాయవలయును.

నల్లులు (Bed-bugs)

1. పెట్రోలియం 3 ఔన్సులను 100 ఔన్సుల జలములో గలిపి నల్లులుండు స్థానములలో బోసిన నవి నశించగలవు.

2. గంధకపు పొగవలన గూడ నల్లులు నశించి పోవును.

తిమురువాయువు (Beri-beri)

1. టింక్చర్ నక్సువామికా 15 మి.
టింక్చర్ స్ట్రిఫాంతస్ 15 మి.
స్పిరిట్స్ క్లోరోఫారం 30 మి.

జలము	3 ఔ.

ఒక్కొక్క ఔన్సు చొ॥ దినమునకు మూడుసారు లియ్యవలయును.

2. ఫెర్రయి యెట్ క్వినిన్ సిట్రస్	10 గ్రా.
లైకర్ ఆర్సెనికాలిస్	4 మి.
గ్లిసరీన్	20 మి.
స్పిరిట్స్ క్లోరోఫారం	20 మి.
జలము	2 ఔ.

ఒక్కొక్క ఔన్సు చొ॥ రెండు సారులు భోజనానంతరము యియ్యవలయును.

దగ్గు (Cough)

1. టింక్చర్ క్యాంఫర్ కో	3 ద్రా.
స్పిరిట్స్ అమ్మోనియా ఆరొమేటిక్	2 ద్రా.
జలము	8 ఔ.

దీర్ఘవ్యాపితమయి శ్వాససంబంధములగు దగ్గులయందు ప్రతి రెండు లేక మూడు గంటలను ఒక ఔన్సు చొ॥ యియ్యవలయును.

2. టింక్చర్ క్యాంఫర్ కో	3 ద్రా.
ఫినం ఇపికాక్	1 ద్రా.
స్పిరిట్ ఈతరు నైట్రస్	3 ద్రా.
జలము	8 ఔ.

జలుబువలన గలుగు దగ్గుయందును, యితర విధములగు దగ్గులందును, కఫము పెలువడకపోయిన యెడల, యీమందును ప్రతి మూడు లేక నాలుగు గంటల కొక ఔన్సు చొ॥ యియ్యవలయును. ఇంతకు మించిన ప్రబలసంవత్సరము వయస్సునకును మోతాదును సంవత్సరమున కొక ద్రాము చొ॥ హెచ్చింపవలయును.

3. హెరాయిన్ హైడ్రోక్లోర్	½ గ్రా.
జలము	10 ఔ.

ఒక్కొక్క ఔన్సు చొ॥ దినమునకు మూడుసారులు.

రొమ్ములపడిసెము.

(తీవ్రముగనుండు ప్రారంభస్థితి యందు)

ఆంటిమొని టార్టరేట్	1 గ్రా.
పొటాస్ నైట్రస్	2 ద్రా.
టింక్చర్ క్యాంఫర్ కో	4 ద్రా.
జలము	12 ఔ.

అరఔన్సు చొ॥ 3 గంటల కొకసారి యియ్యవలయును.

శీతకాలపు గజ్జి (Chilblains)

1. కార్బాలిక్ ఆసిడ్	1 ద్రా.
టింక్చర్ ఆయొడిన్	2 ద్రా.
ట్యానిక్ ఆసిడ్	2 ద్రా.
ఆముదము	4 ఔ.

వీని నన్నిటిని గలిపి పైన రాయవలయును.

2. అమ్మోనియం క్లోరైడ్ 4 గ్రా.
వినిగర్ 2 ఔ.
జలము 6 ఔ.

వీని నన్నిటిని గలిపి పైన రాయవలయును.

3. గుడ్డను పెప్పర్మింట్ ఆయిలులో దడిపి పైని వేయనగును.

మలబంధము (Constipation)

పల్విస్ ఇపికాక్ 1 గ్రా.
యక్స్ట్రాక్టు కాస్కారా సాగ్రడా 3 గ్రా.
,, బెలడోనా 1 గ్రా.
,, నక్సువామికా 1 గ్రా.

మాత్రయగుటకు వీలైనంత యక్స్ట్రాక్టు జనప్‌ను గలుపవలయును. వీని నన్నిటిని గలిపి 6 మాత్రలుగా జేసి దీర్ఘవ్యాపిత మను మలబంధ విషయములందు రాత్రి నిద్రించు ముందు 1 లేక 2 మాత్రలను సేవించవలయును,

---

అధికకాలము మంచము పట్టుట వలన గలుగు పుండ్లు.

(Bed sores)

1. పటిక 2 గ్రా.
టింక్చర్ క్యాంఫర్ కో 1 ఔ.

ఒక కోడిగుడ్డు తెలుపుతో బాగుగా గలిపి పుండ్లకు రాయనగును.

2. పుండ్లు పడుటకు ముందు యెర్రగా నున్న విషయములందు ల్యానోలీన్‌ను బాగుగా రుద్దినయెడల పుండ్లు యేర్పడ కుండును.

బ్రాంకో న్యూమోనియా

(Bronchopneumonia)

(1 సం॥ వయసుగల బిడ్డలయందు వచ్చు న్యుమోనియావలె నుండునట్టి జ్వరము. పొంగు మొదలగు వ్యాధుల పిమ్మట వచ్చును).

అమ్మోనియా కార్బనస్ 1 గ్రా.
లైకర్ అమోనియా అసిటేటిస్ 40 మి.
టింక్చర్ బెలడోనా 4 మి.
టింక్చర్ సిల్లా 2 మి.
సిరప్ టోలు 20 మి.
ఇన్‌ఫ్యూజన్ సెనిగా 4 ద్రా.

నాల్గవపంతు చొ॥ 3 గంటల కొక సారి యియ్యవలయును.

కారిజముయొక్క క్షీణత

(సామాన్యముగ తాగుబోతులలో గలుగును)

(Cirrhosis of the Liver)

అమ్మోనియం క్లోరైడ్ 10 గ్రా.
టింక్చర్ జనప్ కో 20 మి.
ఇన్‌ఫ్యూజన్ సెన్నా 1 ఔ.

ఒక ఔన్సు చొ॥ దినమునకు రెండు సారు లియ్యవలయును.

పురుగుకాటు.

(నల్లులు, దోమలు, ఈగలు, మొదలగు పురుగులవలన.)

చిట్లాముదమునుగాని వంట ఆముదమునుగాని రుద్దనగును.

శూలనొప్పి (Colic)

మెగ్నీసియం కార్బనన్	$1\frac{1}{2}$ ద్రా.
అమ్మోనియం కార్బనన్	$\frac{1}{2}$ ద్రా.
టింక్చర్ లావండ్యూలా కో	2 ద్రా.
పెప్పర్మింట్ ఆయిల్	2 మి.
జలము	6 ఔ.

నొప్పి తగ్గు వరకును రెండు గంటల కొకసారి అరఔన్సు చొ॥ యియ్యవలయును.

మూత్రాశయ సంబంధమగు శూలనొప్పి (Renal Colic)

టింక్చర్ బెలడోనా	10 మి.
ఆక్వా క్లోరోఫారం	1 ఔ.

మూడుగంటల కొకసారి ఒక ఔన్సు చొ॥ యియ్యవలయును.

కొఱుకు పుండు (Chancre)

ఆరిస్టాల్	1 ద్రా.
బోరిక్ ఆసిడ్	1 ద్రా.

ఈ రెండును గలిపిన పొడిని పుండు పైన జల్లవలయును.

కాలరా (Cholera)

1. టింక్చర్ కాప్సికం	5 ద్రా.
స్పిరిట్స్ క్యాంఫర్	4 ద్రా.
టింక్చర్ గ్వయిషం	3 ద్రా.

వీని నన్నిటిని గలిపి రెండు లేక మూడు గంటలకు ఒకసారి ఒక దాగ్రము కొలత ప్రకారం వేడిసీళ్ళలో వేసి యియ్యవలయును.

2. టింక్చర్ కాప్సికం	2 ద్రా.
టింక్చర్ ఓపియం	2 ద్రా.
టింక్చర్ రీయై కో	2 ద్రా.
పెప్పర్మింట్ ఆయిల్	2 ద్రా.
స్పిరిట్స్ కాంఫర్	2 ద్రా.

15 మొదలు 30 చుక్కల వరకును పై గంటకును యియ్యవలయును.

3. రసస్నము	1 గ్రా.
సోడా బైకార్బనేట్	8 గ్రా.

దీనిని 4 భాగములుగా జేసి గంట కొక పొట్లము నియ్యవలయును.

4. లైకర్ స్ట్రిక్నీన్	15 మి.
టింక్చర్ డిజిటాలిస్	40 మి.
ఆక్వా క్లోరోఫారం	6 ఔ.

కాళ్లును చేతులును చలువలు గ్రమ్ముట కారంభించినపుడు మూడు గంటల కొకసారి ఒక ఔన్సు చొ॥ యియ్యవలయును.

పసి బిడ్డలయందు కాలరా (Cholera Infantum)

1. టింక్చర్ ఆకొనైట్	4 మి.
జలము	4 ఔ.

ఆర ఔన్సు చొ॥ రెండుగంటల కొక సారి యియ్యవలయును.

2. హైడ్రార్జర్ కం క్లోటా	1 గ్రా.

మూడుగంటల కొకసారి యియ్యవలయును.

కాళ్లు చేతులు స్వాధీనముండి తప్పి గంతులు వేయుట. (Chorea)

(ప్రారంభగతియందు)

1. సోడా సాలిసైలస్	1 డ్రా.
స్పిరిట్స్ అమ్మోనియా ఆరొమేటిక్	1½ డ్రా.
ఆక్వా క్లోరొఫారం	6 ఔ.

ఔన్సు చొ॥ దినమునకు మూడుసారులు.

2. (అనంతరగతులయందు)	
లైకర్ ఆర్సెనికాలిస్	3 మి.
ఆక్వా క్యాంఫర్	1 ఔ.

1 ఔన్సు చొ॥ దినమునకు రెండు సారులు భోజనానంతరము యియ్యవలయును.

క్రమముగా లైకర్ ఆర్సెనికాలిస్ మోతాదును దినమునకు 15 మినిములకు హెచ్చింపవలయును.

క్లోరల్ హైడ్రేట్స్	2 గ్రా.
పొటాస్ బ్రొమైడ్	8 గ్రా.
టింక్చర్ హయసామి	10 మి.
చక్కెర	(కొంచెముగా)
జలము	1 ఔ.

వణకుట అధికముగా నుండినపుడు ఈమందును యియ్యవలయును.

జీర్ణకారి (Carminative Mixture)

స్పిరిట్స్ అమ్మోనియా ఆరొమేటిక్	3 డ్రా.
సోడా బైకార్బనస్	90 గ్రా.
టింక్చర్ కార్డమం కో	6 డ్రా.
స్పిరిట్స్ క్లోరొఫారం	3 డ్రా.
జలము	10½ ఔ.

బాగుగా కలుపవలెను. మూడుగంటల కొక ఔన్సు చొ॥ నియవచ్చును.

అజీర్తికి ఉపయోగమగును. బలమగు భోజనము పిమ్మట ఒక మోతాదు పుచ్చుకొన నగును. 4 లేక 5 చుక్కలు పెప్పర్మింట్ ఆయిల్ కలుపనగును.

త్రాగుడునందు అభిలాషను మాన్పుటకు (Drunkenness)

టింక్చర్ నక్సువామికా	20 మి.
టింక్చర్ జన్షన్ కో	2 డ్రా.
టింక్చర్ కలంబా	2 డ్రా.
జలము	4 ఔ.

1 ఔన్సు చొ॥ భోజనపూర్వము అకలి బుట్టించుటకు గాను యియ్యనగును.

తాగుబోతునకు గలుగు సంధిగుణము.

(Delirium Tremens)

సోడా బ్రొమైడ్	45 గ్రె.
క్లోరల్ హైడ్రస్	45 గ్రె.
టింక్చర్ హయొసామస్	45 మి.
సారింజరసము	4 మి.
ఆక్వా క్లోరొఫారం	3 ఔ.

ఔన్సు చొ॥ దినమునకు మూడుసార్లు యియ్యనగును.

అతిమూత్రము-మధుపదార్థముతో గూడినది.

(Diabetes Mellitus)

1. ఆసిడ్ ఆర్సినియస్	$\frac{1}{50}$ గ్రె
కొడీనా ఫాస్ఫస్	$\frac{1}{4}$ గ్రె.
అలాయిన్	$\frac{1}{2}$ గ్రె.
స్ట్రిక్నీన్ ఫాస్ఫస్	$\frac{1}{50}$ గ్రె.

ఈపాళ్ల ప్రకారం ఒక్కొక మాత్రలో నుండునట్లు యక్ట్రాక్టుకు జన్‌షతో గలిపి మాత్రలుగా జేసి భోజనానంతరము ఒక్కొక మాత్రి చొ॥ దినమునకు రెండు మాత్రలను సేవించవలయును.

2. యక్ట్రాక్టు జాంబులీన్ లిక్విడ్ 1 డ్రా. జలములో గలిపి దినమునకు రెండు సారులు పుచ్చుకొనవలయును.

3. ఆసిడ్ ఫాస్ఫారిక్ డిల్యూట్ 15 మి.

దీనిని ఒక ఔన్సు జలములో గలిపి దాహము నణచుటకు బుచ్చుకొన వలయును.

సుధుపదార్థము లేకుండ వెలువడు అతిమూత్రము.

(Diabetes Insipidus)

జింక్ వెలీరియేనస్ 4 గ్రె.

పైమోతాదు ప్రకారం మాత్రలుగా జేసి దినమునకు మూడుమాత్రల నియ్యవలయును.

అతివిరేచనములు. (Diarrhoea)

1. బిస్మత్ సబ్‌నైట్రస్	30 గ్రె.
సలోల్	15 గ్రె.
సోడా బైకార్బనస్	15 గ్రె.

3 భాగములుగా జేసి మోతాదున కొక్కొక పొట్లము చొ॥ దినమునకు మూడుసారు లియ్యవలయును.

2. పల్వస్ ఇపికాక్ కొ	15 గ్రె.
బిస్మత్ సాలిసైలస్	15 గ్రె.

మూడు భాగములుగా జేసి మోతాదున కొక్కొక పొట్లము చొ॥ దినమునకు మూడుసారు లియ్యవలయును.

---

1 సం॥ వయసుగల బిడ్డకు అతివిరేచనములు.

పల్విస్ క్యాటా ఆరోమేటిక్	6 గ్రె.
బిస్మత్ సాలిసైలస్	6 గ్రె.

ఆరు పొట్లములుగా జేసి 3 గంటల కొక పొట్లము నియ్యవలయును.

---

1 సం॥ వయసుగల బిడ్డకు ఆకు పచ్చరంగు విరేచనములు (Green Diarrhoea)

ఒక ఔన్సు జలములో 20 మిని ములు ల్యాక్టిక్ ఆసిడ్‌ను గలిపి మూడేసి గంటల కొకసారి ఒక డ్రాము చొ॥ యియ్యవలయును.

---

2 సం॥ వయసుగల బిడ్డకు అతి విరేచనములు.

సలోల్	3 గ్రె.
బిస్మత్ కార్బనస్	12 గ్రె.
పల్విస్ క్రేటా ఆరోమేటిక్	12 గ్రె.

మలబంధము

(సంవత్సరములోపు వయసుగల బిడ్డలకు)

మెగ్నీసియం కార్బనస్	4 గ్రె.
మెగ్నీసియం సల్ఫేట్	16 గ్రె.
సోడా బైకార్బనస్	4 గ్రె.
పల్విస్ రీయై	4 గ్రె.
టింక్చర్ కార్డమం కో	20 మి.
టింక్చర్ జింజిబ్రిస్	8 మి.
ఆక్వా అనీతి	4 డ్రా.

ఒక డ్రాము మోతాదు చొ॥ దినమునకు రెండుసారు లియ్యవలయును.

చిన్న బిడ్డగుణము (Convulsions)

(1 సం॥ వయసుగల బిడ్డకు)

పొటాస్ బ్రొమైడ్	4 గ్రె.
టింక్చర్ బెలడోనా	4 మి.
క్లోరల్ హైడ్రస్	2 గ్రె.
ఆక్వా క్లోరోఫారం	4 డ్రా.

ఒక దాగ్రము చొ॥ మూడు గంటల కొకసారి యియ్యవలయును. చక్కెర కొంచెముగా చేర్చుడు.

విరేచనకారులు.

1. చిట్లాముదము 2 లేక 3 డ్రాములు శ్లేష్మకరమగు విరేచనకారిగ సేవింప నగును. ఒక గ్లాసునకు లోపల నిమ్మరసమును రాచి, ఆముదమును పోసి, పైన కొంచెముగా నిమ్మరసమును బోసి. అటుపిమ్మట నీయాముదమును దాగినట వలన నీసువాసనచే నందలి అసహ్యమును అరుచియును తగ్గును.

---

2. టార్టారిక్ ఆసిడ్	1 డ్రా.
సోడా కార్బనస్	1 డ్రా.
క్రీం ఆఫ్ టార్టార్	1 డ్రా.
మెగ్నీసియం సిట్రస్	1 డ్రా.

మెగ్నీసియం సల్ఫేట్	1 డ్రా.
చక్కెర (మెత్తనిపొడి)	2 డ్రా.

ఒక టీ స్పూన్ కొలనుగాని కొంచె మెక్కువగా గాని నీటిలో గలిపి పుచ్చు కొనవలయును. ఇది "ఈనోజ్ ఫ్రుట్ సాల్ట్" వలె సాధు విరేచనకారిగ బని చేయును.

---

3. హైడ్రార్గైరికంక్రేటా (క్రీము పొడరు)	$\frac{1}{2}$ గ్రా. మొదలు 2 గ్రా.
సోడా కార్బనేట్	6 గ్రా.

బిడ్డలకు నిళ్లవిరేచనము లగుచు విరే చనము తెల్లగా కుదపలుగా నుండి, పాలు అజీర్ణస్థితిలో పెలువడు చుండినయెడల, యీమందు పెంటనే పనిచేయును. ఉద యమున ఒకపొట్లమును సాయంత్ర మొక పొట్లమును యియ్యనగును. 1 మొ దలు 6 నెలలు వయసుగల బిడ్డకు అర క్రైయిను క్రీము పొడరు, 6 క్రైన్. సోడా; 6 మొదలు 12 నెలల వలకు 1 గ్రా. గ్రీము పొడరును 6 గ్రా. సోడా; 1 సం॥ మొదలు 3 సం॥ ల వరకును $1\frac{1}{2}$ గ్రా. గ్రీము పొడరు 6 గ్రా. సోడా; 4 మొ. 8 సం॥ ల వయసు వరకును 3 గ్రా. గ్రీము పొడరును 6 గ్రా. సోడాయును; యీమోతాదుల పరికారము యియ్యవల యును.

---

4. సోడా సల్ఫేట్	4 డ్రా.
టింక్చర్ ఆఫ్ జింజర్	20 మి.
జలము	2 ఔ.

సామాన్యముగ విరేచనమగుటకు దీని ని ఉపయోగింప వచ్చును. శరీర తత్వ మును బట్టి సోడా సల్ఫేట్ అధికముగ దోచిన యెడల ఒకటి రెండు దామ్రములు తగ్గింపవచ్చును.

---

5. సోడా సల్ఫేట్	4 డ్రా.
టింక్చర్ సింకోనా	4 డ్రా.
సల్ఫేట్ ఆఫ్ ఐరన్	15 గ్రా.
జలము	8 ఔ.

బాగుగ కలిపి నాలుగు గంటల కొక సారి ఒక ఔన్సు పుచ్చుకొనవలయును. ప్లీహ వ్యాధులయందును ఋతుస్రావము యొక్క నిలుపుదల యందును, నులిపురు గులకును ఉపయోగింప నగును.

---

6. మెగ్నీసియా బైకార్బనస్	10 గ్రా.
సోడా బైకార్బనస్	8 గ్రా॥
మిస్టూరా సెన్నా కొ	1 ఔ.

బాగుగా కలుపవలెను. ఆజీర్తికిని కా రిజ వ్యాధులకును ఉపయోగింపనగును.

---

7. రస భస్మము	5 గ్రా.
పల్వీస్ జాలప్ కొ	1 డ్రా.

బాగుగా కలిపి పవుడరుగా చేయ వలయును. బలమగు విరేచనకారి. మలము

నీటితో గూడి యుండునట్లు చేయును. నంజు వ్యాధుల యందు ఉపయోగింప నగును.

---

8. పొడాషైలం రెజిన్	$1\frac{1}{2}$ గ్రా.
యక్స్ట్రాక్టు కాలూసింత్	30 గ్రా.
పల్వీస్ ఇపికాక్	4 గ్రా.

కొంచెము జిగురుతో బాగుగా కలిపి 12 మాత్రలుగా జేయవలయును. మోతాదు — రెండు దినముల కొకమాత్ర చొ॥ కారిజ వ్యాధులకును, విరేచన బద్ధమునకును ఉపయోగింప నగును.

జలుబు (Coryza)

(పొరంధస్థీయందు)

టింక్చర్ ఆకొనైట్	4 మి.
టింక్చర్ బెలడోనా	8 మి.
స్పిరిట్స్ క్యాంఫర్	8 మి.
ఆక్వా క్లోరోఫారం	2 ఔ.

అర ఔన్సు చొ॥ మూడు గంటల కొకసారి యియ్యవలయును.

---

2 సం॥ ల వయసుగలబిడ్డకు అతి విరేచనములు.

సలోల్	3 గ్రా.
బిస్మత్ కార్బనస్	12 గ్రా.
పల్వీస్ క్రెటా ఆరోమేటిక్	12 గ్రా.

ఆరుమోతాదులుగ జేసి మూడేసి గంటల కొక మోతాదు నియ్యవలయును.

ఋతుస్రావమునం దధికముగ నగుట, లేక తఱచుగనగుట, లేక అధికకాలమువఱకు నగుట. (Menorrhagia)

1. యక్స్ట్రాక్టు ఎర్గోటా లిక్విడ్ అర ద్రాము మొదలు ఒకద్రాము వరకును జలములోగాని షరబతులోగాని కలిపి మూడుగంటల కొకసారి యియ్యవలయును.

2. టింక్చర్ హమామలిస్ 5 చుక్కలను మూడు లేక నాలుగు గంటల కొకసారి జలములో గలిపి యియ్యవలయును.

3. ఋతుస్రావము అధికముగనగు విషయములో ఒకటి లేక రెండునిమ్మకాయలరసమును నోటితో బీల్చుటవలన మిగులగుణముగా నుండునని యొక అమెరికా వైద్యశాస్త్రజ్ఞుడు చెప్పుచున్నాడు.

అజీర్ణవ్యాధి (Dyspepsia)

1. బిస్మత్ కార్బనస్	30 గ్రా.
పెప్సిన్ పైన్	$1\frac{1}{2}$ ద్రా.
టింక్చర్ నక్సువామికా	24 మి.
పల్వీస్ట్రాగకాంత్	12 గ్రా.

అక్వా మెంతా పిప్	3 ఔ.

ఔన్సు చొ॥ దినమునకు మూడుసారు లియ్యవలయును.

——

2. సోడా బైకార్బనస్	45 గ్రె.
పల్విస్ రీయై	15 గ్రె.
మెగ్నీసియం కార్బనస్	15 గ్రె.
స్పిరిట్స్ క్లోరోఫారం	30 మి.
టింక్చర్ నక్సువామికా	15 మి.
అక్వా మెంతా పిప్	3 ఔ.

3. లైకర్ బిస్మత్ యెట్ పెప్సిన్	
కో (హూలెట్)	2 ద్రా.
అక్వా అనిసి	1 ద్రా.
జలము	3 ఔ.

1 ఔన్సు మోతాదులో దినమునకు మూడుసారు లియ్యవలయును.

——

ఋతుసాధ్యమునందు నొప్పి కలుగుట (Dysmenorrhoea)

లైకర్ కాలూషైల్ యెట్ పల్ సేటిల్లా	40 మి.
లైకర్ సెడెన్స్ (పెరీ) డేవిస్ కంపెసి)	50 మి.
ఆలెట్రిస్ కార్డియల్	1 ద్రా,
అక్వా క్లోరోఫారం	2 ఔ.

ఒక ఔన్సు చొ॥ దినమునకు రెండు సారు లియ్యవలయును.

——

చెవిపోటు (Earache)

టింక్చర్ ఓపియం	1 ద్రా.
గ్లిసరీన్	1½ ద్రా.
కార్బాలిక్ ఆసిడ్	24 మి.
కొబ్బరి నూనె	1 ఔ.

ఈమిశ్రితౌషధమును వెచ్చచేసి 1 లేక 2 చుక్కలను చెవిలో వేయవలయును.

——

మూగజ్జి (Eczema)

సాలిసైలిక్ ఆసిడ్	15 గ్రె.
జింక్ ఆక్సైడ్	40 గ్రె.
వాసలీన్	1 ఔ.

ఈ ఆయింటుమెంటును పైన రాయ నగును.

——

దుర్వాయువులను క్రిమి జలములను, నశింపజేయు మందులు (Disinfectants.)

1. కార్బాలిక్ ఆసిడ్	1 ద్రా.
జలము	1 పైంటు.

కురుపులు పుండ్లు, గాయములు—కడుగుట కుపయోగించును.

——

2. బోరిక్ ఆసిడ్	4 గ్రె.
జలము	1½ ద్రా.

నేత్రములకు, మూత్రాశయమునకు, భగ రంధ్రమునకు, నోటికి—శుభ్రిపరచుట కుపయోగించును.

——

3. క్రియసోట్

ఒక పైంటు ఉడుకునీళ్లలో ఒక దార్మము క్రియసోట్‌ను వేసి వాసన జూచినయెడల క్షయవ్యాధియందు దగ్గును తెమడను తగ్గించును. 1 మొదలు 3 చుక్కలవరకును క్రియసోట్‌ను కొడ్ లివరు ఆయిల్ మోతాదులో గలిపి పుచ్చు కొనినయెడల క్షయవ్యాధియందు గుణ ముగ నుండును

4. పొటాస్ పర్మాంగనేట్. దీనిని నీటిలో గలిపిన యెడల యెర్రరంగు యే ర్పడును. ఒక ఔన్సు జలములో రెండు గ్రైయినుల పొటాస్ పర్మాంగనేట్‌ను గలిపి దుర్వాసనగల కురుపులను గడిగిన యెడల నా దుర్వాసన నశించును.

ఋతుస్రావము నిలచిన విషయములో 2 లేక 3 గ్రైయినులు మాత్రగాజేసి దిన మునకు 3 లేక 4 సారు లిచ్చినయెడల గుణ మియ్యగలదు

---

5. పర్‌క్లోరీడ్ ఆఫ్ మెర్క్యురీ

ఇది క్రిమిజాలముల నశింపజేయుట యందు మిగుల బలమైనది. 10 ఔన్సుల జలములో 1 గ్రైయినును గలిపి అంటు వ్యాధిచే బాధనొందు రోగిని ముట్టుకొనిన పిమ్మట చేతులు కడుగుకొనుట కుపయో గింపనగును.

---

6. యూకలిప్టస్ ఆయిల్.

ఇది క్షయ వ్యాధియందును, దుర్వాస నతో గూడిన కఫము వెలువడు దగ్గు విషయములందును, మూత్రాశయము లేగు దల నందిన స్థితులయందును, 1 మొదలు 5 చుక్కలవరకును షరబతులో గలిపి యిచ్చినయెడల గుణమిచ్చునని యెంచ బడుచున్నది.

7. తైమాల్ (వాముపువ్వు)

చర్మవ్యాధులకు తైమాల్‌తో చేయ బడిన సబ్బు ఉపయోగింపనగును. 6 గ్రైయినుల తైమాల్‌ను ఉడుకు నీళ్లలోవేసి వాసన జూచినయెడల జలుబున కుపయో గించును. చర్మవ్యాధులకు 5 మొదలు 30 గ్రైయినులవరకు 1 ఔన్సు వాసలీన్‌లో గలిపి అయింటుమెంటుగా జేసి ఉపయోగింపవచ్చును.

---

8. మెంతాల్ (పెప్పర్‌మింట్ పువ్వు)

మెంతాల్ 3 భాగములు, క్లోరో ఫారం 4 భాగములు, ఆలివ్ ఆయిల్ 16 భాగములు—వీని నన్నిటిని జేర్చిన తైలమును నడుమునొప్పి, తుంటినొప్పి, నరములతో సంబంధించిన తలనొప్పి మొదలగు వాని విషయములలో పైన రాయుటవలన నుపయోగింపగలదు.

ఋతుస్రావము తెలుపువర్ణముగా నుండుట (కుసుమవ్యాధి)

(Leucorrhoea)

1. గోరువెచ్చని నీళ్లు ఔన్సునకు 2 గ్రా. చొ॥ జింక్ సల్ఫేటును గలిపి పిచికారీ చేయుటవలన నుపయోగముగ నుండును.

2. స్రావమువలన మంటగా నుండిన యెడల ఒక పైంటు జలములో ½ ఔన్సు సోడా కార్బనేటును గలిపి పిచికారీ చేయుటవలన మిగుల శమనముగా నుండగలను.

---

3. ఫెర్రియయెట్ క్వినిన్ సిట్రస్ 40 గ్రా.
జలము 8 ఔ.

భాగుగాగలిపి మూడు లేక నాలుగు గంటలకు ఒక ఔన్సు చొ॥ పుచ్చుకొనవలయును. ఈ మందు పుచ్చుకొనిన పిమ్మట నోరు కడుగుకొనవలయును. లోహసంబంధమగు ఔషధములన్నియు విరేచమునకు నలుపురంగును పుట్టించును.

---

4. అమ్మోనియం క్లోరైడ్ 10 గ్రా,
లైకర్ సింకోనా హైడ్రోక్లోరిం 10 మి.
టింక్చర్ నక్సువామికా 10 మి.
లైకర్ ఆర్సెనికాలిస్ 4 మి.
ఇన్ఫ్యూజన్ జన్షన్ కో 2 ఔ.

ఒక ఔన్సు చొ॥ భోజనానంతరము దినమునకు రెండుసారు లియ్యవలయును.

జిగట విరేచనములు

(Dysentery)

1. మెగ్నీసియం సల్ఫేట్ 4 డ్రా.
ఆసిడ్ హైడ్రోక్లోరిక్ డిల్యూట్ 40 మి.
ఆక్వా మెంతా పిప్ 4 ఔ.

ఒక్కొక ఔన్సు చొ॥ జిగటలేకుండగ సాఫైన విరేచనమగువరకును యియ్యవలయును.

2, పల్విస్ ఇపికాక్ 1 డ్రా.
ట్యానిక్ ఆసిడ్ ½ డ్రా.

15 మాత్రలుగా జేసి గంట కొక మాత్ర చొ॥ యియ్యవలయును.

ముఖపార్శ్వము వంకరపోవుట

(పక్షవాత సంబంధమగు)

Facial Paralysis.

సోడా సాలిసైలస్ 30 గ్రా,
లైకర్ అమ్మోనియా అసిటేటిస్ 6 డ్రా.
స్పిరిట్ యీథర్ నైట్రస్ 45 మి.
ఆక్వా క్యాంఫర్ 3 ఔ.

ఒక్కొక ఔన్సు మోతాదు చొ॥ దినమునకు మూడుసారు లియ్యవలయును.

పిత్తాశయ సంబంధమగు రాళ్లు (Gall Stones).

(కడుపునొప్పి లేని సమయములో సేవించుటకు)

1. సోడియం గ్లైకొకలేట్ 5 గ్రా.

భోజనానంతరము దినమునకు మూడు సారు లియ్యవలయును.

2. యట్రాక్టిక్టు బెలడోనా 1 గ్రా.
పొడాఫయిలం రెజిక్ 1 గ్రా.

నాలుగు మాత్రలుగా జేసి దినమునకు మూడు మాత్రల నియ్యవలయును.

సన్నిపాత జ్వరముసందు పేగుల లో నుండి రక్తస్రావ మగుట (Intestinal Haemorrhage in Enteric)

ట్యానిక్ ఆసిడ్ 40 గ్రా.
లైకర్ మార్ఫియా హైడ్రోక్లోర్ 40 మి.
కర్పూరతైలము 20 మి.
గం అకేసియా 1 ఔ.
టింక్చర్ క్లోరోఫారం కొ 40 మి.
ఆక్వా మెంతా పిప్ 4 ఔ.

నాలుగు భాగములుగా జేసి 4 గంటల కొకసారి యియ్యవలయును.

సన్నిపాత జ్వరము (Typhoid Fever)

లైకర్ అమ్మోనియా సిట్రేటిస్ 6 ద్రా.
సోడా క్లోరస్ 15 గ్రా.
టింక్చర్ అరంటీ 1 ద్రా.
ఆక్వా ఆసితే 3 ఔ.

ఒక్కొక ఔన్సు చొ॥ దినమునకు మూడుసారు లియ్యవలయును.

సన్నిపాత జ్వరమునందు ఉదరము వాయుపూరిత మగుట (Tympanites in Enteric)

రసశ్మము 1 గ్రా.
సోడా బైకార్బనస్ 30 గ్రా.

ఎనిమిది భాగములుగా జేసి 2 గంటల కొక పొట్లము నియ్యవలయును.

మూర్ఛ (Epilepsy)

పొటాసియం బ్రోమైడ్ 30 గ్రా.
సోడియం బ్రోమైడ్ 30 గ్రా.
అమ్మోనియం బ్రోమైడ్ 10 గ్రా.
లైకర్ ఆర్సనికాలిస్ 4 మి.
ఆక్వా క్లోరోఫారం 2 ఔ.

1 ఔన్సు చొ॥ దినమునకు రెండు సారు లియ్యవలెను.

సెగవ్యాధి (Gonorrhoea)

1. (ప్రథమ గతియందు)
పొటాస్ బైకార్బనస్ 1 ద్రా.
పొటాస్ అసిటస్ 1 ద్రా.
టింక్చర్ అకొనైటై 6 మి.

టింక్చర్ హయొసామి	2 డ్రా.
ఇన్‌ఫ్యూజన్ బక్కు—	6 ఔ.

ఒక ఔన్సు చొ॥ మూడు గంటల కొకసారి యియ్యవలయును.

---

2. (ద్వితీయ గతియందు)

ఓలియం శాంటాల్ ఫ్లేవి (చందిని నూనె)	30 మి.
ఓలియం క్యూబెబ్	15 మి.
బాల్సం కోపేబా	30 మి.
లైకర్ పొటాస్	30 మి.
స్పిరిట్ యీతర్ నైట్రిస్	1 డ్రా.
టింక్చర్ హయొసామి	45 మి.
ఇన్‌ఫ్యూజన్ బక్కు—	3 ఔ.

ఒక ఔన్సు చొ॥ దినమునకు మూడు సారు లియ్యవలయును.

(లేక)

బాల్సం కోపేబా	30 మి.
పొటాస్ నైట్రిస్	15 గ్రె.
గం అకేసియా (అవసరమైనంత)	
ఇన్‌ఫ్యూజన్ బక్కు—	3 ఔ.

ఒక ఔన్సు చొ॥ దినమునకు మూడు సారు లియ్యవలయును.

---

3. (తృతీయ గతియందు)

హెల్మిటాల్	15 గ్రె.

మూడు భాగములుగా జేసి దినమునకు మూడుసారు లియ్యవలయును.

(లేక)

కోపేబా, క్యూబెబ్, శాంటాల్ మాత్రలు (పెరీరి డేవిస్ అండ్ కంపెనీవారి వలన తయారు చేయబడినవి)

నాలుగు గంటల కొక మాత్రి చొ॥ యియ్యవలయును.

---

4. ధీర్ఘసెగవ్యాధికి పిచికారీ చేయుటకు.

జింక్ పర్మాంగనేట్	$\frac{1}{4}$ గ్రె.
జలము	1 ఔ.

గౌట్ అను వాతరోగము (Gout)

అమ్మోనియా ఫాస్ఫస్	20 గ్రె.
అమ్మోనియా అయొడైడ్	4 గ్రె.
వైనం కొల్చికం	10 మి.
ఆక్వా క్లోరోఫారం	2 ఔ.

ఒక ఔన్సు చొ॥ దినమునకు రెండు సారు లియ్యవలయును.

ఊపిరితిత్తుల వ్యాధియందు శ్వాసకోశ ములనుండి రక్తము వెలువడుట (Haemoptysis)

1. మెగ్నీసియం సల్ఫేట్	2 డ్రా.
గ్యాలిక్ ఆసిడ్	15 గ్రె.
ఆసిడ్ సల్ఫూరిక్ డిల్యూట్	45 మి.
టింక్చర్ కార్డమం కో	2 డ్రా.
ఆక్వా క్లోరోఫారం	3 ఔ.

ఒక ఔన్సు చొ॥ నాలుగు గంటల కొక సారి యియ్యవలయును.

——

2. పిల్యూలా ప్లంబి కం ఓపియం 1 గ్రె.
ఒక గ్రె॥ మాత్ర చొ॥ దినమునకు రెండుసారు లియ్యవలయును.

——

తలనొప్పి (Head-ache.)

1. ఫెనాసిటిన్ 5 గ్రె.
కెఫీన్ సిట్రస్ 3 గ్రె.

ఈ రెంటిని గలిపి ఒక మోతాదుగా నియ్యవలయును. తలనొప్పి నెమ్మది లేని యెడల నాలుగు గంటల పిమ్మట మరి యొక పొట్లము నియ్యవలయును.

2. పొటాసియం బ్రొమైడ్ 15 గ్రె.
టింక్చర్ జెల్సీమియం 5 మి.
కెఫీన్ సిట్రస్ 2 గ్రె.
సిరప్ ఆరంటీ 40 మి.
ఆక్వా క్లోరోఫారం 1 ఔ.

ఇది యంతయు నొక మోతాదుగా నియ్యవలెను. తలనొప్పి నెమ్మది లేనియెడల నాలుగు గంటలపిమ్మట మరియొక మోతాదు నియ్యవలయును.

——

వెక్కిలి (Hiccough)

1. సాధుగతియందు లోనికి కొన్ని ధీర్ఘ శ్వాసలను దీసికొని, సాధ్య మగు నంతవరకు శ్వాసను నిలిపియుంచుటవల న, నెమ్మదించి పోవును.

2. చల్లని నీటిని త్రాగుటవలన నిలచిపో వచ్చును.

3. ఒక డ్రాము స్పిరిట్స్ అమ్మోనియా ఆరొమేటిక్ ను ఒక ఔన్సు జలములో వేసి పుచ్చుకొనిన నయము కావచ్చును.

4. పది గ్రైయినుల బిస్మత్ సబ్ నైట్రస్ ను జలములో గలిపి పుచ్చుకొనిన యొక్కపుడు నయము కావచ్చును.

5. దీర్ఘ వ్యాపితమగు నీ వ్యాధియందు, ఒక టీ స్పూన్ ఆవాలను నాలుగు ఔన్సుల మసలగాచిన నీళ్లలో యిరువది నిమిషముల కాల ముంచి పిమ్మట వడిపోసి త్రాగినచో వెంటనే వ్యాధి రహితమై నటుల దెలియుచున్నది.

——

హిస్టీరియా (Hysteria)

1. ఫెర్రయి బ్రొమైడ్ 1 గ్రె.
జింక్ బ్రొమైడ్ ½ గ్రె.
క్వినీన్ బ్రొమైడ్ 2 గ్రె.
పిల్యూలా ఆలోస్ యెట్
ఆసాఫటిడా 4 గ్రె.

వీని నన్నిటిని రెండు మాత్రలుగా చేసి దినమునకు రెండుమాత్రలు చొ॥ సేవించ వలయును.

2. టింక్చర్ వెలీరియన్

అమ్మోనియేటా	1½ డ్రా.
స్పిరిట్ యీథరిస్ కో	1½ డ్రా.
టింక్చర్ అసాఫటిడా	45 మి.
ఆక్వా క్యాంఫర్	3 ఔ.

ఒక ఔన్సు మోతాదులో దినమునకు మూడుసారు లియ్యవలయును.

మూత్రవిసర్జనము స్వాధీనము తప్పుట

(Incontinence of Urine)

ఇది సామాన్యముగా బిడ్డలలో గలుగుచుండును. నాలుగు చుక్కలు టింక్చర్ బెలడోనాను జలములో గలిపి సాయంకాలము 4 గంటలకు యియ్యవలయును. బిడ్డ పరుండబోవునపుడు మరల నదే ప్రకారము యియ్యవలయును. ప్రతిదిన దినమును మోతాదును ఒకచుక్క చొ॥ పది చుక్కల వరకును హెచ్చింపవలయును. కొద్ది మోతాదువలననే ఉపయోగముగ నుండినయెడల మోతాదును హెచ్చింప నవసరము లేదు.

పశిరికెలు (లేక) పచ్చకామాల

(Jaundice)

అమ్మోనియం క్లోరైడ్	45 గ్రా.
టింక్చర్ బ్రాడాఫైలిన్ అమ్మోనియేటా	15 మి.
ఇన్ఫ్యూజన్ జన్షన్ కో	3 ఔ.

ఒక ఔన్సు మోతాదు చొ॥ దినమునకు మూడుసారు లియ్యవలయును.

చలిజ్వరము (Malaria)

1. క్వినిన్ సల్ఫేట్	15 గ్రా.
మెగ్నీసియం సల్ఫేట్	3 డ్రా.
అమ్మోనియం క్లోరీడ్	30 గ్రా.
ఆసిడ్ నైట్రో హైడ్రోక్లోర్ డిల్	30 మి.
ఆక్వా మెంతా పిప్	3 ఔ.
2. క్వినిన్ సల్ఫేట్	15 గ్రా.
ఫెర్రియి సల్ఫేట్	3 గ్రా.
మెగ్నీసియం సల్ఫేట్	3 డ్రా.
ఆసిడ్ సల్ఫూరిక్ డిల్యూట్	30 మి.
ఆక్వా మెంతా పిప్	3 ఔ.

ఒక ఔన్సు మోతాదులో దినమునకు మూడుసారు లియ్యవలయును.

చలిజ్వరఫలితముగ బల్లపెరుగుట.

(Enlargement of Spleen)

ఆర్సెనిక్ అయొడైడ్	1 గ్రా.
క్వినిన్ హైడ్రోక్లోర్	48 గ్రా.
యక్ట్రాక్టిస్ నక్సువామికా	8 గ్రా.
యక్ట్రాక్టిస్ కాస్కారా సాగ్రాడా	16 గ్రా.

యక్ట్రాక్టిస్ జన్షన్ (మూత్రియగుటకు అవసరమైనంత)

32 మాత్రలుగా జేసి ఒక్కొక మాత్ర చొ॥ దినమునకు మూడుసారులు భోజనానంతర ముపయోగింప నగును.

జ్వరఫలితమగు బల్లకు పైన రాయుటకు మందు.

1. అంగ్యుయెంటం హైడ్రార్జరై అయొడైడ్ రూబ్రి 4 ద్రా.
అంగ్యుయెంటం బెలడోనా 4 ద్రా.
ప్లీహముపైన రాయవలయును.

(లేక)

2. క్రియసోట్ 2 ద్రా.
లినిమెంట్ అయొడిన్ 6 ద్రా.
ప్లీహముపైన ఒక చతురపు అంగుళ ముమేర రాయవలయును.

మెదడుయొక్క పొరలవాపుదల (వయస్కులలో)

Meningitis (In Adults)

1. పొటాసియం బ్రోమైడ్ 45 గ్రా.
పొటాసీయం అయొడైడ్ 9 గ్రా.
టింక్చర్ హయొసామి 45 మి.
ఆక్వా క్లోరోఫారం 3 ఔ.
ఒక ఔన్సు మోతాదులో దినమునకు మూడుసారు లియ్యవలయును.

2. హైడ్రార్జరై ఆక్సైడ్ ప్లేవి అయింటు మెంటును అస్వస్థ భాగమున వెండ్రుకలను బూర్తిగా తొలగించి రుద్దవలయును.

మూత్రాశయమునందు రక్తము గూడి, మూత్ర మేర్పడుట నిలచిపోయి, ధాతునష్టము కలుగుచు, తీవ్రస్థితిని వహించుట

Acute Nephritis [Bright's Disease)

పొటాస్ అసిటస్ 45 గ్రా.
లైకర్ అమ్మోనియా అసిటేటిస్ 6 ద్రా.
స్పిరిట్ యితర్ నైట్రస్ 45 మి.
టింక్చర్ హయొసామి 45 మి.
ఆక్వా క్యాంఫర్ 3 ఔ.

1 ఔన్సు మోతాదులో దినమునకు మూడు సారులు.

నరములసంబంధమగు బలహీనత [Nervous Debility]

యట్స్రిక్ట్ డామియానా లిక్విడ్ 40 మి.
ఆసిడ్ ఫాస్ఫారిక్ డిల్యూట్ 20 మి.
టింక్చర్ నక్సువామికా 10 మి.
ఇస్ఫ్యూజన్ జన్షన్ 2 ఔ.

ఒక ఔన్సు మోతాదులో దినమునకు రెండు సారులు భోజనానంతర మియ్యవలయును.

క్షయవ్యాధియందు రాత్రి చెమటలు (Night Sweats of Phthisis)

జింక్ ఆక్సైడ్	8 గ్రా.
యక్స్ట్రాక్టు బెలడోనా	1 గ్రా.

నాలుగు మాత్రలుగ జేసి రాత్రి పరుండుముందు ఒక మాత్ర చొ॥ సేవించవలయును.

గుండె అదరు (Palpitation)

పొటాసియం బ్రోమైడ్	45 గ్రా.
టింక్చర్ డిజిటాలిస్	15 మి.
టింక్చర్ కనవలేరియా మజలిస్	30 మి.
ఆక్వా అనీతి	3 ఔ.

ఒక ఔన్సు మోతాదులో దినమునకు మూడు సారులు.

పేలు (తలలో) (Lice)

మర్క్యూరీ పెర్క్లోరైడ్ ఒక గ్రాయిసును పది ఔన్సుల వినిగర్‌లో గలిపి తలకు రాయవలయును.

గుండెనంజు (Pericarditis)

1. నొప్పి అధికముగా నుండిన విషయములలో గుండెపైన బెలడోనా పలాస్తరిని సన్నని చర్మముపైన యేర్పరచి పటువేయుట భాగుండును.

2. పొటాస్ అసిటస్ 45 గ్రా.
పొటాస్ అయొడైడ్ 9 గ్రా.
టింక్చర్ డిజిటాలిస్ 15 మి.
ఆక్వా క్లోరోఫారం 3 ఔ.

ఒక ఔన్సు మోతాదులో 3 గంటల కొకసారి యియ్యవలయును.

బిడ్డలయందు యెముకలలో పట్టులేకుండుట (Rickets)

1. మాల్టీన్ అండ్ కాడ్ లివరు ఆయిల్
2. శనటోజెన్

ఈ మందులు సేవించువిధము ఆయా మందుల సీసాలపై నుండును.

కోరింత దగ్గు (Whooping Cough)

(2 సం॥ ల వయసుగల బిడ్డకు)

1. అమ్మోనియం బ్రోమైడ్	6 గ్రా.
టింక్చర్ బెలడోనా	3 మి.
వైనం ఇపికాక్	9 మి.
జలము	6 ద్రా.

రెండు దార్శముల మోతాదులో దినమునకు మూడుసారు లియ్యవలయును.

---

2. ఒకటి లేక రెండుచుక్కలు యూకలిప్టస్ ఆయిల్‌ను రెండు ద్రాముల గోరువెచ్చని జలములోవేసి బాగుగా కలిపి పెంటనే యియ్యవలయును.

3. ఒక సం॥ వయసుగల బిడ్డకు

అయొడిన్ స్వచ్ఛమైనది	1 గ్రా.
పొటాసియం అయొడైడ్	15 గ్రా.
జలము	2 ఔ.

దీనిని 24 భాగములుగా జేసి ఒక్కొక భాగమును దినమునకు మూడుసారు లియ్యవలయును. ఇది బాగుగా పనిచేయగలదు.

---

4. దగ్గు యొక్కతెర దీర్ఘముగా నుండిన యెడల

సోడియం బ్రొమైడ్	6 గ్రా.
క్లోరల్ హైడ్రస్	3 గ్రా.
సిరప్	30 మి.
జలము	6 ద్రా.

రెండు ద్రాముల మోతాదులో దినమునకు మూడుసారు లియ్యవలయును.

క్షయవ్యాధి (Consumption)

1. గ్వయిషల్ కార్బనస్ 6 గ్రా.
లియొకాల్ 6 గ్రా.
క్రియసోట్ 1½ గ్రా.
క్వినిన్ మ్యూరియస్ 1½ గ్రా.

మూడు మాత్రలుగాజేసి దినమునకు మూడు మాత్రలు చొ॥ సేవింపవలయును.

---

2. కీం ఆఫ్ మాల్ట్ అండ్ కాడ్‌లివరు అయిల్ విత్ క్రియసోట్ అండ్ హైపోఫాస్ఫైట్స్ (ఆపెక్ హెమిల్ అండ్ కో)

ఒక దాగ్రము మోతాదులో దినమునకు మూడుసారు లియ్యవలయును.

న్యుమోనియా (Pneumonia)

(ప్రథమగతి యందు)

1. అమ్మోనియా కార్బనస్ 12 గ్రా.
లైకర్ అమ్మోనియా సిట్రేటిస్ 4½ ద్రా.
టింక్చర్ డిజిటాలిస్ 15 మి.
ఆక్వా క్లోరోఫారం 3 ఔ.

ఒక ఔన్సు మోతాదు చొ॥ 4 గంటల కొకసారి యియ్యవలయును.

(లేక)

2. టింక్చర్ ఆకొనైట్ 4 మి.
వైనం ఆంటిమోనియాలిస్ 16 మి.
స్పిరిట్స్ అమ్మోనియా ఆరొమేటిక్ 1½ ద్రా.
ఇన్ఫ్యూజన్ డిజిటాలిస్ 4 ద్రా.
ఆక్వా క్లోరోఫారం 4 ఔ.

ఒకఔన్సు మోతాదులో మూడుగంటల కొకసారి యియ్యవలయును.

(ద్వితీయగతి యందు)

దగ్గు తగ్గి కఫము అంతరించుచున్న సమయములో:—

సోడా అయొడైడ్	6 గ్రా.
అమ్మోనియా కార్బనస్	12 గ్రా.
వైనం యిపికాక్	30 మి.

టింక్చర్ సింకోనా	30 మి.
స్పిరిట్స్ క్లోరోఫారం	45 మి.
ఇన్‌ఫ్యూజన్ సెనిగా	3 ఔ.

ఒక ఔన్సు మోతాదులో నాలుగు గంటల కొకసారి యియ్యవలయును.

(న్యుమోనియాయొక్క సందిగ్ధ స్థితియందు)
(During Crisis)

లైకర్ స్ట్రిక్‌నిన్ హైడ్రోక్లోర్	15 మి.
టింక్చర్ కార్డమం కో	1½ ద్రా.
స్పిరిట్స్ క్లోరోఫారం	30 మి.
అక్వా అనిసి	3 ద్రా.

ఒక ద్రాము మోతాదులో 4 గంటల కొకసారి యియ్యవలయును.

కీళ్ళనొప్పి
(Acute Rheumatism)
(తీవ్రస్థితియందు)

1. అమ్మోనియా ఫాస్ఫస్	30 గ్రా.
అమ్మోనియా సాలిసైలస్	30 గ్రా.
అక్వా క్లోరోఫారం	3 ఔ.

ఔన్సు మోతాదులో దినమునకు మూడు సారు లియ్యవలయును.

సోడా సాలిసైలిస్	30 గ్రా.
పొటాస్ బైకార్బనస్	30 గ్రా.
స్పిరిట్స్ అమ్మోనియా ఆరోమేటిక్	45 గ్రా.
అక్వా క్యాంఫర్	3 ఔ.

ఔన్సు మోతాదులో దినమునకు మూడుసారు లియ్యవలయును.

(పైన రాయుటకు)

1. లినిమెంట్ బెలడోనా	1½ ద్రా.
లినిమెంట్ ఓపియం	1½ ద్రా.
లినిమెంట్ మెంతాల్	1½ ద్రా.
లినిమెంట్ క్లోరోఫారం	1½ ద్రా.
ఓలియం సిసేపిస్	1 ఔ.

వీని నన్నిటిని మిశ్రితముజేసి అస్వస్థత భాగమునకు పైన రాయవలయును.

2. ఆసిడ్ సాలిసైలిక్	1 ఔ.
టర్పన్‌టీన్	1 ఔ.
లానొలీన్	3 ఔ.
పారఫీన్ ఆయింట్‌మెంట్	5 ఔ.

ఈ మందుసైనను పైనరాయుట కుపయోగించవచ్చును.

దీర్ఘవ్యాపితమగు కీళ్ళనొప్పి
[Chronic Rheumatism]

పొటాసియం అయొడైడ్	15 గ్రా.
టింక్చర్ గ్వయకై అమ్మోనియేటా	45 మి.
ఇన్‌ఫ్యూజన్ సార్సా	3 ఔ.

ఒక ఔన్సు మోతాదులో దినమునకు మూడుసారు లియ్యవలయును.

గొంతునొప్పి (Sore Throat)

పొటాస్ క్లోరస్	1. గ్రా

గ్లకో తైమొలైన్	1 డ్రా.
అక్వా క్లోరోఫారం	3 ఔ.

ఒక ఔన్సు మోతాదు చొ॥ 3 గంటల కొకసారి యియ్యవలయును.

---

1 సం॥ వయసుగల బిడ్డకు పండ్లు వచ్చునపుడు గలుగు కలత

Restlessness during teething for 1 year old Child)

పొటాసియం బ్రొమైడ్	6 గ్రా.
టింక్చర్ హయొసామి	20 గ్రా.
స్పిరిట్స్ క్లోరోఫారం	4 మి.
అక్వా అనీతి	4 డ్రా.

ఒక డ్రాము మోతాదులో 3 గంటల కొకసారి యియ్యవలయును.

చిడుము లేక గజ్జి (Itches)

1. సల్ఫర్ సబ్లిమేటం	1 డ్రా.
బాల్సం పెరూవియాని	½ డ్రా.
లానొలీన్	1 ఔ.

వీని నన్నిటిని గలిపి గజ్జిపైన రాయనగును.

2. బీటా నాఫ్తాల్	40 గ్రా.
సల్ఫర్ ఆయింట్‌మెంట్	½ డ్రా.
వాసలీన్	1 ఔ.

వీనిని గలిపి కూడ గజ్జిపై రాయుట కుపయోగింప నగును.

గొంతునొప్పికి గండూషము.

(Gargle for Sorethroat)

అలం (పటిక)	10 గ్రా.
బొరాక్సు (పెలిగారము)	10 గ్రా
పొటాస్ క్లోరస్	10 గ్రా.
టింక్చర్ మిర్	15 మి.
జలము	1 ఔ.

గొంతు బొంగుపోవుట.

అతిమధురము వేళ్లయొక్క పొడి	4 డ్రా.
బాల్సం కొపేబా	3 డ్రా.
తేనె మైనము (తెల్లనిది)	2 డ్రా.

3 గ్రాయినుల మాత్రలుగా జేసి దిన మునకు రెండు లేక మూడు మాత్రలుపయోగించవలయును.

మశూచి (Small Pox)

రెండు దార్లము వినిగర్‌ను, జలములో గలిపి గాని కలుపకుండగగాని, ఉదయమును సాయంత్రమును పుచ్చుకొనుచుండిన యెడల, మశూచి వ్యాపించిన స్థలములందు ఆ వ్యాధి కలుగ కుండ జేయవచ్చునని తెలియుచున్నది.

ఆఘ్రాణించుటకు లవణములు.

(Smelling Salts)

అమ్మోనియా కార్బనస్	1 ఔ.
లైకర్ అమ్మోనియా ఫార్ట్	15 మి.

బెర్గమాట్ ఆయిల్	10 మి.
యుడికొలోన్	30 మి.

పీని నన్నిటిని గలిపి గాజుమూతగల బుడ్డిలో వేసి నిలవ యుంచవలెను.

కొంకుకు వ్యాధి (Syphilis)

(పరిథమగతి యందు)

హైడ్రార్గరై కం క్లోరేటా (గోళీ పవుడరు)	1 గ్రా.

ఒక గ్రాయిను మోతాదులో దినమునకు రెండుసారు లియ్యవలయును.

(లేక)

లైకర్ హైడ్రార్గరై పెర్క్లోర్	1½ ద్రా.
ఆక్వా క్లోరోఫారం	1½ ఔ.

అర ఔన్సు మోతాదులో దినమునకు మూడుసారు లియ్యవలయును.

(ద్వితీయగతి యందు)

గోళీ పవుడరు	4 గ్రా.
పల్విస్ ఇపికాక్ కో	4 గ్రా.

యక్టాన్సిక్లు జన్ (వలసినంత)

నాలుగు మాత్రలుగాజేసి దినమునకు 4 మాత్రల చొ॥ సేవించవలయును.

(తృతీయగతి యందు)

పొటాస్ అయొడైడ్	10 గ్రా.
డనవన్స్ సొల్యూషన్	20 మి.
సిరప్ టిసిపోలియై కో (పెరిడేవిస్ కంపెనిది)	1 ద్రా.
జలము	2 ఔ.

ఒక ఔన్సు మోతాదులో దినమునకు రెండుసారులు భోజనానంతర మియ్యవలయును.

ఎలుకలు (Rats)

ఎలుకలబాధ విశేషముగా నున్నచోట పిప్పర్మింట్ పువ్వుయొక్క పలుకులను ఎలుకలు సంచరించు స్థానములయందు చల్లినయెడల నవి పారిపోవును.

తలవెండ్రుకల వృద్ధికి (Hair Restorer)

టింక్చర్ కెంతారిడీస్	4 ద్రా.
లైకర్ అమ్మోనియా ఫార్ట్	2 ద్రా.
గ్లిసరీన్	4 ద్రా.
జలము	6 ఔ.

తలవెండ్రుకల కుచ్చుళ్ళలో రుద్దుట కుపయోగింపవలయును.

గర్భిణియందు వాంతులు (Vomitting of Pregnancy)

1. ఇన్‌ఫ్లూవిన్ 5 గ్రాయినుల మోతాదులో దినమునకు మూడుసారు లియ్యవలయును.

2.

క్లైనం ఇపికాక్	5 మి.
జలము	10 ద్రా.

రెండు దార్ములమోతాదులో రెండు గంటల కొకసారి యియ్యవలయును.

3. టింక్చర్ అయొడిన్ 4 మి.
జలము 1 ఔ.

రెండు దాఫ్రముల మోతాదులో 3 గంటల కొకసారి యియ్యవలయును.

ఒడలు దురదలు (Itching)

1. సోడియం హైపోసల్ఫ్ యిట్ 4 డ్రా.
గ్లిసరీన్ 2 డ్రా.
జలము 4 డ్రా.

ఒడలున కంతకును రాసి ఒక అర గంట తరువాత శుభ్రముగా స్నానము చేయవలయును.

2. సుమారు 30 గాలనుల వేడినీళ్లలో 1 ఔన్సు పెలిగారపు పొడియును ఒక ఔన్సు సోడా బైకార్బనేటును గలిపి స్నానము చేయవలయును.

3. కార్బాలిక్ ఆసిడ్ 2 డ్రా.
గ్లిసరీన్ 1 డ్రా.
పన్నీరు 8 ఔ.

స్పంజిని యిందులో ముంచి ఒడలున కద్దవలయును.

పంటి నొప్పి (Toothache)

యాలకు అరఖును లింటులో ముంచి పంటిరంధ్రములో నుంచవలయును.

గొంతుయొక్క రేగుదలయందు గొంతులో రాయుటకు (Throat Paint)

ట్యానిక్ ఆసిడ్ 30 గ్రా.
పొటాస్ క్లోరస్ 10 గ్రా.
గ్లిసరీన్ 1 ఔ.

శరీరమునం దచ్చటచ్చటగాని లేక గొంతు భాగమునందుగాని కంతు లేర్పడుట (Scrofula)

1. సిరప్ ఫెర్రియి అయొడైడ్ ఒక దాఫ్రము మోతాదును ఒక ఔన్సు జలములో గలిపి భోజనానంతరము దినమునకు రెండుసారు లియ్యవలయును.

2. పైమంచుతో పాటు మాల్ట్ చేరిన కాడ్‌లివరు అయిల్‌ను గూడ పై ప్రకారమే యియ్యవలెను.

పండ్లపొడి (Tooth Powder)

బోరిక్ ఆసిడ్ 40 గ్రా.
పొటాస్ క్లోరస్ 30 గ్రా.
రెజిన్ గ్వయాక్ 20 గ్రా.
సీమసున్నపు పొడి 1 డ్రా.
మెగ్నీసియం కార్బనస్ 5½ డ్రా.

వీని నన్నిటిని గలిపి బాగుగా నూరవలయును.

జ్వరమునకు మందు.
(Fever Mixture)

పొటాస్ సిట్రిస్ 1 డ్రా.
స్పిరిట్ యీథర్ నైట్రస్ 5 డ్రా.
నిమ్మ షరబతు 5 డ్రా.
లైకర్ అమ్మోనియా ఆసిటేటిస్ 2 ఔ.

ఒక దాగిము మోతాదులో మూడు సంవత్సరముల వయసుగల బిడ్డకు రెండు గంటల కొకసారి యియ్యవలయును. పెద్దవారలకు సంవత్సరమునకు 10 చుక్కలు చొ॥ మోతాదు హెచ్చించవలయును. వయస్కులకు 5 దాగిముల మోతాదులో నియ్యనగును.

గుండెవ్యాధి (Heart Disease)

మూడే ముఖ్య నూత్రిములు.

1. అలసట కలుగకుండ శరీర పరిశ్రిమ చేయవలయును.

2. ఉద్రేకమును బుట్టింపకుండ బలమును గలుగజేయు పదార్థముల భుజింపవలయును.

3. శాంతతతో గూడిన ఉల్లాసమును వహింప వలయును.

తామర (Ringworm)

1. తామర భాగమును సబ్బుతో గడిగి యీ క్రింది మిశ్రితౌషధమును పైన రాయవలయును.

అయొడిన్ 10 గ్రి.
కర్పూర తైలము 1 ఔ.

2. సోడియం హైపోసల్ఫైట్ 1 డ్రా మును 1 ఔన్సు జలములో గలిపి లేపనము చేయవలయును.

3. క్రిసోఫానిక్ ఆసిడ్ 1 డ్రా.
వాసలీన్ 10 డ్రా.

దీనిని పైన రాసిన నుపయోగించ గలము.

4. రస భస్మము 1 డ్రా.
టింక్చర్ అయొడిన్ 1 ఔ.

దీనిని అస్వస్థత భాగమున బ్రిష్‌తో రాయవలయును.

5. బోరిక్ ఆసిడ్ 1 డ్రా.
జలము 8 ఔ.

దీనిని విరివిగా రాయవచ్చును.

మూలశంక (Piles)

1. యక్స్‌ట్రాక్టు హమామలిస్ 2 ఔ.
యక్స్‌ట్రాక్టు హైడ్రాస్టిస్ కెనాడెన్సిస్ 2 ఔ.
టింక్చర్ బెంజాయిన్ కో 2 ఔ.
టింక్చర్ బెలడోనా 4 డ్రా
ఆలివ్ ఆయిల్ 4 ఔ.
కార్బాలిక్ ఆసిడ్ 1 డ్రా.

ఆసన స్థానమున రాయవలయును.

2. బెలడోనా ఆయింట్‌మెంట్ 2 ఔ.
హారతి కర్పూరము 1 డ్రా.

టింక్చర్ క్యాంఫర్ కో 1 డ్రా. విశేష బాధతో గూడిన మూలశంక వ్యాధియం దిది ఉపయోగముగ నుండ గలదు. (పైన రాయుటకు మాత్రమే)

3. ఈవ్యాధిచే బాధనొందువారు సాధు విరేచనకారుల నుపయోగించుచు మల బద్ధము లేకుండ జేసికొనవలయును.

నులిపురుగులు.

(Thread Worms)

బిడ్డలకు 1 మొదలు 3 గ్రెయినుల వరకు శాంటొనినును కొంచెము చక్కెర తో గలిపి రాత్రి పగుండబోవువేళ యిచ్చి ఉదయమున ఒక మోతాదు చిట్లాముదము నియ్యవలయును.

పెద్దవారలకు యిదేరీతిగ రెట్టింపు మోతాదులో నియ్యవలయును.

ఏటికపాములు.

(Round Worms)

(బిడ్డలకు)

శాంటొనిన్ 1 గ్రా. మొ॥ 3 గ్రా.
రసశిస్మము ½ గ్రా. మొ॥ 1½ గ్రా.
వలసినంత చక్కెర.

వీనినన్నిటిని గలిపి రాత్రి పరుండ బోవు ముందర సేవించి ఉదయమునసే ఒక మోతాదు చిట్లాముదము నియ్యవలయును.

పెద్దవారలకు దీనికి రెట్టింపు మోతాదును యిదేప్రకారము యియ్యవలయును.

పొంగువచ్చు ద్రవపదార్థములు (Effervescent Mixtures)

1. 20 గ్రెయినుల పొటాస్ బైకార్బనేటును రెండు ఔన్సుల జలమునందు గలిపి, లోనకు పుచ్చుకొను ముందు 14 గ్రెయినుల సిట్రిక్ ఆసిడ్‌ను కలుపవలయును (కడుపు ఉబ్బరమునకు).

2. 17 గ్రెయినుల సోడా బైకార్బనేటును రెండు ఔన్సుల జలమునందు గలిపి పిమ్మట 10 గ్రెయినుల సిట్రిక్ ఆసిడ్‌ను గలిపి పుచ్చుకొనవలయును. (కడుపు ఉబ్బరమునకు).

3. 2 డ్రాముల సోడా బైకార్బనేట్‌ను 8 ఔన్సుల జలములో గలిపి ఒక బుడ్డిలో నుంచవలయును. 1 డ్రాము టార్టారిక్ ఆసిడ్‌ను 4 ఔన్సుల జలములో గలిపి వేరుబుడ్డిలో నుంచవలయును. 4 డ్రాముల సోడా మిక్చ్చరును 2 డ్రాముల ఆసిడ్ మిక్చ్చరుతో గలిపి పుచ్చుకొనవలయును. జ్వరమునకును, గర్భవతులకు వాంతు లగునపుడును, యియ్యనగును.

లైం వాటరు (Lime Water)

శుభ్రమైన రెండు పైంట్ల చల్లనినీళ్ళలో ఒక అర ఔన్సు కాల్చి యార్చిన సున్నమును గలిపి మూడు గంటల కాలము దానిని నిలువ చేయవలయును. లోనకు గాలి చొరకుండునట్లు మూతను జాగ్రత్తగా నుంచవలయును. దీనిని ప్రతి రెండు దినములకును కొత్తగా జేసికొనుట మంచిది. మోతాదు ఒక ఔన్సు మొదలుకొని మూడు ఔన్సుల వరకును యీయనగును. పిల్లలకు పండ్లు వచ్చునపుడును, విరేచనము లగునపుడును, అజీర్తికిని, కాలరాకును ఉపయోగింపనగును.

ఆల్టరెటివులు (Alteratives)

రక్తమునొక్క స్థితిని మార్చునట్టిగాని, శరీరమునందు కొన్ని ద్రవముల స్రవింపజేయు. మూత్రగ్రంథుల యొక్క, కారిజము యొక్క, పేగుల యొక్క, గతులను మార్చునట్టిగాని, మందులకు ఆల్టరెటివు లని పేరు.

పొటాసియం బ్రోమైడ్	1 డ్రా.
జలము	6 ఔ.

బాగుగా కలిపిన పిమ్మట దినమునకు 3 పర్యాయములు ఒక్కొక్క ఔన్సు చొప్పున నియవలయును. నరములు, మెదడుతో, సంబంధించిన వ్యాధుల కీయనగును.

2. పొటాసియం బ్రోమైడ్	30 గ్రా.
స్పిరిట్ ఈతర్ నైట్రస్	30 మి.
తెల్లని చక్కెర	1 డ్రా.
జలము	1½ ఔ.

బాగుగా కలిపి, ఒకటి రెండు సంవత్సరముల వయసుగల బిడ్డకు రెండు గంటల కొకసారి ఒకడ్రాము చొప్పున నియవలయును. రెండు సంవత్సరముల పిమ్మట రెండు డ్రాములు యీయవచ్చును. పసిపిల్లలకు జ్వరముపైన మగతగలిగి నప్పుడీయవలయును. దీనికే చంటిబిడ్డగుణమని వాడుక గలదు.

3. పొటాసియం అయొడైడ్	1 డ్రా.
జలము	8 ఔ.

బాగుగా కలిపిన పిమ్మట, దినమునకు మూడుసార్లు ఒక్కొక్క ఔన్సు చొప్పున నియవలయును. కొయికువ్యాధి కుపయోగింపనగును.

4. మెగ్నీసియా బైకార్బనస్	15 గ్రా.
ఆయిల్ ఆఫ్ అనిసీడ్	2 మి.
జలము	1½ ఔ.

ఆరుమాసములు మొదలు ఒక సంవత్సరము వరకు వయసుగల బిడ్డకు, కడుపు ఉబ్బరముగా నుండినపుడు ఒకడ్రాము యియ్యవలయును. ఆరుమాసముల లోపు వయసుగల బిడ్డకు అరడ్రాము యియ్యవలయును.

అస్ట్రింజెంట్లు (Astringents)

దేహమునందలి నానాభాగములయందు పనిచేయుటవలన వివిధ అవయవముల నుండి వెలువడు ద్రవపదార్థ పరిమాణములను తగ్గించు ఔషధములు అస్ట్రింజెంట్లు అనబడును. రక్తము స్రవించునపుడు ఆయాస్థానములయం దివి ప్రయోగింపబడిన యెడల చిన్నరక్తనాళములయొక్క మూతులు ముడుచుకొన జేయబడి రక్తస్రావము నిలుపు చేయబడును.

1. ఆలం (పటిక) పొడి	1 డ్రా.
జలము	8 ఔ.

నాలుగుగంటల కొక ఔన్సు చొప్పున నియవలయును. గర్భస్రావమునకు, అతిస్రావమునకు, దీర్ఘవిరేచన వ్యాధికి, ఉపయోగింపనగును. కురుపులు కలిగినపుడును ఉపయోగింపనగును.

2. నీటితోగలిసిన సల్ఫ్యూరిక్ ఆసిడ్ (డైల్యూట్)	2 డ్రా.
టింక్చర్ ఆఫ్ జింజర్	1 డ్రా.
జలము	8 ఔ.

నాలుగుగంటల కొకఔన్సు చొప్పున నియవలయును. గర్భస్రావమునకును శ్వాసకోశములనుండి రక్తమువచ్చుటకును, అజీర్తికిని, యియ్యనగును. ఈమందు పుచ్చుకొనినపిమ్మట నీటితో పుక్కిలించి ఉమ్మివెయ్యవలయును.

3. ఆసిటేట్ ఆఫ్ లెడ్	3 గ్రా.
టింక్చర్ ఆఫ్ ఓపియం	5 మి.
జలము	1½ ఔ.

ప్రతి మూడు గంటలకుగాని నాలుగు గంటలకుగాని పుచ్చుకొనవలయును. శ్వాసకోశములనుండిగాని, పేగులనుండిగాని, రక్తము స్రవించుట కీయనగును.

4. నీటితోగలిసిన సల్ఫ్యూరిక్ ఆసిడ్ (డైల్యూట్)	25 మి.
టింక్చర్ ఆఫ్ ఓపియం	8 మి.
జలము	1½ ఔ.

దినమునకు మూడు పర్యాయము లీయవలయును. శ్వాసకోశములనుండియు, అన్నకోశమునుండియు, రక్తము వచ్చినప్పు డీయనగును. అజీర్తివిరేచనములకును కాలరాయంమును పనికివచ్చును. ఆరుమాసముల బిడ్డకు అరదార్మము యీయనగును. ఒక్కొక్కదార్మము మంచునంచు సుమారు ఒకచుక్క టింక్చర్ ఓపియం ఉండును. బిడ్డయొక్క వయస్సునుబట్టి సంవత్సరమున కొకదార్మము చొ॥ యీమంచును యియ్యవచ్చును. ఓపియం కలిసియున్న పైమంచును బిడ్డలకు బహుజాగ్రత్తతో నీయవలసియుండును. నాలుగు గంటలకంటె నెక్కువ తరుచుగ నీమంచును యియ్యగూడదు.

5. గాలిక్ ఆసిడ్	5 గ్రా.
జలము	2 ఔ.

దినమునకు మూడుసారు లీయవలయును. శ్వాసకోశములనుండిగాని అన్నకోశమునుండిగాని రక్తము వచ్చుటయందును, స్కర్వీయందును, అజీర్తియందును, అజీర్తి విరేచనములయందును, అతివిరేచనములయందును, యీమందు నీయనగును.

6. అసిటేట్ ఆఫ్ లెడ్	3 గ్రా.
యక్స్ట్రాక్టు ఆఫ్ ఓపియం	¼ గ్రా.

బాగుగ కలిపి మాత్రగా జేయవలయును. ఒక్కొక్క మాత్ర చొప్పున దినమునకు మూడుసార్లు పుచ్చుకొనవలయును. రక్తస్రావమున కుపయోగించును. అజీర్తి విరేచనములయందును, అతి విరేచనములయందును, ఉపయోగించును,

7. పల్విస్ కేటా ఆరొమేటిక్ కం ఓపియం	5 గ్రా.
సోడా బైకార్బనస్	1 గ్రా.
అలం (పటిక) పొడి	1 గ్రా.

పవుడరుగా చేయ వలయును. విరేచనములయందు ప్రతిరాత్రియును, అవసరమయితే ఉదయమునను రాత్రియుంగూడ, ఒకపవుడరు పుచ్చుకొనవలయును. అతివిరేచనముల యందును, బిడ్డలకు అజీర్తివిరేచనముల యందును, ఉపయోగింపనగును,

1½ సం॥ మొదలు 2 సం॥ వరకును వయసుగలిగిన బిడ్డకు 5 గ్రెయినులు పల్విస్ క్వేటా ఆరొమేటిక్ కం ఓపియం యివ్వవచ్చును. ఇందులో ఓపియం ⅛ గ్రెయిను ఉండును. ఒక సంవత్సరము వయసునం దిందులో సగము యివ్వవల యును. ఆరుమాసముల వయసునం దిందులో నాలవవంతు యివ్వనగును.

డయూరిటిక్సు; డయఫారిటిక్సు — (Diuretics; Diaphoretics)

మూత్రగ్రంథులపైనయును, మూత్రకోశములపైనయును పనిచేయుటవలన మూత్రమును వృద్ధిపరచునట్టి మందులకు డయూరిటిక్సు అని పేరు. ఈమందులలోనే విశేషము చర్మభాగములయందు పనిచేసి చెమటను అధికపరచు గుణమును గలిగి యుండుటచే, డయఫారిటిక్సు అనియు పిలువబడును.

1. పొటాస్ నైట్రిస్	1 డ్రా.
స్పిరిట్ ఈతర్ నైట్రిస్	3 డ్రా.
జలము	8 ఔ.

నాలుగు గంటల కొకసారి ఒక్కొక ఔన్సు చొప్పున నియవలయును. జ్వర మునందును, మూత్రమును వృద్ధిపరచుటకును, యివ్వనగును.

2. పొటాసిస్ నైట్రిస్	40 గ్రి.
స్పిరిట్ ఈతర్ నైట్రిస్	2 డ్రా.
వైన్ ఆఫ్ కాల్చికం	3 డ్రా.
జలము	8 ఔ.

దినమునకు మూడు పర్యాయములు ఒక్కొక ఔన్సు చొప్పున నియవలయును. కీళ్ళనొప్పులయం దీయనగును.

3. పొటాస్ నైట్రిస్	40 గ్రి.
స్పిరిట్ ఈతర్ నైట్రిస్	2 డ్రా.
టింక్చర్ ఆఫ్ కంతారిడీస్	2 డ్రా.
జలము	8 ఔ.

కాలరాయందు మూత్రము బంధించినప్పుడు మూడు గంటలకొక ఔన్సు చొప్పున నియనగును.

కఫహరులు – (Expectorants)

శ్వాసకోశములకు బోవు వాయుమార్గములయందును, కొంతవరకు దేహమంతటను, బనిచేయుటవలన, దగ్గు, ఊబ్బసము మొదలగు శ్వాసవ్యాధులలో శ్వాసకోశములయందును శ్వాసకోశములకు సంబంధించిన క్రొత్తులయందును సంచితమగు దర్వపదార్థములను వెలిబుచ్చుటకు ఉపయోగించు మందులు యెక్స్పెక్టోరెంట్లు (కఫహరులు) అనబడును.

1. స్పిరిట్సు అమ్మోనియా ఆరోమేటిక్	2 డ్రా.
స్పిరిట్ ఈథర్ నైట్రిస్	4 డ్రా.
టింక్చర్ జింజిబ్రిస్	1 డ్రా.
జలము	6 ఔ.

రెండు గంటలు లేక మూడుగంటల కొకపర్యాయము ఒక్కొక ఔన్సు చొప్పున సీయవలయును. ఊబ్బసపుదగ్గు యొక్క ఉగ్రస్థితియం దీయనగును.

2. క్యాంఫర్	1 గ్రా.
ఇపికాక్ పవుడరు	3 గ్రా.

కొంచెము బిగురుతో కలిపి మాత్రగా జేయవలయును. ఊబ్బసమునందు రెండు గంటల కొకమాత్రి పుచ్చుకొనవచ్చును.

3. మెగ్నీసియా కార్బనస్	25 గ్రా.
పెప్పర్మింటు ఆయిల్	2 మి.
జలము	1 ఔ.

ఒకటి రెండు సంవత్సరముల వయసుగల బిడ్డకు కోరింత దగ్గునందు దినమునకు మూడు లేక నాలుగు పర్యాయములు ఒకడ్రాము చొప్పున సీయవచ్చును. మందు వాడుటకు ముందుగా బుడ్డిని కదలించవలయును.

బలవర్ధ కౌషధములు (Tonics)

శరీరము, శోషింపజేయు వ్యాధులచే బీడింపబడిన పిమ్మట, స్వస్థావస్థయందు బలమునందుట కీయదగిన ఔషధములకు బలవర్ధ కౌషధములు (Tonics) అనిపేరు. ఇవి శరీరమునందు ఉద్రేకమును బుట్టించక సెమ్మదిగా బనిచేయును. లోహసంబంధ

మగు బలవర్ధకౌషధములు రక్తమునందలి లోహ సంబంధమగు లోపమును బూర్తి చేయును.

1. క్వినిన్ సల్ఫేట్	20 గ్రా.
షెర్రీ వైన్	2 ఔ.
జలము	8 ఔ.

బాగుగ గలిపి, ఒక ఔన్సు చొప్పున దినమునకు మూడుసారు లీయవలయును.

2. క్వినిన్ సల్ఫేట్	24 గ్రా.
నిమ్మరసము (నిమ్మకాయలనుండి అప్పుడు తీసినది)	2 ద్రా.
జలము	8 ఔ.

బాగుగ గలిపి, ఒక ఔన్సుచొప్పున దినమునకు మూడుసారు లీయవలయును.

3. ఫెర్రయి యెట్ క్వినిన్ సిట్రస్	40 గ్రా.
జలము	8 ఔ.

బాగుగాకలిపి, మూడు లేక నాలుగు గంటలకు ఒక ఔన్సు చొప్పున పుచ్చు కొనవలయును. ఈమందు పుచ్చుకొనిన పిమ్మట నోరు కడుగుకొనవలయును. లోహ సంబంధమగు ఔషధములన్నియు విశేచనమునకు నలుపురంగును పుట్టించును.

4. టింక్చర్ ఫెర్రయి పెర్‌క్లోర్	2 ద్రా,
జలము	8 ఔ.

ఒకొక ఔన్సు చొప్పున దినమునకు మూడుసార్లు పుచ్చుకొనవలయును. పాండు రోగమునందును నీరసవ్యాధి యందును యీయనగును. మందుపుచ్చుకొనిన పిమ్మట నోరు కడుగుకొనవలయును.

5. క్వినిన్ సల్ఫేట్	24 గ్రా.
ఫెర్రయి సల్ఫేట్	24 గ్రా.
మెగ్నీసియా సల్ఫేట్	1 ఔ.
డైల్యూట్ సల్ఫూరిక్ ఆసిడ్ (నీటితో గలిసిన)	2 ద్రా.
జలము	12 ఔ.

కూడాదుకు ఒక ఔన్సు చొప్పున దినమునకు మూడుసార్లు యీయవలయును.

6. సల్ఫేట్ ఆఫ్ ఐరన్	9 గ్రా.
క్వినిన్ సల్ఫేట్	12 గ్రా.
డైల్యూట్ సల్ఫూరిక్ ఆసిడ్	1 డ్రా.
సల్ఫేట్ ఆఫ్ సోడా	1 ఔ.
తెల్లని చక్కెర	2 డ్రా.
జలము	12 ఔ.

ఒక ఔన్సు చొప్పున దినమునకు రెండు లేక మూడుసార్లు పుచ్చుకొనవలయును. విరేచన బద్ధముతో గూడినట్టియు నొప్పితో గూడినట్టియు బుతుస్రావమునకు యీయనగును. కొరిజ ప్లీహవ్యాధులయందు బలవర్ధకౌషధముగ నియవచ్చును.

కుష్ఠవ్యాధి (Leprosy)

పాల్ మొగ్రా ఆయిల్‌ను వ్యాధి ఆవరించిన స్థలమునందు దినమునకు 20 నిమిషముల కాలము రుద్దవలయును; ఈమందునకే ఓలియం గైనొకార్డి అనుపేరు కూడ కలదు. దీనినే 10 మినిములమోతాదులో పాలలోగలిపి, దినమునకు మూడుసారులు లోన కీయవలయును. మోతాదును రెండుదాస్రములవరకు క్రమముగా హెచ్చింప నగును. ఈ చికిత్స 6 లేక 7 సంవత్సరములవరకు చేయవలసియుండును.

గవదలు (Mumps)

సాధునిరేచనకారిగ పనిచేయుటకు మొదటగా చిట్లాముదము నియ్యవలయును. పిమ్మట యీ క్రింది మందు నియ్యవలయును.

పొటాసియం బ్రోమైడ్	20 గ్రా.
ఫెనాసిటిన్	8 గ్రా.
కెఫీన్ సిట్రస్	2 గ్రా.

వీని నన్నిటిని గలిపి 4 మోతాదులుగ జేయవలయును. 8 లేక 10 సంవత్సరములు వయసుగల బిడ్డకు, మొదటిమోతాదును యిచ్చినపిమ్మట, రెండవమోతాదును 4 గంటలతరువాతయును, మూడవ మోతాదును 6 గంటల అనంతరమును, యియ్యవలయును. పెద్దవారల కైనయెడల ఆరగంట కొక మోతాదు చొ॥ 4 మోతాదుల

నియ్యవలయును. పిమ్మట నొప్పి పోవువరకును రెండుగంటల కొక మోతాదు నియ్యవలయును.

వాపుదలభాగముల వేడి కాపడములను గాచవలయును. వ్యాధికాలమందు తేలికగ జీర్ణమగు పదార్థములను మాత్రమే పుచ్చుకొనవలయును. పాలను, రొట్టెను పుచ్చుకొనవచ్చును. వాపుదల పోవువరకును నమలుటను మానివేయవలయును.

గోరుచుట్టు — (Whitlow)

ప్రారంభమునందు బలమగు విరేచనకారి నియ్యవలయును. అస్వస్థతభాగమునకు రెండుగంటల కొకసారి వేడి కాపడముల నిచ్చి, చేతిని యెత్తిపెట్టు స్థితిలో నుంచవలయును. చీము మొదలగు చెడుపదార్థములను తెలిబుచ్చుటకుగాను సామాన్యముగ శస్త్రము అవసరమగును. ఇంచుమించుగురించి అశ్రద్ధజేసినయెడల, ఒకప్పుడు వ్రేలునకును, మరియొకప్పుడు ప్రాణమునకు గూడ, అపాయము కలుగవచ్చును. రోగికి కర్కిమమైన ఆహారము నిచ్చుచు, అవసరమైన యెడల బలవర్ధకౌషధములగూడ నియ్యనగును.

మూత్రకృచ్ఛ్రము — (Stone in the Bladder)

మూత్రకృచ్ఛ్రి సంబంధమగు తెర కలిగినపుడు బాధ కుపశాంతిని గలుగ జేయవలయును. రోగిని వేడినీళ్ళతొట్టెలో గూర్చుండబెట్టి, 25 గ్రెయినుల క్లోరల్ హైడ్రిస్ను యియ్యవలయును. బాధ తగ్గని యెడల. 8 గంటలకు మరల నియ్యవలయును. నడుముపైన వేడికాపడములను గాచవలయును. మలబంధ ముండిన యెడల, విరేచనకారి నియ్యవలయును. బార్లే నీళ్ళను విశేషముగ ద్రాగవలయును.

ఎరుపు మూత్రికృచ్ఛ్రి ముండినయెడల, శాకసంబంధమగు ఆహారములను మాత్రమే భుజింపవలయును. 10 గ్రెయినుల పొటాస్ బైకార్బనస్ను ఒక ఔన్సు జలములో గలుపుచు, దినమునకు మూడుపర్యాయములు పుచ్చుకొనవలయును. విరేచనకారి నప్పు డప్పుడు ఉపయోగించు చుండ వలయును. పైపరజీన్ (Piperazine) అను ఔషధము మిగుల ఉపయోగము. దీనియొక్క మోతాదు 4 గ్రెయినులు మొదలు 10 గ్రెయినుల వరకు అయియున్నది.

తెలంపు మూత్రకృచ్ఛ్రిమునందు, డైల్యూట్ (నీటితో గలిసిన) నైట్రిక్ ఆసిడ్ 20 మినిమును నాలుగు ఔన్సుల జలములో గలిపి యియ్యవలయును. క్వినిన్ను బలవర్ధకౌషధముగ నియ్యనగును.

మూత్రకృచ్ఛ్రములయొక్క– అన్ని తరగతులయందును మంచినీళ్ళ నెక్కువగ త్రాగవలయును. ఒకటంబరు ఉడుకునీళ్ళను, ఉదయమునను, మధ్యాహ్నమునను, సాయంకాలమునను, త్రాగుచుండవలయును. భోజనమును ద్వరితముగ జేయవలసి యుండును. విస్తారము సేపు పరుండియుండకూడదు. అట్లు చేసినయెడల, మూత్ర కృచ్ఛ్ర మేర్పడుట కనువు ఎక్కువగును. వేడినీళ్ళస్నానములు, మొరటు తువ్వాళ్లతో నెక్కువగ దుడుచుకొనుట, ఫ్లానల్ దుస్తులు, నిస్త్రాణను గలుగజేయని శరీరసాధకము, అవసరములయి యున్నవి.

వాంతులు (జీర్ణకోశ సంబంధమగు) – (Vomitting-Gastric)

బిస్మత్ సబ్‌నైట్రేట్‌నుగాని, బిస్మత్ కార్బనేట్‌గాని, 10 గ్రెయినుల మోతాదులో 4 గంటల కొకసారి యియ్యవలయును.

వాంతులతోగూడ, తలనొప్పి, జ్వరత, ఒడలంతయు నొప్పి, యుండియుండిన యెడల ఒక్కొక మోతాదునందు 5 గ్రెయినుల డోవర్సు పొడరునుగూడ గలిపినయెడల మంత్రమువలె పనిచేయును.

డోవర్సు పొడరులో నల్లమందు ఉండును గనుక, బిడ్డలకును, కొందరి వయస్కులకునుగూడ, యీ పొడరు శరీరతత్వమునకు సరిపడక పోవచ్చునుగాన, దీనిని మానివేసి ఒక్కొక మోతాదునందు మెగ్నీసియం కార్బనేట్ 10 గ్రెయినులను గలుపనగును.

అతిసారవిరేచనములు (దీర్ఘవ్యాపితమగు) – (Diarrhoea-Chronic)

యాక్స్‌ట్రాక్టు బేలి లిక్విడ్	4 డ్రా.
స్పిరిట్స్ క్లోరోఫారం	20 మి.
జలము	4 ఔ.

6 గంటల కొక ఔన్సు చొ॥ యియ్యవలెను.

వీర్యనష్టము – (Spermatorrhea)

1. యాక్స్‌ట్రాక్టు డామియానా లిక్విడ్	1½ డ్రా.
టింక్చర్ జింజిబ్రస్	20 మి.
కొంచెము చక్కెర	
జలము	3 ఔ.

ఒక్కొక ఔన్సు మోతాదులో దినమునకు మూడుసారు లియ్యవలయును.

2. యక్ట్రాక్టిక్టు డామియానా సాలిడ్ను 2 గ్రెయినుల మాత్రలనుజేసి దినమునకు రెండు మాత్రల చొ॥ సేవింపవలయును.

3. రోగి సంతోషముగ నుండవలయును. గట్టిపాన్పులపై బరుండవలయును వెల్లికిల పరుండరాదు. చల్లని నీటితో శిరస్నానము చేయనగును.

పాముకాటు – (Snake Bite)

పాముకాటునకు వెంటనే చికిత్సచేయవలయును. లేనిచో లాభ ముండదు. కాటునకు సమీపమున, అనగా కాటునకు కొంచెముగా పైయెత్తున, గట్టిగా కట్టును కట్టి పదునైన చిన్నకత్తిని దీపముపైన గాచి, యీ కత్తితో కాటుస్థానమున + గుర్తు రూపమున గీరవలయును. ఇట్లు గీరుట మూలమున వచ్చిన రక్తమును వీలైనంతవరకు పిండివేసి, ఆగాయమునందు కొంచెము పొటాస్ పర్మాంగనేట్ పొడిని చొప్పించి దానిని బాగుగా గాయములోనికి రుద్దవలయును.

రోగికి మగత గలుగుచుండిన యెడల 10 చుక్కల లిక్కర్ అమ్మోనియాను ఒక ఔన్సు జలములో వేసి యియ్య వలయును. అవసరమని తోచినయెడల యీ మందును మరల యిచ్చుచుండవలయును.

తేలుకాటు – (Scorpion Sting)

వినిగర్ను కాటుపైన గట్టిగా రుద్దవలయును.

నొప్పి నయము కానియెడల, పటికను కొవ్వొత్తి దీపముపైన కరగించి, దానిని వెంటనే కుట్టిన స్థానమున ఆద్దవలయును,

కుట్టిన వెంటనే చల్లనిజలమును తాగినయెడల బాధ వ్యాపింపకుండ నుండునని చెప్పుదురు.

పులిపిరి కాయలు – (Warts)

స్వచ్ఛమైన నైట్రిక్ ఆసిడ్ను సూత్రముగా పులిపిరికాయలపై నద్దవలయును.

అనుక్రమణిక 1.

ఏ ఔషధయోగమునందైనను జలము 4 ఔన్సులు అని వ్రాసియుండిన యెడల మిశ్రితౌషధమంతయు 4 ఔన్సులు అగువరకును జలములు గలుపవలయునని తెలిసికొనవలయును. ఇటులనే యిట్టి ప్రతి విషయమునందును గ్రహింపనగును.

ఇన్‌ఫ్యూజన్ సార్సా అనగా సుగంధిపాల కషాయము.

ఇన్‌ఫ్యూజన్ డిజిటాలిస్ అనగా డిజిటాలిస్ ఆకులతో జేసినకషాయము. దీనికి బదులుగా టింక్చరు డిజిటాలిస్‌ను మోతాదు ఒకటికి 5 మినిమ్‌ుల చొ॥ గలిపి తక్కినభాగమును జలమును గలుపుకొనవచ్చును.

ఇన్‌ఫ్యూజన్ బక్కు, ఇన్‌ఫ్యూజన్ సెనిగా, ఇన్‌ఫ్యూజన్ సెన్నా, ఇన్‌ఫ్యూజన్ జన్షన్ - వీటియన్నిటి విషయములలోను ఆయా కషాయములు సందర్భపడినపుడు ఆయా టింక్చర్లను మోతాదు ననుసరించి సూక్ష్ముగా గలిపి, తక్కినభాగమునకు జలమును గలుపవలయును. మోతాదు ఒకటికి టింక్చర్లు కొన్ని మినిములలో మాత్రమే ఉండునని గ్రహింపవలయును.

ఆక్వా క్లోరోఫారమునకు బదులుగా ప్రతిఔన్సు మిశ్రితౌషధమునకు 10 మి. స్పిరిట్స్ క్లోరోఫారమును గలుపుకొని తక్కినది జలమును గలుపుకొననగును.

స్పిరిట్స్ క్యాంఫర్, తూనికప్రకారము 1 భాగ. ఆల్కహాలును, 1 భాగము హారతకర్పూరమును గలిపినయెడల స్పిరిట్స్ క్యాంఫర్ అగును.

ఆక్వా క్యాంఫర్ కావలసి వచ్చినపుడు ప్రతిఔన్సు మిశ్రితౌషధమునకును 2 లేక 3 మినిముల స్పిరిట్స్ క్యాంఫరును గలుపుకొని తక్కినది జలమును గలుపుకొనగును.

ఆక్వా అసితి కావలసివచ్చినపుడు యిందు సంబంధమగు చమురును, అనగా ఓలియం అసితిని, మిశ్రితౌషధమునకంతకును 1 లేక 2 చుక్కలను గలిపిన చాలును.

మిస్టూరా సెన్నాలో సందర్భపడినపుడు రెండవ పక్షముగా టింక్చర్ సెన్నాలోను ఉపయోగింపవచ్చును గాని టింక్చర్ యొక్క మోతాదు ½ భాగము మొదలు 1 భాగమువరకు మాత్రమే అయియున్న సంగతిని గమనింపవలయును.

ఆక్వా మెంతా పిప్‌ను ఉపయోగింపవలసి వచ్చినపుడు మిశ్రితౌషధమునం దంతను 3 లేక 4 చుక్కలు పెప్పర్‌మింట్ ఆయిల్‌ను ఉపయోగింపవచ్చును.

సిరప్ ఆరంటీ సందర్భపడనపుడు మోతాదు ఒకటికి 5 మి. చొప్పున టింక్చర్ ఆరంటీని గలిపి, కొంచెము చక్కరనుగూడ మిశ్రితము చేసి, తక్కినది జలభాగమును గలుపనగును.

ఆసిడ్ సల్ఫూరిక్ డైల్యూట్‌ను జేయుటకు గాను, 4 దామ్ముల సల్ఫూరిక్ ఆసిడ్‌ను 40 దామ్ముల జలములో నెమ్మదిగా గలుపుము, చల్లారిన పిమ్మట మరి $8\frac{1}{2}$ దామ్ముల జలమును మరల గలుపవలయును.

ఆసిడ్ నైట్రిక్ హైడ్రోక్లోర్ డైల్యూట్‌ను తయారు చేయుటకుగాను, 3 భాగములు నైట్రిక్ ఆసిడ్, 4 భాగములు హైడ్రోక్లోరిక్ ఆసిడ్, జలము 25 భాగములు, వీని నన్నిటిని గలిపి నిలువ యుంచుకొనవలయును.

లైకర్ అమ్మోనియా ఆసిటేటిస్ (డైల్యూట్) ను యీక్రిందిప్రకారము తయారు చేయవలయును.

1 ఔన్సు అమ్మోనియా కార్బనస్‌ను 10 ఔన్సుల జలములో గలిపి, "రెడ్" లిట్మస్ కాగిదమును దీనిలో ముంచినయెడల "బ్లూ" కాకుండు నంతవరకును, బ్లూలిట్మస్ కాగిదమును దీనిలో ముంచినయెడల యెరుపు కాకుండు నంతవరకును దీనియంచు ఆసిటిక్ ఆసిడ్‌ను గలిపి, పిమ్మట నిదియొక పైంటు అగు నంతవరకును జలమును గలిపి, ఆపపచ్చ సీసాలో నిలువచేయవలయును. ఆసిటిక్ ఆసిడ్‌ను ఆవసరమైన దానికంటె నెక్కువ గలుపకుండ జాగ్రత్తను బుచ్చుకొనవలయును. దీనియొక్క మోతాదు 2 దామ్ములు మొదలు 6 దామ్ములవరకు అయియున్నది.

ఆసిడ్ నైట్రిక్ డైల్యూట్ అనగా 10 దామ్ముల జలములో 1 దామ్ము నైట్రిక్ ఆసిడ్ గలిసినట్టిది. దీనియొక్క మోతాదు 10 మి. మొదలు 30 మి. వఱకును అయియున్నది.

అనుక్రమణిక 2.

ఈగ్రంథమునందు తెలుగున వ్రాయబడిన ఆంగ్లేయౌషధములయొక్క-పేర్లు చదువరుల ఉపయోగమునకై ఆంగ్లభాషయం దీక్రింద వివరింపబడినవి.

అ

అతిమధురము (Liquorice)
అమ్మోనియా అయొడైడ్ (Ammonia Iodide)
అమ్మోనియా కార్బనస్ (Ammonia Carbonas)
అమ్మోనియం క్లోరైడ్ (Ammonium Chloride)
అమ్మోనియా ఫాస్ఫస్ (Ammonia Phosphas)
అమ్మోనియం బ్రోమైడ్ (Ammonium Bromide)
అమ్మోనియా సాలిసైలస్ (Ammonia Salicylas)
అయొడిన్ (Iodine)
అలాయిన్ (Aloin)
అవిసినూనె (Linseed Oil)
అక్వా అనిథి (Aqua Anethi)
అక్వా క్యాంఫర్ (Aqua Camphor)
అక్వా క్లోరోఫారం (Aqua Chloroform)
అక్వా మెంథా పిప్ (Aqua Menth. Pip)
అయిల్ ఆఫ్ అనిసీడ్ Oil of Aniseed)
అరిస్టాల్ (Aristol)
ఆర్సెనిక్ అయొడైడ్ (Arsenic Iodide)
ఆలం (పటిక) (Alum)
ఆలివ్ అయిల్ (Olive Oil)
ఆలెట్రిస్ కార్డియల్ (Aletris Cordial
ఆల్కహాల్ (Alcohol)
ఆసిటేట్ ఆఫ్ లెడ్ (Acetate of Lead)
ఆసిడ్ ఆర్సినియస్ (Acid Arsenious)
ఆసిడ్ నైట్రోహైడ్రోక్లోర్ డిల్ [Acid Nitro Hydrochlor Dil]
ఆసిడ్ ఫాస్ఫారిక్ డైల్యూట్ [Acid Phosphoric Dil.]
ఆసిడ్ సల్ఫూరిక్ (Acid Sulphuric)
ఆసిడ్ సాలిసిలిస్ (Acid Salicylic)
ఆసిడ్ హైడ్రోక్లోరిక్ డైల్యూట్ [Acid Hydrochlor Dil.]
అంగ్యుయెంటం బెలడోనా (Ung. Belladonna
అంగ్యుయెంటం హైడ్రార్జ్ రూబ్రి (Ung. Hydr. Iodide Rubri
ఆంటిమొని టార్టరేట్ (Antimony Tartarate]

ఇ

ఇన్‌గ్లూవిన్ (Ingluvin)

ఇన్‌ఫ్యూజన్ జన్షన్ కో(Inf. Gentian Co.]
,, బుక్కు— ,, Buchu)
,, సార్సా ,, Sarsa)
,, సెన్నా ,, Senna)
,, సెనిగా ,, Senega)
ఇక్థీయాల్ (Ichthyol)

ఓ

ఓలియం క్యూబెబ్ (Oleum Cubeb)
,, గైనోకార్డి ,, Gynocarde
,, శాంటల్ ఫ్లేవి ,, Santal Flavi)
,, సినేపిస్ ,, Sinapis)
క్రయిసార్బయిన్ (Chrysarobine)
కార్బాలిక్ ఆసిడ్ (Carbolic Acid)
కాల్సియం సల్ఫయిడ్ (Calcium Sulphide)
క్రియసోట్ (Creasote)
క్రైసోఫానిక్ ఆసిడ్ Chrysophonic Acid)
క్రీం ఆఫ్ టార్టార్ (Cream of Tartar)
క్రీం ఆఫ్ మాల్ట్ అండ్ కాడ్ లివర్ ఆయిల్ విత్ క్రియసోట్ అండ్ హైపోఫాస్ఫయిట్స్ (Cream of Malt and Cod liver Oil with Creasote and Hypo-phosphites)
క్వినిన్ బ్రోమైడ్ (Quinine Bromide)
,, సల్ఫేట్ ,, Sulphate)
,, మ్యూరియస్ ,, Murias)
,, హైడ్రోక్లోర్ ,, Hydrochlor)
కెఫీన్ సిట్రస్ (Caffine Citras)
కయొలిన్ (Kaolin)
కొడీనా ఫాస్ఫస్ (Codeina Phosphas)
క్లోరల్ హైడ్రస్ (Chloral Hydras)

గ

గం అకేసియా (Gum Acacia)
గ్యాలిక్ ఆసిడ్ (Gallic Acid)
గ్వయిషల్ కార్బనస్ (Guiacol Carbonas)
గ్లిసరీన్ (Glycerine)
గ్రే పౌడర్ (Grey Powder)
గ్లైకొథైమొలైన్ (Glycothymoline)

జ

జింక్ ఆక్సైడ్ (Zinc Oxide)
,, పర్మాంగనేట్ ,, Permanganate
,, బ్రోమైడ్ ,, Bromide
,, వెలీరియేనస్ ,, Valerianus
,, సల్ఫేట్ ,, Sulphate

ట

టర్పన్‌టీన్ (Turpentine)
టార్టారిక్ ఆసిడ్ (Tartaric Acid)
ట్యానిక్ ఆసిడ్ (Tannic Acid)
టింక్చర్ అయొడిన్ (Tincture Iodine)
,, అసాఫటిడా ,, Asafetidae)
,, ఆకొనైట్ ,, Aconite)
,, ఆరంటీ ,, Aurantii)
,, ఆర్నికో ,, Arnico)
,, ఓపియం ,, Opium)
,, కన్వలేరియామజలిస్ ,, Convall majalis]
,, కలంబా ,, Calumba)
,, కాప్సికం ,, Capsicum)

,, కార్డమం కో ,, CardamomCo.]
,, క్యాంఫర్ కో ,, Camphor Co.]
,, కెంతారిడిస్ Tincture Cantharidis)
,, క్లోరోఫారం కో ,, Chloroform Co.)
,, గ్వయకై అమ్మోనియేటా ,, Guaiaci Ammon.]
,, గ్వయిషం ,, Guaiaci)
,, జన్ కో ,, Gentian Co]
,, జింజిబ్రిస్ ,, Zingibras)
,, జెల్సీమియం ,, Gelsimium)
,, డిజిటాలిస్ ,, Digitalis)
,, నక్సువామికా ,, Nux Vomica)
,, పొడాఫైలిన్ అమ్మోనియేటా ,, Podoph Ammon)
,, బెలడోనా ,, Belladonna)
,, బెంజాయిన్ కో ,, Benzoin Co)
,, మిర్ ,, Myrrh)
,, రీయై కో ,, Rhei Co)
,, లావండ్యూలా కో ,, Lavandulae Co]
,, లూబేలియా యీతర్ ,, Lobel. Ether]
,, వెలీరియన్ అమ్మోనియేటా ,, Valer. Ammon.)
,, సిల్లా ,, Scillae)
,, సింకోనా ,, Cinchona)
,, స్ట్రోఫాంతస్ ,, Strophanthus)
,, హమామలిస్ ,, Hamamelis)
,, హయోసామి ,, Haoscyami)

డ

డనవన్స్ సొల్యూషన్ (Donovan's Solution]
డోవర్స్ పౌడర్ (Dover's Powder) or లేక (పల్విస్ ఇపికాక్ కో) (Pulv. Ipecac Co.]

త

థియోకాల్ (Theocol)
థియోసిన్ సోడా ఆసిటేట్ (Theocin Soda Acetate]
థైమాల్ (Thymol)

ద

దాల్చిని అరఖు (Cinnamon Oil)

న

నైట్రిక్ ఆసిడ్ (Nitric Acid)

ప

పన్నీరు (Rose Water)
పల్విస్ ఇపికాక్ (Pulv. Ipecac)
,, క్రేటా అరోమేటిక్ ,, Creta Arom.]
,, ,, కం ఓపియం ,, ,, Cum Opium]
,, జాలప్ కో ,, Jalap Co.]
,, ట్రాగకాంత్ ,, Tragacanth)
,, డిజిటాలస్ ,, Digitalis)
,, రీయై ,, (Rheii)
,, సిల్లే ,, Scillae)
పర్‌క్లోరీడ్ ఆఫ్ మర్క్యురీ (Perchl. of Mercury]

పారఫిన్ ఆయింట్‌మెంట్ (Paraffin Ointment)
పిల్యూలా ఆలోజ్ } Pil. Aloes et
యెట్ అసాఫటిడా } Asafetidae
పిల్యూలా ప్లంబి కం ఓపియం (Pil. Plumbi cum Opium)
పెట్రోలియం (Petroleum)
పెప్సిన్ వైన్ (Pepsin Wine)
ఫెనాసిటిన్ (Phenacetin)
పెప్పర్‌మింట్ ఆయిల్ (Pepperm. Oil)
ఫెర్రయి ఆర్సనస్ (Ferri Arsenas)
,, యెట్ అమ్మోనియా సిట్రస్ (Ferri et Ammon. Citras)
,, యెట్ క్వినిన్ సిట్రస్ ,, Quin. Citras)
,, బ్రోమైడ్ ,, Bromide)
,, సల్ఫేట్ ,, Sulphate)
ఫ్లెక్సిబిల్ కలోడియం (Flex. Collodium)
పొటాస్ అయొడైడ్ (Potass Iodide)
,, అసిటస్ ,, Acetas)
,, క్లోరస్ ,, Chloras)
,, నైట్రస్ ,, Nitras)
,, పర్మాంగనస్ ,, Permanganas)
,, బైకార్బనస్ ,, Bicarbonas)
,, బ్రోమైడ్ ,, Bromide)
,, సిట్రస్ ,, Citras)
పొడాఫైలం రెజిన్ (Podoph. Resin)

బ

బాల్సం కోపేబా (Balsam Copaiba)
,, పెరూవియాని ,, (Peruviani)
బిస్మత్ కార్బనస్ (Bismuth Carbonas)
,, సబ్‌నైట్రస్ ,, Subnitras)
,, సాలిసైలస్ ,, Salicylas)
బీటా నాఫ్తాల్ (Beta Naphthal)
బెర్గమాట్ ఆయిల్ (Bergamot Oil)
బెలడోనా ఆయింట్‌మెంట్ (Belladonna Ointment)
బొరాక్సు (కెలిగారము) (Borax)
బోరిక్ ఆయింట్‌మెంట్ (Boric Ointment)
,, ఆసిడ్ (Boric Acid)

మ

మాల్టీన్ అండ్ కాడ్ లివరు ఆయిల్ [Maltine & Cod liver Oil]
మిస్టూరా సెన్నా కో [Mistura Senna Co]
మెగ్నీసియా కార్బనస్ (Mag. Carbonas]
,, బైకార్బనస్ ,, Bicarbonas)
,, సల్ఫేట్ ,, Sulphate)
,, సిట్రస్ ,, Citras)
మెంతాల్ (Menthol)

య

యక్స్‌ట్రక్టు ఓపియం [Extr. Opium]
,, కొలొసింథ్ కో ,, Colocynth Co.]
,, కాస్కారా సాగ్రాడా ,, Cascara Sagrada]
,, జనన్ ,, Gentian]
,, జాంబులీన్ లిక్విడ్ ,, Jambuline Liq.)
,, డామియానా లిక్విడ్ ,, Damiana Liq.]
,, ,, సాలిడ్ ,, Solid)

ఎక్ట్రాక్ట్ నక్సువామికా (Extr. Nux Vomica)
,, బెలడోనా ,, Belladonna)
,, బేలి లిక్విడ్ ,, Belae Liq.)
,, ఎర్గాట్ లిక్విడ్ ,, Ergot Liq)
,, హమామలిస్ ,, Hamamelis)
,, హైడ్రాస్టిస్ కెనాడెన్సిస్ Extr. Hydr. Canadensis)
యూకలిప్టస్ ఆయిల్ (Eucalyptus Oil)

ర

రస భస్మము (Calomel)
రిడ్యూస్డు ఐరన్ (Reduced Iron)
రెజిన్ గ్వయాక్ (Resin Guiac)

ల

లానోలీన్ (Lanoline)
ల్యాక్టిక్ ఆసిడ్ (Lactic Acid)
లినిమెంట్ అయొడిన్ (Liniment Iodine)
,, ఓపియం ,, Opium)
,, క్లోరోఫారం ,, Chloroform)
,, బెలడోనా ,, Belladonna)
,, మెంతాల్ ,, Menthol)
లైకర్ అమ్మోనియా అసిటేటిస్ Liq. Amm. Acetatis)
,, ,, ఫారట్ ,, ,, Fort)
,, ఆర్సినికాలిస్ ,, Arsenicolis)
,, అమ్మోనియా సిట్రస్ ,, Amm. Citras]
లైకర్ కాలూఫైల్ యెట్ పల్సేటిల్లా (Liq. Caulophyl et Pulsatilla)
,, పొటాస్ ,, Potass)
,, బిస్మత్ యెట్ పెప్సిన్ కో ,, (Bismuth et Pepsin Co. [Hewlett]
లైకర్ మార్ఫియా హైడ్రోక్లోర్ (Liq. Morphia Hydrochlor]
,, సింకోనా హైడ్రోబ్రోం ,, Cinchona Hydrobrom]
,, సెడెన్స్ (Liq. Sedans)
,, స్ట్రిక్నిన్ హైడ్రోక్లోర్ [Liq. Strychnine Hydrochlor]
,, హైడార్జైరై పెర్క్లోర్ (Liq. Hydr. Perchlor]
లైం వాటర్ (Lime water)

వ

వాసలీన్ (Vaseline)
వినిగర్ (Vinegar)
వైనం ఆంటిమోనియాలిస్ (Vinum Antimonialis)
,, ఇపెకాక్ ,, [Ipecac]
,, కొల్చికం ,, Colchicum)

శ

శనటోజన్ (Sanatogen)
శాంటోనిన్ (Santonine)

ష

షాల్‌మొగ్రా ఆయిల్ (Chaulmogra Oil)
షెర్రీ వైన్ (Sherry Wine)

స

సలాల్ (Salol)
సల్ఫర్ ఆయింట్‌మెంట్ (Sulphur Ointment
,, సబ్లిమేటం ,, Sublimatum)

సల్ఫేట్ ఆఫ్ ఐరన్ (Sulphate of Iron)
సాలిసైలిక్ ఆసిడ్ (Salicylic Acid)
సిట్రిక్ ,, (Citric ,,)
సిరప్ ఆరంటీ (Syrup Aurantii)
,, ట్రిపోలియైకో (Syrup Tripl.Co.
,, టోలు ,, Tolu
,, ఫెర్రియి అయొడైడ్ (Syrup Ferri Iodide]
స్పిరిట్స్ అమ్మోనియా ఆరొమేటిక్ [Sp. Amm. Arom]
,, ఈతరిస్ కో ,, Etheris Co)
,, ఈతర్ నైట్రిస్ ,, Ether Nitras]
,, క్యాంఫర్ ,, Camphor)
,, క్లోరొఫారం ,; Chloroform
,, రోజ్‌మేరీ ,, Rosemari)
స్ట్రిక్నీన్ ఫాస్ఫస్ (Strych. Phosphas)
సీమ ఆముదము (Castor Oil)
సున్నపు నీళ్లు (Lime Water)
సోడా అయొడైడ్ (Soda Iodide)
,, కార్బనస్ ,, Corbonas)
,, సల్ఫేట్ ,, Sulphate)
సోడా క్లోరస్ (Soda Chloras)
,, బైకార్బనస్ ,, Bicarbonas)
,, బ్రోమైడ్ ,, Bromide)
,, సాలిసైలస్ ,. Salicylas)
సోడియం గ్లయికొకలేట్ (Sodium Glycocholate]
,, హైపోసల్ఫయిట్ ,, Hypo-sulphite)

హ

హెరాయిన్ హైడ్రోక్లోర్ (Heroin Hydrochlor)
హెల్మిటాల్ (Helmitol)
హైడ్రార్జైరై ఆక్సయిడ్ ఫ్లేవి (Hydr. Oxide Flavi]
,, కం క్రేటా ,, Cum Creta)
గ్రే పొడరు (Grey Powder)

విషవిరుగుడులు.

విషప్రయోగమునందు జాల వాటిలో ముందుగ జీర్ణాశయమునందలి పదార్థములను వెలిబుచ్చుటకు వలయు ప్రయత్నములను జేయవలయును. ఇందుకై వాంతికారుల నుపయోగింపనగును.

వాంతికారులు.

మస్టర్డ్ పొడరు—ఒకటంబ్లరు ఉడుకునీళ్లలో పెద్దచెమిచా కొలతగల దీనిని వేసి పుచ్చుకొనవలయును.

సామాన్యపు ఉప్పు—ఒకటంబ్లరు ఉడుకునీళ్లలో రెండు పెద్దచెమిచాల కొలతగల దీనిని వేసి పుచ్చుకొనవలయును.

జింక్ సల్ఫేట్—30 గ్రెయినులు (అరటంబ్లరు ఉష్ణజలములో.)

అమ్మోనియం కార్బనేట్—30 గ్రెయినులు ,,

పల్వస్ ఇపికాక్— 20 గ్రెయినులు ,,

కాపర్ సల్ఫేట్—5 గ్రె॥ మొదలు 10 గ్రె॥ ,,

విషములు.	విరుగుడులు.
(1) ఆసిడ్ హైడ్రోక్లోరిక్	(1) సైం వాటరు
,, నైట్రిక్	మెగ్నీసియం కార్బనేట్
,, సల్ఫూరిక్	సోప్ వాటరు
,, ఫాస్ఫారిక్	పాలు
	ఆలివ్ ఆయిల్
(2) ఆక్సాలిట్ (నాభి)	(2) బ్రాందీ మొదలగు మత్తుపదార్థములు; కల్పితమైన శ్వాసకృత్యము; ఒణుకుకొనియుండుట.
(3) ఆల్కహాల్ (బ్రాందీ మొదలగునవి)	(3) అమ్మోనియో కార్బనస్. లైకరు అమ్మోనియాను వాసన జూచుట; వేడికాఫీ
(4) పొటాష్, సోడా, అమ్మోనియా, స్టెరింగ్ సాల్టు మొదలగు ఆల్కలీలు	(4) ఎసిటిక్ ఆసిడ్ లేక వినిగరు; నిమ్మరసము; టార్టారిక్ ఆసిడ్

(5) ఆంటిపైరిన్
ఆంటిఫిబ్రిన్
ఫెనాసిటిన్
రిసార్సిన్

(6) అర్సెనిక్ (పాషాణము)

(7) బెలడోనా
అట్రొపీన్

(8) కఫీన్

(9) కంతారిడీస్

(10) కార్బాలిక్ ఆసిడ్

(11) కార్బానిక్ ఆసిడ్ గ్యాస్ (అంగార క్షారవాయువు)

(12) క్లోరల్
క్లోరోఫారం

(5) బ్రాండీ మొదలగు మత్తుపదార్థములు; స్ట్రిక్నిన్
కల్పితమైనశ్వాసకృత్యము; ఒఱగు కొనియుండుట; వాంతికారులు

(6) టింక్చర్ ఫెర్రయి పెర్క్లోరున్నూ
సోడియం కార్బనేట్ సాల్యూషనున్నూ
డయలైజ్డ్ ఐరన్‌న్నూ, పిమట నిళ్లలోగలిపినసామాన్యపుఉప్పున్నూ

(7) ట్యానిక్ ఆసిడ్
మార్ఫీన్
కాఫీ
క్లోరల్ హైడ్రిన్

(8) స్ట్రైక్నిన్

(9) జావ
బ్రాండీ వగైరా
క్యాంఫరున్నూ ఓపియమున్నూ; చమురులు గాని క్రొవ్వుసంబంధమయినవిగాని కూడవు

(10) సోడా సల్ఫేట్
మెగ్నీసియం సల్ఫేట్
ఆలివ్ ఆయిల్
కాఫీ

(11) పరిశుభ్రిమగు గాలి
అమ్మోనియా వాసనజూపుట

(12) పరిశుభ్రిమగు గాలి
శిరముపై చన్నీళ్లు ధారగాపోయుట; పొంగువచ్చు ద్రవపదార్థముల దాగిన నిచ్చుట
వేడిమి; ఒడలుపైదోముట; వేడికాఫీ బ్రాందీ మొదలగు మత్తుపదార్థముల నిచ్చుట
ఒఱగుకొనియుండుట; అమిల్ నైట్రేట్‌ను వాసనజూచుట

(13) కొకేన్	(13) బ్రాంది మొదలగు మత్తుపదార్థములు స్ట్రిక్‌నిన్ కల్పితమైన శ్వాసకృత్యము అమిల్ నైట్రేట్ పొటాసియం బ్రోమైడ్
(14) కోనియం	(14) వాంతికారులు బ్రాంది మొదలగు మత్తుపదార్థములు; కల్పితమైన శ్వాసకృత్యము
(15) కాపర్ సంబంధమగు లవణములు	(15) గుడ్లలోని తెలుపును నిమ్మలోగలిపి యిచ్చుటయు, పాలు గోదుమపిండిని నిమ్మలో గలిపి యిచ్చుటయు
(16) క్రియసోట్	(16) గుడ్లలోని శ్వేతపదార్థము నిమ్మలో గలిపి యిచ్చుట
(17) డిజిటాలిస్	(17) ట్యానిక్ ఆసిడ్ బ్రాంది మొదలగు మత్తుపదార్థములు; ఒఱుగుకొని కూర్చుండుట
(18) ఈసరీన్	(18) బ్రాందీ మొదలగు మత్తుపదార్థములు;కల్పిత మయిన శ్వాసకృత్యము క్లోరల్ హైడ్రస్ స్ట్రిక్‌నిన్
(19) ఈథర్	(19) అమ్మోనియాను వాసన జూచుట లైకరు అమ్మోనియా అసిటేటిస్
(20) జెల్సీమియం	(20) వాంతికారులు బ్రాందీ మొదలగు మత్తుపదార్థములు; మార్ఫియా
(21) అయొడిన్ సంబంధములు	(21) పలుచని వరిపిండి పేస్టు సోడా హైపో సల్ఫేట్ లెడ్ అసిటేట్
(22) ఇపికాక్	(22) ట్యానిక్ ఆసిడ్
(23) లెడ్ సంబంధములు	(23) మెగ్నీసియం సల్ఫేట్ సోడా సల్ఫేట్ పాలు విరేచనకారులు

(24) మెర్క్యూరీ సంబంధములు

(25) సైటొగ్లిసరీన్

(26) ఓపియం సంబంధములు

(27) ఫాస్ఫరస్ సంబంధములు, నిప్పు పుల్లలు

(28) పొటాసియం సయనేడ్, ప్రూసిక్ ఆసిడ్

(29) సాంటోనిన్

(30) సిల్వర్ సంబంధములు

(31) స్ట్రిక్నిన్
నక్సువామికా

(24) గుడ్లలోని శ్వేతపదార్థము
పాలు
వరిపిండి పేస్టు
వాంతికారులు

(25) యెర్గాట్
స్ట్రిక్నిన్
బెలడోనా
శరమునకు చల్లని లేపనములు

(26) శరీరమునకు చల్లని లేపనములు.
విరేచన కారులు
వేడి కాఫీ
పొటాస్ పర్మాంగనేట్
నిద్ర లేపవలయును
స్ట్రిక్నిన్
బ్రాందీ వగైరాలు
కల్పితమైన శ్వాసకృత్యము
ఆమిల్ నైట్రైట్

(27) కెరిబీన్
కాపర్ సల్ఫేట్
మెగ్నీసియం సల్ఫేట్
చమురులు, ఆల్కహాల్ను,
యిత్తడి
మార్ఫీన్

(28) అమ్మోనియా
శరముపై చల్లని నీళ్లను ధారగా పోయుట

(29) విరేచనకారులు
క్లోరల్ హైడ్రేట్

(30) సామాన్య లవణము
గ్రుడ్లలోని శ్వేతపదార్థము

(31) ట్యానిక్ ఆసిడ్
ఓపియం చిన్న మోతాదులు
పొటాసియం బ్రోమైడ్
క్లోరల్ హైడ్రేట్

	అమిల్ నైట్రైట్
(32) టార్టార్ యెమిటిక్	(32) ట్యానిక్ ఆసిడ్ పాలు గుర్రిడ్లలోని శ్వేతపదార్థము
(33) టిక్ లవణములు	(33) సోడా బైకార్బనేట్ ట్యానిక్ ఆసిడ్ పాలు
(34) జింక్ లవణములు	(34) గుర్రిడ్లలోని శ్వేత పదార్థము పాలు సోడా బైకార్బనేట్ ట్యానిక్ ఆసిడ్ టింక్చర్ ఓపియం ఉదరముపై అవిసి పిండి కట్టు

☞ కల్పిత శ్వాసకృత్యముయొక్క వివరములకై గ్రంథమునందలి 76 వ పుటను జూడుడు.

అనుక్రమణిక 3.

ఈ దిగువ ఆయావ్యాధుల పేర్లక్రింద సుదహరింపబడిన మందులు ఆయా వ్యాధుల కుపయోగింప నగును. ఆయామందులు, అనుభవమును బట్టి జాగ్రత్తతో గూడిన వివేచనతో వాడుక చేయనగును. విష పదార్థముల యందు మోతాదులను బహు మెలకువతో గమనించవలయును. మందులను గూర్చిన వివరములకై గ్రంథ మందు జూడవలయును.

అజీర్ణవ్యాధి — Dyspepsia.

కార్బాలిక్ ఆసిడ్; బిస్మత్ సంబంధములు; కోకా; కాప్సికం సంబంధములు; హైడ్రాస్టిస్; మాల్టు; పాంక్రియస్ సంబంధములు; పెప్సిన్; పొడాఫయిలిన్; క్వినిన్; సాలిసిన్, సోడా బైకార్బనేట్; పొటాస్ బైకార్బనేట్; సోడియో నైట్రెటిస్; ఆసిడ్ నైట్రిక్ డిల్యూట్; ఆసిడ్ హైడ్రోక్లోర్ డిల్యూట్; వ్యాపేన్.

అతిమూత్రము — Diabetis.

కొడీన్; క్రియసోట్; గ్వయిషల్: జాబరాండి; తైమాల్; జాంబూల్; లితియావాటర్; యురేని నైట్రస్; మార్ఫీన్; ఫాస్ఫరస్; సాకరీన్; సల్ఫానల్.

అతిసారము, అతి విరేచనములు — Diarrhoea.

ఆసిడ్ కార్బాలిక్; ఆసిడ్ ల్యాక్టిక్; జేల్; బిస్మత్ సాలిసైలస్; కెనేబిస్; క్లోరొడీన్; యూకలిప్టస్; పల్వస్ ఇపికాక్ కో; మార్ఫీన్; నాఫ్తాల్ పొడాఫైలిన్; ఓలియం రిసైనా; రిసార్సిన్ ఆకేసియా గం.

అతిస్థూలత — Obesity.

కాస్టిక్ సోడా; కాస్టిక్ పొటాష్; పొటాస్ కార్బనేట్; పొటాస్ బైకార్బనేట్; పొటాస్ అసిటస్; పొటాస్ సిట్రస్; అమ్మోనియా మెగ్నీషియా సంబంధములు.

హిస్టీరియా — Hysteria.

కఫీనా హలిబ్రొమేటిస్; కెనేబిస్; బ్రోమైడులు; లోహ సంబంధమగు లవణములు; ఫాస్ఫరస్; క్వినిన్; స్ట్రిక్నిన్; హలీరియన్ సంబంధములు; జింక్ లవణములు.

ఈడుపు వాయువు లేక ధనుర్వాయువు — Tetanus.

క్లోరల్; కానేబిస్; జెల్సీమియం; మార్ఫీన్; స్ట్రిఫ్నేన్‌తస్.

ఊబ్బసము — Asthma.

అమిల్ నైట్రిస్; ఆర్సినికల్ (పాషాణ సంబంధమగు) చుట్టలు; కెఫీన్; కానేబిస్; క్లోరల్; క్లోరోఫారం; కోకా; కొకేన్; కొడీనా; గ్రిండేలియా, జాబరాండి; నైట్రో గ్లిసరీన్; సోడై నైట్రిస్; స్ట్రిమోనియం; కాల్చికం.

ఉమ్మి ఊరుట — Salivation.

ఆట్రోపీన్; ఆలం (పటిక); బెలడోనా; కోటో; క్లోరేట్; క్రియసోట్ ఆవిరి.

ఋతుస్రావ సంబంధమగు వ్యాధులు — Menstrual Disorders.

1. ఋతుస్రావముయొక్క తీవ్రత లేక నిలుపుదల (అమెనోరియా)

ఆలెటిస్; ఎర్గాట్; హైడ్రాస్టిస్; ఐరన్ లవణములు; మేంగనీస్ లవణములు; పొటాస్ పర్మాంగనేట్; సాంటొనిన్.

2. ఋతు స్రావమునందు నొప్పిగలుగుట (డిస్‌మెనోరియా.)

ఆలెటిస్; కానేబిస్; హైడ్రాస్టిస్; సాలిక్సు నైగ్రా; వైబర్నం; వెలీరియనేట్సు.

3. ఋతుస్రావము నందు — అధిక స్రావమగుట గాని, తఱుచుగ నగుట గాని లేక అధిక కాలమువరకు అగుట గాని, (మెనోరేజియా.)

బ్రోమైడ్లు; కానేబిస్; ఎర్గాట్; హమామలిస్; హైడ్రాస్టిస్; ఐరన్; హైరాయిడ్.

4. ఋతుస్రావము తెలుపు వర్ణముగ నుండుట (లుకోరియా)

(పై శాంతులు) ఆసిడ్ బోరిక్ లోషన్; ఆలం లోషన్; హైడ్రాస్టిస్; పొటాస్ పర్మాంగనేట్.

(లోని కిచ్చుటకు) ఐరన్ లవణములు; మినరల్ ఆసిడ్లు; శాక సంబంధమగుబల వర్ధ కౌషధములు (Vegetable Tonics.)

ఎండదెబ్బ — Sunstroke.

ఆటొప్పీన్; మార్ఫీ (నూదిద్వారా రక్తములోనికి యింజక్టుచేయుట) క్వినిన్; విరేచన మగుటకు యెసిమా నిచ్చుట.

ఎదురొమ్ము నొప్పి — Angina Pectoris.

ఆమిల్ నైట్రైన్; ఆర్సినిక్ (పాషాణము); కొంఫారిక్ ఆసిడ్; మార్ఫీన్ (నూదిద్వారా యింజక్టుచేయుట); నైట్రోగ్లిసరీన్; సొడియై నైట్రస్.

ఏనుగు గజ్జి —Eczema.

ఆసిడ్ బోరిక్; ఆసిడ్ సాలిసైలిక్; ఇక్తియాల్; రిసార్సిన్; తైమాల్ జింక్ ఆక్సైడ్ సంబంధములు; ఆయింట్‌మెంట్ ఆసిడ్ కైనొకార్డి; క్రిసారొబైన్.

ఓడలోగలుగు కడుపు త్రిప్పు — Sea - Sickness.

ఆమిల్ నైట్రైన్; ఆంటిపయిరిన్; కోకా; కొకేన్; క్లోరల్; క్లోరోఫారం; నైట్రొగ్లిసరీన్; మార్ఫీన్ (నూదితో రక్తములోనికి యింజక్టుచేయుట); బ్రొమైడ్లు; నైట్రేట్లు; రిసార్సిన్; కోలా సంబంధములు.

కడుపునొప్పి — Gastralgia

స్పిరిట్ ఈథరిస్; కెనేబిస్; కోకా; కొడీన్; బిస్మత్ సంబంధములు; క్లోరోఫారం; టింక్చరు క్లోరోఫారం అండ్ మార్ఫియా; క్రియసోట్; పెప్సిన్.

కర్ణరోగములు — Ear - Diseases.

1. చెవిలోనుండి స్రవించుట:—

గ్లిసరీనం ఆసిడ్ ట్యానిక్; బోరిక్ ఆసిడ్.

2. చెవిపోటు:—కొకేన్; ఆటొప్పీన్.

కాలరా — Cholera.

క్రియసోట్; గ్వయిషల్; టింక్చర్ క్లోరోఫారం అండ్ మార్ఫియా; కాంఫర్; హైడ్రొక్లొరిక్ పెర్‌క్లోరైడ్; మార్ఫీన్; సాలోల్; రిసార్సిన్; సాలోల్.

కారిజము యొక్క పుండు — Liver Congestion or Abscess.

పొడాఫయిలిన్; హైడ్రొక్లొరిక్ సబ్ క్లోరైడ్ (రస భస్మము).

కురుపులు (అధిక కాలము మంచము పట్టుటచే వీపుమీదగాని తుంటిమీద గాని లేచునట్టివి) Bedsores.

కలోడియం; గ్లిసరీన్; గ్లిసరీనం ఆసిడ్ టానిక్; ఆయొడోఫారం ఆయింట్ మెంటు; జింక్ ఆక్సైడు ఆయింటుమెంటు.

కుఱుపులు రాచపుండ్లు — Boils or Carbuncles.

ఆర్సెనిక్; ఫెర్రియి పెర్క్లోర్; సిరప్ ఆఫ్ హైపోఫాస్ఫయిట్సు; సిరప్ ఆఫ్ సల్ఫేట్సు; సల్ఫయిడ్సు; కార్బాలిక్ ఆయిల్; బెలడోనా గ్లిసరీన్.

కుష్ఠరోగము — Leprosy.

ఆనాకార్డియం; బాల్సం గర్జన్; ఓలియం గైనోకార్డి.

కుళ్ళికుండ జేసెడు వస్తువులు — Antiseptics.

ఆసిడ్ బోరిక్; ఆసిడ్ కార్బాలిక్; ఆసిడ్ సాలిసైలిక్; క్యాంఫర్; క్యాంఫర్ ఫెనాల్; క్యాంఫర్ నాఫ్తాల్; క్లోరల్; క్రియసోట్; గ్వయిషల్; యూకలిప్టస్; హైడ్రిజరీ పెర్క్లోర్; అయొడోఫారం; నాఫ్తలీన్; పొటాస్ పర్మాంగనేట్; రిసార్సిన్; సోడై బెంజోస్, సోడై సల్ఫిస్; టెరిబీన్; థైమాల్; జింక్ క్లోరిడ్; జింక్ సల్ఫిస్.

కొంకరులు వోవుట (చంటిబిడ్డ గుణము వగైరా) — Convulsions.

సింకోనా సంబంధములు (క్వినీ వగయిరా); బ్రోమైడ్లు; బెలడోనా; మార్ఫీ; హయొసామీ; సల్ఫోనల్; వెలీరియనేట్సు.

కొరియా (ఒకవిధమగు కొంకరలు పుట్టించురోగము) — Chorea.

ఆర్సినిక్; కాల్సియం క్లోరిడ్; క్లోరల్; యెర్గాట్; హయొసామీ; కాడ్ లివరు చమురు; ఫాస్ఫరస్; ఈసరీ; స్ట్రిక్నీ; వెలీరియనేట్సు; సల్ఫోనల్.

కొఱుకురోగము— Syphilis.

అమ్మోనియా అయొడైడ్; గోల్డు క్లోరిడ్; సోడియం క్లోరిడ్; ఫెర్రియి అయొడీడ్; రససంబంధములు; అయొడైడ్లు; అయొడిడ్; రససంబంధములు లేపనములుగా నుపయోగించ వలయును.

కొఱుకుసంబంధమగు చర్మరోగములు — Syphilitic Skin Diseases.

రససంబంధములు (అనగా అయింటుమెంట్లుగాని పలాస్త్రీలుగాని); రిసార్సిన్; అయొడోఫారం.

కొఱుకు సంబంధమగు పుండ్లు — Syphilitic Ulcers.

లైకర్ హెడ్రార్జరీ నైట్రిక్ ఆసిడ్; రససంబంధమగు అయింటుమెంట్లు, లోషన్లు; అయొడోపారం; రిసార్సిన్; జింక్ క్లోరీడ్.

కొఱుకు పుండు (మేహరోగము.) — Cancer.

ఆర్సినిక్; క్లోరల్; మార్ఫీన్; పొక్కుమందులు; అయొడోఫారం; కార్బిమిక్ ఆసిడ్; క్వినీన్ సాలిసైలిస్; జింక్ క్లోరీడ్;

గనోరియా (సెగ) — Gonorrhœa.

కొకేన్ ఇంజక్షన్; ఐరన్ సాల్టులు (లోహముతోగూడినలవణములు); పొటాస్ సంబంధములు; ఓలియం సాంటాల్ (చెందిసి); బెలడోనా; ఓలియం యూకలిప్టస్; హైడ్రార్జిస్టిస్; అయొడోఫారం; పొటాస్ పర్మాంగనేట్; జింక్ క్లోరీడ్; జింక్ సల్ఫస్; జింక్ పర్మాంగనేట్; సాలిక్సునైగార్.

గర్భవత్సంబంధ మగు వాంతులు — Vomittings of Pregnancy.

కొకేన్; బిస్మత్; క్రియసోట్; ఇన్‌గ్లూవిన్; మార్ఫీన్; పెప్సిన్; క్వినీన్.

వాంతులు — Vomittings.

బిస్మత్; కొకేన్; కార్బాలిక్ ఆసిడ్; క్లోరల్; ఇన్‌గ్లూవిన్; సైట్రార్గిసరీన్; సోడా వాటర్.

గర్భస్రావము — Abortion.

అలెట్రిస్; కొడీన్; హైడ్రార్జిస్టిస్; మార్ఫీన్; వైబర్నం.

గర్భాశయము ముడుచుకొని పోవుటకు— Uterine Contractors.

ఎర్గాట్ సంబంధములు; హెమామిలిస్, హెడ్రార్జిస్టిస్.

గాయములు, బెణుకులు — Bruises & Sprains.

అమ్మోనియా క్లోరీడ్ లోషన్; హెమామిలిస్; హాజలీన్; టింక్చర్ హైడ్రార్జిస్టిస్.

గాయములు (నిప్పువలన లేక మసలగాగిన నీటివలన) — Burns.

ఆసిడ్ బోరిక్; కైమాల్ ఆయింటుమెంట్; వాసలీన్; జింక్ ఆయింటుమెంట్; కార్బన్ ఆయిల్; ల్యానొలీన్.

గుండెరోగములకును గుండెకాయయొక్క బలమును వృద్ధిచేయుటకును

మందులు — Cardiac Tonics.

కెఫీన్; డిజిటాలిస్; స్ట్రిక్‌నిన్; స్ట్రొఫాంతస్.

గురకతో గూడిన దగ్గు — Whooping Cough

బేపర్ ఆసిడ్ కార్బాలిక్; అమ్మోనియా బ్రొమైడ్; ఆలం (పటిక); బెంజోటస్; బ్రొమైడ్లు; కనేబిస్; క్లొరల్, యెర్గాట్; గ్రిండేలియా; స్ట్రమోనియం; ఫెనేసిటిన్; జింక్ ఆక్సైడ్; జింక్ సల్ఫస్.

గొంతురోగములు—Throat affections.

1. కొండనాలుకయొక్క వాపుదల— Tonsillitis

ఆసిడ్ బోరిక్; క్రియసోట్; బెలడోనా; క్వినిన్ సాలిసైలిస్; బెన్‌జోట్సు.

2. గొంతు సడలించుటకు—Relaxed Throat

కార్బాలిక్ ఆసిడ్‌తో చేయబడిన గండూషము (పుక్కిలించెడు మందు) కొకేన్; ట్యానిక్ ఆసిడ్ గ్లిసరీన్; క్లోరేట్సుతో జేయబడిన గండూషములు; అమ్మోనియా క్లోరీడ్ లోనికి పీల్చుట; ఫెర్రయి పెర్‌క్లోర్; హైడ్రాస్టిస్ గండూషము.

3. స్వరపేటికయొక్క వాపుదల — Laryngitis.

ఆకొనైట్; ఆసిడ్ ల్యాక్టిక్ (పైన రాయుటకు); క్రియసోట్ (లోనికి పీల్చుటకు); రసభస్మము; మెంతాల్ (పైన రాయుటకు).

గౌట్ (వాతరోగము)—Gout.

అమ్మోనియా బెంజోస్; లితియం లవణములు; మేంగనిస్ లవణములు; బెంజోట్సు; పొటాస్ అయొడీడ్; మార్ఫీన్ (నూదితో లోనికి బొచ్చునటుల చేయుట).

గ్రహణి — Dysentery.

ఆసిడ్ కార్బాలిక్; ఆసిడ్ ల్యాక్టిక్; బిస్మత్ సాలిసైలిస్; క్యాల్సియై సాలిసైలిస్; కనేబిస్; క్లొరొడిన్; యూకలిప్టస్ ఆయిల్; ఫెర్రయి సాలిసైలిస్;

పల్విస్ యిపికాక్ కో; పొడాఫయిలిస్; ఓలియం రెసైనా (చిట్లాముదము); సోడియై ఫాస్ఫస్; బేల్.

చెంపపై పొక్కులు — Lupus.

ఆసిడ్ సిన్నమికం; ఆసిడ్ ల్యాక్టిక్ (పిగ్‌మెంటు); ఫాస్ఫరస్; కాడ్ లివర్ చమురు; పొటాస్ అయొడీడ్‌న్నూ హైడ్రాజరీ పెర్ క్లోరీడ్‌న్నూ; అయొడో ఫారం; జింక్ ఆయింటుమెంటు.

చర్మరోగములు (క్రిమిజాలములతో గూడినవి)—Parasitic Skin-diseases.

కార్బాలిక్ ఆసిడ్ ఆయింటుమెంటు; క్రెసారొబైన్; క్యాల్సియం సల్ ఫయిడ్ లోషను; క్రియసోట్ ఆయింటుమెంటు; సోడా హైపొసల్ఫు; తైమాల్.

చీడ లేక గజ్జి—Itch.

వాసలీన్; జింక్ ఆక్సైడ్; జింక్ ఆయింటుమెంటు.

చెమట (అధికమగు)—Excessive Perspiration.

(పైన రాయుటకు) జింకు ఓలియస్; నాఫ్తాల్; జింకు ఆక్సైడ్; (లోనికి పుచ్చుకొనుటకు) ఆసిడ్ ఫాస్‌ఫారిక్ డిల్యూట్; బెలడోనా; యెర్గాట్; జాబ రాండి; క్వినిన్.

చెమట (దుర్గంధయుత మగు)—Fetid Perspiration.

ఆసిడ్ సాలిసైలిక్; ఆసిడ్ బోరిక్; ఆసిడ్ కార్బాలిక్; జింకు ఓలియస్.

జ్వరనివారిణులు—Antipyretics.

క్రియసోట్; గ్వయిషల్; ఫెనాసిటిన్; పొటాస్ సిట్రస్; క్వినిన్; సాలి సిన్; సాలోల్.

చలిజ్వరము:— [రిమిటెంటు - నడుమ నడుమ తగ్గుచు హెచ్చు చుండెడు; ఇంటర్‌మిటెంటు = విడిచి విడిచి వచ్చెడు]—Malarial Fever.

ఆమిల్ నైట్రైట్; ఆర్సినిక్; క్రియసోట్; గ్వయిషల్; ఆసిడ్ సాలిసైలిక్; సాలిసిన్; యూకలిప్టస్ గ్లాబ్యులస్; హైడ్రాస్టిస్; క్వినిన్; టింక్చర్ వార్‌బర్గ్; ఫెనాసిటిన్.

టైఫాయిడ్ జ్వరము—Typhoid Fever.

మిన్‌స్ట్రారా ఆసిడ్ కార్బాలిక్; సాలిసైలేట్లు; అమ్మోనియా కార్బనస్; యూకలిప్టస్ గ్లాబ్యులస్; గ్వయిషల్ కార్బనస్; నాఫ్తాల్; ఫెనాసిటిన్; తైమాల్.

నరములతో సంబంధించిన తలనొప్పి—Nervous Headache.

కెఫీన్; కానెబిస్; స్పిరిట్స్ అమ్మోనియా ఆరోమేటిక్; ఆర్సెనిక్; వెలీరియ నేట్సు; క్లోరల్; క్యాంఫర్; ఐరన్ సంబంధములు: నైట్రో గ్లిసరీన్; ఫెనాసిటిన్; జింక్ ఆక్సైడ్.

పైత్యసంబంధమగు తలనొప్పి—Bilious Headache.

యూనమిన్; హైడ్రాస్టిస్; పొడాఫయిలిన్; సోడాసంబంధమగు పొంగు వచ్చు పదార్థములు; మెగ్నీసియా సల్ఫేట్.

జలుబు, పడిసెము సంబంధమగు తలనొప్పి—Headache from Cold.

అమ్మోనియా క్లోరీడ్; హైడ్రాజరీ సబ్‌క్లోరీడ్ (రసభస్మము); సాలిసైలేట్లు.

దగ్గు—Cough.

బాల్సం గర్జన్; బెలడోనా యిపికాక్ మాత్రలు; టింక్చర్ క్యాంఫర్ కో; క్లోరోడీన్; కొడీన్; జెల్సీమియం; మార్ఫీ; ఇపికాక్; టెరిబీన్.

దద్దురోగము (ఎరీసిపిలాస్)—Erysipelas.

ఆసిడ్ బోరిక్; ఆక్సైట్; ఆసిడ్ పిక్రిక్; ఆంటిఫిబ్రి; బెలడోనా; డిజిటాలిస్; యెర్గాట్; ఫెర్రయి పెర్‌క్లోర్; కలోడియం.

దాహము—Thirst.

ఆసిడ్ ల్యాక్టిక్; ఆసిడ్ ఫాస్‌ఫారిక్ డిల్యూట్; కోకా.

ధాతునష్టము (మూత్రము ద్వారా అల్బుమిన్ అనబడు శ్వేతధాతువు నష్ట మగుట)—Albuminaria.

ఆసిడ్ పిక్రిక్; జాబరాండీ; ఆమిల్ నైట్రైట్; నైట్రోగ్లిసరిన్.

నంజు (గుండె సంబంధమగు)—Cardiac Dropsy.

కెఫీన్; డిజిటాలిస్; స్ట్రోఫాంతస్.

నంజు (మూత్రాశయ సంబంధమగు) — Renal Dropsy.

అమ్మోనియా బెంజోస్; పిల్యూలా హైడ్రాజిరీ; సోడా అయోడైడ్.

నడుము నొప్పి—Lumbago.

లినిమెంట్ బెలడోనా (పైనరాయుటకు); మెంథాల్ ప్లాస్టర్ (పైనవేయుటకు).

నపుంసకత్వము—Impotency.

ఆర్సెనిక్; కెనేబిస్; కోకా; కొకేన్; డామియానా; యెర్గాట్; ఫేర్రయి పెర్క్లోరు; ఫాస్ఫరస్; స్ట్రిక్నిన్.

నరముల సంబంధమగు బలహీనత—Nervous Debility.

కోకా; ఆసిడ్ ఫాస్ఫారిక్ డిల్యూట్; అమ్మోనియం బ్రోమైడ్; క్యాంఫర్; క్లోరల్; ఫాస్ఫరస్; క్వినిన్ సంబంధములు; సాలిసిన్; స్ట్రిక్నిన్; సల్ఫోనల్; జింక్ వెలీరియేనిస్.

నాడీవ్యాధి — Neuralgia.

అమ్మోనియా క్లోరిడ్; కెనేబిస్; జెల్సీమియం; హయోసామిన్; ఫెనాసిటిన్; నైట్రో గ్లిసరిన్; ఫాస్ఫరస్, క్వినిన్; బ్రోమైడ్లు; సాలిసైలేట్లు.

పైపూతకు:—లినిమెంట్ క్లోరోఫారం; లినిమెంటు ఆకొనైట్; మెంతాల్ సంబంధములు.

నిద్రరామి — Insomnia.

కెనేబిస్ సంబంధములు; క్లోరల్; కొడీన్; హయోసామిన్, మార్ఫీన్; బ్రోమైడ్లు; ఫెనాసిటిన్; సల్ఫోనల్.

నిస్సత్తువ— Debility

ఆర్సెనిక్; ఫాస్ఫేట్లు; హైపోఫాస్ఫైట్లు; మాల్ట్; క్వినిన్; సింకోనా సంబంధములు; ఈస్టన్సునిరప్; ఐరన్ సంబంధములు; కాడ్‌లివర్ నూనె; స్ట్రిక్నిన్; ఫాస్ఫరస్.

నీరుమూత్రాశయముయొక్కవాపు(కందుటమంటతోగూడిననొప్పి)— Catarrh of Bladder.

బెంజోట్సు; యూకలిప్టస్; హైడ్రాస్టిస్.

మూత్రాశయముయొక్క రేగుదల — Irritability of Bladder.

బెలడోనా; కెనేబిస్; క్లోరల్; మార్ఫీన్.

న్యుమోనియా — Pneumonia.

ఆసిడ్ సాలిసైలిక్; అమ్మోనియా కార్బనస్; కఫీన్; మార్ఫీన్; క్వినిన్.

నేత్రవ్యాధులు — Eye-diseases.

1. కను ఱెప్ప యంచున వాపుదల.

ఆసిడ్ బోరిక్; హైడ్రాజిరీ ఆక్సైడ్ ఫ్లేవి ఆయింట్ మెంట్; అయోడో ఫారం ఆయింట్ మెంటు.

2. కనుఱెప్పలకు లోపలిభాగమున సగ్గుబియ్యమువలె చిన్ని అణువు లేర్పడుట.

ఆసిడ్ బోరిక్; హైడ్రాజిరీ ఆక్సైడ్ ఫ్లేవి ఆయింట్ మెంట్; జింక్ సల్ఫస్ లోషన్.

3. కంటిలోని పొర (Cataract)

సినిరేరియా.

4. కంటి పాపలోని పుండ్లు, పువ్వు వేయుట.

ఆట్రొపిన్; బెలడోనా; కొకేన్; ఈసరీన్; హైడ్రాజిరీ ఆక్సైడ్ ఫ్లేవి ఆయింట్ మెంటు.

5. కంటిపాపచుట్టు తెల్లని పొర గప్పుట.

ఆట్రొపిన్, బెలడోనా.

6. కనుపాపను ముడుచుకొనునట్లు చేయుటకు.

జాబరాండి; మార్ఫిన్; ఫైజోస్టిగ్మా; ఈసరీన్.

7. కనుపాపను విస్తరింప జేయుటకు.

ఆట్రొపీన్; బెలడోనా; కొకేన్; హయోసామిన్; హయోసీన్.

పడిసెము (శ్వాససంబంధమగు) — Bronchitis.

లిక్కర్ అమ్మోనియా అసిటేటిస్, అమ్మోనియా క్లోరీడ్; యూకలిప్టస్; గ్రిండేలియా; ఇపికాక్; మార్ఫిన్; కాడ్‌లివర్ చమురు; కార్బాలిక్ ఆసిడ్; క్రియసోట్ లోనికి పిల్చి వాసనచూచుట; ఫెనాసిటిన్.

పచ్చకామాల వ్యాధి — Jaundice.

అమ్మోనియా క్లోరీడ్; బెంజోట్లు; యూనమిన్; రసఫస్మము; హైడ్రాస్టిస్; పోడాఫయిలిన్; సెన్నా; పొంగువచ్చు సోడా సంబంధములు.

పక్షవాయువు — Paralysis.

హైపోఫాస్ఫయిట్సు; హయొసామి; ఫాస్ఫరస్; స్ట్రిక్నిన్; ఐరన్; ఫ్రెగయి అయొడైడ్; పెప్సిన్; కొడ్‌లివరు చమురు; ఫైజోస్టిగ్మా.

ప్రసవ సంబంధమగు జ్వరము — Puerperal Fever.

ఆసిడ్ బోరిక్; జాబరాండి; ఫెర్రయి పెర్‌క్లోర్; క్వినిన్.

పంటినొప్పి — Toothache.

కొకేన్; టెల్‌సీమియం; ఆసిడ్ కార్బాలిక్; మెంతాల్ సంబంధములు; కిస్సు సోట్; పొటాస్ పర్మాంగనేట్.

పంటియొక్క చిగుళ్లవాపు — Inflamed Gums.

ఆలం (పటిక); ఆసిడ్ కార్బాలిక్; టింక్చరు అయొడిన్; టింక్చర్ ఆఫ్ నైట్; పొటాస్ క్లోరస్.

పాముకాటు—Snake-bite

లిక్కరు అమ్మోనియా ఫార్ట్, పొటాస్ పర్మాంగనేట్; స్ట్రిక్నిన్.

పాండురోగము—Anaemia.

ఆర్సెనిక్: హైపో ఫాస్ఫయిట్సు; ఐరన్ సంబంధములు; ఫాస్ఫేట్సు; ఫాస్ఫరస్; క్వినిన్ సంబంధములు.

ప్లీహవ్యాధులు — Spleen Affections.

క్వినిన్: ఐరన్; టింక్చరు అయొడిన్- పైనరాయుటకు.

పులిపిరికాయలు — Warts.

ఆసిడ్ క్రోమిక్; కొకేన్; కార్బాలిక్ ఆసిడ్: లినిమెంటు అయొడిన్.

పురుగులు—Worms.

రసభస్మము; ఫెర్రయి పెర్‌క్లోర్; శాంటోనిన్; యూకలిప్టస్; పమిగ్రనేట్;

పురుగుకాటు — Insect Bite.

కార్బాలిక్ ఆసిడ్ లోషన్; క్లోరొఫారం; కొకేన్; లిక్కరు అమ్మోనియా; సోడా బైకార్బనేట్; తేలుకుట్టునకు ఇపికాక్‌లో ఉడుకబెట్టిన పిండికట్టు; తైమాల్.

పుండ్లు — Wounds.

ఆసిడ్ బోరిక్; కార్బాలిక్ ఆసిడ్ లోషన్; కలోడియం; అయొడోఫారం; ఇక్తియాల్; పొటాస్ పర్మాంగనేట్; రిసార్సిన్; తైమాల్; జింక్ క్లోరీడ్; సాలోల్ హైడ్రాజరీ పెర్‌క్లోరీడ్ లోషన్. (కుళ్ళికుండజేసెడు వస్తువులు చూడుడు).

పైత్యోద్రేకము — Biliousness.

అమ్మోనియా క్లోరీడ్; యూనమిన్; హైడ్రాస్టిస్; పొడాఫైలిన్; సెడ్లిజ్ పవుడర్లు.

పొక్కుమందులు — Caustics.

కియసోట్; ఆసిడ్ కోస్మిక్; హైడ్రాజరీ పెర్‌క్లోరీడ్; పొటాస్ పర్మాంగనేట్; జింక్ క్లోరీడ్; ఆసిడ్ ఆర్సినియస్.

పొంగు లేక వేపపువ్వు — Measles.

ఆకోనైటు; లిక్కరు అమ్మోనియా ఆసిటేటిస్; స్పిరిట్ ఈథర్ నైట్రస్; ఇపికాక్.

బట్టతల — Baldness.

క్లోరల్; లినిమెంటు క్యాంఫర్ కో; లినిమెంటు క్లోరోఫారం; జాబకాండి.

బూరకాలు — Elephant Leg.

కాల్సియం సల్ఫైడ్; ఈస్సన్స సిరప్.

బొబ్బలు, తామర, దురదలు — Herpes and Shingles.

మెంతాల్; వాసలీన్; కలోడియం; జింక్ ఆయింట్‌మెంటు; హైడ్రాజరీ అమ్మోనియా ఆయింటుమెంటు; సలీక్ విరేచనకారులు.

బొల్లి — Leucoderma.

చాల్‌సం గర్జన్; ఓలియం హైనొకార్డి.

మద్యపానము — Alcoholism.

ఆర్సెనిక్; కాప్సికం; క్లోరల్; కోకా; కొకేన్; హైడ్రాస్టిస్; మార్ఫీన్; ఫాస్ఫరస్; క్వినిన్.

మలబంధము — Constipation.

కాస్కారా సాగ్రడా; రసభస్మము; పొడాఫయిలిక్; చిట్టామదము; సెడ్లిజ్ పవుడర్లు; సునాముఖీ సంబంధములు; పొంగువచ్చు సోడా సంబంధములు; పొంగువచ్చు మెగ్నీసియం సల్ఫేట్ సంబంధములు.

మశూచి — Small-pox.

పైకిరాయుటకు—అంగ్యుయెంటం ఆసిడ్ బోరియో; కార్బాలిక్ ఆయిల్, అంగ్యుయెంటం ఆయొడోఫారం; అంగ్యుయెంటం హెడాజిరీ; కలోడియం; అంగ్యుయెంటం జింకు ఓలియేటు.

లోని కిచ్చుటకు—అంటి ఫిబ్రిక్; అంటి పైరిక్; క్వినాల్.

మాంసగ్రంథుల యొక్క వాపుదల — Enlarged Glands.

కాల్సియం క్లోరిడ్; అయొడైడ్లు; ఐరక్ లవణములు; అయొడోఫారం; అయొడీను-లోని కిచ్చుటకును పైనరాయుటకును; హెడాజిరీ ఓలియేట్; సోడియై అయొడైడ్.

మూత్రికోశము యొక్క వాపుదల — Nephritis.

గోకూ; ఓలియం సాంటాల్ (చందిసి)

రక్తమునందు మూత్రము గలియునట్టి వ్యాధి (యురేమియా) — Uraemia.

అమిల్ నైట్రిక్; కెఫీక్; డిజిటాలిస్; జాబరాండి; నైట్రో గ్లిసరీక్; సోడై బెంజోస్.

మూత్రిగ్రంథులయొక్క క్షీణదశ — Bright's Disease.

కనేబిస్; డిజిటాలిస్; హైడ్రాస్టిస్; జాబరాండి; నైట్రోగ్లిసరీను.

మూర్ఛ — Epilepsy.

గోల్డుబ్రోమైడ్; బ్రోమైడ్లు; ఆర్సినిక్ సంబంధములు; ఐరన్ లవణములు; కనేబిస్; నైట్రోగ్లిసరీస్, సోడియై బ్రోమైడ్ అండు నైట్రిక్; స్ట్రిక్నీను; వెలీరియనేట్లు; జింక్ బ్రోమైడ్; జింకు సిట్రిస్; జింకు లాక్టస్; జింకు సల్ఫస్; సల్ఫొనల్.

మూలశంక — Piles.

కెనాడెక్సిస్; అరిస్టాల్; అంగ్యుయెంటం బోరై; కాస్కారా సాగ్రడా; హెమామిలిస్; సెన్నా.

మెదడు మృదువగుట — Softening of the Brain.

హైపో ఫాస్ ఫయిట్సు; ఐరను సంబంధములు; కాడ్ లివరు చమురు; ఫాస్ ఫరస్.

మొటిమలు — Acne.

అంగ్యుయెంటం ఆసిడ్ సాలిసైలిక్; ఫెర్రీయి యెట్ క్వినీ సిట్రస్; హైపోఫాస్ ఫయిట్సు; హెడ్రార్జిరీ పెర్ క్లోరీడు లోషన్; ఇక్తియాల్; తైమాల్ అయింటు మెంట్.

రక్తస్రావము — Haemorrhage

లోపలికి — ఆసిడ్ పైరోగాలిక్; హమామలిస్; ఐరన్ లవణములు.

పెలుపలికి — అలం (పటిక) ఫెరయి పెర్ క్లోర్; హమామలిస్.

రాత్రి చెమటలు — Night - Sweats.

క్యాంఫారిక్ ఆసిడ్; క్లోరల్; పల్వస్ యిపికాక్ కో; హైపో ఫాస్ ఫయిట్సు; ఐరన్ లవణములు; జాజరాండి; సల్ఫోనల్; జింక్ ఆక్సైడ్.

రికెట్సు — Rickets.

క్యాల్సియం లవణములు; ఫాస్ ఫేట్సు; ఆసిడ్ ఫాస్ ఫారిక్ డిల్యూట్; కాడ్ లివరు చమురు; లోహ సంబంధములు; హైపో ఫాస్ ఫయిట్సు.

వాపుదల — Inflammation.

1. శ్వాస సంబంధమగునది.

   అమ్మోనియా క్లోరీడ్ ఆవిరి; స్పిరిట్ ఈతర్ నైట్రస్.

2. అన్నకోశము, పేగుల సంబంధ మగునది.

   బిస్మత్ సంబంధములు; కెఫీన్; యూకలిప్టస్; హైడ్రాస్టిస్.

3. నాసిక సంబంధ మగునది.

   కార్బలైజ్డ్ సాల్టులు; క్యాంఫర్; కొకేన్.

4. గర్భాశయ సంబంధమగునది.

   అయొడోఫారం; జింక్ సల్ఫస్.

వాతరోగము — Rheumatism

1. ఉష్ణస్థితిలో:—ఆసిడ్ సాలిసైలిక్; ఆసిడ్ కిర్యసోటిక్; కోటో; ఫెర్రియి క్లోర్; ఓజోనిక్ ఈథర్; పొటాస్ సిట్రస్; క్వినిన్; సాలిసైలేట్లు; సాలోల్; ఫెనాసిటిన్.

2. దీర్ఘవ్యాపక స్థితిలో:— ఆసిడ్ సాలిసైలిక్; అమ్మోనియా అయోడైడ్; బెలడోనా; లినిమెంట్ కాంపొసిటం; లినిమెంట్ క్లోరోఫారం; కోటో; జెల్సీమియం; యూకలిప్టస్ ఆయిల్ (పైపూత); పొడాఫయిలిన్; ఓలియం గైనొకార్డి; ఓలియం కాజపట్; ఓలియం రోజిటోనిస్.

వాంతి కట్టుటకు — Vomitting.

బిస్మత్, కొకేన్, ఆసిడ్ కార్బాలిక్; క్లోరల్; ఇథర్; నైట్రోగ్లిసరీన్; పొంగువచ్చెడి ద్రవపదార్థములు; సోడావాటరు మొదలైనవి.

వాంతి కారులు — Emetics.

ఆలం (పటిక); ఇపికాక్; ఆవపిండి; జింక్ సల్ఫస్; జింక్ ఆసిటస్.

విరేచనములు (చీము, నెత్తురు, మలముతో పడుట.)—Dysentery.

హమామలిస్; హైడ్రాజరీ పెర్క్లోర్; పల్విస్ ఇపికాక్ కో; మార్ఫీన్; స్వచ్ఛమగు కెరిబీన్; బేల్; బిస్మత్; సాలిసైలిస్; ఓపియం; లెడ్ ఆసిటేట్.

వీర్యనష్టము — Spermatorrhoea

బెలడోనా; యెర్గాట్; ఫెర్రియి ఫెర్క్లోర్; ఫాస్ఫేట్సు ఆఫ్ ఐరన్ అండ్ క్వినిన్; ఈస్టన్సు సిరప్; సాలిక్సు నైగా; డామియానా.

వెక్కిలి — Hiccough.

స్పిరిట్ ఈథరిస్; క్యాంఫర్; క్లోరల్; అమిల్ నైట్రిస్; సోడా బైకార్బనేట్; స్పిరిటస్ క్లోరోఫారం.

వెఱ్ఱి — Insanity.

కనేబిస్; బ్రోమైడ్సు; క్లోరల్; డిజిటాలిస్; హయొసామిన్; హయొసీన్; జెల్సీమియం; మార్ఫిన్; సల్ఫొనల్.

పిచ్చికుక్క కాటువలన గలిగెడి రోగము — Hydrophobia.

కొకేన్; క్లోరల్; కనేబిస్; మార్ఫిన్; నైట్రోగ్లిసరీన్.

శ్వాసకోశములనుండి యెర్రని రక్తమును గ్రక్కుట — Haemoptysis.

ఆసిడ్ పైరోగాలిక్; ఆంటిపైరిన్; ఆలం; డిజిటాలిస్; యెర్గాట్; హమామలిస్.

శ్వాస కృచ్ఛ్రము — Dyspnoea.

ఆసిడ్ కార్బాలిక్; స్పిరిట్ ఈథరిస్; ఆమిల్ నైట్రైన్; నైట్రోగ్లిసరీన్; సోడియై నైట్రిస్.

శుద్ధరక్తనాళముయొక్క ఉబ్బుదల — Aneurism.

ఆకొనైట్; ఆమిల్ నైట్రైట్; డిజిటాలిస్; నైట్రో గ్లిసరీన్; పొటాస్ అయొడైడ్.

శూలనొప్పి — Colic.

ఈథర్; ఆమిల్ వెలీరియనస్; క్యాంఫర్; క్లోరోఫారం; క్లోరోడీన్; మెంతాల్ అయిల్ (పెప్పరుమింటు); కాజిపట్ ఆయిల్.

స్నాయువుల ఈడ్పు (రోగమువలన) — Spasm.

ఈథరు; స్పిరిట్సు అమ్మోనియా ఆరొమేటిక్; ఆమిల్ నైట్రిస్; క్యాంఫరు; టింక్చర్ క్లోరోఫారం యెట్ మార్ఫియా; ఓలియం మెంతా పిప్.

సోరియేసిస్ — Psoriasis.

పైన రాయుటకు:— ఆసిడ్ కార్బాలిక్; క్రయిసారొబైన్; ఆసిడ్ సాలిసైలిక్; ఓలియం గైనొకార్డి; ఇక్తియాల్; బాల్సం గర్జన్.

లోని కిచ్చుటకు:—ఆర్సెనిక్; ఓలియం గైనొకార్డి; లోహ సంబంధములు; కాడ్ లివరు నూనె; ఫాస్ఫరస్; క్వినిక్.

స్క్రోఫ్యులా — Scrofula.

కాల్సియం లవణములు; ఫాస్ఫేట్లు; ఫెర్రియి అయొడైడ్; లోహ సంబంధమగు లవణములు; అయొడీన్; అయొడొఫారం; కాడ్ లివర్ నూనె; క్వినిక్.

స్తనములయొక్క — Breast Affections.

1. వాపుదల:— బెలడోనా.

2. పాలను వృద్ధిజేయుటకు:—ఆసిడ్ ల్యాక్టిక్; జాబరాండి; మాల్టు యక్ స్ట్రాక్టు; ఆముదపు ఆకులు.

3. పాలను నిలుపుచేయుటకు:—బెలడోనా; కోనియం; యెర్గాట్; సలీక్ విరేచనకారులు.

4. స్తనాగ్రములయొక్క పుండు:—గ్లిసరీక్ ఆసిక్ ట్యానిక్; కొకేక్ హైడ్రోక్లోర్.

స్మృతి తప్పించెడి మందులు — Anaesthetics.

లోనికి పీల్చుట మూలమున:— ఈతర్; ఆమిల్ హైడ్రైడ్; క్లోరోఫారం; మెతిలీక్.

పైన రాయుటవలన:—ఆయాస్థానముల మాత్రమే.

ఆసిడ్ కార్బాలిక్; ఈతర్; కొకేక్.

స్వస్థావస్థయం దీయదగిన మందులు (వ్యాధి కుదిరిన పిమ్మట)—Tonics.

మీట్ (మాంస) సంబంధములు; సింకోనా; ఈస్టన్ను సిరప్; క్వినీక్; కాడ్ లివర్ నూనె; మాల్టు యక్ స్ట్రాక్టు.

క్షయరోగము — Phthisis.

లోనికి పీల్చుటకు:— ఆసిడ్ హైడ్రో ప్లూరిక్; క్రియసోట్; మెంతాల్; టెరిబీన్.

లోని కిచ్చుటకు:— ఆసిడ్ సిన్నమికం; ఆర్సెనిక్; కెఫీక్; కాల్సియం లవణములు; కొడీక్; క్రియసోట్; గ్వయిషల్ కార్బనస్; యూకలిప్టస్; బెంజోట్లు; కాడ్ లివరు నూనె; పేంక్రియాటిక్; పెప్సిక్; సాలిసైలేట్లు; హైపోఫాస్ ఫయిట్లు; మాల్టు.

క్షీణగతి— Collapse.

స్పిరిట్ ఈథరిస్; స్పిరిట్సు అమ్మోనియా ఆరోమేటిక్; అమ్మోనియా లోనికి పీల్చుట; అమిల్ నైట్రిస్; ఆల్కహాల్; టింక్చర్ డిజిటాలిస్; నైట్రో గ్లిసరీన్; స్ట్రిక్నిన్.

పైత్యకృచ్ఛ్రిము — Biliary Calculi

(పైత్యసంబంధ మగు రాళ్లు యేర్పడుట)

స్పిరిట్ ఈథరిస్; అమిల్ నైట్రిస్; క్లోరల్; మార్ఫీన్; నైట్రోగ్లిసరీన్:

మూత్రికృచ్ఛ్రిము — Urinary Calculi.

(మూత్రిసంబంధమగు రాళ్ళు యేర్పడుట)

అమ్మోనియా ఫాస్ఫస్; అమ్మోనియా బెంజోస్; లిథియం లవణములు; సోడా బెంజోస్; పైపరజీన్.

సౌందర్యరహస్యము.

ఆస్ట్రేలియా సమీపమునసున్న న్యూజీలండు ద్వీపమునందలి స్త్రీలు యొడలంతటికిని బురదను బట్టించుకొని అదియంతయు నారు నంతవరకును అటులనేయుండి అనంతరము పరిశుభ్రస్నానముచేసి దానిని గడిగివేయుదురట! ఇదియే వారల సౌందర్యమునకును ఆరోగ్యమునకును గారణమని చెప్పబడుచున్నది. పంది బురద మెచ్చుటకు సరియగు కారణమును మనము గ్రహింపజాలక పరిహాసాస్పదముగ బలుకుచుందుము!

ఒళ్లు పట్టుట — **Massage** (మెసాజ్).

భారతదేశమునందు ఒళ్లుపట్టుట యొక విధమగు చికిత్సాపద్ధతిగ చిరకాలము నుండి యెంచబడుచున్నది. ఈ వైద్య సంబంధమగు కసరత్తులు అనాదిగ హిందువులలోను చీనాదేశీయులలోను మాత్రమే గాక గ్రీకులలోను రోమనులలోను గూడ వాడుకయం దుండియున్నవి. 1728 సం॥ పాశ్చాత్యులనే యీవైద్యపద్ధతి ఇంగ్లాడునం దనుచరింపబడెను గాని 19 వ శతాబ్దపారంభమునగాని డెన్మార్కు-దేశములో కీళ్లనొప్పి, నాడీవ్యాధి, తుంటినొప్పి మొదలగు వ్యాధులకు యీ చికిత్సాపద్ధతి అనుచరణయం దుంచబడి యుండలేదు. ఈ "మెసాజ్" పద్ధతిలో శరీరసాధకమును గోరి తనంతట తాను చేయులకు బదులుగా మరియొకరు తనశరీరముపై బనిచేయుట తటస్థించుచున్నది. బెణుకులు, కీళ్లవాపులు, కీళ్లు బిగుసుకొని పోవుట, నరముల సంబంధమగునట్టియు అజీర్ణసంబంధమునట్టియు అస్వస్థతలయందును, మలబద్ధము నందును, పెన్నెముక వంకరతిరిగిన సందర్భములందును, యీ చికిత్సాపద్ధతు లుపయోగించుచున్నవి.

ఈ ఒళ్లు పట్టుట యొక్క యుద్దేశములు — (1) శరీర మంతటియొక్కగాని లేక శరీరముయొక్క యేపత్యేకభాగముయొక్కగాని పోషణమునుబలపరచుటయును, (2) వ్యాధివలన శరీరముయొక్క యే పత్యేకస్థానమునందైనను కలిగిన వాపులను, వాపుదల ఫలితములను, తొలగించెడి కార్యక్రమములం దధికోద్రేకతను గలిగించుటయు—అయియున్నవి. ఇదిగాక, యింయమూలమున స్నాయువులయొక్క ముడుచుకొనుశక్తి అధికరకు నశించియుండినయెడల మరల స్వస్థపఅచబడును.

శరీరముపైన రుద్దినగాని మెల్లగా చేతితో దువ్వినగాని రక్తపరిచారమునందు వెంటనే మార్పు గనిపించుచున్నది. చేతివేళ్ళు చర్మముపైన కొంతబలముతో నొత్తి పెట్టి మెల్లగా నడపినచో రక్తనాళములయం దుండెడి రక్తము ముందుకు పోయి మరల నాయొత్తిడిని తీసివేయగనే రక్తము తొందరగ వెనుకకు తిరిగి ప్రవహించుచున్నది. ఈ చురుకుదనమే రక్తపరిచారమునకు సహాయ మొనర్చుచున్నది. ఈ ఒడలు పట్టుటలో నెప్పుడును చేతులనుండిగాని కాళ్లనుండిగాని రక్తప్రవాహము గుండెవైపునకు బోవుటకు సహాయము నొనర్పవలయునుగాని యిందుల కెదురువైపుగా ని చేతులతో బనిచేయరాదు. ఇటుల క్రమమార్గమున నొత్తుటమూలమున పైవిధముగ రక్తపరిచార మధిక మగుచున్నది. ఇందుమూలమున మేదోనాళముల యందలి వ్యర్థపదార్థములు గూడ వెలువరింపబడుచున్నవి. చర్మమును బొటనవేళ్లునకును చూపుడువేళ్లునకును మధ్య గట్టిగా బట్టుకొని మెలివేసినయెడల ని రక్తపరిచార మధికమగుచున్నది.

చేతితోగాని వేళ్ళతోగాని చరచినయెడల రక్తప్రచారముయొక్క చురుకుదన మధికమై ఆస్థాన మెర్పడును.

గుద్దుటవలన నంతగా లాభ ముండనేరదు. ఈ యొడలు పట్టు పనిలో నేర్పరి యగువాడు ఎచ్చట వాపుదల లున్నదియు తాకుటవలన దెలిసికొనగలడు. ఇందు — దువ్వుట, తోముట, పిసుకుచు నొక్కుట, గిల్లుట, ఒత్తుట, పిండుట, చిందరవందర గా గొట్టుట — యిన్నివిధములగు పద్ధతులు గలవు. ఈపద్ధతు లన్నియు శరీరమర్దన మనకు సంబంధించియే యున్నవి. అంతరావయవములయొక్క ఆల్లికలపై బనిచేయ వలయునన్న యెక్కువబలము నుపయోగించ వలసియుండును; పాదముల యొద్దనుండి ప్రారంభించి క్రిమముగా కాళ్ళపైనకు రాయవలయును. పిక్కలయొద్ద రెండు చేతుల నుపయోగించవలసి యుండును.

శరీరమునందలి పశ్చిమభాగమునకును ఈ పద్ధతి నుపయోగింపవచ్చును. పొత్తి కడుపును పట్టుటలో మొదట చర్మమును గిల్లుచు, పిమ్మట స్నాయుప్రాకారమును చేతులలో గుండ్రముగ దిప్పుచు, పొత్తికడు పంతయు గదలునట్లుగ చేతులను త్వరితగతిని పేగులపైపులకు దీసికొని పోవలయును. ఈ కార్యక్రమమునం దెప్పుడును రోగి కేవిధమగు బాధయును కలుగగూడదు. జీర్ణాశయము, కార్జము, పేగులు వీనియొక్క అస్వస్థతలయందును, అతిమూత్రమునందును, స్నాయువులయొక్క పక్షవాత స్థితియందును, యీచికిత్సాపద్ధతి యుపయోగించునట్లు కనబడుచున్నది.

కీలయొక్కగాని చెయ్యియొక్కగాని యెముక తొలగినప్పుడుగాని, విరిగినప్పుడుగాని, కొయ్యబద్దలతో గట్టి కొంతకాల ముంచి మరల బయటికి తీసినప్పుడు, యీ "మెసాజ్" పద్ధతి నుపయోగింప వలసియుండును. ఇందుమూలమున నా అవయవము త్వరలో స్వాధీనమునకు రాగలదు. ఈ చికిత్సాపద్ధతి పైవ్యాధులయందు చిన్న వయస్సువారి కెక్కువ యుపకరించును. ఈ చికిత్సామార్గమున రక్తప్రచారమేగాక నరములయొక్క స్వస్థతకూడ సరిచేయబడును. ఆంధ్రదేశమునందలి ఓధ్రిమంగలివార లీ చికిత్సాపద్ధతిని గొంతవరకు దెలిసినట్లు గనబడుచున్నది. మళియాళ దేశమునందు యీ చికిత్సాపద్ధతి యెక్కువ వాడుకలో నున్నది. ఈ పనిచేయునప్పుడు చేతులకు కొంచెము వాసలీన్ నుగాని చమురునుగాని రాసుకొనుట మంచిది. అందువలన చేతులు పట్టునకు వీలుగా నుండును.

కొన్ని భారతీయౌషధములు.

లోధ్ర — Symplocos Racemosa.

(లొడ్డుగ)

బంగాళీము, ఆసాము, బర్మా ప్రాంతములయందలి దిగువ కొండలపై పెరుగు నొక చిన్నచెట్టు రైి యున్నది. దీని బెరడు సాధుస్నాయు ముకుళీనమున కుపయోగించుచు, పేగు సంబంధమగు అతివిరేచనములు, ఆమవిరేచనములు మొదలగు వానియందును, నంజు, నేత్రవ్యాధులు, కార్జాస్వస్థతలు, జ్వరములు, కురుపులు మొదలగు వానియందును, బనిచేయును. మారేడు— విషముష్టి యుతముగను, లేక, కాక కొడిసె బెరడుతోడను, జేర్చి— పేగువ్యాధుల కగు నసేక ఔషధయోగములలో నిది యుపయోగింపబడుచున్నది. గర్భాశయ సంబంధమగు నల్లికలయొక్క— సడలింపు వలని నొప్పులయందు 20 గ్రెయిసుల పొడిని చక్కెరతో జేర్చి యిచ్చిన మంచిపని చేయును; దినమునకు రెండు లేక మూడుపర్యాయములు మూడు నాలుగు దినములవర కియ్యనగును. ఆట్టి విషయములలో అరదార్శిము మోతాదులో దార్శివకముగ నిచ్చిన నెక్కువగ బని చేయునట్లు తెలియుచున్నది. జ్వరములు, జిగటవిరేచనములు, కారిజ వ్యాధులు— వీటిలో నితరఓషధులతో గూడిన కషాయములును, నానబెట్టిన రసమును (ఇన్‌ఫ్యూజ్) ఉపయోగముగ నుండును. పండ్లనుండి రక్తము గారు చున్న పుడును, పంటి చిగుళ్లు జిగురుగ నున్న పుడును లోధ్ర చెట్టుయొక్క మానుతో జేసిన కషాయము నుపయోగింపనగును. కొండనాలుక పొడగరించినపుడు యీ కషా యమును గొంచెము తేనెతో గలిపి గండూషముగ నుపయోగించును.

అశోక — Saraca Indica.

అశోకవృక్షముయొక్క బెరడు స్నాయువులను ముడుచుకొనునట్లు చేయుచు గర్భాశయబాధలకు శమనమును గలుగజేయును. దీనిబెరడుతో జేయబడిన కషాయ మును సామాన్యముగ నుపయోగింతురు. 4 ఔన్సుల బెరడును 4 ఔన్సుల పాల లోను 16 ఔన్సుల జలములోను గలిపి యిడుకబెట్టి ఆజలము ఆవిరియైపోవునంత వరకు మరగ బెట్టినచో నీకషాయ మేర్పడును. గర్భాశయపు నొప్పిసమయమున దీనిని రెండు లేక మూడుమోతాదులలో నియ్యనగును. ఈ మందును ఋతుస్రావపు నాల్గవ దినమున బ్రారంభించి స్రావము నిలచువరకును నియ్యవలయును. బెరడునుండి చేయ బడిన దార్శివకము యీ గర్భాశయాస్వస్థతయందు బాగుగా పనిచేసినట్లు డాక్టరు కోమన్ గారు చెప్పుచున్నారు.

అర్క — Gigantic Swallowwort.

(జిల్లేడు)

ఈ చిన్న చెట్లు (పొదలు) బంగాళా ప్రాంతములలోను, ఉత్తరహిందుస్థానము నందును, దక్షిణయిండియా యందును, బీడు భూములలోను బెరుగుచుండును. దీని యొక్క— వేళ్లు, ఆకులు, రసము, పుష్పములు— ఔషధమున కుపయోగించును. ముదిరిన చెట్లయొక్క—వేళ్లు యొక్క—వ యుపయోగముగ నుండును.

ఈ ఓషధి గుండెపైన డిజిటాలిస్ వలె పనిచేయును. జిల్లేడుపాల యందు చురుకును బుట్టించు గుణ ముండి యున్నది. వేరుయొక్క— బెరడు, బలవర్ధకౌషధముగ బనిచేసి, శరీరములో మంచి మార్పును గల్పించి, యీడ్పును బోగొట్టునట్లు జేసి, కఫమును వెలిబుచ్చునట్టి శక్తిని గలిగి యున్నది. పెద్ద మోతాదులలో వాంతికొరిగ వర్తించును. ఆల్టరెటివ్‌గ మోతాదు 3 గ్రా॥ మొదలు 10 గ్రా॥ వరకును, వాంతికొరిగ 30 గ్రా॥ మొదలు 60 గ్రా॥ వరకును. ఇది పైత్యసాధ్యము నధికపరచి పేగులలోని బాధను తగ్గించి ఆమవిరేచనకారణముల దొలగించి రేగుదల నణచివేయును. కొఱుకు వ్యాధి సంబంధమగు నస్వస్థతలయం దిది మంచి ఔషధముగ బనిచేయుచు, "శాకవర్గ పాదరసము" (Vegetable Mercury) అని పిలువబడు చున్నది; విడిచివిడిచివచ్చు జ్వరములయందు పనిచేయును. జ్వరగతియందు చెమటను గూడ బుట్టించును. పుష్పములు జీర్ణకారిగను, బలవర్ధకముగను బనిచేయును. రసము జీర్ణకోశమునం దంతటను ఉత్సాహమైన రేగుదలను బుట్టించును. గర్భస్రావము కలుగునట్లు చేయుటకును, కొత్తగా బుట్టిన బిడ్డల జంపుటకును— దీని నుపయోగించుట మూలమున గొందఱు దుర్మార్గులు నేరములు చేయుచుందురు.

రసభస్మము 1 గ్రా॥ రసాంజనము (ఆంటిమొని సల్ఫయిడ్) 2 గ్రా॥ వేరు బెరడుపొడి 5 గ్రా॥—వీని నన్నిటిని తేనెతో గలిపి మాత్రగా జేసి— బూరకాలు వ్యాధియందును, కొఱుకు వ్యాధియందును దినమునకు రెండు లేక మూడు మాత్రల చొప్పున నియ్యనగును.

పాముకాటునకు:—

జిల్లేడుపాలను గోలీకాయ యంత మాత్రగా జేసి తమలపాకులో బెట్టి సర్ప దష్టునిచే నమలించవలయును; వాంతి కలుగునంత వరకును ప్రతి అరగంటకును యిటులనే యియ్యవలయును. రెండు మోతాదుల నిచ్చిన పిమ్మట పరిమాణమును

తగ్గించ వలయును; అవసరమైనచో 9 మోతాదుల వరకును నియ్యనగును. రోగి గుటక వేయలేనిచో జిల్లేడుపాలను నీటితో గలిపి యియ్యవచ్చును.

సర్పదష్టానంతరము రెండు లేక మూడు ఆకులను నమలి మ్రింగవలయును. వేరును నీళ్లతో అరగదీసి పాము కరచినచోట ఆ గంధమును వేయనగును.

విశల్యకరణి — **Delphinium Denudatum.**

పాము విషమునకును, నాభివిషమునకును విరుగుడుగ నుపయోగింతురు. కషాయము, 1 కి 10 వంతుల నీటితో జేసి, 2 దా॥ మొదలు 4 దా॥ వరకుగల మోతాదులో నియ్యవలయును. పంటినొప్పియందు వేరును నమలవలయును. కొఱుకు వ్యాధియందును కీళ్ళనొప్పియందును ఆల్టరెటివుగ నుపయోగించును. రావణుని శక్తిబాణముచే మూర్ఛనొందిన లక్ష్మణుని పునర్జీవితునిగ జేయుటకుగాను హనుమంతుడు గంధమాదనపర్వతమునుండి దెచ్చుటకు నియోగింపబడిన దీ ఓషధి కొరకే! వానరవైద్యుడగు సుషేణుడు దీనియొక్క అమోఘతను గూర్చి చెప్పియుండెను.

నారింజ — **Orange.**

పుల్లని పండ్లలో నారింజ శ్రేష్ఠమైనది. రక్తశుద్ధిని జేసి ఆకలిని బుట్టించును. స్కర్వీ వ్యాధికి వ్యతిరేకముగ బనిచేయును. పైత్యదేహములవారలకు భోజనసమయమున మిక్కిలి యుపయోగించును. దగ్గు, రొమ్ములపడిసెము, అతిమూత్రము, కార్జ హృదయాస్వస్థతలయందును బనిచేయును. పిల్లలకు పాలతో గలిపి యిచ్చినయెడల జీర్ణాశయాస్వస్థత సరిచేయును.

నిమ్మ — **Lemon.**

మశూచి, పొంగు వ్యాధులయందు దాహము విశేషముగ నుండినయెడల 4 డ్రా॥ మొదలు 6 దా॥ మోతాదులో నిమ్మరసమును యియ్యనగును. కీళ్ళనొప్పి యందును ఉపయోగించును. శ్వాసకోశములు, పేగులు, గర్భాశయము మూత్రాశయము - వీటి నుండి గలుగు రక్తస్రావములందుగూడ నుపయోగమగును. స్కర్వీవ్యాధియందుపయోగించును. ఇన్‌ఫ్లూయంజా వ్యాధియందు వేడి నిమ్మరసము పనిచేయును. సమాన భాగ

మగు నీటితో గలిపిన నిమ్మరసము కొలరా ఫైఫాయిడ్ ల యందు సాధుకిమిహర ముగా నుపయోగించును. పాలు గలియని ఘాటగు కాఫీతో నిమ్మరసము గలిపి యిచ్చిన యెడల చలిజ్వరమును గుదుర్చునని చెప్పబడియున్నది. ఉద్భితమగు పడి సెమునందు ఒక పైంటు ఉడుకునీటిలో రెండు నిమ్మకాయల రసమును గలిపి కొంచెము చక్కెరనుగూడ గలిపి పుచ్చుకొనినచో మంత్రిమువలె పనిచేయును. ప్లీహము అభివృద్ధినందిన విషయములో ప్రతిదినమును ఒకపండును ఉప్పుతో సేవించినయెడల గుణము నిచ్చును. తలపైన నిమ్మరసమును రుద్దినచో చుండును పోగొట్టును. ఉన్మత్తులకు నిమ్మరసమును తలపై మర్దనచేయుచుండు.

మాదీఫలము — Citrus Medica.

దీని రసము సువాసనను గలిగి జీర్ణకారిగ బనిచేయును. పైత్యసంబంధమగు వాంతులను గట్టించును. ఈ రసమును జేర్చి షరబతును జేసి మాదీఫలరసాయన మను పేరున విక్రయించుచుందురు.

పాలు — Lactus.

(MILK)

పాలయందు విటమిన్స్ యుండును. ఎముకలు, నరములు, స్నాయువులు, తక్కిన అల్లికలును — యెదుగుటకును, పోషణమునకును పాలు ఉపయోగించును. ఆవుపాల యందు కంటె బర్రెపాలయందు యెక్కువ కొన్ని యుండును. గాడిద పాలయందు క్షారపదార్థములును కొద్దివ్వును తక్కువగా నుండి చక్కెర యెక్కువగా నుండును. మనిషిపాలయందు కొద్దివ్వపదార్థ మధికముగా నుండి క్షారములు తక్కువగా నుండును

ఆవుయొక్క వర్ణమునుబట్టి దానిపాలయందలి గుణము భేదించునని ఆయుర్వేదము చెప్పుచున్నది.

(1) నల్లఆవుపాలు వాతపిత్తకోపమునందు మంచి పనిచేయును. (2) పసుపు వర్ణముగల ఆవుపాలు వాతపిత్తములయందు గుణము నిచ్చును. (3) తెల్లఆవుపాలు జీర్ణించుట కష్టమై కఫసంబంధమగు నస్వస్థతను గలుగజేయును. (4) ఎర్రఆవుగాని బట్టల ఆవుగాని యిచ్చినపాలు వాతపిత్తకోపమునందు మంచిఫలితము నిచ్చును. (5) దూడను గల ఆవు పాలు మంచివి. (6) దూడలేని ఆవుపాలు మంచివి కావు. (7) చాలదినముల

కిందయినాని ఆవుపాలు బలవర్ధకౌషధముగ బనిచేసి త్రిదోషముల నివారించును. బర్రెపాలు ఆవుపాలకంటె నెక్కువ తీపిగాను, చిక్కగాను, చమురు సహితముగను నుండును. ఈపాల నెక్కువగా దాగినచో నిదర్శమత్తు కలిగి, ఆకలి చెడి, జలుబు చేయును. కొందరకు విరేచనములుగూడ నగును. మేకపాలు తియ్యగా నుండి, చలవ జేసి, మలబద్ధమును గలుగజేయవచ్చును; యిది బలము నిచ్చి ఆకలిని వృద్ధిచేసి జీర్ణత నధికపరచును. గొర్రెపాలు ఉప్పగానుండి, వేడిచేసి, తేలికగా జీర్ణము కాను. గుఱ్ఱపుపాలు ఉప్పగా నుండి బలము నిచ్చును. గాడిదపాలు తేలికగా జీర్ణమగును. ఒంటెపాలు తేలికగా నుండి, తియ్యగా నుండి, కొంచెము ఉప్పగా నుండి, సాధువిరేచనకారిగ బనిచేయును. ఏనుగుపాలు స్నాయువులకు బలము నిచ్చును.

ఆవుయొక్కగాని బర్రెయొక్కగాని పెరుగు పచ్చకామాల వ్యాధియం దుపయోగింపుచు రాగివలన కలిగిన విషఫలితములకు విరుగుడుగ బనిచేయును. అందు కారణమునసే తామ్రభస్మము నిచ్చిన విషయములలో విరుగుడుగ పెరుగును దాగింతురు. మిరియాల పొడితో గలిపి యిచ్చిన పెరుగు పామువిషమునకు ప్రతీవాతముగ బనిచేయును. నెయ్యి, పటికబెల్లము, తేనె— వీనిని గలిపి చిన్నబిడ్డలయొక్క సామాన్యవ్యాధుల కన్నిటికి నియ్యవచ్చును. తరచుగా నెడ్చునట్టియు, తల్లిపాలను దాగనట్టియు, బిడ్డలకు— ఉప్పును, నేతితోడను, పటికబెల్లముతోడను గలిపి యియ్యనగును.

ఈశ్వరవేరు — **Aristolochia Indica.**

ఈ వేరును పాముకాటులయందు లోనికిని పైకినికూడ నుపయోగింతురు. తేలు కుట్టుటకుగూడ నుపయోగింతురు. బొల్లియందు దీనిని తేనెతో నరుగదీసి లోనకిచ్చెదరు. నంజువ్యాధియందుగూడ గుణము నిచ్చునని చెప్పబడుచున్నది. మిరియాలపొడితో గలిపి యిచ్చుటవలన కలరావ్యాధియందును అజీర్ణవిరేచనముల యందును బ్రయోజనకారిగ నుండును.

సాలామిశ్రి — **Orchis Mascula.**

ఇది పర్షియా ఆఫ్గనిస్తాన్ దేశములలో నుత్పత్తి యగుచున్నది. దీనియొక్క దుంపలు ఔషధముగా నుపయోగింప బడుచున్నవి. ఒక టీస్పూన్ యీపొడిని ఒక గిన్నెడుపాలలో వేసి యుడుకబెట్టి పుచ్చుకొనినయెడల మంచిఆహారముగ వర్తించును. సంభోగశక్తిని బలపరచును. నరముల బలహీనత యందును యిది యుపయోగించును.

పథ్యము: కారము, ఆమ్లపదార్థములు, కారపుదినుసులు, మత్తుపదార్థములు, రాత్రిలు మేలుకొనుట, సంభోగము—వీటిని త్యజింపవలయును.

కర్పూరవంగ – Tomatoes.

దీనియొక్క గుంజును, రసమును— జీర్ణకారులు; రక్తమును పరిశుద్ధపరచును. ఇందు మూడు విధములగు విటమిన్స్ యుండినట్లు చెప్పబడుచున్నది. ఐరోపా అమెరికాయందు దీనియొక్క రసమును నారింజరసమునకు బదులుగా నుపయోగించెదరు. కార్శ్యమును కల్గించుటకు బనిచేయునట్లు చేయును. కీళ్ళనొప్పి వ్యాధిగ్రస్తులు వీనిని తినరాదు.

1. విటమిన్స్ ఆహారము లన్నిటిలోను కర్పూరవంగ మిగుల బలమైనది.
2. రక్తమును శుద్ధిచేయుటయందు దీనికి పెట్టినది పేరు.
3. జీర్ణాశయమునందలియు పేగులయందలియు క్రిమిసంఘములను క్రమస్థితిలోనికి దెచ్చును.
4. మూత్రగ్రంధులయొక్క కార్యకల్పమునుగూడ బాగుపరచును.

వేరుసెనగలు – Groundnut.

వేరుసెనగలు పైత్యమును వృద్ధిచేయునని చెప్పబడుచున్నది. వేరుసెనగనూనెను ఆలివ్ ఆయిల్‌కును బాదంనూనెకును బదులుగా నుపయోగించవచ్చును. ఆహారపదార్థముగ బలము నిచ్చును; రొట్టెలుగా జేసికొని తినవచ్చును; దీనినుంచి పెన్నుగూడ చేయుదురు.

మామిడిపండు – Mango.

ఇండియాదేశమునందలి ఫలములలో నెల్ల నిదియే శ్రేష్ఠమని చెప్పవచ్చును. పచ్చిమామిడికాయలలో పుల్లగా నుండునవి ఊరుగాయగా నుపయోగింతురు. ఈ మామిడిపండ్లయందు "రసములు" అని యొకజాతి యుండును. అవి రోగులకు ఆహారముగ నుపయోగించును. తేలికగ జీర్ణమగును. వీనియందు "బంగినపల్లి" జాతి పండ్లు కూడ ఆహారముగ నుపయోగింపవచ్చునుగాని విశేషముగ దినినయెడల నస్వస్థతను గలుగజేయవచ్చును. ఇప్పుడు వేలకొలది యీ మామిడిపండ్లు యిండియానుండి యింగ్లాండునకు రవాణా యగుచున్నవి. ఆంగ్లేయులు కూడ దీని రుచిని గ్రహించిరారు.

వ్యాధిసూచిక.

	పుట.
అజీర్ణవ్యాధి	... 241
అతిమూత్రము	... 288
అతివిరేచనములు	238,239,241
అతిసారవిరేచనములు	... 266
అధికకాలము మంచముపట్టుటవలన గలుగుపుండ్లు	... 285
ఆస్త్రింజెంట్లు	... 259
ఆకుపచ్చ విరేచనములు	... 289
ఆఘాతణలవణములు	... 258
ఆల్టరెటివ్సులు	... 258
ఉబ్బసము	... 231
ఋతుసావవ్యాధులు	230,241,242,244
ఎలుకలు	... 254
ఏటికపాములు	... 257
ఒడలు దురదలు	... 255
కడుపు ఉబ్బరము	257.259
కనురెప్పల ఉబ్బుదల	... 282
కఫహరులు	... 262
కాలరా	236 - 237
కంతు లేర్పడుట	... 255
కారిజముయొక్క క్షీణత	... 235
కారిజవ్యాధులు	... 240
కాలినగాయములం	... 283
కాళ్లు, చేతులు స్వాధీనము నుండి తప్పి గంతులువేయుట	287
కీళ్లనొప్పి	... 252
కురుపులు	... 281
కుష్ఠవ్యాధి	... 264
కుసుమవ్యాధి	... 244
కొంకుపువ్యాధి	... 254
కొంకుపుపుండు	... 286
కోరింతదగ్గు	... 250
గజ్జి	... 258
గర్భసావము	... 280
గర్భిణియందు వాంతులు	... 254
గవదలు	... 264
గుండెఆదరు	... 250
గుండెనంజు	... 250
గుండెవ్యాధి	... 256
గొంతు బొంగుపోవుట	... 253
,, (హిస్టీరియాలో)	... 282
గొంతునొప్పి	... 252
గొంతుయొక్క రేగుదల	... 255
గొంతునొప్పికి గండూషము	... 253
గోరుచుట్టు	... 265
గౌట్ (వాతరోగము)	... 246
చలిజ్వరము	... 248
చిడుము	... 258
చిన్నబిడ్డగుణము	... 289
చుండు	... 280
చెవిపోటు	... 242
జలుబు	... 241
జలోదరము	... 280
జ్వరము	... 256

	పుట.
జ్వరఫలితమగు బల్ల	... 249
జిగటవిరేచనములు	... 244
జీర్ణకారి	... 237
డయూరిటిక్సు	... 261
డయఫారిటిక్సు	... 261
తలనొప్పి	... 247
తలజెండుకల వృద్ధికి	... 254
తామర	... 256
తాగుడునందు అభిలాషను మాన్పుటకు	... 237
తాగుబోతునకు గలుగు సంధి గుణము	... 288
తుమురువాయువు	... 288
తేనెటీగకాటు	... 233
తేలుకాటు	... 267
దగ్గు	... 234
ధాతునష్టను	... 233
దీర్ఘవ్యాపితమగు కీళ్లనొప్పి	... 252
దుర్వాయువులను, క్రిమి జాలములను నశింపజేయు మందులు	... 242
నరములసంబంధమగు బలహీనత	... 249
నల్లులు	... 233
నంజు	... 241
నులిపురుగులు	... 257
న్యుమోనియా	... 251
పంటినొప్పి	... 255
పండ్లపొడి	... 255
పండ్లు వచ్చునపుడు కలుగు కలత	258
పచ్చకామాల	248
పసిరికెలు	248

	పుట.
పాముకాటు	... 267
పాండురోగము	... 231
పిత్తాశయ సం. రాళ్ళు	... 245
ప్లీహవ్యాధులు	... 240
పురుగుకాటు	... 236
పులిపిరికాయలు	... 267
పేలు	... 250
ప్రేగులనుండి రక్తము	... 245
పొంగువచ్చు ద్రవపదార్థములు	... 257
బట్టతల	... 230
బలవర్ధకౌషధములు	... 262
బల్ల పెరుగుట	... 248
బాధతో గూడిన పుండు	... 238
బ్రాంకో న్యుమోనియా	... 235
బిడ్డలయందు ఎముకలలో పట్టులేకుండుట	... 250
మలబంధము	235,239
మశూచి	... 258
ముఖపార్శ్వము వంకరపోవుట	... 244
మూగగజ్జి	... 242
మూర్ఛ	... 245
మూత్రికృచ్ఛ్రము	... 265
మూత్రగ్రంధులయొక్క తీవ్రదశ	238
మూత్రాశయ శూలనొప్పి	... 236
మూత్రవిసర్జనము స్వాధీనము తప్పుట	248
మూత్రాశయవ్యాధి	... 249
మూలశంక	... 256
మెదడుయొక్క పొరల వాపుదల	249
రక్తస్రావము	245, 46
రాచకురుపులు	... 231
రొమ్ముపడిసెము	282 - 284

	పుట.		పుట.
లైం వాటరు	... 258	శీతకాలపుగజ్జి	... 284
వ్రణములు	... 231	శూలనొప్పి	... 286
వాంతులు	... 266	సన్నిపాతజ్వరము	... 245
విరేచనకారులు	... 239	సెగవ్యాధి	... 246
వీర్యనష్టము	... 266	హిస్టీరియా	... 247
వెక్కిలి	... 247	హృయవ్యాధి	246,250,251

రా బో వు గ్రం థ ము

మానసిక చికిత్స

వే చి యుం డు డు!

ఔషధసూచిక.

	పుట
అ	
అకేసియా గం	... 7
అంగ్యుయెంటం ఆయొడిన్	... 117
అంగ్యుయెంటం ఫాటాసిఆయొడైడ్	155
,, ,, హైడ్రార్జిరీ	... 109
,, ,, ఆయొడైడ్ రుబ్రం	... 109
,, ,, కంపాజిటం	... 109
,, ,, సైక్లోటిన్	... 110
,, ,, డిల్యూట్	... 110
అతిమధురము	... 108
అసిసి	... 47
అమ్మోనియం	... 44
అమ్మోనియం క్లోరీడ్	... 45
,, కార్బనేట్	... 44
,, బెన్జోస్	... 44
,, బ్రోమైడ్	44,159
,, హైపోఫాస్ఫిస్	... 141
,, ఆర్	... 57
ఆయొడిన్	... 118
ఆయొడోఫారం	... 112
,, ఆయింట్‌మెంట్	... 118
,, గాజ్	... 118
ఆయొడైడ్ ఫెసాల్	... 22
ఆసాఫటీడా	... 60
ఆ	
ఆక్వా	... 49
ఆక్వా అసిసి	... 47
ఆక్వా క్యాంఫర్	... 68
,, క్లోరోఫారం	... 77
,, మెంతాపిప్	... 124
,, రీజియా	... 35
ఆకొనైట్	... 89
ఆట్రోపీన్	... 213
ఆంటిఫెబ్రిన్	... 226
ఆంటిమోనియం టార్టరేటా	... 47
ఆంటిమోనియల్ వైన్	... 48
ఆటా ఆఫ్ రోజ్	... 165
ఆంటిపైరిన్	... 226
ఆనాకార్డియం	... 203
ఆమిక్‌డాలా	... 46
ఆమిల్ నైట్రైస్	... 46
ఆముదపు ఆకులు	... 168
ఆయింట్‌మెంట్ ఆఫ్ రెడ్ ఆయొడైడ్ ఆఫ్ మెర్క్యురి	... 109
ఆయింట్‌మెంట్ బెలడోనా	... 68
ఆయింట్‌మెంట్ బోరిక్	... 20
ఆయిల్ ఆఫ్ టర్పెంటీన్	... 190
ఆరంటి	... 61
ఆర్జంటి నైట్రస్	... 59
ఆరికోనట్	... 212
ఆరి యొట్ సోడియో క్లోరీడం	... 208
ఆరిస్టాల్	... 225
ఆర్సెనిక్	... 16
ఆర్సెనియస్ ఆయొడైడ్	... 17
,, ఆసిడ్	... 16

	పుట.
అలమ్	.. 48
అలోజ్	... 42
అల్కహాల్	... 41
,, ,, అబ్సలూటం(అసలైనది)	41
అల్ఫా నాఫ్తాల్	... 214
ఆలివ్ ఆయిల్	... 181
అలెటిన్	... 224
అవాలు	... 172
అసిడ్ ట్యానిక్	... 88
,, టార్టారిక్	... 89
,, నైట్రిక్ డిల్యూట్	... 85
,, నైట్రో హైడ్రోక్లోర్ డిల్యూట్	... 85
,, ఫాస్ఫారిక్	... 86
,, ,, డిల్యూట్	... 86
,, సల్ఫ్యూరిక్	... 88
,, ,, డిల్యూట్	... 88
,, సాలిసైలిక్	... 86
,, హైడ్రోక్లోరిక్ డిల్యూట్	88
,, హైడ్రోఫ్లూరిక్	... 85
,, హైడ్రోబ్రోమిక్ డిల్యూట్	88
,, హైడ్రోసియానిక్ డిల్యూట్	84
అసిటిక్ అసిడ్ ఆఫిషియల్	... 8
అసిటిక్ అసిడ్ గ్లేసియేల్	... 8
,, ,, డిల్యూట్	... 9
అసిటేట్ ఆఫ్ లెడ్	... 142

ఇ

ఇక్తియాల్	... 206
ఇన్ఫ్లూవిక్	... 189
ఇక్ఫ్యూజ్ ఆరంటి	... 61
,, కలంబా	... 68
,, జెనక్ కొ	... 101
,, డిజిటాలిస్	... 92
,, బక్కు	... 65
,, రీయై	... 160
,, సార్సా	... 170
,, సెన్నా	... 172
,, సెనిగా	... 171
ఇపికాక్	... 117
,, జైన్	... 118

ఈ

ఈథర్	... 40
ఈసరీక్ సల్ఫేట్	... 219
ఈస్టక్సు సిరప్	... 225

ఉ

ఊడ్ ఆయిల్	... 206
ఊప్పు	9,178
ఊల్లిపాషాణము	... 16

ఎ

ఎక్స్ట్రాక్టు ఆఫ్ ఓపియం	... 186
,, ,, కాల్చికం	... 82
,, ,, గ్రిండేలియా లిక్విడ్	205
,, ,, జెనన్ (1)	... 29
,, ,, స్ట్రిమోనియం	... 188
,, కోలా లిక్విడ్	... 207
,, జాంబూల్ లిక్విడ్	... 207
,, నక్సు వామికా లిక్విడ్	180
,, ,, సాలిడ్	... 180
,, బెలడోనా లిక్విడ్	... 68
,, సాలిడ్	... 62
,, బేరి లిక్విడ్	... 212

	పుట.
ఎక్ట్రాక్టిడ్ ఆర్గోటా లిక్విడ్	... 98
,, యూనమి లిక్విడ్	... 95
,, ,, సిక్కం	... 95
,, రీయై	160
,, సార్సా లిక్విడ్	... 170
,, హయోశామి	... 111
ఎక్ట్రాక్టం కాలూసింత్ కో	... 88
,, కాస్కారాసాగ్రిడ లిక్విడ్	78
,, ,, ,, సాలిడ్	... 72
ఎక్ట్రాక్టం కెనేబిస్ ఇండికా	70
,, కోకా లిక్విడ్	... 81
ఎఫర్ జెసెంట్ లిటియం సిట్రేట్	122

ఏ

ఏ. బి. సి. లినిమెంట్	... 215
ఏలకులు	... 71
ఏ. సి. ఇ. మిక్చర్	... 215

ఐ

ఐరన్	... 95

ఓ

ఓపియం	... 131
ఓలియం ఆనిసి	... 47
,, రొసెని	... 161
,, పులొగాగి	... 208

క

కన్ఫెక్షన్ ఆఫ్ రోజెస్	... 165
కపుల	... 228
కర్పూర తైలము	... 190
కరోబిక్ సబ్లిమేట్	... 110
కట్టపూసె	... 206

	పుట.
కలబంద	... 42
కలంబా	... 67
కలోడియం	... 82
కవిరి	... 78
కస్తూరి	... 126
కాడ్ లివర్ ఆయిల్	... 125
కాచు	... 78
క్యాజిపట్ ఆయిల్	... 66
కాపర్ సల్ఫేట్	... 220
కాప్సికం	... 71
క్యారన్ ఆయిల్	... 216
కార్డమం	... 71
కార్బాలిక్ ఆయిల్	... 28
,, ఆసిడ్	... 20,21,22
,, ,, ఆయింట్‌మెంట్	28
,, ,, లోషన్	... 22
క్యాలూమెల్	... 110
కాలూసింత్	... 88
కాల్చికం	... 81
కాల్చికం క్లైన్	... 82
కాల్సియం	... 67
,, క్లోరైడ్	... 67
కాల్సియై ఫాస్ఫస్	... 67
,, హైపొఫాస్ఫిస్	... 67,141
కాస్కారా సాగ్రిడ	... 72
కాస్టిక్ పొటాష్	... 145
క్యాస్టర్ ఆయిల్	... 161
కాల్సియం బ్రొమైడ్	... 158
,, సల్ఫైడ్	... 217
క్యాంఫర్	... 68
క్యాంఫరేటెడ్ కార్బాలిక్ ఆసిడ్	22

	పుట.
క్యాంఫారిక్ ఆసిడ్	... 202
క్వినిన్ హెలీరియేనస్	... 80
,, సల్ఫేట్	... 80
కియసోట్	... 86
,, ఆయింట్‌మెంట్	... 86
కసెబిస్ ఇండికా	... 69
కఫీన్	... 65
,, హెలీరియేనస్	... 66
,, సిట్రస్	... 66
కంతారిడిస్	... 70
క్రోటా పెపిరేటా	... 87
క్యుబెబ్స్	... 89
కొకేన్	... 81
కొడీనా	... 81
,, ఫాస్ఫస్	... 81
కొపేబా	... 84
కొరియాండర్	... 85
,, ఆయిల్	... 86
కోకా	... 80
కోడిగుడ్డు	... 219
కోటన్ ఆయిల్	... 88
కోనియం	... 84
,, ఆయింట్‌మెంట్	... 84
కోమిక్ ఆసిడ్	... 28
క్లోరల్ హైడ్రస్	... 74
క్లోరోడీన్	... 224
క్లోరోఫారం	... 75
కోలా	... 207
కోల్డు బాత్	... 50
క్వినో	... 120

	పుట.
క్రిసారోబైన్	... 77
క్రిసోఫానిక్ ఆసిడ్	... 218
,, ఆయింట్‌మెంట్	... 218
క్లైలాల్	... 226

గ

గర్జన్ బాల్సం	... 206
గ్లాబర్సు సాల్టు	... 182
గ్లిజరిన్మ ఆసిడ్ కార్బాలిసై	... 22
గ్లిరిక్	... 217
గాల్సు	... 25
గాలిక్ ఆసిడ్	... 26
గం అకేసియా	... 7
గంజాయి	... 69
గిరిండేలియా	... 205
గ్లిసరీట్	... 101
గ్లిసరీనం ఆసిడ్ కార్బాలిసై	... 22
గులాబి పుష్పము	... 164
గ్రిగరీజ్ పౌడర్	... 161
గ్రే పౌడర్	... 108
గ్వైషల్ కార్బనేట్	... 205
గోకూర్	... 227
గోల్డు బ్రోమైడ్	... 208

చ

చక్కెర	... 165
చలువ మిరియాలు	... 89
చింతపండు	... 189
చెందిని అత్తరు	... 167
చేదు నారింజ	... 61
చైరేటా	... 78

జ

	పుట.
జనప్	... 101
జలము	... 49
జాజికాయ	... 127
జాబరాండి	... 118
జాంబూల్	... 207
జింక్	... 199
జింక్ ఆక్సైడ్	... 200
జింక్ ఆయింట్ మెంట్	... 200
,, అసిటేట్	... 200
,, క్లోరీడ్	... 200
,, వెలీరియేనస్	... 199
,, సల్ఫేట్	... 201
జింజర్	... 201
జింజిబర్	... 201
జీడిమామిడి	... 208
జెల్సీమియం	... 100
జూనిపర్ ఓలియం	... 119

ట

	పుట.
ట్రాగకంతా	... 215
టామరిండ్	... 169
టార్ ఆయింట్ మెంట్	... 218
ట్రార్టరేటెడ్ సోడా	... 174
టింక్చర్ అయొడిన్	... 116
,, అసాఫటీడా	... 60
,, ఆకొనైట్	... 89
,, ఆఫ్ జింజర్	... 202
,, ఆరంటి	... 61
,, ఆలోజ్	... 48
,, ఓపియం	... 186
టింక్చర్ కలంబా	... 68
,, కాచు	... 78
,, కాప్సికం	... 71
,, కాంఫర్ కొ	69,187
,, కార్డమం కొ	... 72
,, క్యుబెబ్	... 89
,, కెనేబిస్ ఇండికా	... 70
,, కోనియై	... 84
,, చైరేటా	... 74
,, డిజిటాలిస్	... 92
,, జాబరాండి	... 119
,, జింజిబ్రస్	... 202
,, జెనప్ కొ	... 101
,, జెల్సీమియై	... 100
,, నక్సు వామికా	... 180
,, ఫెరై పెర్ క్లోర్	... 100
,, బక్కు	... 65
,, బెంజాయిన్ కొ	... 17
,, బెలడోనా	... 68
,, రీయై కో	... 161
,, లూబేలియా ఈథరిస్	... 128
,, వెలీరియేనా అమ్మోనియేటా	199
,, స్ట్రమోనియై	... 183
,, స్ట్రాఫాంతస్	... 184
,, సింకోనా	... 80
,, సెన్నా కొ	... 172
,, సెనిగా	... 171
,, హయోస్కామి	... 111
,, హామామిలిస్	... 103
,, హైడ్రాస్టిస్	... 111
టిన్నిట్రిక్	... 196

	పుట.
టిన్‌నిట్రిక్ బేబ్లెట్సు	... 198
టెపిడ్ బాత్	... 50
టెరిబీన్	... 189
టోలూ	... 61
డ	
డనవన్ సు సొల్యూషన్	... 17
డయూరిటిక్	... 204
డామియానా	... 211
డిజిటాలిస్	... 90
,, ఫోలియా	... 91
త	
తమలపాకు	... 212
తేసె	... 221
తెమాల్	... 192
తైరాయిడ్ సిక్కం	... 194
ద	
దానిమ్మ బెరడు	... 108
దాల్చినచెక్క	... 24
ధ	
ధనియం	... 85
న	
నక్సు వామికా	... 127
నట్ మెగ్	... 127
నల్లమందు	... 181
నాఫ్తాల్	... 214
,, ఆయింట్‌మెంట్	... 214
నాళి	... 89
నిమ్మ	... 120
నిమ్	... 217
నేరేడు	... 207
నేలవేము	... 78
నైటర్	... 153
నైట్రిక్ ఆసిడ్	... 85
నైట్రో గ్లిసరిన్	... 196
ప	
పటిక	... 48
పమిగ్రినట్ బార్క్	... 103
పర్‌క్లోరైడ్ ఆఫ్ మెర్క్యూరీ	... 110
పల్విస్ ఇపికాక్ కో	... 118
,, క్రోటా ఆరోమేటిక్	... 87
,, ,, ,, కం ఓపియం	87
,, క్వినో కో	... 120
,, జాలప్ కో	... 119
,, రీయె కో	... 161
,, సోడా టార్టరేటా యెఫర్వె సెంట్	... 175
పాదరసము	... 108
పాషాణము	... 16
ప్యాపేస్	... 208
ప్యారిగారిక్	... 187
,, ,, యెలిక్సిర్	... 187
పంబి అసిటస్	... 142
ప్లాస్టర్స్	... 221
పిక్రిక్ ఆసిడ్	... 202
పిల్యూలా అలోజ్ యెట్ అసా ఫటీడ	43,60
,, ఇపికాక్ కం స్కిల్లా	... 186
,, కాలూశింత్ కో	... 88
,, ,, యెట్ హయోశామి	88
,, ఫాస్‌ఫారి	... 140
,, ,, కం క్వినిక్	... 141

	పుట.
,, ,, ,, ,, యెట్ ఫెర్రో	141
,, ,, ,, ఫెర్రో యెట్ నక్సువామికా	141
,, రీయై కో	... 161
,, ప్లంబి కం ఓపియం	... 187
,, హైడ్రోజారి	... 109
పెప్పర్ మింట్ ఆయిల్	... 124
పెప్పర్ మెంట్ పువ్వు (మెంతాల్)	124
పెప్సిన్	... 188
పెప్సిన్ పోర్సి	... 188
,, హైన్	... 189
పెరీరా	... 229
పెర్సిపిటేటెడ్ సల్ఫర్	... 188
పైపరజీన్	... 208
పొటాస్ అసిటస్	... 149
,, కార్బనస్	... 149
,, క్లోరస్	... 151
,, టార్టరస్	... 149
,, నైట్రిస్	... 158
,, పర్మాంగనస్	... 154
,, బైకార్బనస్	... 149
,, సిట్రిస్	... 149
పొటాసియం	... 144
,, అయొడైడ్	117,155
పొటాసియం బ్రోమైడ్	... 155
పొడాఫిలి రెజైనా	... 143
పోకచెక్క	... 212

ఫ

ఫార్మిక్ అసిడ్	... 24
ఫాస్ఫరస్	... 189
ఫ్లెక్సిబిల్ కలోడియం	... 82

	పుట.
ఫులర్స్ ఆర్	... 205
ఫెనాల్	... 22
ఫెనాసిటిన్	... 142
ఫెర్రం	... 95
ఫెర్రై ఆర్సెనస్	... 99
,, కార్బనస్ సాకరేటా	... 99
,, యెట్ అమ్మోనియా సిట్రస్	100
,, ,, క్వినిన్ సిట్రస్	... 100
,, పెలీరియేనస్	... 199
ఫౌలర్స్ సొల్యూషన్ (Fowler's Solution) (ఇది లైకర్ ఆర్సెనికాలిసునకు మఱి యొక పేరు.)	... 16

బ

బక్కు	... 65
బ్లాక్ డ్రాఫ్ట్	... 172
,, వాష్	... 216
,, మా	... 210
బాదం	... 46
బ్రాహ్మి	... 27
బిస్మత్	... 64
,, కార్బనస్	... 64
,, సబ్‌నైట్రిస్	... 64
,, సాలిసైలస్	... 64
బీటా నాఫాల్	... 214
బీటిల్ లీఫ్	... 212
బ్లూ అయింట్‌మెంట్	... 109
బ్లూ పిల్	... 109
బెన్జాయిక్ అసిడ్	... 17
బెన్‌జాయిన్	... 17
బెలడోనా	... 61

	పుట.
బెంజోయేడ్ ల్యార్డ్	... 68
బేల్	... 212
బైసెయోడైడ్ ఆఫ్ మెర్క్యురీ	... 109
బొప్పాయ	... 208
బోరాక్సు	... 18
బోరాసిక్ ఆసిడ్	... 19
బోరిక్ ఆసిడ్	... 19
బోరిక్ లింట్	... 20

మ

మస్క్ (కస్తూరి)	... 126
మస్టార్డ్	... 172
మాచికాయ	... 25
మార్ఫీన్	... 228
మాశేడు	... 212
మాల్ట్	... 207
మృత్తిక	... 57
మిరిచి	... 71
మిల్క్ సుగర్	... 165
మిస్క్యూరా ఆసిడ్ కార్బాలిసై	... 22
,, ఫెర్రైకంపొజిటా	... 99
,, క్రోటా	... 229
మూసాంబరము	... 42
మ్యూసిలేజ్ టార్గకంతా	... 215
మెగ్నీసియం బ్రోమైడ్	... 158
మేంగనిజ్ బ్రోమైడ్	... 158
మెగ్నీసియా కార్బనస్	... 128
మెగ్నీసియా సిట్రిస్	... 128
మెగ్నీసియం	... 128
మెగ్నీసియం సల్ఫేట్	... 124
మెంతాల్ (పెప్పర్ మింట్ పుష్ప)	124

	పుట.
మెంతాల్ పలాస్ట్రి	... 125
మెర్క్యురిక్ అయోడైడ్	... 109
మిస్క్యురా సెన్నా కో	... 172
మైలత్తుమము	... 220

య

యాలకు ఆరఖు	... 71
యంప్లాస్ట్రం బెలడోనా	... 68
యురేనియై నైట్రిస్	... 210
యూకలిప్టస్	... 98
,, ఆయింట్ మెంట్	... 94
,, ఆయిల్	... 94
యూక్వినిన్	... 204
యూనమిన్	... 94
యెర్గోటా	... 92
యెలిక్సిర్ సోడియం ఫాస్ఫేట్	25
యెల్లూ ఆక్సైడ్ ఆఫ్ మెర్క్యురి	216
యోహింబీన్	... 211

ర

రస భస్మము	... 110
రిసార్సిన్	... 227
రీయం	... 159
రుబార్బ్	... 159
రేవలచిన్ని	... 159
రోజ్	... 164
రోజ్ మెరీని ఆయిల్	... 164
రోజ్ వాటర్	... 165
రోజ్ సిరప్	... 165

ల

లవండర్ ఆయిల్	... 120
లాడనం	... 186

	పుట.
ల్యాక్టిక్ ఆసిడ్	... 84
ల్యాక్టోస్	... 165
ల్యానోలీన్	... 222
లిక్కర్ అమ్మోనియా	... 45
,, అమ్మోనియా ఆసిటేటిస్	45
లిక్కర్ అమ్మోనియా ఫార్టిస్	45
లిక్విడ్ పేరఫిన్	... 187
లితియం	... 122
లితియా కార్బనస్	... 122
, సిట్రస్	... 122
లినిమెంట్ ఆకొనైట్	... 40
,, అయొడిన్	... 117
,, ఓపియం	... 186
,, క్యాంఫర్	.. 69
,, క్లోరోఫారం	... 228
,, పెరిబెనిని	... 192
,, పొటాసి అయొడైడ్ కం సెపాని	... 155
,, బెలడోనా	... 63
,, సినేపిస్	... 178
లిన్సీడ్	... 121
,, ఆయిల్	... 121
లూనార్ కాస్టిక్	... 59
లెమన్ ఆయిల్	... 121
లైకర్ ఆర్సెనికాలిస్	... 16
,, ఆర్సెనియై యొట్ హైడ్రాజరీ అయొడైడ్	... 17
,, అసిడ్ కోమిక్	... 28
,, టైనిటైన్	... 198
,, తెకాయిడ్	... 196
,, పొటాస్	... 146
,, ఫెరై డయూలిసేటస్	... 219
,, మార్షియా హైడ్రోక్లోర్	229
,, సాంటాల్ కం బక్కు యొట్ క్యుబెబ్	... 168
,, స్ట్రిక్నిస్ హైడ్రోక్లోర్	131
,, హైడ్రాజిరీ పెర్ క్లోర్	229
లైకరిస్	... 103
లైమ్ (నిమ్మ)	... 120
లైమ్ సొల్యూషస్	... 216
లూబేలియా	... 122
లోహము	... 95

వ

వాముపువ్వు	... 192
వార్బర్గ్స్ ఫీవర్ టింక్చర్	... 80
వాసలీన్	... 222
వాం బాత్	... 50
విషముష్టి	... 127
వెలిగారము	... 18
వెలీరియన్	... 198
వెల్లుల్లి	... 217
వేప	... 217
వైట్ ఆర్సెనిక్	... 16
వైబర్నం ప్రూనిఫోలియం	... 210
వైబర్నం ప్రూనిఫోలియో లిక్విడ్ ఎక్ట్రాక్టు	... 211
,, ,, సాలిడ్ ఎక్ట్రాక్టు	211

శ

శాంటొనిన్	... 168
శుగర్ ఆఫ్ లెడ్	... 142
శొంఠి	... 201

స

సక్కస్ కోనియం	... 64

	పుట.
...యిమ్ము సల్ఫర్	... 188
...స్వతీ ఆకు	... 27
...ొఫనల్	... 185
...ఫర్	... 186
,, ...యింట్ మెంట్	... 188
,, ...లాజెంజెస్	... 188
...ఫరస్ ఆయొడైడ్	... 189
...ఫ్ట్ ఆఫ్ విరస్	... 95
...కరిన్	... 228
...ప్ల్ పేరఫిన్	... 187
...స్పరిల్లా	... 170
...లిక్ష్ ...సైగ్రా	... 209
...లి ...వం	... 209
...లిసైలిక్ ఆయింట్ మెంట్	... 87
...ల్ఫ్ టార్టార్	... 149
...ల్ఫ్ పీటర్	... 158
...నిల్ ఫెనైల్	... 218
	... 166
...క్యాంఫర్	... 167
...వుడ్ ఆయిల్	... 167
...యం	... 188
...తస్	... 184
...సిడ్	... 28
...ఆయింట్మెంట్	... 110
...(దాల్చినచెక్క)	... 24
...అసిడ్	... 24
	... 225
	... 172
	... 166
...రదిచి	... 61
...టోమా	... 62
...ఫెర్రి అయొడైడ్	... 100

	పుట.
,, రీయై	... 161
సిరప్ సిల్లా	... 228
సిరియై ఆక్సాలస్	... 78
సిరొమెల్	... 221
సింకోనా	... 78
సిల్లా	... 228
స్పిరిట్ అసిసి	... 47
,, ఈతర్ సైట్రస్	... 40
,, ఈతరిస్	... 40
స్పిరిట్స్ అమ్మోనియా ఆరొమేటిక్	46
,, క్యాజిపట్	... 66
,, క్లోరొఫారం	... 71
సిల్వర్ నైట్రేట్	... 59
స్క్వీల్	... 228
స్ట్రిక్ నిస్	... 180
సుగర్	... 165
సుగంధిపాల	... 170
సునాముఖి	... 171
సెడ్లిజ్ పౌడర్	... 175
సెన్నా	... 171
సెనిగా	... 170
సోడా కార్బనస్	... 178
,, టార్టరేటా	... 174
,, బైకార్బనస్	... 176
,, బొరిసియేనస్	... 199
,, సల్ఫస్	... 182
,, సల్ఫిస్	... 182
,, సాలిసిలస్	87,181
సోడియం	... 174
,, అయొడైడ్	... 179
,, ఆర్సినేట్	... 175
,, క్లోరిడ్	9, 178

	పుట.
సోడియం పాటాసియం టార్టరేట్	174
,, బ్రోమైడ్	... 177
సోడియం సైకేర్బైట్	... 179
సోడియం ఫాస్ఫస్	... 180
,, బెంజోస్	... 176
,, హైపోఫాస్ఫిస్	... 179
సోడా ఫార్మస్	... 25
సోపు గింజలు	... 47
హా	
హాని	... 221
హామామిలిస్	... 102
,, అయింట్‌మెంట్	... 102
హయోస్కామి	
హాట్ బాత్	
హారతికర్పూరము	
హార్డు పేరఫీన్	
హైడ్రార్జిరం	
హైడ్రార్జిరీ అయోడైడ్ రుబ్రం	
,, ,, కంక్రేటా	
,, ,, పర్‌క్లోరీడ్	
,, ,, సబ్‌క్లోరీడ్	
హైడ్రాస్టిస్	
హైడ్రోకొక్సైల్ యేసియాటికా	
హైడ్రోక్లోరిక్ ఆసిడ్	
హైడ్రోసియానిక్ ఆసిడ్	

ఆంగ్లేయవైద్య చింతామణి.

వ్యాధి కారణములు, లక్షణములు, చికిత్స సంపూర్ణము వ్రాయబడినది.

500 పుటలు. రు 5——0——0 లు. పోస్టుఖర్చులు వేరై యు

పేటెంట్ మందులు – Patent Medicines.

1 అలెట్రిస్ కార్డియల్ (Al]etris Cordial):— గర్భాశయసంబంధమగు బల వర్ధకౌషధము.

2 అలెన్ ఆండ్ హాన్‌బరీస్ బైనిన్ అమారా (Allen and Hanbury's Bynin Amara) – నాడీ బలహీనమునకు (Nervous Debility).

3 ఆండ్రూస్ లివర్ సాల్ట్ (Andrew's Liver Salt) – పచ్చకామాల వ్యాధి మొదలగు కారిజాస్వస్థతలకు.

4 బెంజర్స్ ఫుడ్ (Benger's Food) – అజీర్ణవ్యాధియం దియ్యదగు నాహారము.

5 బైసురేటెడ్ మెగ్నీసియా (Bisurated Magnesia) – అజీర్ణాస్వస్థతలకు ఆమ్లస్థితి అధికముగానున్న స్థితులయందు.

6 హోమొగ్లాబిన్ (Homoglobin) – రక్తక్షీణతయందు.

7 పానోపెప్టన్ (Panopepton) – జీర్ణకారి యగు ఆహారము.

8 గాంగ్లిట్ కాప్యూల్స్ (Gonglyt Capsules) – సెగవ్యాధియందు లోని కిచ్చుటకు.

9 హక్స్‌లేస్ నెర్వ్ విగర్ (Huxley's Nerve Vigour) – మెదడునకు బలవర్ధకౌషధము.

10 సల్ఫర్ బిటర్స్ (Sulphur Bitters) – రక్తశుద్ధికొరకు.

11 ల్యాక్టోపెప్టిన్ (Lactopeptin) – బిడ్డలకు బలవర్ధకౌషధము.

12 విరాల్ (Virol) – బలవర్ధకౌషధమగు నాహారము.

13 వైబ్రోనా (Vibrona) – బలవర్ధకౌషధమగు సారాయము.

14 విన్కార్నిస్ (Wincarnis) = ఆహారముగ నుపయోగింపదగు సారాయము.

15 వాటర్‌బరీస్ కాంపౌండ్ (Waterbury's Compound) శ్వాసకోశసంబంధ మగు బలవర్ధకౌషధము.

16 ఓవల్టీన్ (Ovaltine) – రోగులకు ఆహారముగ నుపయోగింపబడదగినది.

17 హాపటోగ్లోబిన్ (Hapatoglobin) – రక్తశుద్ధికి గాను.

18 కార్నిక్స్ లిక్విడ్ పెప్టనాయిడ్స్ (Carnick's Liquid Peptonoids) – జీర్ణకారియగు ఆహారము.

19 కృషన్ సాల్ట్స్ (Krushan Salts) – సాధువిరేచనము లగుటకు.

20 యోహింబీన్ టేబ్లాయిడ్స్ (Yohimbine Tabloids) – సంభోగశక్తి నిటుకు.

21 హిమ్రాడ్స్ ఆస్త్మా క్యూర్ (Himrod's Asthma Cure) - ఊబ్బస వ్యాయందు యీ పొడిని కాల్చి అందలి పొగను వాసన జూచిన యెడల శాంతిగా నుండగలదు. ఈ కిందిపద్ధతిని మందును బోలియేయుదును: పొటాసియం నైట్రేట్ (సూరేకారము) 25 పాళ్లు, మసల కాగుచున్న నీళ్ళు 25 పాళ్లు - కలిపి, పొగాకు ఆకులు 25 ను ఉమ్మెత్తాకులు 25 తేయాకు నీళ్లతో గలిపి, అంతయు 100 పాళ్లు అగునట్లు చేయవలయు వీటి నన్నిటిని గలిపి యెండబెట్టి ఒక చుక్క ఆనిసి ఆయిల్‌ను గవలయును. ఊబ్బస వ్యాధియందు ఒక టీస్పూన్ దీనిని పడకగదిలో కాపాగ వేయవలయును; లేక యీ పొగను లోనికి బీల్చినను బీలువ వచ్చును.

రోగ్యుపచార బోధిని.

రోగులకు ప్రతివ్యాధియందును యెట్టిట్టి ఉపచారముల జేయవలసినదియు వివరముగ బోధించు గ్రంథము. చికిత్సాజయము ముఖముగ దీని ననుసరించియే యుండును.